1905లో దాదాభాయి నౌరోజి యిలా అన్నాడు: *“ఒకానొక ప్రజలు బ్రిటీషు జెండా ఏలుబడి కిందికి వచ్చిన మరుక్షణం వారంతా స్వేచ్ఛా పౌరులు, తోటి బ్రిటీషు పౌరులుగానే వుంటారు. బ్రిటీషు జెండా కిందికి వచ్చిన మరుక్షణం ఇంగ్లండులో పుట్టిపెరిగిన విధంగా జన్మహక్కులాగా భారతీయులమంతా ఆంగ్లేయ స్వేచ్ఛా పౌరులమే అయివున్నాము.”*[1]

సురేంద్రనాథ్ బెనర్జీ యిలా ప్రకటించాడు: *“బ్రిటీషు సంపర్కం ఎడల అచంచల భక్తివిశ్వాసాలతో పనిచేయాలి. ఎందుకంటే, బ్రిటీషు పాలనను భారతదేశం నుండి తొలగించడం మన ఆశయం కాదు. దాని పునాదిని మరింత విశాలపరచడం, దాని వైఖరిని ఉదారవంతం చేయడం, దాని స్వభావాన్ని మహోన్నతం చేయడం మన ఆశయం.”*[2]

పై వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకత్వానికి సామ్రాజ్యవాదుల పట్ల వున్న భక్తి ప్రపత్తులను చాటుతాయి. తరువాతి కాలంలో స్వరాజ్యం, సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదాలను చేపట్టినప్పుడు కూడా కాంగ్రెస్ నాయకత్వపు రాజభక్తి ఎంతమాత్రమూ తగ్గలేదని గుర్తుంచుకోవాలి.

తొలిరోజుల్లో కాంగ్రెస్ ప్రజాపునాది కలిగిన విశాల సంస్థకాదు. అలాగే అది ఎలాంటి ఆందోళనా చర్యలుగాని ప్రజాసమీకరణగాని చేయలేదు. కేవలం కొన్ని రాయితీలను మాత్రమే కోరింది. బ్రిటీషు పాలనాసంస్థల్లో భారతీయుల ప్రాతినిధ్యాన్ని పెంచాలనేది దాని అతి పెద్ద కోరిక. ఆ కోరికను అది విజ్ఞప్తులు, విన్నపాల ద్వారానే, సామ్రాజ్యవాదులను ప్రాధేయపడడం ద్వారానే సాధించుకోవాలని ప్రయత్నించింది.

## 20వ శతాబ్దం ప్రారంభంలోని జాతీయోద్యమ వెల్లువ

19వ శతాబ్దం చివరి భాగానికల్లా పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశకు పరివర్తన చెందింది. ప్రపంచ వ్యాప్తంగా వలసలలో జాతీయ విముక్తి పోరాటాలు పెల్లుబకసాగాయి. మరోవంక వలసల పంపకం కోసం సామ్రాజ్యవాదుల మధ్య ఘర్షణ తీవ్రం కాసాగింది. 1896లో అబిసీనియా(నేటి ఇథియోపియా)పై దాడిచేసిన ఇటలీ ఓడిపోయింది. 1899-1902 బోయర్ యుద్ధంలో ఇంగ్లండుకు చావుతప్పి కన్నులొట్ట పోయింది. చైనా, పర్షియా(ఇరాన్) టర్కీ వంటి ఆసియా దేశాలలో విప్లవోద్యమాలు పెంపొందసాగాయి. ఇవన్నీ వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలకు ప్రోత్సాహాన్నీ ప్రేరణనీ కలుగజేసాయి. వీటి ప్రభావం భారతదేశంపై కూడా పడసాగింది. 1905లో జపాన్ రష్యాను ఓడించింది. పాశ్చాత్యులైన తెల్లజాతివారు ప్రపంచాన్ని పాలించడానికే పుట్టారనీ ఆసియా, ఆఫ్రికా దేశాలలోని ప్రజలు వారికి లోబడి వుండవలసిన వారేననీ, తెల్లజాతి వారు అజేయులనీ సామ్రాజ్యవాదులు ప్రచారం చేస్తూవచ్చిన జాత్యహంకార పూరితమైన భావాలు ఈ పరిణామాలతో కుప్పకూలిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా జాతీయోద్యమాలకు యీ పరిణామాలు ఉత్తేజాన్ని కలిగించాయి.

1905-07 మధ్య ప్రపంచ చరిత్రలోనే ఒక ముఖ్యమైన ఘట్టం ప్రారంభమైంది. ప్రపంచ సోషలిస్టు విప్లవానికి నాందిగా రష్యాలో కార్మికవర్గం ఇతర ప్రజానీకం తిరుగుబాటు జరిపారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ సంక్షిప్త చరిత్ర

## నగ్జల్బరీకి ముందు వరకు

న్యూ లైఫ్ పబ్లికేషన్స్

అవసరమని భావించాడు. వీరితో సామ్రాజ్యవాదపు కనుసన్నలలో మెలిగే విధంగా వుండే ఒక దేశవ్యాప్త సంస్థను తామే స్వయంగా నిర్మించడం ద్వారా ఈ వర్గాలను తమ చెప్పుచేతల్లో వుంచుకోగలమని భావించాడు. ఆనాటి వైస్రాయి డఫ్రిన్ ఆమోదంతో, ప్రోత్సాహంతో అతడు భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటుకు పూనుకున్నాడు. దేశంలో రోజురోజుకూ పెల్లుబుకుతున్న బ్రహ్మాండమైన ప్రజా అసంతృప్తి వెల్లువకు ఈ సంస్థ సేఫ్టీ వాల్వుగా పనిచేయగలదని ఆశించాడు. ఇలా భారత జాతీయ కాంగ్రెస్‌ను సామ్రాజ్యవాదులు ముందుచూపుతో దేశంలోని ప్రజా పోరాట వెల్లువ నుండి తమను కాపాడగల రక్షణ సాధనంగా ఏర్పాటుచేసారు.

ఆనాటి జాతీయ కాంగ్రెస్ లోని శక్తులు దేశంలోని అతి చిన్న మైనారిటీకి మాత్రమే ప్రతినిధులు. కాంగ్రెస్ ఏర్పడిన నాటినుండి వర్తక పెట్టుబడిదారీ వర్గాలు దానికి మద్దతుగా నిలిచాయి. ఆ వర్గాలు దళారీ స్వభావం కలిగినవి. అవి ఒకవైపు సామ్రాజ్యవాదంతోనూ మరోవైపు భూస్వామ్యంతోనూ మైత్రిని కలిగి వుండినవి. దళారీ బూర్జువావర్గ ప్రయోజనాలతో సహా తమ సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర నిర్వహిస్తుండిన కులీన విద్యావంతుల వర్గం కూడా మొత్తంగా చూస్తే ఒకవంక భూస్వామ్య విధానంతో అనుబంధాన్ని రెండవ వంక సామ్రాజ్యవాదంతో పరాధీనతను కలిగినవి. కాంగ్రెస్ ఏర్పాటు ద్వారా సామ్రాజ్యవాదం పట్ల మౌలికమైన వ్యతిరేకత లేని ఈ శక్తులను బ్రిటీషు ప్రభుత్వం దృఢంగా తనవెనుక నిలుపుకోవాలని వాంఛించింది. 1857 తిరుగుబాటులో, ఆనాటికి చాలా బలహీనంగానే వున్న ఈ విద్యావంతుల వర్గం తన పాలనకు మద్దతుగా నిలిచినట్లుగానే భవిష్యత్‌లో కూడా జరగాలని అది వాంఛించింది. ఇలా సామ్రాజ్యంవాదంతో మౌలికంగా ఐక్యతను కలిగివున్న సంస్థను భారత జాతీయ వుద్యమానికి నాయకునిగా నిలపడం ద్వారా తన వలస పాలనను శాశ్వతం చేసుకోవాలని అది ఆశించింది.

అలా అని ఆనాడే సామ్రాజ్యవాదులు భవిష్యత్‌లో భారత జాతీయ కాంగ్రెస్ ఏ పద్ధతులలో ఏ రూపాలలో నిర్దిష్టంగా ఏ ఏ నినాదాలతో ముందుకు వస్తుందో ఊహించారనిగానీ, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రంతా సరిగ్గా సామ్రాజ్యవాదులు ముందుగా తయారుచేసిన పథకం ప్రకారమే సాగిందనిగానీ అర్థం కాదు. మౌలికంగా సామ్రాజ్యవాదం పట్ల వ్యతిరేకత లేని అనుకూల శక్తులను జాతీయోద్యమానికి నాయకునిగా నిలపడం అనేదే ముఖ్యమైన విషయం. మిగతా విషయాలన్నీ నిర్దిష్ట చారిత్రక పరిస్థితులచే, ప్రజాపోరాటాల వెల్లువచే, భిన్న సామాజిక శక్తుల ప్రయోజనాల ఘర్షణచే, అంతర్జాతీయ పరిణామాలచే నిర్ణయమౌతూ వచ్చాయి.

ఏదేమైనా తరువాతి కాలంలో భారత జాతీయ వుద్యమంపై గట్టి పట్టునూ ఆధిపత్యాన్నీ సాగించిన కాంగ్రెస్‌కు పుట్టుకతోనే అటు సామ్రాజ్యవాద వ్యతిరేకతగాని, ఇటు భూస్వామ్య వ్యతిరేకతగాని లేవని గుర్తుంచుకోవాలి. ఈ మౌలిక లక్షణం కారణంగానే తరువాతి కాలంలో అది తన సొంత ప్రయోజనాల కోసం, జాతీయోద్యమానికి నాయకత్వం వహిస్తున్నట్లుగా ముందుకు వస్తూనే విద్రోహానికి పాల్పడింది. అలాగే భూస్వామ్యానికి వ్యతిరేకంగా ఎలాంటి పోరాటాన్నిగాని కార్యక్రమాన్నిగాని చేపట్టడానికి తిరస్కరిస్తూ వచ్చింది.

2

విద్యావంతులను ఇముడ్చుకోగల శక్తి పారిశ్రామిక రంగానికి లేకుండింది కూడా. ఉన్న కొద్దో గొప్పో పరిశ్రమలు యూరోపియన్‌ల మేనేజింగ్ ఏజన్సీల ఆధ్వర్యంలోనే నడుస్తుండేవి. ఈ విధంగా ఆనాటి ఇంగ్లీషు విద్యావంతులు అటు భూస్వామ్యంతో ఇటు ప్రభుత్వ యంత్రాంగంతో ముడిపడిన ప్రయోజనాలు కలిగిన వారుగా వుండేవారు. ఆనాటి నుండి నేటివరకూ కూడా వున్నత విద్యావంతులు, పై తరగతి ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు తమను తాము సామాన్య ప్రజానీకానికి భిన్నమైన, వారికన్న అత్యున్నతమైన సామాజిక అంతస్థుగా పరిగణించుకోవడం కనబడుతుంది.

ఏదేమైనప్పటికి ఈ ఆధునిక విద్యావంతుల కులీన వర్గం క్రమంగా సంఘటిత పడసాగింది. ప్రభుత్వ ఉద్యోగులుగా వీరు విశాల భారతదేశంలోని పలు ప్రాంతాలలో పనిచేయవలసి వచ్చేది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా కూడా ఈ వర్గం సంఘటిత పడడానికి ప్రయత్నిస్తుండేది. ఆ విధంగానే సురేంద్రనాథ బెనర్జీ 1875లో ఇండియన్ అసోసియేషన్‌ను ఏర్పాటుచేసాడు. 1883లో ఇండియన్ అసోసియేషన్ అఖిల భారత మహాసభ జరిగింది. దీనిని జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావానికి అంకురార్పణగా చెపుతారు.

19వ శతాబ్దం చివరి పాదంలో సంభవించిన కరువు కాటకాలలో 70 లక్షలకు పైగా ప్రజలు మరణించారు. దక్కన్ తిరుగుబాట్లు పెల్లుబికాయి. దేశవ్యాప్తంగా ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ అసంతృప్తి బ్రహ్మాండమయిన ప్రజా వెల్లువగా మారే ప్రమాదం కనపడ సాగింది. ప్రజల అశాంతిని నిర్బంధం ద్వారా అణచివేయాలని ప్రభుత్వం యోచించింది. 1878లో దేశ భాషా పత్రికల చట్టం పత్రికాస్వేచ్ఛను హరించింది. ఆధునిక వార్తా ప్రసార సాధనాలు విప్లవం సార్వత్రికంగా వ్యాపించి పోవడానికి దోహదపడగలవని గుర్తించి వారీ చర్యకు పాల్పడ్డారు. 1857 తిరుగుబాటులో ఎక్కడికక్కడ రైతాంగ జనసామాన్యం తమ సాంప్రదాయక ఆయుధాలతో తిరుగుబాటులో పాల్గొన్న విషయాన్ని పాలకులు విస్మరించలేక పోయారు. రానున్న తిరుగుబాటులో ప్రజలను నిరాయుధులను చేయవలసిన ఆవశ్యకతను గుర్తించారు. 1879 ఆయుధాల చట్టంతో ప్రజలు ఆత్మరక్షణకు ఆయుధాలు చేపట్టే హక్కును కూడా కోల్పోయారు.

ఈ పరిస్థితులలో పదవీ విరమణ చేసిన ఐ.సి.ఎస్. అధికారి ఏ.ఓ. హ్యూం దేశంలోని ప్రజా అసంతృప్తి వెల్లువకు సంబంధించిన రహస్య పోలీసు నివేదికలను అధ్యయనం చేసే బాధ్యతను పుచ్చుకున్నాడు. ఆ నివేదికలన్నీ బ్రిటీషు ప్రభుత్వపు పరిపాలనా సౌధాన్ని కుప్పకూల్చే బ్రహ్మాండమైన తిరుగుబాటు వెల్లువ వుత్పన్నమయ్యే పరిస్థితి దేశంలో నెలకొందని తెలియజేశాయి. ఈ పరిస్థితులలో, విద్యావంతులైన కులీనులు సంఘటితపడే ప్రయత్నం చేస్తుండడం, వారికి వ్యాపార వర్గాలు మద్దతు నిస్తుండడం అత్యంత ప్రమాదకర పరిణామాలకు దారితీయగలవని హ్యూం భావించాడు. భావి భారత జాతీయ ఐక్యతకు పునాది వేయగల సామాజిక శక్తిగా ఈ విద్యావంతుల వర్గాన్ని గుర్తించాడు. ఈ జాతీయవాదులు బ్రిటీషు సామ్రాజ్యవాదం మౌలిక ప్రయోజనాలకు భిన్నమైన పోరాట మార్గాన్ని చేపట్టకుండా నిరోధించడం



# విషయ సూచిక


| | |
|---|---|
| చారిత్రక నేపథ్యం | **5** |
| **1.** వలసవాదం-అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం | **32** |
| **2.** భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టుక | **40** |
| **3.** కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణ – ప్రభుత్వ దాడి | **74** |
| **4.** ప్రజాపోరాటాల వెల్లువ : విప్లవ పథంలో ముందడుగు | **93** |
| **5.** మితవాద అవకాశవాద పంథా | **114** |
| **6.** అతివాద దుస్సాహసిక పంథా | **159** |
| **7.** తెలంగాణా సాయుధ పోరాటం : నూతన ప్రజాస్వామిక విప్లవ పంథా | **183** |
| **8.** రివిజనిస్టు పంథా | **217** |
| **9.** ముసుగు తొలగిన నయా రివిజనిజం | **245** |

అనుబంధాలు

| | |
|---|---|
| **1.** డీకాలనైజేషన్ వివాదం | **253** |
| **2.** సి.పి.ఐ.-ఐక్యసంఘటనా ఎత్తుగడలు | **258** |
| **3.** రెండవ ప్రపంచ యుద్ధం-సి.పి.ఐ. | **262** |
| **4.** జాతుల సమస్య-సి.పి.ఐ. | **266** |

దశలోనే భారతదేశంలోని కార్మికులు ఎనిమిది గంటల పనిదినం కోసం సమ్మె చేయడం(అది చాలా చిన్నదే అయినప్పటికీ) విశేషం. కలకత్తాలో1853లో పోర్టర్లు, 1862లో ఎద్దుబండ్ల వారు, 1873లో అహ్మదాబాదు ఇటుక పరిశ్రమ కార్మికులు తదితరులు సమ్మెలు చేసారు.

1880-90 బొంబాయి, మద్రాసులలో 25 ముఖ్యమైన సమ్మెలు జరిగాయి. 19వ శతాబ్దం చివరికి కార్మికవర్గం పనిపరిస్థితుల మెరుగుదల, పనిగంటలు, వేతనాలువంటి సమస్యలపై సమ్మెలు చేయడం తరచుగా జరగసాగింది. అయితే ట్రేడ్ యూనియన్‌లుగా కార్మికులు సంఘటితం కావడం మాత్రం జరగలేదనే చెప్పాలి. ట్రేడ్ యూనియన్ పోరాటాలు 20వ శతాబ్దంలోనే మనకు కనబడతాయి. 20వ శతాబ్దంలోనే కార్మికవర్గం నూతన చారిత్రక శక్తిగా ఆవిర్భవించింది. 20వ శతాబ్దంలో కార్మికవర్గ ఉద్యమం అభివృద్ధి గురించి చర్చించడానికి ముందుగా ఒక విషయం చెప్పవలసి వుంది. వలస, అర్ధవలస దేశాలన్నంటిలోవలెనే మన దేశంలో కూడా కార్మికవర్గం వలసవాద, సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమ వెల్లువలో అభివృద్ధి చెందింది. అందువలన భారత కార్మికోద్యమ చరిత్ర జాతీయోద్యమ చరిత్రతో పెనవేసుకపోయి సాగింది. 20వ శతాబ్దం ప్రారంభం నుండి దేశాన్ని ముంచెత్తిన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమ వెల్లువలో కార్మికోద్యమం ఒక అవిభాజ్యమైన ముఖ్యమైన ప్రవంతిగా సాగింది.

## భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు

1870 తరువాత భారతదేశంలో కరువు కాటకాలు విస్తృతంగా వ్యాపించాయి. మరోప్రక్క నీలిమందు రైతుల వుద్యమం, శిస్తు నిరాకరణ వుద్యమాలు పలుచోట్ల ముందుకు వచ్చాయి. 1857 తిరుగుబాటు వంటి పరిస్థితి పునరావృతం కానున్నదేమోనని వలస పాలకులు భయపడసాగారు. అప్పటికే ఒక వర్గంగా తమ డిమాండ్లను ముందుకు తెస్తుండిన ఇంగ్లీషు విద్యావంతులలో కొందరు నీలిమందు రైతుల పోరాటాల పట్ల సౌహార్ద్రతను ప్రకటించారు. అదేవిధంగా మొత్తం రైతాంగం, వున్నత విద్యావంతులైన కులీనులు, మధ్యతరగతి కలసి ఐక్య జాతీయ వుద్యమంగా అది పరిణమిస్తుందేమోనని బ్రిటీషు ప్రభుత్వం ఆందోళన చెందసాగింది. ఫ్యూడల్, సాంప్రదాయక, పునరుద్దరణవాద శక్తుల నాయకత్వం వల్లనే యింతవరకు భారత ప్రజల పోరాటాలు విఫలమౌతూ వచ్చాయి. భారత రైతాంగానికి ఆధునిక దృక్పథం కలిగిన ఈ విద్యావంతుల నాయకత్వం లభిస్తే అది మొత్తంగా వలస పాలనకు ప్రమాదకరం కాగలదని వారు గుర్తించారు. అయితే ఆనాటి జనాభాలో ఒక్క శాతంగా వుండిన ఇంగ్లీషు విద్యావంతులు ప్రధానంగా ప్రభుత్వోద్యోగులుగానూ లాయర్లు, టీచర్లు, డాక్టర్లు వంటి వృత్తులలోనూ పనిచేస్తుండేవారు. వీరిలో అత్యధికులు స్వయంగా ఏదోఒక మేరకు భూస్వామ్య ప్రయోజనాలను కలిగిన వారుగా వుండేవారు. మరోవంక ఆధునిక విద్య వలన ప్రజాస్వామిక జాతీయ భావాలు కొన్ని వారిలో వుండేవి. అయితే యూరప్‌కు భిన్నంగా ఇక్కడి ఈ వున్నత విద్యావంతుల కులీనవర్గం పారిశ్రామిక ఉత్పత్తితో సంబంధం కలిగినది కాదు. పెద్ద ఎత్తున ఆధునిక

తలపించేదిగా వుండేది. 1919 నాటికి తేయాకు తోటల్లో 9 లక్షలమందికి పైగా కార్మికులు (తాత్కాలిక కార్మికులతో సహా) పనిచేస్తుండేవారు. 1903 నాటికి కాఫీ ప్లాంటేషన్లలో 82 వేలమంది కార్మికులు పనిచేస్తుండేవారు.

వలస పాలనలో స్వయం సంపూర్ణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం కావడం వలన ఉపాధిని కోల్పోయిన చేతివృత్తుల వారు, దివాళా తీసిన రైతాంగం పట్టణాలకు తరలిపోయి కార్మికులుగా మారసాగారు. కలకత్తా, బొంబాయి వంటి పెద్ద పారిశ్రామిక కేంద్రాలను మినహాయించి వివిధ ప్రాంతాలలోని కార్మికులు పరిశ్రమలలో పనిచేస్తున్నా గ్రామాలతో సంబంధాలను కొనసాగించేవారు. వారి వేళ్ళు యింకా గ్రామీణ వ్యవస్థలోనే పాతుకుని వుండేవి. ఇక వృత్తి కళాకారులు, కొద్దోగొప్పో సొంతాస్థి కలిగినవారు కూడా గణనీయంగానే వుండేవారు. అందువలన తొలినాటి కార్మికవర్గంలో పెట్టీబూర్జువా సంకుచిత స్వభావం కొంత వుండది.

యూరప్‌లో వలే స్వతంత్రంగా కాక వలస ఆర్థిక విధానంలో భాగంగా, వలసవాద ప్రయోజనాల కోసమే జరుగుతున్న పారిశ్రామికీకరణ అత్యంత మందకొడిగా సాగడమూ, మరోవంక భూస్వామ్య వ్యవస్థ పూర్తిగా నిర్మూలించ బడకుండా కొత్త పద్ధతులలో భూస్వామ్య సంబంధాలు బలంగానే కొనసాగుతుండడమూ వలన భారత కార్మికవర్గపు అభివృద్ధీ, అది నూతన చారిత్రక శక్తిగా ఆవిర్భవించే క్రమమూ కూడా మందకొడిగానే సాగాయి. అయితే 20వ శతాబ్దం ప్రారంభానికల్లా కార్మికవర్గం నూతన చారిత్రక శక్తిగా పరిణమించసాగింది. తన వర్గ సంస్థలను నిర్మించుకుంటూ సంఘటితమై విదేశీ స్వదేశీ బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలకు దిగసాగింది.

### *కార్మికవర్గ వుద్యమ తొలిదశ*

తొలి రోజుల్లో పరిశ్రమలలో పని పరిస్థితులు అత్యంత దయనీయంగా వుండేవి. రోజుకు 16 నుండి 18 గంటల పని సర్వసాధారణంగా వుండేది. వారానికి 7 రోజులు కూడా పని చేయవలసి వస్తుండేది. ఈ పరిస్థితులు సహజంగానే ఉదారవాద భావాలు కలిగిన విద్యావంతులలో, సంస్కరణ వాదులలో కార్మికుల పట్ల సానుభూతిని రేకెత్తించాయి. కార్మికుల సంక్షేమం కోసం, కార్మిక సమస్యలను వెలుగులోకి తేవడం కోసం అలాంటి వారు ముందుకు వచ్చారు. బ్రహ్మసమాజపు సభ్యుడైన శశిపాద బెనర్జీ కలకత్తాలో 1870లో "వర్కింగ్ మెన్స్ క్లబ్" స్థాపించాడు. ఇది భారతదేశంలోనే మొట్టమొదటి కార్మికసంస్థ. ఆయనే 1874 నుండి "భారత శ్రమజీవి" అనే పత్రికను కార్మికలను చైతన్యవంతులను చేయడం కోసం, కార్మిక సమస్యలను వెలుగులోకి తేవడంకోసం ప్రచురించసాగాడు. బొంబాయి నుండి 1898 నుండి "దీనబంధు" అనే పత్రిక ఇదే లక్ష్యంతో వెలువడసాగింది. కార్మికుల కోసం రాత్రి పాఠశాలలను కూడా వీరు నడిపేవారు. అయితే వీరెవరికీ కార్మికవర్గ దృక్పథంగానీ, కార్మికవర్గ సమస్యలపైన సరైన అవగాహనగానీ లేవు. 1862లో 1200 మంది హౌరా స్టేషన్ రైల్వే కార్మికులు 8 గంటల పనిదినం కోరుతూ సమ్మె చేసారు. చికాగో కార్మికుల కన్నా 24 సంవత్సరాల ముందే, శైశవ





# చారిత్రక నేపథ్యం

సామ్రాజ్యవాద దశలో వలసలు, అర్ధవలసలలోని జాతీయ విముక్తి పోరాటాలు ప్రపంచ సోషలిస్టు విప్లవంలో విడదీయరాని భాగంగా మారిపోయాయి. 1917 అక్టోబర్ విప్లవ విజయంతో వలస, అర్ధవలస దేశాలలోని జాతీయ విముక్తి వుద్యమాల చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. యుద్ధానంతర కాలంలో వలసలలో జాతీయ విముక్తి పోరాటాలు పెల్లుబకసాగాయి. జాతుల బందిఖానాగా వున్న జారిస్టు రష్యా పీడనకింద వున్న జాతులకు విప్లవానంతరం స్వయం నిర్ణయాధికార హక్కు లభించడమూ, రష్యన్ కమ్యూనిస్టులూ అటుపిమ్మట కొమింటర్న్ జాతీయ విముక్తి పోరాటాలన్నింటినీ నిర్ద్వంద్వంగా సమర్ధించి సహాయ సహకారాలందించడమూ, ఆ పోరాటాలకు నూతన వుత్తేజాన్ని కలుగజేసాయి. జాతీయ విముక్తి పోరాటాలలో వామపక్ష విభాగాలు ఏర్పడి బలపడ సాగాయి. వలస దేశాలలోని కార్మికవర్గం ప్రత్యేకించి యుద్ధ కాలంలో నూతన చారిత్రక శక్తిగా ముందుకు రావడంతో కొమింటర్న్ వలస దేశాలలో కమ్యూనిస్టు పార్టీల నిర్మాణానికి పూనుకుంది.

వెనుకబడిన వలస దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు అటు బోల్షివిక్ విప్లవపు ప్రేరణతోనూ, ఇటు జాతీయోద్యమ వెల్లువలోనూ పుట్టి పెరిగాయి. వలసలలోని బడా బూర్జువావర్గం దళారీ స్వభావాన్ని కలిగివుండడమూ అది రోజురోజుకూ ప్రతీఘాతుక స్వభావాన్ని సంతరించుకోవడమూ వలన భూస్వామ్య వ్యతిరేక సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక లక్ష్యాలను నెరవేర్చవలసిన చారిత్రక కర్తవ్యం కార్మికవర్గపు భుజస్కంధాలపైనే నిలిచిన పరిస్థితి ఏర్పడింది.

ఇటువంటి పరిస్థితులలో మనదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి పెరిగింది. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టేనాటికే రైతాంగం తదితర పీడిత వర్గాలు భూస్వామ్యానికి వ్యతిరేకంగానూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ పోరాడుతూ వున్నాయి. జాతీయ విప్లవకారులు, వారి అవగాహనా ఆచరణా లోపభూయిష్టమైనవే అయినా సామ్రాజ్యవాదుల గుండెల్లో భయోత్పాత్పాన్ని సృష్టిస్తూ వున్నారు. మరోవంక దేశవ్యాప్తంగా విశాల ప్రజానీకం సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయెద్యమంలో కదులుతున్నది. దళారీ బూర్జువావర్గం కాంగ్రెస్ రూపంలో ఆ వుద్యమంపై తన నాయకత్వాన్ని నెరపుతున్నది, ఆ వుద్యమానికి శల్య సారధ్యం వహిస్తున్నది. ఇలాంటి చారిత్రక సన్నివేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. ఈ చారిత్రక పరిస్థితుల నేపథ్యాన్ని దృష్టిలో వుంచుకున్నప్పుడే కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పాత్రను సరిగా అర్ధం చేసుకోగలుగుతాం, అంచనా వేయగలుగుతాం.

# స్వాతంత్రోద్యమంలోని భిన్న ప్రవంతులు

20వ శతాబ్దం ప్రారంభం నుండి అలలు అలలుగా సాగిన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమం భిన్న ప్రవాహాల సంగమం అని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ ప్రజాపునాది కలిగిన పార్టీగా విస్తరించక ముందునుండే పెట్టీబూర్జువా స్వబావం కలిగిన జాతీయ విప్లవకారులు

సామ్రాజ్యవాదంతో పోరాడుతూ వచ్చారు. జాతీయోద్యమం అభివృద్ధితో పాటే జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు విస్తరించాయి అంతకు మించి వారు ప్రజల పాత్రను గుర్తించే దిశగా, సోషలిస్టు భావాల దిశగా పయనించడమనేది కనబడుతుంది. మరొకవంక కార్మికవర్గం వర్గ చైతన్యాన్ని సంతరించుకుని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మిలిటెంట్ విభాగంగా, మొత్తంగా జాతీయ విముక్తి పోరాటానికి నాయకత్వం వహించగల శక్తిగా ముందుకు వచ్చింది. ఇకపోతే బ్రిటీషు వలసపాలన ప్రారంభమైననాటి నుండి భూస్వామ్య పీడనకు, వలస పాలనకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లుతుండిన రైతాంగ పోరాటాలు, గిరిజన పోరాటాలు 20వ శతాబ్దంలో కూడా కొనసాగాయి. సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలో యిది ఒక ప్రదానశక్తిగా వుంటూ వచ్చింది. ఇంగ్లీషు విద్యనభ్యసించి బూర్జువా ప్రజాస్వామిక భావాలతో ప్రేరేపితులైన మధ్యతరగతి విద్యావంతులు, మేథావులు కూడా ఈ వుద్యమంలో చెప్పుకోదగిన పాత్ర నిర్వహించారు.

సామ్రాజ్యవాదం కనుసన్నలలోనే మెలిగే దళారీ బూర్జువావర్గం కూడా తన సొంత డిమాండ్లతో ఈ వుద్యమంలో పాల్గొంది. అయితే దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం, పైన పేర్కొన్న సామాజిక శక్తులకు భిన్నంగా సామ్రాజ్యవాద దోపిడీ పీడనలను పూర్తిగా నిర్మూలించాలని వాంఛించలేదు. సామ్రాజ్యవాదంతో దళారీ బూర్జువా భూస్వామ్యవర్గాలకున్న వైరుధ్యం వైష్యపూరితమైనది కాదు. వారిమధ్య మౌలికమైన ఉమ్మడి ప్రయోజనాలు వుండడంవలన కాంగ్రెస్ నాయకత్వం నిజమైన సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఎన్నడూ కోరుకోలేదు. సామ్రాజ్యవాదుల నుండి కొన్ని రాయితీలను, ఎక్కువలో ఎక్కువగా పరిపాలనలో వాటాను మాత్రమే వాంఛించింది. అయితే దేశవ్యాప్తంగా పెల్లుబికే ప్రజాస్వామిక విప్లవ వెల్లువా, ప్రజాస్వామిక విప్లవంలోని వివిధ ప్రవంతులూ, అటు సామ్రాజ్యవాదానికీ ఇటు భూస్వామ్య దళారీ బూర్జువా వర్గాల అస్థిత్వానికీ కూడా ప్రమాదకరం అన్న విషయాన్ని అది గుర్తించగలిగింది. అందువల్లనే సామ్రాజ్యవాదంతో కుమ్మక్కై కాంగ్రెస్ నాయకత్వం జాతీయోద్యమానికి నాయకత్వం వహించే పేరిట దానికి వెన్నుపోటు పొడిచి అర్ధభూస్వామ్య వలస సంబంధాలను కాపాడుకోవడానికి శతవిధాలా ప్రయత్నించింది. కాంగ్రెస్ నాయకత్వం జాతీయోద్యమ వెల్లువలో అడుగడుగునా ప్రజలకు నాయకునిగా ముందుకు రావడం, పోరాటం ఉచ్ఛస్థాయినందుకున్న వెంటనే వెన్నుపోటు పొడవడం అనే వైఖరి నవలంభించింది, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాపోరాట వెల్లువను అది రాయితీలను రాబట్టుకోవడానికి వాడుకుంది.

భారత స్వాతంత్రోద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిగానూ, మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూల వంటి కాంగ్రెస్ అగ్రనాయకుల సృష్టిగానూ అధికారిక చరిత్రకారులు అభివర్ణిస్తుంటారు. అయితే నిజానికి కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుగానీ, అది విశాల ప్రజానీకంపై పట్టుగలిగిన సంస్థగా ఆవిర్భవించడం గానీ, కాంగ్రెస్ నాయకత్వం మాటల్లోనే అయినా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండు చేయడంగానీ, వంచనతో ద్రోహబుద్ధితోనే అయినప్పటికీ బ్రహ్మాండమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాపోరాట వెల్లువకు అది నాయకత్వ స్థానంలో నిలవడంగానీ పైన చెప్పిన





యుద్ధం తర్వాత ఈ పారిశ్రామికీకరణ కొంత పుంజుకుంది. అయితే ఈ పారిశ్రామికీకరణను యూరప్‌లో జరిగిన పారిశ్రామికీకరణతో పోల్చడానికి వీలులేదు. ఇది వలసవాద ప్రయోజనాల కోసం, పరాధీనతతో జరుగుతున్న పరిమితమైన పారిశ్రామికీకరణ. అందువల్లనే అధికారమార్పిడి వరకూ, ఆ తరువాతా కూడా ఈ ఆధునిక పరిశ్రమలు భారతదేశం యొక్క వ్యవసాయక స్వభావాన్ని మార్చలేక పోయాయి. అంతేకాదు, ఈ పారిశ్రామికీకరణ క్రమంలో అభివృద్ధి చెందిన భారత బడా బూర్జువా వర్గం దళారీ స్వభావం కలిగినది, వలస పాలకుల ప్రయోజనాలతో మౌలిక ఐక్యతను కలిగినది. వలస పాలకులు పెద్ద ఎత్తున విధించిన పన్నుల తాకిడి ఈ దళారీ బూర్జువా, వర్తక వర్గానికి కూడా కంటకప్రాయమైంది. ఫలితంగా ఈ వర్గం సైతం ఏదోఒక మేరకు వలస పాలకుల నుండి తన అభివృద్ధికి దోహదం చేయగల అవకాశాలను కోరడానికి ముందుకు రాసాగింది. అయితే భారత బూర్జువా వర్గం యూరప్‌లో వలే దేశంలో పెల్లుబుకుతున్న రైతాంగం తదితర పీడిత ప్రజల అసంతృప్తి వెల్లువను సంఘటిత పరచి అటు భూస్వామ్యాన్ని నిర్మూలించే ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాన్నిగానీ, వలసవాద పాలనను నిర్మూలించే జాతీయ విముక్తి పోరాట కర్తవ్యాన్నిగానీ స్వీకరించగల శక్తి కలిగినది కాదని గుర్తుంచుకోవాలి. ఆ కారణంగానే 20వ శతాబ్దం ప్రారంభం కల్లా అటు భూస్వామ్య విధానాన్ని ఇటు వలస పాలనను కూలదోయ గలిగేటటువంటి బ్రహ్మాండమైన ప్రజావెల్లువ ప్రారంభమైనప్పటికీ భారత బూర్జువా వర్గం ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను నెరవేర్చడానికి ముందుకు రాలేదు. అందువల్లనే భిన్న సామాజిక శక్తుల ప్రజాస్వామిక ఆకాంక్షల నుండి పుట్టిన పోరాటాలు విభిన్న ప్రవంతులుగానే కొనసాగాయి. కార్మికవర్గం తప్ప వేరే సామాజిక శక్తీ భారత ప్రజాస్వామిక విప్లవపు రెండు కర్తవ్యాలను నెరవేర్చలేని పరస్థితి ఏర్పడింది.

## పారిశ్రామిక కార్మికవర్గం

1853లో రైల్వేల నిర్మాణం ప్రారంభం కావడంతో భారతదేశంలో పారిశ్రామిక కార్మికవర్గం ఆవిర్భావానికి బీజాలు పడ్డాయి. అయితే బ్రిటన్ పారిశ్రామిక పెట్టుబడి ప్రయోజనాల కోసం దేశంలో జరిగిన పారిశ్రామిక వినాశనంతో పోలిస్తే బ్రిటీషు వలస పాలన క్రింద జరిగిన పారిశ్రామిక వికాసం లెక్కలోకి వచ్చేది కాదు. 1770 ల నుండి గనుల తవ్వకం ప్రారంభమైంది. 1854లో మొదటి జనపనార మిల్లు ప్రారంభమైంది. 1851-1870 మధ్యకాలంలో ఆధునిక భారత కార్మికవర్గ అవతరణకు పరిస్థితులు పరిపక్వమైనాయి. ఈ కాలంలోనే ఆధునిక పరిశ్రమలు స్థాపించబడ్డాయి. 1890 నాటికి ఫాక్టరీలు, గనులలో మూడు లక్షల మంది కార్మికులు పనిచేస్తుండేవారు. మరో రెండు లక్షల మంది నూలుమిల్లులు, జనపనార మిల్లుల్లో, బొగ్గుగనుల్లో పనిచేస్తుండేవారు. దాదాపు 800 ల మైళ్ళ నిడివిగల రైలుమార్గాలు నిర్మించబడ్డాయి. 19వ శతాబ్దం చివరికల్లా జనపనార, నూలుబట్టల పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. కలకత్తా, బొంబాయి పారిశ్రామిక నగరాలుగా రూపొందసాగాయి. కార్మికుల కేంద్రీకరణ పెరగసాగింది.

1839 నుండి తేయాకు ప్లాంటేషన్లు ప్రారంభమయ్యాయి. అస్సాం, బెంగాల్ ప్రాంతాల్లో విస్తృతంగా వ్యాపించిన ఈ ప్లాంటేషన్లలో కార్మికుల పరిస్థితి మధ్యయుగాల నాటి బానిసత్వాన్ని

జమిందార్లకు వ్యతిరేకంగా పోరాడారు. మహారాష్ట్ర దక్కన్‌లో 1896-97లో క్షామ పరిస్థితులలో శిస్తు మాఫీని కోరుతూ రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమించింది. శిస్తు నిరాకరణ ఉద్యమంగా అది పరిణమించింది. 1893-94లో అస్సాంలో కామరూప్, దర్రాంగ్ జిల్లాలలో శిస్తు నిరాకరణ వుద్యమం ఉవ్వెత్తున సాగింది. సూరత్, నాసిక్, ఖేదా, అహ్మదాబాద్ జిల్లాలలో కూడా 1899-1900 కరువు తర్వాత భూమిశిస్తు నిరాకరణ ఉద్యమం సాగింది. రైతాంగం ప్రధానంగా స్థానిక సాంప్రదాయక నాయకత్వం క్రిందనే పోరాడింది. అయితే క్రమంగా 20వ శతాబ్దం ప్రారంభం నుండి రైతాంగ పోరాటాలపై జాతీయోద్యమ ప్రభావం ఆధునిక బూర్జువా ఉదారవాదుల, కాంగ్రెస్‌వాదుల ప్రభావం పెరగసాగింది.

## *ఇంగ్లీషు విద్యావంతులు*

19వ శతాబ్దం చివరికల్లా ఇంగ్లీషు విద్యనభ్యసించిన భారతీయుల సంఖ్య గణనీయంగా పెరగసాగింది. 1880లో 50 వేలుగా వున్న ఇంగ్లీషు విద్యావంతుల సంఖ్య 1887లో 2, 98,000కి, 1907లో 5,05,000కి పెరిగింది. పెరుగుతున్న ఈ విద్యావంతులు రోజురోజుకు ఎక్కువగా ప్రజాస్వామిక భావాల ప్రభావంలోకి రాసాగారు. మెకాలె రూపొందించిన తెల్లరక్తం ప్రవహించే నల్లమేథావులను తయారుచేసే విద్యావిధానం నుండే ఏదోఒక మేరకు వారిలోని జాతీయ భావాలు ప్రేరణను పొందాయి. అయితే ఈ విద్యావంతులలో అత్యధికులు కులీన, సంపన్న వర్గాలనుండే వచ్చినవారు. అయితే మధ్యతరగతి విద్యావంతుల సెక్షన్‌కూడా పెరగసాగింది. ఏదేమైనా మొత్తంగా భారత సమాజంలో వీరి సంఖ్య చాలా స్వల్పమే. కానీ వలస పాలకులు క్రమంగా ఈ వర్గం అభివృద్ధి పట్ల ఆందోళన చెందసాగారు. ఆధునిక దృక్పథం కలిగిన ఈ వర్గం యూరప్‌లోవలే ప్రజాస్వామిక జాతీయవిముక్తి పోరాటాలలో చురుకైన పాత్ర నిర్వహించవచ్చని ఆందోళన చెందసాగారు. విద్య, ఉద్యోగ అవకాశాల విస్తరణను తగ్గించి వేసారు. ఇది సహజంగానే ఈ వర్గంలో కొంత అసంతృప్తికి దారితీసింది. విద్య, ఉద్యోగ అవకాశాల విస్తరణను కోరుతూ ఈ వర్గం బ్రిటీషు పాలకులకు విన్నపాలు చేసుకోసాగింది. 1857 తిరుగుబాటులో తన పక్షాన నిలిచిన ఈ వర్గం భవిష్యత్‌లో నిర్వహించగల పాత్రపట్ల వలస పాలకులు ఆందోళన చెందసాగారు.

## *దళారీ బూర్జువావర్గం*

19వ శతాబ్దం ద్వితీయార్ధ భాగంలో భారతదేశంలో ఆధునిక పరిశ్రమలకు అంకురార్పణ జరిగింది. అయితే భారత పారిశ్రామిక పెట్టుబడి వికాసం వలస సంబంధాల చట్రంలో జరిగిందనే విషయాన్ని విస్మరించరాదు. బ్రిటీషు వలస దోపిడీకి మద్దతుగా నిలిచి వారిచ్చే కమీషన్లపై ఆధారపడి బలపడిన దళారీ వర్తక వడ్డీ వర్గాలనుండీ, సంపన్న భూస్వామ్య శక్తులనుండీ భారత పారిశ్రామిక పెట్టుబడి సమకూరసాగింది. జౌళి, జనుము మొదటి ఆధునిక పరిశ్రమలుగా అభివృద్ధి చెందాయి. అయితే 20వ శతాబ్దం ప్రారంభంలో వలస పాలకుల సంపూర్ణ సహకారంతో టాటా ఇనుము-ఉక్కు కర్మాగారం ఏర్పాటుచేసాడు. మొదటి ప్రపంచ





రైతాంగం, గిరిజనులు, కార్మికవర్గం, పెట్టీబూర్జువా విప్లవకారుల వంటి విప్లవకర సామాజిక శక్తుల ప్రాబల్యం వలనా, వారి పోరాటాల ఒత్తిడి వలన మాత్రమే జరిగిందని గుర్తుంచుకోవాలి. 20వ శతాబ్దంలోని స్వాతంత్రోద్యమ పోరాటాన్ని సరిగా అర్థం చేసుకోవాలంటే, దానిని, బ్రిటీషు సామ్రాజ్యవాదులు ఈ దేశంలో కాలుపెట్టిన నాటినుండి వారితో పోరాడుతూవున్న రైతాంగం తదితర పీడిత ప్రజానీకపు భూస్వామ్య వ్యతిరేక సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాల కొనసాగింపుగా చూడాలి. అదే సమయంలో బ్రిటన్ పారిశ్రామిక పెట్టుబడి దశనుండి ఫైనాన్స్ పెట్టుబడి దశకు పరివర్తన చెందిన క్రమంలో, అది భారతదేశంపై అదనంగా రుద్దిన నూతన రూపాలలోని దోపిడీ పీడనలనూ దాని సామ్రాజ్యవాద ప్రయోజనాలనూ విధానాలనూ, తత్ఫలితంగా మనదేశంలోని వర్గ సంబంధాలలో వచ్చిన మార్పులనూ అర్థం చేసుకోవలసి వుంది. అంతేకాదు, 18, 19 శతాబ్దాల నాటి రైతాంగ, ప్రజాపోరాటాల వెల్లువకు భిన్నంగా నూతన చారిత్రక శక్తులు యీస్వాతంత్రోద్యమ వెల్లువలో ముఖ్య పాత్రధారులుగా ముందుకు వచ్చాయి.

## *బ్రిటీషు వలస విధానాలు*

పారిశ్రామిక పెట్టుబడి పాలన క్రింద సాగిన వలస పీడనకు తోడుగా సామ్రాజ్యవాద దశలో ఫైనాన్స్ పెట్టుబడి పీడన కూడా మనదేశంపై పెరిగింది. పారిశ్రామిక పెట్టుబడి దశలో భారతదేశం నుండి ముడి పదార్థాలను, సహజ వనరులను కొల్లగొడుతుండిన వలసవాదులు క్రమంగా భారతదేశంలో జనుము, జవుళి వంటి పరిశ్రమల స్థాపనకు పూనుకోసాగారు. ప్లాంటేషన్‌లలో పెట్టుబడులు పెట్టసాగారు. సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసమే అయినా మెల్లగా ప్రారంభమయిన ఈ పరిశ్రమలు పారిశ్రామిక కార్మికవర్గం అనే నూతన చారిత్రక శక్తి రంగస్థలం పైకి రావడానికి దోహదం చేసాయి. మరోవంక దళారీ వర్తక వర్గం బడా బూర్జువావర్గంగా అభివృద్ధి చెందసాగింది. ఈ ఆధునిక భారత బూర్జువావర్గం పుట్టుకనుండీ సామ్రాజ్యవాద ప్రయోజనాలతో ముడిపడిన సొంత ప్రయోజనాలు కలిగిన దళారీ వర్గంగానే వుండింది. భారతదేశంలో ఇంగ్లీషు పాలనకు ఈ వర్గం నమ్మదగిన మిత్రుడని వలస పాలకులు దాన్ని ప్రోత్సహించారు కూడా. అయితే ఈ దళారీ బూర్జువా వర్గానికి సామ్రాజ్యవాదంతో ఎలాంటి వైరుధ్యమూ లేదని అర్థం కాదు, ఆ వైరుధ్యం వైషమ్య పూరితమైనది కాదు, మైత్రీ పూర్వకమైనది.

భారతదేశంలో బ్రిటీషు వలస పాలన ప్రారంభమైన నాటినుండి రైతాంగం, ఆదివాసులు భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా వలసపాలనకు వ్యతిరేకంగా లెక్కలేనన్ని తిరుగుబాట్లు చేసారని మనకు తెలుసు. విడివిడిగా జరిగిన ఈ తిరుగుబాట్లన్నీ అణచివేయబడినప్పటికీ అవి 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దేశవ్యాప్త పోరాటంగా పరిణమించాయి. భూస్వామ్యవర్గాల నాయకత్వం వలన ఆ మహత్తర పోరాటం ఓటమి పాలయింది. కానీ బ్రిటీషు వలసపాలనను అది పునాదులతో సహా కుదిపివేయ గలిగింది. వలస పాలకులు భారతదేశంలో తమ పాలనకు స్థానిక శక్తుల మద్దతు అవసరమని గుర్తించారు. జమిందార్లు, రాజులు, నవాబులు వంటి భూస్వామ్య వర్గాలతో చెలిమిచేసారు. 600 పైగా వుండిన స్వదేశీ

సంస్థానాల ఫ్యూడల్ ప్రభువులు ప్రత్యేకించి బ్రిటీషు పాలనకు తుదికంటా మద్దతుగా నిలిచారు.

స్థానిక ఫ్యూడల్ వర్గాలతోనూ, అభివృద్ధి చెందుతున్న దళారీ బూర్జువావర్గంతోనూ వున్న బలమైన మైత్రి భారతదేశంలో బ్రిటన్ పాలనను శాశ్వతం చేయగలదని వారు విశ్వసించారు కూడా. ఆ ఆత్మవిశ్వాసంతోనే బ్రిటీషు ఇండియాను బ్రిటన్ తన సామ్రాజ్యానికి మూలస్థంభంగా చేసుకుంది. భారత సైన్యాన్ని పెద్ద ఎత్తున విస్తరింపజేసి దానిని తన సామ్రాజ్య విస్తరణకు, పరిరక్షణకు వాడుకుంది. వాయవ్య సరిహద్దు ప్రాంతంలో, బర్మాలో దురాక్రమణ యుద్ధాలు సాగించింది. ఈజిప్టు, సూడాన్‌లలో భారత సేనలను వుపయోగించింది. ఇదంతా భారత ప్రభుత్వపు ఖజానాపై పెను భారాన్ని మోపింది. బ్రిటీషు ఇండియా బడ్జెట్‌లో మిలిటరీ వ్యయం 1881-82 లలో 41.9 శాతం కాగా అది 1904-05 నాటికి 51.1 శాతానికి పెరిగింది. ఇలా పెరుగుతున్న వ్యయాన్ని సమకూర్చుకోవడం కోసం పెద్ద ఎత్తున పన్నులు విధించసాగింది.

ప్రభుత్వానికి అతి పెద్ద ఆదాయ వనరుగా వుండిన భూమిశిస్తు 1881-82, 1901-02 మధ్య కాలంలో, విపరీతమయిన కరువుకాటకాలు తాండవిస్తుండగా కూడా 19.67 కోట్ల నుండి 23.99 కోట్లకు పెరిగింది. వలస పాలన ఫలితంగా అప్పటికే వ్యవసాయంలో ప్రవేశించిన వ్యాపార పంటలు, విపరీతమయిన భూస్వామ్య పీడన ఫలితంగా రైతాంగం దివాళాతీసి అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఈ పరిస్థితులలో పన్నుల భారం రైతాంగాన్ని మరింత కుంగదీసింది. జమిందారీ, రైత్వారీ ప్రాంతాలు రెంటిలో కూడా రైతాంగ పోరాటాలు పెల్లుబికాయి. అధిక పన్నులకు, అధికకౌలుకు, వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాట్లు, వుద్యమాలు 19-20 శతాబ్దాలలో కొనసాగాయి.

ఆదాయవనరులను పెంచుకోవడం కోసం ప్రభుత్వం అడవి చట్టాలను తెచ్చి, ఆదివాసులు సాంప్రదాయకంగా అడవిపైన, అటవీ వుత్పత్తులపైన కలిగివుండిన హక్కులను హరించి వేసింది. 1967 నుండి రిజర్వు ఫారెస్టులను ప్రకటించి గిరిజనుల జీవనాధారమైన పోడు వ్యవసాయాన్ని నిషేధించింది, ఆంక్షలకు గురిచేసింది. అటవీ ఉత్పత్తులపై తన గుత్తాధిపత్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించింది. ఇలా జీవనాధారమే ప్రశ్నార్థకంగా మారిన గిరిజన రైతాంగం తెగించి పోరాడక తప్పని స్థితిలోకి నెట్టివేయబడింది. భారతదేశ చరిత్రలో గిరిజనులు అతి తరచుగానూ, అత్యంత తీవ్రస్థాయిలోనూ బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ వచ్చారు. గిరిజన పోరాటాల వెల్లువ 1857 తర్వాత కూడా నిరంతరాయంగా కొనసాగింది.

## *గిరిజన రైతాంగ పోరాటాలు*

1870-80లలో అటవీ ప్రాంతాలపై వలస ప్రభుత్వపు కబంధహస్తాలు బిగుసుకు పోవడంతో మరోసారి గిరిజన రైతాంగ పోరాటాలు పెల్లుబికాయి. 1855లో వీరోచితమైన సంతాల్ తిరుగుబాటు అణచివేయబడిన తర్వాత 1870లో ఖేర్వార్ లేదా సఫహర ఉద్యమం పెల్లుబికింది. నైక్‌డా గిరిజనులు(గుజరాత్) తిరుగుబాటు చేసారు. 1882లో కచార్‌లోని కచా నాగాలు తిరుగుబాటు జరిపారు. 1900లో విశాఖపట్టణం ఏజన్సీ ప్రాంతంలో కొర్ర మల్లయ్య అనే





కొండదొర నాయకత్వంలో గిరిజనులు తిరుగుబాటు జరిపారు. 1879-80లో రంప పితూరీ జరిగింది. కోయ, కొండదొరలు ఈ ప్రాంతంలో 1840, 1845, 1858, 1861, 1862 లలో కూడా తిరగబడ్డారు. అయితే 1872 రంప పితూరీ అతి పెద్ద తిరుగుబాటు. 1886లో అదే ప్రాంతంలో గిరిజనులు రామదండుగా ఏర్పడి తిరుగుబాటు జరిపారు.

1899-1900 లో, అత్యంత ప్రసిద్ధి చెందిన గిరిజన తిరుగుబాటు, బిర్సాముండా నాయకత్వంలో ఛోటా నాగపూర్ ప్రాంతంలో జరిగింది. 1879లో మహారాష్ట్రలో రామోషీలు, వాసుదేవ్ బలవంత్ ఫాడ్కే నాయకత్వంలో తిరుగుబాటు జరిపారు. 1883లో కోలీలు తిరగబడ్డారు. 1910లో జగదల్‌పూర్ ప్రాంతంలో బస్తర్ రాజాకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగింది. 1914లో ఖోండులు ఒరిస్సాలోని దసపల్లా సంస్థానంలో తిరుగుబాటు జరిపారు. ఛోటా నాగపూర్ ఒరాన్‌లు, ముండాలు కూడా 1914లో తిరుగుబాటు జరిపారు. 1917లో మణిపూర్ గిరిజనులు, మయూర్‌బంజ్ సంతాల్‌లు తిరుగుబాటు జరిపారు. రాజస్థాన్‌లోని భిల్లులు 1913లో భిల్లు రాజాకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపారు.

ఈ గిరిజన రైతాంగ పోరాటాలన్నీ ప్రధానంగా అడవిపైన సాంప్రదాయక హక్కులకోసం అటవీ ఉత్పత్తులపై హక్కుల కోసం జరిగినవే. అయితే అవి బ్రిటీషు రాజ్యాధికారాన్ని సవాలుచేసి తమ సాంప్రదాయక అధికారాన్ని పునఃస్థాపించుకోవాలనే లక్ష్యంతో జరిగినవి. 20వ శతాబ్దంలో జాతీయోద్యమ కాలంలో ఈ రైతాంగ తిరుగుబాట్లలో కొన్ని ఆధునిక భావాలు కలిగిన వారి ప్రభావంలోకి వచ్చినమాట నిజమే. అయితే 19వ శతాబ్దం అంతటా ఈ పోరాటాలు ప్రధానంగా సాంప్రదాయక నాయకత్వం క్రిందనే జరిగాయని దృష్టిలో వుంచుకోవాలి.

## *రైతాంగ పోరాటాలు*

వలస పాలనా కాలంలో స్వయం సంపూర్ణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నమై గ్రామీణ ప్రాంతంలో వలస పాలకులు ప్రవేశపెట్టిన నూతన భూస్వామ్య సంబంధాల ప్రాతిపదికపై విపరీతంగా పెరిగిపోయిన దోపిడీ పీడనల ఫలితంగా రైతాంగం దివాళా తీసింది. వర్తక పంటల ప్రవేశంతో రైతాంగం అప్పుల పాలయింది. వడ్డీ వ్యాపారులు గ్రామీణ ప్రాంతంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి రైతాంగాన్ని జలగల్లా పీల్చివేయ సాగారు. సహజంగానే ఈ పరిస్థితులు పెద్ద ఎత్తున రైతాంగంలో అసంతృప్తికి, అలజడికి కారణమయ్యాయి. 1859-60లో బెంగాల్‌లో నీలిమందు రైతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు జరిపారు. దక్షిణ మలబారు ప్రాంతంలోని మోప్లా రైతాంగం భూస్వామ్యానికి వ్యతిరేకంగా 1982-1985లో, 1896లో తిరుగుబాట్లు జరిపారు. 1836-1919 మధ్య కాలంలో మోప్లాలు మొత్తం 28 సార్లు తిరగబడ్డారు.

మహారాష్ట్ర దక్కన్ ప్రాంతంలో పత్తి పంటతో దివాళాతీసిన రైతాంగం విపరీతంగా పెరిగిన భూమిశిస్తుకు వ్యతిరేకంగా, రుణగ్రస్తతకు వ్యతిరేకంగా, మార్వాడీ వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా 1875 పోరాడారు. అదేవిధంగా బెంగాల్‌లో 1873లో పాబ్నా ప్రాంతంలోని రైతాంగం జనుము పండించి దివాలాతీసారు. రైతులు రైతుల సమాఖ్యలను ఏర్పాటు చేసుకుని

## మొదటి అధ్యాయం

# వలసవాదం:
# అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం

కార్మికవర్గం గణనీయమైన రాజకీయశక్తిగా రంగస్థలం మీది కొచ్చిన దగ్గరనుండే అది వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూవచ్చింది. చార్టిస్టు ఉద్యమము, చార్టిస్టు పత్రికలు వలసవాదానికి వ్యతిరేకంగా విస్తృతంగానే ప్రచారం చేసాయి. చార్టిస్టు నాయకుడు ఎర్నెస్టుజోన్సు, స్వదేశంలో స్వేచ్ఛను హరించడం కోసం ఇంగ్లండు వలసలలో యుద్ధాలు సాగిస్తున్నదంటూ దాని వలస విధానాన్ని ఎండగట్టాడు. అతడు భారతదేశంలో తిరుగుబాటు (1857) గురించి సరిగ్గానే ఊహించి చెప్పగలిగాడు. రాబర్టు ఓవెన్ 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని కీర్తించాడు. ఇలా, చార్టిస్టు ఉద్యమకాలం నుండే అంతర్జాతీయ కార్మిక ఉద్యమంలో వలసవాద వ్యతిరేక సాంప్రదాయం వుంటూ వచ్చింది.

మార్క్సు, ఎంగెల్స్‌లు వలసలకు, వలసలపై ఆధిపత్యం చలాయిస్తున్న పెట్టుబడిదారీ దేశాలకు మధ్యగల సంబంధాన్ని, కార్మికవర్గ విప్లవంపై వలసల, జాతీయ విముక్తి పోరాటాల ప్రభావాన్ని శాస్త్రీయంగా విశ్లేషించారు. వెనుకబడిన, అనాగరిక ప్రపంచంలో నాగరికతను, సంస్కృతిని వ్యాపింపజేయడం ద్వారా పెట్టుబడిదారీ సామ్రాజ్యాలు వలసలలో పాలన సాగించడం వలసదేశాల మేలు కోసమే నంటూ బకూనునిస్టుల వంటివారు చేసే వాదనలను వారు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. "***ఇతర జాతుల నణచివేసే జాతి తన సంకెళ్ళను తానే తయారు చేసుకుంటుంది***"[1] అని మార్క్సు బకూనునిస్టులతో చర్చలో పేర్కొన్నాడు. బెర్న్‌స్టీన్ "***పెట్టుబడిదారీ విధానపు సంస్కృతిని వ్యాపింపజేసే కర్తవ్యం***"[2]గా వలసవాదాన్ని సమర్థించడాన్ని మొదటి ఇంటర్నేషనల్ నగ్నమైన జాత్యహంకార పూరితమైన వలసవాద సమర్థనగా త్రోసిపుచ్చింది.

మార్క్సు, ఎంగెల్స్ ప్రపంచంలో ఎక్కడ జాతీయ విముక్తి పోరాటాలు జరిగినా సమర్థించారు. ఇంగ్లండు కార్మికవర్గం ఐరిష్ జాతీయ విముక్తి ఉద్యమానికి మద్దతునివ్వాలని కోరారు. "***ఇంగ్లాండులో కార్మికవర్గం అధికారంలోకి వస్తే ఐర్లాండులో బ్రిటీషు ఆధిపత్యం కూలదోయవచ్చుని నేను చాలాకాలంగా నమ్మాను. అయితే ఇందుకు పూర్తిగా వ్యతిరేకమైనదే సరియైనదని లోతైన అధ్యయనం ద్వారా గ్రహించాను. ఐర్లాండు సమస్యను పరిష్కరించుకునే వరకు ఇంగ్లాండు కార్మిక వర్గం ఏమీ సాధించజాలదు. కీలకమైన మీట ఐర్లాండులో వుంది. అందుకే మొత్తం మీద సామాజిక ఉద్యమానికి ఐరిష్ సమస్య అంత ప్రాముఖ్యత గల విషయం.***"[3]

వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలకూ సోషలిస్టు విప్లవానికీ మధ్యగల సంబంధాన్ని వారు గుర్తించారు. "రివల్యూషన్ యిన్ చైనా అండ్ యిన్ యూరప్" అన్న వ్యాసంలో మార్క్సు యిలా అన్నాడు : "***వింతగానూ విడ్డూరమైన (paradoxical) విషయంగానూ***





అత్యంత బలవంతుడిగా విర్రవీగిన జారు నియంతృత్వం పునాదులతో సహా కదిలిపోయింది. తిరుగుబాటు ఓడిపోయిందిగాని రష్యా విప్లవం ప్రపంచ వ్యాప్తంగా పీడిత ప్రజల పోరాటాలకు బ్రహ్మాండమైన వుత్తేజాన్ని కలుగజేసింది. ఈ విప్లవం భారత జాతీయ విప్లవకారులపై జాతీయవాదులపై బలమైన ముద్రను వేసింది.

మరొవంక సామ్రాజ్యవాదంలో సాధారణ సంక్షోభ పరిస్థితులు తీవ్రం కాసాగాయి. బ్రిటన్‌లో పారిశ్రామిక మాంద్యం నెలకొంది. సంక్షోభ పరిస్థితులు తీవ్రం కాసాగాయి. సహజంగానే ఈ పరిస్థితులలో బ్రిటన్ తన సంక్షోభ భారాన్ని భారతదేశంపై మోపడం కోసం ప్రయత్నించింది. ఫలితంగా వలస పీడన అణచివేత మరింత తీవ్రతరమయ్యాయి.

ఈ పరిణామాలన్నీ ఒక వంక పీడిత ప్రజలను పోరాటపథంలోకి తేసాగాయి. మరోవంక కాంగ్రెస్ అనుసరిస్తున్న మితవాద విధానాలను విడనాడి, బ్రిటీషు పాలకులపై ఒత్తిడి తేవడానికై ఆందోళనా మార్గం చేపట్టాలనే అతివాద ధోరణి కాంగ్రెస్‌లో పెరగసాగింది. అప్పటికే ఐరిష్ జాతీయ విప్లవకారుల ప్రభాపంతో, రష్యన్ నిహిలిస్టు విప్లవకారుల ప్రభావంతో జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు ప్రారంభం కాసాగాయి. 1890 ల నాటికే చాపేకర్ సోదరులు, సావర్కర్ విప్లవ కార్యకలాపాలు సాగించసాగారు. బెంగాల్‌లో 1905 నుండి యుగంతర్ అనే విప్లవకారుల పత్రిక వెలువడసాగింది. పెట్టీ బూర్జువా స్వభావం కలిగిన ఈ జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు వ్యక్తిగత చర్యలకే పరిమితం. అయినప్పటికీ ఈ చర్యలు దేశ ప్రజలలో సామ్రాజ్యవాదులను తరిమివేయాలనే దేశభక్తియుత విప్లవ భావాలను వ్యాపింపజేయడానికి తోడ్పడ్డాయి హిందూ పునరుద్ధరణవాద వైఖరిని కలిగి వుండడం తొలినాటి ఈ విప్లవకారులలోని మరొక బలహీనత.

ఈ పరిస్థితులలో కాంగ్రెస్‌లో అతివాదులు మితవాదుల మధ్య చీలిక వచ్చింది. గోఖలే తదితరులను మితవాదులుగా, తిలక్ తదితరులను అతివాదులుగా చెబుతారు. అయితే ఈ అతివాదులు, మితవాదుల మధ్య పోరాట మార్గంలో విభేధాలే తప్ప లక్ష్యం మాత్రం ఒక్కటేనని విస్మరించరాదు. 'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అని నినదించిన తిలక్ డొమినియన్ స్టేటస్(అధినివేశ ప్రతిపత్తి) ని అంగీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగానే వుండేవాడు. అరవింద ఘోష్ మరొక ముఖ్యమైన కాంగ్రెస్ అతివాది. ఆయన, గాంధీ కంటే ముందుగానే స్వదేశీ, సహాయ నిరాకరణ, సామాజిక బహిష్కరణ వగైరా రాజకీయ ఆందోళనా కార్యక్రమాన్ని – ఒక్క అహింసాయుత పోరాటం అన్న వంచనాత్మక పోరాట పద్ధతిని మినహాయించి – రూపొందించాడు. కానీ ఆయన కౌలు లేదా పన్నుల నిరాకరణను మాత్రం, ఆది దేశ భక్తులైన జమీందారులకు హానిని కలుగజేస్తుందన్న కారణంతో చేపట్ట నిరాకరించాడు. అంటే కాంగ్రెస్ ఏ వర్గాల మౌలిక ప్రయోజనాల పరిరక్షణ కోసం స్థాపించబడిందో ఆ ప్రయోజనాల చట్రంలోనే, ఆ లక్ష్యాల సాధనకోసమే, ఒత్తిడి – రాజీ – ఒత్తిడి అనే పద్ధతిలోనే పోరాడాలనే విషయంలో అతివాద మితవాద పక్షాలమధ్య విబేధాలు లేవు. అతివాదులు అనబడేవారు ప్రజాసమీకరణ ద్వారా ఒత్తిడి తేవాలని వాంఛించారంతే.

1906 కలకత్తా కాంగ్రెస్ సెషన్‌లో అతివాదులు ఆధిపత్యం సాధించారు. అతివాదులు కొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. ఆ కార్యక్రమంలోని ముఖ్యాంశాలు:

1. కాంగ్రెస్ మొట్టమొదటిసారిగా స్వరాజ్య సాధన తన లక్ష్యంగా ప్రకటించింది. బ్రిటీషు సామ్రాజ్యంలో భాగంగానే, వలస పాలన కింద యిచ్చే స్వపరి పాలనను స్వరాజ్యంగా వారు భావించారు.
2. విదేశీవస్తు బహిష్కరణ.
3. స్వదేశీ వుద్యమం(దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం, స్వదేశీ వస్తువులను వాడడం).
4. జాతీయ విద్యావ్యాప్తికి కృషి చేయడం.

ఈ కార్యక్రమం దళారీ బూర్జువావర్గపు ఆకాంక్షలకు అద్దం పడుతుంది. విచక్షణాయుత పన్నుల విధానం వలన ఇంగ్లీషు పారిశ్రామిక వస్తువులతో పోటీ పడలేని బూర్జువావర్గం విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ నినాదాలతో పోటీని తట్టుకోవాలని ప్రయత్నించింది. స్వాతంత్రోద్యమ కాలమంతటా ఈ నినాదాలు అమలులోనే వున్నాయి. ఈ స్వదేశీ వుద్యమం భారత బూర్జువావర్గం బలపడడానికి దోహదం చేసింది. విదేశీవస్తు బహిష్కరణ పిలుపిచ్చిన బడా బూర్జువావర్గం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి గాని, ఉత్పత్తి సాధనాలకోసం ప్రత్యేకించి ఆధునిక యంత్రాలకోసం సామ్రాజ్యవాదంపై ఆధారపడకుండా స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి గాని ప్రయత్నించలేదు. ఒకవంక తన పారిశ్రామిక వస్తువులను అమ్ముకోవడం కోసం స్వదేశీ నినాదాన్ని వల్లిస్తూనే మరోవంక అది తన పరాధీనతను కొనసాగించింది.

ఇదే కాలంలో జాతీయ భావాలకు కేంద్రంగా వున్న బెంగాల్‌ను విభజించడం ద్వారా జాతీయ భావాల వ్యాప్తిని నిరోధించాలని పాలకులు భావించారు. బెంగాల్‌ను విభజించారు. బెంగాల్ విభజన అప్పటికే ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తికి నిప్పంటించింది. పెద్ద ఎత్తున బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా పోరాటం పెల్లుబికింది. బూర్జువావర్గ ప్రయోజనాలను ప్రతిబింబించిన స్వదేశీ నినాదం ఈ పోరాటంలో ముందుకు వచ్చింది. స్వదేశీ ఆందోళన తరువాత భారత బూర్జువా వర్గం గణనీయంగానే పుంజుకోగలిగింది.

ఈ ఉద్యమకాలంలోనే భారత కార్మికవర్గం తాను ఒక నూతన చారిత్రక శక్తిగా రంగప్రవేశం చేస్తున్నట్లుగా ప్రకటించింది. 1908లో తిలక్‌కు ఆరేళ్ళ శిక్ష విధించినందుకు గానూ బొంబాయిలో వేలాదిమంది కార్మికులు మిలిటెంట్ పోరాటాలకు దిగారు. తిలక్‌కు విధించిన ఆరు సంవత్సరాల శిక్షకుగాను 1928 జూలై 23 నుండి 28 వరకు ఆరు రోజులు రాజకీయ సమ్మె జరిపారు. భారత కార్మికవర్గపు మొట్టమొదటి రాజకీయ సమ్మె ఇది. ఈ సమ్మెను దృష్టిలో వుంచుకునే లెనిన్ భారత కార్మికవర్గం ఒక రాజకీయ శక్తిగా అవతరించిందని వ్యాఖ్యానించాడు.

బెంగాల్ విభజన ద్వారా జాతీయ శక్తులు బలపడ్డాన్ని, జాతీయ ఐక్యత ప్రదర్శింపబడడాన్ని గమనించిన వలస పాలకులు తమ నిర్ణయాన్ని పునరాలోచించడానికి సిద్ధపడ్డారు. అయితే





జాతీయ విప్లవకారులలోని చరిత్ర పట్ల భావవాద దృక్పథాన్ని తొలగించి ప్రజాపంథాలోకి మరల్చి శాస్త్రీయమైన కార్మికవర్గ దృక్పథాన్ని సమకూర్చడం ద్వారా వారితోమిలిటెంట్ కమ్యూనిస్టు పార్టీని నిర్మించే అవకాశాలు ఆనాడు వున్నాయి. నిజానికి విదేశాలలోని జాతీయ విప్లవకారులు స్వయంగా కమ్యూనిస్టు పార్టీని నిర్మించాలని ప్రయత్నించారు కూడా.

## వివరణలు


1. దాదాభాయి నౌరోజి
2. సురేంద్రనాథ్ బెనర్జీ
3. ఆన్ ఇండియా అండ్ హర్ ప్రాబ్లమ్స్, పే. 39.
4. మై లైఫ్ అండ్ మిషన్, పే.3.
5. సుమిత్ సర్కార్, మోడర్న్ ఇండియా, పే.224-25.
6. అదే పుస్తకం, పే. 226.

*కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యవర్గ కమిటీలనుండి మాత్రమే దీనిపట్ల నిరసలు నమోదైవున్నాయి. నేటికీ చౌరీ చౌరావద్ద పోలీసుల స్మారక చిహ్నమే వుంది తప్ప ఆ రైతు అమరవీరులకు మాత్రం ఎలాంటి స్మారక చిహ్నమూ లేదు."*[5]

చౌరీచోరా సంఘటనతో గాంధీకి వుద్యమ విరమణకు సాకు దొరికింది. బ్రహ్మాండంగా పురోగమిస్తున్న సహాయ నిరాకరణ వుద్యమాన్ని గాంధీ విరమించాడు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో సహా ఎవ్వరినీ సంప్రతించకుండా గాంధీ యిలా పోరాట విరమణ జరపడంతో కాంగ్రెస్ ప్రతిష్ట, గాంధీ ప్రతిష్ట కూడా దెబ్బతిన్నాయి. 1922 మార్చి 10న వుద్యమం విరమించబడిన తరువాత గాంధీని అరెస్టు చేసారు. గాంధీ అరెస్టుకు ఎలాంటి నిరసనా వ్యక్తంకాలేదు.[6] ఉద్యమం సద్దుమణిగింది.

1920లో ఏడాదిలో స్వరాజ్యం తెస్తానని శపథం చేసిన గాంధీ పైన ప్రజలలో భ్రమలు సడలసాగాయి. కాంగ్రెస్ వుద్యమంలోనూ వెలుపలా వున్న దేశభక్తులైన యువకులలో ఈ పోరాట విరమణ చాలా అసంతృప్తికి దారితీసింది. వారు విప్లవ మార్గాన్ని చేపట్టసాగారు. గాంధేయ పంథాకు ముందునుండీ అస్థిత్వంలో వున్న సాయుధపోరాట పంథా తిరిగి ముందుకు వచ్చింది. దేశవ్యాప్తంగా విప్లవకారుల కార్యకలాపాలు విస్తరించసాగాయి. ఇదే సమయంలో అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో మన్యం గిరిజన రైతాంగ పోరాటం ఉవ్వెత్తున సాగింది. మరోవంక భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి నవయువకులు బోల్షివిక్ ప్రభావంతో సోషలిజం ధ్యేయంగా ప్రజలను చరిత్ర నిర్మాతలుగా గుర్తిస్తూ విప్లవ పంథాను ముందుకు తేవడానికి కృషిచేయ సాగారు.

1924లో కిరాతకుడైన కలకత్తా పోలీసు కమీషనర్‌ను మట్టుబెట్టిన జాతీయ విప్లవకారులు ఉరికంబమెక్కారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించగల వీరోచిత జాతీయ విప్లవకారుల వారసత్వాన్ని కొనసాగించిన గోపీనాథ్‌సాహా "నా ప్రతి రక్తపు బొట్టు భారతదేశంలోని ప్రతి ఇంట్లో స్వేచ్ఛా బీజాలను మొలకెత్తించాలి" అంటూ ప్రకటించి దేశప్రజలను వుత్తేజితులను చేసాడు. 1923లో సచీంద్రనాథ్ సన్యాల్, జోగేష్‌చంద్ర ఛటర్జీ తదితరులు హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్‌ను ఏర్పాటుచేసారు. ఈ సంస్థ కార్యకలాపాలు బీహారునుండి పంజాబుదాకా విస్తరించాయి. ఒక మనిషిని మరో మనిషి పీడించే అన్ని పద్ధతులను తొలగించడాన్ని కూడా వారు తమ లక్ష్యంగా పేర్కొన్నారు.

ఈ విధంగా సహాయ నిరాకరణ వుద్యమానికి గాంధీ విద్రోహం తర్వాత ఒకవంక విప్లవకారులు సాయుధపోరాట ప్రత్యామ్నాయాన్ని అన్వేషిస్తుండగా రెండవవంక భారత కార్మికవర్గం తన అగ్రగామిదళం కమ్యూనిస్టు పార్టీని నిర్మించుకునే క్రమం ప్రారంభమైంది. గాంధీ విద్రోహంతో అప్రతిష్టపాలైన కాంగ్రెస్ నిస్తబ్దతకు గురైంది. ఇటువంటి పరిస్థితులలో భారత జాతీయోద్యమంపై కార్మికవర్గ నాయకత్వాన్ని నెలకొల్పవలసిన చారిత్రక కర్తవ్యం, చారిత్రక అవకాశాలు కూడా మిలిటెంట్ కార్మికవర్గపు నాయకత్వశక్తిగా ఆవిర్భవిస్తున్న కమ్యూనిస్టు పార్టీముందు నిలిచాయి. నిష్కళంక దేశభక్తులుగా ధైర్యసాహసాలకు త్యాగనిరతికి ప్రతీకలుగా నిలుస్తున్న భారత





బెంగాల్ విభజనను రద్దుచేయించిన ఖ్యాతి కాంగ్రెస్‌కు దక్కనివ్వరాదని వారు భావించారు. పెద్ద ఎత్తున నిర్బంధకాండకు పూనుకున్నారు. అతివాద నాయకులందరిని జైళ్ళలో కుక్కారు. నిర్బంధకాండతో వుద్యమం వెనుకపట్టు పట్టిన తరువాతనే 1911లో బెంగాల్ విభజనను రద్దుచేసారు. ఒకవంక నిర్బంధకాండను అమలుచేస్తూనే మరోవంక మింటో-మార్లే సంస్కరణలను తెచ్చారు. ఈ సంస్కరణల ప్రకారం కేంద్ర శాసనసభలో పరోక్షంగా ఎన్నుకోబడిన కొందరు సభ్యులను చేర్చుకుంటారు. అయితే వారు మైనారిటీగా వుంటారు. అంటే అధికారమంతా బ్రిటీషు ప్రభుత్వం చేతుల్లోనే వుంటుంది. ఇక రాష్ట్ర శాసనసభలలో పరోక్షంగా ఎన్నుకోబడిన సభ్యులసంఖ్య మెజారిటీగా వుంటుంది కానీ రాష్ట్ర శాసనసభలకు పాలనా యంత్రాంగంమీద గానీ ప్రభుత్వ ఆదాయ వ్యయాలమీద గానీ ఎలాంటి అధికారం వుండదు. అంటే అధికారంలో ఎలాంటి వాటా ఇవ్వకుండానే కేవలం అలంకారప్రాయమైన శాసనసభల ప్రవేశంతో కాంగ్రెస్‌ను బుజ్జగించాలని చేసిన సంస్కరణలివి.

### *జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు*

కాంగ్రెస్ అతివాదుల కార్యక్రమంతో పద్ధతులతో కూడా విసిగిపోయిన మధ్యతరగతి దేశభక్త యువతరం విప్లవమార్గం చేపట్టింది. 1902 నాటికి కలకత్తాలో మిడ్నాపూర్‌లో అనుశీలన సమితి పనిచేయసాగింది. అది 1906 నుండి యుగంతర్ అనే వారపత్రికను ప్రచురించసాగింది. అనుశీలనసమితి కార్యకలాపాలు వేగంగా విస్తరించసాగాయి. ప్రత్యేకించి తూర్పు బెంగాల్‌లో ఈ సంస్థ నిర్మాణం పటిష్టంగా సాగింది. 1911లో బెంగాల్ విభజన రద్దయిన తర్వాత కూడా విప్లవకారుల కార్యకలాపాలు మరింత విస్తరించాయి. పంజాబ్, ఢిల్లీ, యు.పి.లలో రాస్‌బిహారీ బోస్ తదితరుల కార్యకలాపాలు విస్తరించాయి. పారిస్, జెనీవా, శాన్‌ఫ్రాన్సిస్కో, బెర్లిన్‌లలో జాతీయ విప్లవకారుల గ్రూపులు పనిచేయసాగాయి. 1913లో అమెరికాలో గదర్‌పార్టీ ఏర్పడింది. గదర్‌పార్టీ అంతకు ముందటి జాతీయ విప్లవకారులకన్నా మరింత ప్రగతిశీలమైనదిగా కొంత విశాల దృక్పథం కలిగినదిగా ఆవిర్భవించింది. సెక్యులర్ భావాలు, సైన్యాన్ని నిర్మించి బ్రిటీషు పాలకులతో దీర్ఘకాలం పోరాడాలన్న అవగాహన వారికి వుండడం విశేషం. ఇలా మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభం కావడానికి ముందే దేశంలోను, విదేశాల్లోనూ జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి. మరోవంక కాంగ్రెస్ నిస్తబ్దతలోకి జారిపోయింది.

## మొదటి ప్రపంచ యుద్ధ కాలం

సామ్రాజ్యవాదంలోని సాధారణ సంక్షోభం తీవ్రదశకు చేరడంతో అది సామ్రాజ్యవాద శక్తుల మధ్య ప్రపంచ మార్కెట్ పునర్విభజన కోసం ప్రపంచయుద్ధానికి దారితీసింది. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో భారత రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులలో గణనీయమైన మార్పులు సంభవించాయి.

యుద్ధకాలంలో భారత బూర్జువా వర్గం భూస్వామ్యవర్గాలు ప్రభు భక్తితో బ్రిటీషు

పాలకవర్గాలకు దన్నుగా నిలిచాయి. కాంగ్రెస్ యుద్ధానికి మద్దతు ప్రకటించింది. ఇంకా కాంగ్రెస్ రాజకీయాలలోకి రాని గాంధీ దక్షిణాఫ్రికా నుండి, బ్రిటీషు సామ్రాజ్యం విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న దృష్ట్యా తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేస్తూ రాణీకి లేఖ రాసాడు. ప్రపంచ యుద్ధం ఫలితంగా భారతదేశంలో నిర్బంధం పెరిగింది. డిఫెన్స్ ఆఫ్ ఇండియా ఆక్ట్ ప్రకటించబడింది. పెద్ద ఎత్తున స్వాతంత్రోద్యమకారుల్ని, విప్లవకారుల్ని జైళ్ళల్లో కుక్కారు.

ఈ యుద్ధ పరిస్థితులు భారత బూర్జువా వర్గానికి వరంగా పరిణమించాయి. యుద్ధ కాంట్రాక్టులపై ఆధారపడి వేగంగా అది అభివృద్ధి చెందింది. అధికధరలు, నిత్యజీవితావసర వస్తువుల కొరతతో సాధారణ ప్రజానీకం కడగండ్లపాలై యుద్ధభారాన్ని మోసిన కాలంలో సామ్రాజ్యవాదుల విశ్వసనీయ సేవకునిగా భారత బడా బూర్జువావర్గం తన ప్రాబల్యాన్ని విస్తరింపజేసుకుంది. ఈ పారిశ్రామిక విస్తరణ భారత కార్మికవర్గం బలపడ్డానికి కూడా దోహదం చేసింది. 1900 సంవత్సరంలో రిజిస్టర్‌కాబడిన కంపెనీల సంఖ్య 1,360. వాటి పెట్టుబడి 36.82 కోట్లు. కాగా 1914లో కంపెనీల సంఖ్య 2,553, వాటి పెట్టుబడి 72.10 కోట్లు. భారతదేశంలో కనీస స్థాయిలో పారిశ్రామికాభివృద్ధి బ్రిటీషు సామ్రాజ్యవాద ప్రయోజనాల కవసరమని ప్రభుత్వం యుద్ధకాలంలో గుర్తించింది. 1916లో అది ఇండియన్ ఇండస్ట్రియల్ కమీషన్‌ను ఏర్పాటుచేసింది. యుద్ధకాలంలో జాయింట్ స్టాక్ కంపెనీల సంఖ్య 2,553 నుండి 2,789కి పెరిగింది. వాటి పెట్టుబడులు 72.10 కోట్ల నుండి 106.61 కోట్లకు పెరిగాయి. వస్త్ర పరిశ్రమలో కార్మికుల సంఖ్య 2,60,000 నుండి 2,82,000లకు పెరిగింది. బట్టల ఉత్పత్తి మూడింట ఒకవంతు పెరిగింది. యుద్ధకాలంలో సంపాదించిన లాభాలతో టాటా ఐరన్ స్టీల్ కంపెనీ 1915లో, 1919లో రెండు జల విద్యుత్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఇండస్ట్రియల్ కమీషన్ ఎక్సైజ్‌సుంకాలు పెరగవని హామీయిచ్చింది. భారతీయ పెట్టుబడిదారుల లాభాలు విస్తృతంగా పెరిగి పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు సరిపోని పరిస్థితి నెలకొంది.

ఈ పారిశ్రామిక ప్రగతితో పాటు కార్మికుల సంఖ్య గణనీయంగా పెరగింది. భారీ యంత్రాలున్న పరిశ్రమలలో 1919లో 13.65 లక్షల కార్మికులు వుండేవారు. ఇందులో 3.06 లక్షల మంది కాటన్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్లులలో, 1.40 లక్షల మంది కాటన్ జిన్నింగ్ ఫాక్టరీలలో 2.76 లక్షల మంది జూట్ ఫాక్టరీలలో, 1.26 లక్షల మంది రైల్వే ఫాక్టరీలలో పనిచేసేవారు. 2.08 లక్షల మంది బొగ్గుగని కార్మికులు వుండేవారు. యుద్ధకాలంలో కార్మికవర్గం ఒకవంక సంఖ్యరీత్యా బలపడినా జీవన ప్రమాణాలరీత్యా దిగజారిపోయింది. ఈ పరిస్థితులు యుద్ధానంతర కాలంలో బ్రహ్మాండమైన కార్మికవర్గ పోరాటవెల్లువకు దారితీసాయి.

## *జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు*

యుద్ధ పరిస్థితిని వుపయోగించుకుని భారతదేశాన్ని విముక్తం చేయాలని భారత జాతీయ విప్లవకారులు తమ కార్యకలాపాలను ముమ్మరం చేసారు. ఒక దశలో దేశంలోని సైన్యం 15 వేలవరకు కూడా పడిపోయింది. ఈ పరిస్థితిని వుపయోగించుకుని యుద్ధంలో బ్రిటన్ శత్రువులైన





దమనకాండతో వుద్యమాన్ని అణచివేయడానికే సమకట్టింది. ఒక యేడాదిలో స్వరాజ్యం సాధించిపెడతానని లేదా ప్రాణాలర్పిస్తానని గాంధీ చేసిన శపథం వీగిపోయింది. వలస పాలకులు ఎంతమాత్రం కాంగ్రెస్ డిమాండును అంగీకరించే పరిస్థితి కనబడడం లేదు. మరోవంక పోరాటం బ్రహ్మాండంగా విస్తరిస్తూ గాంధేయ పరిధులలో ఏమాత్రం ఇమడక వున్నతస్థాయికభివృద్ధి చెందే ధోరణి కనబడసాగింది.

1919 ఏప్రిల్ 12న సత్యాగ్రహులు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను గురించి గాంధీ ఒక ప్రకటన విడుదల చేసాడు:

**ఊరేగింపులు చేయకూడదు. సంఘటిత ప్రదర్శనలు చేయకూడదు. హర్తాళ్ళు చేయకూడదు. పోలీసు ఆజ్ఞలన్నింటినీ తప్పనిసరిగా పాటించాలి. హింసకు తావుండరాదు. రాళ్ళు విసరకూడదు. ట్రామ్‌కార్లను ట్రాఫిక్‌ను నిరోధించరాదు. ఎవరికి వ్యతిరేకంగానూ ఒత్తిడి చేయరాదు. బహిరంగ సభలలో చప్పట్లు కొట్టకూడదు; ఆమోదిస్తూ లేదా వ్యతిరేకిస్తూ ఎలాంటి వ్యక్తీకరణలు చేయరాదు; సిగ్గు సిగ్గు అని కేకలు వేయకూడదు; హర్షధ్వానాలు చేయవద్దు; సంపూర్ణమైన నిశ్చలత్వాన్ని పాటించాలి. వాలంటీర్ల నిర్వాహకుల ఆదేశాలు పాటించాలి.**

ఈ విధంగా ప్రజాచైతన్యాన్ని, ప్రజల సంఘటిత పోరాటశక్తిని నిర్వీర్య పర్చడానికి గాంధీ తన సత్యాగ్రహ వుద్యమాన్ని రూపొందించాడు. అయితే ఒకవంక గాంధీ 'మహాత్ముని' పట్ల భక్తిప్రపత్తులు ప్రకటిస్తూనే ప్రజలు ఈ నిబంధనలన్నింటినీ తరచుగా వుల్లంఘిస్తూనే వచ్చారు. నిర్బంధాన్ని ప్రతిఘటిస్తూ వచ్చారు. దేశమంతటా మిలిటెంట్ పోరాటాలు సర్వసాధారణమయ్యాయి. ప్రజలు తిరుగుబాట్లు చేసారు. కోర్టులు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ ఆఫీసులు, రవాణా కమ్యూనికేషన్లు ప్రజల ఆగ్రహానికి గురయ్యాయి. ఈ కాలంలోనే కాదు స్వాతంత్రోద్యమ కాలమంతటా ప్రజలు గాంధేయవాద పరిమితులను వుల్లంఘించి వీరోచితంగా పోరాడారు. ( భారత స్వాతంత్రోద్యమం శాంతియుత పద్ధతులలోనే సాగిందనడం పచ్చి అవాస్తవం. ఆ కాలమంతటా ప్రజలు మిలిటెంటు పోరాటాలు సాగించారు. వేలాదిమంది స్వాతంత్రోద్యమంలో ప్రాణాలర్పించారు.)

సహజంగానే ఇది దళారీ బూర్జువావర్గానికి గాంధీకి ఆందోళన కలిగించింది. ఇంతలో చౌరీచోరాలో శాంతియుతంగా ప్రదర్శన జరుపుతున్న ప్రజలపై నిష్కారణంగా దాడికి దిగిన పోలీసు మూకలను ప్రజలు పోలీసు స్టేషన్‌లోకి తరిమి నిప్పంటించారు. 22 మంది పోలీసులు చనిపోయారు. ఈ సంఘటన భారత బడా బూర్జువా వర్గం, గాంధీల దేశభక్తిని పరీక్షించే ఒక గీటురాయి *"చౌరీ చౌరా కేసులో నిందితులైన 255 మందిలో 172 మందికి తొలుత సెషన్సు కోర్టు మరణ శిక్ష విధించింది. (చివరికి 19మంది ఉరితీయబడ్డారు.) ఇది ఆ సంఘటన బ్రిటీషువాళ్ళను ఎంతగా బెంబేలెత్తించిందో తెలియజేస్తుంది. చనిపోయిన 22 మంది పోలీసులకు గాను 172 మందిని బలిగొనడం కోసం జరిగిన యీ పాశవిక ప్రయత్నం పట్ల జాతీయోద్యమం నుండి దాదాపుగా ఎలాంటి నిరసన రాకపోవడమనేది ఒక అవమానకరమైన విషయంగానే మిగిలిపోక తప్పదు. యం.యన్.రాయ్ ప్రవాస కమ్యూనిస్టు పత్రిక, వాన్‌గార్డ్,*

భారతదేశంలో మహమ్మద్ అలీ, షౌకత్ అలీ అనే సోదరులు ఖిలాఫత్ కమిటీని ఏర్పాటుచేసారు. దేశ వ్యాప్తంగా ముస్లింలు ఈ ఖిలాఫత్ వుద్యమంలో సమీకృతులు కాసాగారు. ఈ వుద్యమంలో భాగంగానే ముహజీర్ వుద్యమం సాగింది. పెద్ద ఎత్తున ఆఫ్ఘనిస్తాన్‌కు వలస పోయి ఇస్లాం గడ్డపై జీవించాలని ముహజిర్లు భావించారు.

ఈ విధంగా దేశవ్యాప్తంగా ప్రజా అసంతృప్తి వెల్లువెత్తుతుండగా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ సహాయనిరాకరణ వుద్యమానికి పిలుపునిచ్చింది. గాంధేయవాద పరిధులను ప్రజలు లెక్కజెయ్యలేదు. మిలిటెంట్ పోరాటాలు వువ్వెత్తున సాగాయి. ఉద్యమం దేశవ్యాప్త స్వభావాన్ని విశాల ప్రజా స్వభావాన్ని సంతరించుకుంది.

1920-21 లలో ప్రజా వుద్యమం ఉధృతమైంది. 1920 సెప్టెంబర్‌లో కాంగ్రెస్ అహింసాయుత సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించింది. "శాంతియుతమైన, న్యాయబద్ధమైన పద్ధతుల్లో స్వరాజ్యాన్ని సాధించడం" తన లక్ష్యమని అది ప్రకటించింది. సహాయ నిరాకరణోద్యమ కార్యక్రమంలోని మూడు అంశాలు:

1. శాసన సభలను, కోర్టులను, విద్యాసంస్థలను, బిరుదులను, బహిష్కరించడం.
2. ఇంటింటా రాట్నంపై నూలు వడకడం.
3. పన్నుల నిరాకరణ.

ఇందులో పన్నుల నిరాకరణ తప్పితే మరేదీ బ్రిటీషు ప్రభుత్వానికి ఎలాంటి యిబ్బంది కలిగించేవి కావు. పన్నుల నిరాకరణకు సమయం ఆసన్నం కాలేదని మొదటి రెండు అంశాలను మాత్రమే గాంధీ అమలులోకి తెచ్చాడు. ప్రభుత్వ యంత్రాంగం పైనా, ఆస్తుల పైనా దాడులు చేస్తూ ప్రభుత్వాన్ని స్తంభింపజేసే దిశగా విస్తరిస్తున్న వుద్యమానికి గాంధీ ఈ కార్యక్రమాన్ని యివ్వడం ద్వారా ఆచరణలో వుద్యమం బ్రిటీషు ప్రభుత్వాన్ని కూలదోసే విప్లవ పోరాటంగా పరిణమించకుండా అడ్డుకోవాలని ఆశించాడు. ఈ పరిమితమైన కార్యక్రమంపై సైతం పెద్ద ఎత్తున ప్రజలు కదిలారు.

ఈ కార్యక్రమంతో గాంధీ ఒక్క ఏడాదిలో స్వరాజ్యాన్ని సాధిస్తానని బీరాలు పలికాడు. అయితే ప్రజలు గాంధీ చెప్పిన అహింసా మార్గంలో కాక తమకు తెలిసిన మిలిటెంట్ పద్ధతుల్లోనే అతి తరచుగా పోరాడారు. ఇదే కాలంలో ఉత్తరప్రదేశ్‌లో, కేరళలో రైతాంగ పోరాటాలు ముందుకు వచ్చాయి. కార్మికవర్గపు సమ్మెల వెల్లువ ప్రారంభమైంది. భారత కార్మికవర్గం సంఘటిత ట్రేడ్ యూనియన్ పోరాటాలకు దిగింది. అంతేగాక అఖిల భారత స్థాయిలో తన సంఘటిత నిర్మాణంగా ఏ.ఐ.టి.యు.సి.ని ఏర్పరచుకుంది. ఇవన్నీ గాంధీకి దళారీ బూర్జువావర్గానికీ ఎంతమాత్రమూ మింగుడుపడని పరిణామాలే.

గాంధీ ఖిలాఫత్ వుద్యమంపై కూడా తన సత్యాగ్రహ పద్ధతులను రుద్దగలిగాడు. స్వయంగా ఖిలాఫత్ కమిటీకి అధ్యక్షుడయ్యాడు కూడా. ఈ ప్రజా బలాన్నంతటినీ బ్రిటీషు పాలకులపై ఒత్తిడితెచ్చి స్వరాజ్యాన్ని సాధించాలని ఆశించాడు. అయితే ప్రభుత్వం మాత్రం





జర్మనీ, టర్కీల సహాయంతో తిరుగుబాటు జరపాలని వారు ప్రయత్నాలు చేసారు. బెంగాల్‌లో 1914-15మధ్య బాగా జతిన్ నాయకత్వంలో విస్తృతంగా విప్లవచర్యలు సాగాయి. రాస్‌బిహారీ బోస్, సచిన్ సన్యాల్ తదితరులు కూడా చురుగ్గా కార్యకలాపాలు సాగించారు. జర్మనీ నుండి ఆయుధాలను సేకరించడం కోసం నరేంద్ర భట్టాచార్జీ(ఎమ్.ఎన్.రాయ్)ని జావాకి పంపారు. అయితే ఈ ప్రయత్నాలు విఫలమయ్యాయి. బెర్లిన్‌లో వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ, భూపేంద్రనాథ్ దత్ తదితరులు ఈ కాలంలోనే భారత స్వాతంత్ర్య కమిటీ(బెర్లిన్ కమిటీ)ని స్థాపించారు.

అమెరికాను స్థావరంగా చేసుకుని అమెరికా కెనడాలలోని భారతీయులలో విప్లవకార్యకలాపాలు సాగిస్తున్న గదర్‌పార్టీ, బెర్లిన్ కమిటీ, బాగా జతిన్, రాస్‌బిహారీ బోస్‌లు సమన్వయంతో భారతదేశంలో సైనిక తిరుగుబాటు కోసం ప్రయత్నించారు. మొట్టమొదట పంజాబును సైనిక తిరుగుబాటు ద్వారా విముక్తి చేసి అటుపిమ్మట 1925 వరకు మొత్తంగా భారతదేశాన్ని విముక్తం చేయాలనేది వీరి పథకం. గదర్‌పార్టీ పెద్ద ఎత్తున ఆయుధాలను సేకరించి పంపబోతున్నదని తెలిసి దేశంలోని విప్లవకారులు తమ కార్యకలాపాలు ముమ్మరం చేసారు. విదేశాలలోని భారత సైనికులతో గదర్‌పార్టీ సంబంధాలు నెలకొల్పుకుంది. దేశంలో సైతం అనేక సైనిక రెజిమెంట్లతో విప్లవకారులు బలమైన సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఈ తిరుగుబాటు ప్రయత్నాలు భారత జాతీయ విప్లవకారుల పాక్షిక పరిణతికి అద్దం పడతాయి. వారింకా విప్లవంలో ప్రజల పాత్రను గుర్తించక పోయినప్పటికీ, స్వాతంత్ర్యం కోసం సుదీర్ఘమైన పోరాటాన్ని చేయాలని గుర్తించడం, సైనిక తిరుగుబాటు ద్వారా ఒక ప్రాంతాన్ని విముక్తం చేసుకుని పురోగమించడం అనే వ్యూహాన్ని చేపట్టడం, తొలినాటి విప్లవకారుల విడి విడి వ్యక్తిగత చర్యలకన్నా గుణాత్మకంగా భిన్నమైనవి. అయితే ఈ పథకం మొదట్లోనే విఫలమైంది. తిరుగుబాటు పథకాన్ని సవివరంగా ఏజెంట్ల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం విప్లవకారులకన్నా ముందుగానే దెబ్బ తీసింది. తిరుగుబాటు భావాలు సోకిన పంజాబులోని రెజిమెంట్లను నిరాయుధం చేసింది. తిరుగుబాటులో పాల్గొవడం కోసం స్వదేశానికి తిరిగివచ్చిన విప్లవకారులను అరెస్టు చేసింది. అయినప్పటికీ గదర్ విప్లవకారుల విప్లవకార్యకలాపాలు దేశంలోని విప్లవోద్యమానికి వుత్తేజాన్నిచ్చాయి. అదేకాలంలో గదర్‌పార్టీ నాయకత్వంలో జరిగిన కామగాటుమారు పోరాటం ప్రత్యేకించి విప్లవకారులను, దేశభక్తులను వుత్తేజితులను చేసింది.

భారత విప్లవకారుల పథకాలు విఫలమయ్యాయి. కానీ దేశ ప్రజలలో బ్రిటీషు పాలకుల పట్ల క్రోధమూ, సాయుధపోరాటం ద్వారా వలస పాలకులను తరిమి కొట్టాలనే భావనా వ్యాపించడానికి దోహదపడ్డాయి. మొదటి ప్రపంచ యుద్ధకాలంలోనే జరిగిన అక్టోబర్ విప్లవ ప్రభావంతో భారత జాతీయ విప్లవకారులు సోషలిజంవేపు కమ్యూనిజం వేపు మొగ్గుచూప సాగారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకోసం జరిగిన ప్రయత్నాలలో భారత జాతీయ విప్లవకారులు గణనీయమైన పాత్ర నిర్వహించారు. ఆ తరువాతి కాలంలో ఏర్పడిన హెచ్.ఆర్.ఏ. ఒక మనిషిని ఒక మనిషి దోచుకోవడాన్ని అంతం చేయడాన్ని కూడా తన లక్ష్యంగా పేర్కొంది. విప్లవకారుల ధైర్యసాహసాలు, తెగింపు, త్యాగనిరతి వృధాకాలేదు. యుద్ధానంతర కాలంలో భారత ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం జరిపిన మహత్తర పోరాటాలకు అది

వుత్తేజాన్నిచ్చింది. సామంతహోదా కోసం మాత్రమే పోరాడుతున్న కాంగ్రెస్ నాయకత్వం సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదాన్ని మాటల్లోనే అయినా యివ్వక తప్పని పరిస్థితిని కల్పించిన ప్రజా పోరాట వెల్లువలో జాతీయ విప్లవకారులు ఒక ముఖ్య భూమికను నిర్వహించారు.

యుద్ధకాలంలో కాంగ్రెస్‌లోని అతివాదులు, మితవాదులు కలిసిపోయి మరీ బ్రిటన్‌కు మద్దతుగా నిలిచారు. దక్షిణాఫ్రికా నుండి రాణి పురమాయింపుపై 1915లో భారతదేశానికి తిరిగివచ్చిన గాంధీ, తిలక్‌తో కలసి యుద్ధ నిధులను వసూలుచేసాడు కూడా. ఈ రాజభక్తికి మెచ్చి వలస పాలకులు దేశీయపాలన(హోమ్‌రూల్) ప్రసాదిస్తారని వారు ఆశపడ్డారు. తిలక్, అనీబిసెంట్లు హోమ్‌రూల్ లీగ్ స్థాపించి దేశీయ పాలనకోసం ప్రచారాన్ని సాగించారు. అయితే మాంటేగ్ బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపిస్తానని హామీ యివ్వడంతో అనీబిసెంట్ ప్లేటు ఫిరాయించి విధేయురాలిగా మారిపోయింది. తిలక్ సైతం ఈ వుద్యమంలో ఆసక్తిని కోల్పోయాడు.

బ్రిటీషు పాలకుల కోరికపై యుద్ధ చర్యల్లో సహకరించడం కోసం గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చాడు. యుద్ధకాలమంతటా అతడు సామ్రాజ్యవాద యుద్ధం కోసం సైన్యంలో చేరమని ప్రజలలో ప్రచారం సాగించాడు. యుద్ధనిధులు వసూలుచేసాడు. గాంధీ తన అహింసా సిద్ధాంతాన్నిమాన మారణహోమం సాగిస్తున్న సామ్రాజ్యవాదులకు బోధించే ప్రయత్నం మాత్రం చేయలేదు, యుద్ధాన్ని వ్యతిరేకించలేదు. ఇది, గాంధీ అహింసా సిద్ధాంతం పీడిత ప్రజల పోరాట హక్కును, ఆత్మరక్షణ చేసుకునే హక్కును, క్రూర పాలనను కూలదోసే హక్కును నిరాకరించి, ప్రజలను నిరాయుధం చేసి సామ్రాజ్యవాద పాలకుల ముందు నిలిపేది మాత్రమేనని రుజువు చేస్తుంది.

ఇదే కాలంలో గిరిజన, రైతాంగ పోరాటాలు పెల్లుబుకుతూనే వున్నాయి. నల్లమల చెంచులు ఈ కాలంలోనే కడప, నెల్లూరు ప్రాంతంలో పోరాటాలు సాగించారు. రంప మరోసారి 1916లో తిరగబడింది. అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో 1922-24లో జరుగనున్న అతి పెద్ద తిరుగుబాటుకు యిది నాంది మాత్రమే. బస్తర్, దసపల్లా గిరిజనులు, ఛోటానాగపూర్ ఒరాన్‌లు, ముండాలు, మయూర్‌బంజ్ సంతాల్‌లు, మణిపూర్ తోడె కుకీలు, రాజస్థాన్ భిల్లులు ఈ కాలంలోనే వీరోచిత పోరాటాలు సాగించారు. మరోవంక బీహార్‌లోని చంపారన్ రైతాంగ పోరాటం, గుజరాత్‌లోని కేడా రైతాంగ పోరాటం ప్రముఖంగా ముందుకు వచ్చాయి. దక్షిణ భారతదేశం, బెంగాల్ తదితర ప్రాంతాలలో భిన్న రూపాలలో అగ్రకులాలకు వ్యతిరేకంగా కుల వుద్యమాలు కూడా వ్యాప్తిచెందాయి. ఈ విధంగా యుద్ధానంతర కాలంలో బ్రహ్మాండమైన దేశవ్యాప్త ప్రజా వెల్లువకు భూమిక సిద్ధమైంది.

## యుద్ధానంతర వెల్లువ

యుద్ధం ప్రభావం వలన దేశవ్యాప్తంగా నెలకొన్న అస్తవ్యస్త ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాల పతనం, పెచ్చుపెరిగిపోయిన నిరుద్యోగం, కార్మికవర్గంలో తీవ్ర అసంతృప్తికి, సమ్మెపోరాటాల వెల్లువకు దారితీసింది. యుద్ధానంతర కాలంలోని కార్మికవర్గ వుద్యమంపై,





అస్పష్టంగానే వుంచి ఎవరికి తోచిన రీతిలో వారు వ్యాఖ్యానించగలిగే విధంగా చేసాడు. ఈ విధంగా గాంధీ ప్రజలలోని అన్ని సెక్షన్లను తన నాయకత్వం కిందకి తెచ్చుకోవాలని ప్రయత్నించాడు. ఇలా దళారీ బూర్జువా వర్గం, భూస్వామ్య వర్గాలు ప్రబలమైన భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక ప్రజాపోరాటం వెల్లువ నేపథ్యంలో తమ ప్రయోజనాలను పరిరక్షించగల అత్యంత సమర్ధుడైన నాయకుణ్ణి తయారు చేసుకున్నాయి. అయితే ఆ వర్గాల నాయకుడే భారత పీడిత ప్రజల నాయకుడుగా చలామణీ కాగలగడం ఆధునిక భారత చరిత్రలోని అత్యంత విషాదకరమైన అంశం.

### *రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం*

ఒకవంక మాంటెగ్-ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల తతంగం నడుపుతూనే మరోవంక బ్రిటీషు పాలకులు పెద్ద ఎత్తున నిర్బంధకాండకు పూనుకున్నారు. పెద్ద ఎత్తున విప్లవకారులపై విచారణలు జరిపి ఉరిశిక్షలు విధించసాగారు. స్థానికాధికారులకు అసాధారణ అధికారాలను కట్టబెట్టే నల్లచట్టాలను తీసుకు రావాలని రౌలట్ కమిటీ సూచించింది. 1919లో రౌలట్ చట్టం తయారయింది. ప్రభుత్వం అవసరమని భావించిన ఏ వ్యక్తినయినా ఎలాంటి ఆరోపణా చూపకుండానే నిర్బంధించే అవకాశాన్ని కలగజేసే ఈ నల్లచట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహ వుద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించడానికి గాంధీ పిలుపునిచ్చాడు. బ్రహ్మాండమైన ప్రజా అసంతృప్తి వెల్లువ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహోద్యమం ప్రారంభమైంది. పాశవిక దమనకాండ ద్వారా ప్రజలకు బుద్ధిచెప్పాలని బ్రిటీషు ప్రభుత్వం నిర్ణయించింది. గాంధీ అరెస్టుకు నిరసనగా శాంతియుతంగా బహిరంగ సభ జరుపుతున్న ప్రజలను అమృతసర్‌లోని జలియన్‌వాలాబాగ్‌లో డయ్యర్ ఊచకోత కోసాడు. ఈ పాశవిక హత్యాకాండ పట్ల కాంగ్రెస్‌లోని మితవాద నాయకులతో సహా ప్రతిఒక్కరు నిరసన వ్యక్తం చేస్తుండగా, గాంధీ మాత్రం " ప్రజలు హింసకు దిగడాన్ని" ఖండించాడు. పోరాటానికి పిలుపునిచ్చి తాను "హిమాలయం అంతటి తప్పు" చేసానని పశ్చాత్తాపం వ్యక్తంచేసాడు. గాంధీ తాను ఏ వర్గాల ప్రతినిధో మొట్టమొదటిసారిగా ప్రజలముందు నగ్నంగా వెల్లడి చేసుకున్నాడు. పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నానని ప్రకటించాడు. బ్రహ్మాండమైన ప్రజా పోరాట వెల్లువకు నాయకునిగా ముందుకు రావడం, ఆ ప్రజలనే హింసకు పాల్పడ్డారని నిందించడం, వలస పాలకుల పాశవిక దమనకాండను నిశ్శబ్దంగా ఎలాంటి ప్రతిఘటనా లేకుండా ఆమోదించాలని ప్రజలను డిమాండు చేయడం గాంధీ చివరికంటా కొనసాగించాడు. వలస పాలకులకు ఇంతకన్నా కావలసిందేమీ లేదు కాబట్టి గాంధీని మహాత్ముడిగా నిలబెట్టారు.

### *సహాయ నిరాకరణ ఉద్యమం*

ఇదేకాలంలో యుద్ధంలో టర్కీ ఓడిపోవడంతో బ్రిటన్ ఖలీఫా అధికారాలపై టర్కీరాజ్యపు సరిహద్దులపైన పరిమితులను విధించింది. దీనికి వ్యతిరేకంగా ఖిలాఫత్ వుద్యమం ప్రారంభమైంది.

*తట్టుకపడినా గానీ దాని మూలం భారత దేశంలోనే వుండి వుంటుంది."*[3]

భారత బడా బూర్జువా వర్గానికి ప్రజానీకాన్ని తన వెనుక సమీకరించగల విప్లవ కార్యక్రమమేదీ లేనందున, మతం, పునరుద్ధరణవాదం ఆ రాజకీయ పాత్రను నిర్వహించడం దానికి అవసరమైంది. అలా అవి కాంగ్రెస్ సంస్థపైన అనివార్యంగానే ఆధిపత్యం వహించింది. ***"భారత దేశంలో నువ్వు రాజకీయాల గురించి మాట్లాడాలంటే, నువ్వు తప్పనిసరిగా మతం పరిభాషలో మాట్లాడాల్సిందే."***[4] వివేకానందుని యీ వ్యాఖ్య భూస్వామ్యంతో వియ్యమందిన బూర్జువా వర్గపు ఆనాటి మత రాజకీయ దృక్పథాన్ని చక్కగా వ్యక్తం చేస్తుంది.

కాంగ్రెస్ సెక్యులర్ సంస్థగా కనపడాలని ఎంతగా ప్రయత్నించినప్పటికీ దాని నాయకత్వం హిందూ మతోన్మాద శక్తులతో, హిందూ మహాసభతో సన్నిహిత సంబంధాలను నెరపుతూనే వచ్చింది. భూస్వామ్య వ్యతిరేక లేదా సామ్రాజ్యవాద వ్యతిరేక కార్యక్రమం లేని ఆ సంస్థకు మతమే ప్రజలను సమీకరించే సాధనమైంది. తిలక్ నాయకత్వంలోని కాంగ్రెస్ అతివాద గ్రూపు రాజకీయాలలోకి మతాన్ని పెద్ద ఎత్తున దిగుమతి చేసింది. కాంగ్రెస్ సాంఘిక సంస్కరణలకు బదులుగా మత పునరుద్ధరణవాదం వేపు మొగ్గసాగింది. ఆ క్రమంలో అది బలమైన పునరుద్ధరణవాద ధోరణులు కలిగిన సంస్థగా పరివర్తన చెందింది. మతాన్ని రాజకీయాలకు కలగాపులగం చేయడమనేది తిలక్‌తో ప్రారంభమై గాంధీతో తారస్థాయి చేరింది. హిందూ-ముస్లిం ఐక్యతను ప్రబోధిస్తూనే గాంధీ వాస్తవానికి హిందూ పునరుద్ధరణవాదం కోసం నిలిచాడు. ముస్లీం పునరుద్ధరణవాదం, మతోన్మాదం కూడా వాటికి ప్రతిగా అభివృద్ధి చెందాయి. తరువాతి కాలంలో కనీవినీ ఎరుగనంతటి మత మారణకాండకు కారణమైన హిందూ-ముస్లీం విభజనలో బ్రిటీషు పాలకుల విభజించి పాలించు అన్న కుటిల నీతి కూడా కీలకమైన పాత్రనే నిర్వహించింది.

ఈ విషయాలన్నింటినీ దృష్టిలో వుంచుకుని చూస్తే గాంధీ 'మహాత్ముని'గా అవతరించడమనేది గానీ, స్వాతంత్ర్యోద్యమంపై అతడి నాయకత్వం గానీ యాదృచ్ఛికంగా సంభవించిన పరిణామాలు కావు. అవి అర్ధభూస్వామ్య వలస సంబంధాల నుండి తల ఎత్తిన నిర్దిష్ట సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, తాత్విక పరిస్థితుల నుండి పుట్టి, వాటి పరిరక్షణకోసమే నిలిచినవి. భారత దళారీ వర్గాలు, బ్రిటీషు సామ్రాజ్యవాదం బ్రహ్మాండమైన ప్రజాపోరాటాల వెల్లువను నిలవరించి తమను కాపాడగల నాయకత్వ లక్షణాలను గాంధీలో కనుగొన్నాయి. విస్తృతమైన ప్రచారం ద్వారా, వదంతుల ద్వారా సైతం గాంధీని 'మహాత్ముని'గా ప్రచారం చేయడానికి వాళ్ళు గట్టిగా కృషి చేసారు. ఇక గాంధీ తన వంతుకు తాను తన అస్పష్టమైన రాజకీయ కార్యాచరణతో, నినాదాలతో తాను పీడిత ప్రజల నిజమైన్నకాంక్షలను ప్రతిబింబిస్తున్నట్లుగా కనబడడానికి ప్రయత్నించాడు. గాంధీ ఒకవంక జమీందార్లను, సంస్థానాధీశులను స్పష్టంగానే సమర్థిస్తున్నప్పటికీ, రైతాంగం అతడు తమకు భూస్వామ్యం నుండి విముక్తిని ప్రసాదిస్తాడని ఆశించారు. భూమిలేని గ్రామీణ ప్రజలు అతడు తమకు భూములిప్పిస్తాడని ఆశించడం కనబడుతుంది. సత్యసంధునిగా పేరుమోసిన గాంధీ ఎన్నడూ యిలాంటి ప్రచారాలను ఖండించలేదు. స్వాతంత్ర్యం అన్న భావనను అతడు ఎప్పుడూ





పోరాటాలపై రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావం సోషలిస్టు సిద్ధాంతాల ప్రభావం గణనీయంగా పడింది. అక్టోబర్ విప్లవ ప్రభావానికి గురైన కార్మిక నాయకులు, కార్యకర్తలు కొందరే అయినా వారి కృషితో కార్మికవర్గ వుద్యమంలో వామపక్ష విభాగం ఆవిర్భావానికి బీజాలు పడ్డాయి. భారతదేశంలోని పారిశ్రామిక అశాంతి రష్యాలోని విప్లవానికి ముందటి కాలాన్ని తలపించేదిగా వుందని, ఒక ప్రభుత్వ నివేదిక పేర్కొంది. 1918-21 మధ్య పెల్లుబికిన సమ్మెల వెల్లువ కార్మికవర్గం బలమైన శక్తిగా ఆవిర్భవించడాన్ని సూచిస్తుంది. బొంబాయి వస్త్ర పరిశ్రమ కార్మికులు లక్షమందికి పైగా 1919లో నెలరోజులు సమ్మెచేసారు. ఉన్ని మిల్లు కార్మికులు 17 వేలమంది కార్మికులు 1919లో ఏడువారాల పాటు సమ్మెచేసారు. టాటా ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్ కార్మికులు నలభైవేల మంది నెలరోజులు సమ్మెచేసారు. 1920 చివరికల్లా దేశంలోని పారిశ్రామిక కేంద్రాలన్నీ పారిశ్రామిక అశాంతితో ఆందోళనతో నిండిపోయాయి. ఈ నేపథ్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ వెల్లువ ప్రారంభమైంది.

యుద్ధం జరుగుతుండగానే, ప్రత్యేకించి రష్యాలో జారుకూలదోయబడిన తరువాత బ్రిటీషు ప్రభుత్వం భారత ప్రజానీకం విప్లవకరమైన విముక్తి మార్గాన్ని చేపట్టకుండా నివారించాలని రాజ్యాంగ సంస్కరణల కోసం కమిటీని వేసింది. మాంటేగ్-ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల రూపంలో కంటితుడుపు చర్యగా కొన్ని సంస్కరణలు ప్రకటించింది. రాజ్యాంగ సంస్కరణలను ప్రతిపాదించడంద్వారా అది తాను స్థానిక స్వపరిపాలనకు సుముఖమన్న అభిప్రాయాన్ని కలిగించాలని ప్రయత్నించింది. ఆ సంస్కరణల ఆధారంగా 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా కేంద్ర రాష్ట్ర శాసనసభల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అయితే నిజమైన అధికారాలేవీ లేని ఈ కౌన్సిళ్ళ ఏర్పాటు, యుద్ధకాలం నుండీ కాంగ్రెస్ కోరుతున్న అధికారంలో వాటా ఎంతమాత్రమూ కాదు. అందువలన ఈ సంస్కరణలతో కాంగ్రెస్ నాయకత్వం కాంగ్రెస్ సభ్యులనుగాని ప్రజలనుగాని సంతృప్తి పరచలేక పోయింది. యుద్ధకాలంలో తాను ప్రకటించిన విధేయతకుగాను ప్రతఫలం కోసం కాంగ్రెస్ యిక వత్తిడి చేసే ఎత్తుగడలు చేపట్టక తప్పలేదు.

యుద్ధానంతర కాలపు జాతీయ వెల్లువలో రెండు ముఖ్యమైన పరిణామాలు ముందుకు వచ్చి, ఆ తరువాతి కాలపు చరిత్రను గొప్పగా ప్రభావితం చేసాయి. కార్మిక వర్గం ఒక బలమైన సామాజిక శక్తిగా ఆవిర్భవించడం, కార్మిక వర్గంపైనా, జాతీయవాద శక్తులపైనా కూడా బోల్షివిజం ప్రభావం రోజురోజుకీ పెంపొందుతుండడమనేది వాటిలో ఒకటి. కాగా, గాంధీ కాంగ్రెస్‌కి తిరుగులేని నాయకునిగా అవతరించడమనేది దానికి ప్రతికూల దిశగా జరిగిన మరొక పరిణామం. 'మహత్మ' గా గాంధీ అవతరణ, స్థూలంగా అతడు స్వాతంత్ర్యోద్యమంలో నిర్వహించిన పాత్ర గురించి యిక్కడ సంక్షిప్తంగా చూడడం అవసరం.

## భారత రాజకీయాలలో 'మహాత్ముడు'

వలస పాలన కిందనే తమ స్వపరిపాలనను కోరుకుంటున్న కాంగ్రెస్ నాయకత్వం, అది ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలు గాంధీ ఆనాటి నిర్దిష్ట పరిస్థితులలోతమకు తగిన నాయకుడని

గుర్తించాయి. అయితే బ్రిటీషు సామ్రాజ్యవాదంతో శత్రుత్వాన్ని కొని తెచ్చుకోకుండానూ, భూస్వామ్యంతో దళారీ బడా బూర్జువా వర్గానికి వున్న మైత్రికి దెబ్బ తగలకుండాను తమ యీడిమాండును సాధించుకోవాలని వారు వాంఛించారు. అదే సమయంలో, స్పష్టంగానే సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ప్రయోజనాలను, ఆకాంక్షలను కలిగివున్న భారత పీడిత ప్రజల జాతీయ వెల్లువకు నాయకునిగా కాంగ్రెస్ సంస్థను నిలపాలని వారు ఆశించారు. వారి యీ ఆశలను నెరవేర్చడమనేది ఏమంత సామాన్యమైన విషయమేమీ కాదు. అందుకు గొప్ప రాజనీతి చతురత, ఎలాంటి తర్కానికీ లొంగని విధంగారాజకీయపరమైన పిల్లిమొగ్గలను వేయగలిగిన అసాధారణమైన నైపుణ్యం, మార్మికతతో కూడిన భావజాలం, ఒక మత గురువుకుండే ఆమోదయోగ్యత అవసరం. రాజకీయంగాను, భావజాలపరంగాను గాంధీలో యీ లక్షణాలన్నీ వున్నాయి. అయితే అందరు గొప్ప చారిత్రక వ్యక్తుల వలెనే గాంధీ కూడా 'మహాత్ముని'గా ఆవిర్భవించింది మాత్రం ప్రధానంగా ఆనాటి నిర్దిష్ట చారిత్రక పరిణామాల, శక్తుల మూలంగానే.

గాంధీ ఎల్లప్పుడూ బ్రిటీషు పాలకుల పట్ల అచంచలమైన విశ్వాసాన్ని, విధేయతను కలిగి వుండేవాడు. ఈ విషయంలో అతను కాంగ్రెస్ ప్రముఖ నాయకులందరిలోకి అత్యంత అభివృద్ధి నిరోధక వైఖరి ప్రదర్శించేవాడు. అతడు ఆధునిక పరిశ్రమలను మాత్రమే కాదు ఆధునికమైన ప్రతిదాన్నీ, ఆధునిక వైద్యంతో సహా వ్యతిరేకించేవాడు. వర్ణాశ్రమ ధర్మంపై ఆధారపడిన పాత భూస్వామ్య గ్రామీణ వ్యవస్థను తిరిగి నెలకొల్పి, చరిత్ర గతిని వెనుకకు మరల్చాలని కలలు కనేవాడు - 'రామరాజ్యం' రావాలని వాంఛించేవాడు. ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోక ముందు నుండే, దక్షిణాఫ్రికాలో శ్వేత జాత్యహంకారానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో తన అహింస సిద్ధాంతాన్ని, సత్యాగ్రహ పోరాటాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాడు. అతడి అహింసా సిద్ధాంతం ఆచరణలో పాలక వర్గాల, వారి ప్రభుత్వాల పీడనను క్రూర అణచివేతను ప్రతిఘటించడానికి, వాటికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజలకున్న తిరుగులేని హక్కును నిరాకరిస్తుంది. నిజానికి గాంధీ అహింసా సిద్ధాంతం, స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటీషు పాలకుల పాశవిక నిర్బంధాన్ని ధిక్కరించి పోరాడుతున్న ప్రజలను నిరాయుధం చేయడానికి, వారి పోరాటాన్ని నీరుగార్చడానికి ప్రయత్నించింది. 1947 ఆగస్టు 15 విద్రోహానికి అది గణనీయంగానే తోడ్పడింది.

గాంధీ వర్గ పోరాటాన్ని వ్యతిరేకించి వర్గ సామరస్యాన్ని ప్రబోధించే ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ప్రయత్నించాడు. చంపారన్, ఖేదా రైతాంగ పోరాటాలకూ, ఆ తరువాతి కాలంలో బార్డోలి పోరాటానికీ తన యీ వర్గ సామరస్య సిద్ధాంతంతోనే నాయకత్వం వహించడానికి ప్రయత్నించాడు. తన యీ వర్గ సామరస్య సిద్ధాంతం ప్రభావం కిందకు కార్మికవర్గాన్ని కూడా తేవాలని ప్రయత్నించాడు. అహమ్మదాబాద్ వస్త్ర పరిశ్రమ కార్మికులలో గాంధేయ ట్రేడ్ యూనియన్లను నిర్మించడానికి ప్రయత్నించాడు. అతడి యీ ధర్మకర్తృత్వ సిద్ధాంతం ఆచరణలో పీడిత ప్రజల దైనందిన పోరాటాల పైన దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల ఆధిపత్యాన్ని నెలకొల్పే ప్రయత్నమే.



అయితే గాంధీని ఆకాశానికెత్తిన భారత దళారీ వర్గాలుగానీ, సామ్రాజ్యవాదులుగానీ నిజానికి ఎన్నడూ అతడి అసంబద్ధమైన, అహేతుకమైన, అచారిత్రకమైన రాజకీయ ఆర్థిక భావాలను లేదా బోధనలను ఎన్నడూ సీరియస్‌గా పట్టించుకోనూ లేదు, అమలు చేయడానికి ప్రయత్నించనూ లేదు.వారు అతడి నాయకత్వాన్ని, అతడి భావాలను జాతీయోద్యమంపైన అత్యంత విప్లవకర పరిస్థితులలో సైతం దళారీ వర్గాల ఆధిపత్యాన్ని నెలకొల్పడానికీ, కొనసాగించడానికీ అత్యంత సమర్ధవంతమైన సాధనంగా మాత్రమే భావించారు.

నిజానికి 19 వ శతాబ్దం చివరికల్లా ఒక ప్రబలమైన ధోరణిగా మారి, అటుతరువాత రాజకీయాలలోని మత తత్వంగా రూపొందిన హిందూ పునరుద్ధరణవాదంయీ హిందూ 'సన్యాసి' దళారీ వర్గాల రాజకీయ నాయకత్వాన్ని చేపట్టడానికి కొంతవరకు మార్గాన్ని సులభం చేసింది. ఈ హిందూ పునరుద్ధరణ వాదపు మూలాలు వలస పాలన కింద దారి తప్పిన సామాజికాభివృద్ధిలోనూ, ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను పరిపూర్తి చేయలేని భారత బూర్జువా వర్గపు అశక్తతలోనూ వున్నాయి.

19 వ శతాబ్దపు చివరి భాగానికి మన దేశంలో ఆధునిక పరిశ్రమలు వేళ్ళూనుకోసాయి. భారత బూర్జువా వర్గం ఒక బలమైన సామాజిక శక్తిగా ఆవిర్భవించింది. ఆ పరిస్థితులలో విడ్డూరంగా ఆధునిక శాస్త్రీయ దృక్పథం వ్యాప్తి చెందడానికి బదులుగా సహా మత పునరుద్ధరణవాదం ఒక ప్రబలమైన ధోరణిగా వ్యాప్తి చెందింది. రాంమ్మోహన్‌రాయ్ కాలంలో ప్రారంభమైన సాంఘిక సంస్కరణ వుద్యమం మత ఛాందసవాదాన్ని, మూఢ నమ్మకాలను పూర్తిగా తిరస్కరించి ఆధునిక శాస్త్రీయ దృక్పథాన్ని చేపట్టి, తద్వారా బూర్జువా ప్రజాస్వామిక విప్లవానికి భావజాలపరమైన సన్నాహాలను చేసే దిశగా పురోగమించడంలో విఫలమైంది. అందుకు బదులుగా గతాన్ని కీర్తించే, అన్నీ వేదాల్లోనే వున్నాయనే వైఖరి బలంగా వ్యాప్తి చెందింది. ఇంగ్లీషు విద్యావంతులు సంఘటితమవుతూ, బూర్జువా వర్గం బలమైన సామాజిక శక్తిగా అవతరిస్తూ వున్న ఆ సమయంలో కాలం చెల్లిన భూస్వామ్య భావజాలాన్ని తుడిచిపెట్టేసేటటువంటి బలమైన ప్రగతిశీల సంస్కరణ వుద్యమం వృద్ధి చెందడానికి బదులుగా, భూస్వామ్య సంస్కృతిని బలంగా ప్రతిబింబించే, నామమాత్రపు సంస్కరణలతో కూడిన పునరుద్ధరణవాదం బలపడడమనేది విడ్డూరమైనదిగా కనపడవచ్చు. కానీ భారత బడా బూర్జువా వర్గం భూస్వామ్య సంబంధాల శిథిలాలపై గాక వాటి ప్రాతిపదికపై పెరిగినది, దానికి భూస్వామ్య సంబంధాలను రద్దు చేయడం గాక వాటిని ఆసరాగా చేసుకోవడం అవసరం. అందువలన హిందూ పునరుద్ధరణవాదం, దాని నుండి పుట్టిన హిందూమత దురహంకారాలకు అర్ధ భూస్వామ్య వలస సంబంధాలే పునాది. కాబట్టి అది ఆధునికతతో సహజీవనం చేయడమనేది విడ్డూరమేమీ కాదు. సరికదా అది ఆనాటి నిర్దిష్ట చారిత్రక పరిస్థితుల నుండి అనివార్యంగా తల ఎత్తిన పరిణామమే.

"అత్యంత అభ్యుదయవాది", "విప్లవవాది", పైగా "సోషలిస్టు" కూడా అయిన హిందూ మత సంస్కరణవాది, "ఆధునిక దృక్పథం" కలిగిన వేదాంతి వివేకానందుడు ***"మొత్తం ప్రపంచ చరిత్రనంతా అధ్యయనం చేసి చూడండి, వున్నతమైన ఆదర్శం ఏది ఎక్కడ***

అత్యంత కీలకమైన అంశమనడంలో సందేహం లేదు. కానీ యీ వాదన అభివృద్ధి చెందిన సామ్రాజ్యవాద దేశాలలోని పెట్టుబడిదారీ విధానపు బలాన్ని, స్థిరత్వాన్ని అతిగా అంచనా వేస్తున్నది. ఆ దేశాలలో విప్లవాలను నిరాకరిస్తున్నది. వలస దేశాలలోని కమ్యూనిస్టు ఉద్యమంలోని జాతీయవాద ధోరణుల ఒక వ్యక్తీకరణే ఈ వాదన అని చెప్పవచ్చును.

5. వలసదేశాలు తప్పనిసరిగా పెట్టుబడిదారీ మార్గాన్నే అనుసరించాలా? అనే ప్రశ్నను రాయ్ లేవనెత్తాడు. కానీ పైన చెప్పిన సెక్టేరియన్ బలహీనతల వలన రాయ్, వలసదేశాలు అనుసరించడానికి అవకాశమున్న పెట్టుబడిదారీయేతర పంథాను రూపొందించడంలో విఫలమయ్యాడు. ఈ ప్రశ్న నుండి లెనిన్ వెనుకబడిన దేశాలలోని జాతీయ ప్రజాస్వామిక విప్లవం ఆయా పరిస్థితులకు అనుగుణంగా సోవియట్లను ఏర్పాటు చేయాలన్న నిర్ధారణకు వచ్చాడు. పెట్టుబడిదారీ విధానంలోకి పోకుండానే జాతీయ విముక్తి విప్లవం సోషలిజంలోకి ఎలా పయనిస్తుందనే విషయాన్ని వివరించడం జరిగింది (సప్లిమెంటరీ థీసిస్‌లోని 9 వ అంశానికి లెనిన్ చేసిన సవరణలో).

## *సవరించి ఆమోదించిన రాయ్ సప్లిమెంటరీ థీసిస్‌లోని ముఖ్యాంశాలు*

*"7. పరాధీన దేశాలలో నేడు రాజకీయ స్వాతంత్ర్యాన్ని కోరుతున్న బూర్జువా డెమోక్రటిక్ జాతీయ ఉద్యమమూ, అన్నిరకాల దోపిడీ నుండీ విముక్తిని కోరుతున్న పేదరైతుల, కార్మికుల ప్రజాఉద్యమమూ రోజురోజుకీ ఒకదాని నుండి మరొకటి దూరంగా జరుగుతున్నాయి. మొదటిది రెండవదాన్ని కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తున్నది; కొంతవరకూ సఫలమవుతున్నది కూడా. అయితే కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, ఆయా దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలూ ఈ అదుపుకు వ్యతిరేకంగా తప్పక పోరాడాలి, వలసలలోని శ్రామిక ప్రజల వర్గచైతన్యాన్ని అభివృద్ధి చేయడానికి సహకరించాలి. విదేశ పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయడమనేది వలసలలోని విప్లవంలో తొలి అడుగు. అందువలన బూర్జువా జాతీయవాద విప్లవశక్తుల సహకారం ఉపయోగకరమైనది.*

*అయితే, రైతులను, కార్మికులను సంఘటితపరచి, విప్లవంలో వారికి నాయకత్వం వహించి సోవియట్ రిపబ్లిక్‌లను ఏర్పరచేటటువంటి కమ్యూనిస్టుపార్టీలను ఏర్పాటు చేయడమనేది మొట్టమొదటి, మరియు ఆవశ్యకమైన కర్తవ్యం. ఈవిధంగా వెనుకబడిన దేశాలలోని ప్రజలు పెట్టుబడిదారీ అభివృద్ధిద్వారా కాక, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలోని వర్గచైతన్యం కలిగిన కార్మికవర్గం నాయకత్వం ద్వారా కమ్యూనిజాన్ని చేరవచ్చు."*

"9. *వాస్తవానికి, చాలా ప్రాచ్యదేశాలలో వ్యవసాయిక సమస్యను శుద్ధ కమ్యూనిస్టు సూత్రాల ప్రకారం పరిష్కరించపూనుకోవడం తీవ్రమైన తప్పిదమవుతుంది. ప్రారంభ దశలలో వలసలలోని విప్లవం భూ విభజన (దున్నేవారికే భూమి - అను.) వంటి ఎన్నో పెటీ బూర్జువా సంస్కరణ అంశాలతో కూడిన కార్యక్రమంతో కూడుకొని సాగాలి. అయితే దీని అర్థం విప్లవ నాయకత్వం బూర్జువా డెమోక్రట్ల చేతులకప్పజెప్పాలని కాదు. తద్భిన్నంగా, కార్మిక వర్గ పార్టీలు కార్మికుల సోవియట్లను ఏర్పాటు చేయడానికి కృషిచేయాలి. ప్రపంచ వ్యాపితంగా పెట్టుబడిదారీ విధానాన్ని*





***అనిపించవచ్చు గానీ యూరపు ప్రజల తదుపరి తిరుగుబాటూ, ప్రజాస్వామిక(రిపబ్లికన్) స్వేచ్ఛ కోసం ఆర్థిక వ్యవస్థ కోసం లేదా ప్రభుత్వం కోసం వారి తదుపరి ఉద్యమమూ ఏ యితర రాజకీయ కారణంపైకంటే కూడా ఎక్కువగా యూరపుకు పూర్తిగా వ్యతిరేకమైనదైన చైనాలో (celestial empire) ప్రస్తుతం ఏ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయనే దానిమీద ఆధారపడి వుండవచ్చు".[4]***

జనవరి1858 లో ఎంగెల్స్‌కు రాసిన ఉత్తరంలో మార్క్స్ భారతదేశంలోని తిరుగుబాటును అణచడం కోసం బ్రిటన్ తన సేనలనూ, ధనాన్నీ పెద్ద ఎత్తున కేటాయించవలసి వస్తున్నందువలన, ఆ తిరుగుబాటు బ్రిటన్‌లోని కార్మికవర్గ పోరాటానికి దోహదపడే వస్తుగత అంశంగా మారిందని పేర్కొన్నాడు.

***"మనుషులను, డబ్బును తనవైపు వెచ్చించాల్సినట్టు చేయడం ద్వారా భారత దేశంలోని తిరుగుబాటు (ఇంగ్లాండులో -అను.) కార్మికవర్గ పోరాటాలకు దోహదం చేసే వస్తుగత విషయమైంది."[5]***

19వ శతాబ్దం మధ్యకల్లా పెట్టుబడిదారీ విధానం, వలస బంధనాలద్వారా వెనుకబడిన ప్రపంచాన్నంతటినీ ప్రపంచ మార్కెట్‌లో భాగంగా మార్చింది. అంటే, ప్రపంచంలోని అతి విశాల భాగమైన వలసలు, అర్ధవలసలలో పెట్టుబడిదారీ విధానం పుట్టి పెరుగుతున్నది. పెట్టుబడిదారీ విధానమనే దశ వలస, అర్ధవలస దేశాల విషయంలో కూడా అనివార్యమనే మార్క్స్, ఎంగెల్స్‌లు తొలుత భావించారు. అందువలన, యూరప్‌లో విప్లవం సోషలిస్టు విప్లవదశలో వుండగా, విశాలమైన వెనుకబడిన ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతూ వుండడమనే సమస్య వారి ముందుకు వచ్చింది. అంటే యూరప్‌లో సోషలిస్టు విప్లవానికి పరిస్థితులు పరిపక్వమైనా మిగతా ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దశలో వున్న పెట్టుబడిదారీ విధానం ఆ విప్లవాన్ని అణచివేయదా? అనే ప్రశ్న ముందుకు వచ్చింది.

***"మన ముందున్న జటిలమైన సమస్య ఇది: యూరపు ఖండంలో విప్లవం అనివార్యం. పైగా అది వెనువెంటనే సోషలిస్టు స్వభావాన్ని సంతరించుకుంటుంది. అయితే అతి విస్తారమైన ప్రాంతంలో యిప్పటికీ బూర్జువా సమాజం యింకా ఎదుగుతూనే వుందనేదాన్ని దృష్టిలో వుంచుకుంటే, ఈ చిన్న మూలలో అది అణచివేయబడదా?"[6]***

సహజంగానే యీ ప్రశ్న, వలస దేశాలలోని పెట్టుబడిదారీ సంబంధాల ప్రత్యేక స్వభావాన్నీ, ఆ దేశాల సామాజికాభివృద్ధి యొక్క విశిష్ట స్వభావాన్ని వారు మరింత లోతుగా పరిశీలించేట్టుగా చేసింది. ఫలితంగా వారు యీ చిక్కుముడిని విప్పగలిగారు. వలస బంధనాలలో వున్న వెనుకబడిన దేశాలన్నీ అనివార్యంగా పెట్టుబడిదారీ దశగుండానే అభివృద్ధి చెందవలసిన అవసరం లేదని వారు గుర్తించారు. పెట్టుబడిదారీ దశ లేకుండానే ఆ దేశాలు సోషలిజాన్ని చేరుకునే అవకాశం వుందని వారు భావించారు. యూరప్‌లో విప్లవం విజయవంతం అయితే, ఆ దేశాల ఆసరాతో, మార్గదర్శకత్వంతో వెనుకబడిన దేశాల ఉత్పత్తి శక్తులనభివృద్ధి చేసుకుని సోషలిజాన్ని చేరుకోగలగడం సాధ్యమేనన్న నిర్ధారణకు వచ్చారు.

***"ఈ ఉదాహరణ వెనకబడిన దేశాలు సామాజిక సంపదగా మార్చబడిన ఆధునిక పరిశ్రమల ఉత్పాదక శక్తులను మొత్తం సమాజానికి ఉపయోగపడేలా మలచడమెలాగో చూపుతుంది. అప్పుడు మాత్రమే ఈ వెనకబడిన దేశాలు అభివృద్ధి పథంలో ఈ దగ్గరి దారిన పయనించగలవు."***[7]

ఎంగెల్స్ జీవించి వుండగానే సోషల్ డెమొక్రటిక్ ఉద్యమంలో వలసవాదాన్ని సమర్థించే ధోరణి క్రమంగా వ్యాప్తి చెందసాగింది. వలసలలో లభించే లాభాల పుణ్యమా అని మొత్తంగా యూరప్-కార్మికవర్గంతోసహా మరింత బాగా అభివృద్ధి చెందగలుగుతుందన్న అభిప్రాయం ప్రాచుర్యం పొందింది. స్టట్‌గార్ట్ కాంగ్రెస్ నాటికి రెండవ ఇంటర్నేషనల్‌లో ఈ ధోరణి బాగా బలపడింది. డచ్ సోషల్ డెమోక్రాట్ వాన్‌కోల్ ప్రతిపాదించిన "సోషలిస్టు వలస విధానం" ఆ కాంగ్రెస్‌లో తిరస్కరింపబడ్డది. కానీ ఆ తీర్మానానికి 108 ఓట్లు వచ్చాయనేది గమనార్హం. (వ్యతిరేకంగా 128 ). సామ్రాజ్యవాదపు వలస విధానం వెనుకబడిన అనాగరిక దేశాలలో విప్లవోద్యమానికి దోహదం చేస్తున్నదంటూ ఈ "సోషలిస్టు వలస విధాన" వాదులు వాదించారు.

సామ్రాజ్యవాదాన్ని, జాతుల పీడనను నిస్సిగ్గుగా సమర్థించే ఈ ధోరణికి వ్యతిరేకంగా లెనిన్ పోరాడాడు. సామ్రాజ్యవాదం గురించిన తన విశ్లేషణ సహాయంతో పెట్టుబడిదారీ విధానం జాతుల పీడన ద్వారా ఎలా పరాన్నభుక్కు జీవితం గడుపుతున్నదో వివరించాడు. జాతుల పీడనను వ్యతిరేకించనివాడు అసలు అంతర్జాతీయవాదే కాజాలడని స్పష్టం చేసాడు. జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు, అంతర్జాతీయ ఫెడరేషన్ దిశగా వేసే అడుగుగా పేర్కొన్నాడు.

లెనిన్, వలసలలోని, అర్ధవలసలలోని జాతీయ విముక్తి ఉద్యమాలు ప్రపంచ సోషలిస్టు విప్లవపు వ్యూహాత్మక రిజర్వులుగా భావించాడు;ప్రపంచ సోషలిస్టు విప్లవంలో విడదీయరాని భాగంగా పరిగణించాడు ***"సామ్రాజ్యవాదమంటే, పెట్టుబడి జాతీయరాజ్యాల చట్రాన్ని అధిగమించి పెరిగిందని అర్థం; జాతీయ అణచివేత ఒక నూతన చారిత్రక పునాదిపై విస్తరించిందనీ, తీవ్రతరమైందనీ అర్థం. అందువల్ల దీనిని అనుసరించి వచ్చే అర్థం ఏమిటంటే, ........ మనం సోషలిజం కోసం చేసే విప్లవ పోరాటాన్ని, జాతీయ సమస్యకు సంబంధించిన విప్లవాత్మక కార్యక్రమంతో తప్పక అనుసంధించాలి".***[8]

మూడవ ఇంటర్నేషనల్ తనమొదటి కాంగ్రెస్‌లోనే వలసలు అర్ధవలసల సమస్యపై తన వైఖరిని యిలా స్పష్టం చేసింది : ***"సామ్రాజ్యవాద దేశాలలోని కార్మికవర్గ పోరాటాలకు, వలసలు, అర్ధవలసలలోని పీడిత జాతుల జాతీయ విముక్తి ఉద్యమాలకు మధ్య శాశ్వతమైన, సన్నిహిత సంబంధాన్ని నెలకొల్పడం, ప్రపంచ సామ్రాజ్యవాద వ్యవస్థను అంతిమంగా ధ్వంసం చేసేందుకు మార్గం సుగమం చేయడానికై పీడిత జాతుల పోరాటాలకు మద్దతునివ్వడం తన తప్పనిసరి కర్తవ్యంగా కొమింటర్న్ భావిస్తుంది."***[9]

లెనిన్ యిలా అన్నాడు: ***"ఈ దేశాలలో జాతీయ విముక్తికోసం జరిగే ప్రజాస్వామిక-బూర్జువా ఉద్యమాలలోని ఎక్కువ విప్లవకర శక్తులకు నిశ్చయాత్మకమైన మద్దతునీయడం, వారిని పీడిస్తున్న సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా వారి తిరుగుబాటుకు, లేదా విప్లవ***





2) బూర్జువావర్గ నాయకత్వంలోని జాతీయోద్యమానికి గాక దానికి "స్వతంత్రం" గా వున్న కార్మికవర్గ ఉద్యమాలు, రైతాంగ ఉద్యమాలకు కొమింటర్న్ మద్దతు నివ్వాలని రాయ్ వాదించాడు. జాతీయ విముక్తి పోరాటాన్నీ, కార్మికవర్గ ఉద్యమాన్నీ వేటికవి స్వతంత్రమైనవిగా ఒకదానికొకటి పోటీగా నిలిపాడు. తన వాదనలకు సమర్థనగా అతడు భారతదేశంలో బూర్జువావర్గ జాతీయోద్యమానికి స్వతంత్రంగా కార్మికవర్గ రైతాంగ ఉద్యమాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పాడు. వాస్తవానికి ఆనాటి కార్మికవర్గ రైతాంగ ఉద్యమాలు "స్వతంత్రం" గా లేవు. బూర్జువా జాతీయోద్యమంతో పెనవేసుకపోయి, ప్రధానంగా బూర్జువావర్గ నాయకత్వం క్రిందనే వున్నాయి. బూర్జువావర్గ నాయకత్వం క్రిందవున్న కార్మికవర్గం, యితర శ్రామిక ప్రజలను తన నాయకత్వం క్రిందకు తెచ్చుకోవడమనేదే ఏర్పడనున్న కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కర్తవ్యంగా వుంది. జాతీయ విముక్తి ఉద్యమాన్నీ, కార్మికవర్గ ఉద్యమాన్నీ ఒకదానికొకటి స్వతంత్రమైనవిగా, పోటీగా పేర్కొవడమంటే భారత విప్లవం ప్రజాస్వామిక విప్లవ దశలో వున్నదన్న వాస్తవాన్ని చూడ నిరాకరించడమే అవుతుంది.

3. భారతదేశం భూస్వామ్యదేశం కాదనీ, పెట్టుబడిదారీ విధానం గణనీయంగా పెరిగిందనీ రాయ్ అంచనా. యుద్ధానంతర కాలంలో పెట్టుబడి మదుపులు 20 రెట్లు పెరిగాయనీ, పారిశ్రామిక కార్మికవర్గం 15% పెరిగిందనీ, దేశ జనాభాలో 80% వ్యవసాయ కూలీలుగా మారిపోయారనీ చెబుతూ రాయ్ తనవాదనను సమర్థించుకున్నాడు. అయితే అతడిచ్చిన గణాంక వివరాలేవీ వాస్తవాలపై ఆధారపడినవి కావు. కేవలం అతిశయోక్తులు మాత్రమే. అతిశయోక్తులపై ఆధారపడి చేసిన ఈ నిర్ధారణకు సహజంగానే లెనిన్ ఎలాంటి ప్రాముఖ్యతనూ యివ్వలేదు. లెనిన్ తన థీసిస్‌లలోనూ, రచనలలోనూ, ప్రసంగాలలోనూ మొదటినుండి చివరివరకూ, వలస దేశాలలోని ఉత్పత్తి సంబంధాలను **"ప్రబలమైన పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి సంబంధాలు"** గానే పేర్కొంటూ వచ్చాడు.

రాయ్ యొక్క ఈ స్వీయాత్మక అంచనా సహజంగానే, వలసలలోని కార్మికవర్గపు, కార్మికవర్గ ఉద్యమపు బలాన్ని అతిగా అంచనా వేయడానికి దారితీసింది. వెనుకబడిన దేశాల కమ్యూనిస్టు పార్టీల కోసం ప్రత్యేకించి భారత దేశంలోని కమ్యూనిస్టు పార్టీ కోసం అతడు సూచించే కార్యక్రమం యించుమించు సోషలిస్టు విప్లవ కార్యక్రమంగా వుంటూ వచ్చింది. లెనిన్, కొమింటర్న్‌ల థీసిస్‌లు, తీర్మానాలు పదేపదే నొక్కిచెప్పిన ***"రైతాంగంలో వేళ్ళూనుకున్న", "రైతాంగ ఉద్యమాల పాఠశాలలో శిక్షణపొంది రాజకీయ నాయకునిగా ఎదిగిన"*** కమ్యూనిస్టు పార్టీ నిర్మాణమూ; వ్యవసాయక విప్లవ కార్యక్రమమూ లాంఛనప్రాయమైన వల్లింపులు గానే మిగిలిపోయాయి.

4. వెనుకబడిన దేశాలలోని విప్లవాలు విజయవంతం కావడం పైనే కమ్యూనిజం విజయం ఆధారపడివుందని రాయ్ సూత్రీకరించాడు. రాయ్‌లోని ఈ సెక్టేరియన్, అతివాద ధోరణులను లెనిన్ విమర్శించాడు. ఇది ఆనాటి ఆసియా దేశాలలోని కమ్యూనిస్టులలో బలంగా వుండిన ధోరణి. వలసలను కొల్లగొట్టడమనేది, సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానం మనుగడకు

చర్చకు పెట్టడాన్ని లెనిన్ హర్షించాడు. ఈ ధోరణి పట్ల అప్రమత్తంగా వుండటం కోసమై తన ముసాయిదా థీసిస్‌లోని 11 వ అంశంలోని "బూర్జువా డెమోక్రాటిక్ విముక్తి ఉద్యమం" అనే పదబంధాన్ని "విప్లవకర విముక్తి ఉద్యమం"గా మార్చాడు. తద్వారా సంస్కరణ వాదంతో జరపవలసిన పోరాటాన్ని నొక్కిచెప్పడం జరిగింది.

వెనుకబడిన దేశాలలోని కార్మికవర్గం ఆ దేశాలలో విముక్తి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న, పాల్గొంటున్న బూర్జువా వర్గంలోని విప్లవకర విభాగంతో ఐక్యం కావాలి, సంస్కరణవాద విభాగంతో పోరాడాలి అనేది లెనిన్ ఎత్తుగడల సారాంశం. "బూర్జువా డెమోక్రాటిక్ విముక్తి ఉద్యమం" అనేది మొత్తంగా వలసలలో జరుగుతున్న విముక్తి పోరాటాలన్నింటికీ వర్తించే సాధారణ పదబంధం. ఆ ఉద్యమంలోని విప్లవకర విభాగంతో మనం ఐక్యం కావలసి వుంటుంది; ఆ ఉద్యమంలో ఒక సంస్కరణవాద విభాగం కూడా వుంది, అది సామ్రాజ్యవాదంతో రాజీపడుతూ వుంది; ఆ సంస్కరణవాద రాజీ విభాగంతో మనం పోరాడవలసి వుంటుంది, అని నిర్దిష్టంగా స్ఫురించడం అవసరమని లెనిన్ భావించాడు. అందుకోసం ఆయన తాను మొదట ఉపయోగించిన "బూర్జువా డెమోక్రటిక్ విముక్తి ఉద్యమం" అనే పదబంధానికి బదులుగా "విప్లవకర విముక్తి ఉద్యమం" అనే పదబంధాన్ని ఉపయోగించాడు. విప్లవదశ, విప్లవ స్వభావాలకు సంబంధించి యీ రెండు పదబంధాల అర్ధమూ ఒక్కటే. అందువలన యీ సవరణ కేవలం వివరణాత్మకమైనది మాత్రమే తప్ప మౌలికమైనది కాదు.

లెనిన్ థీసిస్‌తో రాయ్ మౌలికంగా విభేదించాడు:

1) లెనిన్ థీసిస్‌లోని 11 వ అంశంలోని a) ను పూర్తిగా తొలగించాలని వాదించాడు. వలస దేశాలలోని బూర్జువావర్గం సామ్రాజ్యవాదంతో రాజీపడే స్వభావం కలిగినదనీ, అందువలన దాని నాయకత్వంలోని జాతీయ విముక్తి పోరాటాలకు కొమింటర్న్ మద్దతు నివ్వరాదనేది రాయ్ వాదన. వలస దేశాలలోని బూర్జువా ప్రజాస్వామిక ఉద్యమాలకు కార్మికవర్గం మద్దతు నివ్వడమంటే పీడిత ప్రజానీకంలో జాతీయ చైతన్యం పెంపొందడానికి సహకరించడమే అవుతుందనీ, ప్రజానీకంలో వర్గచైతన్యం జాగృతం కావడాన్ని యిది అడ్డుకుంటుందనీ రాయ్ భావించాడు.

ఇది లెనిన్ అవగాహనకూ, సూత్రీకరణలకూ, ఎత్తుగడలకూ పూర్తిగా విరుద్ధమైనది.

*"ఏ దేశంలోని బూర్జువా జాతీయవాద మైనప్పటికీ పీడనకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడిన ఒక సాధారణ ప్రజాస్వామిక సారాన్ని కలిగి వుంటుంది. మనం బేషరతుగా సమర్ధించవలసింది ఆ ప్రజాస్వామిక సారాన్నే."*[4] అంతేకాదు, వలస దేశాలలోని కమ్యూనిజం ఆ దేశాలలోని ప్రజలలోని జాతీయవాద చైతన్యాన్ని ఆసరా చేసుకుని వృద్ధి చెందవలసి వుంటుంది.

*"ఆ (వలసదేశాల ) ప్రజలలో మేల్కొంటున్న, మేల్కొనక తప్పని బూర్జువా జాతీయవాదం పైన మీరు (వలస దేశాలలోని కమ్యూనిస్టులు ) ఆధారపడవలసి వుంటుంది. ఆ జాతీయవాదానికి చారిత్రక సమంజసత్వం వుంది."*[5]





*యుద్ధానికి - అలాంటిదొకటి జరుగుతుండినట్లయితే - సహాయం చేయడం సోషలిస్టుల బాధ్యత".* ప్రాచ్యదేశాల కమ్యూనిస్టుల నుద్దేశిస్తూ ఆయన యింకా ఇలా అన్నాడు. *"ప్రాచ్య దేశాల ప్రజలలో అత్యధికులు విలక్షణమైన శ్రమజీవులకు ప్రతినిధులు - పెట్టుబడిదారీ పరిశ్రమలనే పాఠశాలలో శిక్షితులైనటువంటి కార్మికులు కాదు, వారు మధ్యయుగాల పీడనకు గురవుతున్న పీడిత రైతాంగానికి, శ్రమజీవులకు విలక్షణమైన ప్రతినిధులు."*[10]

*"గతంలో ప్రపంచ కమ్యూనిస్టులు ఎన్నడూ ఎదుర్కొనని కర్తవ్యాన్ని మీరు ఎదుర్కొంటున్నారు: కమ్యూనిజంయొక్క సాధారణ సిద్ధాంతం, ఆచరణలపై ఆధారపడి యూరపుదేశాలలో లేనటువంటి విశిష్ట పరిస్థితులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు మలచుకోవాలి. జనాభాలోని అత్యధికులు రైతాంగంగా వున్న పరిస్థితికి, పెట్టుబడికి వ్యతిరేకంగాకాక, మధ్యయుగాల అవశేషాలకు వ్యతిరేకంగా పోరాటం ప్రధాన కర్తవ్యంగా వున్న పరిస్థితికి అనుగుణంగా మీరు ఆ సిద్ధాంతాన్ని, ఆచరణను తప్పక మలచుకోగలగాలి."*[11]

అక్టోబర్ విప్లవ విజయంతో వలసలు, అర్ధ వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలు ఒక నూతన దశకు చేరుకున్నాయి. జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును చిత్తశుద్ధితో ఎలాంటి మినహాయింపులూ లేకుండా అమలు పరచిన సోవియట్ రష్యా పీడిత జాతుల ప్రజలకు మిత్రునిగా, మార్గదర్శిగా మారింది. పర్షియా, టర్కీ, ఆఫ్ఘనిస్తాన్ ల స్వయం నిర్ణయాధికార హక్కునది నిర్ద్వంద్వంగా సమర్ధించింది. చైనా, భారత దేశాల జాతీయ విముక్తి పోరాటాలకు అండగా నిలిచింది.

లెనిన్ మార్గదర్శకత్వాన కొమింటర్న్ వలసల, అర్ధ వలసల విముక్తి ఉద్యమాలకు అండగా నిలిచింది. వలసలలోని విప్లవోద్యమానికి సంబంధించిన లెనినిస్టు అవగాహనలోని ముఖ్యాంశాలు యివి:

1. వలసలు, అర్ధ వలస దేశాల, వెనుకబడిన దేశాలలోని ప్రజాస్వామిక విప్లవానికి లక్ష్యాలు రెండు: i) సామ్రాజ్యవాదం, ii) భూస్వామ్యం.
2. ఈ విప్లవం ప్రధానంగా రైతాంగ స్వభావం కలిగి వుంటుంది. అందువలన కార్మికవర్గ పార్టీ వ్యవసాయిక విప్లవ కార్యక్రమంతో రైతాంగాన్ని సమీకరించి నాయకత్వం వహించాల్సి వుంటుంది.
3. సోవియట్ రష్యా సహాయంతో, అభివృద్ధి చెందిన దేశాల కార్మికవర్గం సహాయంతో యీ దేశాలు పెట్టుబడిదారీ దశ లేకుండానే సోషలిజాన్ని చేరుకోగలుగుతాయి. అంటే, పెట్టుబడిదారీయేతర మార్గాన యీ దేశాలు సోషలిజానికి కావలసిన భౌతిక పరిస్థితులను సృష్టించుకోవలసి వుంటుంది.
4. కార్మిక, కర్షక మైత్రి పునాదిగా, కార్మిక, కర్షక, పెట్టుబడిదారీ, జాతీయ బూర్జువా వర్గాల ఐక్యసంఘటన సహాయంతో యీ దేశాలు ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసుకోవాలి.

5. జాతీయ బూర్జువావర్గం ద్వంద్వ స్వభావం కలిగి, రాజీ ధోరణిని ప్రదర్శిస్తుంది. కార్మికవర్గ ఉద్యమం శైశవ దశలో వున్నందున దానితో ఐక్యసంఘటన అనివార్యమౌతుంది. అయితే కార్మికవర్గం పీడిత ప్రజానీకానికి, ప్రత్యేకించి రైతాంగానికి నాయకునిగా ఎదిగే క్రమంలో జాతీయ బూర్జువావర్గం ఐక్యసంఘటన నుండి తొలిగిపోయే అవకాశంవుంది.

ఈ లెనినిస్టు అవగాహన కనుగుణంగా వలసలలో కమ్యూనిస్టు పార్టీలను ఏర్పాటుచేసి గైడ్ చేయడానికి కొమింటర్న్ కృషి చేసింది. కానీ, వలసదేశాల పార్టీలలోనూ, కొమింటర్న్ నాయకులలోనూ వున్న యాంత్రిక పద్ధతుల వలన యీ లెనినిస్టు అవగాహనపై ఆధారపడి ఆయా పరిస్థితులకనుగుణంగా వలసలలోని విప్లవాల మార్గానికనుగుణంగా విప్లవ సిద్ధాంతం సృజనాత్మకంగా  అభివృద్ధి చెందలేదు. మొట్టమొదటిసారిగా ఈ లెనినిస్టు అవగాహనను వలస దేశాలకు సృజనాత్మకంగా అన్వయించినది మావో నాయకత్వంలోని సి.పి.సి.నే. మావో తన నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతం ద్వారా వలసలలోని విప్లవాల లెనినిస్టు అవగాహనను వలస, అర్ధ వలస దేశాలకు సంబంధించిన సాధారణమైన సమగ్రమైన విప్లవ సిద్ధాంతంగా అభివృద్ధి చేసాడు. అందువలన వలసలలోని కార్మికవర్గ ఉద్యమం చైనా విప్లవంతో ఒక నూతనమైన ఉన్నతదశకు చేరుకుంది. మావో, చైనా విప్లవ నిర్దిష్టానుభవం నుండే  నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతాన్ని చెప్పినా, అది మొత్తంగా వలస, అర్ధ వలస దేశాలన్నింటికీ వర్తించే సాధారణ విప్లవ సిద్ధాంతం. 1950లో కొమిన్‌ఫాం ప్రాచ్యదేశాల విప్లవాలు చైనా విప్లవ పంథాననుసరిస్తాయని గుర్తించింది. వలస, అర్ధ వలస దేశాలకు సంబంధించిన నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతం అభివృద్ధి మార్క్సిజం-లెనినిజం-మావోయిజం అబివృద్ధిలో భాగమే.

నూతన ప్రజాస్వామిక విప్లవ దశ గురించి మావో యిలా చెప్పాడు:

*"దాని చరిత్ర క్రమంలో చైనా విప్లవం రెండు దశలుగా సాగవలసి వుంది. మొదటిది ప్రజాస్వామిక విప్లవం. రెండవది సోషలిస్టు విప్లవం. వాటి స్వభావం వల్లనే ఇవి రెండూ విభిన్న విప్లవ క్రమాలు. ఇక్కడ ప్రజాస్వామ్యం పాత తరహాకు చెందినది కాదు-ఇది పాత ప్రజాస్వామ్యం కాదు. కొత్త తరహాకు చెందినది – ఇది నూతన ప్రజాస్వామ్యం."*[12]

*"నూతన ప్రజాస్వామిక విప్లవం, కార్మికవర్గ నాయకత్వాన విశాల ప్రజారాశులచే నడపబడే సామ్రాజ్యవాద వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేక విప్లవం ..... నూతన ప్రజాస్వామిక విప్లవం యూరప్, అమెరికాల ప్రజాస్వామిక విప్లవాల కంటే ఎంతో భిన్నమైనది. దాని ఫలితంగా వచ్చేది బూర్జువాజీ నియంతృత్వం కాక కార్మికవర్గ నాయకత్వం కింద నడిచే అన్ని విప్లవకర వర్గాల ఐక్యసంఘటన యొక్క నియంతృత్వం."*[13]

*"ర్థికంగా ప్రైవేటు పెట్టుబడిదారీ సంస్థలను సర్వసాధారణంగా పరిరక్షిస్తూనే, ధనికరైతు ఆర్థిక వ్యవస్థను నిలిపి వుంచుతూనే అది సామ్రాజ్యవాదులకు, దేశద్రోహులకు, అభివృద్ధి నిరోధకులకు చెందిన అన్ని పెద్ద సంస్థలను, పెట్టుబడిని జాతీయం చేయడానికీ, భూస్వాముల*





*చేసేటటువంటి నయవంచనే అవుతుంది."*

*" **11.** ప్రధానంగా భూస్వామ్య-పితృస్వామికాలు లేదా పితృస్వామిక -రైతువ్యవస్థలు అయిన  వెనుకబడిన దేశాలకు, జాతులకు సంబంధించి క్రింది అంశాలను ప్రత్యేకించి తప్పక గుర్తుంచుకోవాలి:*

***a)** ఆ దేశాలలోని విముక్తి విప్లవపోరాటాలకు కమ్యూనిస్టుపార్టీలన్నీ క్రియాత్మక మద్దతునివ్వాలి. ఈ సహాయం ఏరూపంలో వుండాలనేది, ఆదేశంలో (వెనుకబడినదేశం) కమ్యూనిస్టు పార్టీ వుండివుంటే దానితో చర్చించి నిర్ణయించాలి......"*

*"**d)** వెనుకబడిన దేశాలలో భూస్వాములకు వ్యతిరేకంగానూ, భూస్వామ్యపు సకల రూపాలకూ అవశేషాలకూ వ్యతిరేకంగానూ జరిగే రైతాంగ ఉద్యమాలకు మద్దతునివ్వడం ప్రత్యేకించి ప్రాముఖ్యతగల అంశం. అన్నిటికీమించి రైతాంగ ఉద్యమానికి ఏమేరకు సాధ్యమైతే ఆమేరకు విప్లవ స్వభావాన్ని కలిగించడానికి తప్పక కృషి చేయాలి. రైతాంగాన్నీ, దోపిడీకి గురయ్యేవారందరినీ సాధ్యమైన ప్రతిచోటా సోవియట్లుగా సమీకరించాలి. తద్వారా పాశ్చాత్య దేశాల కమ్యూనిస్టు కార్మికవర్గానికీ ప్రాచ్యదేశాలలోని విప్లవకర రైతాంగ ఉద్యమానికీ మధ్య సాధ్యమైనంత సన్నిహితమైన అనుబంధాన్ని  ఏర్పరచాలి."*

*"**e)** వెనుకబడినదేశాల విముక్తి విప్లవోద్యమాలను (నిజంగా కమ్యూనిస్టు ఉద్యమాలు కానివాటిని) కమ్యూనిస్టు ఉద్యమాలుగా చిత్రీకరించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలి. వలసలు వెనుకబడిన దేశాలలో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, పేరుకేగాక నిజంగానే కమ్యూనిస్టు అయిన కార్మికవర్గపార్టీగా భవిష్యత్తులో రూపొందగల  విభాగాలను సమీకరించాలన్న లక్ష్యంతోనూ, ఆపార్టీల ప్రత్యేక విధి అయిన తమ స్వంత జాతిలోని బూర్జువా డెమోక్రటిక్ ధోరణికి వ్యతిరేకంగా పోరాడే చైతన్యం కలిగే విధంగా వాటిని ఎడ్యుకేట్ చేయాలన్న లక్ష్యంతోనూ మాత్రమే ఆ దేశాలలోని విప్లవోద్యమాలకు మద్దతు నిస్తుంది. వలసలలోని వెనుకబడిన దేశాలలోని విప్లవోద్యమంతో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తాత్కాలికంగా కలవాలి. దానితో కూటమిని కూడా ఏర్పరచవచ్చు. అయితే అది దానితో విలీనం కానేకారాదు, ఎట్టిపరిస్థితుల్లోనూ – కార్మికోద్యమం పిండదశలోనే వున్నప్పటికీకూడా – అది కార్మికవర్గ ఉద్యమపు స్వతంత్రతను కాపాడుకోవాలి."*

*"**f)** నిజానికి సామ్రాజ్యవాదశక్తులు, పీడితదేశాలలోని సంపన్నవర్గాల **(Privileged classes)** సహాయంతో ఆర్థికంగా, ద్రవ్యపరంగా, మిలటరీ పరంగా తమపైనే పూర్తిగా ఆధారపడి వుండినప్పటికీ చూడడానికి మాత్రం రాజకీయంగా స్వతంత్రమైనవిగా కనిపించే రాజ్యాలను సృష్టిస్తున్నాయి. ఈ నయవంచనను విశాల ప్రజాబాహుళ్యంలో శ్రామికప్రజానీకంలో ప్రతిచోటా నిరంతరమూ బట్టబయలుచేయాలి, వారికి వివరించాలి."*[3]

భారతదేశపు అనుభవం నుండి జాతీయ బూర్జువా వర్గపు రాజీపడే ధోరణిని రాయ్

పరిస్థితులను దృష్టిలో వుంచుకుని, సప్లిమెంటరీ థీసిస్‌ను రాయమని రాయ్‌ని ప్రోత్సహించాడు. కాంగ్రెస్ లెనిన్ థీసిస్‌ను స్వల్పమైన సవరణలతో ఆమోదించింది. రాయ్ తయారుచేసిన "సప్లిమెంటరీ థీసిస్"లో లెనిన్, కలోనియల్ కమిషన్ పలు మౌలికమైన మార్పులు చేసారు. అలా మౌలికంగా సవరించిన రాయ్ థీసిస్‌ను కాంగ్రెస్ ఆమోదించింది.

## *జాతుల వలసల సమస్యపై లెనిన్ థీసిస్ లోని ముఖ్యాంశాలు*

*" **2......**కమ్యూనిస్టు పార్టీ......జాతీయ సమస్యపై అనిర్దిష్టమైన, లాంఛనప్రాయమైన* **(abstract and formal)** *సూత్రాలను ముందుకు తేరాదు. ముందుగా అది నిర్దిష్ట చారిత్రక పరిస్థితులను, ప్రత్యేకించి ఆర్థికపరిస్థితులను ఖచ్చితంగా విశ్లేషించడానికి పూనుకోవాలి;*

*రెండు, జాతీయ ప్రయోజనాలు అన్న సాధారణ భావన వాస్తవానికి పాలకవర్గ ప్రయోజనాలకే ప్రాతినిధ్యం వహిస్తుంది. అందువలన కమ్యూనిస్టు పార్టీ, కార్మికులూ దోపిడికి గురయ్యేటటువంటి వారూ అయిన పీడితప్రజల ప్రయోజనాలను ఆ జాతీయ ప్రయోజనాలనుండి వేరుచేసి చూడాలి;*

*మూడు, బాగా అభివృద్ధి చెందిన, సంపన్నవంతమైన అతి కొన్ని అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీదేశాలు ప్రపంచంలోని మెజారిటీ ప్రజలను వలస దాస్యానికీ, ఫైనాన్సు దాస్యానికీ గురిచేయడాన్ని కప్పిపుచ్చుతున్న బూర్జువా-డెమోక్రటిక్ కట్టుకథలను ఎండగట్టాలి."*

*" **4....** జాతుల వలసల సమస్యపై మొత్తంగా కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ విధానం ప్రాథమికంగా, భూస్వాములు బూర్జువావర్గాలను కూలదోయడానికి జరిగే ఉమ్మడి విప్లవంలోకి కార్మికవర్గాన్నీ అన్నిజాతుల అన్నిదేశాల శ్రామిక వర్గాలనూ తీసుకురావడంపైన ఆధారపడాలి. అది కార్మికవర్గ ఉద్యమపు స్వతంత్రతను కాపాడుకోవాలి.."*

*" **6.** నేటి పరిస్థితులలో, వివిధ దేశాల శ్రామికప్రజలనందరినీ ఐక్యం చేయవలసిన ఆవశ్యకతను గుర్తించడానికో, లేక ప్రకటించడానికో మనం పరిమితం కాలేము; సోవియట్ రష్యాతో అన్నిజాతుల, వలసల విముక్తి పోరాటాలకు సన్నిహిత మైత్రిని ఏర్పరచడమనేదే మన విధానం కావాలి. ఆ మైత్రి తీసుకునే రూపం ఆయాదేశాలలోని కార్మికవర్గ ఉద్యమం అభివృద్ధి ఏదశలో వున్నది అనేదాన్నిబట్టి లేదా ఆ వెనుకబడిన దేశాలలోని, వెనుకబడిన జాతులలోని జాతీయవిముక్తిఉద్యమం అభివృద్ధి ఏదశలో వున్నది అనేదాన్నిబట్టి నిర్ణయించబడుతుంది."*

*" **9.** పరాధీన జాతుల, సమానహక్కులు లేని జాతుల (ఉదా: ఐర్లాండు, అమెరికాలోని నీగ్రోలు), వలసలలోని విప్లవోద్యమాలకు కమ్యూనిస్టుపార్టీలు ప్రత్యక్షంగా మద్దతునివ్వాలి. లేనట్లయితే పరాధీన జాతుల, వలసల పీడనకు వ్యతిరేకంగా పోరాటమనేదీ, విడివిడి రాజ్యాలుగా విడిపోవడానికి వాటికిగల హక్కులను గుర్తించడమనేదీ రెండవ ఇంటర్నేషనల్ పార్టీలు*





*పట్టులోవున్న భూమిని రైతాంగంలో పంచిపెట్టడానికీ పాటుపడుతుంది. ఆ విధంగా ఈ కొత్త తరహా ప్రజాస్వామిక విప్లవం ఒక వంక పెట్టుబడిదారీ విధానానికి మార్గం సుగమం చేస్తూనే, ఇంకొకవంక సోషలిజానికి అవసరమైన పరిస్థితులను ముందుగా తయారుచేసి పెడుతుంది."[14]*

*"సామ్రాజ్యవాద పీడనను ఎదిరించడానికి, వెనుకబడిన ఆర్థిక వ్యవస్థను పై స్థాయికి అభివృద్ధి చేయడానికి చైనా తన జాతీయ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవనోపాధికి హానికరంగాని పట్టణ, గ్రామీణ పెట్టుబడిదారీ విధానంలోని అన్ని అంశాలను వినియోగించుకోవాలి. ఉమ్మడి పోరాటంలో మన జాతీయ బూర్జువా వర్గంతో ఐక్యం కావాలి. మన ప్రస్తుత విధానం పెట్టుబడిదారీ విధానాన్ని క్రమబద్ధం చేయడమే తప్ప నశింపజేయటం కాదు."[15]*

సామాజిక స్వభావం రీత్యా నూతన ప్రజాస్వామిక విప్లవం దానంతటది సోషలిస్టు విప్లవం కాకపోయినా అది ప్రపంచ కార్మికవర్గ సోషలిస్టు విప్లవంలో భాగమే అవుతుంది.

*"ఈ శకంలో వలస, అర్థ వలస దేశాల లోని ఏ విప్లవోద్యమమైనా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గురిపెట్టబడ్డప్పుడు అంటే అంతర్జాతీయ బూర్జువావర్గానికి, లేదా అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా నిర్వహింపబడుతున్నప్పుడు, అది యింక ఎంతమాత్రమూ పాత తరహా బూర్జువా ప్రజాస్వామిక విప్లవానికి చెందదు. కొత్త తరహా కిందికే వస్తుంది. అది యికనెంత మాత్రమూ పాత బూర్జువా లేదా పెట్టుబడిదారీ ప్రపంచ విప్లవంలో భాగం కానేరదు.నూతన ప్రపంచ విప్లవంలో అంటే కార్మికవర్గ సోషలిస్టు ప్రపంచ విప్లవంలో భాగమే అవుతుంది."[16]*

కార్మికవర్గం, రైతాంగం, పెటీబూర్జువా, జాతీయ బూర్జువా వర్గాల ఐక్యసంఘటన గురించి లెనిన్, కొమింటర్న్‌లు చెప్పిన మాటనిజమే. కానీ, మావో వలస దేశాలలోని బడా బూర్జువావర్గం దళారీ స్వభావం కలిగినదిగా గుర్తించాడు. మధ్య బూర్జువావర్గాన్ని మాత్రమే జాతీయ బూర్జువావర్గంగా ఆయన పరిగణించాడు. అంటే బడా బూర్జువావర్గం ప్రజాస్వామిక విప్లవంలో వ్యూహాత్మక శత్రువుగా వుంటుందని, ఎత్తుగడల రీత్యా తాత్కాలిక మైత్రి సాధ్యమని స్పష్టంచేసాడు. జాతీయ (మధ్య) బూర్జువావర్గాన్ని ద్వంద్వ స్వభావం గలిగిన ఊగిసలాడే మిత్రునిగా పరిగణించాడు. ఇలా బూర్జువావర్గాన్ని దళారీ, జాతీయ బూర్జువావర్గ విభాగాలుగా విభజించడం వలన కొమింటర్న్‌లో, వలస దేశాల కమ్యూనిస్టులలో బూర్జువావర్గ స్వభావం పట్ల వున్న గందరగోళం తొలగడానికి దోహదం చేసింది.

ఐక్యసంఘటనలోనూ భిన్నవర్గాల, శక్తుల మధ్య అంతస్సంబంధాలనూ, విప్లవం వివిధ దశలలో ఐక్యసంఘటన స్వభావంలో, వర్గాల, శక్తుల అంతస్సంబంధాలలో వచ్చే మార్పులను మావో అత్యంత ప్రతిభావంతంగా విశ్లేషించాడు. ఐక్యసంఘటనా ఎత్తుగడలు చైనా విప్లవంలో ఒక మంత్రదండంగా పనిచేసాయంటే, నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఐక్యసంఘటన ప్రాధాన్యతను అది తెలియజేస్తుంది.

రష్యా విప్లవ మార్గాన్ని పిడివాద పద్ధతుల్లో సర్వత్రా అమలుచేయజూసే పిడివాద

పద్ధతికి భిన్నంగా మావో, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా, వలస అర్ధ వలస దేశాల నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గంగా ఆవిష్కరించాడు.

ఒక దేశం ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ ఏదో ఒక విదేశీ సామ్రాజ్యవాద శక్తి లేదా కొన్ని శక్తులచే పాలించబడుతూ వుండి, అర్ధ భూస్వామ్య అర్ధ వలస వ్యవస్థగా వుండి, అక్కడ బూర్జువా ప్రజాస్వామ్య హక్కులే లేనట్లయితే ప్రారంభం నుండి కూడా అక్కడ కార్మికవర్గ పార్టీ ప్రజలను సాయుధ పోరాటానికి ఉత్తేజపరిచి సమీకరిస్తుంది. విప్లవానికి ప్రధానశక్తియైన రైతాంగంపై ఆధారపడి వెనుకబడిన గ్రామీణ ప్రాంతాన్ని ప్రధాన కార్యరంగం చేసుకొని, గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సాయుధ సైన్యాన్ని, స్థావర ప్రాంతాలను నిర్మించి దీర్ఘకాల ప్రజాయుద్ధ క్రమంలో వాటిని విస్తరించి, నగరాలను చుట్టుముట్టి చివరకు పట్టుకొని విప్లవాన్ని పరిపూర్తి చేస్తుంది. ఇటువంటి దేశంలో సాయుధ పోరాటమే ప్రధాన పోరాట రూపం. కాని యితర పోరాట రూపాలు, అంటే ప్రజా పోరాటాలు, ప్రజా సంఘాలు వుండక తప్పవు. అవి సాయుధ పోరాటం బ్రద్దలవడానికి ముందు అందుకు సన్నాహాలుగాను, అటు పిమ్మట దానికి ప్రత్యక్షంగా తోడ్పడేవిగానూ వుంటాయి.

## సంక్షిప్త సారాంశం

మార్క్స్-ఎంగెల్స్‌లు వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలకు సోషలిస్టు విప్లవానికి గల సంబంధాన్ని సరిగా గుర్తించారు. ఆ పోరాటాలు సోషలిస్టు విప్లవ విజయానికి దోహదపడేవిగా భావించారు. వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలు పెట్టుబడిదారీ విధానాన్ని బలహీనపరుస్తాయి కావున కార్మికవర్గం వాటిని నిర్ద్వంద్వంగా సమర్థించాలని స్పష్టం చేసారు. వెనుకబడిన వలస దేశాలు పెట్టుబడిదారీ మార్గానే అభివృద్ధి చెందనవసరంలేదని గుర్తించారు.

సామ్రాజ్యవాద దశలో ప్రపంచ సోషలిస్టు విప్లవం ఎజెండాలోకి వచ్చింది. లెనిన్ వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలను ప్రపంచ సోషలిస్టు విప్లవపు వ్యూహాత్మక రిజర్వులుగా గుర్తించాడు. వలసలలోని జాతీయ విముక్తి పోరాటాలకు ప్రపంచ సోషలిస్టు విప్లవానికి మధ్య వారధిని, మైత్రిని నిర్మించడానికి కృషి చేసాడు. అక్టోబరు విప్లవ విజయం జాతీయ విముక్తి పోరాటాలకు గొప్ప వుత్తేజాన్ని యిచ్చింది. వెనుకబడిన దేశాలలోని ప్రజాస్వామిక, జాతీయ విముక్తి పోరాటాలు ప్రపంచ సోషలిస్టు విప్లవంలో విడదీయరాని భాగంగా మారాయి. ఆ పోరాటాలు ప్రధానంగా రైతాంగ స్వభావాన్ని కలిగివుంటాయని ఆయన స్పష్టం చేసాడు. వ్యవసాయక విప్లవ కార్యక్రమంపై రైతాంగ ప్రజాబాహుళ్యానికి నాయకునిగా అవతరించడం ద్వారానే యీ దేశాలలోని కార్మికవర్గం ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి పెట్టుబడిదారీయేతర మార్గాన సోషలిజంలోకి ప్రవేశిస్తుందని లెనిన్ సూత్రీకరించాడు. ఈ అవగాహనతోనే కొమింటర్న్ వలస, అర్ధవలస





### *కొమింటర్న్ మొదటి కాంగ్రెస్*

1919 (మార్చి 2-6)లో మాస్కోలో జరిగిన మొదటి కాంగ్రెసులోనే కొమింటర్న్ తూర్పు దేశాలలోని జాతీయ విముక్తి పోరాటాలపట్ల తన వైఖరిని స్పష్టం చేసింది.

కొమింటర్ను ప్రాచ్యదేశాలలో కమ్యూనిస్టు పార్టీల స్థాపనకు కృషి చేయాలనీ, ఆ దేశాలలో సామ్రాజ్యవాదాన్ని కూలదోయడానికి జరుగుతున్న జాతీయ పోరాటాలకు మద్దతు నివ్వాలనీ అది తీర్మానించింది.

*"ప్రాచ్యదేశాలలో కమ్యూనిస్టుపార్టీ యొక్క విప్లవకృషి రెండు దిశలుగా సాగాలి: ఒకటి, ఆ పార్టీయొక్క విప్లవకం మౌలిక కార్యక్రమం నుండి తలెత్తేది—తూర్పుదేశాలలో మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ విభాగాలైన కమ్యూనిస్టు పార్టీలను క్రమంగా ఏర్పాటుచేయాలని అది నిర్దేశిస్తుంది;మరొకటి, ప్రాచ్యదేశాలలోని వర్తమాన రాజకీయ, చారిత్రక, సామాజిక, ఆర్థిక పరిసితుల నుండి తలెత్తేది—పాశ్చాత్య యూరోపియను సామ్రాజ్యవాదాన్ని కూలదోయడం లక్ష్యంతోసాగే స్థానిక జాతీయ ఉద్యమానికి కొంతకాలంపాటూ మద్దతునివ్వడాన్ని అది అనివార్యం చేస్తుంది. ఎప్పుడైనప్పటికీ కూడా, ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని కూలదోయడమన్న ప్రపంచ కార్మికవర్గపు విప్లవకర ఆకాంక్షకు ఈ ఉద్యమాలు విరుద్దమైనవి కానిపక్షంలో మాత్రమే యీ మద్దతును యివ్వవలసి వుంటుంది."*[2]

మొదటి కాంగ్రెసు తీసుకున్న వైఖరిని ఆచరణలో అమలుచేయడానికి మార్గదర్శకంగా లెనిన్ రూపొందించిన "ఆన్ నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్" అనే సుప్రసిద్ధమైన థీసిసు ముసాయిదాను రెండవ కాంగ్రెస్‌ప్రతినిధులకు చర్చకోసం అందించారు.

## కొమింటర్న్ రెండవ కాంగ్రెస్

1920 (జూలై 17 - ఆగస్టు 7)లో కొమింటర్ను రెండవ కాంగ్రెసు మాస్కోలో జరిగింది. ఈ కాంగ్రెసుకు మెక్సికన్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిగా యం.ఎన్. రాయ్ హాజరయ్యాడు.యం.పి.బి.టి. ఆచార్య, మహమ్మదు షఫిక్ సిద్దికి, అబనీ ముఖర్జీలు ఓటుహక్కులేకుండా భారత జాతీయ విప్లవకారుల ప్రతినిధులుగా హాజరయ్యారు.

యూరపులో యుద్ధానంతర విప్లవవెల్లువ యింకా కొనసాగుతుండగా ఈ కాంగ్రెస్ జరిగింది. వలస, అర్ధవలస దేశాలలోని జాతీయ విముక్తి పోరాటాల గురించి ఈ కాంగ్రెసులోనే సవివరమైన చర్చ జరిగింది. కొమింటర్ను ఆ విప్లవాల పట్ల అనుసరించవలసిన వ్యూహమూ, ఎత్తుగడలు సూత్రీకరించబడ్డాయి. అందువలన వలసలు, అర్ధవలసలలోని కమ్యూనిస్టు ఉద్యమాలకు సంబంధించి ఈ కాంగ్రెస్ కీలకమయినది.

ప్రాచ్యదేశాల సమస్యను మార్క్సిస్టు దృక్పథంతో విశ్లేషించే ప్రయత్నం చేస్తున్న రాయ్‌ని కలోనియల్ కమీషన్‌లోకి తీసుకున్నారు. కమీషను చర్చల సందర్భంగా లెనిన్, తాను రూపొందించిన సాధారణ థీసిస్‌కు అనుగుణంగా భారతదేశం, చైనా వంటి దేశాల నిర్దిష్ట

నాయకత్వం అంతా పూర్తిగా కాంగ్రెస్ నాయకులదేనని, సంస్కరణవాదులదేనని గుర్తుంచుకోవాలి. నిజానికి 1920 నాటికే దిగువస్థాయిలోని ట్రేడ్‌యూనియన్ ఆర్గనైజర్లలో చాలామంది వామపక్ష భావాలవైపు మొగ్గసాగారు. తరువాతి కాలంలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో కీలకపాత్ర వహించిన వారు ఆనాటి కార్మికోద్యమ నిర్మాణంలో (దిగువస్థాయిలో) అతి చురుకైన పాత్ర నిర్వహించారు.

దేశంలోని కార్మికోద్యమ నిర్మాణానికి తొలిరోజులలో కృషిచేసిన వారిలో ముఖ్యమైనవారు: మద్రాసులో కళ్యాణసుందరం ముదలియార్, ఇ.ఎల్. అయ్యర్, బి.పి. వాడియా, సింగారవేలు చెట్టియార్; బొంబాయిలో జె.బాప్టిస్టా, ఎన్.యం. జోషి, ఆర్.ఎస్.ఎస్ నింబ్కార్, ఎస్.ఎ. డాంగె, ఎస్.ఎస్. మిరజ్‌కర్, కె.ఎన్. జోగ్లేకర్; లాహోరులో దివాన్ చమన్‌లాల్, యం.ఎ. ఖాన్; బీహార్ బెంగాల్ బొగ్గుగనుల కార్మికులలో స్వామి విశ్వానంద; కాన్పూర్ (యు.పి.)లో జె.పి. మిట్టర్.

కార్మికవర్గ ఉద్యమంలో దిగువస్థాయి ఆర్గనైజర్లుగా పనిచేసిన వారిలో అత్యధికులు స్వాతంత్ర్యోద్యమంలో, కాంగ్రెస్‌లో చురుకైన కార్యకర్తలు కూడా. అందువలన యుద్ధానంతర కాలంలో వీరిలో పలువురిని రెండు అంశాలు ప్రధానంగా వామపక్షభావాలవైపు కమ్యూనిజంవైపు ఆకర్షించాయి: 1) అక్టోబరు విప్లవం 2) స్వాతంత్ర్యోద్యమాన్ని నడుపుతున్న కాంగ్రెస్ నాయకత్వంపట్లా, దాని పద్ధతులపట్లా భ్రమలు వీడడం.

## *జాతీయ విప్లవకారుల కృషి*

భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసే తొలి ప్రయత్నాలు రష్యాలో జరిగాయి. విదేశాలలో ప్రవాసజీవితం గడుపుతూ భారత స్వాతంత్ర్య పోరాటం కోసం కృషి చేస్తుండిన జాతీయ విప్లవకారులు ఈప్రయత్నాలు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందునుండీ జర్మనీ(బెర్లిన్), అమెరికా (కాలిఫోర్నియా), జపానులు ప్రవాస భారత విప్లవకారుల కేంద్రాలుగా వుండేవి. జర్మనీ సహాయంతో భారతదేశంలో సాయుధ పోరాటం సాగించాలని వీరు ప్రయత్నం చేసారు. అమెరికాలోని గదర్‌పార్టీ (లాలా హరదయాళ్ నాయకత్వం), వీరేంద్రనాథ ఛటోపాధ్యాయ నాయకత్వంలోని "బెర్లిను కమిటీ", కాబూలులోని రాజామహేంద్రప్రతాపు నాయకత్వంలోని "స్వతంత్ర భారతదేశ తాత్కాలిక ప్రభుత్వం" జపానులో రాస్ బిహారీబోస్ బృందమూ పరస్పరం సంబంధాలు కలిగివుండి పనిచేసేవి. గదరు పార్టీ తిరుగుబాటు ప్రయత్నం దెబ్బతిన్నతరువాత, యుద్ధంలో జర్మనీ ఓడిపోయిన తరువాత ఈ విప్లవకారులు సహాయం కోసం సహజంగానే రష్యావేపు చూడసాగారు. విదేశాలలో వుంటూ వీరు అప్పటికే కమ్యూనిజం, సోషలిజం, మార్క్సిజం ప్రభావంలోకి వచ్చారు. అక్టోబరు విప్లవం వీరిని కమ్యూనిజానికి మరింత దగ్గరగా తెచ్చింది (వీరేంద్రనాథ ఛటోపాధ్యాయ నిజానికి అక్టోబరు విప్లవానికి ముందే – 1917 మే లో స్టాకుహోంలో లెనిన్‌ను కలవడానికి ప్రయత్నించాడు).

ఖిలాఫతు ఉద్యమంలో భాగంగా టర్కీకి వెళ్ళడానికి రష్యాలో ప్రవేశించిన "ముహాజిర్లు"[1] కొందరు కూడా కమ్యూనిస్టు ప్రభావంలోకి వచ్చారు.





దేశాలలో కమ్యూనిస్టు పార్టీల నిర్మాణానికి పూనుకుంది, వాటికి మార్గదర్శకత్వం వహించింది.

ఈ మార్క్సిస్టు-లెనినిస్టు అవగాహనతో మావో వలస, అర్ధవలస దేశాల సాధారణ విప్లవ పంథాను, నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతాన్ని రూపొందించాడు. కార్మికవర్గ నాయకత్వాన వ్యవసాయక విప్లవం ప్రాతిపదికగా, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవం వెనుకబడిన దేశాల సాధారణ విప్లవ పంథాగా రుజువయింది.

## వివరణలు

1. మార్క్స్
2. బెర్న్‌స్టీన్
3. మార్క్స్-ఎంగెల్స్, సెలెక్టెడ్ కరస్పాండెన్స్, పే. 218
4. మార్క్స్-ఎంగెల్స్ కలెక్టెడ్ వర్క్స్, సం. 12, పే. 98
5. ఎంగెల్స్‌కు మార్క్స్ లేఖ
6. సెలెక్టెడ్ కరస్పాండెన్స్, ఎంగెల్స్ కు మార్క్స్ 8-10-1858 )
7. కొమింటర్న్ అండ్ ఈస్ట్, పే. 34)
8. లెనిన్ ( కలెక్టెడ్ వర్క్స్, సం. 21 పే. 407-14)
9. షార్ట్ హిస్టరీ ఆఫ్ కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్, పే. 63-64)
10. లెనిన్ (కలెక్టెడ్ వర్క్స్, సం. 22 పే.151-52)
11. లెనిన్ ( కలెక్టెడ్ వర్క్స్, సం. 30 పే. 61)
12. మావో రచనలు, రెండవ భాగము, పే.426)
13. మావో రచనలు, రెండవ భాగము, పే.408)
14. మావో రచనలు, రెండవ భాగము, పే.407-408)
15. మావో రచనలు, నాలుగవ భాగము, పే.531)
16. మావో రచనలు, సం.2, పే.429

## రెండవ అధ్యాయం

# భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టుక

అక్టోబర్ విప్లవం వలసలు, అర్ధ వలసలలోని జాతీయ విముక్తి పోరాటాల చరిత్రలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. భారత దేశంలో పెల్లుబుకుతున్న జాతీయ విముక్తి ఉద్యమమూ, కార్మిక ఉద్యమమూ అక్టోబర్ విప్లవంతో నూతన ఉత్తేజాన్ని పొందాయి. నిజానికి 1905 రష్యా విప్లవం కూడా భారత విప్లవోద్యమం పైన బలమైన ప్రభావాన్నే నెరపింది. అయితే అక్టోబర్ విప్లవంతో యిటు కార్మికవర్గ ఉద్యమమూ, అటు జాతీయ విప్లవకారులూ కూడా కమ్యూనిజం వేపు ఆకర్షితులయ్యారు. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం క్రిందవున్న దేశభక్తియుత, జాతీయవాద శక్తులలో సైతం సోషలిస్టు, కమ్యూనిస్టు భావాలు వ్యాప్తిచెందాయి. మొత్తంగా స్వాతంత్రోద్యమంపైనే అక్టోబర్ విప్లవం ప్రభావాన్ని కలుగజేసింది. ప్రత్యేకించి, మధ్యతరగతి విద్యావంతులలో మార్క్సిస్టు భావాలు వేగంగా వ్యాప్తి చెందసాగాయి. దేశీయ పత్రికలు సైతం అక్టోబర్ విప్లవం ప్రభావానికి గురయ్యాయి. మొత్తంగా భారత రాజకీయాలు వామపక్ష దిశకు మరలసాగాయి. మరీ ముఖ్యంగా కార్మికోద్యమంలో, జాతీయ విప్లవకారులలో మార్క్సిజం-లెనినిజం వేగంగా వ్యాప్తి చెందసాగాయి. ఫలితంగా దేశంలో మార్క్సిస్టు అధ్యయన బృందాలు, కమ్యూనిస్టు గ్రూపులు తలెత్తాయి. అక్టోబర్ విప్లవంతో ప్రభావితులైన జాతీయ విప్లవకారులు నేరుగా కొమింటర్న్‌తో సంబంధాలు యేర్పరచుకున్నారు కూడా. అక్టోబర్ విప్లవం, భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి పూర్వరంగాన్ని సంసిద్ధం చేసిన ఒక ముఖ్య అంశం.

### *చారిత్రక శక్తిగా భారత కార్మికవర్గ ఆవిర్భావం*

మొదటి ప్రపంచ యుద్ధకాలంలో భారతదేశంలో పరిశ్రమలు కొంతవరకు అభివృద్ధి చెందాయి. ఇది భారత కార్మికవర్గం సంఖ్యరీత్యా బలపడడానికి దారితీసింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం 1910 - 1922 మధ్యకాలంలో ఫ్యాక్టరీకార్మికుల సంఖ్య 5 లక్షలనుండి 13.4 లక్షలకు పెరిగింది. యుద్ధానంతర సంక్షోభంలో కార్మికవర్గ పోరాటాలు మున్నెన్నడూ లేనంత ఉవ్వెత్తున సాగాయి. ముఖ్యంగా 1918 - 21మధ్య పెల్లుబికిన సమ్మెల వెల్లువ భారత కార్మికవర్గం ఒక బలమైనశక్తిగా ఆవిర్భవించడాన్ని సూచిస్తుంది.

అహమ్మదాబాద్ వస్త్రపరిశ్రమ కార్మికుల సమ్మె 1918 మార్చిలో జరిగింది.

1919 జనవరిలోబొంబాయి వస్త్రపరిశ్రమ కార్మికుల నెలరోజుల సమ్మెలో లక్షమందికి పైగా పాల్గొన్నారు. హోమ్‌రూల్ లీగ్ బాగా జనాదరణ కలగినదిగా వుండిన రోజులలో జరిగిన ఆ పోరాటాన్ని తిలక్ అనుయాయులు రాజీవాద మార్గంలోకి మరల్చడానికి ప్రయత్నించారు. కానీ కార్మికులు నాయకత్వాన్ని తిరస్కరించి మరీ పోరాడారు. 20% వేతనాల పెరుగుదల





సాధించారు. సంఘటిత పారిశ్రామిక కార్మికవర్గం తన సంస్కరణవాద నాయకత్వాన్ని ధిక్కరించి మిలిటెంటుగా పోరాడే ధోరణి బలపడసాగింది.

1919 నవంబర్-డిసెంబర్ మాసాలలో 17,000 మంది కాన్పూర్ ఉన్నిమిల్లుల కార్మికులు ఏడు వారాలు సమ్మె చేసారు. 1920 ఫిబ్రవరి-మార్చి లలో 40,000 మంది టాటా ఐరన్ అండ్ స్టీల్‌వర్క్స్ కార్మికులు నెలరోజులు సమ్మెచేసారు. ఇంకా రంగూన్, కలకత్తా, షోలాపూర్, మద్రాసులలో కూడా పలుసమ్మెలు జరిగాయి. ఒక్క 1921లోనే చెప్పుకోదగిన సమ్మెలు 396 జరిగాయి. వీటిలో ఆరు లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సమ్మెల వలన దాదాపు 70 లక్షల పనిదినాల (man-days) నష్టం వాటిల్లింది. వస్త్రపరిశ్రమేగాక, జనపనార, రైల్వేలు, బొగ్గుగనులు, ప్లాంటేషన్లు (అస్సాం), ట్రాంవేస్ (కలకత్తా), పోర్టు (బొంబాయి), పి&టి తదితర రంగాలకు చెందిన కార్మికులు ఈ సమ్మెలలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమం వెల్లువగా సాగుతున్న ఆ కాలంలో కార్మికవర్గం తరచుగా రాజకీయ సమ్మెలకు కూడా దిగేది. 1919లో రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో కార్మికవర్గం చురుగ్గా పాల్గొంది.

ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాకకు నిరసనగా జరిగిన రాజకీయసమ్మెలు ముఖ్యమైనవి. ఆ సందర్భంగా బొంబాయి కార్మికులు మిలిటెంటుగా పోరాడారు. 1921నవంబరులో 6 రోజులు సమ్మెచేసారు. వీధి పోరాటాలు చేసారు. 30 మంది చనిపోయారు. అహమ్మదాబాద్ కార్మికులు 1919 ఏప్రిల్ 11, 12 తేదీలలో నగరాన్ని తమ స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వాస్తులను పెద్దెత్తున ధ్వంసం చేసారు. 30మందిని చంపి వందలాదిమందిని గాయపరచి సైన్యాలు నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాయి.

### *ఎ.ఐ.టి.యు.సి ఏర్పాటు*

ఈ కాలంలోనే క్రమబద్ధమైన ట్రేడ్‌యూనియన్ల నిర్మాణం కూడా పెరిగింది. ఈ పరిణామాలన్నీ భారత కార్మికవర్గం దేశవ్యాప్తంగా సంఘటితమయ్యే క్రమానికి భూమికను తయారుచేసాయి. 1920 జూలై 7న బొంబాయి కార్మికులు అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌ను నిర్వహించాలని నిర్ణయించారు. 1920 అక్టోబర్ 31 - నవంబర్ 2 తేదీలలో ఎ.ఐ.టి.యు.సి. ప్రారంభ సమావేశం జరిగింది.

ఈ కాంగ్రెస్‌కు దేశం నలుమూలల నుండి 801మంది డెలిగేట్స్ హాజరయ్యారు. 106 ట్రేడ్‌యూనియన్లు అనుబంధాన్ని పొందాయి, సానుభూతిని వ్యక్తంచేసాయి. ఈ కాంగ్రెస్ 5 లక్షలమంది కార్మికులకు (2 లక్షలమంది గనికార్మికులతో సహా)ప్రాతినిధ్యం వహించింది.

లాలా లజపతి రాయ్ అధ్యక్షునిగా, జోసఫ్ బాప్టిస్టా ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. (తిలక్ మరొక ఉపాధ్యక్షునిగా ప్రతిపాదించబడ్డాడు. కానీ, కాంగ్రెస్ జరిగేటప్పటికే అతడు మరణించాడు.) తరువాత జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశం దివాన్ చమన్‌లాల్‌ను ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నది.

ఎ.ఐ.టి.యు.సి. ఏర్పాటు భారత కార్మికవర్గ ఉద్యమంలో ఒకపెద్ద ముందడుగు. అయితే

హుస్సేన్ శత్రువుకు లొంగిపోయాడు. అన్నీచెబుతానని వైశ్రాయ్‌కు జూన్ 14న అర్జీ పెట్టుకున్నాడు. రాయ్‌తో సంబంధాలతోసహా తనకు తెలిసిన అన్నివిషయాలు చెప్పాడు.మహమ్మద్ షఫిక్ పెషావరు కుట్రకేసుకు అప్రూవరుగా కూడా మారాడు. అయితే వీరిపై కుట్రకేసు పెట్టడానికి తగిన సాక్ష్యాధారాలు లేవని ప్రభుత్వం తటపటాయిస్తుండగా, డిసెంబర్ 20న నళినీగుప్త అరెస్టయ్యాడు 21న నళినీగుప్త సవివరంగా తన కార్యకలాపాలన్నీ చెప్పేసాడు. ముజఫర్ అహ్మద్‌కూడా స్టేట్‌మెంట్ యిచ్చాడు. అయితే, అన్ని విషయాలూ పోలీసులకు ఎలాగూ తెలుసుకాబట్టే తాను అన్నివిషయాలు అంగీకరిస్తూ స్టేట్‌మెంట్ యిచ్చినట్లు చెప్పుకున్నాడు.

అప్పటికే రాయ్ ఉత్తర ప్రత్యుత్తరాల కాపీలు (64) పోలీసులదగ్గర వున్నాయి. కొమింటర్న్ ప్రతినిధి రాయ్‌కీ భారత దేశంలోని విప్లవ గ్రూపులకు మధ్య లింకుగా వ్యవహరించిన నళినీగుప్త అప్రూవర్‌గా మారడంతో, యిక ప్రభుత్వం కుట్రకేసు బనాయించడానికి నిర్ణయించింది.(నళినీగుప్త అరెస్టయినతరువాత పోలీసు ఇన్‌ఫార్మర్‌గా మారాడు.ఈవిషయం యితరులకు తెలియదు.)

ఫిబ్రవరి 6న డాంగే, సింగారవేలు అరెస్టయ్యారు. 7న సింగారవేలు (అనారోగ్య కారణంగా) బెయిలుపై విడుదలయ్యాడు. 8మంది ప్రముఖ కమ్యూనిస్టులపై కేసులు బనాయించారు. వారు: 1) రాయ్ 2) ముజఫర్ అహ్మద్ 3) షౌకత్ ఉస్మానీ 4) డాంగే 5) గులాం హుస్సేన్ 6) నళినీ గుప్త 7) సింగార వేలు 8) రాంచరన్ లాల్ శర్మ (పాండిచ్చేరి).

1924 మార్చి 1న ముజఫర్ అహ్మద్, షౌకత్ ఉస్మానీ, డాంగే, నళినీగుప్తలపై విచారణ ప్రారంభమైంది. సెషన్స్‌కోర్టు 1924 మే 20న నలుగురికీ నాలుగేళ్ళ కఠిన కారాగారవాస శిక్ష విధించింది. (హెచ్.ఇ.హోం జడ్జి - చౌరీచోరా కేసులో 172 మంది రైతులకు ఉరిశిక్ష విధించినవాడు).

కమ్యూనిస్టులు కోర్టును రాజకీయ వేదికగా వాడుకోవడంలో విఫలమయ్యారు. అదేకాలంలో ఉరికంబమెక్కిన గోపీనాధ్‌సాహా, ఆ తరువాతి కాలంలోని భగత్‌సింగ్ తదితర జాతీయ విప్లవకారులు కోర్టులను శక్తివంతమైన రాజకీయ వేదికగా వాడుకోవడంలో చూపిన నేర్పు, ఉరికంబాన్నెక్కడంలో వారుచూపిన ధైర్యసాహసాలతో పోలిస్తే వీరి ప్రవర్తన కమ్యూనిస్టుపార్టీ ప్రతిష్టను పెంచేదిగాలేదు, తలవంపులు తెచ్చేదిగా వుంది.

పోలీసు ఇన్‌ఫార్మర్‌గా మారిన నళినీ గుప్తతో కలసి డాంగే, క్షమాభిక్ష కోరుతూ సామ్రాజ్యవాదుల ముందు మోకరిల్లాడు. తనకు క్షమాభిక్ష ప్రసాదిస్తే, దేశ, విదేశాలలోని కమ్యూనిస్టులలో తనకున్న పలుకుబడిని సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకనుగుణంగా వినియోగించగలనని (అంటే ఏజెంటుగా పని చేయగలనని) విన్నవించుకుంటూ మరొక లేఖను డాంగే స్వయంగా రాసాడు. ఈ డాంగే లేఖల గురించి తెలిసికూడా సి.పి.ఐ. నాయకత్వం యీ విషయమై పెదవి విప్పకపోవడాన్ని గమనించవలసి వుంది. పార్టీ చీలిక సందర్భంగా, సి.పి.ఐ. (యం) నాయకులు డాంగే లేఖల గురించి బహిరంగంగా మాట్లాడారు. (ఈ లేఖలను కరెంట్ అనే ఆంగ్లపత్రిక 7-3-1964 సంచికలో ప్రచురించింది.) అయితే, డాంగే యివి ఫోర్జరీ





*కూలదోయడానికి ఈ సోవియట్లు అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలోని సోవియట్ రిపబ్లిక్‌లతో సమన్వయంతో పనిచేస్తాయి.”*[6]

రాయ్ తన తప్పుడు అభిప్రాయాలను వదులుకోలేదు సరికదా అతడి తరవాతి ఆచరణ అంతటా యీ వామపక్ష పెడధోరణి, సెక్టేరియన్ ధోరణి కనబడతాయి. రాయ్‌వాదనల వలన లెనిన్ తన థీసిస్‌ను గురించి పునరాలోచనలోపడ్డాడనీ, తన సప్లిమెంటరీ థీసిస్‌ను “స్వల్ప” సవరణలతో ఆమోదించారనీ రాయ్ తన స్మృతులలో రాసుకున్నాడు. ఇది పూర్తిగా అవాస్తవం.

రెండవ కాంగ్రెస్‌కు వలస దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులందరిలోకీ రాయ్ చాలా చురుకైన పాత్ర నిర్వహించాడు. ఇ.సి.సి.ఐ. అతడిని తన “సెంట్రల్ ఆసియాటిక్ బ్యూరో” సభ్యునిగా తీసుకుంది.

2వ కాంగ్రెస్ తరువాత 1920 సెప్టెంబరు 1 - 20 తేదీలలో బాకూలో “ప్రాచ్యదేశాల ప్రజల కాంగ్రెస్”జరిగింది. అబనీ ముఖర్జీ, ఆచార్య, అబ్దుల్ రబ్ భారత ప్రతినిధులుగా హాజరయ్యారు. జాతీయవాద ఉద్యమాలతో కలసి పనిచేయడం పట్ల విముఖుడైన రాయ్ ఈ కాంగ్రెస్‌కు హాజరుకాలేదు. పైగా ఆ కాంగ్రెస్‌ను **జినోవీవ్ సర్కస్** అనీ, ***కాలాన్నీ, శక్తినీ, వనరులనూ వృధా చేయడంతప్ప వేరుకాదనీ*** పేర్కొన్నాడు.

## తాష్కెంటులో “భారత కమ్యూనిస్టు పార్టీ” ఏర్పాటు

కాంగ్రెస్ తరువాత రాయ్ తదితరుల సహాయంతో భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంకోసం కొమింటర్న్ ప్రయత్నించింది. రాయ్‌కి రష్యాలో వున్న భారత విప్లవకారులను (ముహజిర్లు) ఆర్గనైజ్ చేసే బాధ్యతను అప్పగించారు. రాయ్‌కన్నా ముందు నుండి (1919నుండి) ఆచార్య, అబ్దుల్ రబ్ రష్యాలోనే వుంటూ పనిచేస్తున్నారు.

దీర్ఘకాలంపాటు విదేశాల్లో వుండి ప్రవాస జీవితం గడుపుతూ, స్వదేశంతో, ప్రజలతో సజీవమైన సంబంధాలను కోల్పోయిన ఈ భారత జాతీయ విప్లవకారులలో వ్యక్తివాదం, ముఠాతత్వం, ఈర్ష్యాసూయలు, కుహనా ప్రతిష్టలు, కలహాలు బలంగా జీర్ణించుకుపోయాయి. రాయ్ అహంభావం, క్రమశిక్షణారాహిత్యాల వలన బెర్లిన్ కమిటీలోనూ యితర విప్లవకారులలోనూ అతడిపట్ల విపరీతమైన వ్యతిరేకత వుండేది. పైగా, రెండవ కాంగ్రెస్ తరువాత ఇంటర్నేషనల్‌లో అతడు ముఖ్యస్థానం సంపాదించడం వారికి అసలుకే మింగుడుపడలేదు. దీనికితోడు, పెటీబూర్జువా అహంకారాన్ని, వ్యక్తిగత పనివిధానాన్ని, కెరీరిజాన్ని జీర్ణించుకున్న రాయ్ పనిశైలి యితర విప్లవకారులకూ అతనికీ మధ్య పెద్ద అగాధాన్ని సృష్టించింది. ఈ విభేదాలు ముఠా కొట్లాటలు చివరివరకూ సాగాయి తప్ప సమసిపోలేదు. ఈ కలహాలు తొలిరోజులలోని భారత కమ్యూనిస్టు ఉద్యమంపై గణనీయంగానే చెడుప్రభావాన్ని చూపాయి.

రెండవ కాంగ్రెస్ తరువాత రాయ్ తుర్కిస్థాన్‌లో “మిలటరీ స్కూలు” ఏర్పాటుపట్ల చాలా ఆసక్తి చూపాడు. వేలాదిగా భారతదేశం నుండి వలసపోతున్న ముహజిర్ల సహాయంతో

రష్యాలో విముక్తి సైన్యాన్ని నిర్మించి, భారత వాయవ్య సరిహద్దులలో స్థావరాలను ఏర్పాటు చేయాలనేది అతడి పథకం.

కాగా, అతడి ప్రత్యర్థులుగా వున్న ఆచార్య, అబ్దుల్‌రబ్‌లు అప్పటికే తమకు తుర్కిస్థాన్‌లోని భారతీయులతో వున్న సంబంధాలను ఉపయోగించుకుని సి.పి.ఐ.ని ఏర్పాటుచేసే ప్రయత్నాలు ప్రారంభించారు. స్వదేశంలోని ప్రజలతో ఉద్యమంతో ఏ సంబంధమూ లేకుండా విదేశాలలో ఏర్పాటుచేసే సి.పి.ఐ. నామమాత్రమే అవుతుందని తాను అభిప్రాయపడ్డానని రాయ్ తన స్మృతులలో పేర్కొన్నాడు. కానీ ఆచార్య తదితరులు సి.పి.ఐ.ఏర్పాటుపట్ల కృతనిశ్చయులై వుండడంతో వారికి దాన్ని వదలడం యిష్టంలేక అతడు కూడ అంగీకరించాడు. పైగా, మెక్సికో కమ్యూనిస్టుపార్టీని వదిలినందున ఇంటర్నేషనల్‌లో ప్రాతినిధ్యం వహించడానికి కూడా రాయ్‌కు "సి.పి.ఐ." ఏర్పాటు అవసరమయి వుంటుంది.

1920 అక్టోబరు 17న తాష్కెంటులో ప్రవాస విప్లవకారులు సి.పి.ఐ.ని ఏర్పాటుచేసారు. ఆ పార్టీలో సభ్యులు ఏడుగురు : 1) రాయ్, 2) ఎవిలిన్ ట్రెంట్ రాయ్, 3) అబనీనాథ్ ముఖర్జీ, 4) రోజా ఫిటెంగావ్, 5) మహమ్మద్‌అలీ సిపాసి, 6) మహమ్మద్ షఫిక్ సిద్దికి, 7) ఆచార్య; కార్యదర్శి: మహమ్మద్ షఫిక్ సిద్దికి.

ఏ డాక్యుమెంట్లు లేకుండానే కనీసం నిబంధనావళైనా లేకుండానే పార్టీని ఏర్పాటుచేసారు. తరువాతి కాలంలో అబనీముఖర్జీ ఆ పార్టీకి ముసాయిదా కార్యక్రమం రూపొందించాడు. కానీ అది చర్చకైనా రాకముందే తాష్కెంటులో ఏర్పడ్డ యీ సి.పి.ఐ. ముఠా కలహాలతో నిర్వీర్యమై పోయింది.

పార్టీలో చేరగోరేవారికి క్యాండిడేట్ సభ్యత్వకాలం మూడు నెలలుగా ఆ సమావేశం తీర్మానించింది.

ఆ తరువాతి కాలంలో ముహజిర్ యువకులలో కొందరు ఈ పార్టీలో చేరారు (మసూర్ అలీషా, షౌకత్ ఉస్మానీ తదితరులు).

రాయ్ ఆ తరువాతి కాలంలో తన కార్యకలాపాలన్నింటినీ ఈ "సి.పి.ఐ." పేరిటనే నిర్వహించాడు. "సి.పి.ఐ." ఏర్పాటుతో భారత విప్లవకారులలో అంతఃకలహాలు సమసిపోలేదు. మరింత తీవ్రమయ్యాయి. పుట్టినప్పటినుండీ ఈ పార్టీ రెండు గ్రూపులుగా చీలిపోయింది. రాయ్, అబనీ ముఖర్జీలు ఒక ముఠాగా, ఆచార్య తదితరులు ఒక ముఠాగా తగాదాలు సాగాయి. తుర్కిస్థాన్ పార్టీ ఆ విభేదాలను పరిష్కరించే ప్రయత్నం చేసింది కానీ, సాధ్యపడలేదు. రాయ్, అబనీ ముఖర్జీలు కూడా ఆ తరువాత విడిపోయి ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకున్నారు.

కొమింటర్న్ సహజంగానే ఈ "సి.పి.ఐ."ని తన అనుబంధ సంస్థగా గుర్తించలేదు. అయితే సి.పి.ఐ. ఏర్పాటుదిశగా జరిగే కృషికి ప్రారంభంగా దీనిని అది పరిగణించింది, అవసరమైన సహాయం అందించింది.



*మంచి పనులు చాలావున్నాయి. ఎవరికైనా అన్ని వనరులుంటే వెళ్ళనీగాక– ఇప్పుడు సముద్రాలు దాటిపోవడం మాత్రం పూర్తిగా అసాధ్యం...... పరిస్థితి యిదయినప్పుడు ఇక బెర్లిన్ కాన్ఫరెన్స్ గురించిన ఆలోచనెందుకు? "*[13]

డాంగే, సింగారవేలులు ఈ ప్రయత్నాలను తిరస్కరించి వుండకపోయినా ఈ కాన్ఫరెన్స్ జరిగి వుండడం అనుమానాస్పదమే. రహస్యపనిలో రాయ్ అనుభవరాహిత్యమూ, పథకం ప్రకారం పనిచేయలేని అశక్తతా, వాస్తవ పరిస్థితులపై ఆధారపడిగాక తన వ్యక్తిగత ఆకాంక్షలతో పనిచేయడమూ మొదలైన బలహీనతలతో కూడిన ఈ ప్రయత్నం ఎలాగూ విఫలమయ్యేదే. కాకపోతే డాంగే, సింగారవేలుల ఈ రియాక్షన్ సి.పి.ఐ.లో మొదటి నుండీ బలంగావున్న జాతీయవాద ధోరణికి అద్దం పడుతుంది. కొమింటర్న్‌తో అనుబంధం పట్ల తరువాత కాలంలో వెలిబుచ్చిన విముఖత కూడా కొంతవరకూ ఈ ధోరణి ఫలితమే.

ముజఫర్ అహ్మద్ బెర్లిన్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళడానికి ప్రయత్నించాడు గానీ 1923 మే 16న అరెస్టయ్యాడు. ఇలా బెర్లిన్ కాన్ఫరెన్స్ ప్రయత్నాలు విఫలమయ్యాయి.

## ప్రభుత్వ నిర్బంధం - కాన్పూరు కుట్రకేసు

సహాయ నిరాకరణోద్యమ విరమణ తరువాత కాంగ్రెస్‌లో వామపక్షం బలపడసాగింది. జాతీయ విప్లవకారుల బృందాలు తిరిగి పుంజుకున్నాయి. విప్లవకారుల కార్యకలాపాలు విస్తృతం కాసాగాయి. కమ్యూనిస్టు గ్రూపులు ఐక్యం కావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతకు మించి కాంగ్రెస్‌లో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన లీగల్‌గా ఒక ప్రజాపార్టీ ఏర్పాటు కోసం కృషి చురుగ్గా సాగుతున్నది. దేశవ్యాప్తంగా నిర్బంధాన్ని తీవ్రం చేశారు. అరెస్టులు విస్తృతంగా సాగాయి. క్రమంగా వృద్ధిచెందుతున్న కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొగ్గలోనే తుంచేయాలని బ్రిటీషు ప్రభుత్వం ప్రయత్నించింది. ఒక్కసారిగా దేశంలోని కమ్యూనిస్టు గ్రూపులన్నింటిపైనా విరుచుకు పడింది. పెషావరు కుట్రకేసులు ముగింపుకు వస్తుండగా ఈ దాడి జరిగింది.

రాయ్ భారతదేశంతో జరుపుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలు దాదాపు పూర్తిగా పోలీసులకు తెలుస్తూనే వున్నాయి. దేశంలోని కమ్యూనిస్టు గ్రూపులు పూర్తి లీగల్ పద్ధతుల్లో పనిచేస్తున్నాయి. బ్రిటీషు హోం డిపార్ట్‌మెంట్ వద్ద ఎప్పుడు కావాలంటే అప్పుడు, దేశంలో అప్పుడే పుడుతున్న కమ్యూనిస్టు గ్రూపుల పైన విరుచుకు పడడానికి కావలసిన సమాచారమంతా సిద్ధంగావుంది. (ఆ కాలంలో రాయ్, పాండిచ్చేరీలోని ఆర్.సి.ఎల్. శర్మ ద్వారా భారత దేశంతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించేవాడు. బ్రిటీషు పోలీసులు ఫ్రెంచి వాళ్ళ సహకారంతో రాయ్ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ముందుగానే చదవగలిగేవారు.)

1923 మే 8న షౌకత్ ఉస్మానీని కాన్పూరులో అరెస్టు చేశారు. మే 19న ముజఫర్ అహ్మద్‌ను కలకత్తాలో అరెస్టుచేశారు. దాదాపు అదే సమయంలో గులాం హుస్సేన్ లాహోర్‌లో అరెస్టయ్యాడు. రాయ్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన వారంతా అరెస్టయ్యారు. గులాం

కార్మికవర్గపు మద్దతును ప్రకటించింది.

గయ కాంగ్రెస్‌కు రాయ్ కార్యక్రమాన్ని తయారుచేసి పంపాడు. దానిని రాయ్‌టర్ వార్తాసంస్థ పత్రికలకు అందించడంతో దేశంలో విస్తృతంగానే ప్రచారమయింది.గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని వుపసంహరించిన తరువాతి పరిణామాలను ప్రస్తావిస్తూ రాయ్ కాంగ్రెస్ నాయకత్వాన్ని దుయ్యబట్టాడు. ఈ మానిఫెస్టో జాతీయ విప్లవ పార్టీగా వుండాలంటే కాంగ్రెస్‌కు వుండాల్సిన కార్యక్రమాన్ని ప్రతిపాదించింది. తరువాతి కాలంలో భారతదేశంలో సి.పి.ఐ. ఏర్పాటుచేసిన వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ (W.P.P)లకు యిది మార్గదర్శకం అయింది. అయితే, ఈ కార్యక్రమం సోషలిస్టు, ప్రజాస్వామిక విప్లవ దశలపట్ల రాయ్‌లో వున్న గందరగోళాన్ని కూడా వ్యక్తం చేసింది. రాయ్ మాటల్లోనే చెప్పాలంటే అతడు కాంగ్రెస్‌కు "సోషల్ డెమోక్రటిక్" కార్యక్రమాన్ని రూపొందించాడు (ఫ్యాక్టరీలన్నింటినీ స్వాధీనం చేసుకోవడం కార్మిక యాజమాన్యంతో సహా). రాయ్ ఆశించినట్లు సి.ఆర్. దాస్ 98% ప్రజల స్వరాజ్యం కోసం గాంధీతో తలపడలేదు. కౌన్సిళ్ళ ఎన్నికల్లో పాల్గొనే విషయంమీదే తలపడ్డాడు. తన 'కార్యక్రమం' వ్యతిరేక ఫలితాలకే దారితీసిందని రాయ్ పేర్కొన్నాడు. కాంగ్రెస్‌లోని వామపక్షాన్ని బలవత్తరం చేయబోయి దాన్ని భయపెట్టామని అతడే రాసుకున్నాడు. గయ కాంగ్రెస్‌కు డాంగె, సింగారవేలు కూడా హాజరయ్యారు.

## *భారత కమ్యూనిస్టుల కాన్ఫరెన్స్ (బెర్లిన్‌లో) కోసం ప్రయత్నాలు*

నాలుగవ కాంగ్రెస్ తరువాత రాయ్ బెర్లిన్‌లో 1923 ఫిబ్రవరిలో భారతదేశంలోని కమ్యూనిస్టు గ్రూపులన్నింటితో కాన్ఫరెన్స్ జరపాలని ప్రయత్నించాడు.

1) సి.పి.ఐ.కి కార్యక్రమాన్ని రూపొందించడం, భారతదేశంలో విప్లవోద్యమ నిర్మాణాన్ని గురించి చర్చించడం.

2) విప్లవకర ప్రజాపార్టీని నిర్మించడం.

3) సి.పి.ఐ కి అఖిలభారత స్థాయిలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం.

ఈ మూడు అంశాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.

డాంగే, సింగారవేలు, ఇ.ఎల్.అయ్యర్, ముజఫర్ అహ్మద్, సిద్దికి (ఇంక్విలాబ్-లాహోర్) బైద్యనాథ్ బిస్వాస్ (బెంగాల్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్, పోలీసు ఏజెంటు); ఎన్.యం.జోషి, భూపతి మజుందార్(హుగ్లీ కాంగ్రెస్ కమిటీ) లను ఈ కాన్ఫరెన్స్‌కు రాయ్ పిలవదలుచుకున్నాడు.

అయితే ఈ కాన్ఫరెన్స్ అసలు జరగలేదు. డాంగే, సింగారవేలు చెట్టియార్ లిద్దరూ బెర్లిన్‌కు వెళ్ళడానికి సిద్దపడలేదు. డాంగే సింగారవేలుకి యిలా రాశాడు:

*"మనకు చేతనయినంతవరకూ మనం ప్రజలలో కమ్యూనిజాన్ని ప్రచారం చేద్దాం. భారత కమ్యూనిస్టులంటే ఎవరు, వారిలో ఎంతమంది ఆకలితో అలమటిస్తున్న బెర్లిన్‌కు వెళ్ళడానికి సిద్ధపడతారు? కాంగ్రెస్ గురించి ఆలోచించడానికన్నా ముందు యిక్కడ చేయాల్సిన*





నిజానికి విదేశాలలో పనిచేస్తున్న భారత జాతీయ విప్లవకారులలో ఎక్కువమంది ఈ పార్టీకి బయటనే వున్న విషయాన్ని కొమింటర్న్ దృష్టిలో వుంచుకుంది. భారత విప్లవకారులను ఐక్యం చేయడానికి కృషి చేసింది. 1920లో వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ లెనిన్‌ను కలుసుకుని భారత విప్లవకారులకు సహాయాన్ని కోరాడు. లెనిన్ సహాయం చేయడానికి అంగీకరించాడు. 1921వరకూ కొమింటర్న్ భారత విప్లవకారులనందరినీ ఐక్యంచేసే ప్రయత్నాలు చేసింది. 1921మొదట్లో వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ నాయకత్వంలో భారత విప్లవకారుల ప్రతినిధి బృందం మాస్కోకు వెళ్ళింది. కొమింటర్న్ నియమించిన రెండు కమిషన్లు భారత విప్లవకారుల మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించి విఫలమయ్యాయి.

## *రాజకీయ సైనిక పాఠశాల*

తాష్కెంట్‌లో సి.పి.ఐ. ఏర్పాటుతో పాటే రాజకీయ సైనిక స్కూలు ఏర్పాటుకూడా జరిగింది. చిన్నచిన్న కుట్రదారుల బృందాల ఆలోచనాసరళిని వదులుకోని రాయ్ రూపొందించిన పథకమిది. రష్యాలోకి ప్రవేశించే ముహజిర్ యువకులకు శిక్షణనిచ్చి విముక్తి సైన్యానికి కేంద్రాన్ని (న్యూక్లియస్) తయారుచేయడం కోసం ఉద్దేశించిన "స్కూలు"యిది. ఈ సైన్యంతో ఆఫ్ఘనిస్థాన్‌గుండా పోయి, భారత దేశపు వాయవ్య సరిహద్దులలో వున్న బ్రిటీషు వ్యతిరేక తెగల మద్దతును సమీకరించి విముక్తి ప్రాంతాలను ఏర్పాటు చేయాలనేది రాయ్ పథకం.

లెనినూ, ఎర్రసైన్యపు సైనికాధికారులూ ఈ పథకపు ఆచరణ యోగ్యతపట్ల చాలా సందేహాలు వ్యక్తంచేసారు. ఆఫ్ఘనిస్థాన్ అమీర్ దీనికి సహకరిస్తాడన్న రాయ్ అంచనా సరికాదనీ, ఫ్యూడల్ శక్తుల ప్రతినిధి అయిన అమీర్ బ్రిటీషువారితో యిలాంటి ఘర్షణకు దిగకపోవచ్చుననీ లెనిన్ చెప్పాడు. ఏమైతేనేం, రాయ్ పట్టుబట్టడంతో, సోవియట్ ప్రభుత్వం తాష్కెంట్‌లోని ఈ స్కూలుకోసం రెండు రైళ్ళనిండా ఆయుధాలనూ, శిక్షకులనూ సమకూర్చింది. ఈ పథకాన్ని సోవియట్ ప్రభుత్వం తనదిగా చేపట్టలేదు. పూర్తిగా భారత విప్లవకారుల పథకంగానే పరిగణించింది. 1920అక్టోబర్ నుండి 1921మే వరకూ ఈ స్కూలు పనిచేసింది. రాయ్ ఆశించినట్లు వేలమంది ముహజర్లు రష్యాలోకి రాలేదు. వచ్చిన 200మందిలో కేవలం 26మంది మాత్రమే ఈ స్కూలులో చేరారు. లెనిన్ హెచ్చరించినట్లే ఆఫ్ఘనిస్థాన్ అమీర్ ఈ పథకానికి అంగీకరించలేదు. పూర్తి అవాస్తవికమైన అంచనాలతో ప్రారంభమైన ఈ పథకం యిలా విఫలమైంది. స్కూలును మూసివేసారు. [వాస్తవాలిలావుండగా రాయ్ తన స్మృతులలో రష్యాకు బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం కుదరడం కారణంగా ఈ స్కూలును మూసేసారని రాసుకున్నాడు.] అక్కడ శిక్షణ పొందుతున్నవారిని మాస్కో లోని "కమ్యూనిస్ట్ యూనివర్సిటీ ఆఫ్ టాయిలర్స్ ఆఫ్ ద ఈస్ట్" (తూర్పు దేశాల శ్రామిక ప్రజల కమ్యూనిస్టు విశ్వవిద్యాలయం)కు తరలించారు. అందుకు యిష్టపడిన 22మంది మాస్కోకు రాగా, మిగతావారు భారత దేశానికి తిరిగిపోయారు. ఈ కమ్యూనిస్టు యూనివర్సిటీలో శిక్షణ పొందిన విప్లవకారుల సహాయంతో భారత దేశంలో సి.పి.ఐ. నిర్మాణానికి కృషి చేయాలని రాయ్ భావించాడు.

## కొమింటర్న్ మూడవ కాంగ్రెస్

1921 జూన్ 22 - జూలై 12మధ్య కొమింటర్న్ మూడవ కాంగ్రెస్ జరిగింది. యూరపులోని విప్లవాలు ఒకదాని తరువాత ఒకటిగా దెబ్బతినిపోయి, యుద్ధానంతర విప్లవవెల్లువ ముగిసిపోయింది. పెట్టుబడిదారీ విధానం నిలదొక్కుకుని కొత్తగా పెద్దెత్తున ఎదురుదాడిని ప్రారంభించింది. ఈ పరిస్థితులలో మూడవ కాంగ్రెస్ జరిగింది.

ఈ కాంగ్రెస్‌లో అతివాద పెడధోరణి బలంగానే వ్యక్తమైంది. పలుదేశాల ప్రతినిధులు మారిన పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా దాడిని కొనసాగించాలని వాదించారు. లెనిన్ నాయకత్వాన కాంగ్రెస్, మెజారిటీ ప్రజలను కమ్యూనిస్టుపార్టీ చుట్టూ సమీకరించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పింది. "ప్రజల వద్దకు"అన్న నినాదాన్ని ముందుకు తెచ్చింది. కార్మికవర్గ విప్లవాలు దెబ్బతినిపోవడంతో ఈ రిట్రీట్ అవసరమయింది.

రాయ్‌గాక మరో ముగ్గురు భారత ప్రతినిధులు కూడా ఈ కాంగ్రెస్‌కు హాజరయ్యారు. ఏడాది క్రితమే రెండవ కాంగ్రెస్ ప్రాచ్యసమస్యను కూలంకషంగా చర్చించి, నేషనల్ అండ్ కలోనియల్ థీసిస్‌ను ఆమోదించినందున ఈ కాంగ్రెస్‌లో దానిని ఎజెండాలో చేర్చలేదు. దీనికి రాయ్ తీవ్ర అభ్యంతరం తెలిపాడు, తూర్పుదేశాల ఉద్యమాలను చిన్నచూపు చూడడంగా భావించాడు.

మూడవ కాంగ్రెస్ తరువాత డిసెంబర్ 1921లో ఇ.సి.సి.ఐ. "వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్"పై థీసిస్‌ను ఆమోదించింది. "కార్మిక ఐక్యసంఘటన" గురించి లెనిన్ యిలా చెప్పాడు: ***"అశేష కార్మిక జనరాశులను పెట్టుబడి వ్యతిరేక పోరాటంలోకి సమీకరించడ మనేదే ఐక్యసంఘటనా ఎత్తుగడల అర్థమూ, ఉద్దేశ్యమూ; అందుకోసం రెండవ ఇంటర్నేషనల్, రెండున్నర ఇంటర్నేషనల్[7] నాయకులను సయితం పదే పదే పిలవడానికి మనం వెనుకాడరాదు."[8]***

మూడవ కాంగ్రెస్ తరువాత అఖిల భారత విప్లవకారుల కాన్ఫరెన్సు ఏర్పాటుచేయాలన్న కొమింటర్న్ ప్రయత్నాలు విఫలమయ్యాయి. కొమింటర్న్ రాయ్‌పైనే ఆధారపడి పనిచేయవలసి వచ్చింది. వాస్తవాలనుండి, ఆచరణనుండి నేర్చుకోవడానికి సిద్ధపడని రాయ్ తన తప్పుడు రాజకీయ భావాలకు అంటిపెట్టుకునే వున్నాడు. పైగా నిర్మాణపరంగా కూడా అతడు తన పాత చిన్నచిన్న కుట్రదారుల బృందాల పనిశైలి నుండి బయట పడలేక పోయాడు. అంతేగాక, తన కృషి గురించి ఉన్నవి లేనివి కల్పించిచెప్పే ధోరణీ, విప్లవ ప్రయోజనాలకన్నా తన కెరీరిస్టు ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వడమూ అతడిలో చివరికంటా కొనసాగాయి. భారతదేశంలో వున్న విప్లవ పరిస్థితుల దృష్ట్యా బలమైన కమ్యూనిస్టుపార్టీని త్వరితగతిని నిర్మించాలన్న కొమింటర్న్ ప్రయత్నాలకు రాయ్‌లోని బలహీనతలు ప్రతిబంధకాలే అయ్యాయి.

1921సెప్టెంబర్‌లో షౌకత్ ఉస్మానీ భారతదేశానికి తిరిగి వచ్చాడు. రష్యాలో శిక్షణపొంది తిరిగివచ్చిన విప్లవకారులందరిలో పోలీసులకు చిక్కనిది యితడొక్కడే. యు.పి.లో షౌకత్ ఉస్మానీ కృషి వలన ఒక కమ్యూనిస్టు బృందం తయారయింది. మిగిలిన వారందరినీ వచ్చినవారిని





*వ్యతిరేక ఐక్యసంఘటనలో స్వతంత్రశక్తిగా తనకొక స్థానాన్ని సంపాదించుకోవాలి. ఈ స్వాతంత్ర్యాన్నీ, సంపూర్ణ స్వాతంత్ర్యపు కొనసాగింపునూ గుర్తించే ప్రాతిపదికపైన మాత్రమే బూర్జువా డెమొక్రసీతో తాత్కాలిక ఒప్పందం అనుమతించబడుతుంది, అవసరమవుతుంది. నేటి బలాబలాల సంబంధంవలన వలస దేశాలలో కన్నా అర్ధవలస దేశాలలో (చైనా, పర్షియా) లేదా సామ్రాజ్యవాదుల మధ్య వైరాన్ని వుపయోగించుకుని రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించ యత్నిస్తున్న దేశాలలో సోవియట్ కార్యక్రమాన్ని అమలు చేయడం వీలుపడని దృష్ట్యా స్వతంత్ర డెమొక్రటిక్ రిపబ్లిక్, భూస్వామ్య హక్కుల రద్దు, స్త్రీలకు ఓటుహక్కు వగైరా పాక్షిక డిమాండ్లను ముందుకు తేవాలి, మద్దతు నివ్వాలి. కార్మికోద్యమానికి, రైతులు, అర్ధశ్రామికులకూ మధ్య సన్నిహిత సంబంధాన్నేర్పరచేటటువంటి డిమాండ్లను కూడా ముందుకు తేవాలి."*

** "జాతీయ వాదులకూ సామ్రాజ్యవాదులకూ ఒప్పందం కుదిరే అవకాశం ఎక్కువగా వుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో వెసులుబాటు కోసం పాక్షిక డిమాండ్లను అనుమతించడాన్ని గుర్తిస్తూనే సామ్రాజ్యవాద వర్గప్రయోజనాల పరిరక్షణ కోసం స్థానిక పాలక వర్గాలకూ సామ్రాజ్యవాదానికీ మధ్య అధికార పంపకం కోసం జరిగే ప్రయత్నాలను కార్మికవర్గం ప్రతిఘటించాలి."*[10]

**భారత జాతీయ కాంగ్రెస్ గయసెషన్ :** 1922డిసెంబర్ చివర్లో గయలో జాతీయ కాంగ్రెసు 36వ మహాసభ జరిగింది. గాంధీ- సి.ఆర్. దాస్‌ల మధ్య బలప్రదర్శనకు రంగం సిద్ధమైంది. గాంధీ ("మార్పు వద్దు వాదులు") కార్యక్రమం ఆమోదించబడింది. సి.ఆర్.దాస్ స్వరాజ్యపార్టీ ప్రతిపాదించిన కౌన్సిళ్ళలో పాల్గొనాలన్న తీర్మానం వీగిపోయింది.

కాంగ్రెస్ నూటికి 98%గా వున్న ప్రజలకు ప్రాతినిధ్యం వహించాలనీ, 98%ప్రజలకు స్వరాజ్యం కావాలనీ సి.ఆర్. దాస్ పేర్కొన్నాడు. కార్మిక రైతాంగ సంస్థల నిర్మాణాన్ని, పోరాటాలను సమర్థించాడు. దీంతో రాయ్ దాస్‌ను విప్లవకారునిగా ఎంచాడు. అతడి సహాయంతో విప్లవకర పక్షాన్ని నిర్మించాలని ఆశించాడు.

కొమింటర్న్, ఈ గయ కాంగ్రెస్‌కు అభినందన సందేశాన్ని పంపింది. ఈ కాంగ్రెస్, ***"విదేశీ ఆధిపత్యం నుండి సకల విధాలా సర్వ స్వతంత్రంగా వుండే ప్రజాస్వామిక రిపబ్లిక్ స్థాపన తన రాజకీయ కార్యక్రమమని స్పష్టంగా ప్రకటించాలి"***[11] అని కొమింటర్న్ కోరింది. సహాయ నిరాకరణ ఉద్యమాన్ని వుపసంహరించి గాంధీ చేసిన ద్రోహాన్ని దృష్టిలో వుంచుకుని, ఆ సందేశంలో అది యింకా యిలా పేర్కొంది : ***"గత రెండు సంవత్సరాల కాలం, భారత దేశంలో విప్లవం బ్రహ్మాండంగా వెల్లువెత్తిన కాలం. రైతాంగం, కార్మికవర్గం జాగృతులు కావడమనేది బ్రిటీషువారి గుండెల్లో భయోత్పాతాన్ని సృష్టించింది. కానీ, తీవ్ర విప్లవ పరిస్థితిలో జాతీయ కాంగ్రెస్ నాయకత్వం ఉద్యమాన్ని విఫలం చేసింది."***[12] రాజకీయ కార్యక్రమంతో పాటూ వ్యవసాయక విప్లవంతో కూడిన ఆర్థిక కార్యక్రమాన్ని కూడా ఆమోదించాలని అది కోరింది. బ్రిటీషు సామ్రాజ్యవాదాన్ని కూలదోసే భారత ప్రజల విప్లవోద్యమానికి ప్రపంచ

* "రైతాంగ జనబాహుళ్యాన్ని తన ప్రభావం క్రిందకు తెచ్చుకోవడం కోసం చేసే పోరాటం (స్థానిక) కార్మిక వర్గానికి రాజకీయ నాయకత్వపాత్ర వహించడంలో తర్ఫీదునిస్తుంది. ఇలా కార్మికవర్గం తన తర్ఫీదుకూ తనతో సన్నిహితంగా జతకూడివున్న యితర సామాజిక వర్గాల తర్ఫీదుకూ అవసరమైన కృషిని పూర్తిచేసిన తరువాతనే బూర్జువా డెమోక్రసీకి వ్యతిరేకంగా పురోగమించగలుగుతుంది."

* "స్వతంత్ర వర్గ ప్రయోజనాల "పరిరక్షణ"అన్న సాకుతో కమ్యూనిస్టులు సామ్రాజ్యవాద పీడనకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొనకపోవడం పచ్చి అవకాశవాదం..... "జాతీయైక్యత", బూర్జువా డెమోక్రసీతో "అంతర్గత శాంతి" పేరిట కార్మికుల, పీడిత ప్రజల తక్షణ, దైనందిన ప్రయోజనాల నుండి తనంతట తానుగా వేరుపడి పోవడమనేది సైతం అంతకన్నా తక్కువ ప్రమాదకరమైనదేమీ కాదని తప్పక గుర్తించాలి."

* "ఈ వర్గాల (కార్మికవర్గం, పీడితప్రజల) ప్రత్యేక డిమాండ్లను ముందుకు తేవడమనేదే వారిలోని విప్లవకర శక్తిసామర్థ్యాలను ప్రేరేపిస్తుంది, బయటకు తెస్తుంది.......... సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని విస్తరింపజేయడం ద్వారా ప్రగాఢం చేయడంద్వారా మాత్రమే వలసలు, అర్ధవలసలలోని కార్మికవర్గం రాజకీయ నాయకునిగా తన పాత్రను నిర్వహించగలుగుతుందని అది తెలుసుకోవాలి. మరోవంక, కార్మికవర్గపు, అర్ధశ్రామికవర్గాల ఆర్థిక, రాజకీయ నిర్మాణాలూ, అవి పొందే రాజకీయ తర్ఫీదూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటపు విప్లవ స్వభావపు పరిధిని విస్తరింపజేయడానికి వీలుకల్పిస్తాయి."

* " ఇప్పటికింకా కొంచెం అటూయిటూగా ప్రారంభ దశలోనే వున్న ప్రాచ్యదేశాల (వలసలు, అర్ధవలసలలోని) కమ్యూనిస్టు పార్టీలు ప్రజాబాహుళ్యంలో పనిచేయడానికి అవకాశం కలిగించే ప్రతి ఉద్యమంలోనూ పాల్గోవాలి. అయితే అదే సమయంలో, ఈ ప్రారంభ దశలోని నిర్మాణాలు సంస్కరణవాదానికి గురికాకుండా కాపాడుకోవడానికిగానూ, వాటిని పోరాట నిర్మాణాలుగా మలుచుకోవడానికిగానూ బూర్జువా ప్రభావానికీ, పితృస్వామికమైన, వృత్తిపరమైన పక్షపాతాలకూ వ్యతిరేకంగా శక్తివంతమైన కాంపెయిన్ చేపట్టాలి."

## సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన

* "ఈ ఎత్తుగడలు (పాశ్చాత్యదేశాలలో కార్మికవర్గ ఐక్యసంఘటన, ప్రాచ్య దేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన) ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం దీర్ఘకాలికంగా సాగనున్నందువలన అన్ని విప్లవశక్తులనూ సమీకరించవలసివున్న ఆవశ్యకతచే నిర్దేశించబడినది."

"కార్మికవర్గ ఐక్యసంఘటన"అన్న నినాదం పాశ్చాత్య దేశాలలోని సోషల్ డెమోక్రసీ ద్రోహాన్ని బట్టబయలు చేయడానికి దోహదం చేసినట్లే, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన నినాదం ప్రాచ్య దేశాలలోని ఊగిసలాడే, తటపటాయించే జాతీయవాద గ్రూపులను బట్టబయలు చేయడానికి వీలు కల్పిస్తుంది."

* "వలసలు, అర్ధవలసలలోని కార్మికవర్గ ఉద్యమం మొట్టమొదట ఉమ్మడి సామ్రాజ్యవాద





వచ్చినట్లే పోలీసులు అరెస్టు చేసారు. 1921 - 27 మధ్య మొత్తం ఆరు పెషావరు కుట్రకేసులు పెట్టి వారిని విచారించి శిక్షలు వేసారు.

1921లో భారతదేశంలో సహాయనిరాకరణోద్యమం ఉవ్వెత్తున సాగుతున్న కాలంలో రాయ్ భారతదేశంలోని విప్లవకారులతో సంబంధాలకోసం ప్రయత్నించాడు.

1921 చివరిలో జరిగిన అహమ్మదాబాద్ కాంగ్రెస్‌కు "ప్రణాళిక"ను రాసాడు. మాస్కోలో ముద్రించి దానిని నళినీగుప్త ద్వారా భారతదేశానికి పంపాడు. కాంగ్రెస్‌తోనూ, ఖిలాఫత్ ఉద్యమనాయకులతోనూ సంబంధాలను రాయ్ ఆశించాడు. నళినీగుప్త ఒక్క కలకత్తాకు మాత్రం పోయి ముజఫర్ అహమ్మద్‌ను కలుసుకున్నాడు.

కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్తరంజన్‌దాస్‌కు గాంధీతో వున్న విభేదాలను దృష్టిలో వుంచుకుని రాయ్ అతడి సహాయంతో కాంగ్రెస్‌లో వామపక్ష బ్లాకును నిర్మించాలని ఆశించాడు. రాయ్ ప్రణాళిక కాంగ్రెస్ కార్యక్రమంపైన కమ్యూనిస్టుల విమర్శగా ప్రచారం రీత్యా కొంత ప్రభావాన్ని చూపింది.

కాంగ్రెస్ కార్మికుల, రైతుల సమస్యలను తీసుకోవాలనీ, అతికొద్దిమంది సంపన్నుల డిమాండ్లకు పరిమితం కారాదనీ కోరాడు. కార్మికుల రైతుల డిమాండ్లను చేపట్టడం ద్వారానే కాంగ్రెస్ నిజంగా ప్రజాసంస్థ కాగలుగుతుందనీ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నడపగలుగుతుందనీ ఆ ప్రణాళికలో అతడు చెప్పాడు.

నాటినుండీ ప్రతి కాంగ్రెస్ సెషన్‌కూ కమ్యూనిస్టులు ప్రణాళికను పంపడం ఆనవాయితీగా కొనసాగింది.

1922 నుండి రాయ్ బెర్లిన్‌ను కేంద్రంగా చేసుకుని పనిచేయ సాగాడు. 1922మే నుండి రాయ్ సంపాదకత్వంలో "వాన్‌గార్డ్ ఆఫ్ ఇండియన్ ఇండిపెండెన్స్" అనే పక్షపత్రిక వెలువడసాగింది. భారత ప్రజలలో సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ప్రజాస్వామిక డిమాండ్లను ప్రచారం చేయడం ఈ పత్రిక లక్ష్యం. 1924 డిసెంబర్ వరకూ ఈ పత్రిక వెలువడింది. మధ్యలో కొంతకాలం (1922 అక్టోబర్ నుండి 1923 ఫిబ్రవరి వరకు) ఈ పత్రిక "అడ్వాన్స్ గార్డ్" అనే పేరుతో వెలువడింది. రాయ్ చేసిన కృషిలో ఈపత్రిక ముఖ్యమైనది. ఈ పత్రిక దేశంలోని కమ్యూనిస్టు బృందాలను, సోషలిస్టులను, వామపక్ష జాతీయవాదులను, ప్రగతిశీల పత్రికలను ప్రభావితం చేయగలిగింది. [ఆత్మశక్తి, ధూమకేతు, దేశారీబాగీ (బెంగాలీ పత్రికలు), నవయుగం (తెలుగు-జి.వి.కృష్ణారావు సంపాదకులు), వర్తమాన (కాన్పూర్), సోషలిస్ట్ (బొంబాయి - డాంగే), అమృత బజార్ మొదలైన పత్రికలు "వాన్‌గార్డ్" ప్రభావంలో వున్నాయని ఇంటిలిజెన్స్ నివేదిక పేర్కొంది.]

1922మధ్యలో రాయ్ రాసిన "ఇండియా ఇన్ ట్రాన్సిషన్"వెలువడింది. ఈ పుస్తకాన్ని తాను లెనిన్‌ను "ఒప్పించడానికి" రాసానని రాయ్ పేర్కొన్నాడు. వలస దేశాలలోని జాతీయ బూర్జువా వర్గపు రాజీ స్వభావం గురించి ఆ కాలంలో అంతర్జాతీయంగానే చర్చ జరుగుతోంది.

ఆచరణలో పలుదేశాలలో బూర్జువావర్గం సామ్రాజ్యవాదంతో రాజీపడడం స్పష్టంగా కనబడసాగింది. ఈ పరిణామాల దృష్ట్యా బూర్జువావర్గ నాయకత్వంలోని జాతీయ విముక్తి పోరాటాలకు మద్దతు నివ్వరాదనే ధోరణి బలంగా వుండింది. ఆ ధోరణిలోనే రాయ్ కూడా తన వాదనను సాగించాడు.

మొదటి ప్రపంచయుద్ధ కాలంలోనూ ఆ తరువాతా వలస దేశాలలో జరిగిన పారిశ్రామికీకరణా, స్థానిక బూర్జువావర్గానికీ సామ్రాజ్యవాదానికీ మధ్య అనుబంధం బలపడడమూ అనే వాస్తవాలనుండి రాయ్‌లాంటి వారంతా సెక్టేరియన్ నిర్ధారణలకు వచ్చారు. లెనిన్ బూర్జువావర్గపు ఈ రాజీధోరణి గురించి స్పష్టంగా హెచ్చరించాడు. కానీ, బూర్జువావర్గాన్ని దళారీ బూర్జువా, జాతీయ బూర్జువా విభాగాలుగా విశ్లేషించలేదు. వ్యాపార (merchantile) బూర్జువావర్గాన్ని మాత్రమే దళారీ స్వభావం కలిగినదిగా కొమింటర్న్ పరిగణిస్తూవచ్చింది. పారిశ్రామిక బూర్జువావర్గాన్ని మొత్తంగా జాతీయ బూర్జువా వర్గంగా వ్యవహరించింది (కొన్ని సందర్భాలలో నేటివ్ లేదా స్థానిక బూర్జువా అని వ్యవహరించింది). కానీ వాస్తవానికి వలసలు, అర్ధవలసలలోని పారిశ్రామిక బూర్జువావర్గంలోని అతి ప్రధానమైన భాగం సామ్రాజ్యవాద ప్రయోజనాలతో పెనవేసుకపోయి పుట్టిపెరిగినది. అందువల్లనే మావో బూర్జువావర్గాన్ని దళారీ బూర్జువావర్గం, జాతీయ బూర్జువావర్గంగా విశ్లేషించాడు. ఈ విశ్లేషణ వలసలు అర్ధవలసలలోని బూర్జువావర్గంలోని విభజనను సరిగ్గా వ్యక్తీకరించింది.

ఈ విభజనను గుర్తించలేక పోవడంవలన రాయ్, తరువాతి కాలంలో ఆర్.పి. దత్ బూర్జువావర్గ రాజీధోరణిని, విద్రోహ స్వభావాన్ని నేరుగా యుద్ధానంతర కాలంలో జరిగిన పరిశ్రమల అభివృద్ధితో ముడిపెట్టారు. బ్రిటీషు పాలకులు స్థానిక బూర్జువావర్గం అభివృద్ధి చెందడాన్ని అనుమతించాలన్న విధానాన్ని అనుసరిస్తుండడం వలన వలసలు అర్ధవలసలలో పారిశ్రామికీకరణ జరుగుతుందనీ, ఫలితంగా స్థానిక బూర్జువావర్గం సామ్రాజ్యవాదంతో ఘర్షణ వైఖరిని వదులుకుందనీ, రాజీపడుతున్నదనీ 1928లో రాయ్ "డీకాలనైజేషన్" సిద్ధాంతం చెబుతాడు. ఆ "డీకాలనైజేషన్" సిద్ధాంతం ఈ "ఇండియా ఇన్ ట్రాన్సిషన్"కు కొనసాగింపేనని చెప్పుకోవచ్చు. తాను ఈ రచనకు పూనుకున్నప్పుడు ***"నీ ఆకాంక్షలకు అనుగుణంగా వాస్తవాలను విశ్లేషించవద్దని"*** లెనిన్ తనను హెచ్చరించాడని రాయ్ చెబుతాడు. అయితే ఆ హెచ్చరికను రాయ్ ఎన్నడూ పాటించినట్లు కనపడదు.

వలసలు, అర్ధవలసలలోని బూర్జువావర్గాన్ని ఒకే మొత్తంగానూ, జాతీయ బూర్జువావర్గంగానూ పరిగణించడం ఆయాదేశాలలోని కమ్యూనిస్టుపార్టీలు జాతీయ విముక్తి ఉద్యమాలలో అనుసరించవలసిన ఎత్తుగడలకు సంబంధించి చాలా గందరగోళానికి దారితీసింది. భారతదేశ వాస్తవ పరిస్థితుల పైన పట్టుగానీ, లెనిన్ థీసిస్‌ను సృజనాత్మకంగా నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా అన్వయించగల నేర్పుగానీ రాయ్‌కు లేవు. పైగా, తన యిష్టాయిష్టాల కనుగుణంగా వాస్తవాలను కుదించే ప్రయత్నంలో రాయ్ భారతదేశం అసలు భూస్వామ్యదేశమే కాదనే నిర్ధారణకు వచ్చాడు. రాయ్ లెనిన్ థీసిస్‌తో మౌలికంగా విభేదించాడు. కాబట్టి అతడి





*"ఫ్యూడల్ చెల్లింపుల నుండీ, ఫ్యూడల్ బంధనాల నుండీ భూవిముక్తి కోసమై జరిగే పోరాటం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ ఫ్యూడల్ బడా భూయాజమాన్యానికి వ్యతిరేకంగానూ జరిగే జాతీయ విముక్తి పోరాట స్వభావాన్ని సంతరించుకుంటుంది."*

* *"బడా భూస్వాముల భూములను స్వాధీనం చేసుకోవడం కోసం జరిగే వ్యవసాయక విప్లవం మాత్రమే, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగల విశాల రైతాంగ జనబాహుళ్యాన్ని జాగృతం చేయగలుగుతుంది. బూర్జువా జాతీయవాదులు (ఇండియా, పర్షియా, ఈజిప్టు) వ్యవసాయక విప్లవ నినాదాలంటేనే భయపడడం వారికి బడా భూస్వాములతోనూ, భూస్వామ్య బూర్జువా భూయజమానులతోనూ వున్న సన్నిహిత సంబంధాలకు నిదర్శనం. జాతీయోద్యమంపట్ల బూర్జువావర్గ నాయకులలో పట్టుదల లేకపోవడాన్ని ఎండగట్టడానికి ఈ వర్గంలోని ఊగిసలాటనూ, తటపటాయింపునూ విప్లవకర శక్తులు వుపయోగించుకోవాలి."*

* *"వెనుకబడిన ప్రాచ్యదేశాలలోని విప్లవోద్యమం రైతాంగ ప్రజానీకపు కార్యాచరణపై ఆధారపడక పోయినట్లయితే విజయవంతం కాజాలదు. ఈ కారణంగా తూర్పుదేశాలలోని విప్లవపార్టీలు భూస్వామ్యాన్ని, భూస్వామ్య అవశేషాలనూ పూర్తిగా నిర్మూలించే వ్యవసాయక కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి."*

## ప్రాచ్యదేశాల కార్మికోద్యమం

* *".......తూర్పుదేశాలలో కార్మికోద్యమం కార్మికవర్గపు ట్రేడ్‌యూనియన్ ఉద్యమమూ, రాజకీయ ఉద్యమమూ యిటీవలి సంవత్సరాలలో గణనీయంగా పురోగమించాయి. దాదాపు అన్ని ప్రాచ్యదేశాలలోనూ స్వతంత్రమైన కార్మికవర్గ పార్టీలు ఏర్పడడం చెప్పుకోదగిన విషయం. అయితే ఈ పార్టీలలో అత్యధికభాగం అపరిపక్వత, సెక్టేరియనిజం తదితర లోపాల నుండి విముక్తం కావడంకోసం గణనీయమైన అంతర్గత పునర్వ్యవస్థీకరణకు గురికావలసివుంది."*

## ప్రాచ్య దేశాల కమ్యూనిస్టుపార్టీల సాధారణ కర్తవ్యాలు

* *"పాశ్చాత్య దేశాలలోని కార్మికవర్గంతో మైత్రి సోవియట్ రిపబ్లిక్‌ల అంతర్జాతీయ సమాఖ్య దిశగా సాగే మార్గాన్ని నిర్మిస్తుంది. ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా జరిగే పోరాట ప్రయోజనాలరీత్యా మాత్రమేకాక, వెనుకబడిన దేశాలు పెట్టుబడిదారీయేతర మార్గాన, పురాతనమైన అస్థిత్వ పరిస్థితుల నుండి ఉన్నతమైన కమ్యూనిస్టు సంస్కృతిని చేరడానికి కూడా ఈ మైత్రి అవసరం."*

* *".......వలసలలోని విప్లవాల వస్తుగత కర్తవ్యాలు బూర్జువా డెమోక్రసీని మించినవి. వలసలలో విప్లవోద్యమాలను ప్రారంభించినది. స్థానిక బూర్జువావర్గమూ, బూర్జువా మేధావులే. అయినప్పటికీ కార్మికవర్గమూ, అర్ధ శ్రామిక రైతాంగ జనబాహుళ్యమూ అందులోకి ప్రవేశించడంతో, ప్రజల సామాజిక ప్రయోజనాలు ప్రాధాన్యత సంతరించుకుంటాయి. దీంతో బూర్జువావర్గమూ, బూర్జువా భూస్వామ్యవర్గమూ ఈ విప్లవోద్యమాల నుండి నిష్క్రమిస్తాయి."*

కమ్యూనిస్టుపార్టీలకు].

2. సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన, జాతీయ స్వాతంత్ర్యం కోసం పోరాటం. [ఆసియా ఆఫ్రికా ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు]

కాంగ్రెస్ నిర్ణయాలన్నీ పరస్పరం ముడివడివున్న ఈ రెండు అంశాలపైనే ఆధారపడ్డాయి.

## ఈస్ట్రన్ థీసిస్

రెండవ కాంగ్రెస్ ఆమోదించిన లెనిన్ థీసిస్ ప్రాతిపదికపై కలోనియల్ కమిషన్ రూపొందించిన "ఈస్ట్రన్ థీసిస్" వలస, అర్ధవలస దేశాలలోని విప్లవ వ్యూహం-ఎత్తుగడలను స్పష్టంగా వివరించింది. ప్రపంచ కార్మికవర్గ ఉద్యమానికీ జాతీయ విముక్తి ఉద్యమాలకు మధ్య సంబంధాన్ని స్పష్టంగా నిర్వచించింది.

### పోరాట పరిస్థితులు

*"వలస దేశాలలోని బూర్జువా డెమోక్రసీ ఫ్యూడల్-బ్యూరాక్రటిక్, ఫ్యూడల్-వ్యవసాయక అంశాలపై ఆధారపడి ఎదుగుతుంది. విదేశీ సామ్రాజ్యవాదులు ఆ దేశంలోని ఫ్యూడల్ ఉన్నతవర్గాలను తమ ఆధిపత్యానికి సాధనాలుగా వాడుకుంటారు. అందువలన వలసలు అర్ధవలసలలోని ఆధిపత్యవర్గాలు విప్లవకర ప్రజా ఉద్యమంగాసాగే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించలేవు, నాయకత్వం వహించడానికి యిష్టపడవు."*

*"......జాతీయ ఐక్యతను సాధించి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించడమనేది అన్ని జాతీయ విప్లవోద్యమాలకు ప్రధాన కర్తవ్యం. అయితే, ఒక దేశంలోని జాతీయ విప్లవోద్యమం తాను ఏమేరకు పీడిత ప్రజలను ఆకర్షించగలుగుతుంది, ఏ మేరకు ప్రతీఘాతుక భూస్వామ్య శక్తులతో తెగతెంపులు చేసుకుంటుంది, ఏ మేరకు ప్రజల సామాజిక డిమాండ్లను తన కార్యక్రమంలో చేరుస్తుందనేదే దీనికి నిజమైన నిలకడైన పరిష్కారం."*

*"........సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ విప్లవోద్యమాలన్నింటికీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మద్దతు నిస్తుంది. అయితే అదే సమయంలో ఆది, ప్రజల చురుకైన మద్దతు **(active support)** పైనా, కార్మికవర్గాధిపత్యం నెరపడానికిగానూ సామ్రాజ్యవాదంతో రాజీని ప్రభోదించేవారితో పూర్తిగా తెగతెంపులు చేసుకోవడంపైనా ఆధారపడిన నిలకడైన విప్లవపంథా మాత్రమే పీడిత ప్రజలను విజయం దిశగా నడపగలుగుతుందన్న విషయాన్ని విస్మరించదు."*

### వ్యవసాయక సమస్య

*"మెజారిటీ ప్రాచ్యదేశాలలో [ఇండియా, పర్షియా (ఇరాన్), ఈజిప్టు, సిరియా, మెసపుటేమియా (ఇరాక్)] బడా రాజ్యాల **(great powers)** ఆధిపత్యానికీ నిరంకుశత్వానికీ వ్యతిరేకంగా జరిగే విముక్తి పోరాటంలో వ్యవసాయక సమస్యకు ప్రాథమిక ప్రాముఖ్యత వుంది."*





ఆచరణలో యిది అడుగడుగునా కనబడుతుంది.

కొమింటర్న్ సూచనల మేరకు ఐక్యసంఘటనకోసం ప్రయత్నాలు చేసినా ఆ ప్రయత్నాలు అవాస్తవికమైన అంచనాలతో పైనుంచి కొందరు కాంగ్రెస్ నాయకులను ప్రభావితం చేయడం ద్వారా స్వాతంత్ర్యోద్యమంపై ఆధిపత్యం కోసం ప్రయత్నించడం కనబడుతుంది. స్వాతంత్ర్యోద్యమంపైన కార్మికవర్గ ఆధిపత్యానికి సాధనమైన అశేష రైతాంగాన్నీ, కార్మికులనూ తనవెంట నిలుపుకున్న బలమైన కమ్యూనిస్టుపార్టీ నిర్మాణం పట్ల పూర్తి నిర్లక్ష్యం కనబడుతుంది.

## దేశంలోని కమ్యూనిస్టు గ్రూపులు

తాష్కెంట్‌లో కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటుకు కృషి జరుగుతున్న కాలంలోనే దేశంలో నలుమూలలా 1920-22 మధ్య కాలంలో కమ్యూనిస్టు బృందాలు వేటికవే స్వతంత్రంగా ఏర్పడ్డాయి.

**బొంబాయి:** శ్రీపాద అమృతడాంగే నాయకత్వంలో 1920 నుండి ఒక బృందం ట్రేడ్‌యూనియన్లలో పనిచేస్తూ వుండేది. లోత్వాలా అనే లక్షాధికారి (మిల్లుయజమాని) ఆర్థిక సహాయంతో డాంగే ఒక మార్క్సిస్టు ప్రచురణ సంస్థను చేపట్టాడు. ప్రముఖ మరాఠీ దినపత్రిక "ఇందుప్రకాష్"ను తీసుకుని ఈ సంస్థ ద్వారా దానిని వామపక్ష భావాలతో నడపసాగాడు. 1921లో "గాంధీ - లెనిన్" అనే పుస్తకాన్ని రాసి ప్రచురించాడు. 1922 ఆగస్టు నుండి భారతదేశంలోని మొట్టమొదటి కమ్యూనిస్టు పత్రిక "సోషలిస్టు" (వారపత్రిక) ప్రచురించసాగాడు.

**కలకత్తా:** ముజఫర్ అహమ్మద్ నాయకత్వంలో కలకత్తా బృందం పనిచేస్తుండేది. విప్లవకవి నజ్రుల్ ఇస్లాంతో కలసి అహమ్మద్ "నవయుగ్"అనే బెంగాలీ పత్రికను ప్రచురిస్తుండేవాడు. 1921లో అహ్మద్ మార్క్స్ ఏంగెల్స్‌ల రచనలు రహస్యంగా తెప్పించుకున్నాడు. కార్మికులలో ఈ బృందం పనిచేయసాగింది.

**మద్రాసు:** సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో ఈ బృందం పనిచేసింది. మార్క్స్‌ఇజంపట్ల ఆకర్షితుడు కాకముందే చెట్టియార్ కాంగ్రెస్ నాయకుడిగా కార్మికులలో పనిచేస్తుండేవాడు. కాంగ్రెస్ గయ సెషన్ (1922) లో ఆయన చురుకైన పాత్ర నిర్వహించాడు. 1923లో "లేబర్ కిసాన్‌పార్టీ ఆఫ్ హిందూస్థాన్"ను స్థాపించాడు. మే ఒకటవ తేదీన ఆ పార్టీ ఏర్పాటును ప్రకటిస్తూ బహిరంగసభ జరిగింది. భారతదేశంలో జరిగిన మొట్టమొదటి మేడే సభ యిది. మొట్టమొదటిసారిగా బహిరంగ సభలో ఎర్రజెండా ఆవిష్కరించబడింది.

**లాహోర్‌గ్రూపు:** లాహోరుగ్రూపుకు గులాం హుస్సేన్ నాయకత్వం వహించేవాడు. మహమ్మద్ అలీ (తాష్కెంట్ "సి.పి.ఐ." వ్యవస్థాపక సభ్యుడు) ప్రభావంతో యితడు తన అధ్యాపక వృత్తిని వదలి లాహోరు రైల్వే వర్కర్స్ యూనియన్‌లో పనిచేయసాగాడు. గులాం హుస్సేన్ తన సంపాదకత్వంలో "ఇంక్విలాబ్" అనే ఉర్దూ పత్రికను వెలువరించేవాడు.

రాయ్ 1921నుండీ ఈ గ్రూపులతో సంబంధాలు ఏర్పరచుకోవాలని ప్రయత్నాలు

చేసాడు. నళినీ గుప్తా సహాయంతో ఒకప్పటి తన విప్లవ సహచరుడైన ముజఫర్ అహ్మద్‌ను కాంటాక్టు చేసాడు. డాంగే వెలువరించిన "గాంధీ - లెనిన్" చూసి అతడితో సంబంధాలు పెట్టుకున్నాడు. ఈగ్రూపుల ద్వారా "వాన్‌గార్డ్ ఆఫ్ ఇండియన్ ఇండిపెండెన్స్"నూ యితర కొమింటర్న్ పత్రికలనూ, ప్రచురణలనూ పంపిణీచేసే ప్రయత్నాలు చేసాడు.

సింగారవేలు, డాంగేలు యిద్దరూ విడివిడిగానే కాంగ్రెస్‌లో భాగంగా ఒక వామపక్ష పార్టీని నిర్మించి దానిద్వారా పనిచేయాలని ఆలోచించసాగారు. రాయ్‌కూడా దాదాపూ అదే ఉద్దేశంతో వున్నాడు. డాంగే, తాను "సోషలిస్టు లేబర్ పార్టీ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్" ఏర్పాటు చేయాలనుకుంటున్న విషయాన్ని రాయ్‌కు తెలియజేసాడు. రాయ్ పార్టీ ఏర్పాటు విషయంలో కొమింటర్న్ 4వ కాంగ్రెస్ వరకూ ఆగితే మంచిదనీ, ఆ కాంగ్రెస్‌కు డాంగేను రమ్మనీ లేదా ప్రతినిధిని పంపమనీ కోరాడు.

1922 నవంబర్‌లో జరుగనున్న కొమింటర్న్ 4వ కాంగ్రెస్‌కు రావలసిందిగా రాయ్ ముజఫర్ అహ్మద్‌కు కూడా రాసాడు. ఇండియన్ డెలిగేషన్ రావడానికి ఏర్పాట్లకోసం రాయ్, డాంగే, అహ్మద్‌లను కలవడానికి ఛార్లెస్ ఆష్లేను ఇండియాకు రహస్యంగా పంపాడు. ఆష్లే వస్తున్న విషయాన్ని ముజఫర్ అహ్మద్‌కు రాయ్ ముందుగా తెలియజేసాడు. చిత్తరంజన్ దాస్, సుభాష్ చంద్ర బోస్‌లను కాంగ్రెస్‌కు ఆహ్వానిస్తూ రాసిన ఉత్తరాలను వారికి చేర్చేపనిని కూడా అహ్మద్‌కు అప్పగించాడు.

కాంగ్రెస్‌కు ఇండియన్ డెలిగేషన్ వస్తుందని రాయ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. కానీ ఆష్లే రాక విషయం ముందుగానే తెలిసిన పోలీసులు అతడి పాస్‌పోర్టును రద్దు చేసారు. 1922 సెప్టెంబర్ 19న బొంబాయిలో దిగిన వెంటనే అతడిని అరెస్టు చేసారు, సోదా చేసారు, ఏమీ దొరకకపోవడంతో ఇంగ్లండుకు తిరిగి పోవలసిందిగా చెప్పారు. బ్రిటీషుపార్టీకి చెందిన ఆష్లే తనకున్న కొద్ది సమయంలోనే చాకచక్యంగా పోలీసుల కళ్ళుగప్పి "బొంబే క్రానికల్" పత్రికాఫీసులోని జర్నలిస్టుల సహాయంతో డాంగేను కలుసుకుని ఉత్తరాలు అందించాడు. (డాంగే ఈ వివరాలన్నీ 1924లో అరెస్టయినప్పుడు పోలీసులకు పూసగుచ్చునట్లు చెప్పాడు.) బహుశ ముజఫర్ అహ్మద్ పంపిన మనిషి జతిన్‌ను కూడా ఆష్లే కలిసి వుండవచ్చు.

## కొమింటర్న్ నాలుగవ కాంగ్రెస్

1922 నవంబర్ 5 - డిసెంబర్ 5 తేదీల మధ్య కొమింటర్న్ నాలుగవ కాంగ్రెస్ జరిగింది. లెనిన్ హాజరైన చివరి కాంగ్రెస్ యిది. ఆయన అప్పటికే చాలా అనారోగ్యంగా వున్నాడు. భారతదేశంలోని కమ్యూనిస్టు బృందాలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధి బృందాన్ని రప్పించడం కోసం ఆష్లే ద్వారా రాయ్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. రాయ్, మసూద్ ఆలీషా, నళినీ గుప్తాలూ, శాన్‌ఫ్రాన్సిస్కో నుండి వచ్చిన గదర్‌పార్టీ ప్రతినిధులు రతన్ సింగ్, సంతోక్





సింగ్‌లు భారత ప్రతినిధులుగా హాజరయ్యారు. (రాయ్, రతన్ సింగ్‌లు మాత్రమే ఓటుహక్కు గల ప్రతినిధులు).ఈ కాంగ్రెస్‌లో రాయ్ కొమింటర్న్ కార్యవర్గం ఇ.సి.సి.ఐ.కి ప్రత్యామ్నాయ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

మూడవ కాంగ్రెస్ తరువాత ఇ.సి.సి.ఐ. "కార్మిక ఐక్యసంఘటన" అనే థీసిస్‌ను రూపొందించింది. యుద్ధానంతర పెట్టుబడిదారీ విధానపు దాడిని ప్రతిఘటించడం కోసమూ, రిట్రెంచిమెంట్లు, వేతనాలకోత, యుద్ధప్రమాదాలకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యసంఘటన కోసమూ కృషి చేసింది. రెండు, రెండున్నర ఇంటర్నేషన్ల ద్రోహం వలన ఈ ఐక్య కార్యాచరణ ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినప్పటికి ఇ.సి.సి.ఐ. తన రెండవ విస్తృత ప్లీనం సమావేశంలో ఈ ఐక్యసంఘటనా ఎత్తుగడలను కొనసాగించాలని తీర్మానించింది. కొన్ని పశ్చిమ యూరపు దేశాల కమ్యూనిస్టు పార్టీలు ఐక్యసంఘటన ప్రాధాన్యతను తక్కువగా చూసే సెక్టెరియన్ ధోరణిని ఈ కాంగ్రెస్ విమర్శించింది. ముస్సోలినీ ఫాసిస్టు బృందాల దాడులు ఈ కార్మికవర్గ విశాల ఐక్యసంఘటనను మరింత ఆవశ్యకం చేసాయి. 1922 అక్టోబర్‌లో ముస్సోలినీ ఇటలీలో అధికారంలోకి వచ్చాడు.

మరోవంక వలస దేశాలలో జాతీయ విముక్తి పోరాట వెల్లువ సాగుతున్నది.(1922లో టర్కీ ప్రజా యుద్ధం విజయం సాధించింది. ఇండియా, ఈజిప్టు, చైనా, మొరాకో, కొరియా దేశాల జాతీయ విముక్తి పోరాటాలు పురోగమిస్తున్నాయి.) ఈ నేపథ్యంలో నాలుగవ కాంగ్రెస్ జరిగింది.

కాంగ్రెస్ నుద్దేశించి ప్రసంగిస్తూ లెనిన్ యిలా అన్నాడు: ***"1921* మూడవ కాంగ్రెస్‌లో మనం కమ్యూనిస్టుపార్టీల నిర్మాణ వ్యవస్థను *(Organisation Structure)* గురించీ, కమ్యూనిస్టు పార్టీల సారాంశం, కార్యకలాపాల గురించీ ఒక తీర్మానాన్ని ఆమోదించాం. అతి చక్కని తీర్మానమది. అయితే అది పూర్తిగా రష్యన్‌ది. అంటే, అందులోని ప్రతి అంశమూ రష్యా పరిస్థితులపై ఆధారపడినది......... మన రష్యను అనుభవాన్ని విదేశీయులకు ఎలా అందించాలి అనే విషయం మనకు తెలియదు. అందువలన ఆ తీర్మానం ఎందుకూ కొరగానిదిగా మిగిలిపోయింది. దీనిని గుర్తించక పోయినట్లయితే మనం ముందుకు పోజాలం. రష్యా విప్లవం జరిగిన అయిదేళ్ళ తరువాత యిప్పుడు, నేననుకుంటాను మనమందరమూ –రష్యన్ కామ్రేడ్స్, విదేశీ కామ్రేడ్స్ మొత్తం అందరమూ కూర్చుని అధ్యయనం చేయడం చాలా ముఖ్యమైనది. ప్రశాంతంగా అధ్యయనం చేయడానికి మనకిప్పుడే అవకాశం చిక్కింది. పోరాటంనుండి, యుద్ధంనుండి మనకు లభించిన ఈ విరామంలోని ప్రతిక్షణాన్నీ మనం అ, ఆల నుండి తిరిగి అధ్యయనం చేయడానికి వుపయోగించుకోవాలి."*[9]

### *ప్రధాన ఎత్తుగడల నినాదాలు*

1. పెట్టుబడిదారీ విధానపు దాడికి వ్యతిరేకంగా, పెరుగుతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మికవర్గపు ఐక్యసంఘటన, కార్మికుల ప్రభుత్వ నినాదం [పెట్టుబడిదారీ దేశాలలోని

ఒక ప్రజా వేదికను అందించింది. అయితే అదే సమయంలో సిపిఐకి తనకంటూ ఒక స్వంత పార్టీ నిర్మాణం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ మొదటి కాన్ఫరెన్స్‌కు ఇసిసిఐ పంపిన సందేశం యిలా వర్ణించింది: ***"ప్రస్తుతం (కాగితం మీద మాత్రమే) అస్తిత్వంలో వున్న భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులలో కొందరు వ్యక్తులుగా కమ్యూనిస్టులు వున్నప్పటికీ, దానిని కమ్యూనిస్టు పార్టీగా భావించడానికి గానీ, కనీసం ఆ పేరుతో పిలవడానికి గానీ సరిపోను విప్లవ జీవపు దాఖలాలు ఏమాత్రం లేవు."***[3]

5, 6 కాంగ్రెసుల మధ్య కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ డబ్ల్యూ.పి.పి.ని యిలా విమర్శనాత్మకంగా అంచనా వేసింది: ***"డబ్ల్యూ.పి.పి. యొక్క ప్రధాన బలహీనత ఏమిటంటే, అది ఒక స్వతంత్రమైన రాజకీయ పార్టీగా కంటే కాంగ్రెస్‌లోని వామపక్ష విభాగంలా పనిచేస్తోంది. అది, తనను తాను బూర్జువా రాజకీయ నాయకుల ప్రభావం నుండి విముక్తం చేసుకొని, కార్మికవర్గం నేతృత్వంలో వున్నట్టి దోపిడీకి గురవుతున్న సకల ప్రజారాశుల శ్రామికవర్గ కూటమిగా పరిణామం చెందితే తప్ప జాతీయ విముక్తి పోరాటపు ప్రజా పార్టీగా అభివృద్ధి చెందజాలదు. మరొకవైపు డబ్ల్యూ.పి.పి. కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యామ్నాయం ఎంతమాత్రమూ కాజాలదు. కమ్యూనిస్టు పార్టీని నిర్మించడమనేది తప్పనిసరి".***[4]

1925-29 మధ్య కాలంలో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ కమ్యూనిస్టు పార్టీకి ప్రజలలో పని చేయడానికి వేదికగా పనిచేసింది . కానీ మీరట్ అరెస్టులతో అది బాగా దెబ్బతినిపోయింది. 1930 తరువాత ఆచరణలో అసలు లేకుండానే పోయింది. సిపిఐ కూడా కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ పంథాననుసరించి దాన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేయలేదు.

**యువజనోద్యమాలు:** ఇదేకాలంలో దేశంలో యువజనోద్యమం కూడా బలపడింది. జాతీయోద్యమ వాతావరణం, జాతీయ విప్లవకారుల కమ్యూనిస్టుల కార్యకలాపాల ప్రచారం యువతరాన్ని సోషలిజంవేపు కూడా ఆకర్షితులను చేసాయి.

1926లో పంజాబులో భగత్‌సింగ్ చొరవతో నవ్‌జవాన్ భారత్‌సభ ఏర్పడింది. ఇది తరువాతి కాలంలో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీకి అనుబంధ సంస్థగా మారింది. 1927లోనే ఆల్ బెంగాల్ యూత్ అసోషియేషన్ ఏర్పడింది. 1928లో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ చొరవతో "యంగ్ కామ్రేడ్స్ లీగ్" ఏర్పడింది. బొంబాయిలో 1927లో "ఆల్ ఇండియా సోషలిస్టు యూత్ కాంగ్రెస్" ఏర్పడింది. ఇది స్వతంత్రంగానే ఏర్పడింది. కానీ తరువాతి కాలంలో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ దీన్ని ప్రభావితం చేసింది.1928 డిసెంబర్‌లో కలకత్తాలో "ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్" జరిగింది.

## కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్

1928 జులై 17 నుండి సెప్టెంబర్ 1 వరకూ కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ జరిగింది. పెట్టుబడిదారీవిధానం సంక్షోభాన్నుండి పూర్తిగా బయటపడ్డానని చెప్పుకుంటున్న కాలంలో





లేఖలని పేర్కొన్నాడు. బ్రిటీషు సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అప్రదిష్టపాలు చేయడానికి ఎలాంటి చర్యలకైనా పాల్పడగలరనడం నిస్సందేహం. కానీ, ఫోర్జరీ చేసి సృష్టించిన యీ లేఖలను రహస్యంగా తమ ఫైళ్ళలో దాచుకోవడం కన్నా అర్ధరహితమైన పని మరొకటుండదు. అందువలన డాంగే వాదన బుకాయింపు తప్ప మరొకటి కాదు. ఈ విషయంలో డాంగేను తప్పు పట్టి దాడికి దిగిన సి.పి.ఐ.(యం) నాయకుడు ముజఫర్ అహ్మద్ కూడా ఆ కేసు సందర్భంగా తన తప్పును అంగీకరిస్తూ అన్నివివరాలూ బయటపెడుతూ ఒక స్టేట్‌మెంట్ రాసిచ్చేసాడు.

కాన్పూరు కుట్ర కేసు దేశంలో ఎలాంటి సంచలనాన్ని సృష్టించలేకపోయింది. కమ్యూనిస్టులకు అనుకూలంగా సానుభూతి వెల్లువకూడా ఏమీ కనబడలేదు. ఏదేమైనా కాన్పూర్ కుట్రకేసు దేశంలో అప్పుడే పుంజుకుంటున్న కమ్యూనిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసింది.

## *కొమింటర్న్ ఐదవ కాంగ్రెస్*

1924 జనవరి 21న లెనిన్ కన్నుమూసాడు. రష్యా విప్లవమూ, ప్రపంచ విప్లవమూ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుండగా ఆయన మరణించడం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి గొప్ప లోటయింది. అయితే లెనిన్‌కు అత్యుత్తమ అనుచరుడైన స్టాలిన్ నేతృత్వంలో కొమింటర్న్, రష్యన్ పార్టీలు తమ ముందున్న సవాళ్ళను ఎదుర్కొనడానికి సిద్ధమయ్యాయి. లెనిన్ అనారోగ్యంగా వున్న కాలంలోనే ట్రాట్స్కీయిస్టు ముఠా లెనినిస్టు పంథాపై దాడిని తీవ్రంచేస్తూ వచ్చింది. అంతర్జాతీయంగా వివిధ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలతో ప్రత్యేకించి బాల్యావస్థలో వున్న పార్టీలను యీ ముఠా ప్రభావితం చేసి లెనినిస్టు విప్లవ పంథాను తూట్లు పొడవడానికి ప్రయత్నించసాగింది. కార్మికవర్గ ఉద్యమంలోని బూర్జువావర్గ సమర్ధకులైన రెండు, రెండున్నర ఇంటర్నేషనల్‌లు ఒక్కటై తమ విచ్ఛిన్నకర కార్యకలాపాలను ముమ్మరం చేసాయి. ఇదిలావుండగా యుద్ధానంతర విప్లవ వెల్లువలో ఓటములను ఎదుర్కొన్న తరువాత కొమింటర్న్‌లోనే మితవాద, అతివాద పెడధోరణులు తలెత్తాయి. మరోవంక, పెట్టుబడిదారీ విధానం తాత్కాలికంగానే అయినా రాజకీయ, ఆర్ధిక స్థిరత్వం దిశగా పురోగమించసాగింది.

ఈ నేపథ్యంలో 1924 జూన్ 17 నుండి జూలై 8 వరకు కొమింటర్న్ ఐదవ కాంగ్రెస్ జరిగింది. లెనిన్ లేకుండా జరిగిన మొట్టమొదటి కాంగ్రెస్ ఇది. అతివాద మితవాద పెడధోరణులను తిప్పికొట్టి లెనినిస్టు విప్లవ పంథాను కాపాడుకోవడానికి యీ కాంగ్రెస్ పూనుకుంది. పెట్టుబడిదారీ విధానంలోని తాత్కాలిక, పాక్షిక స్థిరత్వాన్ని అది విశ్లేషించింది("పాక్షిక స్థిరత్వం" అని 1925లో ప్రకటించినప్పటికీ ఆ పరిణామాన్ని యీ కాంగ్రెస్ గుర్తించింది). మూడవ కాంగ్రెస్ యిచ్చిన "ప్రజలవద్దకు" అన్న నినాదాన్ని దృఢంగా చేపట్టాలని నిర్ణయించింది. కార్మిక ఐక్యత ద్వారా పెట్టుబడి దాడిని తిప్పికొట్టడమన్న ఎత్తుగడను కొనసాగించాలని నిర్ణయించింది.

కార్మికవర్గ ఐక్యసంఘటనను నిర్మించే విషయంలో ఆచరణలో తలెత్తిన మితవాద,

అవకాశవాద పెడధోరణులను దృష్టిలో వుంచుకుని, కాంగ్రెస్ సోషల్ డెమొక్రాట్లు బలంగా వున్న దేశాలలో కార్మికవర్గ ఐక్యసంఘటనకు ప్రాతిపదికను యిలాస్పష్టం చేసింది: "దిగువస్థాయి నుండి శ్రేణుల మధ్య ఐక్యత, అదే సమయంలో నాయకుల మధ్య సంప్రదింపులు — కేవలం నాయకుల మధ్య ఒప్పందాల ప్రాతిపదిక మీద ఎంతమాత్రమూ కాదు." ఐక్యసంఘటనలోని కమ్యూనిస్టు పార్టీలు "ఖచ్చితంగా తమ స్వాతంత్ర్యాన్ని, తమ కమ్యూనిస్టు అస్థిత్వాన్ని కాపాడుకుని తీరాలి."

కమ్యూనిస్టు పార్టీల "బోల్షివైజేషన్." ను నొక్కి చెప్పింది. అంటే లెనిన్ రూపొందించిన "కొత్త తరహా పార్టీ." సూత్రాలకనుగుణంగా కమ్యూనిస్టు పార్టీలను అభివృద్ధి చేయాలని నొక్కి చెప్పింది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ పురోభివృద్ధికి లెనిన్ సైద్ధాంతికంగా, రాజకీయంగా చేసిన అపారమైన దోహదాన్ని దృష్టిలో వుంచుకుని యీ కాంగ్రెస్ మొట్టమొదటిసారిగా "మార్క్సిజం-లెనినిజం." అన్న పద ప్రయోగం చేసింది.

ఈ కాంగ్రెస్‌కు భారత ప్రతినిధులుగా రాయ్, మొహమద్ అలిలు ఓటుహక్కుతోనూ, క్లెమెన్స్‌దత్ (రజనీ పామిదత్ సోదరుడు)కన్సల్టేటివ్ ఓట్‌తోనూ హాజరయ్యారు. వీరు ముగ్గురు ఆ తరువాతి కాలంలో సి.పి.ఐ. విదేశీ బ్యూరోగా పనిచేసారు.

కాంగ్రెస్ ఆమోదించిన ఇ.సి.సి.ఐ. నివేదికపై తీర్మానం జాతుల వలసల సమస్యపై యిలా పేర్కొంది:

*"జాతీయ సమస్యకు చాలా ప్రాముఖ్యత వున్న దేశాలలోని పలు పార్టీలకు, అవి జాతుల సమస్యపై రెండవ కాంగ్రెస్ నిర్ణయాలను సంతృప్తికరంగా అమలుపరచడంలేదని ఇ.సి.సి.ఐ. తరచుగా గుర్తుచేయవలసి వచ్చింది. కమ్యూనిస్టులు స్వయంనిర్ణయాధికార హక్కు కోసం, జాతుల హక్కు ల(విడిపోవడం, స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడడం) కోసం దృఢంగా, నిరంతరాయమూ పోరాడాలన్న లెనినిజంలోని మౌలిక సూత్రాన్ని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లోని అన్ని పార్టీలూ సరైన రీతిలో అన్వయించడం లేదు."*

*"రైతాంగ జనబాహుళ్యం యొక్క, పీడిత మైనారిటీ జాతుల యొక్క మద్దతును సమీకరించుకోవడంతోబాటూ ....... పెట్టుబడిదారీ దేశాలలోని విప్లవకర కార్మికోద్యమానికి వలసదేశాల, తూర్పుదేశాల ప్రజలందరి విముక్తి విప్లవ ఉద్యమాలను మిత్రులుగా చేయడానికిగానూ, వాటి మద్దతును కూడా సమీకరించుకోవాలి. తూర్పులోని జాతీయ విమోచనోద్యమాలతో ఎగ్జిక్యూటివ్ నేరుగా సంబంధాలేర్పరుచుకోవడం మాత్రమే కాదు, సామ్రాజ్యవాద దేశాలలోని పార్టీలకూ యీ వలస దేశాలలోని పార్టీలకూ మధ్య అత్యంత సన్నిహితమైన సంబంధాలు ఏర్పరచుకోవడం కూడా అవసరం........"*[14]

కొమింటర్న్ ఎగ్జిక్యూటివ్‌కూ జాతీయ విముక్తి ఉద్యమాలకు మధ్య ప్రత్యక్ష సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకునే విషయమై రాయ్ సవరణ ప్రతిపాదించాడు. కొమింటర్న్ ఎగ్జిక్యూటివ్





కమ్యూనిస్టులు కూడా కాంగ్రెస్ పార్టీలోపల ఒక వామపక్ష పార్టీని – కార్మికుల, కర్షకుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించగలిగే దానిని నిర్మించాలని భావించసాగారు. డాంగే సోషలిస్టు లేబర్ పార్టీ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాడు కూడా. సింగారవేలు లేబర్ కిసాన్‌పార్టీ ఆఫ్ హిందూస్థాన్‌ను 1923లో ఏర్పాటు చేసాడు. (1925 కాన్పూర్ కమ్యూనిస్టు కాన్ఫరెన్స్‌లో సింగారవేలు దానిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాడు.) రాయ్ లక్నోలో అఖిల భారత స్థాయిలో వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు సాగించాడు. అయితే కాన్పూర్ కుట్రకేసు అరెస్టులతో ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి.

1925 నవంబర్ 10వ తేదీన క్వాజీ నజ్రుల్ ఇస్లాం (ప్రఖ్యాత విప్లవకవి) "లేబర్ స్వరాజ్‌పార్టీ ఆఫ్ ఇండియా ఆఫ్ నేషనల్ కాంగ్రెస్" అనే పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాడు. గాంధీ పట్ల, స్వరాజ్యవాదుల పట్ల విశ్వాసం సడలిపోయిన క్వాజీ నజ్రుల్ ఇస్లాం యితరుల సహాయంతో ఈ పార్టీ కోసం ప్రయత్నం చేసాడు. 1925 డిసెంబర్ 23నుండి "లంగాల్" (నాగలి)అనే పత్రికను నజ్రుల్ ఇస్లాం ప్రధాన సంపాదకుడిగా ఈ పార్టీ ప్రచురించింది. 1926 ఫిబ్రవరి 6 నుండి ఈ పార్టీ పేరును వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీగా మార్చారు (కమ్యూనిస్టుల ప్రభావంతో). "లంగాల్" 1926 ఆగస్టు 12 నుండి "గణవాణి" పేరుతో వెలువడింది. అదే భారతీయ భాషలలోని మొట్టమొదటి కమ్యూనిస్టు పత్రిక.

1927లో బొంబాయి వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ ఏర్పడింది. ఇది "క్రాంతి" అనే పత్రికను నడిపేది. 1928లో "కీర్తి కిసాన్ సభ" ఏర్పడింది. గదర్ పార్టీ కామ్రేడ్స్ సంతోక్ సింగ్, సోహన్ సింగ్ జోషి తదితరులు పంజాబులో పనిచేయసాగారు. సంతోక్ సింగ్ సంపాదకుడుగా 1926నుండే "కీర్తి" (శ్రామికుడు) అనే పత్రిక వెలువడేది. కీర్తి కిసాన్ సభ మొదటి కాన్ఫరెన్స్ (12-4-1928) జలియన్‌వాలా బాగ్‌లో జరిగింది. రెండవ కాన్ఫరెన్స్ (28-30 -9 -1928) లైలాపూర్‌లో జరిగింది. "కీర్తి" (పంజాబీ) ఆ పార్టీ రాజకీయ పత్రిక. ఉర్దూలో కూడా 'కీర్తి' వెలువడేది. 'మెహనత్‌కాష్' (కష్టజీవి) అనే కార్మిక పత్రికను కూడా కొంతకాలం వెలువరించారు.

యుపి, ఢిల్లీల వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ 1928 లో మీరట్‌లో ఏర్పడింది. 14,15,16, అక్టోబరు కాన్ఫరెన్స్‌లో పిసి.జోషిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. "క్రాంతికారి" అనే హిందీ వారపత్రిక (17-11-1928) ను ఈ పార్టీ ప్రచురించేది.

*"వర్కర్స్ అంట్ పెజెంట్స్ పార్టీ ఒక సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పార్టీగా వుండింది. అది సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రయోజనాలను విప్లవకరమైన రీతిలో కలిగివున్న వర్గాలతో కూడుకొని వున్న పార్టీ. అనుబంధ ట్రేడ్‌యూనియన్‌లు, రైతాంగ యూనియన్లు, విప్లవ యువ సంఘాలు, విప్లవ బుద్ధి జీవులు దాని సభ్యులు"*[2] అంటూ జోషి డబ్ల్యూ.పి.పి. స్వభావాన్ని వివరించాడు.

వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ, సిపిఐ జాతీయోద్యమంలో పాల్గోవడానికి అవసరమైన

జూట్‌మిల్లు కార్మికులు సమ్మెలు చేసారు. దేశంలో ఒక కొత్త రెడ్‌ఫ్లాగ్ ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఆవిర్భవించింది.

**ఈస్ట్ ఇండియా రైల్వే కార్మికుల సమ్మె:** లిలూవా వర్క్‌షాపుకు చెందిన 14,000 మంది కార్మికులు 1928 మార్చిలో సమ్మెకు దిగారు. కార్మికనాయకుడు కె.సి.మిత్ర మిలిటెంటుగా సాగుతున్న ఈ వీరోచితమైన పోరాటాన్ని నీరుగార్చడానికి సకల విధాలా ప్రయత్నించాడు. కార్మికులు లైను మీదకు కూడా సమ్మెను విస్తరింపజేయడానికి చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నాడు. పోలీసు కాల్పుల్లో యిద్దరు కార్మికులు మరణించారు, చాలామంది గాయపడ్డారు. కానీ కార్మికులు పట్టుదలతో పోరాడారు. చివరకు నాయకత్వ ద్రోహంతో 1928 జూలై 10న సమ్మె విరమించబడింది.

**సౌత్ ఇండియన్ రైల్వే కార్మికుల సమ్మె:** 1928 జూన్ 28 నుండి 17,500 మంది ఎస్‌ఐఆర్ కార్మికులు సమ్మె చేసారు. ఈ సమ్మెలో సింగారవేలు కీలకమైన పాత్ర నిర్వహించాడు. ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ రైల్వే మెన్ ద్వారా దేశవ్యాప్త రైల్వేసమ్మె కోసం ప్రయత్నించాడు. పోలీసుల క్రూర అణచివేత చర్యలను ధిక్కరించి కార్మికులు పోరాడారు. పది రోజులే జరిగినా యిది చాలా వీరోచితమైన మిలిటెంట్ పోరాటం. సింగారవేలు, ముకుందన్ సర్కార్, డికె పిళ్ళైలకు పదేళ్ళ కఠిన కారాగారవాస శిక్ష విధించారు. (అయితే వీరిని 1930 ఆగష్టులో విడుదల చేసారు.)

ఏ.ఐ.టి.యు.సి. ఏర్పడిన నాటినుండి అది ఏ సమ్మెకు పిలుపు యివ్వలేదు. పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే పచ్చి మితవాద నాయకత్వం చేతుల్లో ఏ.ఐ.టి.యు.సి. నామమాత్రపు సంస్థగానే మిగిలింది. "వామపక్షవాది"గా భావించే సి.ఆర్.దాస్ రెండుసార్లు అధ్యక్షత వహించినా దానిస్వభావం మారలేదు. కాంగ్రెస్ నాయకులకన్నా మితవాదులైన చమన్‌లాల్, ఎన్.ఎం. జోషి, వి.వి.గిరి తదితరులు నాయకత్వం వహించారు. కమ్యూనిస్టు పార్టీ క్రమంగా ఏఐటియుసిలో చిన్న గ్రూపుగా ఏర్పడింది. 1927 నవంబర్ కాన్పూర్ సెషన్(8వది)లో ఘాటే ఒక అసిస్టెంట్ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. 1928 లో జరిగిన 9వ సెషన్‌లో డాంగే అసిస్టెంట్ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. 1927-29 మధ్య కాలంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం విస్తరణతోపాటే, ఏ.ఐ.టి.యు.సి.లో కమ్యూనిస్టుల ప్రాబల్యం కూడా గణనీయంగా పెరిగింది.

## వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ

1928 డిసెంబర్ 21-23తేదీలలో వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ అఖిల భారత కాన్ఫరెన్స్ కలకత్తాలో జరిగింది. అప్పటికే నాలుగు రాష్ట్రాల్లో ఏర్పడివున్న వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు నిజానికి 1923 నుండే ప్రారంభమయ్యాయని చెప్పాలి. గయ కాంగ్రెస్ సెషన్ తరువాత రాయ్ కాంగ్రెస్‌లో వామపక్ష బ్లాకుని నిర్మించడం కోసం, కార్మికవర్గ నాయకత్వాన ఒక ప్రజా పార్టీ అవసరమనే అభిప్రాయం వ్యక్తం చేసాడు, దాదాపు అదే సమయంలో భారత దేశంలోని





ఆ వుద్యమాలలోని విప్లవకర విభాగంతో మాత్రమే ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవాలని వాదించాడు. రెండవ కాంగ్రెస్‌లో సమగ్ర చర్చతో తిరస్కరించబడిన తన పాత వాదనలనే రాయ్ కొనసాగించాడు. జాతీయ విముక్తి ఉద్యమాలకు - ఆ ఉద్యమాలలోని వివిధ విభాగాలు నిర్వహించే భిన్న పాత్రలను ఖచ్చితంగా అర్థం చేసుకుంటూనే – మొత్తంగా మద్దతునివ్వాలన్న లెనినిస్టు విధానాన్ని అనుసరించి కాంగ్రెస్ రాయ్ సవరణను తిరస్కరించింది.

**ఇ.సి.సి.ఐ. ఐదవ ప్లీనం:** 1925 మార్చి 18 - ఏప్రిల్ 14 తేదీలలో జరిగిన ఈప్లీనం జాతీయ కాంగ్రెసు పట్ల కొమింటర్న్ వైఖరిని స్పష్టంచేసింది. కలోనియల్ కమిషన్ కార్యదర్శిగా వున్న రాయ్ నివేదికపై ఆధారపడి భారత కమ్యూనిస్టుల కర్తవ్యాలను ఈ ప్లీనం యిలా నిర్ణయించింది.:

1. సంపూర్ణ స్వాతంత్ర్యం, భూస్వామ్య వ్యతిరేక ప్రజాస్వామిక కార్యక్రమం కలిగిన విశాలమైన ప్రజా పార్టీని ఏర్పాటుచేయడం.
2. సామ్రాజ్యవాద వ్యతిరేక బ్లాకును నిర్మించాలి.
3. అఖిల భారతస్థాయిలో కార్మికుల, రైతుల సంస్థలను నిర్మించాలి.

కాంగ్రెస్‌లో భాగంగా ప్రజాపార్టీని ఏర్పాటు చేయడానికి రాయ్‌చేసిన ప్రయత్నాలు కాన్పూరు కుట్రకేసు అరెస్టులవలన విఫలమయ్యాయి. 1925తరువాత వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీలు ఏర్పడి పనిచేసాయి. కాంగ్రెస్‌లోని వామపక్ష భావాలు కలిగిన వారినీ, పెటీబూర్జువా సెక్షన్‌నూ సమీకరించడానికి యివి కొంతవరకూ తోడ్పడ్డాయి. అయితే వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీ (కొమింటర్న్ పేర్కొన్న విశాలమైన ప్రజా పార్టీ) విజయం మూడవ కర్తవ్యంపై ఆధారపడి వుంది.

ఇక రెండవ కర్తవ్యం, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం కేవలం కాంగ్రెసులో భాగంగా చేసే కృషికే పరిమితం కారాదని స్పష్టంచేస్తున్నది. అయితే యిలాంటి ఐక్యసంఘటనకోసం, కమ్యూనిస్టుపార్టీ చేసే కృషి విజయవంతం కావడమనేది ప్రధానంగా దాని బలంపై ఆధారపడి వుంటుందని గుర్తుంచుకోవాలి. విశాల ప్రజారాసులకు నాయకత్వం వహించే కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అలాంటి ఐక్యసంఘటనను నిర్మించగలదు. లెనినూ, కొమింటర్న్ థీసిస్‌లూ పదేపదే చెప్పినట్లు వ్యవసాయకవిప్లవ కార్యక్రమంతో రైతాంగాన్ని సంఘటితం చేసే కృషి మాత్రమే వెనుకబడిన దేశాలలోని కార్మికవర్గ పార్టీలకు అలాంటి బలాన్ని సమకూరుస్తుంది.

అయితే రాయ్ ఆచరణ యిందుకు భిన్నంగా సాగింది. కాంగ్రెస్ నాయకత్వ ముఠాల మధ్య విబేధాలు మౌలికమైనవి కావని గుర్తించలేక పోయాడు. కార్మికవర్గ పార్టీ రైతాంగం తదితర విశాల ప్రజారాశులకు నాయకునిగా అవతరించ కుండానే జాతీయోద్యమంపై నాయకత్వం సాధించగలదని ఆశించాడు. రాయ్ గాంధీయిజం రాజకీయంగా చచ్చిపోయిందనీ, స్వరాజ్య పార్టీ అంతరించి పోతుందనీ అంచనా వేసాడు. కాబట్టి యిక వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీని లేదా ప్రజాపార్టీని ఏర్పాటుచేయడం ద్వారా జాతీయోద్యమ నాయకత్వాన్ని చేపట్టాలని

అభిప్రాయపడ్డాడు. ఈ అవాస్తవికమైన అంచనాల వలన సొంత బలం లేకుండానే ఐక్యసంఘటనపై నాయకత్వం కోసం (కాంగ్రెస్ లోపలా బయటా) ప్రయత్నించినా అది నేలవిడిచి సాముచేసినట్లే అయింది.

ఇ.సి.సి.ఐ. ఐదవ ప్లీనం రాయ్‌ని పూర్తిస్థాయి సభ్యునిగా తీసుకుంది (నాలుగవ కాంగ్రెస్‌లోనే అతడు ప్రత్యామ్నాయ సభ్యునిగా ఎన్నికయ్యాడు).

## కాన్పూరు కమ్యూనిస్టు కాన్ఫరెన్స్

భారత దేశంలో పనిచేస్తున్న కమ్యూనిస్టు గ్రూపులన్నింటి ప్రాతినిధ్యంతో మొట్టమొదటి కమ్యూనిస్టు కాన్ఫరెన్స్ 1925 డిసెంబర్ 26 - 28 తేదీలలో కాన్పూరులో జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌లోనే భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. అయితే ఈ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసింది ముఖ్యమైన కమ్యూనిస్టు గ్రూపులేవీ కాకపోవడం విశేషం. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాజీ జాతీయ విప్లవకారుడు (హెచ్ఆర్ఏ) సత్యభక్త ఈ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసాడు. సహాయ నిరాకరణ ఉద్యమం విరమణ తరువాత యితడు కమ్యూనిజంపట్ల ఆకర్షితుడయ్యాడు. కాన్పూరు కుట్రకేసులోని ముద్దాయిలు కమ్యూనిస్టులు కావడం వారు చేసిన నేరంకాదనీ, ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రచేయడమే వారు చేసిన నేరమనీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆ కేసు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్య ఆధారంగా అతడు, బోల్షివిజంతోగానీ, కొమింటర్న్‌తోగానీ ఏ సంబంధమూ లేకుండా పూర్తి భారతీయ కమ్యూనిస్టు పార్టీని బహిరంగంగానే ఏర్పాటుచేయవచ్చని భావించాడు.1924లోనే అతడు భారతీయ కమ్యూనిస్టు పార్టీ (ఐసిపి)ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించుకున్నాడు కూడా. భారత దేశంలోని అన్ని కమ్యూనిస్టు గ్రూపులనూ ఆహ్వానించి 1925లో కాన్పూరు కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసాడు. డాంగే కూడ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన ఆ వ్యాఖ్యల ఆధారంగా అఖిల భారత స్థాయిలో కమ్యూనిస్టు కాన్ఫరెన్స్‌ను లీగల్‌గా ఏర్పాటు చేయవచ్చున్న నిర్ధారణకు వచ్చాడు. అప్పటికి జైల్లోనేవున్న డాంగే తన బొంబాయి సహచరులద్వారా యీ కాన్పూరు కాన్ఫరెన్స్‌కు పూర్తిగా సహకరించాడు.

రెండవ కాంగ్రెస్ ఆమోదించిన లెనిన్ థీసిస్ "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మౌలికకర్తవ్యాలు" రహస్యపార్టీ నిర్మాణం గురించి స్పష్టంగానే యిలా పేర్కొంది : ***"అత్యంత స్వేచ్ఛాయుతమైన దేశాలు, చట్టం పూర్తిగా అమలులో వుండే దేశాలు, అత్యంత శాంతియుత పరిస్థితులు గల – వర్గ పోరాటం అతి ప్రాథమిక స్థాయిలో ఉన్న దేశాలతో సహా అన్ని దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలూ, తప్పనిసరిగా చట్టబద్ధ సంస్థలతో చట్ట వ్యతిరేక సంస్థలను ఒక పద్ధతి ప్రకారం జోడించాలి. ఎందుకంటే బూర్జువా రాజ్యాంగం సుదృఢంగా అమలులో వున్న అభివృద్ధి చెందిన, అత్యంత స్వేచ్ఛాయుత దేశాలలో కూడా ప్రభుత్వాలు మోసపూరితమైన బూటకపు ప్రకటనలు చేస్తూనే కమ్యూనిస్టుల రహస్య జాబితాలు తయారు చేయడానికి, ప్రతీఘాతుక వైట్‌గార్డ్ దళాలకు రహస్యంగా, బహిరంగంగా సహాయం అందించడానికిగాను తమ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడానికి, అన్ని దేశాలలోనూ కమ్యూనిస్టులను హత్య చేయడానికి, అరెస్టు చేసేందుకై రహస్య ప్రయత్నాలు***





ఆచరణలో సి.పి.జి.బి. లైన్‌కు ప్రతినిధులుగానే వ్యవహరించారు) చాలా సందర్భాలలో పరస్పర విరుద్ధంగా వుంటూ గందరగోళాన్ని సృష్టించాయి. 1929లో రాయ్ కొమింటర్న్ నుండి బహిష్కరించబడిన తరువాత కొమింటర్న్ నేరుగా (స్ప్రాట్, బ్రాడ్లీల ద్వారా) సి.పి.ఐ.ని గైడ్ చేయడానికి ప్రయత్నించింది.

భారత కార్మిక వర్గంపైన అటు సామ్రాజ్యవాద పెట్టుబడి, యిటు స్వదేశీ పెట్టుబడి కలసి దాడికి దిగాయి. వేతనాల కోతలు, పనితీవ్రత పెంపుదల, రేషనలైజేషన్ పేరిట రిట్రెంచిమెంట్లు పెరిగాయి. అప్పటికే అతి తక్కువ వేతనాలతో చావలేక బతకలేక బతుకుతున్న కార్మికవర్గం పెద్దెత్తున పోరాటాలకు దిగింది. 1927-29 భారత కార్మికోద్యమ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టంగా చెప్పవచ్చు. ఈ పోరాటాలవెల్లువ సి.పి.ఐ. కార్మికోద్యమంలో ఒక బలమైన స్థానాన్ని సంపాదించడానికి కారణమైంది.

**బి.ఎన్. రైల్వే కార్మికుల సమ్మెలు:** 1927 ఫిబ్రవరి 11మార్చి 10వరకూ బి.ఎన్. రైల్వే ఖరగ్‌పూర్ కార్మికులు సమ్మె చేసారు. అల్పవేతనాలు, రిట్రెంచిమెంటు, రేషనలైజేషన్‌లకు వ్యతిరేకంగా జరిగిన ఈ సమ్మెలో 40,000 మంది కార్మికులు పాల్గొన్నారు. శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపారు. బెంబేలెత్తిపోయిన సంస్కరణవాద నాయకత్వం "ప్రజలకు యిబ్బంది కలుగుతుంది" అన్న సాకుతో సమ్మెను విరమించింది.

ఆ యేడాది చివర్లో బి.ఎన్. రైల్వే కార్మికులు మళ్ళీ సమ్మెకు దిగారు. సమ్మెను విస్తరింపజేయడానికి ప్రయత్నించారు. కానీ నాయకత్వం అడ్డుకుంది. వి.వి.గిరి తదితర ఏ.ఐ.టి.యు.సి. అగ్రనాయకులు జోక్యం చేసుకుని 2,000 మంది కార్మికుల రిట్రెంచిమెంటుకు అంగీకరించి మరీ సమ్మెను విరమింప జేసారు.

1928వ సంవత్సరంలో సమ్మెల వెల్లువ తారస్థాయికి చేరింది. ఆ యేడాది 203 సమ్మెలు, లాకౌట్లు జరిగాయి. 5,06,851మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 3,16,47,404 పనిదినాల నష్టం వాటిల్లింది.

**చారిత్రాత్మకమైన బొంబాయి టెక్స్‌టైల్ మిల్లుకార్మికుల సమ్మె:** 1928 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈ సమ్మెలో లక్షన్నర మంది కార్మికులు పాల్గొన్నారు. ఆరునెలల పాటూ జరిగిన ఈ సమ్మెకు వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ పేరిట కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు. ఎర్రజెండాను కార్మికులు తమ వర్గపు జెండాగా, వర్గ సౌహార్ద్రతా చిహ్నంగా స్వీకరించారు. ఈ సమ్మెకు అహ్మదాబాద్ మిల్లుకార్మికుల సహాయం కోసం గాంధీని కలువగా, "కార్మికులది తప్పు" అని అంటూ అందుకు నిరాకరించాడు. కానీ, అహ్మదాబాద్ మిల్లు కార్మికులు మాత్రం సహాయం చేసారు. 1928 అక్టోబరులో సమ్మె ముగిసేసరికి, 80,000 సభ్యత్వంతో 6,000 రూపాయల యూనియన్ ఫండ్‌తో (జి.కె.యు.) గిర్ని కామ్‌గార్ యూనియన్ (రెడ్‌ఫ్లాగ్) ఆవిర్భవించింది.

కలకత్తాలో కూడా వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ ఎర్రజెండా నాయకత్వాన లక్షలాదిమంది

4. విదేశాలలో వుంటూ పనిచేస్తున్న రాయేతరులు సిపిఐ యొక్క విదేశీ బ్యూరోగా పనిచేస్తారు.

ఈ జనరల్‌బాడి సమావేశపు సవివరమైన నివేదికను సెంట్రల్‌కమిటీ (సి.ఇ.సి) సభ్యులందరి పేర్లు చిరునామాలతో సహా పత్రికలకు విడుదల చేశారు. సి.ఇ.సి : ఘాటే, డాంగే, ముజఫర్ అహ్మద్, గౌర్ రెహమాన్ (లాహోరు), సింగారవేలు, కె.ఎస్. అయ్యంగార్, జోగ్లేకర్, ఎం.ఎ. మజిద్, నింబ్కర్, ఏ. హలీమ్, సౌమ్యేంద్రనాథ్ ఠాగూర్; అనధికార పత్రికలు: గణవాణి (బెంగాలీ), మెహనత్‌కష్ (ఉర్దూ), క్రాంతి (మరాఠీ). సి.పి.ఐ.కు విడిగా పత్రిక లేదు. ఇవి వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ పత్రికలు. పార్టీకి కనీసం సొంత పత్రిక అవసరాన్ని కూడా గుర్తించలేదు. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని దాదాపుగా సి.పి.ఐ.కి ప్రత్యామ్నాయంగానే ఆచరణలో గుర్తిస్తూ వచ్చారనడానికి ఇది తార్కాణంగా చెప్పవచ్చు. పార్టీని పూర్తి లీగల్‌గా, బహిరంగమైన సంస్థగా నడపాలన్న ఉద్దేశాన్ని యిది స్పష్టంగ వెల్లడిచేస్తుంది. 1924 కాన్పూర్ అరెస్టులు కానీ, 1925లో సి.పి.ఐ ఏర్పడిన నాటినుండీ పదేపదే కమ్యూనిస్టుపార్టీని రహస్యంగా నిర్మించమని కోరుతూ కొమింటర్న్ చేసిన సూచనలుగానీ, బ్రిటీషు ప్రభుత్వం చేబడుతున్న నిర్బంధచర్యలు, చట్టాలుగానీ రహస్యపార్టీ ఆవశ్యకతను సి.పి.ఐ. నాయకత్వంచేత గుర్తింపజేయలేక పోయాయి. సిపిఐలో యిలా లీగలిస్టు ధోరణులు విపరీతంగా పెరిగి పోవడానికి స్ప్రాట్, బ్రాడ్లీలు కూడా తోడ్పడ్డారు. స్ప్రాట్, బ్రాడ్లీలు ఘాటే, అహ్మద్, జోగ్లేకర్‌లతో కలసి ఆచరణలో సిపిఐ అగ్రనాయకత్వంగానే పనిచేసారు.

## *కార్మికోద్యమ నిర్మాణం*

భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం కార్మికోద్యమ నిర్మాణం కోసం కొమింటర్న్ తన ప్రయత్నాలను కొనసాగించింది. సి.పి.ఐ.కి ట్రేడ్ యూనియన్ ఉద్యమ నిర్మాణంలో సహాయం చేయడం కోసం కొమింటర్న్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.జి.బి.)కి చెందిన జార్జి ఎల్లిసన్, ఫిలిఫ్ స్ప్రాట్, బెంజిమిన్.ఎఫ్.బ్రాడ్లీ, హచిన్‌సన్‌లను పంపింది.

ప్రముఖ గనికార్మిక నాయకుడైన ఎల్లిసన్, డోనాల్డ్ కాంప్‌బెల్ అనే మారుపేరుతో 1926 ఏప్రిల్‌లో భారత దేశానికి వచ్చి పనిచేసాడు. అయితే 1927 జనవరిలో పోలీసులు అతనిని అరెస్టు చేసారు. యరవాడ జైలులో 15మాసాల కఠోర శ్రమతోకూడిన కఠిన కారాగారవాస శిక్ష అనంతరం పోలీసులు అతడిని నేరుగా బ్రిటన్‌కు పంపివేసారు.

1927 జనవరిలో బ్రిటీషు కమ్యూనిస్టు పార్టీకి చెందిన యువ కమ్యూనిస్టు ఫిలిప్ స్ప్రాట్ భారతదేశానికి వచ్చాడు. అదే యేడాది సెప్టెంబరులో బ్రాడ్లీ వచ్చాడు. స్ప్రాట్, బ్రాడ్లీలు సి.పి.ఐ.ని గైడ్ చేయసాగారు. స్ప్రాట్ భారత దేశానికి వచ్చే సమయానికల్లా రాయ్ చైనాకు వెళ్ళాడు. చైనా నుండి తిరిగివచ్చిన తరువాత రాయ్‌కూడా సి.పి.ఐ.ని గైడ్ చేయడానికి ప్రయత్నించాడు. ఫలితంగా 1927-29మధ్య కాలంలో కొమింటర్న్ పంథాకు సంబంధించి రాయ్, సి.పి.జి.బి.ల సూచనలు (స్ప్రాట్, బ్రాడ్లీలు కొమింటర్న్ ప్రతినిధులే అయినా వారు





*చేయడానికీ, కమ్యూనిస్టు బృందాలలోకి విచ్ఛిన్నకారులను చొప్పించడానికీ పూనుకుంటున్నాయి. ఎంత చక్కగా ప్రజాస్వామిక, శాంతి ప్రబోధాలు చేసినప్పటికీ అత్యంత విప్లవ ప్రతీఘాతుక స్వభావం గల వాడైన ఒక పెటీబూర్జువా మాత్రమే ఈ వాస్తవాలను, ఈ వాస్తవాల నుండి వచ్చే నిర్ధారణను నిరాకరిస్తాడు; బూర్జువాజీ బహిరంగంగా దాడి చేసిననాడు, పరిస్థితిని ఎదుర్కొనేందుకుగానూ వెంటనే రహస్య సంస్థలను ఏర్పాటుచేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడానికి సన్నాహాలు చేయాల్సిన అవసరాన్ని నిరాకరిస్తాడు........"*

*"చట్ట వ్యతిరేక కార్యకలాపాలకే కాకుండా, మినహాయింపులు లేకుండా అన్ని సందర్భాలలోనూ చట్టబద్ధ కార్యకలాపాలు కూడా కొనసాగించడానికీ, అన్ని అడ్డంకులు అధిగమించడానికీ, వివిధ పేర్లక్రింద చట్టబద్ధ పత్రికలను, చట్టబద్ధమైన సంస్థలను స్థాపించడానికీ, అవసరం అయినప్పుడు ఆ పేర్లను మార్చడానికి సిద్ధపడడం కూడా అవసరమే........."*[15]

కమ్యూనిస్టు గ్రూపులు పూర్తిగా లీగలిజంలో మునిగి బహిరంగంగా పని చేస్తుండడమన్న బలహీనత స్పష్టంగా కానవస్తున్న సమయంలో డాంగే యిలా లీగల్‌గా కమ్యూనిస్టుల అఖిల భారత కాన్ఫరెన్స్ జరపాలన్న నిర్ధారణకు రావడం విచిత్రంగా కనబడుతుంది. పటిష్టమైన రహస్య పార్టీ నిర్మాణం పట్ల విముఖత, చట్టబద్దత పట్ల మక్కువ అనే ధోరణి సిపిఐలో మొదటి నుండీ బలంగా వుండడాన్ని గమనించవచ్చు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి 300మంది కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. పార్టీ పేరు సిపిఐగా వుండాలా ఐసిపిగా వుండాలా అనే చర్చ వచ్చింది. సత్యభక్త "సిపిఐ" అన్న పేరు కొమింటర్న్‌కూ, బోల్షివిజానికీ దగ్గరగా వుటుందనీ, దీనివలన పార్టీ లీగాలిటీ దెబ్బతింటుందనీ, ప్రభుత్వ ఆగ్రహానికి గురికావలసి వస్తుందనీ భావించాడు. జాతీయతకు ప్రాధాన్యతనిస్తూ పార్టీపేరు ఐసిపిగా వుండాలని వాదించాడు. కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసాడుగానీ అతడు దాదాపుగా ఒంటరి అయిపోయాడు. సిపిఐపేరు ఆమోదించబడింది. కాన్ఫరెన్స్ ముగిసిన నాలుగు రోజులకే సత్యభక్త తన స్వంత "జాతీయ కమ్యూనిస్టు పార్టీ" (ఎన్‌సిపి)ని ఏర్పాటు చేసుకున్నాడు.

కాన్ఫరెన్స్ నిబంధనావళిని ఆమోదించింది. ఈ నిబంధనావళి నాటి కమ్యూనిస్టుపార్టీ అపరిణత స్థితికి అద్దం పడుతుంది.

*"లక్ష్యం: భారతదేశాన్ని బ్రిటీషు సామ్రాజ్యవాద ఆధిపత్యం నుండి విముక్తం చేసి ఉత్పత్తి, సాధనాలు, పంపిణీల సామాజికీకరణపై ఆధారపడిన కార్మికుల, రైతుల రిపబ్లిక్‌ను నెలకొల్పడం,"* (కమ్యూనిజం లేదా వర్గరహిత సమాజం కాదు)

*"ప్రతినిధులు: కార్మికుడు లేదా రైతు ఎవరైనా సరే ఏటా జరిగే మహాసభ ప్రాతినిధ్యానికి అర్హుడే"*

సింగారవేలు చెట్టియార్ ప్రారంభోపన్యాసంలో బోల్షివిజానికీ, భారత కమ్యూనిస్టుపార్టీకీ మధ్య స్పష్టమైన తేడా వుందని చెప్పాడు. *"బోల్షివిజమంటే కమ్యూనిజం యొక్క ఒక రూపం మాత్రమే. అది రష్యన్‌లు వారి దేశంలో అనుసరించిన రూపం. అందువలన భారతీయ కమ్యూనిజం బోల్షివిజం కాదు. మనం రష్యన్‌లం కాదు. బోల్షివిజమూ, బోల్షివిక్కులూ*

*భారతదేశంలో అవసరం కాకపోవచ్చును......... మనం బోల్షివిక్కులం కాము, ప్రపంచ కమ్యూనిస్టులం."*[16] ఇక సిఐతో అనుబంధంకు సంబంధించి, సిఐతో సంబంధాలు వుండాలనేదే కాన్ఫరెన్స్ అభిప్రాయం. అయినప్పటికీ పార్టీని కొమింటర్న్‌కి అనుబంధ సంస్థగా చేయడానికి సిద్ధపడలేదు.

సింగారవేలు చెట్టియార్ అధ్యక్షునిగా, జెపి. బాగెర్ హట్టా (బాగెర్ హట్టాను 1926లో పోలీసు ఏజెంటని తెలిసి పార్టీ నుండి తొలగించారు.), ఎస్‌వి ఘాటేలు ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కృష్ణస్వామి అయ్యంగార్ మద్రాసుకు, సత్యభక్త కాన్పూరుకు, ముజఫర్ అహ్మద్ కలకత్తాకు, ఎస్.డి. హసన్ లాహోరుకు కార్యదర్శులు (ఆర్గనైజర్లు)గా వ్యవహరించాలని తీర్మానించారు.

సిఇసి (కేంద్ర కార్యవర్గం) డిసెంబర్ 28న సమావేశమయింది. సిఇసి : జోగ్లేకర్, ఘాటే, నింబ్కర్, అహ్మద్, అబ్దుల్ మజిద్, బాగార్‌హట్టా, అయ్యంగార్.

కాన్పూర్ కాన్ఫరెన్స్‌లో ఏర్పడిన ఈ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 1925-29 మధ్య దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి తోడ్పడింది.

ఎన్ని లోపాలున్నప్పటికీ దేశంలో కమ్యూనిస్టు పార్టీకీ ఉద్యమానికీ ఒక కేంద్ర కమిటీ ఏర్పడడం, అన్ని గ్రూపులు కలసి ఒక పార్టీగా ఏర్పడడం కాన్పూర్ కాన్ఫరెన్స్ సాధించిన విజయంగా చెప్పవచ్చు.

### *ముఖ్యమైన బలహీనతలు*

1. కమ్యూనిస్టు ఉద్యమంలోని జాతీయవాద ధోరణి ఈ కాన్ఫరెన్స్‌లో వ్యక్తమైంది. అయితే, మొత్తంగా చూస్తే కార్మికవర్గ దృక్పథంతో జాతీయోద్యమంలో పాల్గోవడం గాక, జాతీయోద్యమంలో వామపక్ష ధోరణిగా తమను తాము పరిగణించుకోవడమనేది యీ కాన్ఫరెన్స్‌లో కనబడుతుంది.
2. లీగల్ పరిస్థితులలోనే పనిచేయాలన్న ధోరణి బలంగా వ్యక్తమైంది.
3. రాజకీయ, నిర్మాణపరమైన అపరిపక్వత.
4. లీగాలిటీని కాపాడుకోవడం కోసమని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంతో అనుబంధం పట్ల విముఖత ప్రదర్శించడం.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ కాన్ఫరెన్స్‌లోనే పార్టీ ఏర్పడినట్లుగా పరిగణిస్తూ వచ్చింది. సి.పి.ఐ.యమ్. మాత్రం తాష్కెంట్‌లో 1920లో పార్టీ ఏర్పడినట్లుగా భావిస్తున్నది. అతి కొద్దిమంది ప్రవాస విప్లవకారులతో ఏర్పడిన ఆ సంస్థ అసలు ఒక సంస్థగా ఎలాంటి పని చేయకుండానే ముఠా కుమ్ములాటలతో అస్తిత్వంలోనే లేకుండా పోయింది. 1920-1925 మధ్య కాలంలో రాయ్ తదితరులు సి.పి.ఐ. పేరిట నిర్వహించిన కార్యకలాపాలను కొమింటర్న్ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ప్రవాస భారత విప్లవకారుల సహాయంతో చేసిన కృషిగా పరిగణించడమే సమంజసం.





పైన దళారీ బూర్జువా వర్గం తన అదుపును నెలకొల్పడానికి ప్రయత్నాలు చేయసాగింది. 1927మద్రాసు ఏఐసిసి సెషన్ కమ్యూనిస్టుల చొరవతో ప్రవేశపెట్టబడిన "సంపూర్ణ స్వాతంత్ర్యం" తీర్మానాన్ని ఆమోదించింది. కానీ, సంపూర్ణ స్వాతంత్ర్య సాధన కాంగ్రెస్ లక్ష్యంగా వుండాలి, అంటూ జవహర్‌లాల్ నెహ్రూ ఆ తీర్మానానికి చేసిన సవరణ ఆ తీర్మానాన్ని తిరగదోడడానికి వీలును కల్పించింది. (గాంధీ ఆ మద్రాసు సెషన్‌కు హాజరు కాలేదు). 1928 కలకత్తా కాంగ్రెస్ అధినివేశ ప్రతిపత్తిని మాత్రమే కోరుతూ తీర్మానించింది. అయితే ఏడాది గడువు విధించింది. ఆ గడువు దాటిన వెంటనే సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం శాసనోల్లంఘన (సివిల్ డిసొబిడియెన్స్) ఉద్యమాన్ని ప్రారంభించాలని తీర్మానించింది.

ప్రభుత్వం, నిర్బంధం ద్వారా ఈ ఉద్యమాన్ని అణచి వేయడానికి ప్రయత్నించింది. కార్మిక సంఘాల చట్టం (1926), పారిశ్రామిక వివాదాల చట్టం (1928), పబ్లిక్ సేఫ్టీ బిల్ (1928) వంటి నల్ల చట్టాల ద్వారా కార్మికవర్గంపైనా, వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలపైనా, కమ్యూనిస్టులపైనా దాడికి పూనుకుంది. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ జాతీయోద్యమంలోని వామపక్షాన్ని కూడగడుతుండడం దాని ప్రాబల్యం పెరుగు తుండడం బ్రిటీషు ప్రభుత్వానికి చాలా ఆందోళన కలిగించింది. 1928లో కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన చారిత్రాత్మక బొంబాయి బట్టల మిల్లు కార్మికుల సమ్మె వలస పాలకులను కుదిపివేసింది. గుజరాత్ (బార్డోలీ)లో గాంధీ శిష్యుడు పటేల్ నాయకత్వాన జరుగుతున్న రైతాంగ ఉద్యమం కూడా కమ్యూనిస్టుల చేతుల్లోకి పోతుందేమోనని వారు భయపడ్డారు. కేవలం ఆ కారణంగానే పన్ను తగ్గింపుకు ప్రభుత్వం అంగీకరించింది. రైతాంగం మద్దతును కూడగడితే కమ్యూనిస్టుపార్టీ అజేయమైన శక్తిగా మారుతుందనే విషయాన్ని వలస పాలకులు సరిగ్గానే గుర్తించారు. భారత కమ్యూనిసు పార్టీ నాయకత్వం దీనిని సరిగ్గా గుర్తించలేక పోవడం విచారకరమైన విషయం.

**సి.పి.ఐ జనరల్‌బాడి సమావేశం:** 1927 మే 29-31తేదీలలో సిపిఐ జనరల్ బాడి సమావేశం బొంబాయిలో జరిగింది. ఎస్‌వి ఘాటే జనరల్ సెక్రటరీగా తిరిగి ఎన్నికయ్యాడు.

1. కొమింటర్న్‌తో అనుబంధం విషయమై నిర్ణయం తీసుకోలేదు. (సి.పి.ఐ.ని యికముందు కూడా లీగల్‌గానే నడపాలనే భావన జీర్ణించుకుపోయి వున్న నాయకత్వానికి కొమింటర్న్‌తో అనుబంధం లేకుంటే పార్టీని లీగల్‌గా వుంచుకోగలుగుతామన్న భ్రమలు బలంగా వున్నాయి.)
2. పార్టీ సభ్యులంతా కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా చేరాలి.
3. కనీస కార్యక్రమం a) సంపూర్ణ స్వాతంత్ర్యం b) వయోజన ఓటింగుపై ఆధారపడిన రిపబ్లిక్ ఏర్పాటు c) భూస్వామ్య విధానం రద్దు d) ప్రజోపయోగ సర్వీసుల జాతీయీకరణ e) ఏ.ఐ.టి.యు.సి.లో వామపక్ష విభాగం ఏర్పాటు చేయాలి f) ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనాలు మొదలైనవి. g) వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ అఖిల భారత కాన్ఫరెన్స్.

మూడవ అధ్యాయం

# కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణ, ప్రభుత్వ దాడి

1926నుండి1929లో మీరట్ కుట్రకేసు అరెస్టుల వరకూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం వురోగమించింది. ప్రత్యేకించి సిపిఐ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు విస్తరించాయి. రెడ్‌ఫ్లాగ్ ట్రేడ్ యూనియన్ల నిర్మాణం చురుగ్గా సాగింది. స్పాంటేనియస్‌గా పెల్లుబికిన కార్మిక పోరాటాల వెల్లువ యిందుకు బాగా సహకరించింది. ఏఐటియుసిలో కమ్యూనిస్టుల ప్రభావంలోని ఒక చిన్న వామపక్ష గ్రూపు ఏర్పడింది. 1925 నుండి ప్రారంభమైన వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలు కమ్యూనిస్టులకు బహిరంగంగా పనిచేయడానికి వేదికను కల్పించాయి.అయితే సిపిఐ కృషి ట్రేడ్ యూనియన్ రంగానికీ, కాంగ్రెస్ పార్టీలోపల వుంటూ కాంగ్రెస్‌లోని వామపక్షాన్ని బలవత్తరం చేయాలన్న ప్రయత్నాలకూ పరిమితమైంది. వలసలలోని విప్లవాలలో ప్రధానశక్తిగా వుండే రైతాంగాన్ని సంఘటిత పరిచే కృషి, వ్యవసాయక విప్లవ కార్యక్రమం ఆధారంగా అశేష రైతాంగ జనబాహుళ్యానికి నాయకునిగా అవతరించే కృషి ప్రారంభం కాలేదు. నిజానికి ఆ దిశగా దృష్టిని సారించనేలేదు. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలు నిజానికి కార్మిక, పట్టణ పెటీబూర్జువా వర్గాల పార్టీగానే పని చేసాయి.

1925లోనే గాంధీ చిత్తరంజన్ దాస్‌లకు సయోధ్య కుదిరింది. 1926 గౌహతి సెషన్‌లో కాంగ్రెస్ కౌన్సిల్స్ ఎన్నికలలో పాల్గోవాలని తీర్మానించింది. రాయ్ అంచనా వేసినట్టు స్వరాజ్యపార్టీ ముక్కలు చెక్కలై అస్థిత్వాన్ని కోల్పోలేదు. గాంధీ నాయకత్వాన్ని ఆమోదించింది. ఈ లోగా 1927లో బ్రిటీషు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైమన్ కమీషన్[1] పట్ల జాతీయ ఉద్యమంలోని అన్ని వర్గాలూ నిరసన వ్యక్తం చేసాయి. సైమన్ కమీషన్ బహిష్కరణ ఒక ఉద్యమంగా 1928లో పెద్దెత్తున ముందుకు వచ్చింది. 1928లో జరిగిన ఈ ఉద్యమంలో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీల నాయకత్వంలోని కార్మికవర్గం బొంబాయి, కలకత్తా తదితర నగరాలలో బ్రహ్మాండమైన పోరాటాలు చేసింది. సైమన్ కమీషన్ వ్యతిరేక పోరాటం తిరిగి ప్రారంభం కానున్న స్వాతంత్ర్యోద్యమ వెల్లువను త్వరితం చేసింది.

1928 లో (కలకత్తా) గాంధీ మోతీలాల్ నెహ్రూలు కలసికట్టుగా, కమ్యూనిస్టులు, వామపక్షవాదులు కలసి ప్రవేశ పెట్టిన సంపూర్ణ స్వరాజ్య తీర్మానాన్ని వ్యతిరేకించారు. "నెహ్రూ నివేదిక" (మోతీలాల్) కోరిన అధినివేశ ప్రతిపత్తినే గాంధీకూడా డిమాండ్ చేసాడు. అయితే భారత జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు ప్రత్యేకించి భగత్‌సింగ్ తదితరుల కార్యకలాపాలూ, కమ్యూనిస్టుపార్టీ నిరంత రాయంగా సాగిస్తున్న సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్న ప్రచారమూ కాంగ్రెస్‌లో వామపక్షం బలపడడానికి దోహదం చేసాయి. అదే సమయంలో ఈ వామపక్షం





## సంక్షిప్త సారాంశం

భారత దేశంలో బ్రిటీషు సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగానూ, కాలం చెల్లిన భూస్వామ్య సంబంధాలకు వ్యతిరేకంగానూ దేశ వ్యాప్తంగా జాతీయ ప్రజాస్వామిక వుద్యమం పెల్లుబుకుతున్న నేపథ్యంలో భారత దేశంలో కమ్యూనిస్టు వుద్యమం మొదలయింది. యుద్ధానంతర కార్మిక వర్గ పోరాటాల వెల్లువ నుండి, అక్టోబరు విప్లవ ప్రభావంపై భారత కార్మిక వర్గపు అగ్రగామి దళమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి రంగం సిద్ధమైంది.

వలసలలోని కమ్యూనిస్టు వుద్యమ నిర్మాణానికి సంబంధించి కొమింటర్న్ రెండవ కాంగ్రెస్ చాలా ముఖ్యమైనది. ఈ కాంగ్రెస్ వలసల, జాతుల విముక్తి పోరాటాలకు సంబంధించిన మౌలిక మార్క్సిస్టు-లెనినిస్టు మౌలిక అవగాహనను, ఎత్తుగడలను రూపొందించింది. వలస దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు ఆ దేశాలలోని విముక్తి పోరాటాలలో పాల్గోవాలి, వాటికి మద్దతునివ్వాలి. అయితే అదే సమయంలో అవి వాటి స్వతంత్ర అస్థిత్వాన్ని కాపాడుకోవాలి అని కొమింటర్న్ తన వైఖరిని స్పష్టం చేసింది. వలస దేశాలలోని జాతీయ బూర్జువావర్గం రాజీపడే స్వభావం కలిగినదని కొమింటర్న్ గుర్తించింది. కార్మికవర్గం బూర్జువావర్గంతో కలసి జాతీయ విముక్తి వుద్యమంలో పాల్గంటూనే రైతాంగం తదితర పీడిత ప్రజానీకానికి నాయకునిగా తాను అవతరించడానికి, జాతీయ విముక్తి పోరాటంలో కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించాలని లెనిన్ థీసిస్ స్పష్టం చేసింది.

రాయ్ లెనిన్ థీసిస్‌తో మౌలికంగా విభేదించాడు. వెనుకబడిన దేశాలలోని జాతీయ బూర్జువావర్గంతో కార్మికవర్గ వుద్యమం ఎలాంటి సంబంధం పెట్టుకోరాదని ఆ దేశాలలోనున్న స్వతంత్ర కార్మికవర్గ రైతాంగ వుద్యమాలకు మాత్రమే మద్దతునివ్వాలని వాదించాడు.

సి.పి.ఐ. ఏర్పాటుకోసం తొలి ప్రయత్నాలు ప్రవాస భారత జాతీయ విప్లవకారులు చేసారు. వారు అక్టోబరు విప్లవ విజయం తరువాత రష్యా సహాయంతో దేశ విముక్తికి ప్రయత్నించారు. ఆ క్రమంలో వారు కమ్యూనిజంపట్ల ఆకర్షితులయ్యారు. అలా రష్యా చేరిన ప్రవాస భారత విప్లవకారులు 1920లో తాష్కెంట్‌లో సి.పి.ఐ.ని ఏర్పాటుచేసారు. దేశంలోని కార్మికవర్గ వుద్యమంతో, విప్లవోద్యమంతో సంబంధం లేకుండా ఏర్పడిన యీ పార్టీని కొమింటర్న్ గుర్తించలేదు. అయితే కొమింటర్న్ తాష్కెంట్‌లో పార్టీ ఏర్పాటు చేసిన ప్రవాస విప్లవకారుల సహాయంతో, ప్రత్యేకించి రాయ్ పైన ఆధారపడి భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం తన ప్రయత్నాలను కొనసాగించింది.

ఈలోగా దేశంలో కూడా వివిధ ప్రాంతాలలో కమ్యూనిస్టు గ్రూపులు కార్మికోద్యమంలో పనిచేయసాగాయి. రాయ్ యీ గ్రూపులతో సంబంధాలు పెట్టుకుని దేశంలో కమ్యూనిస్టు వుద్యమ నిర్మాణం కోసం ప్రయత్నించాడు. సహాయనిరాకరణోద్యమ విరమణ తరువాత కాంగ్రెస్ నాయకత్వంలో వచ్చిన చీలికను రాయ్ మౌలికమైనదిగా పొరబడ్డాడు. జాతీయోద్యమంపై కార్మికవర్గ నాయకత్వం బలమైన, విస్తృతమైన ప్రజాపునాది కలిగిన కమ్యూనిస్టు పార్టీ లేకుండా

సాధ్యం కాదని గుర్తించలేకపోయాడు. ఫలితంగా వ్యవసాయక విప్లవ కార్యక్రమపై కేంద్రీకరణ మొదటినుండీ లోపించింది.

దేశంలోని కమ్యూనిస్టు గ్రూపులన్నింటినీ కలిపి ఐక్యపార్టీ నిర్మాణానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. పైగా బ్రిటీషు ప్రభుత్వం భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టకముందు నుండీ కమ్యూనిస్టు వ్యతిరేక నిర్బంధాన్ని ప్రారంభించింది. పెషావరు కుట్రకేసు ముగుస్తుండగా దేశంలోని కమ్యూనిస్టు గ్రూపులపైనా, ట్రేడ్ యూనియన్ వుద్యమంపైనా విరుచుకు పడింది. కాన్పూర్ కుట్రకేసు బనాయించింది. ఇది ఆనాడు పార్టీ నిర్మాణానికి విఘాతమే అయింది.

1925 డిసెంబరు 26-28 తేదీలలో కాన్పూరులో జరిగిన మొదటి అఖిల భారత కమ్యూనిస్టు కాన్ఫరెన్స్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. ఈ కాన్ఫరెన్స్‌కు దేశంలోని దాదాపు అన్ని కమ్యూనిస్టు గ్రూపులు హాజరయ్యాయి. ఈ కాన్ఫరెన్స్‌లో ఏర్పడిన సి.ఇ.సి. తరువాతి కాలంలో భారత దేశంలోని కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి పునాదులు వేసింది. అందువలన యీ కాన్ఫరెన్స్‌లోనే భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినట్లుగా గుర్తించడం సమంజసం. అయితే యీ కాన్ఫరెన్స్ నాటినుండే వామపక్ష జాతీయవాదం, లీగలిజం వంటి పెడధోరణులు పార్టీలో తలెత్తాయి. లీగాలిటీని కాపాడుకునే పేరిట కొమింటర్న్‌తో అనుబంధానికి సిద్ధపడలేదు. తరువాతి కాలంలో యీ బలహీనతలు మరింత బలపడ్డాయి.

సి.పి.ఐ. ఏర్పడేనాటికి సహాయ నిరాకరణ ఉద్యమానికి గాంధీ చేసిన విద్రోహంతో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొంటున్న యువతరంలో ప్రత్యామ్నాయ పంథాకై అన్వేషణ ప్రారంభమైంది. జాతీయ విప్లవకారులు సాయుధ పోరాట ప్రత్యామ్నాయాన్ని అన్వేషిస్తుండగా, కార్మికవర్గం సంఘటిత రాజకీయ శక్తిగా ఆవిర్భవిస్తున్న క్రమంలో ఏర్పడిన సి.పి.ఐ. ముందు భారత జాతీయోద్యమంపై కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పవలసిన చారిత్రక కర్తవ్యం నిలిచింది. ఆ కర్తవ్య పరిపూర్తికి తగిన చారిత్రక అవకాశాలు కూడా లభించాయి.

## వివరణలు

1.
2. **ముహాజిర్లు :** మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మన్ కూటమి పక్షం వహించిన టర్కీపైన సుల్తాన్ ఆధిపత్యాన్ని రద్దుచేయడానికి బ్రిటన్ సిద్ధపడింది. టర్కీ సుల్తానియత్‌ను రద్దుచేయడమంటే, ముస్లీం మత పవిత్ర స్థలాలైన మక్కా, మదీనాలపై ఖలీఫా అధికారం అంతరించడమే. కావున ఖలీఫా అధికారాన్ని పునరుద్ధరించాలన్న డిమాండుతో 1920 లో ఖిలాఫత్ ఉద్యమం ప్రారంభమైంది. ఈ ఉద్యమానికి గాంధీ, కాంగ్రెస్‌లు కూడా మద్దతునిచ్చారు. ఈ ఖిలాఫత్ ఉద్యమంనుండే 'ముహాజిర్' ఉద్యమం పుట్టింది. బ్రిటీషు ప్రభుత్వం ఖిలాఫత్ పట్ల అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా బ్రిటీషు పాలనలో వున్న భారతదేశం నుండి వలస పోవాలన్నదే ముహాజిర్ ఉద్యమం (ముహాజిర్ అంటే వలస పోవడమని అర్థం). ఇదే కాలంలో ఆఫ్ఘనిస్థాన్ అమీర్ బ్రిటీషు వ్యతిరేక వైఖరి తీసుకున్నాడు. అమీర్ యిలా వలస వచ్చేవారిని ఆఫ్ఘనిస్థాన్‌కు ఆహ్వానించాడు. దీనితో పెద్దెత్తున ముహాజిర్లు ఆఫ్ఘనిస్థాన్‌కు



తరలిపోయారు. ఆ కాలంలో కనీసం యిలా 30 వేలమంది ఆఫ్ఘనిస్థాన్‌కు వలస పోయివుంటారు. బ్రిటన్‌కు వ్యతిరేక దేశమైన రష్యాగుండా చాలామంది ముహాజిర్లు ఆఫ్ఘనిస్థాన్‌కు వలస పోయారు. అలా రష్యాలో ప్రవేశించిన ముహాజిర్ యువకులలో కొందరు కమ్యూనిజం పట్ల ఆకర్షితులయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం రష్యాలో జరిగిన ప్రయత్నాలలో వారు భాగస్వాములయ్యారు.
3. పి.పి.హెచ్.,డాక్యుమెంట్స్ I, పే.198-204.
4. లెనిన్ కలెక్టెడ్ వర్క్స్, సం. 20, పే.409-412.
5. లెనిన్, ఉల్లేఖన, మార్క్సిజం అండ్ ఆసియా, ఎన్‌కాజె హెలెన, స్టువర్ట్ ఆర్. స్త్రామ్, పే.169-170.
6. పి.పి.హెచ్.,డాక్యుమెంట్స్ II, పే.185-187.
7. **రెండున్నర ఇంటర్నేషనల్:** 1921లో ఏర్పడిన ఇంటర్నేషనల్ వర్కింగ్ యూనియన్ ఆఫ్ సోషలిస్టు పార్టీస్. రెండు మూడు ఇంటర్నేషనల్‌లకు భిన్నంగా 'మధ్యేమార్గం' అనుసరిస్తానని అది చెప్పుకోవడం వలన దానికి యీ పేరు వచ్చింది. పుట్టాక కొద్ది కాలానికే 1923లో యిది రెండవ ఇంటర్నేషనల్‌తో విలీనమై లేబర్ అండ్ సోషలిస్టు ఇంటర్నేషనల్ ఏర్పడింది. ఈ రెండున్నర ఇంటర్నేషనల్ ***"రెండవ ఇంటర్నేషనల్‌కు తోకగా తప్ప మరోవిధంగా ఎన్నడూ వుండలేదు. 1921 ఫిబ్రవరిలో యిది, రెండవ ఇంటర్నేషనల్‌ను వదిలిపోతున్న విప్లవకర కార్మికులను వలవేసి పట్టడంకోసమని యిది ఏర్పడింది. 1923 జనవరిలో యిది రద్దవడం కూడా, కార్మిక ఐక్యతను వాంఛిస్తుండిన కార్మికులను వంచనతో తిరిగి ప్రతీఘాతుక రెండవ ఇంటర్నేషనల్ నాయకత్వం క్రిందికి ఆకర్షించాలన్న కుయత్నమే."*** (ఫాస్టర్, హిస్టరీ ఆఫ్ ద త్రీ ఇంటర్నేషనల్స్, పే. 64)
8. లెనిన్,
9. లెనిన్,
10. పి.పి.హెచ్.,డాక్యుమెంట్స్ II, పే.546-556.
11. అదే పుస్తకం, పే.576.
12. అదే పుస్తకం, పే.576.
13. అదే పుస్తకం, పే.526.
14. పి.పి.హెచ్. డాక్యుమెంట్స్ II, పే. 350-351.
15. లెనిన్, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ మౌలికకర్తవ్యాలు
16. అదే పుస్తకం, పే. 656.

బేరసారాలకోసం ప్రారంభించిన ఉద్యమంకాస్తా ఆ పరిధిని దాటిపోయి విప్లవకరమైన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంగా మారిపోతుండడంతో రెండు పక్షాలూ రాజీకోసం తహతహలాడసాగాయి. ఫలితంగా1931 మార్చ్ 5న గాంధీ-ఇర్విన్ ఒడంబడిక కుదిరింది. భారత ప్రజాస్వామిక విప్లవ వెల్లువను దళారీ బూర్జువా వర్గం మరోసారి నీరుగార్చి వేసింది. ఎలాంటి హామీలూ లేకుండానే గాంధీ పోరాట విరమణ చేసాడు హింసాత్మక చర్యలకు పాల్పడని ఉద్యమకారుల, రాజకీయ ఖైదీల విడుదలకు ప్రభుత్వం అంగీకరించింది; పోలీసులు జరిపిన అమానుషకృత్యాలపై విచారణ జరిపించాలని వత్తిడి చేయకుండా వుండడానికి గాంధీ అంగీకరించాడు. భగత్‌సింగ్ తదితరుల ఉరిశిక్షకు తాను వ్యతిరేకినికాననే విషయాన్ని లౌక్యంగా తెలియజేసాడు. 1931 మార్చ్ 23న భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ ఉరికంబమెక్కారు.

కరాచీ కాంగ్రెస్ సెషన్ గాంధీ-ఇర్విన్ ఒప్పందాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. అప్పటికే వామపక్షవాదిగా పేరుబడ్డ జవహర్‌లాల్ నెహ్రూకూడా ఆమోదం తెలిపాడు. బోస్ మొదట్లో బహిరంగంగానే తన అసమ్మతిని తెలియచేసాడు కానీ మహాసభలో మాత్రం ఆమోదం తెలిపాడు. ఈ సెషన్‌లో సి.పి.ఐ. "డ్రాఫ్టు ఫ్లాట్‌ఫాం ఆఫ్ యాక్షన్" అనే తన డాక్యుమెంటును పంచిపెట్టింది.

శాసనోల్లంఘనోద్యమ విరమణ తరువాత కూడా ప్రజా పోరాటాల వెల్లువ కొనసాగింది. ప్రత్యేకించి రైతాంగ పోరాటాలు కొనసాగాయి. ఈ ఉద్యమాలన్నింటిపైనా పాశవిక దమనకాండ సాగింది.

## *రెండవ శాసనోల్లంఘనోద్యమం*

రౌండుటేబుల్ కాన్ఫరెన్సులో బ్రిటీషు ప్రభుత్వం స్వరాజ్యం లేదా అధినివేశ ప్రతిపత్తి యివ్వడానికి సంబంధించి ఎలాంటి హామీ యివ్వలేదు. అయిష్టంగానే అయినా తిరిగి ఉద్యమాన్ని ప్రారంభించక తప్పని పరిస్థితి కాంగ్రెస్‌కి ఏర్పడింది. బ్రిటీషు ప్రభుత్వం అతి తెలివిగా పథకం ప్రకారం మొత్తం కాంగ్రెస్ నాయకత్వాన్ని ముందే అరెస్టు చేసింది. కాంగ్రెస్‌ను నిషేధించింది. ఉద్యమంపట్ల ఎలాంటి ఆసక్తిలేని గాంధీ తన "నిర్మాణాత్మక కార్యకలాపాల్లో"[1] మునిగిపోయాడు. ప్రజలు నాయకత్వం లేకుండానే 1932-34 మధ్య పోరాడారు. అయితే క్రమంగా ఉద్యమం నీరసించి పోయింది. 1934 మేలో ఏ.ఐ.సి.సి. సమావేశమై ఉద్యమాన్ని విరమిస్తూ తీర్మానించింది(ఆ తీర్మానం చేయడంకోసమే కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రభుత్వం విడుదల చేసింది). జూన్‌లో కాంగ్రెస్‌పై నిషేధాన్ని ఎత్తేసారు. రానున్న ఎన్నికల్లో పాల్గోవాలని కాంగ్రెస్ తీర్మానించింది.

## *శాసనోల్లంఘనోద్యమకాలంలో సి.పి.ఐ.*

మీరట్ కుట్రకేసు అరెస్టులతో సి.పి.ఐ. పూర్తిగా దెబ్బతినిపోయిందని చెప్పుకున్నాం. జైల్లోనూ బయటా ముఠాతత్వం ప్రబలిపోయింది. పార్టీ ఎక్కడికక్కడ చిన్నచిన్న గ్రూపులుగా





స్టాలిన్ ఆ స్థిరత్వం పూర్తిగా తాత్కాలికమైందని చెప్పాడు. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మరొక తీవ్ర సంక్షోభపుటంచులకు చేరుతున్నదని సరిగ్గా అంచనా వేసాడు. యుద్ధప్రమాదాన్ని, రానున్న విప్లవ పరిస్థితిని దృష్టిలో వుంచుకుని ప్రపంచ కార్మికవర్గం అందుకు సిద్ధం కావలసి వుందని గుర్తించాడు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌కు సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించడానికి ప్రయత్నించాడు. సిపిఎస్‌యులోని అంతర్గత పోరాటం ఒక కొలిక్కి వస్తూవున్న సమయంలో (ట్రాట్స్కీ బహిష్కరించబడ్డాక) జరుగుతున్న కాంగ్రెస్‌యిది.

ఈ కాంగ్రెస్‌ను రెండు అంశాలు బాగా ప్రభావితం చేసాయి:

1. చైనా విప్లవానికి కొమింటాంగ్ ద్రోహం
2. సామ్రాజ్యవాద దేశాలలో సోషల్ డెమోక్రసీ కార్మికవర్గ ఐక్యసంఘటన పట్ల విముఖత చూపుతూ ఫాసిజం వేపు మొగ్గుచూపే ధోరణి.

"క్రింది నుండి ఐక్యసంఘటన"ను ఈ కాంగ్రెస్ నొక్కి చెప్పింది. "వర్గానికి వ్యతిరేకంగా వర్గం" అనే వైఖరిని చేపట్టింది. సామ్రాజ్యవాద దేశాల కార్మికవర్గ ఉద్యమంలోని సోషల్ డెమోక్రసీ, జాతీయ విముక్తి పోరాటాలలోని బూర్జువా వర్గం విద్రోహకర పాత్రను నిర్వహిస్తున్నాయన్న విషయానికి ప్రాముఖ్యతనిచ్చింది. 1) కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యక్రమం 2) సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల పోరాట పద్ధతులపై ప్రకటన 3) వలసలు, అర్ధవలసలలోని విప్లవోద్యమాలపై థీసిస్ అనే మూడు ముఖ్యమైన డాక్యుమెంట్లను ఈ కాంగ్రెస్ ఆమోదించింది.

## *వలసలు, అర్ధవలసలలోని విప్లవోద్యమంపై థీసిస్*

1. లెనిన్ థీసిస్‌పై ఆధారపడి ఈ కాంగ్రెస్ వలసలు, అర్ధవలసలను విడివిడిగా, గ్రూపులుగా తీసుకుని వాటికి సంబంధించిన ఎత్తుగడల సమస్యలను చర్చించింది.

2. "*వలసలలోని 'డీకాలనైజేషన్'నీ, పారిశ్రామికీకరణనూ గుర్తించడమంటే, వలసలకి సంబంధించిన లెనిన్ థీసిస్‌కు తిలోదకాలివ్వడమే. వలసలలో కొంత పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్నది నిజమే. అయితే యీ పారిశ్రామికాభివృద్ధే పారిశ్రామికీకరణను సూచించదు. ఒక దేశ పారిశ్రామికీకరణమంటే ఆ దేశంలోని ఉత్పత్తి సాధనాల (యంత్రాలు, వగైరా) ఉత్పత్తి అభివృద్ధి చెందడం. కానీ, సామ్రాజ్యవాదం వలసలలో, వ్యవసాయ ఉత్పత్తులను వస్తువులుగా మలచడాన్ని చేపట్టే చిన్న వస్తుతయారీ పరిశ్రమల అభివృద్ధిని మాత్రమే అనుమతిస్తుంది. ఉద్దేశపూర్వకంగానే అది, ఉత్పత్తి సాధనాల ఉత్పత్తిని అడ్డుకుంటుంది. వలసలలోని పారిశ్రామికీకరణను సామ్రాజ్యవాదం నిరోధించేది, కేవలం ఉత్పత్తి సాధనాల ఉత్పత్తి అభివృద్ధిని అడ్డుకోవడం ద్వారా మాత్రమేకాదు, గ్రామాలలోని ఫ్యూడల్ అవశేషాలకు మద్దతునివ్వడమూ, యిప్పటికే పేదరికంలో మగ్గుతున్న రైతాంగంపై వారిని నాశనం చేసే సవాలక్ష పన్నులను విధించడమూ అనే సమగ్ర విధానం ద్వారా కూడా అది ప్రగతిని*

*నిరోధిస్తుంది."*[5]

3. చైనావిప్లవం జాతీయ విప్లవోద్యమంపై కార్మికవర్గ ఆధిపత్యం సమస్యను ముందుకు తెచ్చింది.

4. జాతీయ విముక్తి పోరాటంతో పాటూ వ్యవసాయక విప్లవం ప్రధానమైన వలస దేశాలలోని బూర్జువా డెమోక్రటిక్ విప్లవాలకు యిరుసుగా వుంటుంది.

5. *"వలస దేశాలలోని జాతీయ బూర్జువావర్గం సామ్రాజ్యవాదంపట్ల ఒకేవిధమైన వైఖరిని చేపట్టదు. ఇందులో ఒక భాగం, ప్రత్యేకించి కమర్షియల్ బూర్జువావర్గం (దళారీ బూర్జువావర్గంగా పిలవబడేది) సూటిగా సామ్రాజ్యవాద పెట్టుబడి ప్రయోజనాలను కాపాడుతుంది. సామ్రాజ్యవాదపు ఫ్యూడల్ మిత్రులవలెనే పెద్దపెద్ద జీతాలు పుచ్చుకునే స్థానిక అధికారుల వలెనే సాధారణంగా వీళ్ళు కూడా మొత్తంగా జాతీయోద్యమానికి వ్యతిరేకమైనదిగా వుండే జాతి వ్యతిరేక, సామ్రాజ్యవాద దృక్పథానికి కొంచెం ఎక్కువ లేదా తక్కువ నిలకడగా అంటిపెట్టుకుని వుంటారు. స్థానిక బూర్జువావర్గంలోని యితర భాగాలు, ప్రత్యేకించి స్థానిక పారిశ్రామిక రంగపు ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే వాళ్ళు జాతీయోద్యమాన్ని సమర్థిస్తారు; ఊగిసలాడుతూ రాజీపట్ల మొగ్గుచూపే యీ ధోరణిని జాతీయ సంస్కరణవాదం అని పిలవవచ్చు."*[6]

6. *"భారతదేశంలోని బూర్జువావర్గం వొక వర్గంగా చైనా బూర్జువా వర్గం కన్నా ఆర్థికంగానూ, రాజకీయంగానూ మరింత సంఘటితమైందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. కాగా. అక్కడి కార్మికవర్గం సంఖ్యారీత్యా చైనాకన్నా బలమైనదే. అయినప్పటికీ యింకా అది బూర్జువా జాతీయవాదం ప్రభావం క్రిందనే వుంది.*

*బూర్జువా వర్గంలోని అత్యంత ప్రాబల్యం గల విభాగం యిప్పటికే సామ్రాజ్యవాదంతో రాజీమార్గం చేపట్టింది. మరో సెక్షను (స్వరాజ్యవాదులు) ...... 'సామ్రాజ్యవాదంతో ఒక ఒప్పందానికి రావడం కోసమై ప్రయత్నిస్తుంది. .........' భారత బూర్జువా వర్గంలోని అన్ని ధోరణులూ గతంలో రైతాంగపు వ్యవసాయక విప్లవానికి ద్రోహం చేసాయి, ఇక భవిష్యత్తులో అవి ప్రతీఘాతుక పాత్రనే నిర్వహించవచ్చు."*[7]

*కర్తవ్యాలు:* వలసలు, అర్థవలసలలోని కమ్యూనిస్టుపార్టీలను రాజకీయంగానూ, నిర్మాణపరంగానూ, ప్రజాపునాది పరంగానూ బలవత్తరం చేయాలి.

భారత దేశం విషయంలో కర్తవ్యాలు: 1. *"దేశ విముక్తి కోసమూ, భూస్వామ్య అవశేషాల నిర్మూలన కోసమూ, వ్యవసాయక విప్లవం కోసమూ, సోవియట్ రిపబ్లిక్ రూపంలో కార్మిక-రైతాంగ నియంతృత్వాన్ని స్థాపించడం కోసమూ బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి"* — ఇది మౌలిక రాజకీయ కర్తవ్యం.

2. *"దేశవ్యాప్తంగా చెల్లాచెదురుగా వున్న కమ్యూనిస్టు గ్రూపులను, వ్యక్తులుగా వున్న కమ్యూనిస్టులను అందరినికలిపి ఒకే స్వతంత్రమైన, కేంద్రీకృతమైన పార్టీగా ఐక్యం చేయడమనేది భారత కమ్యూనిస్టుల మొట్టమొదటి కర్తవ్యం"*[8] — ఇది నిర్మాణపరమైన మౌలిక కర్తవ్యం.





చేసుకున్నారు. జలాలాబాద్ కొండల్లో బ్రిటీషు సేనలతో గెరిల్లాపోరాటం సాగించారు. భారత జాతీయ విప్లవకారుల సాయుధ పోరాట చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టమిది. వ్యక్తిగత చర్యలనుండి పెద్ద సామూహిక సాయుధ చర్యలకూ, ప్రజల మద్దతుతో గెరిల్లా పోరాటానికీ విప్లవకారులు పురోగమించడం విశేషం. ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీ పేరిట సాగించిన ఈ పోరాటంలో పాల్గొన్న దాదాపు 60 మందిలో ఎక్కువమంది అమరులు కాగా, మిగిలినవారు పట్టుబడ్డారు. 1933 మొదట్లో సూర్యసేన్‌కూడా అరెస్టయ్యాడు. 1934లో ఆయన ఉరితీయబడ్డాడు. ఈ పోరాటస్ఫూర్తితో బెంగాల్, పంజాబ్‌లలో హెచ్.ఎస్.ఆర్.ఎ. తదితర విప్లవ సంస్థల కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి.

**పెషావర్ పోరాటం-గర్వాలీ సైనికుల తిరుగుబాటు:** వాయవ్య సరిహద్దు రాష్ట్రం రాజధాని పెషావర్ నగరాన్ని 1930 ఏప్రిల్ 23న ప్రజలు సాయుధ తిరుగుబాటుచేసి తమ వశం చేసుకున్నారు (అబ్దుల్ గఫార్ ఖాన్ అరెస్టుకు నిరసనగా). సాయుధ పోలీసులతో పోరాడి వందలాదిమంది మరణించారు. అక్కడి జనాభాలో 92% ముస్లిములు కాబట్టి తిరుగుబాటును అణచడానికి బ్రిటీషు పాలకులు హిందూ గర్వాలీ సైనికులను నియమించారు. సుబేదార్ గర్వాలీ నాయకత్వాన గర్వాలీ సైనికులు "నిరాయుధులైన మా సహోదరులపై కాల్పులు జరపమని" తిరస్కరించి గొప్ప దేశభక్తిని ప్రదర్శించారు. గాంధీ మాత్రం సైనికుల ఈ క్రమశిక్షణా రాహిత్యాన్ని తీవ్రంగా ఖండించాడు. మే 4న తెల్లసేనలు నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాయి.

**షోలాపూర్ తిరుగుబాటు:** మే 4న గాంధీని అరెస్టు చేసారు. మే7న నిరసనగా షోలాపూర్ కార్మికులు సాధారణ సమ్మెకు దిగారు. ప్రభుత్వ ఆస్థులు, ఆఫీసులు, సారా దుకాణాలు కాలబెట్టారు. నగరాన్ని తమ స్వాధీనం చేసుకున్నారు. 50 వేల మందికి పైగా కార్మికులు, ప్రజలు యీ పోరాటంలో పాల్గొన్నారు. మార్షల్ లా విధించి, రక్తపుటేరులు పారించి మే16న యీ పోరాటాన్ని అణచివేసారు. గాంధీ రూపొందించిన 11పాయింట్లలో ఒక్కటికూడా కార్మికులకు సంబంధించిన డిమాండు లేదు. అయినా కార్మికవర్గం యితర నగరాలలో కూడా గాంధీ అరెస్టుకు నిరసనగా మిలిటెంట్‌గా పోరాడింది.

ఈ పోరాటాలు సహజంగానే యిటు కాంగ్రెస్‌కి నాయకత్వం వహిస్తున్న దళారీ బూర్జువా -భూస్వామ్య శక్తులకూ అటు ప్రభుత్వానికీ తీవ్రమైన ఆందోళన కలిగించాయి. పైగా శాసనోల్లంఘనోద్యమం యాదృచ్ఛికంగానే క్రమ క్రమంగా వివిధ వర్గాల, సెక్షన్ల ప్రజలు తమతమ స్వంత డిమాండ్లతో పోరాడే జాతీయ వేదికగా మారిపోసాగింది. చౌరీ చౌరా సంఘటనతో ఉద్యమ విరమణ చేయడంవల్ల వచ్చిన వ్యతిరేకతకన్నా అనేకరెట్లు ఎక్కువ వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుందన్న భయంతో గాంధీ ఉద్యమ విరమణకు జంకసాగాడు. (1929లో గాంధీ మీరట్ జైల్లోని కమ్యూనిస్టు ఖైదీలను కలుసుకుని పరామర్శించాడు. "చౌరీ చౌరా లాంటి సంఘటనలు మళ్ళీ జరిగితే శాసనోల్లంఘనోద్యమాన్ని విరమిస్తారా?" అని కమ్యూనిస్టులడిగిన ప్రశ్నకు, అలా ఉద్యమాన్ని విరమించేదిలేదని స్పష్టం చేసాడు.)

ఉద్యమాన్ని పూర్తి శాంతియుతంగా నడపాలని నాయకత్వం బాగా ప్రయత్నించింది. అయినా ఉద్యమం దేశ వ్యాప్తంగా విస్తరించిపోయింది. మిలిటెంట్ పోరాటంగా మారి పోసాగింది. ఒకవంక దేశ వ్యాప్తంగా శాసనోల్లంఘనోద్యమం వువ్వెత్తున సాగుతుండగా మరోవంక జాతీయ విప్లవకారులు, ప్రజలు వీరోచితమైన మిలిటెంట్ పోరాటాలకు దిగారు.

## విప్లవ ప్రజాపోరాటాల వెల్లువ

ఇటు దళారీ బూర్జువావర్గ నాయకత్వాన్నీ అటు బ్రిటీషు సామ్రాజ్యవాదాన్నీ కూడా భయకంపితులను చేసే విప్లవ పోరాటాలు ఈ కాలంలోనే పెల్లుబికాయి.

### *జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు*

సహాయ నిరాకారణోద్యమ విరమణ తరువాత దేశంలోని జాతీయ విప్లవకారుల కార్యకలాపాలు తిరిగి పుంజుకున్నాయి. యువతరం విప్లవకారులు గాంధేయ పద్ధతులతో విసిగిపోయి సాయుధ పోరాట మార్గంలో ముందుకు సాగారు. ఈ దశలో విప్లవకారులు మార్క్సిజంపట్ల, అక్టోబరు విప్లవంపట్ల మొగ్గసాగారు. సాంప్రదాయక నాయకత్వానికి భిన్నంగా మిలిటెంట్ గ్రూపులను ఏర్పాటు చేసుకోసాగారు. 1920ల మధ్యకల్లా భగత్‌సింగ్, సూర్యసేన్ తదితరుల విప్లవ కార్యకలాపాలు బెంగాల్, బీహార్‌లలో విస్తరించాయి. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రజా ఆందోళనతో వీరి కార్యకలాపాలు వూపందుకున్నాయి.

**హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్:** 1928లో భగత్‌సింగ్ తదితరులు హెచ్.యస్.ఆర్.ఎ.ను ఏర్పాటుచేసారు. ఈ సంస్థ శాస్త్రీయ సోషలిజాన్ని చేరుకునే దిశగా నిర్ణయాత్మకమైన ముందడుగు వేసింది. విప్లవంలో ప్రజల పాత్రను గుర్తించి పాత విప్లవకారుల భావవాద దృక్పథంతో తెగతెంపులు చేసుకోడానికి ప్రయత్నించింది. ప్రత్యేకించి భగత్‌సింగ్ కమ్యూనిజం, మార్క్సిజాల అధ్యయనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచాడు.

1928లో హెచ్.యస్.ఆర్.ఎ. కిరాతక పోలీసు అధికారి సాండర్స్‌ను కాల్చి చంపింది. భారత ప్రజల స్వాతంత్ర్య కాంక్షను ఎలుగెత్తి చాటడానికి, స్వాతంత్ర్య పోరాటానికి వుత్తేజాన్ని కలిగించడానికి 1929లో భగత్‌సింగ్ అసెంబ్లీలో బాంబు విసిరి స్వచ్ఛందంగా అరెస్టయ్యాడు. కోర్టును వేదికగా చేసుకుని విప్లవ సందేశాన్ని దేశ వ్యాప్తంగా ప్రజానీకానికి అందించడానికి కృషి చేసాడు. 1929లోనే వైస్రాయ్ ప్రయాణిస్తున్న రైలును పేల్చారు. వీరి యీ సాహసకృత్యాలు దేశ వ్యాప్తంగా ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను, దేశభక్తిని, సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యాన్ని రగిల్చాయి. 1930 ప్రారంభం నాటికి భగత్‌సింగ్ పేరు దేశభక్తికి మారుపేరుగా మారింది. ఆ కాలంలోని ఇంటెలిజెన్స్ నివేదికలు తాత్కాలికంగానే అయినా గాంధీకన్నా భగత్‌సింగ్ ఎక్కువ జనాకర్షక వ్యక్తిగా మారాడని పేర్కొన్నాయి.

**చిటగాంగ్ పోరాటం:** సూర్యసేన్ నాయకత్వాన విప్లవకారులు1930 ఏప్రిల్18న చిటగాంగ్ ఆయుధాగారంపై దాడిచేసారు. మెరుపువేగంతో దాడిచేసి విప్లవకారులు నగరాన్ని తమ వశం





**ఐక్యసంఘటన:** కమ్యూనిస్టు పార్టీ జాతీయ సంస్కరణవాద బూర్జువా వర్గంతో ఎలాంటి బ్లాకునూ ఏర్పాటు చేయరాదు. అయితే ఈ సంస్కరణవాద బూర్జువా వర్గం చేపట్టే కార్యక్రమాల విషయంలో ప్రత్యేకించి సామ్రాజ్యవాద వ్యతిరేక కార్యక్రమాల విషయంలో దానితో తాత్కాలిక ఒప్పందాలు చేసుకోవడాన్ని యిది నిరాకరించదు. అయితే ఆ కార్యక్రమాలు ప్రజా ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి తోడ్పడేవిగా వుండాలి. ప్రజలలో, ప్రజా సంఘాలలో ఆందోళనా కార్యకలాపాలు సాగించే విషయంలో కమ్యూనిస్టు పార్టీ, స్వాతంత్ర్యాన్ని ఏ విధంగానూ అడ్డుకోరాదు.

***"ఈ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు మొట్టమొదటి నుండీ పెటీబూర్జువా గ్రూపులనుండి, పార్టీలనుండీ అత్యంత స్పష్టంగా తమను రాజకీయంగానూ, నిర్మాణపరంగానూ వేరుచేసుకోవాలి. విప్లవ పోరాట అవసరాలు డిమాండు చేసేమేరకు కమ్యూనిస్టుపార్టీకి, జాతీయ విప్లవకర ఉద్యమానికీ మధ్య తాత్కాలిక సహకారాన్ని, కొన్ని పరిస్థితులలో తాత్కాలిక కూటమిని అనుమతించవచ్చు."*** అయితే ఆ జాతీయవుద్యమం నిజంగానే విప్లవకరమైనది కావాలి. కమ్యూనిస్టుపార్టీ రైతాంగాన్నీ, శ్రామికప్రజలను విప్లవకరంగా ఎడ్యుకేట్ చేసే కృషికి అది ఏవిధంగానూ ఆటంకం కారాదు.

1) సి.ఐ. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో "వర్గానికి వ్యతిరేకంగా వర్గం" అన్న ఎత్తుగడలు చేపట్టింది.

2) వలసలు, అర్ధవలసలలోని బూర్జువా వర్గం పట్ల తీసుకున్న వైఖరిలో కూడా మార్పు కనబడుతుంది."క్రిందినుండి ఐక్యసంఘటన" పైనే కేంద్రీకరణ కనబడుతుంది. ఎంతటి రాజీవాద, సంస్కరణవాద బూర్జువా అయినా సామ్రాజ్యవాదంతో ఏదో ఒక మేరకు, ఎప్పుడో ఒకప్పుడు కొంత ఘర్షణను కలిగి వుంటుంది. అందువలన ఆ మేరకు దాని వ్యతిరేకతను వుపయోగించు కోవడం కోసం ఐక్యసంఘటన అవసరమవుతుంది. అయితే ఐక్యసంఘటన అంటే ఐక్యతను మాత్రమే గుర్తించి ఘర్షణను విస్మరిస్తే అది ఆత్మహత్యా సదృశ్యమే అవుతుందనే దానికి చైనా పరిణామాలే నిదర్శనం.

వలసలు, అర్ధవలసలలో కమ్యూనిస్టు పార్టీలు తమ స్వతంత్రతనూ తమ వర్గ స్వభావాన్ని కాపాడుకోవాలని చెప్పడమూ, సంస్కరణవాదంతో, ప్రత్యేకించి వామపక్షంగా చెప్పుకునే సంస్కరణవాదంతో పోరాడాలని చెప్పడమూ, వివిధ దేశాలలోని విప్లవోద్యమాలను నిర్దిష్టంగా విశ్లేషించడమూ ముఖ్యమైనవి. వలస దేశాలలోని విప్లవాలలో రైతాంగం ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తుందనీ, వ్యవసాయకవిప్లవం ఆదేశాల విప్లవానికి యిరుసుగా వుంటుందనీ స్పష్టంగా ఈ కాంగ్రెస్ నొక్కిచెప్పింది. సి.పి.ఐ. యింకా నామమాత్రంగానే మిగిలిపోయిన (1928లో సి.ఐ. ఆరవ కాంగ్రెస్ జరిగింది) దృష్ట్యా ఆరవ కాంగ్రెస్ పార్టీ నిర్మాణంపై కేంద్రీకరించమని భారత కమ్యూనిస్టులకు గట్టిగా చెప్పింది.

ఈ కాంగ్రెస్‌కు భారత దేశం నుండి ప్రతినిధులుగా షౌకత్ ఉస్మానీ, సౌమ్యేంద్రనాథ్ టాగోర్ (సి.పి.ఐ., సి.ఇ.సి. సభ్యుడు, బెంగాల్ వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ కార్యదర్శి)

మహమ్మద్ షఫిక్ సిద్దికిలు ఓటు హక్కుతోనూ, క్లెమన్స్ దత్, మహమ్మద్ అలి సిపాసి, లుహానీలు ఓటుహక్కు లేకుండానూ హాజరయ్యారు, అయితే యీ ప్రతినిధులను సి.పి.ఐ. అధికారిక డెలిగేషన్‌గా పరిగణించలేం. సౌమ్యేంద్రనాథ్ టాగోర్ అరెస్టు నుండి తప్పించుకోవడం కోసమని మాస్కోకు చేరి, 1927 జూన్‌నుండి అక్కడే వున్నాడు. లుహానీ, సిపాసి, క్లెమెన్స్ దత్‌లు సి.పి.ఐ. విదేశీ బ్యూరో ప్రతినిధులు. ఇక షౌకత్ ఉస్మానీ, మహ్మద్ షఫిక్‌లు పార్టీ అనుమతి నిరాకరించినప్పటికీ కూడా కమ్యూనిస్ట్ ఎడ్యుకేషన్ కోసమని 1928 మొదట్లో మాస్కోకు వెళ్ళారు. యం.ఎన్.రాయ్ అనారోగ్యం వలన బెర్లిన్ నుండి కాంగ్రెస్‌కు రాలేదు. అయితే అప్పటికే సౌమ్యేంద్రనాథ్ టాగోర్ తదదితరులద్వారా సి.పి.ఐ.ని గైడ్ చేయడంలో రాయ్ వైఫల్యమూ, సి.పి.ఐ. నిర్మాణపు వాస్తవ పరిస్థితీ కొమింటర్న్‌కు తెలిసింది. అతడి "డీకాలనైజేషన్" సిద్ధాతం (అనుబంధం -I చూడండి) ఈ కాంగ్రెస్‌లో తీవ్ర విమర్శలకు గురయింది తార్కికంగా అది బ్రిటీషు పాలకులు భారత దేశానికి వారంతట వారే రాజకీయ స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తారన్న నిర్ధారణకు దారితీస్తుందనీ, ప్రమాదకరమైనదనీ కున్నిసన్ తీవ్రంగా విమర్శించాడు.

వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ ఏర్పాటు ఈ కాంగ్రెస్‌లో తీవ్ర విమర్శలకు గురైంది. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ కార్మికవర్గ, రైతాంగాలను కలగలుపుతున్న రెండు వర్గాల పార్టీ అని విమర్శించారు. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీల ఏర్పాటు మంచిదికాదనీ, కార్మికవర్గపార్టీ తన వర్గ స్వభావాన్ని కోల్పోతుందనీ హెచ్చరించారు. షౌకత్ ఉస్మానీ తదితరులు వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలను రద్దుచేయాలని కోరారు. ఒక్క సౌమ్యేంద్రనాథ్ టాగోర్ మాత్రం వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలని కొనసాగించాలని గట్టిగా వాదించాడు. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని సి.పి.ఐ.కి ప్రత్యామ్నాయ నిర్మాణంగా భావించి అనవసరంగా ఆందోళన చెందుతున్నారని అతడు వాదించాడు. కానీ, ఆనాటి సి.పి.ఐ. అంటే వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ తప్ప వేరుకాదనేది వాస్తవం. సి.పి.ఐ.కి వేరే నిర్మాణం లేదు సరికదా, ప్రాపగాండా కూడా వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ పేరుతోనే సాగుతోంది. పైగా సిపిఐ, భారత దేశంలోని విప్లవకర శక్తులన్నింటినీ ఐక్యంచేసి జాతీయ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించగల పార్టీ వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ మాత్రమేనని స్పష్టంగా పేర్కొందికూడా. సి.పి.జి.బి. కూడా వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని కొనసాగించాలని వాదించింది. అయితే, కాంగ్రెస్ వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీల నిర్మాణం సరికాదనే తీర్మానించింది.

వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని రద్దుచేయాలన్న కొమింటర్న్ నిర్ణయం సరైనది కాదనీ, అది సి.పి.ఐ.కి ప్రజావేదిక లేకుండా చేసిందనీ వాదన వుంది. ఆ వాదన సరైంది కాదు. ఇలా వాదించే వాళ్లు వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలను రద్దు చేయాలన్న నిర్ణయం ఏ పరిస్థితులలో తీసుకోవలసి వచ్చిందో విస్మరిస్తున్నారు లేదా ఆ పరిస్థితుల ప్రాబల్యాన్ని తక్కువగా అంచనా వేస్తున్నారు. కొమింటర్న్ స్వయంగా సంపూర్ణ స్వాతంత్ర్యం, భూస్వామ్య వ్యతిరేక కార్యక్రమంగలిగిన విశాల ప్రజాపార్టీని నిర్మించమని సి.పి.ఐ.కి సూచించింది(ఇ.సి.సి.ఐ. ఐదవ ప్లీనం). అయితే కొమింటర్న్ కమ్యూనిస్టు పార్టీని నిర్మించడానికి బదులుగా యిలా విశాల ప్రజాపార్టీని నిర్మించమని సూచించలేదు. జాతీయోద్యమంపై కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి యీ విశాల





## నాలుగవ అధ్యాయం

# ప్రజా పోరాటాల వెల్లువ: విప్లవ పథంలో ముందడుగు

1929 చివరి నుండి ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ తీవ్ర మాంద్య పరిస్థితిని ఎదుర్కొంది. స్టాలిన్ అంచనా పూర్తిగా సరయినదని రుజువయింది. ఈ గ్రేట్ డిప్రెషన్ ఆ తరువాత రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీవిధానం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుండగా సోవియట్ రష్యా ఎలాంటి సంక్షోభాన్ని ఎదుర్కోలేదు సరికదా వేగంగా అభివృద్ధి చెందసాగింది. ప్రపంచవ్యాప్తంగా కార్మికోద్యమాన్ని, కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఇది బాగా ఉత్తేజితం చేసింది. సోషలిస్టు భావాలు, కమ్యూనిజం వ్యాప్తిచెందడానికి దోహదం చేసింది.

భారత దేశంలో సంక్షోభ భారాన్ని రైతాంగం, కార్మికవర్గం ప్రధానంగా మోయవలసి వచ్చింది. ధరలు విపరీతంగా పడిపోవడంతో రైతాంగం దివాళా తీసింది. అప్పుల పాలయ్యింది. కౌలు, శిస్తుల తగ్గింపునూ రద్దునూ కోరుతూ పెద్దెత్తున రైతాంగ పోరాటాలు పెల్లుబికాయి. సంక్షోభ కారణంగా వ్యాపారం మందగించినా మొత్తంగా చూస్తే యీ కాలంలో భారత బడా బూర్జువావర్గం బలపడింది, దాని కార్యకలాపాలు విస్తరించాయి. ముఖ్యంగా వ్యవసాయ వుత్పత్తుల ధరలు బాగా పడిపోవడం దానికి బాగా వుపకరించింది. గ్రేట్ డిప్రెషన్ ప్రారంభం కాకముందే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానం కార్మికులపైన దాడికి దిగింది. రేషనలైజేషన్ పేరిట పని తీవ్రతను, పని దినాన్ని పెంచడం, లే-ఆఫ్‌లూ రిట్రెంచిమెంట్లూ పరిపాటి అయిపోయాయి. భారత దేశంలో 1927-28 సంవత్సరాలలో యీ సమస్యలపై పలు పెద్దపెద్ద కార్మిక పోరాటాలు బద్దలయ్యాయని గత అధ్యాయంలో చెప్పుకున్నాం.

ఈ వర్గ పోరాటాలూ, జాతీయ విప్లవకారుల కార్యకలాపాలూ, కమ్యూనిస్టు ఉద్యమమూ కలసి మరో జాతీయోద్యమ వెల్లువకు భూమికను సిద్ధం చేసాయి. 1929 (డిసెంబర్) లాహోర్ కాంగ్రెస్ సెషన్ సంపూర్ణ స్వరాజ్యం తీర్మానాన్ని ఆమోదించింది. నిజానికి 1927లోనే మద్రాసు సెషన్‌లో కాంగ్రెస్ ఈ తీర్మానం చేసిందిగానీ, ఆ సెషన్‌కు హాజరుకాని గాంధీ 1928లో అధినివేశ ప్రతిపత్తి డిమాండును తిరిగి ముందుకు తేవడం వలన మళ్ళీ ఈ తీర్మానం చేయవలసివచ్చింది. సంపూర్ణ స్వాతంత్ర్యం డిమాండుపట్ల గాంధీ యిప్పటికీ విముఖుడే. కానీ కాంగ్రెస్‌లో బలపడిన వామపక్షవాదుల వత్తిడికి తలొగ్గక తప్పలేదు. 1930 జనవరి 26న స్వాతంత్ర్యదినం పాటించబడింది. శాసనోల్లంఘనోద్యమం ప్రారంభం కావలసివుండగా గాంధీ వైశ్రాయికి 11పాయింట్ల అల్టిమేటం యిచ్చాడు. అందులో సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రస్తావనేలేదు; అధినివేశ ప్రతిపత్తిని మాత్రమే కోరాడు. ప్రభుత్వం ఖాతరు చేయకపోవడంతో, శాసనోల్లంఘనోద్యమాన్ని గాంధీ లాంఛనప్రాయంగా దండి ఉప్పుసత్యాగ్రహంతో ప్రారంభించాడు.

పార్టీ నిర్మాణం, వుద్యమం గురించిన వాస్తవ పరిస్థితులు తెలియరావడంతో సహజంగానే రాయ్ ప్రతిష్ట దెబ్బతింది. పెట్టీబూర్జువా అహంభావాన్ని బలంగా కలిగిన రాయ్ యీ పరిస్థితులను జీర్ణించుకోలేక పోయాడు. చివరికి జర్మన్ విప్లవానికి ద్రోహం చేసిన బ్రాండ్లర్, థాల్మీర్‌లతో చెలిమి సాగించి కొమింటర్న్ బహిష్కారానికి గురయ్యాడు.

## వివరణలు

1. **సైమన్ కమిషన్:** 1927 నవంబర్ 8న బ్రిటీష్ ప్రభుత్వం సైమన్ కమిషన్‌ని నియమించింది. రాజ్యాంగ సంస్కరణల గురించి విచారణ జరిపి నివేదిక సమర్పించడం కోసమని యీ కమిషన్‌ను నియమించారు. అప్పటికే కాంగ్రెస్‌లోపలా బయటా కూడా సంపూర్ణ స్వాతంత్ర్యం డిమాండ్ బలంగా ముందుకు వస్తున్నది. యుద్ధానంతర కాలంలో బలపడిన దళారీ బూర్జువావర్గం, గాంధీ తదితర కాంగ్రెస్ నాయకత్వం అధినివేశ ప్రతిపత్తిని కలిగిన స్వపరిపాలనను వాంఛించసాగారు. ఈ పరిస్థితులలో బ్రిటీషు ప్రభుత్వం యిలా 'సైమన్ కమిషన్'ను నియమించి చేతులు దులుపుకుంది. పైగా ఆ కమిషన్‌లో అంతా తెల్లవారే కావడం మరింత అవమానకరమైన విషయం. దీనితో జాతీయోద్యమంలోని అన్ని సెక్షన్లూ సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలని నిర్ణయించాయి.
2. పి.పి.హెచ్.,డాక్యుమెంట్స్ III C, పే.90-91.
3. అదే పుస్తకం, పే. 762.
4. ఉల్లేఖన ఓవర్‌స్ట్రీట్ అండ్ విండ్‌మిల్లర్, ద కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ బిట్వీన్ ఫిఫ్త్ అండ్ సిక్స్త్ కాంగ్రెసెస్ నుండి, కమ్యూనిజం ఇన్ ఇండియా, పే. 110.
5. పి.పి.హెచ్.,డాక్యుమెంట్స్ III C, పే.627.
6. సి.ఐ. డాక్యుమెంట్స్, సం. 2 నుండి ఉల్లేఖన, సేన్,ఘోష్, పే. 265.
7. పి.పి.హెచ్.,డాక్యుమెంట్స్ III C, పే. 628.
8. అదే పుస్తకం, పే.628.
9. అదే పుస్తకం, పే. 546-556.
10. ఉల్లేఖన, గైడ్ లైన్స్...... పే. 37-38.





ప్రజాపార్టీ సి.పి.ఐ. చేతిలో ఒక సాధనంగా వుపయోగపడగలదనేదే కొమింటర్న్ అవగాహన. అంటే బలమైన, పటిష్టమైన, రహస్య కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని ఒక విశాల, బహిరంగ ప్రజా వేదికగా కొమింటర్న్ యీ విశాల ప్రజా పార్టీని సూచించింది.

అయితే డబ్ల్యూ.పి.పి. సి.పి.ఐ. చేతిలోని సాధనంగా గాక తానే సర్వస్వంగా మారింది. అది తప్ప సి.పి.ఐ.కి వేరే స్వతంత్రమైన అస్థిత్వమే దాదాపుగా లేకుండాపోయింది. అదే ఆచరణలో సి.పి.ఐ.గా మారింది. విశాల ప్రజారాశులను సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ప్రజాస్వామిక కార్యక్రమంపై సమీకరించడానికి వుద్దేశించిన అనేక వర్గాల ఐక్యవేదిక (డబ్ల్యూ.పి.పి.) కార్మికవర్గ పార్టీ అనేదే లేనప్పుడు అది జాతీయోద్యంమంపై కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పగల సాధనంగానే వుండజాలదు.

సి.పి.ఐ. నాయకత్వంలో లీగలిజం, మితవాద అవకాశవాదం బలంగా వున్నాయి. ఈ బలహీనతలు నిర్మాణపరంగా స్వతంత్రమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం పట్ల ప్రత్యేకించి రహస్య పార్టీ నిర్మాణంపట్ల విముఖతగా వ్యక్తం కాసాగాయి. ఫలితంగా సి.పి.ఐ. నామమాత్రపు నిర్మాణంగానే మిగిలిపోయింది. సి.పి.ఐ. నాయకత్వం పరిమిత లక్ష్యంగలిగిన విశాల ప్రజావేదిక అయిన డబ్ల్యూ.పి.పి.నే కమ్యూనిస్టు పార్టీగా మార్చింది. సి.పి.ఐ. చేతిలో ఒక సాధనంగా వుండాల్సిన డబ్ల్యూ.పి.పి.ని సి.పి.ఐ.కే ప్రత్యామ్నాయంగా నిలిపింది. ఇలా భారత విప్లవపు తక్షణ అవసరంగా ముందుకు వచ్చిన బలమైన, పటిష్టమైన కార్మికవర్గ పార్టీ నిర్మాణానికి డబ్ల్యూ.పి.పి. ప్రతిబంధకంగా మారింది. ఆనాటి నిర్దిష్ట పరిస్థితులలో సి.పి.ఐ.కి ప్రత్యామ్నాయంగా నిలిచిన డబ్ల్యూ.పి.పి.ని రద్దు చేయనిదే కమ్యూనిస్టు పార్టీ తన సొంత నిర్మాణాన్ని ఏర్పరచుకునే అవకాశం లేదు. అందువల్ల డబ్ల్యూ.పి.పి.పై ఆరవ కాంగ్రెస్ అంచనా పూర్తిగా సరైనదే.

కొమింటర్న్ ఆరవ కాంగ్రెసు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక సంక్షోభమూ, విప్లవాల వెల్లువా రానున్నాయని అంచనా వేసింది. తదనుగుణంగా బలమైన విప్లవ పార్టీల నిర్మాణాన్ని ఆనాడు అది నొక్కి చెబుతున్నది. ఇక నిర్దిష్టంగా భారత దేశంలోని విప్లవోద్యమానికి స్వతంత్రమైన, పటిష్టమైన రహస్యమైన కార్మికవర్గ పార్టీ తక్షణావసరంగా ముందుకు వచ్చింది. అప్పటికే విప్లవపార్టీ నిర్మాణంలో చాలా ఆలస్యం జరిగింది. ఈ పరిస్తితులను దృష్టిలో వుంచుకొనే సి.పి.ఐ.కి ప్రత్యామ్నాయంగా మారిన వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని రద్దు చేయాలని తీర్మానించింది. (వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యామ్నాయంగా నిలిచినందువల్లనే కొమింటర్న్, కార్మికవర్గ పార్టీ రెండు వర్గాల పార్టీగా వుండజాలదని నిశితంగా విమర్శించింది) వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీనే గనుక పునరుద్ధరించి వుండినట్లయితే సి.పి.ఐ. నాయకత్వంలో బలంగా జీర్ణించుకుపోయి వుండిన అవకాశవాదం, లీగలిజాలు దానిని తిరిగి సి.పి.ఐ.కి ప్రత్యామ్నాయంగా మార్చి వుండి వుండేవనడంలో ఎలాంటి సందేహమూ అవసరం లేదు.

**రాయ్ బహిష్కరణ:** 1929లో జరిగిన సి.ఐ. పదవ ప్లీనం రాయ్‌ని కొమింటర్న్ నుండి బహిష్కరించింది. తొలిరోజుల్లో కొమింటర్న్ సి.పి.ఐ. నిర్మాణానికి ప్రధానంగా రాయ్‌పై

ఆధారపడింది. రాయ్ సంపాదకత్వంలో వెలువడిన వాన్‌గార్డ్, మాసెస్ ఆఫ్ ఇండియా పత్రికలు, ఇతర సాహిత్యం భారత దేశంలో కమ్యూనిస్టు వుద్యమ వ్యాప్తికి, కమ్యూనిస్టు గ్రూపులు ఐక్యం కావడానికి గణనీయంగా తోడ్పడ్డాయి. అయితే తన స్వీయాత్మక అంచనాలనుగాని, వ్యక్తివాద కెరియరిస్ట్ పని పద్ధతులనుగాని వదులుకోలేని రాయ్ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించే గురుతరమైన కర్తవ్యాన్ని నిర్వహించగల దక్షతగల నాయకుడు కాదని రుజువైంది. సి.పి.ఐ.ని తన స్వంతాస్థిలాగా భావించే రాయ్ కొమింటర్న్ ప్రతినిధిగా తన ప్రాబల్యం క్రమంగా క్షీణించిపోవడాన్ని జీర్ణింపజేసుకోలేకపోయాడు. తనలోని బలహీనతలను గుర్తించడం అతడివల్లకానిపని. అతడు బ్రాండ్లర్, థాల్మీర్ గ్రూపులతో కలిసాడు. [కొమింటర్న్ సభ్యులెవరూ ఆ గ్రూపుతో సంబంధాలు పెట్టుకోరాదనీ, వారి పత్రికల్లో రాయరాదనీ కొమింటర్న్ ఆదేశించింది] రాయ్ వారి పత్రికలకు రాయసాగాడు. ఈ క్రమశిక్షణారాహిత్యానికిగానూ సి.ఐ. రాయ్‌ని బహిష్కరించింది.

కాంగ్రెస్ జరిగిన తరువాత మూడు నెలలకు ఈకాంగ్రెస్ నిర్ణయాలు సిపిఐకి చేరాయి. (అధికారి ద్వారా) 1929 జనవరి మొదట్లో సి.పి.ఐ. సి.ఇ.సి. ఆరవ కాంగ్రెస్ థీసిస్‌ను చర్చించింది. ఆ థీసిస్ ఆధారంగా భారతదేశంలోని పరిస్థితుల కనుగుణంగా పనిచేయాలనీ, పార్టీ బహిరంగంగా పనిచేయగలదా లేదా అనే విషయాన్ని పరీక్షించాలనీ నిర్ణయించింది.

సి.పి.జి.బి. 1929లో కూడా వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని కొనసాగించమనే సలహాయిచ్చింది. కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ సి.పి.ఐ.పై బలవంతంగా రుద్దిన తీర్మానం వలన వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ రద్దయిందనీ, తద్వారా సి.పి.ఐ. ప్రజా పునాది కోల్పోయింది అనే విమర్శ ఎంత మాత్రం సరయినది కాదు. 1929 చివర్లో జరిగిన లాహోరు కాంగ్రెస్‌కు వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ పేరిట సి.పి.ఐ. మేనిఫెస్టో ప్రచురించింది. 1930లో కూడా బెంగాల్‌లో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ పేరుతోనే పనిచేసారు.1929లో వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ రెండవ కాన్ఫరెన్స్ కూడా జరిగింది. అయితే మొదటి కాన్ఫరెన్స్‌తో పోలిస్తే పూర్తిగా విఫలమైనట్టే చెప్పాలి. సిపిఐ, డబ్ల్యుపిపిల నాయకత్వం, ట్రేడ్ యూనియన్‌ల నాయకత్వం మొత్తం అరెస్టయి పోయింది. ఇది వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని సీరియస్‌గా దెబ్బతీసింది. 1930లో శాసనోల్లంఘనోద్యమం ప్రారంభం కావడంతో అంత వరకూ వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ చుట్టూ సమీకృతులైన జాతీయవాద పెటీబూర్జువా సెక్షన్ మళ్ళీ కాంగ్రెస్ నాయకత్వం క్రిందకు పోయింది. పైగా, ఆరవ కాంగ్రెస్ లైన్‌ను సరిగా అర్థం చేసుకోని సి.పి.ఐ. శాసనోల్లంఘనోద్యమంకు దూరంగా వుండిపోయింది. అంతేగాక ట్రేడ్ యూనియన్ ఉద్యమం సైతం దెబ్బతింది. ఈ కారణాలన్నింటి వలనా వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీలు ఆచరణలో అసలు అస్థిత్వంలో లేకుండాపోయాయి. తిరిగి వాటిని పునరుద్ధరించ ప్రయత్నించక పోవడానికి సిఐ పంథా కారణంకావచ్చు.

## సి.ఇ.సి. సమావేశం

1928చివర్లో, వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ తరువాత,





వెల్లువకు రంగాన్ని సిద్ధం చేసింది. డబ్ల్యూ.పి.పి. నాయకత్వాన కార్మికవర్గం యీ వుద్యమంలో చురుగ్గా పాల్గొంది.

ప్రజా పోరాటాల వెల్లువను అణచడానికి ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చింది. ప్రత్యేకించి కమ్యూనిస్టు పార్టీపైన, ట్రేడ్ యూనియన్లు, డబ్ల్యూ.పి.పి.ల పైన నిర్బంధకాండ సాగించింది.

కాన్పూర్ కాన్ఫరెన్స్ తరువాత రాయ్ తదితరులు సి.పి.ఐ. విదేశీ బ్యూరోగా పనిచేసారు. కొమింటర్న్ ప్రతినిధులుగా వచ్చిన స్ప్రాట్, బ్రాడ్లీలు సి.పి.జి.బి. యొక్క లీగలిస్ట్, మితవాద ధోరణులను సి.పి.ఐ.లో కూడా వ్యాపింపచేసారు.

ట్రేడ్ యూనియన్ రంగంలో పార్టీ గణనీయమైన ప్రగతిని సాధించినా భారత విప్లవంలో ప్రధాన శక్తిగా వుండే రైతాంగాన్ని సంఘటితపరచే కృషికి ప్రాధాన్యత లభించలేదు. పంజాబులో తప్ప మిగిలినచోట్ల డబ్ల్యూ.పి.పి. కార్మికవర్గ, పట్టణ పెటీబూర్జువా పార్టీగానే మిగిలింది. సి.పి.ఐ., ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలపైనే కేంద్రీకరించేటట్లు చేయడంలో స్ప్రాట్, బ్రాడ్లీల పాత్రకూడా గణనీయమైనదే.

డబ్ల్యూ.పి.పి. ద్వారా కాంగ్రెస్‌లోని వామపక్షాన్ని బలవత్తరం చేయాలని యీ దశలో పార్టీ భావించింది. అయితే చట్ట బద్ధతను ఎలాగైనా కాపాడుకోవాలని భావించే నాయకత్వం డబ్ల్యూ.పి.పి. నిర్మాణంతో సరిపుచ్చుకుని, రహస్యమైన పటిష్టమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.

కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ రానున్న ఆర్థిక సంక్షోభాన్ని, వెనుకబడిన దేశాలలో పెల్లుబుకుతున్న విప్లవ వెల్లువలను దృష్టిలో వుంచుకుని భారత దేశంలో బలమైన రహస్య పార్టీ నిర్మాణాన్ని నొక్కి చెప్పింది. సి.పి.ఐ.కి ప్రత్యామ్నాయంగా మారిన డబ్ల్యూ.పి.పి.ని రద్దు చేయమని సూచించింది.

భారత దేశం వంటి వలస దేశాలలో వలస పాలనకిందే పెట్టుబడిదారీ విధానం స్వతంత్రంగా అభివృద్ధి చెందుతున్నదనీ, అది రాజకీయ స్వాతంత్ర్యానికి దారితీస్తున్నదనీ చెప్పే రాయ్ "డీకాలనైజేషన్" సిద్ధాంతాన్ని ఆరవ కాంగ్రెస్ తిరస్కరించింది.

ఆరవ కాంగ్రెస్ స్వతంత్రమైన పటిష్టమైన రహస్యపార్టీని నిర్మించడానికి తక్షణమే పూనుకోమని చెప్పినప్పటికీ సి.పి.ఐ. నాయకత్వం బహిరంగంగా అఖిల భారత పార్టీ కాన్ఫరెన్స్ జరపాలని, పార్టీ బహిరంగంగా పని చేయడానికి వున్న అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించింది. అదే సమయంలో మరోవంక ప్రభుత్వం కమ్యూనిస్టు వుద్యమాన్ని మొగ్గలోనే తుంచేయాలని మీరట్ కుట్రకేసు బనాయించడానికి రంగం సిద్ధం చేసింది. ప్రభుత్వం తన దాడిని ప్రారంభించేసరికి పూర్తి లీగల్ పద్ధతుల్లో పనిచేస్తున్న పార్టీ మొత్తంగా తీవ్ర నష్టానికి గురయింది.

ఐదవ కాంగ్రెస్ తరువాత రాయ్ సి.పి.జి.బి.లు కలిసి సి.పి.ఐ.ని గైడ్ చేయసాగారు. సి.పి.జి.బి.తో, విదేశీ బ్యూరోలో రాయ్ కలిసి పని చేయలేకపోయాడు. పైగా భారత దేశంలో

నాటికి ఏ.ఐ.టి.యు.సి. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని డిమాండు చేసింది. మరోవంక నాయకత్వపు పరిమితులు దాటి మిలిటెంట్ ట్రేడ్ యూనియన్ పోరాటాలు పెల్లుబుకసాగాయి. ఈ పరిణామాలన్నీ ఏ.ఐ.టి.యు.సి. లోని మితవాద, సంస్కరణవాద నాయకులకూ, వామపక్ష కమ్యూనిస్టు విభాగానికీ మధ్య ఘర్షణకు దారితీసాయి.

1929 నవంబర్ 29-30 తేదీలలో నాగపూర్‌లో జరిగిన ఏ.ఐ.టి.యు.సి. మహాసభలో మితవాద సంస్కరణవాద నాయకత్వం ఏ.ఐ.టి.యు.సి.ని చీల్చింది. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం విస్తరించడాన్ని సహించలేక పోవడమనేదే చీలికకు ప్రధాన కారణం. అయితే అంతర్జాతీయ కార్మికోద్యమంతో అనుబంధం అనే సమస్య యీ సందర్భంగా ప్రధానంగా చర్చకు వచ్చింది. సంస్కరణవాద నాయకుడు ఎన్.ఎం. జోషి ఆమ్‌స్టర్‌డాంలోని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్‌కి ఏ.ఐ.టి.యు.సి.ని అనుబంధ సంస్థగా చేయాలని ప్రయత్నించి విఫలమయ్యాడు. కాగా, కమ్యూనిస్టులు మాస్కోలోని రెడ్ ఇంటర్నేషనల్ లేబర్ యూనియన్‌తో అనుబంధాన్ని వాంఛించారు.

1929 డిసెంబర్ 1న మితవాదులు సమావేశమై వి.వి.గిరి ఛైర్మన్‌గా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్‌ను ఏర్పాటుచేసారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, కమ్యూనిస్టు భావాలు కలిగినవారికీ, కమ్యూనిస్టు పద్ధతులలో పనిచేసే యూనియన్లకూ తమ సంస్థలో స్థానంలేని విధంగా నిబంధనావళిని రూపొందించాలని యీ సమావేశం తీర్మానించింది. అయితే, యీ చీలికను కేవలం ఏ.ఐ.టి.యు.సి.లోని అంతర్గత ఘర్షణల ఫలితంగా మాత్రమే చూడడం పొరబాటు. ఇటు బ్రిటీషు సామ్రాజ్యవాదులూ భారత బడా బూర్జువావర్గమూ, అటు సంస్కరణవాద ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ప్రత్యక్షంగానే మితవాద నాయకత్వాన్ని చీలికకు ప్రోత్సహించాయని మరచిపోరాదు. సామ్రాజ్యవాదులు దేశంలో విప్లవోద్యమంపైన యీ కాలంలో సాగించిన దాడిలో యీచీలికను కూడా భాగంగానే చూడాలి.

## సంక్షిప్త సారాంశం

1926-29 మధ్యకాలంలో కమ్యూనిస్టు ఉద్యమం విస్తరించింది. ట్రేడ్ యూనియన్ రంగంలో పార్టీ గణనీయమైన శక్తిగా ఆవిర్భవించింది. ఈ కాలంలో దేశవ్యాప్తంగా పెల్లుబికిన కార్మికవర్గ పోరాటాల్లో పార్టీ కార్మికవర్గంలో బలమైన స్థానాన్ని సంపాదించుకోగలిగింది. ట్రేడ్ యూనియన్ వుద్యమ నిర్మాణంలో తోడ్పడడానికి కొమింటర్న్ ప్రతినిధులను కూడా పంపింది. ఈ కాలంలోనే డబ్ల్యూ.పి.పి.లు కూడా ఏర్పడి ప్రజా పునాదిని విస్తరింప చేసుకోసాగాయి.

సంపూర్ణ స్వాతంత్ర్యం డిమాండ్ విస్తృతమైన ప్రజామోదాన్ని పొందింది యీ కాలంలోనే. దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రతినిధి కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అధినివేశ ప్రతిపత్తిని మాత్రమే కోరుకోసాగింది. సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటంతో మరో జాతీయోద్యమ



సమావేశమైన సిపిఐ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ రూపొందించిన వలసలు, అర్ధవలసలలోని విప్లవోద్యమం థీసిస్‌ను చర్చించింది. (ఆరవ కాంగ్రెస్ జరిగిన మూడు నెలలకు ఆ తీర్మానాలు సి.పి.ఐ.కి చేరాయి). ఆ థీసిస్ వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీల ఏర్పాటును వ్యతిరేకించింది. బూర్జువావర్గం విద్రోహకర పాత్రను ప్రత్యేకించి కాంగ్రెస్‌లోని వామపక్షాన్ని ఎండగట్టాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. అంటే సి.పి.ఐ. ముఖ్యమైన విధానపరమైన మార్పులకు సిద్ధం కావలసివుంది. సి.ఇ.సి. ఆ థీసిస్‌ను ప్రాతిపదికగా తీసుకుని యిక్కడి పరిస్థితులను బట్టి తన పంథాను రూపొందించు కోవాలని తీర్మానించింది. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీని రద్దు చేయలేదు సరికదా కమ్యూనిస్టుపార్టీని లీగల్‌గా నడపడానికున్న అవకాశాలను పరీక్షించి చూడాలని నిర్ణయించింది. బ్రిటీషు ప్రభుత్వం కమ్యూనిస్టుల పైనా కార్మికోద్యమం పైనా విరుచుకు పడడానికి, మీరట్ కుట్రకేసు బనాయించడానికి రంగాన్ని సిద్ధంచేస్తున్న కాలమది! సి.పి.ఐ. రెండవ అఖిల భారత కాన్ఫరెన్స్ (బహిరంగంగానే)కు చేద్దామనుకున్న ప్రయత్నాలు పూర్తిగాకముందే సామ్రాజ్యవాద ప్రభుత్వం 1929 మార్చిలో కమ్యూనిస్టుపార్టీ పైనా, వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీల పైనా, మిలిటెంట్ ట్రేడ్ యూనియన్ నాయకులపైనా విరుచుకు పడింది.

## మీరట్ కుట్రకేసు

మొత్తంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను పునాదుల నుండీ కుదిపివేసిన ప్రపంచ వ్యాప్త ఆర్థిక మాంద్యం 1929లో బద్దలయింది. ఇది అనివార్యంగా దేశంలోని కార్మికవర్గం, తదితర పీడిత ప్రజల వర్గపోరాటాలనూ, మొత్తంగా జాతీయోద్యమాన్నీ తీవ్రంగా ప్రభావితం చేసింది. రానున్న విప్లవ వెల్లువకు నాయకత్వం వహించడం కోసం సిద్ధం కావడానికి కొమింటర్న్ 6వ కాంగ్రెస్ ప్రయత్నించింది. బ్రిటీషు ప్రభుత్వం భారత దేశంలో ఈ వెల్లువను నిర్బంధ చట్టాలతో, ప్రజాపోరాటాలపైన దమనకాండతో ఎదుర్కోవాలని తలచింది. అన్నిటికన్నా ముఖ్యంగా ఈ వెల్లువలో కార్మికవర్గ పార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీ జాతీయోద్యమానికి నాయకునిగా అవతరించే అవకాశాలను నిర్మూలించడం కోసం అది ముందుగానే సిధ్దపడింది. 1929 మార్చిలో దేశవ్యాప్తంగా వున్న సి.పి.ఐ., వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ, ట్రేడ్ యూనియన్‌లలో ముఖ్యమైన నాయకులను 31మందిని అరెస్టు చేసింది. ప్రజా పునాది కలిగిన పార్టీగా మారడానికి ప్రయత్నిస్తున్న సమయంలో జరిగిన ఈ దాడి కమ్యూనిస్టు పార్టీనీ, కార్మికోద్యమాన్నీ తీవ్రంగా దెబ్బతీసింది.

1929 మార్చి 29న అరెస్టులు ప్రారంభమయ్యాయి. సి.పి.ఐ. పూర్తిగా లీగల్‌గా పనిచేస్తున్న పార్టీ. నాయకత్వానికి రహస్య పార్టీ నిర్మాణాన్ని చేపట్టే వుద్దేశమే లేదు (భారత దేశంలో గాంధీయిజం సృష్టించిన పరిస్థితులలో రహస్యంగా పార్టీని నిర్మించడం, పనిచేయడం అసాధ్యమని డాంగే అభిప్రాయం). దేశంలో వున్న మొత్తం కమ్యూనిస్టు నాయకులందరు అరెస్టయ్యారు. కమ్యూనిస్టు నాయకత్వంలోని గిర్ని కాంగార్ యూనియన్, జి.ఐ.పి., రైల్వే మెన్స్ అసోషియేషన్

వంటి మిలిటెంట్ ట్రేడ్‌యూనియన్ల నాయకులూ, కమ్యూనిస్టులుకాని ఏ.ఐ.టి.యు.సీ నాయకులూ కూడా కొందరు అరెస్టయ్యారు.

మొత్తం 31 మందిని అరెస్టుచేసి మీరట్ కుట్రకేసును బనాయించారు. ఈ కేసు విచారణ నాలుగు సంవత్సరాలపాటు సాగింది. అంటే 1933 జనవరి 16 వరకూ విచారణ సాగింది. 28 మందికి జీవిత ఖైదు నుండి మూడేళ్ళ వరకు కఠిన కారాగారవాస శిక్షలు విధించారు. ఇద్దరు విచారణ జరుగుతుండగానే మరణించారు. (జి.ఆర్. తెంగడి, కెసి ఘోష్) ఇద్దరిని వదిలేసారు.

ఈ శిక్షలను తరువాత హైకోర్టు కొంతవరకు తగ్గించింది.

నాలుగేళ్ళపాటు సుదీర్ఘంగా జరిగిన యీ విచారణను కమ్యూనిస్టుపార్టీ తన రాజకీయ ప్రచార వేదికగా మలచుకోగలిగింది. 18 మంది కమ్యూనిస్టులు, సానుభూతిపరులు చేసిన ప్రకటన సి.పి.ఐ. రూపొందించిన మొదటి సమగ్ర డాక్యుమెంటుగా చెప్పుకోవచ్చును. ఈ విచారణ కమ్యూనిస్టుల రాజకీయ పంథా విస్తృతంగా ప్రచారం కావడానికి తోడ్పడింది.

## *మీరట్ స్టేట్‌మెంట్‌లోని ముఖ్యాంశాలు*

1. *"మేం అరెస్టు అయ్యేనాటికి మా పార్టీ, సి.పి.ఐ. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌కు అనుబంధ సంస్థగా లేదు."*

2. *"భారతదేశం లాంటి వలస దేశంలో, కార్మికవర్గ విప్లవానికి ముందు వచ్చే విప్లవానికి బూర్జువా ప్రజాస్వామిక విప్లవ స్వభావం ఉంటుందని ...... మేం ...... విశ్వసిస్తున్నాము. ఈ విప్లవం బ్రిటీష్ సామ్రాజ్యవాదం నుండి భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం సాధిస్తుంది, అన్ని రకాల భూస్వామ్య, భూస్వామ్యపూర్వ సామాజిక నిర్మాణ రూపాలన్నింటినీ పూర్తిగా నిర్మూలిస్తుంది, స్వతంత్ర ప్రజాస్వామిక రిపబ్లిక్ ఏర్పాటుకు దారితీస్తుంది."*

3. *"బూర్జువాజీ కొంతకాలం వరకు సామ్రాజ్యవాదమూ దాని మిత్రులయిన యువరాజులు భూస్వాములు విధేయులైన ఉన్నత వర్గాల విప్లవ ప్రతీఘాతుక కూటమికీ, కార్మికుల కర్షకుల పట్టణ పేద మధ్యతరగతి విప్లవ యువజనుల కూటమికీ మధ్య ఊగిసలాడే శక్తికి ప్రాతినిధ్యం వహిస్తుంది. అది (బూర్జువాజీ) కొంతకాలం రెండు పెద్ద శిబిరాలయిన విప్లవ శిబిరం, విప్లవ ప్రతీఘాతుక శిబిరాల మధ్య ఊగిసలాడుతుంది. విప్లవోద్యమం పెరగడానికి ప్రత్యేకించి ప్రాథమిక దశలలో కొంతవరకు తోడ్పడినా ఆ తర్వాత అది విప్లవోద్యమ అభివృద్ధిని మరీమరీ ఎక్కువగా అడ్డుకుంటుంది, సమస్యను గందరగోళపరిచి ప్రక్కదారి పట్టిస్తుంది. చివరకు విప్లవం బలం పుంజుకుంటున్న సమయంలో అది మరీమరీ ఎక్కువగా విప్లవ ప్రతీఘాతుక శక్తుల పక్షాన ఖచ్చితంగా నిలుస్తుంది."*

4. *"భారత కమ్యూనిస్టుల మౌలిక కర్తవ్యం ఆరవ కొమింటర్న్ కాంగ్రెస్ కలోనియల్ థీసిస్‌లో చెప్పినట్లుగా దేశాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి విముక్తి చేయడానికి పోరాడడం,*





*భూస్వామ్య అవశేషాలన్నింటినీ నిర్మూలించడం, వ్యవసాయక విప్లవం చేయడం, సోవియట్ రిపబ్లిక్‌ల రూపంలో కార్మికుల, కర్షకుల నియంతృత్వాన్ని నెలకొల్పడంగా ఉంటుంది."*

5. *"భారతదేశ కార్మికుల, కర్షకుల రిపబ్లిక్ సోషలిస్టు రిపబ్లిక్ కాబోదు. కానీ దాని పాలసీ మాత్రం అది సాధ్యమైనంత త్వరలో సోషలిస్టు దేశం కావడానికి వీలుగా పారిశ్రామిక రంగాన్ని పెట్టుబడిదారీయేతర పునాదిపై అభివృద్ధి చేసేదిగా ఉంటుంది."*

6. *"భారతదేశంలో సోవియట్లను ఏర్పరచడం తక్షణ కర్తవ్యం కాదు. విప్లవ పోరాటం ఇంకా ఆ స్థాయికి అభివృద్ధి కాలేదు. కానీ కార్మికవర్గం తన మిత్రులకు బూర్జువా ప్రజాస్వామ్యంలోని మోసాన్నీ, బూర్జువాల బూటకపు విప్లవ పోరాట పద్ధతులనూ వెల్లడిచేసి చూపడమూ, వారు తమ స్వంత ప్రజాసంఘాలను పోరాట, అధికార అంగాలుగా మార్చుకోవాల్సిన అవసరాన్ని వాళ్ళకు స్పష్టం చేయడమూ దాని బాధ్యత. లెనిన్ చెప్పినట్లుగా రాజ్యాంగ నిర్ణాయక సభ అనేది బూర్జువా రిపబ్లిక్‌లో అత్యున్నత ప్రజాస్వామిక రూపం. కాని భారతదేశం ఈ దశను చూడదు. భారత విప్లవం తిన్నగా ఇంకా ఉన్నత ప్రజాస్వామిక రూపమైన కార్మికుల, కర్షకుల సోవియట్లలోకి వెళుతుంది."*[10]

అయితే, శైశవ ప్రాయంలోనే వున్న సి.పి.ఐ. నాయకత్వమంతా యిలా జైలుపాలు కావడం, అప్పుడే ప్రజా పునాదిని సంపాదించుకుంటున్న కమ్యూనిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. కొమింటర్న్ చెబుతున్నవిధంగా కమ్యూనిస్టు నిర్మాణ సూత్రాల కనుగుణంగా కేంద్రీకృతమైన పార్టీ ఏర్పాటుకు కృషి చేయకపోవడం ఫలితంగా, ఈ మీరట్ అరెస్టులతో పార్టీ ఎక్కడికక్కడ చిన్న చిన్న గ్రూపులుగా చిన్నాభిన్నమై పోయింది. రాజకీయ, నిర్మాణపరమైన ఐక్యత లోపించడంతో పార్టీలో ఎక్కడికక్కడ ముఠాతత్వమూ, గ్రూపుతత్వమూ పెరిగిపోయాయి. జైలులోని అగ్ర నాయకత్వమే ముఠాలుగా చీలిపోయి కీచులాడుకోసాగింది. (డాంగేను, స్ప్రాట్‌ను పార్టీ నుండి బహిష్కరించారు కూడా) జైలు బయటి పార్టీ రెండుగా చీలిపోయింది. వర్కర్స్ అండ్ పెజంట్స్ పార్టీ నామమాత్రంగా మిగిలింది. కార్మికోద్యమంలో సి.పి.ఐ. నాయకత్వం అనుసరించిన ఒంటెద్దు పోకడలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. 1930-34 మధ్య కాలంలోని జాతీయోద్యమ వెల్లువ నుండి కమ్యూనిస్టు పార్టీ ఏకాకి అయిపోయింది. ఈ మీరట్ కుట్రకేసు, "శాసనోల్లంఘనోద్యమం" కమ్యూనిస్టుల ప్రభావంలోకి పోయి ప్రమాదకరంగా మారకుండా నివారించిందని బ్రిటీషు ప్రభుత్వం సంతృప్తిని వెలిబుచ్చింది.

## *ఏ.ఐ.టి.యు.సి.లో మొదటి చీలిక*

ఏ.ఐ.టి.యు.సి. ఏర్పడిన నాటినుండీ మితవాద, సంస్కరణవాద నాయకత్వం చేతుల్లోనే వుండేదని చెప్పుకున్నాం. 1927-29 కాలంలో ఏ.ఐ.టి.యు.సి.లో కమ్యూనిసులు, వామపక్షవాదులు బలం సంపాదించగలిగారు. ఫలితంగా కార్మికవర్గం మొత్తంగా సోషలిస్టు, కమ్యూనిస్టు భావాలవేపు ఆకర్షితులు కాసాగారు. మరీ ముఖ్యంగా కార్మికవర్గం రాజకీయ పోరాటాల్లో చురుగ్గా పాల్గొసాగింది. సంస్కరణవాద నాయకులు కార్మికవర్గ రాజకీయాల్లో పాల్గొవడం పట్ల విముఖులు. 1929

పార్టీ నాయకత్వంలో తరువాతి కాలంలో ఏర్పడిన బలమైన రైతాంగ వుద్యమ నిర్మాణానికిపునాదులు యీ దశలోనే వేయడం జరిగింది.

1936లో దత్-బ్రాడ్లీ థీసిస్ వచ్చేనాటికల్లా సి.పి.ఐ. తన పాత వర్గసంకర, లీగలిస్ట్ విధానాలను, సెక్టేరియన్ తప్పులను దిద్దుకుని ప్రజా పునాదిని విస్తరింపజేసుకుంటూ బలమైన రహస్య విప్లవ పార్టీని నిర్మించే దిశగా తొలి అడుగులు వేయడం ప్రారంభించింది.

## వివరణలు

1. **"నిర్మాణాత్మక కార్యకలాపాలు":** జాతీయ పాఠశాలలు, ఖాదీ కుటీర పరిశ్రమలను పెంపొందింపజేయుట, మద్యపాన వ్యతిరేక ప్రచారం, హరిజనోద్ధరణ వగైరా... గ్రామనిర్మాణ కార్యకలాపాలు. సహాయనిరాకరణోద్యమాన్ని తరువాత శాసనోల్లంఘనోద్యమాన్ని విరమించిన తరువాత గాంధీ తన అనుచరులతో యీ "నిర్మాణాత్మక కార్యకలాపాలు"చేపట్టాడు. 1930ల మొదటికల్లా దళిత, దిగువ కులాలలో మిలిటెంటు పోరాట ధోరణులు తలెత్తాయి. పెంపొందుతున్న దళిత, దిగువకులాల పోరాటాలను, పోరాట చైతన్యాన్ని హిందూ వర్ణాశ్రమ ధర్మచట్రానికి పరిమితమై వుండేట్టు చేయడానికి, ఆర్థిక సమస్య(భూమి సమస్య) జోలికిపోని శుద్ధ సాంఘిక సంస్కరణ వుద్యమాలుగా వాటిని కుదింపజేయడానికీ గాంధీ తన "హరిజనోద్ధరణ" ద్వారా ప్రయత్నించాడు.
2. వి.బి.కార్నిక్. కమ్యూనిస్టు పార్టీ డాక్యుమెంట్స్ 1930-1956, పే. 2-20.
3. అదే పుస్తకం.
4. అదే పుస్తకం.
5. అదే పుస్తకం, పే. 4.
6. అదే పుస్తకం.
7. అదే పుస్తకం, పే. 8.
8. ఉల్లేఖన, సేన్,ఘోష్ పే. 133.
9. అదే పుస్తకం, పే. 6.
10. **పరయాలు:** తమిళనాడులో బానిసలుగా వున్న దళిత కులాన్ని పరయా అనేవారు. ఇప్పటికీ ఆ కులం వుంది.
11. అదే పుస్తకం, పే. 14.
12. అదే పుస్తకం, పే. 20.
13. అదే పుస్తకం,
14. అదే పుస్తకం, పే. 190-91
15. అదే పుస్తకం, పే. 552-53.
16. అదే పుస్తకం, పే. 553-54.
17. అదే పుస్తకం, పే. 554.





మారిపోయింది. ఒక ఐక్యపార్టీగా సి.పి.ఐ. లేకుండా పోయింది, 1933 వరకూ కేంద్రకమిటీ అనేదే లేదు.

అనుభవంలేని బయటి పార్టీ నాయకత్వం వామపక్ష ఒంటెత్తు పెడధోరణికి గురయింది. ఒంటెత్తు పోకడలు చేపట్టింది. భారత కమ్యూనిస్టులు కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ పంథాను పూర్తిఒంటెద్దు పద్ధతుల్లో అమలుచేసారు. బొంబాయి కమ్యూనిస్టు గ్రూపు జి.కె.యు., జి.ఐ.పి. (గ్రేట్ ఇండియన్ పెనిన్సులార్ రైల్వేమెన్స్ యూనియన్) వంటి పెద్ద ట్రేడ్ యూనియన్‌లకు నాయకత్వం వహిస్తుండేది. కమ్యూనిస్టేతరులు వ్యతిరేకిస్తున్నా లెక్కచేయక అది టెక్స్‌టైల్ మిల్లు కార్మికుల సాధారణ సమ్మెకు పిలుపునిచ్చింది (రేషనలైజేషన్, పనితీవ్రత పెంపు, వేతనాలకోత, రిట్రెంచ్‌మెంట్స్ సమస్యలపై). ఈ సమ్మె విఫలమైంది. కమ్యూనిస్టులు నడిపిన యితర సమ్మెలు కూడా విఫలమయ్యాయి. ఈ యూనియన్లు రాయిస్టులు తదితరుల చేతుల్లోకి పోయాయి.

1930 మధ్యలో రాయ్ ఇండియాకు తిరిగి వచ్చాడు. భారత కమ్యూనిస్టు వుద్యమంపై నాయకత్వంకోసం ప్రయత్నించాడు. విచ్ఛిన్న కార్యకలాపాలు చేపట్టాడు. మీరట్ అరెస్టుల తరువాత ఏర్పడిన పరిస్థితిని ఆధారం చేసుకుని ప్రధానంగా ట్రేడ్ యూనియన్ రంగంలో రాయ్ అనుచరులు ఈ విచ్ఛిన్న కార్యకలాపాలు సాగించారు. ఫలితంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని ట్రేడ్ యూనియన్ ఉద్యమం క్రమంగా రాయిస్టుల చేతుల్లోకి పోసాగింది. రాయ్, ఒకప్పటి తన వామపక్ష ఒంటెత్తు వైఖరి నుండి యిప్పుడు పచ్చి మితవాద వైఖరికి దిగజారిపోయాడు. కాంగ్రెస్‌తో పూర్తి ఐక్యతను ప్రబోధించసాగాడు. ఆ తరువాతి కాలంలో కాంగ్రెస్‌లో మరే యితర పార్టీలూ వుండనే వుండరాదనేంతవరకూ కూడా వెళ్ళాడు.

బొంబాయి పార్టీ దేశ్‌పాండే, రణదివెల గ్రూపులుగా చీలిపోయింది. 1931లో రణదివె తన సొంత పార్టీని (బోల్షివిక్కు పార్టీ) ఏర్పాటు చేసుకుని, కొమింటర్న్ గుర్తింపును కోరాడు. బెంగాల్‌లో యింకా డబ్ల్యు.పి.పి. పేరిట పనిచేస్తున్న సి.పి.ఐ. కూడా గ్రూపులుగా చీలిపోయింది. కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ థీసిస్ జాతీయోద్యమంలో పనిచేయవద్దనిగానీ, కాంగ్రెస్‌తో ఐక్యసంఘటన వద్దనిగానీ చెప్పలేదు. కమ్యూనిస్టు పార్టీ తన స్వతంత్రమైన అస్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్నీ కాపాడుకోవాలనీ, జాతీయ బూర్జువావర్గం ప్రతీఘాతుక పాత్ర నిర్వహిస్తూన్నదనీ, ప్రత్యేకించి కాంగ్రెస్‌లోని కుహనా వామపక్షపు నయవంచనను ఎండగట్టాలనీ చెప్పింది. సి.పి.ఐ. నాయకత్వం దీన్ని పూర్తి సెక్టేరియన్ పద్ధతుల్లో అర్థం చేసుకున్నది. గొప్ప ప్రజా వెల్లువగా సాగుతున్న శాసనోల్లంఘనోద్యమానికి దూరంగా వుండిపోయారు. అయితే ఈ వైఖరిని అంగీకరించని కొందరు పార్టీ కార్యకర్తలూ, సానుభూతిపరులూ, ప్రజాసంఘాల కార్యకర్తలూ వివిధ స్థాయిలలో ఈ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇదే కాలంలో సి.పి.ఐ. నాయకత్వంలోని ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఏ.ఐ.టి.యు.సి. నుండి చీలిపోయి ఆర్.టి.యు.సి. (రెడ్ ట్రేడ్ యూనియన్ కమిటీ)గా ఏర్పడింది. దేశాన్ని బ్రహ్మాండమైన ప్రజాపోరాటాల వెల్లువ ముంచెత్తుతుండగా పార్టీ నాయకత్వం ముఠా కొట్లాటలలో కీచులాటలలో మునిగిపోయింది. బయటి ముఠా కొట్లాటలకు జైల్లోని నాయకుల ముఠాలు ఆజ్యం పోస్తుండేవి.

## డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం ఆఫ్ యాక్షన్ ఆఫ్ సి.పి.ఐ.

భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం చిన్నాభిన్నమై నామమాత్రంగా వున్న ఆనాటి పరిస్థితులలో 1930 డిసెంబర్ 'ఇంప్రికార్'లో "డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం ఆఫ్ యాక్షన్ ఆఫ్ సి.పి.ఐ." అనే డాక్యుమెంటు సి.పి.ఐ. పేరిటవెలువడింది. ఆరవ కాంగ్రెస్ లైన్‌పై ఆధారపడి రూపొందించిన యీ డాక్యుమెంటు భారత విప్లవాన్ని మొదటిసారిగా సమగ్రంగా పరిశీలించింది. అన్ని వర్గాలనూ, అన్ని సామాజిక అంతస్థులనూ దృష్టిలో వుంచుకుని రూపొందించిన సమగ్ర కార్యక్రమమిది. కొమింటర్న్ ఏడవ కాంగ్రెస్ వరకూ యీ కార్యక్రమమే సి.పి.ఐ.కి సంబంధించిన కొమింటర్న్ వైఖరిగా వుండేది. సి.పి.ఐ. పేరిట వెలువడినా అది కొమింటర్న్ రూపొందించినదే.

## డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం ఆఫ్ యాక్షన్ ఆఫ్ సి.పి.ఐ. ముఖ్యాంశాలు

1. విప్లవదశను ఇది సరిగ్గా అంచనా వేసింది. జాతీయ విమోచన ఉద్యమానికి పునాది వ్యవసాయక విప్లవమేనని స్పష్టంగా చెప్పింది.

*"భారత ప్రజల బానిసత్వాన్ని నిర్మూలించడానికీ, పీడిత కార్మికులనూ రైతాంగాన్నీ పేదరికాన్నుండి విముక్తి చేయడానికీ, దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడానికీ వ్యవసాయిక విప్లవ పతాకను లేవనెత్తడం తప్పనిసరి,.... బ్రిటీషు సామ్రాజ్యవాదానికీ, భూస్వామ్యానికీ వ్యతిరేకమైన వ్యవసాయిక విప్లవమే భారత దేశ విముక్తికి పునాదిగా వుండాలి."*[2]

2. కాంగ్రెస్‌కు నాయకత్వ శక్తిగావున్న (దళారీ) బూర్జువా వర్గపు సామ్రాజ్యవాద అనుకూల స్వభావాన్ని, భూస్వామ్యంతో దానికున్న అనుబంధాన్ని సరిగానే అంచనా వేసింది. కానీ బూర్జువావర్గాన్ని ఒకే మొత్తంగా చూసింది. భారత విప్లవం సార్వత్రిక తిరుగుబాటు రూపంలో జరుగుతుందన్న అంచనా కొనసాగింది.

*"భూస్వామ్య వ్యవస్థతోనూ, వడ్డీ వ్యాపారంతోనూ ముడిపడి వుండడంతోపాటు, శ్రామిక ప్రజారాశుల విప్లవ తిరుగుబాటు గురించి తీవ్రంగా భయపడిన పెట్టుబడిదారీవర్గం చాలా కాలం క్రితమే దేశ స్వాతంత్ర ఉద్యమానికీ, వ్యవసాయిక సమస్యను మౌలికంగా పరిష్కరించడానికీ ద్రోహం చేసింది."*[3]

3. కాంగ్రెస్ పట్ల, ప్రత్యేకించి కాంగ్రెస్‌లోని "వామపక్ష" నాయకులపట్ల భ్రమలను తొలగించడంకోసం రాజీలేని పోరాటాన్ని సాగించవలసిన ఆవశ్యకతను సరిగానే నొక్కిచెప్పింది. "వామపక్షం" నయవంచనను బట్టబయలు చేయాలని చెప్పింది.

*"భారత విప్లవ విజయానికి ప్రధానమైన ముప్పు అత్యధిక ప్రజానీకం ఇప్పటికీ జాతీయ కాంగ్రెసు పట్ల కలిగివున్న భ్రమలవల్లే వుంది. అది మన దేశ శ్రమజీవుల మౌలిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే పెట్టుబడిదారుల వర్గ సంస్థ ప్రతినిధియని వారు గుర్తించలేదు."*[4]

*"గాంధీయొక్క పదకొండు అంశాలు....ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ యింకా తదితర సంస్థల*





ఈ పరిస్థితులలో దేశ వ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వెల్లువ ప్రారంభమైంది. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ లోపల బయట వత్తిడి పెరిగింది. దళారీ బూర్జువా వర్గం సైతం అధినివేశ ప్రతిపత్తిని బలంగా కోరసాగింది. కాంగ్రెస్ నాయకత్వాన శాసనోల్లంఘనోద్యమం ప్రారంభమైంది. మరోవంక జాతీయ విప్లవకారులు వీరోచిత పోరాటాలు యీ దశలో తారస్థాయికి చేరాయి. కార్మికవర్గం, రైతాంగం యాదృచ్ఛికంగానే మిలిటెంట్ పోరాటాలు చేయసాగారు. శాసనోల్లంఘనోద్యమం గాంధేయవాద పరిమితులను దాటి విస్తరించసాగింది. దీనితో ఎలాంటి హామీలు లేకుండానే గాంధీ అవమానకరమైన ఇర్విన్ ఒప్పందం చేసుకుని పోరాటాన్ని విరమించాడు.

1930 ప్రారంభం నుండి పార్టీ పునర్వ్యవస్థీకరణ, పునర్నిర్మాణ ప్రయత్నాలు ప్రారంభమైనాయి. ఆ పరిస్థితిలో వెలువడిన "డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం" పార్టీని సరైన విప్లవ పంథాలోకి తేవడానికి ప్రయత్నించింది. కాంగ్రెస్ నాయకత్వపు సామ్రాజ్యవాద అనుకూల భూస్వామ్య అనుకూల ప్రతీఘాతుక స్వభావాన్ని సరిగా గుర్తించింది. విప్లవ దశను స్పష్టంగా అంచనా వేసింది. కాంగ్రెస్‌లోని కుహనా వామపక్ష నాయకులపై రాజీలేని పోరాటం చేయవలసిన ఆవశ్యకతను గుర్తించింది. అది మొట్టమొదటిసారిగా వ్యవసాయక విప్లవ ప్రాధాన్యతను గుర్తించింది. ఈ డాక్యుమెంట్ సి.పి.ఐ.కి సమగ్రమైన విప్లవ కార్యక్రమాన్ని అందించేందుకు ప్రయత్నించింది. డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం వెలుగులో తప్పులను దిద్దుకుని పార్టీని పునర్నిర్మించే ప్రయత్నాలు ప్రారంభమైనాయి. బలమైన రహస్య పార్టీని నిర్మించవలసిన అవసరం సైతం గుర్తించబడింది.

అయితే సి.పి.ఐ. నాయకత్వం జాతీయ వుద్యమంపట్ల యీ కాలంలో అతివాద ఒంటెత్తు వైఖరి చేపట్టి దానికి దూరంగా వుండి పోయింది. డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాంలోని ఎత్తుగడలను సక్రమంగా అర్ధం చేసుకుని అన్వయించలేకపోవడమే యీ ఒంటెత్తు పోకడకు ప్రధాన కారణం. బూర్జువా వర్గం సామ్రాజ్యవాదంతో కుమ్మక్కు అయిందన్న వాస్తవాన్ని అది సరిగ్గానే గుర్తించింది. కానీ ఆరవ కాంగ్రెస్ రాజీవాద, సంస్కరణవాద బూర్జువాజీతో ఐక్యసంఘటనను నిరాకరించలేదని విస్మరించింది. శాసనోల్లంఘనోద్యమానికి దూరంగా వుండిపోయింది. ఈ అతివాద ఒంటెత్తు వైఖరితో సంస్కరణవాదుల వుచ్చులో పడి ఆర్.టి.యు.సి.ని ఏర్పాటు చేసింది.

ఈ కాలంలోనే వెలువడిన మూడు పార్టీల లేఖ, సి.పి.సి. లేఖ పార్టీ అనుసరిస్తుండిన అతివాద, సెక్టేరియన్ పద్ధతులను ఎత్తిచూపి సరిదిద్దడానికి తోడ్పడ్డాయి. పార్టీ మొట్టమొదటిసారిగా తాను కొమింటర్న్ భారతీయ విభాగంగా ప్రకటించింది. కొమింటర్న్ కూడా యీ కాలంలోనే అధికారికంగా సి.పి.ఐ.కి అనుబంధాన్ని యిచ్చింది.

1929 వరకు పార్టీలో బలంగా వుండిన వామపక్ష జాతీయవాద ధోరణి, లీగలిజం వంటి పెడధోరణుల పట్ల విమర్శనాత్మక వైఖరిని చేపట్టి తప్పులను సరిదిద్దుకుని జాతీయోద్యమంలో కార్మికవర్గ దృక్పథంతో పాల్గొనడం కోసం పార్టీ కృషి ప్రారంభించింది. సి.యస్.పి.లో చేరి పని చేయసాగింది. ట్రేడ్ యూనియన్ వుద్యమంలో ఐక్యత కోసం కృషి చేసింది. రైతాంగంలో వుద్యమ నిర్మాణానికి పూనుకుంది. బీహార్, ఆంధ్ర, కేరళ తదితర ప్రాంతాలలో కమ్యూనిస్టు

మిల్లులలో పలు సమ్మెలు జరిగాయి. బెంగాల్ జూట్‌మిల్లు కార్మికులు 25 వేల మంది పనులు కోల్పోయారు. 1939లో అస్సాంలోని దిగ్‌బాయ్ నూనె కార్మికులు సమ్మె చేశారు. దిగ్బాయ్ సమ్మెపై కాంగ్రెస్ మంత్రివర్గం పాశవిక నిర్బంధం ప్రయోగించింది.

కమ్యూనిస్టులు ఈ సమ్మెల వెల్లువకు ఐక్యనాయకత్వం కోసం కృషి చేశారు. ట్రేడ్ యూనియన్ పునాదిని విస్తరింపచేసుకోవడానికి కృషి చేశారు. దుర్మార్గమైన కార్మిక వ్యతిరేక ఆర్డినెన్స్‌లకూ, బిల్లులకూ వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణకోసం కృషి చేశారు. 1938 నాగపూర్ ఎఐటియుసి సెషన్‌లో ఎన్.ఎఫ్.టి.యు. తిరిగి ఎ.ఐ.టి.యు.సి.లో చేరింది. అయితే ఈ ఐక్యత కోసం ఎన్.ఎఫ్.టి.యు. మితవాదులకు నాయకత్వాన్ని అప్పగించడమే కాదు, అంతర్జాతీయ సంస్థలతో అనుబంధం ఉండరాదు, రాజకీయ సమస్యలు, సమ్మెల విషయంలో నాలుగింట మూడు వంతులు మెజారిటీ ఉండాలి వంటి దాని షరతులకు అంగీకరించారు. ఎన్.ఎఫ్.టి.యు.తో సాధించిన సూత్ర బద్ధం కాని ఈ ఐక్యత తరువాతి కాలంలో తిరిగి చీలికకే దారితీసింది.

ఈ కాలంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికోద్యమాలను, రైతాంగ పోరాటాలను అణచివేయటంలో సామ్రాజ్యవాదులను మించిపోవడం కొట్టవచ్చినట్లు కనపడుతుంది.

**ఏ.ఐ.ఎస్.ఎఫ్. ఏర్పాటు:** 1930ల మధ్యనుండి సి.పి.ఐ. వివిధ రాష్ట్రాలలో విద్యార్థి సంఘాలను నిర్మించే కృషి చేయసాగింది. ''బెంగాల్ ప్రొవెన్సియల్ స్టూడెంట్స్ లీగ్' (డిసెంబర్ 1935లో ఏర్పడింది) వంటి సంస్థలు వివిధ రాష్ట్రాలలో ఏర్పడ్డాయి. ఈ సంస్థల ద్వారా విద్యార్థి నాయకులుగా అభివృద్ధి చెందినవారి చొరవతో ఆగస్టు 1936లో ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఏర్పడింది. మొదటినుండే ఎ.ఐ.ఎస్.ఎఫ్. కమ్యూనిస్టుల ప్రాబల్యం క్రిందనే ఉంది.

**ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోషియేషన్ ఏర్పాటు:** 1936లోనే ఆలిండియా ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోషియేషన్ ఏర్పడింది. ఈ సంస్థ కూడా ప్రేమ్‌చంద్ వంటి అభ్యుదయ రచయితల సొంత చొరవతోనే ఏర్పడింది.

## సంక్షిప్త సారాంశం

1929 నుండి ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ఆర్థిక మాంద్య పరిస్థితి నెలకొంది. ఈ సార్వత్రిక సంక్షోభం ఫలితంగా దేశంలో కార్మికవర్గం, రైతాంగం తదితర పీడిత ప్రజానీకం కడగండ్ల పాలయింది. దేశ వ్యాప్తంగా సార్వత్రికమైన ప్రజా అసంతృప్తి జ్వాలలు రగిలాయి.

మీరట్ అరెస్టులు కారణంగా శైశవ దశలోనున్న కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చిన్నాభిన్నమైంది. పార్టీలో సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ పరమైన ఐక్యత ఏర్పడకపోవడం వలన పార్టీ ఎక్కడికక్కడ గ్రూపులుగా విడిపోయింది. ఆచరణలో కేంద్రీకృత నిర్మాణంగా పార్టీ లేకుండా పోయింది. మరోవంక పార్టీ నాయకత్వంలో మొదటినుండీ వున్న ముఠాతత్వం పెరిగింది.





*మితవాద (moderate) కార్యక్రమాన్ని ప్రతిబింబిస్తాయి.''*[5]

*"జాతీయ కాంగ్రెస్ మరీ ముఖ్యంగా అందులోని 'వామ' పక్షం ప్రజల పోరాటాన్నంతటినీ బ్రిటీషు సామ్రాజ్యవాద రాజ్యాంగం, చట్టాల పరిధిలో వుండేలా అదుపు చేయడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నాయి.''*[6]

*"మనం కార్మికులపై, రైతాంగ బాహుళ్యంపై 'వామ' పక్ష కాంగ్రెసు నాయకుల, సంస్కరణవాదుల పట్టు తప్పించాలన్నా, వారిని కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక భారత వ్యవసాయిక విప్లవంలో సమీకరించాలన్నా వామపక్ష కాంగ్రెసు నాయకులపై, సంస్కరణ వాదులపై నిర్దాక్షిణ్యంగా పోరాడాలి.''*[7]

కాంగ్రెస్‌లోని కుహనా వామపక్ష నాయకులకూ నిజమైన జాతీయ వాదులకూ మధ్య ఎలాంటి తేడాను చూడక పోవడం దీనిలోని లోపం. సి.పి.ఐ. నాయకత్వం సెక్టేరియన్ పద్ధతిలో వ్యాఖ్యానించడానికి యిది అవకాశమిచ్చింది.

సి.పి.ఐ. సాధారణ మౌలిక వైఖరి ***"...జాతీయ కాంగ్రెసుకు వ్యతిరేకంగా దృఢమైన పోరాటం. దీని అర్థం భారత బూర్జువాజీ చేసే నామ మాత్ర పోరాటాలను, బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆ వర్గపు అత్యంత పరిమితులతో కూడిన విరోధాన్ని లెక్క చేయదని కాదు, వీటిని కూడా కమ్యూనిస్టు పార్టీ విశాల శ్రామిక ప్రజారాసులను సమీకరించడానికి ఉపయోగిస్తుందనే అంతర్భావం''***[8] అంటూ 1930 మార్చి 29 ఇంప్రికార్‌లో కున్నిసన్ చేసిన హెచ్చరికను డ్రాఫ్టు ప్లాట్‌ఫాం విస్మరించింది.

**4. " విప్లవం ప్రస్తుత దశకు ముఖ్య లక్ష్యాలు:**

***i).*** *బ్రిటీషు పాలనను సాయుధంగా కూలదోసి సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన, అన్ని రుణాలను రద్దుచేయడం, అన్ని బ్రిటీషు ఫ్యాక్టరీలను, రైల్వేలను, సముద్ర జల, నదీ జల రవాణాను, ప్లాంటేషన్‌లను స్వాధీనపరచుకొని, జాతీయీకరించడం.*

***ii).*** *సోవియట్ ప్రభుత్వ స్థాపన, జాతీయ మైనారిటీలకు విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించడం. సంస్థానాల రద్దు. భారత కార్మిక రైతాంగ ఫెడరల్ సోవియట్ రిపబ్లిక్ వ్యవస్థాపన.*

***iii).*** *ఎటువంటి నష్టపరిహారం లేకుండా భూస్వాములు, రాజులు, చర్చిలు, బ్రిటీషు ప్రభుత్వాధికారులు, వడ్డీ వ్యాపారస్తుల భూములు, అడవులు తదితర ఆస్తులను స్వాధీనపరచుకోవడం, శ్రామిక రైతాంగపు ఉపయోగానికై అప్పగించడం. బానిస ఒప్పందాలు, వడ్డీ వ్యాపారస్తులకు, బ్యాంకులకు రైతాంగపు అన్ని బాకీల రద్దు.*

***iv).*** *ఎనిమిది గంటల పని విధానం, శ్రమ పరిస్థితులను గణనీయంగా మెరుగు పరచడం వేతనాల వృద్ధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ప్రభుత్వం కల్పించడం.''*

**5.** హరిజనోద్ధరణ పేరిట గాంధీ కులవ్యవస్థను నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నాడని

చెప్పింది. *“కులవ్యవస్థను, దాని సంస్కరణ రూపమైన గాంధీయిస్టు రకంతో సహా, సంపూర్ణంగా రద్దు చేయడం, వ్యవసాయ విప్లవం, బ్రిటీషు పాలన సాయుధ కూల్చివేత మాత్రమే బానిసల, శ్రామిక పరియాల*[10] *సంపూర్ణ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, చట్టపర విముక్తికి దారితీస్తుంది.”*[11]

***6 “....*** *భారత విప్లవ విజయం కోసం, మన దేశ శ్రమజీవుల సంఘటిత కర్త, నాయకుడయిన కార్మికవర్గపు కమ్యూనిస్టు పార్టీ ఆవశ్యకం, ఎంతో కాలంగా విప్లవోద్యపు అసంపూర్ణ కర్తవ్యంగా వున్నటువంటి కేంద్రీకృత, క్రమశిక్షణాపూర్వక, ఐక్య, రహస్య, ప్రజా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం మన దేశ విముక్తికి ప్రధానమైన మౌలిక కర్తవ్యం.”*[12]

***7.*** *‘‘భారత కమ్యూనిస్టు పార్టీ తనను తాను సంఘటిత ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక భాగంగానూ, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ యొక్క ఒక అంగంగానూ భావిస్తుందని గర్వంతో ప్రకటిస్తుంది.”*[13]

డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం సి.పి.ఐ.కి సంబంధించి మొట్టమొదటి సమగ్రమైన డాక్యుమెంటు. కొన్ని లోపాలున్నప్పటికీ అది సి.పి.ఐ.కి విప్లవ పంథాను రూపొందించడానికి వుద్దేశించినది. లీగలిజం, మితవాద అవకాశవాదం బలంగా వున్న సి.పి.ఐ.ని విప్లవ పథంలో నడపడానికి వుద్దేశించినది. ఈ పంథాకు దృఢంగా కట్టుబడి లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు పోతే సి.పి.ఐ. భారత పీడిత ప్రజానీకపు తిరుగులేని నాయకునిగా అవతరించి వుండేది.

## *రెడ్ ట్రేడ్ యూనియన్ కమిటి ఏర్పాటు*

1931 జూలై లో ఏ.ఐ.టి.యు.సి.లో రెండవసారి చీలిక వచ్చింది. ఏ.ఐ.టి.యు.సి. కలకత్తా సెషన్‌లో కమ్యూనిస్టులు చీలిపోయి ఆర్.టి.యు.సి.ని ఏర్పాటు చేసుకున్నారు.

రాయ్-కందేల్కర్-కార్నిక్‌ల గ్రూపు అప్పటికే పెద్దెత్తున ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడుతున్నది. కలకత్తా సెషన్‌లో రాయిస్టులూ, అధ్యక్షుడైన బోస్ చాలా అప్రజాస్వామిక పద్ధతులను అనుసరించారు. కమ్యూనిస్టులను వెళ్ళగొట్టాలని రాయిస్టులు పథకం ప్రకారం దాడి చేసారు. సహనం కోల్పోయిన కమ్యూనిస్టులు అప్పటి ఏ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి ఎస్.వి. దేశ్‌పాండే నాయకత్వాన ఆ సెషన్‌ను బహిష్కరించారు. ఆర్.టి.యు.సి.ని ఏర్పరచారు. కొమింటర్న్ ఆరవకాంగ్రెస్ పాలసీని (జాతీయోద్యమంలోని కుహనా వామపక్షంపై నిర్దాక్షిణ్యంగా పోరాటం చేయాలనే అంశాన్ని) పూర్తి సెక్టేరియన్ పద్ధతుల్లో అర్థం చేసుకోవడంవలన వచ్చిన చీలికయిది. అప్పటికే ఒకసారి చీలివున్న ఏ.ఐ.టి.యు.సి. మరోసారి చీలడం మొత్తంగా కార్మికోద్యమానికి హాని కలిగించింది. ఈ చీలిక గురించి తరువాతి కాలంలో ఇంప్రికార్ (ఫిబ్రవరి-మార్చ్, 1933) యిలా రాసింది.

***“....*** *చాలా మంది భారత కమ్యూనిస్టులు ట్రేడ్ యూనియన్లను, రాజకీయ పార్టీలను ఒకటిగా భావిస్తారు. తత్ఫలితంగా కార్మికోద్యమంలోని విభజనలన్నీ యాంత్రికంగా ట్రేడ్ యూనియన్లకు బదిలీ అయ్యాయి. కమ్యూనిస్టులు పార్టీకి, ట్రేడ్‌యూనియన్‌కు మధ్యనున్న అంతరాన్ని మర్చిపోయి జాతీయ సంస్కరణవాద నాయకుల రెచ్చగొట్టే చర్యల ఉచ్చులో*





వెట్టిచాకిరి రద్దు, కౌలు తగ్గింపు మొదలైన డిమాండ్లతో స్పాంటేనియస్‌గానే బద్దలైన రైతాంగ పోరాటాల వెల్లువకు ఎన్.జి. రంగా, సి.యస్.పి. నాయకులు కృష్ణన్ పిళ్ళై, ఎ.కె. గోపాలన్, ఇ.యం.యస్ నంబూద్రిపాద్ తదితరులు నాయకత్వం వహించ సాగారు, నిర్మాణరూపం యివ్వసాగారు.

ఇదే కాలంలో బీహార్‌లో పెల్లుబికిన రైతాంగ ఉద్యమాలకు స్వామి సహజానంద సరస్వతి, సి.యస్.పి. నాయకులు నాయకత్వం వహించారు. 1930 లలో దక్షిణ భారత దేశం, బీహార్‌లు ప్రధాన రైతాంగ పోరాట కేంద్రాలుగా ఆవిర్భవించాయి. బెంగాల్, పంజాబ్‌లలో డబ్ల్యు.పి.పి. నాయకత్వాన రైతాంగం కొన్ని పోరాటాలు చేపట్టింది. 1936 లో సోషలిస్టుల చొరవతో అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ఏర్పడింది. ఇది తరువాతి కాలంలో అఖిల భారత కిసాన్ సభగా మారింది. సి.యస్.పి.లో చేరి పనిచేసే క్రమంలో సి.పి.ఐ. కిసాన్ సభలో ప్రాబల్య స్థానాన్ని సంపాదించ గలిగింది. నిర్దిష్టమైన వ్యవసాయక విప్లవ కార్యక్రమం చేపట్టని సి.పి.ఐ. స్పాంటేనియస్‌గానే రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించింది. అయితే సి.పి.ఐ. నాయకత్వం తన వర్గ సంకర రాజకీయాల కనుగుణంగానే కిసాన్ సభలో కూడా పనిచేసింది. కిసాన్ సభ కార్యకలాపాలకోసం సి.పి.ఐ. చేసిన కృషి, కేటాయించిన వనరులు చాలా స్వల్పం. ఫలితంగా కిసాన్ సభ కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. దేశ వ్యాప్తంగా వున్న మొత్తం రైతాంగానికి నాయకత్వం వహించే సంస్థగా అది అభివృద్ధి చెందలేక పోయింది. 1942 నాటికి ఏ.ఐ.కె.యస్. పై సి.పి.ఐ. తన ఆధిపత్యాన్ని స్థాపించ గలిగింది. కానీ వ్యవసాయక విప్లవ కార్యక్రమంపై మొత్తం రైతాంగ నాయకునిగా ఎదగడానికి గాని, ఆ బలంతో జాతీయోద్యమంపై కాంగ్రెస్ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టడానికి గాని ప్రయత్నించలేదు.

గాంధీ కాంగ్రెస్‌లో కార్మికులు, రైతాంగం చేరితే కలిగే ప్రమాదమేమిటో స్పష్టంగానే గ్రహించగలిగాడు. కిసాన్ సభ పట్ల, రైతాంగ పోరాటాల పట్ల కాంగ్రెస్ నాయకత్వం ఎప్పుడూ విముఖతను చూపుతూనే వచ్చింది. కిసాన్ సభను విచ్ఛిన్నం చేయడానికి, దాని ప్రాబల్యాన్ని నిరోధించడానికి అది అన్నివిధాలా కృషి చేసింది.

## *ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఐక్యత*

1933 నుండే ఆర్.టి.యు.సి. సంస్కరణవాద ట్రేడ్ యూనియన్లతో కలిసి పనిచేయడం ప్రారంభించిందని చెప్పుకున్నాం. పెట్టుబడిదారీవర్గం కార్మికవర్గంపైన దాడి కొనసాగిస్తుండడంతో పోరాటాలు ముందుకు రాసాగాయి. ట్రేడ్ యూనియన్ ఐక్యత కోసం కార్మికుల నుండి వత్తిడి పెరగసాగింది. 1935లో ఎ.ఐ.టి.యు.సి., ఎన్.ఎఫ్.టి.యు.సి.లు కలిసి పనిచేయడం కోసం చర్చలు జరిపాయి. 1935 కలకత్తా సెషన్లో ఎ.ఐ.టి.యు.సి.-ఆర్.టి.యు.సి.ల విలీనం జరిగింది. దేశంలో సమ్మెలు పెరగసాగాయి. ప్రభుత్వ నిర్బంధం పెరిగింది. ప్రభుత్వం బొంబాయి పారిశ్రామిక వివాదాల బిల్లు 1936ని పట్టుకొచ్చింది. 1935లో 145 సమ్మెలు జరిగాయి. వాటిలో 1, 44, 217 మంది కార్మికులు పాల్గొన్నారు. కాగా 1936లో 157 సమ్మెలలో 1, 68, 029 మంది కార్మికులు పాల్గొన్నారు. కాన్పూర్ బట్టల మిల్లులలో, బెంగాల్ జూట్

ఈ కాలంలోనే పంజాబ్‌లో హరికిషన్‌సింగ్ సూర్జిత్, సత్యపాల్ డాంగ్, జడ్.ఏ. అహ్మద్ తదితరులు పార్టీలో చేరి పనిచేయసాగారు. అండమాన్ ఖైదీలు (విప్లవకారులు) భవానీసేన్, ప్రమోద్ దాస్ గుప్తా తదితరులు సి.పి.ఐ.లో చేరారు. పూర్ణియా రైతాంగ పోరాటం ఆధారంగా సునీల్ ముఖర్జీ బీహార్‌లో సి.పి.ఐ.ని స్థాపించాడు. ఇంగ్లండులో ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ కమ్యూనిస్టులుగా మారిన జడ్.ఎ. అహ్మద్, సజ్జద్ జహీర్, జ్యోతిబసు ఈ కాలంలోనే రిక్రూట్ అయ్యారు.

1937 చివర్లో పార్టీ సెంటర్ తిరిగి బొంబాయికి మార్చబడింది. ఫిబ్రవరి 1938 నుండి 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక బొంబాయి నుండి వెలువడసాగింది. సంపాదక వర్గం – జోషి (ప్రధాన సంపాదకుడు), అధికారి, డాంగే, ఘోష్, మొహమ్మద్ జఫర్. బెంగాలీ పత్రిక 'గణశక్తి', మరాఠీ పత్రిక 'క్రాంతి' తిరిగి ప్రారంభించబడ్డాయి. తెలుగులో 'నవశక్తి', తమిళంలో 'జనశక్తి', మళయాళంలో 'ప్రభాత' వెలువడసాగాయి.

1936 దత్-బ్రాడ్లీ థీసిస్ ననుసరించి సి.పి.ఐ. 'జాతీయ ఐక్యసంఘటన' విధానాన్ని చేపట్టిన తరువాత తిరిగి పార్టీ లీగలిజం వైపు కొట్టుకుపోసాగింది. దాదాపు బహిరంగంగానే పనిచేయసాగింది.

### *రైతాంగ ఉద్యమం - సి.పి.ఐ.*

కొమింటర్న్ మొదటినుండీ రైతాంగ ఉద్యమాన్ని నిర్మించడం పట్ల శ్రద్ధ వహించాలని సి.పి.ఐ.కి చెబుతూ వచ్చింది. దేశంలోని వివిధ రైతు ఉద్యమాలతోను, రైతు నాయకులతోను సంబంధాలు పెట్టుకోడానికి కూడా అది ప్రయత్నించింది. అయితే సి.పి.ఐ. నాయకత్వం మొదటినుండీ రైతాంగ ఉద్యమ నిర్మాణం పట్ల విముఖతను నిర్లక్ష్యాన్నీ ప్రదర్శిస్తూ వచ్చింది. కొమింటర్న్ పంపిన సి.పి.జి.బి. నాయకులు స్ప్రాట్, బ్రాడ్లీలు ట్రేడ్ యూనియన్ నిర్మాణానికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చారు. డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం మొట్టమొదటిసారిగా భారత విప్లవానికి వ్యవసాయక విప్లవం ఇరుసుగా వుంటుందని స్పష్టంగా పేర్కొంది. సి.పి.ఐ. అతివాద ఒంటెత్తు పోకడలను ఒదుల్చుకొని డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం విప్లవ పంథాను అమలు జరపడానికి ప్రయత్నిస్తుండిన సమయంలోనే దత్-బ్రాడ్లీ థీసిస్ సి.పి.ఐ.ని మితవాద అవకాశవాద పంథాకు మరల్చింది. అలా వ్యవసాయక విప్లవ కార్యక్రమం ప్రాధాన్యతను కోల్పోయింది. రైతాంగ ఉద్యమంలో సి.పి.ఐ. పాత్రను యీ నేపథ్యంలోనే చూడవలసి వుంటుంది.

భూస్వామ్య, సామ్రాజ్యవాద పీడనకు వ్యతిరేకంగా ఆధునిక భారత చరిత్ర పొడవునా రైతాంగం లెక్కలేనన్ని వీరోచిత పోరాటాలు చేసిందని మనకు తెలుసు. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత దేశంలో నెలకొన్న తీవ్రమైన సంక్షోభ పరిస్థితి పలు రైతాంగ పోరాటాలకు దారి తీసింది. చంపారన్ నుండి బార్డోలి వరకు కాంగ్రెస్ భూస్వాముల, ధనిక రైతుల ప్రయోజనాల పరిరక్షణకోసం రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించింది. దక్షిణ భారత దేశంలో ఆంధ్ర, మద్రాస్, మలబార్, కొచ్చిన్, ట్రావంకోర్‌లలో శిస్తు తగ్గింపు రుణాల మాఫీ,



*పడిపోయారు. దాంతో వీరు ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో చీలికలు తీసుకువచ్చే తమ పథకాలను విజయవంతంగా సాగించారు. కమ్యూనిస్టుల తప్పుడు విధానాన్ని ఆసరా చేసుకొని సంస్కరణ వాదులు ఐక్యతా పదజాలం ముసుగులో ట్రేడ్ యూనియన్లనను, కాంగ్రెస్‌ను చీల్చగలిగారు".*[14]

దాదాపు ఇదే కాలంలో అంతర్జాతీయ ఉద్యమంలో జరిగిన మరో సంఘటనను కూడా ప్రస్తావించాలి. 1927లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ చొరవతో ఏర్పడిన "యాంటీ ఇంపీరియలిస్ట్ లీగ్" కార్యనిర్వాహక వర్గంలో జవహర్‌లాల్ నెహ్రూ సభ్యుడిగా వుండేవాడు. కాంగ్రెస్ శాసనోల్లంఘనోద్యమానికి ద్రోహం చేసినందుకుగాను లీగ్ నెహ్రూని, కాంగ్రెస్‌ని బహిష్కరించింది.

ఇదే కాలంలో పార్టీని పునర్నిర్మించే కృషి, సరిదిద్దే కృషి కూడా సాగాయి. సి.పి.ఐ. కలకత్తా కమిటీఏర్పడింది. పార్టీఐక్యత కోసం అది విజ్ఞప్తి చేసింది. కొన్ని ప్రాంతాల్లో "యంగ్ కామ్రేడ్స్ లీగ్"లు కూడా ఏర్పడి పనిచేయసాగాయి. స్వాతంత్ర్యోద్యమంలోనూ, కార్మికోద్యమంలోనూ అనుసరించిన సెక్టేరియన్ పద్ధతులపట్ల, పార్టీనిర్మాణం పట్ల పునరాలోచన ప్రారంభమైంది. ఈ పరిస్థితులలో 1932 మేలో సి.పి.ఐ.కి "మూడు కమ్యూనిస్టుపార్టీల బహిరంగలేఖ" వెలువడింది. 1933లో చైనా కమ్యూనిస్టు పార్టీ బహిరంగలేఖ వెలువడింది.

## సి.పి.ఐ.కి మూడు కమ్యూనిస్టు పార్టీల బహిరంగలేఖ

జైల్లోని కొందరు కామ్రేడ్స్ పార్టీ ఎదుర్కొంటున్న తీవ్ర రాజకీయ నిర్మాణ సమస్యలను వివరిస్తూ పార్టీకి గైడ్ లైన్‌గా ఉపయోగపడే డాక్యుమెంటును రూపొందించమని కొమింటర్న్‌ను కోరారనీ, దానికి ప్రతిగా ఈ బహిరంగలేఖ రాశారనీ కొందరి అభిప్రాయం.

చైనా, గ్రేట్‌బ్రిటన్, జర్మన్ కమ్యూనిస్టుపార్టీల కేంద్రకమిటీల పేరిట ఈ బహిరంగలేఖ వెలువడింది. ఈ లేఖ ప్రధానంగా డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం డాక్యుమెంటుపై ఆధారపడి సి.పి.ఐ.కి సలహాలనిచ్చింది. ఈ లేఖ కూడా పార్టీ నిర్మాణాన్ని నొక్కి చెప్పింది. జాతీయోద్యమం నుండి సి.పి.ఐ. వేరుపడి పోవడాన్ని విమర్శించింది. ఈ ఒంటరితనం నుండి బయటపడాలనీ, జాతీయోద్యమంలో, కాంగ్రెస్‌లో పనిచేయాలనీ చెప్పింది (డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాంలో యిది లోపించింది.) అయితే ఆర్.టి.యు.సి. ఏర్పాటును ఈ లేఖ పాజిటివ్ గానే పరిగణించింది(ఆ తరువాతి ఏడాది చైనా పార్టీ రాసిన లేఖ ఈ లోపాన్ని సరిదిద్దే ప్రయత్నాన్ని చేసింది.)

### *ముఖ్యాంశాలు*

1. *"మొత్తం మీద భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం పరిస్థితి సంతృప్తికరంగా లేదు. ఒక వైపున చూస్తే కార్మికోద్యమం గతంలో ఎన్నటికంటే కూడా బ్రహ్మాండంగా పెరిగింది. మరోవైపున కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం చాలా స్వల్పంగానే వుంది. (సంఖ్య పెరుగుతున్నప్పటికీ) పార్టీ బలహీనమైన గ్రూపులుగా వుంది. ఆ గ్రూపులు ప్రజల నుండి తరచు వేరుపడిపోతూ ఒకదానితో మరొకటి సంబంధం లేకుండానూ రాజకీయంగా ఐక్యత*

*లేకుండానూ వున్నాయి. కొన్ని ప్రాంతాల్లో జాతీయ సంస్కరణ వాదులతో ఖచ్చితంగా విడిపడి లేవు. జాతీయ సంస్కరణవాదుల పట్ల రాజీ వైఖరిని కలిగి వుంటున్నవి. సమైక్య అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడేందుకు తీవ్రమైన కృషి చేయడానికి బదులుగా, స్థానిక తత్వంతోనూ, రాష్ట్రాల భేదాలతోనూ, జన సామాన్యంనుండి తమంత తాము వేరుపడిపోతున్న స్థితిలో వున్నట్లు కనిపించుతుంది. ఇలాంటి పరిస్థితి వుండటం* ***1930****లో అయితే కొంతవరకు అర్ధం చేసుకోవడానికి వీలయ్యేది. కాని యిప్పుడు అలా వుండటం విప్లవ కార్మిక ఉద్యమానికి తీవ్రమైన ప్రమాదకారకంగా పరిణమిస్తుంది."*[15]

*"కమ్యూనిస్టు పార్టీ తాను అగ్రశ్రేణి నుండి వెనుక పడిపోవడాన్ని త్వరితగతిన, అత్యంత నిర్ణయాత్మకంగా అధిగమించవలసి వుంటుంది. ఇది, 'డ్రాఫ్టు ప్లాట్‌ఫామ్ ఆఫ్ యాక్షన్'కు కట్టుబడి వుండే చిత్తశుద్ధిగల కమ్యూనిస్టు విప్లవకారులందరి ముందున్న మొట్టమొదటి, అత్యంత ముఖ్యమైన కర్తవ్యం."*[15]

**2.** *"క్రియాశీల రాజకీయ శక్తిగా వున్న కార్మిక వర్గాన్ని ప్రజా ఉద్యమం పైన నాయకత్వ శక్తిగా మార్చవలసి వుంది. ఇది బూర్జువా జాతీయ కాంగ్రెస్‌కు, దానికి సంబంధించిన 'వామపక్ష' విభాగంలో వున్న బోసు, కండేల్కర్, రాయ్ మొదలైన వారిని స్వాతంత్ర్య పోరాట ద్రోహులుగా నేటి దశలో బట్టబయలు చేయవలసి వుంటుంది. ఈ కర్తవ్యాన్ని పరిపూర్తి చేయడం, జాతీయ సంస్కరణవాదులకు వ్యతిరేకంగా రాజీ లేకుండానూ, స్వాతంత్ర్యం కోసం అత్యంత శక్తివంతంగానూ పోరాటాన్ని సాగించడం ద్వారానే సాధ్యపడుతుంది."*[16]

3.*" 'వామపక్ష' జాతీయ సంస్కరణవాదులకు వ్యతిరేకంగా పోరాడే సందర్భంగా జాతీయ కాంగ్రెస్ నాయకత్వాన జరిగే ప్రజావుద్యమాలనుండి మనం వేరుపడి వుండడం పొరపాటని గుర్తించాలి. బూర్జువా కాంగ్రెస్ నాయకత్వానికీ దాని ననుసరించే కార్మికుల, కర్షకుల విప్లవ శక్తులకు మధ్య తేడాను చూడవలసి వుంటుంది. ఈ శక్తులు తమ బానిసత్వానికి బ్రిటీష్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే కారణమని సరిగానే గుర్తిస్తున్నాయి. కాని జాతీయ కాంగ్రెస్ విద్రోహ స్వభావాన్ని అర్ధం చేసుకోలేక దాన్ని అనుసరిస్తున్నాయి......"*[17]

4. *"......కాంగ్రెస్ నిర్వహిస్తున్న అన్ని ప్రజా ప్రదర్శనలలో పాల్గొనడం, మన సొంత కమ్యూనిస్టు నినాదాలు, పోరాటాలతో ముందుకు రావడం అవసరం; అన్ని విప్లవకర విద్యార్థి ప్రదర్శనలకు మద్దతునివ్వాలి, అన్ని రాజకీయ నిర్బంధాలకు వ్యతిరేకంగా నిరసనగా పోలీసులతో కొట్లాటలలో ముందు పీటీన నిలబడాలి, నిరంతరం కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా అందులోని వామపక్షీయులను విమర్శిస్తూ ప్రజలకు ఉన్నత పోరాట రూపాలను చేపట్టమని పిలుపునిస్తుండాలి."*[18]

*".....జాతీయ ఐక్య సంఘటన* **(united national front)** *అస్థిత్వం కాంగ్రెస్ ప్రభావం కొనసాగడానికి కొంత తోడ్పడగా కమ్యూనిస్టులు తమంతట తాముగా ఏకాకులు కావడం సంస్కరణ వాదులకు తోడ్పడింది. ఇది కార్మికులను బూర్జువా జాతీయ కాంగ్రెస్ ప్రభావం నుండి వేరుచేసే ప్రక్రియను కుంటుపరిచింది."*[19]





లాహిరి కొంతకాలంపాటు తనంతటతానే కార్యదర్శిగా వ్యవహరించవలసి వచ్చింది. ఇలా 1936 వరకూ కేంద్ర కమిటీ నిలకడగా పనిచేయలేని స్థితి కొనసాగింది. 1934 జూలైలో ప్రభుత్వం సి.పి.ఐ.ని నిషేధించింది. ఈ నిషేధం 1943 వరకూ కొనసాగింది.

## పార్టీ విస్తరణ

1933లో తాత్కాలిక కేంద్ర కమిటీ ఏర్పడిందని చెప్పుకున్నాం. కలకత్తా సమావేశం నిర్ణయానుసారం "డ్రాఫ్ట్ పొలిటికల్ థీసిస్" నిబంధనావళి 1934లో ప్రచురించబడ్డాయి. డ్రాఫ్ట్ ప్లాట్‌పామ్ ప్రాతిపదిక పైనేగాక రెండు బహిరంగ లేఖల సూచనలను అనుసరించి పొలిటికల్ థీసిస్ తయారు చేయబడింది. ఈ పొలిటికల్ థీసిస్‌పై పార్టీ అంతటా చర్చ జరిగింది. లెఫ్ట్ సెక్టేరియన్ మిస్టేక్స్ నుండి బయటపడడానికి ఈ చర్చ ఉపయోగపడింది. సి.పి.ఐ. తయారు చేసిన మొట్టమొదటి సమగ్రమైన కార్యక్రమమిది. 'నిబంధనావళి' లెనినిస్టు పార్టీ నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సూత్రాలను మొట్టమొదటిసారిగా పేర్కొంది. అంతేకాదు రహస్య పార్టీ నిర్మాణం, టెక్ యంత్రాగాల పట్ల దృష్టి సారించబడింది. రహస్య, బహిరంగ నిర్మాణాల సమన్వయం చర్చించబడింది. సి.పి.ఐ. ఒక నిజమైన విప్లవ పార్టీగా అవతరించడానికి అవసరమైన రాజకీయ, నిర్మాణ ప్రాతిపదికగా ఈ డాక్యుమెంట్లు ఉపయోగపడి ఉండేవి. పైగా శాసనోల్లంఘన తరువాత దేశంలోని రాజకీయ పరిస్థితి ఇటు ప్రజా ఉద్యమాల పైనా, అటు సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం పైనా కార్మికవర్గ ఆధిపత్యం నెలకొల్పడం కోసం కృషి చేయడానికి చాలా అనువైన వాతావరణాన్ని కల్పించింది.

1935లో సి.పి.ఐ. సి.ఇ.సి. నాగపూర్‌లో సమావేశమైంది. ఎన్. జంబేకర్, ఎస్. జయవంత్ (బాంబే రాష్ట్రం); పి. సుందరయ్య (మద్రాసు రాష్ట్రం); లాహిరి, రానెన్‌సేన్ (బెంగాల్)లు హాజరయ్యారు. 1935లో మిరాజ్‌కర్, దేశ్‌పాండేలు సింగపూర్‌లో అరెస్టు అయిన తరువాత లాహిరి కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చాడు. 1936 మొదట్లో లాహిరి బొంబాయి పార్టీ సెంటర్‌లో అరెస్టయ్యాడు. 1936 ఏప్రిల్‌లో లక్నో కాంగ్రెస్ సందర్భంగా సిఇసి ఒక సారి సమావేశమైంది. ఈ సమావేశం పి.సి. జోషిని కార్యదర్శిగా ఎన్నుకుంది. 1948లో మితవాద అవకాశవాదిగా విమర్శలకు గురై పదవి నుండి పార్టీ నుండి తొలగించబడే వరకూ పన్నెండేళ్లు జోషి సి.పి.ఐ. కార్యదర్శిగా పనిచేశాడు. పి.సి జోషి, ఎ.కె. ఘోష్, జి. అధికారి, ఆర్.డి. భరద్వాజ్‌లతో పొలిట్‌బ్యూరో ఏర్పడింది. జోషీ పార్టీ సెంటర్‌ను కలకత్తాకు మార్చాడు.

1936లో కమ్యూనిస్టులు కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరారు. అప్పటికే సి.ఎస్.పి. కొంత ప్రజా పునాదిగల పార్టీగా ఉంది. మొదట యుపి, బీహార్‌లలో, తరువాత కాలంలో దక్షిణాదిలో సిఎస్‌పి ప్రత్యేకించి బలం సంపాదించింది. రైతాంగాన్ని కూడా ఆర్గనైజ్ చేసింది. ఈ విశాల ప్రాంతాలలోని ప్రజలలోకి ప్రత్యేకించి రైతాంగంలోకి చొచ్చుక పోవడానికి సి.పి.ఐ.కి సి.ఎస్.పి. బాగా ఉపయోగపడింది. మొత్తంగా సిఎస్‌పి రాష్ట్రస్థాయి నిర్మాణమంతా దాదాపు కమ్యూనిస్టుల వశమైపోయింది.

నిజానికి కాంగ్రెస్ పార్టీలో వర్గశక్తుల పునరేకీకరణ జరగడానికి తగిన వాతావరణం ఏర్పడసాగింది. దళారీ బూర్జువావర్గాన్ని అనుసరిస్తున్న జాతీయ (మధ్య) బూర్జువా, పెటీబూర్జువా సెక్షన్లు బలమైన కార్మికవర్గ పార్టీ వుండి వుంటే దానివెనుక సమీకృతం కావడానికి తగిన వస్తుగత పరిస్థితులు ఏర్పడసాగాయి. రైతాంగాన్ని, కార్మికులను తనవెనుక సమీకరించుకున్న కమ్యూనిస్టుపార్టీ వుండివుంటే అది దళారీ బూర్జువా వర్గానికి ప్రత్యామ్నాయ నాయకత్వశక్తిగా అవతరించడానికి తగిన పరిస్థితి వుంది. అటువంటి పరిస్థితులలో సి.పి.ఐ. నామమాత్రంగానే మిగిలివుంది. ఈ పరిస్థితులలో 1934లో కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఏర్పడింది. (సి.పి.ఐ. ప్రమేయం లేకుండానే) తరువాతి కాలంలో ఈ సి.ఎస్.పి. కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి బాగా వుపయోగపడింది.

## *తాత్కాలిక కేంద్రకమిటీ*

1933 చివరి భాగంకల్లా మీరట్ ఖైదీలు విడుదల కాసాగారు. దీంతో పార్టీ పునర్నిర్మాణ కృషి పుంజుకుంది. ఆగస్టులో జి.ఎ. అధికారి విడుదలయ్యాడు. అతను నవంబరులో కలకత్తాకు వచ్చాడు. కలకత్తా కమిటీ కమ్యూనిస్టుల రహస్య సమావేశానికి ఏర్పాట్లుచేసింది. డిసెంబరులో జరిగిన యీ ఐదు రోజుల సమావేశం నాలుగుచోట్ల జరిగింది. ఈ సమావేశానికి హాజరైనవారు : బెంగాల్‌నుండి అబ్దుల్ హలీం, లాహిరి, సేన్; బొంబాయినుండి అధికారి, ఎస్.జి.పాట్కర్; ఉత్తరప్రదేశ్ నుండి పి.సి.జోషి; పంజాబ్‌నుండి గురుదత్ సింగ్; నాగపూర్‌నుండి జయవంత్. అధికారి ప్రధాన కార్యదర్శిగా తాత్కాలిక కేంద్ర కమిటీ ఏర్పడింది. అయితే యిది మొత్తం పార్టీకి ప్రాతినిధ్యం వహించేదిగా లేనందున దీన్ని తాత్కాలిక కేంద్ర కమిటీకి "న్యూక్లియస్"గా పేర్కొన్నారు.

**నిర్ణయాలు:** 1) కొత్త రాజకీయ తీర్మానం, నిబంధనావళి తయారుచేయాలి 2) ఇతర రాష్ట్రాలలోని పార్టీగ్రూపులతో సంబంధాలేర్పరచుకోవాలి. 3) బొంబాయి తదితర ప్రాంతాలలోని ఫాక్షనల్ తగాదాలను పరిష్కరించాలి. 4) రెగ్యులర్‌గా పనిచేసే కేంద్రకమిటీని ఎన్నుకోవడం కోసం 1934 మార్చ్‌లో అఖిల భారత స్థాయిలో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయాలి.

1933 చివరికల్లా తాత్కాలిక కేంద్రకమిటీలో జోగ్లేకర్, ఎస్.ఎస్. మిరాజ్‌కర్, ఎస్.వి.ఘాటేలు చేరారు (జైలునుండి విడుదలైవచ్చి). 1934నుండి కలకత్తా కమిటీ పత్రిక "ది కమ్యూనిస్ట్" కేంద్రకమిటీ పత్రికగా వెలువడసాగింది.

1933-34 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి ఒక రాజకీయ శక్తిగా ఆవిర్భవించసాగింది. అయితే నిర్బంధం వెన్నాడడం మాత్రం ఆగలేదు. 1933 నుండి సమ్మెలు ముమ్మర మయ్యాయి. కమ్యూనిస్టుల కార్యకలాపాలు విస్తరించసాగాయి. ప్రభుత్వం, మీరట్ కుట్రకేసు వలన తానాశించిన విధంగా కమ్యూనిస్టు పార్టీ తుడిచిపెట్టుకు పోలేదని గుర్తించింది. తిరిగి అరెస్టులు మొదలయ్యాయి. అధికారి అరెస్టయ్యాడు. మిరాజ్‌కర్ కార్యదర్శి బాధ్యతలు చేపట్టాడు. మిరాజ్‌కర్, దేశ్‌పాండేలు 1935లో కొమింటర్న్ ఏడవ కాంగ్రెస్‌కు వెళుతూ సింగపూర్‌లో అరెస్టయ్యారు. సోమనాథ్





5. "*బూర్జువా కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు కొందరు కామ్రేడ్లు బూర్జువాజీని పెటీబూర్జువాజీగా పొరబడతారు, యాంత్రికంగా కార్మికుల `వర్గ' ప్రయోజనాలను మొత్తం స్వతంత్రోద్యమానికి పోటీగా నిలబెడతారు. ఇక మరికొందరు కమ్యూనిస్టులు, ఈ పొరపాటు భావనకు వ్యతిరేకంగా పోరాడుతూ బూర్జువాజీ గురించి మరచిపోతారు. పెటీ బూర్జువాజీ యొక్క నిలకడరాహిత్యం, ఊగిసలాటలు, సంక్షోభాల గురించి మరిచిపోతారు. ఆచరణలో కొన్ని సార్లు వీరితో కలవడమో, అనుసరించడమో చేసి వస్తుగతంగా కార్మికవర్గాన్ని జాతీయ బూర్జువాజీ నాయకత్వంలోకి నెట్టుతారు.*"[20]

6. "*సైద్ధాంతికంగానూ, నిర్మాణాత్మకంగానూ ఐక్యమై కొమింటర్న్‌కు నిజమైన అంగమై సిపిఐ యొక్క ప్లాట్ ఫార్మ్ ఆక్షన్‌ను, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యక్రమాన్ని ఆచరించడం కోసం పోరాడే అఖిల భారత, రహస్య, కేంద్రీకృత కమ్యూనిస్టు పార్టీ అనే నినాదం కేంద్ర నినాదం కావాలి.*"[21]

7. "*కమ్యూనిస్టులు (ప్లాట్‌ఫాం ఆఫ్ యాక్షన్ ఆఫ్ సి.పి.ఐ.ని ఇప్పటికే కలిగివుండి, ఈ లేఖతో వారికి అంగీకారం వుండి కూడా) భారతీయుల, ప్రపంచ కార్మిక వర్గపు ఉన్నత చారిత్రకలక్ష్యాల కోసం పోరాడకుండా సూత్ర రహితమైన ముఠా తగవులు, ముఠాలు (ఫ్రాక్షన్స్) వ్యక్తిగత బృందాల మార్గంలో పయనిస్తే అంతకన్న ఘోరమైన నేరం మరొకటి వుండదు.*"[22]

# సి.పి.ఐ.కి చైనా కమ్యూనిస్టు పార్టీ బహిరంగ లేఖ

1933 జూలై లోసి.పి.ఐ.కి రెండవ బహిరంగలేఖ వెలువడింది. చైనా పార్టీ ఈ లేఖను రాసింది. అప్పటికే సి.పి.సి. ప్రతిష్టను కలిగివున్నది. ఈ లేఖ కూడా డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం పరిధిలోనే ప్రధానంగా తన సూచనలను వెలిబుచ్చింది. జాతీయోద్యమం నుండి ఏకాకి అయ్యే ధోరణిని విమర్శించింది. ట్రేడ్ యూనియన్ రంగంలో అది అనుసరించిన సెక్టేరియన్ పద్ధతులను ఈలేఖ విమర్శించింది. సంస్కరణవాద ట్రేడ్ యూనియన్‌లలో పనిచేయవలసిన ఆవశ్యకతను వివరించింది. ఐక్యసంఘటన ఎత్తుగడలలో తమకున్న అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని జాతీయోద్యమంలో కార్మికోద్యమంలో ఐక్యసంఘటనకు సంబంధించిన గతితార్కిక అవగాహనను, జాగ్రత్తలను సోదర పార్టీకి వివరించడానికి ప్రయత్నించింది. అతివాద మితవాద పెడధోరణులు రెంటిపై జరపవలసిన పోరాటాన్ని నిర్దిష్టంగా తెలియజేసింది. పటిష్టమైన కేంద్రీకృతమైన రహస్య పార్టీ నిర్మాణం ఆవశ్యకతను నొక్కిచెప్పింది.

## *ముఖ్యాంశాలు*

1. "**.........** *భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేయడంలో జాగు జరుగు తుండడం పట్ల మేము చాలా ఆందోళన చెందుతున్నాము. భారతదేశంలోని కమ్యూనిస్టులు చాలా సమస్యలనెదుర్కొంటున్నారనేది వాస్తవమే. అయితే, సమస్యలున్నప్పటికీ కూడా, కమ్యూనిస్టు బృందాలన్నింటినీ పిలిచి సమైక్య, కేంద్రీకృత, రహస్య పార్టీని ఏర్పాటు చేయడానికి పరిస్థితి*

*అనుకూలంగానూ, పరిపక్వంగానూ వున్నదని మనం గుర్తించి తీరాలి. ...... సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపివేసి, తన విద్రోహకర కార్యకలాపాలను కొనసాగిస్తున్న భారత బూర్జువాజీ బ్రిటీష్ సామ్రాజ్యవాదుల పాలనకు మార్గం సుగమం చేస్తుంది. అదే సమయంలో విశాల పీడిత ప్రజారాశులు సామ్రాజ్యవాదులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడాలని వాంఛిస్తున్నారు. ఈ పరిస్తితులలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటును వేగిర పరచడం భారత విప్లవం యొక్క కేంద్ర కర్తవ్యం.”*[23]

2. *“.......ఈ ప్రజాస్వామిక ఉద్యమాలన్నింటిలోకి ప్రవేశించటం, వాటిని తమ అదుపులోకి తీసుకోవడం, ఏ కారణం వల్ల ఆవిర్భవించనీ గాక, ప్రస్తుత పాలనకు వ్యతిరేకంగా ఎగిసే నిరసనోద్యమాలన్నింటిలోనూ పాల్గొనడం, ప్రతిచోటికి కమ్యూనిస్టు ఆందోళనతో వెళ్లడం, నిరంతర వివరణతోనూ, ఆచరణతోనూ జాతీయ సంస్కరణవాదులు నడిచే ఓటమి, బానిసత్వాల బాటయని నిరూపించడం కమ్యూనిస్టుల కర్తవ్యం.”*[24]

3. *“.......మా పార్టీ ఒక ప్రజాపార్టీగా మారి చైనా రాజకీయ రంగంలో ఒక పెద్ద పాత్ర నిర్వహించడం ప్రారంభించింది. ప్రజాస్వామిక ఉద్యమంలో, మరీ ముఖ్యంగా చైనా స్వాతంత్ర్యం కోసం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో మా పార్టీ పాల్గొనడం ద్వారానే ఇది సాధ్యమైంది. ..... మా పార్టీ గత నాయకత్వం ఐక్యసంఘటన ఎత్తుగడను అమలు పరచే క్రమంలో ఘోరమైన అవకాశవాద తప్పిదాలను నివారించలేకపోయింది. కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్యాన్ని తగినంతగా కాపాడలేకపోయింది. బుర్జువాజీ ప్రయోజనాల కోసం ప్రజల పోరాటాన్ని కుంచించింది. అదుపు చేసింది. జాతీయ బూర్జువాజీతో ఐక్య విప్లవకర ఐక్యసంఘటన ఎత్తుగడలను మేమెంత చెత్తగా ఆచరించినప్పటికీ మా ఘోరతప్పిదాలేమైనప్పటికీ, ఆ ఐక్యసంఘటన ఎత్తుగడల వల్లనే మేము సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటంలోనూ, మా పార్టీని ఒక బలీయమైన రాజకీయ శక్తిగా మలచటంలోనూ మేం విజయాలను సాధించాం.”*[25]

4. *“...... మేం మీతో పంచుకోవాలనుకుంటున్న మా విప్లవానుభవం ప్రధానంగా విప్లవ జయాపజయాలకు నిర్ణయాత్మకమైన స్వాతంత్రోద్యమ నాయకత్వం కోసం కార్మికవర్గపు పోరాటం. అయితే, కార్మిక వర్గం శ్రమించే రైతాంగ బాహుళ్యపు పోరాట ఐక్యతను కార్మికవర్గ నేతృత్వంలో దృఢపరచే అలుపెరగక పార్టీ చేసే కృషివల్ల మాత్రమే (మొత్తం స్వాతంత్రోద్యమానికి కార్మిక వర్గ ఆధిపత్యం సాధ్యం ......”*[26]

5. *“..... పార్టీ, ట్రేడ్ యూనియన్ల పాత్ర గురించి గందరగోళపడి, కార్మికవర్గ ఐక్యత కోసం జరిగే పోరాటంలో చొరవచేయలేక పోతున్న కొందరు భారత కమ్యూనిస్టుల అతి తీవ్రమైన తప్పిదాన్ని మీ దృష్టికి తేదలిచాం. ...... కొందరు భారత కమ్యూనిస్టులు సంస్కరణ విధానానికి వ్యతిరేకంగా పోరాటమంటే ప్రజా సంఘాలలో చీలికనే కానవసరం లేదనీ, కార్మికవర్గ సంఘాలలోపల ఐక్యసంఘటనా ఎత్తుగడలను ఆచరించటానికీ, జాతీయ. సంస్కరణవాద ట్రేడ్ యూనియన్లను ఒక దగ్గర కలపటానికైనా సరే నిరాకరించడం కాదనీ అర్థం చేసుకోలేకపోయారు.”*[27]





6. *“మీరు పెటీ బూర్జువా వ్యక్తిగత వాదానికీ, ఆత్మాశ్రయ గర్వానికీ వ్యతిరేకంగా తప్పక పోరాడాలి. అఖిల భారత రహస్య కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని కానీ, నిర్మాణాన్ని కానీ వ్యతిరేకించే వాళ్లపై, చట్టబద్ధ అవకాశాలను వినియోగించడం అశ్రద్ధ చేసేవారిపై, తోకపట్టుకొని వెళ్ళే వాళ్లపై, కమ్యూనిస్టులను ప్రజాస్వామిక ఉద్యమాల నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నుండి దూరం చేసే వారిపై మీరు తప్పక పోరాటం చేయాలి.”*[28]

స్థానికతత్వం, ప్రొవిన్షియలిజం, ఏకాకితనం ప్రబలిపోయివున్న సి.పి.ఐ.ని రాజకీయంగా, నిర్మాణపరంగా కేంద్రీకృతమైన పార్టీగా పునర్నిర్మించే కృషికి ఈ రెండు లేఖలు (ప్రత్యేకించి చైనా కమ్యూనిస్టు పార్టీ లేఖ) బాగా వుపయోగపడ్డాయి.

## పార్టీ పునర్నిర్మాణ కృషి

1930ల మొదట్లో కలకత్తా పార్టీ పునర్నిర్మాణానికి ముఖ్య కేంద్రంగా వుండేది. అబ్దుల్ హలీం 1931 ప్రారంభంలో కలకత్తా కమిటీని ఏర్పాటు చేసాడు. 1933లో కలకత్తా కమిటీ, ‘డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం’, ‘మూడు పార్టీల లేఖ’ల ఆధారంగా “భారత విప్లవం-మన కర్తవ్యాలు” అనే డాక్యుమెంటును రూపొందించింది. పార్టీ ఐక్యతకోసం, తాత్కాలిక కేంద్రకమిటీ ఏర్పాటు కోసం అది కృషి చేయసాగింది. బొంబాయి, కలకత్తా, కాన్పూర్ తదితర కేంద్రాలలో ట్రేడ్ యూనియన్ రంగంలో యువ కమ్యూనిస్టులు ఓపికగా పనిచేసారు. పార్టీ అతి గడ్డు పరిస్థితినెదుర్కొంటున్న ఆ కాలంలో రష్యానుండి వచ్చిన అమీర్ హైదర్‌ఖాన్ దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం విశేషమైన కృషి చేయసాగాడు. పోలీసు అధికారుల అంచనా ప్రకారం. కొమింటర్న్ భారత దేశానికి పంపిన వారందరిలోకీ అత్యంత ప్రతిభావంతుడైన ఆర్గనైజర్ యీయనే. 1933 తాత్కాలికకేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటి ఏర్పాటులో కూడా యీయన కీలకమైన పాత్ర నిర్వహించాడు.

కలకత్తాలో, ఆ చుట్టుపక్కల జిల్లాల్లో 1930ల మొదట్లో దాదాపు పది కమ్యూనిస్టు లేదా సోషలిస్టు గ్రూపులు పనిచేస్తుండేవి. వాటికి స్వంత పత్రికలు వుండేవి. యమ్.ఏ. ఫారూఖ్, సోమనాథ్ లాహిరి, రానెన్‌సేన్, మోనీసింగ్, భవానీసేన్, తదితర ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు యీ కాలంలోనే కమ్యూనిస్టులుగా రాజకీయ జీవితం ప్రారంభించారు. 1933 నుండి కలకత్తాకమిటీ “ది కమ్యూనిస్ట్” అనే పత్రికను నడపసాగింది.

సోదరపార్టీల లేఖల తరువాత సి.పి.ఐ. ఒంటరితనంనుండి బయటపడడానికి ప్రయత్నించింది. 1933 నుండి ఏ.ఐ.టి.యు.సి.తో కలసి పనిచేయసాగింది. కాంగ్రెస్‌లో తిరిగి పని ప్రారంభించింది. ఆ తరువాతి కాలంలో సి.ఎస్.పి. తో సంబంధాలు పెట్టుకుంది.

గాంధీ నాయకత్వం పట్ల భ్రమలు తొలగడంవలనా సోవియట్ యూనియన్ సంక్షోభ సమయంలో ప్రగతి సాధిస్తుండడం వలనా, కాంగ్రెస్‌లో వామపక్ష భావాలు వ్యాప్తి చెందాయి. కాంగ్రెస్‌లోని వామపక్షవాదం, సోషలిస్టు భావాలు కలిగిన పెటీబూర్జువా సెక్షన్ బలపడింది.

వలసగా వదులుకోవడానికి సిద్ధంగాలేని బ్రిటన్ యీచిన్న రాయితీని యివ్వడానికి కూడా సిద్ధంగా లేదు. కేవలం ఏదో ఒప్పందం చేసుకోవడంకోసం ప్రయత్నిస్తున్నట్లు కనబడడం కోసమే క్రిప్స్ రాయబారం నడిపింది. ఒప్పందం కుదిరే సమయంలో గండి కొట్టింది. యుద్ధానంతరం స్వాతంత్ర్యం కావాలని కాంగ్రెస్ పట్టుపట్టడం వలన క్రిప్స్ రాయబారం విఫలం కాలేదని గుర్తుంచుకోవాలి.

యుద్ధాన్ని బేషరతుగా సమర్ధించాలని మొదటినుండీ వాదిస్తున్న "మితవాదులు" సి.రాజగోపాలాచారి, భోలాభాయి పటేల్‌లు జూలైలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసారు. గాంధీ వత్తిడితో నెహ్రూ తదితరులు కూడా బ్రిటీషు వ్యతిరేక వైఖరి తీసుకోకతప్పని పరిస్థితి ఏర్పడసాగింది. కాంగ్రెస్‌లోని ఈ భిన్నాభిప్రాయాలకూ స్వాతంత్ర్య సాధన పట్ల ఆయా గ్రూపుల నిబద్ధతకూ ఎలాంటి సంబంధమూ లేదు. దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలలోని ఒక సెక్షను బ్రిటన్ కూటమి యుద్ధంలో ఓడిపోక తప్పదనే నిర్ణయానికి వచ్చేసింది. గాంధీ కూడా బ్రిటన్ కూటమి ఓడిపోనున్నదనే అంచనావేసాడు. అందువలనే గాంధీ క్రిప్స్ ప్రతిపాదనలను ***"ముందు తారీఖుతో ఇచ్చిన దివాలా తీస్తున్న బ్యాంకు చెక్కు"***గా పేర్కొన్నాడు. గాంధీ నమ్మినబంటు పట్టాభి సీతారామయ్య ***"భారతదేశం మునిగిపోతున్న ఓడకు తన పడవను కట్టుకోవాలా? రాలిపోతున్న నక్షత్రానికి తన బండిని కట్టుకోవాలా?"*** అంటూ వ్యాఖ్యానించాడు. బ్రిటన్ ఓడిపోతే అనుసరించే భూదగ్ధ విధానం[2] గురించి బడా పారిశ్రామిక వేత్తలూ గాంధీ ఆందోళన చెందసాగారు. ఏప్రిల్ 27 అలహాబాద్ ఏ.ఐ.సి.సి. సమావేశానికి తాను పంపిన ముసాయిదా తీర్మానంలో గాంధీ యిలా పేర్కొన్నాడు:

*"బ్రిటను భారత దేశాన్ని రక్షించను అసమర్ధమైందని ఎఐసిసి అభిప్రాయం ..... జపాన్ పోరాటం భారతదేశంతో కాదు...... ఒకవేళ భారత దేశానికే గనుక స్వాతంత్ర్యం లభిస్తే అది చేసే మొదటి పని జపాన్‌తో చర్చలు జరపటం ........ భారత దేశానికి జపాను పట్లగానీ లేదా ఏ యితర దేశం పట్లగానీ శత్రుత్వం లేదని ఈ కమిటీ జపాను ప్రభుత్వానికీ, ప్రజలకూ హామీ యివ్వగోరుతుంది.....*

*"కమిటీ, భూదగ్ధ విధానం పట్ల ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిన అవసరం వుంది. ...... ప్రజలకు చెందినదికానీ లేదా వారికి ఉపయోగపడేదికానీ దేన్నైనా నాశనం చేయటం కాంగ్రెసు విధానమెన్నటికీ కాజాలదు."*

*"......బ్రిటీషు భారత దేశాన్నుండి తొలగి పోవాలి", "ఈ విదేశీ సేనలను తొలగించాలి, యిక కొత్తగా నియమించడాన్ని ఆపి వేయాలి."*[27]

ఈ తీర్మానాన్ని పటేల్, ప్రసాద్, కృపలానీ తదితరులు సమర్ధించారు.

*"బాపూ వైఖరిని అంగీకరిస్తే మనం అక్షరాజ్య కూటమిలో పరోక్ష భాగస్వాములం అవుతాం. ...... మొత్తంగా ఆ ఆలోచన, ఈ ముసాయిదా నేపథ్యం జపానుకు అనుకూలమైనది. ...... జపాన్ జర్మనీలు గెలుస్తాయని గాంధీజీ భావన. ఈ భావనయే అనుకోకుండానే ఆయన*



18. అదే పుస్తకం, పే. 555.
19. అదే పుస్తకం,
20. అదే పుస్తకం, పే. 556-57.
21. అదే పుస్తకం, పే. 564.
22. అదే పుస్తకం,
23. అదే పుస్తకం, పే. 575-76.
24. అదే పుస్తకం,
25. అదే పుస్తకం, పే. 577.
26. అదే పుస్తకం, పే. 580.
27. అదే పుస్తకం, పే. 579-80.
28. అదే పుస్తకం, పే. 580-81.

అయిదవ అధ్యాయం

# మితవాద అవకాశవాద పంథా

1935-39 మధ్యకాలం సామ్రాజ్యవాదం వేగంగా మరో ప్రపంచ యుద్ధం దిశగా పయనించిన కాలం. ఫాసిజం జర్మనీ, ఇటలీలలో సుస్థిరమై, ప్రధాన సామ్రాజ్యవాద దేశాలన్నింటిలోనూ ఫాసిస్టు శక్తులు బలపడుతున్న కాలం. జపాన్ ఫాసిస్టు కూటమిలో చేరింది. స్పెయిన్‌లో ఫాసిస్టు ఫ్రాంకో ప్రతీఘాతుక విప్లవం ద్వారా అధికారంలోకి వచ్చాడు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వర్గం కార్మికవర్గంపై దాడి సాగిస్తున్నది. ఫ్రాన్సులో కమ్యూనిస్టుపార్టీ ఐక్యసంఘటన ఎత్తుగడల సహాయంతో ఫాసిస్టులను ఓడించగలిగింది. 1935లో జరిగిన కొమింటర్న్ 7వ కాంగ్రెస్ "ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజా ఐక్యసంఘటన"కు పిలుపు నిచ్చింది. తదనుగుణంగానే అది వలస దేశాలలో **సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన**కు పిలుపునిచ్చింది.

## కొమింటర్న్ ఏడవ కాంగ్రెస్

1935 (జులై 25- ఆగస్టు 21)లో కొమింటర్న్ ఏడవ కాంగ్రెస్ జరిగింది. ఇదే ఆఖరి కాంగ్రెస్ కూడా. ప్రపంచవ్యాప్తంగా ఫాసిజం ప్రధాన ప్రమాదంగా ముందుకు వస్తున్న నేపథ్యంలో జరిగిన కాంగ్రెస్ ఇది.

1. పెట్టుబడిదారీ దేశాలన్నింటిలోనూ కార్మికవర్గ ఐక్యసంఘటన పునాదిపై **"ఫాసిస్టు వ్యతిరేక విశాల ప్రజా ఐక్యసంఘటన"**ను నిర్మించాలి. అంటే సోషల్ డెమోక్రసీతో సహా కలిసి ఏర్పరిచే కార్మికవర్గ ఐక్యసంఘటన పునాదిగా ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనను నిర్మించాలి. ఈ ఐక్యసంఘటనలో బూర్జువా వర్గంలోని ఫాసిస్టు వ్యతిరేక విభాగానికి కూడా స్థానం ఉంటుంది. ఆరవ కాంగ్రెస్ ఇచ్చిన **"యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండి"** నినాదం స్థానంలో ఈ కాంగ్రెసు **"ఫాసిస్టు వ్యతిరేక ప్రభుత్వం"** నినాదం ఇచ్చింది.

2. వలస, అర్ధ వలస దేశాలన్నింటిలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనను నిర్మించాలి. ఇది ఆ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల అత్యంత ముఖ్య కర్తవ్యం అని కాంగ్రెస్ తీర్మానించింది. వలసదేశాల కమ్యూనిస్టులు ***"జాతీయ సంస్కరణ వాదం నాయకత్వంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలి. నిర్దిష్టమైన సామ్రాజ్యవాద వ్యతిరేక కార్యక్రమం ప్రాతిపదిక పైన జాతీయ విప్లవకర సంస్థలకూ, జాతీయ సంస్కరణవాద సంస్థలకూ మధ్య ఉమ్మడి కార్యాచరణను ఏర్పరచడానికి ప్రయత్నించాలి."***[1]

భారత దేశానికి సంబంధించి డిమిట్రావ్ నివేదిక ఇలా పేర్కొంది:

***"భారత దేశంలో కమ్యూనిస్టులు జాతీయ సంస్కరణవాద నాయకత్వం క్రింద కొనసాగే సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా కార్యకలాపాలను బలపరచాలి. విస్తృతమొనర్చాలి. వాటిలో***





****"జాతీయ కాంగ్రెసు ఇప్పటి వరకు భారత ప్రజలు సాధించిన అతి గొప్ప జాతీయ ఐక్యతను ప్రతిబింబించే అత్యంత ప్రధానమైన రాజకీయ సంస్థ. ముస్లిం లీగు మన దేశంలోని రెండవ అతిపెద్ద సమూహపు (కమ్యూనిటీ) రాజకీయ సంస్థ..... అన్ని ప్రజా సంస్థలు తక్షణం ఒకే ఉమ్మడి ఐక్య వేదికలో ఐక్యం కావడం భారత జాతీయ ఐక్యత యొక్క అతి విశాల సమీకరణ అవుతుంది."***

***"మొత్తం జాతీయ ఉద్యమమంతా అందరినీ ఐక్యం చేసేట్టుగానూ, అందరినీ సమీకరించేట్టుగానూ నిర్ణయాత్మకమైన మలుపు తిరగాల్సి వుంది."***[26]

బ్రిటన్ ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనలో వున్నందువలన సి.పి.ఐ. దాని యుద్ధప్రయత్నాలకు సహకరించాలని నిర్ణయించింది. తద్వారా ఫాసిజాన్ని ఓడించవచ్చనీ, సోవియట్ యూనియన్‌ను కాపాడుకోవడానికీ తోడ్పడవచ్చనీ భావించింది. జైళ్ళలోవున్న కమ్యూనిస్టులను విడుదలచేసి, నిషేధాన్ని తొలగిస్తే సి.పి.ఐ. యుద్ధానికి సహకరించే చర్యలు పెద్దెత్తున చేపట్టడం సాధ్యమవుతుందని ప్రభుత్వంతో సంప్రదింపులు సాగించింది. పి.సి.జోషి స్వయంగా హోంశాఖ అధికారులతో చర్చలు సాగించాడు. పార్టీ పాలసీని స్పష్టంచేస్తూ "మెమొరాండమ్ ఆన్ కమ్యూనిస్ట్ పాలసీ అండ్ ప్లాన్ ఆఫ్ వర్క్" (1942, ఏప్రిల్ 23)ను పార్టీ నాయకత్వం తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించింది. సి.పి.ఐ. పాలసీ మారినా ప్రభుత్వం మాత్రం తటపటాయిస్తూ వచ్చింది. కానీ 1941చివరికల్లా బ్రిటన్ చాలా గడ్డుపరిస్థితి నెదుర్కోసాగింది. మలయా, సింగపూర్, బర్మాలు జపాను వశమయ్యాయి. ఇక జపాన్ త్వరలోనే భారతదేశంపైకి దాడి చేస్తుందన్నవార్తలు వినరాసాగాయి. మరోవంకనుండి జర్మనీకూడా భారతదేశంపైకి దాడికి దిగే పరిస్థితి కనిపించసాగింది. ఈ క్లిష్ట పరిస్థితులలో ప్రభుత్వం సి.పి.ఐ. నాయకులు యిచ్చిన హామీలతో సంతృప్తిచెంది కమ్యూనిస్టుల విడుదలకు అంగీకరించింది. 1942 జూలై లో సి.పి.ఐ.పై నిషేధం ఎత్తేసింది. కొంతమంది కమ్యూనిస్టు వలంటీర్లకు సివిల్ డిఫెన్స్‌లో గెరిల్లా పోరాటంలో కొన్ని రోజులు శిక్షణనుకూడా యిచ్చింది. అయితే ఫాసిస్టుదాడి ప్రమాదం తగ్గిన వెంటనే యీ మిలిటరీ శిక్షణకు అది స్వస్తి చెప్పింది.

## క్విట్ ఇండియా ఉద్యమం

ఒకవంక సి.పి.ఐ. ప్రభుత్వానికి సహకరించాలన్న వైఖరి తీసుకుంటుండగా, కాంగ్రెస్ క్రమంగా ప్రభుత్వంతో ఘర్షణకుదిగే వైఖరి తీసుకోసాగింది. 1942 మొదట్లో యుద్ధం నేరుగా భారతదేశపు వాకిట్లోకి ప్రవేశించింది. అమెరికా వత్తిడికి లొంగిన బ్రిటన్ క్రిప్సు రాయబారం నడిపింది. 1942 మార్చిలో క్రిప్స్ భారతదేశానికి వచ్చాడు. బ్రిటీషు ప్రభుత్వంతో చర్చలంటే ఎప్పుడూ సుముఖంగా వుండే గాంధీ యీసారి క్రిప్స్ రాయబారం పట్ల పూర్తివిముఖత ప్రకటించాడు. కానీ, నెహ్రూ మాత్రం ఏదో ఒక ఒప్పందం చేసుకుని వెంటనే యుద్ధంలో బ్రిటన్‌కు సహకరించడంకోసం ప్రజలను సమీకరించాలని ప్రయత్నించసాగాడు. చివరకు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్‌లో చేరడానికి అంగీకరించాడు కూడా. అయితే, వాస్తవంగా భారతదేశాన్ని

ఐక్యసంఘటనా ఎత్తుగడలకు మారడమనేది భారతదేశ పరిస్థితులలో ఏమంత సులువైన విషయమేమీ కాదు. అంతర్జాతీయ, జాతీయ కర్తవ్యాలను సమన్వయించడమనేది యిక్కడ చాలా జటిలమైన విషయంగావుంది. ఒకవంక ప్రజలలో బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేకత అతి తీవ్రదశకు చేరుతుండగా ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనను ముందుకు తేవలసివచ్చింది. సోవియట్ యూనియన్ జర్మనీతో నిర్యుద్ధ సంధి చేసుకున్నప్పుడు యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీలు ఎదుర్కొన్నటువంటి పరిస్థితిని సి.పి.ఐ.ఎదుర్కొంది.

* *"యుద్ధంలోకి సోవియట్ ప్రవేశం మానవాళికి ప్రధాన శత్రువుగా ఫాసిజాన్ని ఏకాకిని చేసింది. ........ అది సామ్రాజ్యవాదుల యుద్ధాన్ని ప్రజల యుద్ధంగా మార్చి ప్రపంచ వ్యాప్త ప్రజల ఐక్యతకు ద్వారం తెరచింది."*[23] అంటూ అది యుద్ధ స్వభావాన్ని సరిగానే అంచనా వేసింది. అయితే బ్రిటన్‌తో ఐక్యసంఘటన కట్టవలసివుందన్న ఒకే అంశాన్ని దృష్టిలో వుంచుకుని మిగతా అన్ని అంశాలనూ అది విస్మరించింది. అంతర్జాతీయ, జాతీయ కర్తవ్యాలను అతి జాగ్రత్తగా సమన్వయ పరచుకుని బ్రిటీషు సామ్రాజ్యవాదంతో ఐక్యత-ఘర్షణ రెండూ కలిగిన ఐక్యసంఘటనను ఏర్పరచడానికి ప్రయత్నించవలసి వుండింది. కానీ, సి.పి.ఐ. ఆచరణలో బేషరతుగా బ్రిటీషు ప్రభుత్వానికి సహకరించడమనే వైఖరి తీసుకున్నది. తన ఈ వైఖరిని సమర్థించుకోవడం కోసం ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనకూ బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనకూ తేడా లేదనీ, ఫాసిస్టువ్యతిరేక యుద్ధమే భారతదేశ జాతీయ విముక్తి ఉద్యమమనీ సూత్రీకరించింది.

*"ఇక మనం మన స్వాతంత్ర్యం కోసం యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ పోరాడజాలం. ఈ యుద్ధంలో గెలవడం ద్వారానే మనం స్వాతంత్ర్యాన్ని సాధించుకోగలం."*[24]

*"సకల ప్రజల యుద్ధమే భారతదేశ యుద్ధం.*

*"ఫాసిస్టు వ్యతిరేక అంతర్జాతీయ ఐక్యసంఘటనే భారతదేశ స్వాతంత్ర్య పోరాట ఐక్యసంఘటన.*

*"ప్రపంచ విముక్తి యుద్ధమే భారత జాతీయ విముక్తి యుద్ధం."*[25]

యుద్ధానంతరం బ్రిటీషు ప్రభుత్వం దానంతటదే స్వాతంత్ర్యాన్ని యివ్వక తప్పదని పి.సి. జోషి నాయకత్వంలోనిం కేంద్ర కమిటీ భావించింది. సామ్రాజ్యవాదం ప్రపంచ ప్రజలందరిచేత చుట్టుముట్టి వేయబడి వున్నందున వలసలలోని సామ్రాజ్యవాదం బలం గుండు సున్నగా జోషి పేర్కొన్నాడు. సి.పి.ఐ. దృష్టిలో కావలసింది ఒక్కటే జాతీయైక్యత, అంటే కాంగ్రెస్-లీగ్‌ల ఐక్యత. ఈ జాతీయైక్యత ద్వారా జాతీయ ప్రభుత్వం (బ్రిటీషు పాలనకిందే) ఏర్పరచి జాతీయ రక్షణ చేపట్టాలి.

ఈ అవగాహనతో పార్టీ నాయకత్వం బేషరతుగా బ్రిటీషు ప్రభుత్వంతో సహకరించే వైఖరి తీసుకుంది. "సమ్మెలు వద్దు" పాలసీని అమలు పరిచింది. ఉత్పత్తిని పెంచే కార్యక్రమం చేపట్టింది. కాంగ్రెస్-లీగ్‌ల ఐక్యతకోసం జాతీయప్రభుత్వం కోసం ప్రచారం చేయసాగింది.





*పాల్గొనాలి. తమ రాజకీయ నిర్మాణ స్వేచ్ఛను నిలబెట్టుకుంటూనే వారు భారత జాతీయ కాంగ్రెసు సంస్థలలో చేరి పనిచేయాలి. ఆ విధంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత ప్రజలు సాగిస్తున్న జాతీయ విముక్తి ఉద్యమాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన జాతీయ విప్లవ విభాగ మొకటి రూపొందటానికి తోడ్పడాలి."*[2]

*"జాతీయ కాంగ్రెసు లోపలా, వెలుపలా కూడ భారత కమ్యూనిస్టులు దేశంలోని నిజమైన సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నింటినీ సంఘటిత పరచి, సామ్రాజ్యవాద పీడకులకు వ్యతిరేకంగా ప్రజాబాహుళ్యం చేసే పోరాటం విస్తృత పరచి నాయకత్వం వహించాలి."*[3]

ఈ విధంగా ఏడవ కాంగ్రెస్ భారత కమ్యూనిస్టులు 1) కాంగ్రెస్ లోపల, బయట వున్న సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నింటిని సంఘటితం చేయాలి, 2) సామ్రాజ్యవాద పీడకులకు వ్యతిరేకంగా విశాల ప్రజాబాహుళ్యం చేసే పోరాటాలకు నాయకత్వాన్ని చేపట్టాలి అని సూచించింది. కాంగ్రెస్‌లో వాంగ్ మింగ్ చేసిన వుపన్యాసం భారత కమ్యూనిస్టులు సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను సమీకరించేందుకు చేసే ప్రయత్నాలు జాతీయ కాంగ్రెస్‌కే పరిమితం కారాదని విస్పష్టంగా తెలియజేసింది.

డిమిట్రావ్ నివేదిక సామ్రాజ్యవాద ఐక్యసంఘటన కోసం కమ్యూనిస్టులు కాంగ్రెస్ సంస్థలలో పనిచేయాలని చెప్పడం సరి అయినదే. అయితే సి.పి.ఐ. తన రాజకీయ, నిర్మాణ స్వాతంత్ర్యాన్ని కోల్పోకుండా పనిచేయాలనేది కీలకమైనది. కాంగ్రెస్ సంస్థలో జాతీయ విప్లవ విభాగం ఏర్పాటుకోసం కృషి చేయాలని చెప్పడం సరయినదే. కాని నిర్దిష్టంగా ఆనాడున్న పరిస్థితులలో వామపక్షంగా చలామణీ అవుతున్న వారి గురించిన ఎలాంటి విశ్లేషణా ఇవ్వలేదు. కాంగ్రెస్ 'వామపక్షం' గురించి ఆరవ కాంగ్రెస్, డ్రాఫ్టు ప్లాట్‌ఫాం, సోదర పార్టీల బహిరంగ లేఖలు చేసిన హెచ్చరికను నివేదిక విస్మరించింది. ఆ హెచ్చరిక కుహనా లెఫ్ట్, సోషలిస్టు నాయకత్వ మొకటి కాంగ్రెస్‌లో పెరుగుతున్నదనే వాస్తవాన్ని గుర్తించింది. డిమిట్రావ్ నివేదిక ఈ వాస్తవాన్ని పూర్తిగా విస్మరించింది.

వాంగ్‌మింగ్ ప్రసంగం ఐక్యసంఘటన ఎత్తుగడలకు సంబంధించిన భారత కమ్యూనిస్టుల ఆనాటి సెక్టేరియన్ అవగాహనను, ఆచరణను చక్కగా వర్ణించింది:

*"......భారత కమ్యూనిస్టులు కొద్ది కాలం క్రితం వరకూ ప్రజాబాహుళ్యం నుండి, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాల నుండి చాలామటుకు దూరంగా వున్నారు. ..... ఈ మధ్యనే సి.పి.ఐ. తన సెక్టేరియన్ తప్పులను వదిలించుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనను ఏర్పరచటంలో మొదటి అడుగులు వేసింది. అయితే ఈ మార్గం చేపట్టిన మన యువ భారత కామ్రేడ్లు ఐక్యసంఘటనా ఎత్తుగడల గురించిన తమ అవగాహనా రాహిత్యాన్ని బయట పెట్టుకున్నారు. ఈ విషయం మన భారత కామ్రేడ్లు గత డిసెంబరులో జాతీయ కాంగ్రెసుతో ఒక సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటన ఏర్పాటు చేసే క్రమంలో వారి ముందుంచిన డిమాండ్లను పరిశీలించినా తెలుస్తుంది. 'భారత కార్మిక, రైతాంగ సోవియట్ రిపబ్లిక్‌స్థాపన', 'ఎటువంటి పారితోషకం లేకుండా జమీందారులకు చెందిన భూములన్నింటినీ*

*స్వాధీన పరచుకోవటం', 'సార్వజనిక సమ్మె ఒక్కటే ఉపయోగకరమైన (ఎఫెక్టివ్) కార్యాచరణ కార్యక్రమం' వగైరా అంటూ మన భారత కామ్రేడ్లు పెట్టిన డిమాండ్లు సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన ఎత్తుగడలను ఏవిధంగా అమలు చేయరాదనే దానికి ఉదాహరణగా వుపయోగపడతాయి."*

*"సామ్రాజ్యవాద వ్యతిరేక విశాల ఐక్యసంఘటనా వేదిక కొరకు భారత కమ్యూనిస్టులు లోకప్రియ డిమాండ్లతో ఒక కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి. తక్షణ భవిష్యత్తులో జరిగే పోరాట కార్యక్రమంలో (దాదాపుగా) ఈ క్రింది డిమాండ్లు ఉండాలి.*

***1.** బానిస రాజ్యాంగానికి వ్యతిరేకంగా*

***2.** రాజకీయ ఖైదీలందరి తక్షణ విముక్తి కొరకు*

***3.** అన్ని అసాధారణ చట్టాలు వగైరాల నిర్మూలన కొరకు*

***4.** జీతాలను తగ్గించడానికీ, పని దినాన్ని పెంచడానికీ, కార్మికులను తొలగించడానికీ వ్యతిరేకంగా*

***5.** భారమైన పన్నులకు, అధిక కౌలుకు వ్యతిరేకంగా, అప్పులు చెల్లించనందుకూ, ఇతర నిర్బంధ విధులనుపూర్తి చేయనందుకూ రైతుల భూములను స్వాధీనం చేసుకోవడానికి వ్యతిరేకంగా*

***6.** ప్రజాస్వామిక హక్కులు నెలకొల్పడం కొరకు"[4]*

ఈ కాంగ్రెస్‌కు భారత ప్రతినిధులు ఎవరూ హాజరు కాలేదు. (మిరాజ్‌కర్, దేశ్‌పాండేలు సింగపూర్‌లో అరెస్టయ్యారని చెప్పుకున్నాం.) సి.పి.ఐ.ని గైడ్ చేస్తున్న సి.పి.జి.బి.నే భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ కాంగ్రెస్ తీర్మానాలు సి.పి.ఐ.కి 1936 జనవరి మాసంలో చేరాయి. అప్పటికే సి.పి.ఐ. ఒంటరితనం నుండీ, అతివాద పెడధోరణి నుండీ బయటపడడానికి ప్రయత్నిస్తున్నది. ఈ కాంగ్రెస్ తీర్మానాల వెలుగులో అది కాంగ్రెస్ సోషలిస్టులతో మైత్రి కోసం ప్రయత్నించసాగింది. కమ్యూనిస్టు రివ్యూ(అక్టోబర్ 1935)లోని కింది పేరాలు యీ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి:

*"పై ఆందోళనను [సామ్రాజ్యవాద వ్యతిరేక] కాంగ్రెస్ బయటకు మాత్రమే కుదించే భావనకు మేం వ్యతిరేకం, అలాంటి ఆందోళనా రూపాన్ని కాంగ్రెస్ లోపలి నుండి కూడా కొనసాగించాల్సిన ఆవశ్యకతను మేం నొక్కి చెపుతాం కూడా....." అదే సమయంలో కాంగ్రెస్‌లోని పనిని ఎక్కువచేసి చూసే అవకాశాన్ని గురించి అది సరిగ్గానే హెచ్చరించింది కూడా. "కానీ కాంగ్రెస్ లోపల పనిచేసే అవకాశాన్ని, కాంగ్రెస్‌ను మార్చే అవకాశాన్ని అతిగా అంచనా వేయకూడదు. బూర్జువా వర్గం రాజ్యాంగంలో మార్పు ద్వారా అధికారాన్ని కోల్పోకుండా వుండడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తుంది, పెటీ బూర్జువా వర్గాన్ని తిరిగి వంచించడానికి తన శాయశక్తులా విన్యాసాలు సలుపుతుంది – కమ్యూనిస్టులు బయటికి గెంటివేయబడే అవకాశం కూడా తక్కువేమీ కాదు."[5]*





పోరాటంలో దేశవ్యాప్తంగా 20వేల మంది అరెస్టయ్యారు.

రామ్‌గర్‌లోనే, అటు కాంగ్రెస్ మహాసభ జరుగుతుండగా బోస్ "రాజీ వ్యతిరేక మహాసభ" నిర్వహించి, కాంగ్రెస్ నాయకత్వం నిర్వ్యాపకత్వాన్ని దుయ్యబట్టాడు. బోస్ సత్యాగ్రహోద్యమంలో పాల్గొంటానని కోరితే గాంధీ తిరస్కరించాడు. 1940 మార్చి లోనే కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ యూనిట్లన్నింటినీ కమ్యూనిస్టులు చేజిక్కించుకుంటున్నారన్న ఆరోపణతో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కమ్యూనిస్టులను బహిష్కరించింది.

సి.పి.ఐ. మితవాద పెడవాదంలో కూరుకుపోతున్నప్పటికీ, పార్టీ నాయకత్వంలో పెంపొందుతున్న మిలిటెంట్ కార్మికోద్యమం, రైతాంగ పోరాటాలు కమ్యూనిస్టుల వీరోచిత విప్లవ పోరాట చేవ కారణంగా అది బ్రిటీషు సామ్రాజ్యవాదానికి సింహస్వప్నంగానే వుంటూ వచ్చింది. ప్రభుత్వం పెద్దఎత్తున అరెస్టులు సాగించింది. 1940 జనవరిలో ప్రభుత్వం విరుచుకు పడేసరికి సి.పి.ఐ. అందుకు ఎంతమాత్రం సిద్ధమైలేదు. నాయకత్వం పెద్దెత్తున అరెస్టయింది. శాసనోల్లంఘనోద్యమాన్ని సార్వత్రిక తిరుగుబాటుగా మార్చాలని తాను రూపొందించిన పంథా ఆచరణశీలతపట్ల సి.పి.ఐ.నాయకత్వానికే నమ్మకం లేకపోయివుండాలి. లేనట్లయితే, విప్లవం చేయాలనుకునే నాయకత్వం అంతా బహిరంగంగా వుండడం ఎలా సాధ్యమవుతుంది? మార్చినాటికి మొత్తం 700మందిని ప్రభుత్వం డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్‌కింద నిర్బంధించింది. వీరిలో 480మంది ప్రముఖ కమ్యూనిస్టులు, పలు కమ్యూనిస్టు ప్రజాసంఘాల నాయకులు. నేషనల్ ఫ్రంట్, క్రాంతి నిషేధించబడ్డాయి.

1941 జూన్ 22న హిట్లర్ హఠాత్తుగా సోవియట్‌రష్యాపై పెద్దెత్తున దాడిని ప్రారంభించాడు. యుద్ధం స్వభావమే మారిపోయింది. ఎంతో కాలంగా ప్రయత్నించినా అమలులోకిరాని ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన అమలులోకి వచ్చింది.

## ప్రజాయుద్ధ కాలం

సామ్రాజ్యవాద యుద్ధం ఫాసిస్టు వ్యతిరేక ప్రజాయుద్ధంగా మారడంతో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలన్నీ ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనా ఎత్తుగడలు చేపట్టవలసి వచ్చింది. భారత కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ యూనియన్‌పై హిట్లర్ దాడి ప్రారంభమైన తరువాతకూడా కొన్ని నెలలపాటూ సామ్రాజ్యవాద యుద్ధకాలపు ఎత్తుగడలనే అనుసరించింది. యుద్ధ స్వభావంలో వచ్చిన మార్పునది గుర్తించలేకపోయింది. డియోలీ డిటెన్షన్‌లో కాంపులో వున్న కమ్యూనిస్టు నాయకులు ముందుగా ప్రజా యుద్ధ స్వభావాన్ని గుర్తించి ఒక డాక్యుమెంటును రూపొందించి పంపారు. (సి.పి.జి.బి. రూపొందించిన లైన్ ఆధారంగా "జైలు డాక్యుమెంటు" రూపొందింది) దీని ఆధారంగా పొలిట్ బ్యూరో 1941 డిసెంబర్ 15న "ఫార్వార్డ్ టు ఫ్రీడమ్" అనే తీర్మానాన్ని ఆమోదించింది. ప్రజాయుద్ధ స్వభావాన్ని గుర్తించింది. ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనకు పిలుపునిచ్చింది.

సామ్రాజ్యవాద యుద్ధ వ్యతిరేక ఎత్తుగడల నుండి ప్రజాయుద్ధ, ఫాసిస్టువ్యతిరేక

గాంధీ "వ్యక్తి సత్యాగ్రహం" మాత్రమే అనుమతించాడు తప్ప"కౌళ్ళ నిరాకరణ, పన్నుల నిరాకరణ"ఆందోళనకు అనుమతించనూలేదు; సి.పి.ఐ.కి సార్వత్రిక తిరుగుబాటు జరిపే అవకాశమూ యివ్వలేదు!)

*"సత్యాగ్రహ పోరాటమైనా, అది కాంగ్రెస్ చేబడితే వెంటనే జాతీయ స్థాయి ప్రజా ఉద్యమంగా రూపొందుతుంది. తద్వారా విప్లవకర అవకాశాలు రూపొందుతాయి. కానీ, అటువంటి పోరాటానికి "పిలుపు"ను ఏదైనా చిన్న గ్రూపు ఇస్తే అది దుస్సాహసికమవుతుంది. జాతీయ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. మన శక్తులను చెల్లాచెదురు చేస్తుంది. కాంగ్రెసు యొక్క ఐక్యతను కాపాడడం నేడు అత్యంత అవసరం. "వామపక్షీయులు", మితవాదులిరువురి నుండి కూడా కాంగ్రెస్ ఐక్యతకు ముప్పు పొంచివుంది."*[22] అంటూ అది కాంగ్రెస్ ఐక్యతను కాపాడే కర్తవ్యాన్ని తన నెత్తికెత్తుకుంది. కాంగ్రెస్ నాయకత్వాన పోరాడితే సత్యాగ్రహంతో సహా ఏ ఉద్యమమైనా గాని జాతీయ స్థాయి ఉద్యమం కాగలుగుతుందని అది భావించింది. చిన్న పార్టీలేవైనా పోరాటానికి పిలుపిస్తే అది దుస్సాహసిక వాదమౌతుందని, జాతీయోద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తుందని భావించింది. కాంగ్రెస్ లోని వామపక్ష శక్తులను సంఘటితపరచి బలపరచడం ద్వారా జాతీయోద్యమంపై కార్మికవర్గ ఆధిపత్యం నెలకొల్పడం పేరిట, అంతో యింతో నిలకడగల జాతీయవాదులైన బోస్, కాంగ్రెస్ సోషలిస్టులను కాంగ్రెస్ ఐక్యతకు ముప్పు కలిగిస్తున్నారంటూ ఖండించసాగింది. సి.పి.ఐ. నాయకత్వం ఆచరణలో కాంగ్రెస్ సోషలిస్టులు, బోస్‌ల కన్నాగూడా మితవాద పక్షంగా తయారయింది.

ఈ సామ్రాజ్యవాద యుద్ధ దశలో కమ్యూనిస్టు పార్టీ యుద్ధ వ్యతిరేక ప్రచారం బాగా సాగించింది. 1939 అక్టోబర్2న బొంబాయిలో 90,000 మంది కార్మికులు యుద్ధానికి వ్యతిరేకంగా సమ్మెచేసారు. ఆ తరువాతి కాలంలో దేశవ్యాప్తంగా పలుసమ్మెలు జరిగాయి. సి.పి.ఐ. చురుగ్గా ఈసమ్మెల్లో పాల్గొంది. ఈ కాలమంతటా ఏ.ఐ.ఎస్.ఎఫ్.చాలా చురుగ్గా పనిచేసింది. దేశంలోని అతి ముఖ్యమైన విద్యార్థి సంస్థగా అది ఆవిర్భవించింది. 1941లో బీహార్‌లోని పూర్ణియా రైతాంగ పోరాటం సి.పి.ఐ. నాయకత్వాన విస్తరించింది. 1941 మార్చ్ లో "కయ్యూరు కామ్రేడ్స్" (కేరళ) ఉరితీయబడ్డారు. మైసూర్, ట్రావెంకూర్ సంస్థానాలలో రైతాంగ పోరాటాలు అభివృద్ధి చెందాయి.

1940 మార్చ్‌లో రామ్‌గర్ కాంగ్రెస్ మహాసభ సి.ఎస్.పి., కమ్యూనిస్టుల నుండి వచ్చిన వత్తిడితో తిరిగి శాసనోల్లంఘనోద్యమం చేపట్టాలని తీర్మానించింది. అప్పటికే యూరప్‌లో హిట్లర్ సైన్యాలు ఎదురులేకుండా విజయాలు సాగిస్తున్నాయి. బ్రిటన్ క్లిష్టపరిస్థితిలో వున్నందున, యుద్ధానంతరకాలంలో స్వాతంత్ర్యం యిస్తామనో, రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేస్తామనో హామీయిస్తేదానితో సహకరించాలని కాంగ్రెస్ నాయకత్వం భావించసాగింది. అయితే బ్రిటన్ ఎలాంటి హామీ యివ్వలేదు. గత్యంతరంలేక అయిష్టంగానే గాంధీ "వ్యక్తి సత్యాగ్రహం" ప్రారంభించాడు. బ్రిటన్‌కు ఎలాంటి యిబ్బందీ కలగకుండానూ, మరోవంక పోరాడుతున్నట్లు అనిపించేట్టుగానూ వుండేట్టుగా ఈ కార్యక్రమం చేపట్టాడు. అయినా ఈ





# దత్‌బ్రాడ్లీ థీసిస్

ఇదిలా ఉండగా సి.పి.ఐ.కి కాంగ్రెస్ తీర్మానాలు అందకముందే దత్, బ్లాడ్లీలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీతో (రష్యాలో మసానీతో) చర్చలు ప్రారంభించారు. నెహ్రూని కూడా కలుసుకున్నారు. నెహ్రూ తాను గాంధేయ పద్ధతులను, నాయకత్వాన్ని విడనాడే ప్రశ్నే లేదని స్పష్టం చేశాడు. 1936 ఫిబ్రవరి 29న ఇంప్రికార్‌లో దత్, బ్రాడ్లీల "సజెషన్స్ ఆన్ ది ఇండియన్ క్వశ్చన్" ప్రచురించబడింది. ఇదే సుప్రసిద్ధమైన దత్-బ్రాడ్లీ థీసిస్.

దత్-బ్రాడ్లీ థీసిస్ ఏడవ కాంగ్రెస్ చెప్పిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటను పూర్తిగా వక్రీకరించింది. లీగలిజంలో కూరుకుపోయిన సిపిజిబి పాలసీనే దత్, బ్రాడ్లీలు భారతదేశంలో అమలు చేయడానికి ప్రయత్నించారు. సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన అంటే కాంగ్రెసేననే వైఖరి తీసుకున్నారు. కాంగ్రెస్‌ను బలవత్తరం చేయడమే, విశాలం చేయడమే ఐక్యసంఘటన కర్తవ్యంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శాసనోల్లంఘనకు ద్రోహం చేసి ఎన్నికల కోసం తహతహలాడుతున్న కాలంలో, అది వామపక్ష దిశగా మొగ్గుతున్నదని భావించారు. (ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వాలు బ్రిటీషు ప్రభుత్వాన్ని మించి ప్రజా పోరాటాలపై తీవ్ర నిర్బంధం ప్రయోగించినప్పటికీ!) కాంగ్రెస్‌లోని వామపక్షాన్ని వృద్ధి చేయడమే కమ్యూనిస్టుల కర్తవ్యంగా మార్చారు. జాతీయ విముక్తి పోరాటంలో ఐక్యసంఘటనకు కార్మికవర్గ ఆధిపత్యమనేది ముందు షరతుగా ఉండనవసరం లేదని లెనిన్ చెప్పిన మాట నిజమే. కానీ, ఆయన అలా కలిసి పనిచేయడం తాత్కాలిక మైనదనీ, బూర్జువా డెమోక్రసీతో పోరాడడానికి తగినంత శక్తివంతమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మించుకోవడం కోసమేననీ చెప్పినదాన్ని గాలికి వదిలివేశారు. కమ్యూనిస్టు పార్టీ వర్గ సంస్థలను తన నాయకత్వం క్రిందకు తెచ్చుకోవాలని కొమింటర్న్ చెప్పినది కూడా విస్మరించి, మొత్తంగా ట్రేడ్ యూనియన్లు, కిసాన్‌సభల వంటి ప్రజా సంఘాలన్నింటినీ కాంగ్రెస్‌లో చేర్చాలని భావించారు. కొమింటర్న్ కాంగ్రెస్‌కు బయటకూడా సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన గురించి చెప్పుతున్నదాన్ని విస్మరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే బడాబూర్జువా వర్గ ప్రయోజనాలకు కార్మికవర్గ పార్టీని దాసోహం చేశారు.

### *ముఖ్యాంశాలు*

1. దత్-బ్రాడ్లీలు *"సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం కోసం సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఐక్యసంఘటన"*[6] నిర్మించాలని పిలుపునిచ్చారు.

2. *"జాతీయ కాంగ్రెస్, భారత ప్రజానీకంలోని విశాల శక్తులను జాతీయ పోరాటంలో ఐక్యం చేయడమనే బృహత్తర కర్తవ్యాన్ని సాధించి, జాతీయ విముక్తిని వాంఛించే వైవిధ్యపూరితమైన పలు శక్తుల యొక్క ప్రజా సంస్థగా నేడు వున్నదనడం నిస్సందేహం. జాతీయ కాంగ్రెస్ ద్వారా సాధించబడిన ఐక్యతను ఏమాత్రం బలహీనపరచే దానిని దేనినీ కూడా అనుమతించరాదు. ఇక్కడ యిస్తున్న ప్రతిపాదనలు ఆ ఐక్యతను బలపరచి మరింత విశాల సంఘటనగా విస్తృతపరిచే మార్గాన్ని కనుగొనేందుకు వుద్దేశించినవి మాత్రమే."*[7]

*"సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఐక్యసంఘటనను సాధ్యంచేసే కృషిలో జాతీయ కాంగ్రెస్ ఒక మహత్తరమైన అతి ప్రముఖమైన పాత్ర నిర్వహించగలుగుతుంది. జాతీయ కాంగ్రెస్ తన నిర్మాణాన్ని, కార్యక్రమాన్ని మరింతగా మార్చుకోవడం ద్వారా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఐక్యసంఘటన యొక్క వాస్తవ రూపంగా కూడా మారవచ్చు; ఎందువలనంటే ముఖ్యమైనది వాస్తవికతేగానీ పేరుగాదు."*[8]

3. *"అందువలన ఇప్పుడున్న ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, యువజన సంఘాలు లేదా ఇతర సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా సంఘాలు అన్నింటితో జాతీయ కాంగ్రెస్ ఐక్యసంఘటనను ఏర్పరచి, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, నిబంధనావళుల ప్రాతిపదికపైనా, ప్రజలను వారి తక్షణ డిమాండ్లపై పోరాటంలోకి సంఘటితపరచడం ప్రాతిపదికపైనా దానిని విశాలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఐక్యసంఘటనగా ఏర్పరచడమనేది మొదటి లక్ష్యంగా వుండాలి.*

*"అదే సమయంలో ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు, యువజన సంఘాలు మొదలైన వాటికి డెలిగేట్ ప్రాతినిధ్యంతో సమిష్టి అనుబంధాన్ని అనుమతించే విధంగా జాతీయ కాంగ్రెస్ నిబంధనావళిని సవరించాలని మనం డిమాండ్ చేయాలి."*

*"రాజ్యాంగ నిర్ణాయక సభను డిమాండ్ చేయడమనేది మొత్తంగా వుద్యమానికి కేంద్ర నినాదంగా వుంటుంది......."*[9]

4. *"నేటి కాంగ్రెస్ నిర్మాణపు పనిని ప్రజాస్వామికమైనదిగా పరిగణించజాలం. ఆచరణలో చాలా కొద్దిమంది నాయకులు పూర్తి ఆధిపత్యాన్ని కలిగివున్నారు."*

*"ప్రజా పార్టీ అన్న ఆధునిక ప్రజాస్వామిక భావనకు అనుగుణంగా వుండే విధంగా దాని నిబంధనావళిని మొత్తంగా మార్చడం అవసరం........"* [10]

5. *"సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట* కనీస కార్యక్రమం *ప్రజలను సంఘటితపరచటం ప్రజాపోరాటాలను అభివృద్ధి చేయడం, కాంగ్రెస్ నిబంధనావళిలో, విధానాలలో, నిర్మాణంలో, నాయకత్వంలో మార్పుల కోసమని పోరాడడం వంటి ముఖ్యమైన అంశాలపై కాంగ్రెస్ సోషలిస్టులు, ట్రేడ్ యూనియనిస్టులు, కమ్యూనిస్టులు, వామపక్ష కాంగ్రెస్‌వాదులు అంతా ఐక్యం కాగలగాలి. నేడు కాంగ్రెస్‌లో వున్న అన్ని రాడికల్ శక్తుల గ్రూపుగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఇందులో ప్రత్యేకించి ముఖ్యమైన పాత్రను నిర్వహించగలుగుతుంది."*[11]

6. *"ఎన్నికలకు సంబంధించిన సమస్యలకు సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనలో చాలా ప్రాముఖ్యత వుంది....... సామ్రాజ్యవాదులకు వారి మిత్రులకు వ్యతిరేకంగా జాతీయ ఐక్యసంఘటన యొక్క ఐక్యతను నిలబెట్టడం అవసరం. సామ్రాజ్యవాదులతో సహకరించేటటువంటి కాంగ్రెస్‌కు బయటవున్న ప్రతీఘాతుక మితవాద శక్తులకు మేలుకలిగే విధంగా ఓట్లు చీలిపోకూడదు."*[12]

7. *"నేటి వుద్యమాభివృద్ధి దశకు అనుగుణంగా, సార్వత్రికమైన సమానమైన ఓటుహక్కు,*





*విడదీయరానిది. అది శాంతి, ప్రజాస్వామ్యం, సోషలిజాల కోసం జరిగే ప్రపంచ పోరాటంలో అంతర్భాగం."*

* *"యుద్ధ సంక్షోభాన్ని జాతీయ స్వాతంత్ర్యం పొందడానికి విప్లవకరంగా ఉపయోగించుకోవడమనేది ఈ నూతన దశలో జాతీయ శక్తుల ముందున్న కేంద్ర కర్తవ్యం."*[18]

*"విప్లవ క్రమం వెయ్యి రెట్లు వేగవంతమయ్యింది. సాధారణ సమయంలో సంవత్సరాల కాలంలో జరిగేది ఈ నూతన దశ(పీరియడ్)లో నెలలోనే జరుగుతుంది. ........ఈవిధంగా సామ్రాజ్యవాద యుద్ధాన్ని జాతీయ విముక్తి యుద్ధంగా మారే అవకాశం ముందుకొస్తుంది."*[19]

పూర్తిగా సరైన ఈ విప్లవ ఎత్తుగడలను సి.పి.ఐ. నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ నిర్మాణం పేరిట తాను అమలు చేస్తున్న దళారీ బూర్జువా వర్గపు తోకపట్టుకు పోయే విధానానికి (tailism) జోడించింది.

* *"అయితే, విషయం ఏమిటంటే యుద్ధానికి వ్యతిరేకంగానూ, స్వేచ్ఛ కోసమూ చేసే ఉద్యమానికి కాంగ్రెసు నాయకత్వం వహిస్తేనే అది జాతీయ స్థాయిని అందుకుంటుందనీ బలంగా ప్రభావం వేయగలుగుతుందనీ, కార్మికవర్గ ఆధిపత్యం కాంగ్రెసుకు బయటనో, స్వతంత్రంగానో కాదు; దాని ద్వారానే సాధించగలమని మనం స్పష్టంగా గుర్తించి తీరాలి."*[20]

ఒకవంక కాంగ్రెస్ నాయకత్వం యుద్ధంలో బ్రిటన్‌కు సహకరించాలని తహతహలాడుతోంది. కానీ బేషరతుగా మద్దతు తెలపలేని నిస్సహాయ స్థితిలో వుంది. కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ, బోస్‌లు స్వతంత్రంగా యుద్ధ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టాలని కోరుతున్నారు. సి.పి.ఐ. నాయకత్వం మాత్రం కాంగ్రెస్ ద్వారాతప్ప పోరాటం చేపట్టడం తప్పనీ, కాంగ్రెస్‌పైన వత్తిడి తేవడం ద్వారా విప్లవకర యుద్ధకాల ఎత్తుగడలను కాంగ్రెస్ చేత అమలు చేయించాలని భావించింది. పైగా జాతీయోద్యమంపైన కార్మికవర్గ ఆధిపత్యం కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని భావించింది. అందుకోసం మొత్తంగా కాంగ్రెస్‌ను పోరాటంలోకి నెట్టడానికి ప్రయత్నించడంద్వారా కార్మికవర్గ ఆధిపత్యం సాధ్యమవుతుంది. తద్వారా పన్నుల నిరాకరణ, కౌళ్ళ నిరాకరణ ఉద్యమాలనూ, సాధారణ సమ్మెనూ సమన్వయపరచి అంతిమంగా సార్వత్రిక తిరుగుబాటు ద్వారా అధికారం హస్తగతం చేసుకోవచ్చు. తద్వారా బూర్జువా డెమోక్రటిక్ విప్లవం నుండి సోషలిస్టు విప్లవంలోకి ప్రవేశించడం సాధ్యమవుతుంది. ఈ ఎత్తుగడలకు "బోల్షివిక్" ఎత్తుగడలని పార్టీ నాయకత్వం పేరుకూడా పెట్టింది. సామ్రాజ్యవాద యుద్ధం ద్వారా లాభాలు గడిస్తున్న దళారీ బూర్జువా వర్గంగానీ దాని ప్రతినిధి అయిన కాంగ్రెస్ నాయకత్వంగానీ ఎలాంటి యుద్ధ వ్యతిరేక పోరాటం చేపట్టడానికీ సిద్ధంగా లేవు. సి.పి.ఐ. కోరుకున్న విధంగా తిరిగి శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించడానికి సుముఖంగా లేవు.

*"........కార్యాచరణకు ఎటువంటి పిలుపునివ్వలేదు. పోరాటాన్ని ప్రారంభించడానికి జాతీయ నాయకత్వం ఎటువంటి సన్నాహాలూ చేయలేదు. తద్భిన్నంగా మిలిటెంట్ కార్యాచరణను రద్దు చేశారు."*[21] (గత్యంతరంలేక 1940లో ఆందోళన చేపట్టవలసి వచ్చినప్పుడుకూడా

# రెండవ ప్రపంచ యుద్ధకాలం

## సామ్రాజ్యవాద యుద్ధకాలం

1939 సెప్టెంబర్ 1న హిట్లర్ పోలెండ్‌పై దాడిచేసాడు. బ్రిటన్ ఫ్రాన్స్‌లు జర్మనీపై యుద్ధం ప్రకటించాయి. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. వైస్రాయి, భారతదేశం బ్రిటన్‌పక్షాన యుద్ధంలో చేరుతున్నట్లుగా ప్రకటించాడు. రక్షణ ఆర్డినెన్స్‌ను జారీచేసాడు. భారత బడా బూర్జువా వర్గం మొదటి ప్రపంచ యుద్ధంలో వలెనే మరోసారి లాభాల పంట పండించుకోవచ్చని సంబరపడింది. యుద్ధానికి మద్దతునివ్వాలని కోరుకుంది. ముస్లిం లీగ్ మద్దతు ప్రకటించింది. గాంధీ బ్రిటన్‌కు సానుభూతి సందేశం పంపాడు. నెహ్రూతో సహా ప్రధాన నాయకులందరికీ యుద్ధాన్ని సమర్థించాలనే వుంది. కానీ, బేషరతుగా బహిరంగంగా మద్దతునివ్వడానికి జంకసాగారు. కాంగ్రెస్, యుద్ధకాల ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని కోరింది. రాజ్యాంగ నిర్ణాయక సభ కోరికను యుద్ధం ముగిసేవరకూ వాయిదా వేసింది. ఈ కనీస కోర్కెను అంగీకరించడానికి కూడా బ్రిటన్ ప్రభుత్వం నిరాకరించింది. కాంగ్రెస్ ప్రతిష్టను దిగజారుస్తున్న ప్రభుత్వాలను వదుల్చుకోవడానికి సాకు దొరికింది. నిరసనగా అక్టోబరు 23న కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజీనామా చేసాయి.

అయితే సోషలిస్టులూ, బోస్ అనుయాయులూ యుద్ధాన్ని వ్యతిరేకించారు. సామ్రాజ్యవాద యుద్ధంగా దానిని ఖండించారు. బోస్ యుద్ధపరిస్థితిని స్వాతంత్ర్య సాధనకు అనుకూలంగా వుపయోగించుకోవాలని భావించాడు. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ రష్యా-జర్మనీ నిర్యుద్ధ సంధిని తీవ్రంగా విమర్శించింది. అప్పటికే కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ, సి.పి.ఐ. ల మధ్య పెరుగుతున్న విభేధాలను యిది మరింత పెంచింది.

కమ్యూనిస్టు పార్టీ యుద్ధాన్ని సామ్రాజ్యవాద యుద్ధంగా సరిగానే గుర్తించింది. యుద్ధమే బద్దలయితే—***"శాంతి కొరకు పోరాటంలో సమీకరించబడిన యుద్ధ వ్యతిరేకులకు నాయకత్వం వహించడానికీ, యుద్ధాన్ని ప్రేరేపించే ఫాసిస్టులకు వ్యతిరేకంగానూ బూర్జువాజీకి వ్యతిరేకంగానూ పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయడానికై సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడానికి కమ్యూనిస్టులు కృషి చేస్తారు"***[16] అని సి.ఐ. ఏడవ కాంగ్రెసు యిచ్చిన గైడెన్స్‌ను అది స్వీకరించింది. అక్టోబరులో పోలిట్ బ్యూరో విడుదల చేసిన ప్రకటన ***"స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాల అంతర్జాతీయ సైన్యంలో భాగంగా భారత ప్రజల కర్తవ్యం బేషరతుగా యుద్ధాన్ని ప్రతిఘటించడం, తన స్వంత స్వేచ్ఛను పొందడం, ప్రపంచ ప్రతిఘాతుక శక్తుల దుర్గమైన బ్రిటీషు సామ్రాజ్యవాదాన్ని బలహీన పరచడం, తద్వారా ప్రపంచవ్యాప్తంగా విప్లవ శక్తులను బలోపేతం చేయడం"***[17] అని పేర్కొంది. యుద్ధం ఫలితంగా విప్లవ పరిస్థితి ఏర్పడుతుందని యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడం ద్వారా విప్లవాన్ని (ప్రజాస్వామిక) విజయవంతం చేయాలని యుద్ధకాలపు పాలసీని రూపొందించుకుంది.

* *" మన యుద్ధ వ్యతిరేక పోరాటం, స్వాతంత్ర్యం కోసం మనం చేసే పోరాటాన్నుండి*





*రహస్యమైన ప్రత్యక్ష ఎన్నికలు ప్రాతిపదికపైన రాజ్యాంగ నిర్ణాయక సభను ఏర్పాటు చేయడమనే డిమాండ్‌ను మనం మన కేంద్ర నినాదంగా చేపట్టడానికి యిప్పుడు సమయం అనుకూలంగా వుందనేది నిస్సందేహం."*[13]

8. కాంగ్రెస్‌లోని మితవాద పక్షంపై చేసే సైద్ధాంతిక దాడి ఎప్పుడూ కూడా ఒప్పించేటటువంటిపద్ధతిలోనే వుండాలే తప్ప జాతీయ ఐక్యసంఘటనను చీల్చేదిగా వుండరాదు.

దత్-బ్రాడ్లీ థీసిస్ భారత కమ్యూనిస్టులలో చాలా గందరగోళాన్ని కలిగించింది. జాతీయోద్యమంపై కార్మికవర్గం ఆధిపత్యం నెలకొల్పడం కోసం ప్రయత్నించాల్సిన అవసరాన్ని పూర్తిగా విస్మరించిన ఆ థీసిస్‌పై చాలా విమర్శలు వచ్చాయి. అయితే పొలిట్ బ్యూరో మాత్రం ఈ థీసిస్‌ను పూర్తిగా ఆమోదించింది. అతివాద పెడధోరణి నుండి బయటపడి విప్లవ పంథాను క్రమంగా నెలకొల్పుతున్న దశలో సి.పి.ఐ. పచ్చి మితవాద అవకాశవాదంలోకి కూరుకుపోవడానికి దత్-బ్రాడ్లీ థీసిస్ ప్రాతిపదిక అయింది. 1936 నవంబర్ 7న సి.పి.జి.బి. కార్యదర్శి హారీపొలిట్, దత్, బ్రాడ్లీలు "ద యునైటెడ్ నేషనల్ ఫ్రంట్" అనే వ్యాసం వ్రాశారు. "భారత జాతీయ కాంగ్రెసును జాతీయ ఐక్యసంఘటనకు పునాదిని చేయడం కోసం సకల విధాలా కృషి చేయాలి" అని వారా వ్యాసంలో రాశారు. సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనలో బూర్జువా వర్గపు ప్రాధాన్యత ప్రతిబింబించేటట్టుగా యు.ఎఫ్. పేరును "జాతీయ ఐక్యసంఘటన (యు.ఎన్.ఎఫ్.)"గా మార్చారు.

దత్ బ్రాడ్లీ థీసిస్ కాంగ్రెస్‌లోని వామపక్షాన్ని బలవత్తరం చేయడం ద్వారా కాంగ్రెస్ సంస్థను పోరాట సంస్థగా మార్చడం కమ్యూనిస్టుల కర్తవ్యంగా పేర్కొంది. కాంగ్రెస్ మాత్రమే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటసంస్థగానూ ఐక్యసంఘటనగానూ పేర్కొంది. ఒక వంక నెహ్రూ తాను పూర్తిగా గాంధీ పద్ధతులలోనే, నాయకత్వంలోనే పనిచేస్తానంటున్నా అతడిని వామపక్ష నాయకునిగా పరిగణించింది. కాంగ్రెసులో వున్న నిజమైన జాతీయవాదులనూ, దేశభక్తులనూ వామపక్షీయులనూ, కమ్యూనిస్టుపార్టీనీ దళారీ బూర్జువా వర్గ నాయకత్వం క్రిందకు నెట్టే ప్రయత్నం చేసింది. ఈ వైఖరి సహజంగానే తరువాతి కాలంలో సి.పి.ఐ. నాయకత్వం గాంధీ తిరుగులేని నాయకత్వాన్ని ఆమోదించే స్థితికి దారితీసింది. గాంధీ నాయకత్వం పట్ల సాధారణ కాంగ్రెసువాదులే కాదు దళారీ బూర్జువావర్గం సైతం విశ్వాసాన్ని కోల్పోతున్న సమయంలో, సి.పి.ఐ. నాయకత్వం గాంధీ నాయకత్వాన్ని బేషరతుగా ఆమోదించే స్థితికి దిగజారిపోయింది.

## శాసనోల్లంఘనోద్యమం తరువాత కాంగ్రెస్ - సి.పి.ఐ. సంబంధాలు

శాసనోల్లంఘనోద్యమం విరమణ తరువాత కాంగ్రెసు ప్రతిష్ట దెబ్బతింది. 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ననుసరించి జరగబోయే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం కాసాగింది. ఈ సందర్భంగా గాంధీ తన ఆప్తమిత్రుడు బిర్లాతో "కౌన్సిల్స్‌లో పాల్గొనాలనే విభాగం ఒకటి కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటూ వస్తున్నది. నాయకత్వం ఉండాల్సింది ఆ విభాగం చేతుల్లోనే" అని వ్యాఖ్యానించాడు. కానీ లక్నో కాంగ్రెస్‌లో, ఎన్నికల విషయంలో మితవాదులతో విభేదించిన

నెహ్రూని అధ్యక్షుణ్ని చేశాడు. (నెహ్రూ అభ్యర్థిత్వాన్ని తక్కువ మందే బలపరచినప్పటికీ) ఈ లక్నో సమావేశంలోనే నెహ్రూ సుప్రసిద్ధమైన 'సోషలిస్టు' ఉపన్యాసం చేశాడు. ఎన్నికల తర్వాత మంత్రివర్గాల నేర్పాటుచేయాలా? లేక ప్రతిపక్షంగానే ఉంటూ ప్రభుత్వాన్ని స్థంభింపజేయడం కోసం ప్రయత్నించాలా? అనే వివాదంలో నెహ్రూ, బోస్, సిఎస్‌పిలు మంత్రి వర్గాల ఏర్పాటును వ్యతిరేకించారు. మితవాదపక్షం పటేల్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు అధికారం చేపట్టాలని వాదించారు. గాంధీ ఈ విషయంపై నిర్ణయాన్ని ఎన్నికల తరువాత తీసుకోవాలని రాజీసూత్రం ప్రతిపాదించాడు. ఇక కాంగ్రెస్ 1937 ఎన్నికలకు సిద్ధం కాసాగింది. నెహ్రూ సోషలిస్టుల, కమ్యూనిస్టుల నినాదాలన్నింటినీ స్వీకరించాడు. అయితే అవన్నీ ఉపన్యాసాలకే పరిమితమయ్యాయి. కాంగ్రెస్ తీర్మానాలన్నీ గాంధీ కోరుకున్న విధంగానే జరుగుతూ వచ్చాయి. దళారీ బూర్జువా వర్గంలోని కొన్ని సెక్షన్‌లు నెహ్రూ "సోషలిజం" చూసి దడుచుకున్నాయి కూడా. అయితే బిర్లా, నెహ్రూ మాటల సోషలిజం తమ వర్గ ప్రయోజనాలకు చాలా అవసరమనేది వారిచే గుర్తింపజేయగలిగాడు.

దత్-బ్రాడ్లీ థీసిస్ ననుసరించి సి.పి.ఐ. ఆ కాలంలో కాంగ్రెస్‌ను పోరాట సంస్థగా మార్చాలని ప్రయత్నించసాగింది. అందుకుగాను ట్రేడ్ యూనియన్, కిసాన్ సభలకు కాంగ్రెసులో కలెక్టివ్ మెంబర్‌షిప్ ఇవ్వాలని కోరుతూ వచ్చింది. అందుకు వీలుగా కాంగ్రెస్ నిబంధనావళిని సవరించాలని డిమాండ్ చేసింది. నెహ్రూ ఈ డిమాండ్‌ను తనదిగా చేసుకొని ఉపన్యాసాలిచ్చాడు. కాని ఎన్నడూ నిబంధనావళిని మార్చడానికి మాత్రం ప్రయత్నం చేయలేదు. కమ్యూనిస్టులు ముందుకు తెచ్చే ప్రతి నినాదాన్ని మాటల్లో అందుకుంటూ సి.పి.ఐ. దృష్టిలో నెహ్రూ నిఖార్సయిన "సోషలిస్టు"గా అవతరించాడు.

***"...... కాంగ్రెసు హైకమాండ్ శీర్ష స్థానంలో నిలబడి వున్న మనిషి కాంగ్రెస్‌లో వున్న మొత్తం వామపక్ష ధోరణికి బహుశా అత్యుత్తమ ప్రతినిధి"*** అంటూ సి.పి.ఐ నెహ్రూని వామపక్ష నాయకుణ్ణి చేసింది. అంతేకాదు ఈ వామపక్ష నాయకత్వం వలన ***"ప్రతీఘాతుక నాయకత్వానికి సంకెళ్లు వేయడానికి రంగం సిద్ధమైంది"***[14] అంటూ పేర్కొంది.

***"....... గత కొద్ది సంవత్సరాలలో భారత జాతీయ కాంగ్రెసు మొత్తంగానూ, బూర్జువాలలో దానికి మద్దత్తు నిచ్చే సెక్షన్, వామపక్షం వైపు మొగ్గాయి."***[15] అంటూ సి.పి.ఐ. నెహ్రూని వామపక్ష నాయకుణ్ని చేసింది.

కాంగ్రెసు ప్రతీఘాతుక నాయకత్వపు నిజమైన ప్రతినిధి అయిన నెహ్రూ నాయకత్వాన్ని నమ్ముకుని తరువాతి కాలంలో సి.పి.ఐ. సోషలిస్టులతో, బోస్‌తో ఘర్షణకు దిగింది.

సి.పి.ఐ. నాయకత్వం అవకాశవాద రొంపిలో ఎంతగా కూరుకుపోయిందంటే, కాంగ్రెస్‌లోని అంతో ఇంతో సాపేక్షికంగా నిలకడైన జాతీయవాదులైన సి.ఎస్.పి, బోస్‌లను అల్ట్రా లెఫ్టిస్టులుగా, విచ్ఛిన్నకులుగా భావించేవరకూ పతనమైంది. కాంగ్రెస్‌లో వామపక్షాన్ని బలపరచడం పేరుతో అది నిజానికి కాంగ్రెస్‌లోని దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న





గాంధీ, నెహ్రూల నాయకత్వానికి దాసోహం అయింది.

బోస్ విషయంలో సి.పి.ఐ. నాయకత్వం తీసుకున్న వైఖరి దాని పచ్చి అవకాశవాదానికి అద్దం పడుతుంది. 1938లో బోస్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనప్పుడు సి.పి.ఐ. నాయకత్వం దాన్ని వామపక్ష శక్తుల విజయంగా అభివర్ణించింది. త్రిపుర కాంగ్రెస్‌లో గాంధీ అభ్యర్థి పట్టాభికి వ్యతిరేకంగా బోస్ అభ్యర్థిత్వాన్ని సి.ఎస్.పి., సి.పి.ఐ. రెండూ బలంగా సమర్థించాయి. బోస్ విజయం మితవాదశక్తులపై వామపక్ష విజయంగా సి.పి.ఐ. పేర్కొంది కూడా. కాని, గాంధీ అత్యంత అప్రజాస్వామిక పద్ధతులలో బోస్‌ను అధ్యక్ష పదవి నుండి తొలగించడానికి ప్రయత్నించినప్పుడు ఐక్యత పేరిట సి.పి.ఐ., గాంధీ ప్రయత్నానికి సహకరించింది. ఆనాడు సి.పి.ఐ. తీసుకున్న అవకాశవాద వైఖరి వలన కాంగ్రెస్‌లో బోస్ ఏకాకి అయ్యాడు. వామపక్షంలోని అస్తవ్యస్తతను ఆసరా చేసుకొని బోస్‌ను రాజకీయంగా సమాధి చేయడానికి గాంధీ ప్రయత్నించ గలిగాడు. బోస్ వ్యవహారంలో గాంధీ అప్రజాస్వామిక వైఖరికి "సోషలిస్టు" నెహ్రూ కూడా పూర్తిగా సహకరించాడు.

1937 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఏడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మంత్రివర్గాలు ఏర్పడ్డాయి. 1936లోనే బిర్లా చెప్పినట్లు, "సోషలిస్టు"నెహ్రూ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఉన్నా అసెంబ్లీలకు ఎన్నికైనవాళ్లు మంత్రివర్గాలు ఏర్పాటుచేసిన వాళ్లూ మితవాదులే. నెహ్రూ సోషలిజం పచ్చి నయవంచన తప్ప వేరేమీ కాదని దీనితోనైనా అర్థం కావలసింది. తాను ఏ మితవాదులతో పోరాడుతున్నానని సి.పి.ఐ. భావిస్తుందో ఆ మితవాద శక్తుల అసలు నాయకుడు నెహ్రూయేనని గుర్తించలేకపోయింది. ఈ ఎన్నికల్లో సి.పి.ఐ. కూడా పోటీచేసింది. 108 స్థానాల్లో పోటీ చేసి 8 స్థానాల్లో నెగ్గింది. కాంగ్రెస్ మంత్రివర్గాలు మొదట్లో ప్రజలలో చాలా ఉత్సాహాన్ని రేకెత్తించాయి. కాని కార్మికులు, రైతాంగం చేసే పోరాటాల పైన కాంగ్రెస్ మంత్రివర్గాలు తీవ్రమైన అణచివేత సాగించాయి. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు బ్రిటీషు ప్రభుత్వం కన్నా దారుణంగా ప్రవర్తించాయి కూడా. మద్రాసు రాష్ట్రం(ఆంధ్ర ప్రాంతంతో సహా)లోని రాజాజీ ప్రభుత్వం సిఎస్‌పి పైన, ప్రత్యేకించి కమ్యూనిస్టుల పైన తీవ్రమైన అణచివేత చర్యలు చేపట్టింది. భారత బడా బూర్జువా భూస్వామ్యవర్గాలకు అధికార మార్పిడికి రిహార్సల్స్‌గా ఈ ప్రభుత్వాలు ఉపయోగపడ్డాయే తప్ప జాతీయోద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఎంతమాత్రమూ ఉపయోగపడలేదు. (కాంగ్రెస్ మంత్రివర్గాలను ఏర్పాటు చేయడాన్ని సి.ఎస్.పి. వ్యతిరేకించగా, సి.పి.ఐ. సమర్థించింది) కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడి ఏడాది గడవక ముందే ప్రజలలో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడసాగింది. పైగా కాంగ్రెస్ నాయకుల అవినీతి, ఆశ్రిత పక్షపాతం విపరీతంగా పెరిగిపోయి ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడింది. గాంధీ, నెహ్రూలు సైతం ఈ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎక్కువకాలం కొనసాగితే ప్రమాదమని గుర్తించారు. ఏదో ఒక సాకుతో మంత్రివర్గాలకు రాజీనామాలు చేయడం మంచిదని ఆలోచించసాగారు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో వారికా అవకాశం లభించింది.

రాజకీయ పోరాటాలనుసైతం కార్మికవర్గం చేపట్టింది. ఆకాలంలోని సమ్మెల వెల్లువను క్రింది పట్టిక స్థూలంగా తెలియజేస్తుంది.

| )<ß⊥ | ßα=µϑ ßα©Χ | ßα=µϑΠ⟩ βΠα° ⇓δΓ∈ϑ ßα©Χ | αßα♥Γ©γα αΩ⊥βϑγ |
|---|---|---|---|
| **1943** | 716 | 52,508 | 23,42,287 |
| **1944** | 658 | 55,051 | 34,47,306 |
| **1945** | 848 | 7,82,192 | 33,40,892 |
| **1946** | 1,616 | 19,61,948 | 1,27,17,762 |
| **1947** | 1,811 | 18,40,784 | 1,65,62,666 |

## *ఐ.యన్.ఏ. పై విచారణ:*

బోస్ నిర్మించిన ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన వందలాది మంది ఖైదీలపై ప్రభుత్వం బహిరంగ విచారణ చేపట్టింది. శిక్షలు విధించసాగింది. ఈ విచారణలకు, శిక్షలకు వ్యతిరేకంగా ప్రజాఆందోళన బద్దలయ్యింది. ప్రత్యేకించి కలకత్తాలో ఈ పోరాటం మిలిటెంటుగా సాగింది. విద్యార్థులు, కార్మికులు వీరోచితంగా వీధి పోరాటాలు చేసారు. కాల్పులలో 84మంది చనిపోయారు. 300మంది గాయపడ్డారు.

బోస్ నిర్మించిన ఐ.యన్.ఏ. వాస్తవానికి బ్రిటీషు సామ్రాజ్యవాదాన్ని భౌతికంగా దెబ్బతీయలేక పోయింది. కానీ, ప్రజలు దాన్ని తమ విముక్తి సైన్యంగా గుర్తించారు. అందువలన సార్వత్రికంగా నిరసన వ్యక్తమైంది. 20వేల వరకూవున్న ఐ.యన్.ఏ. ఖైదీలవలన భవిష్యత్తులో రాగల ముప్పు గురించి బ్రిటీషు ప్రభుత్వం ఆందోళన చెందసాగింది. పైగా ఈ ఐ.యన్.ఏ. తిరుగుబాటు భావాలు మిలటరీలో వ్యాప్తి చెందుతున్నవన్న ఆందోళన ప్రభుత్వానికి పట్టుకుంది.

## *రాయల్ నావికా దళం తిరుగుబాటు:*

1946 ఫిబ్రవరి 18-23లలో రాయల్ నావికా దళం తిరుగుబాటు చేసింది. 'తల్వార్' నౌకలో బొంబాయి రేవులో ప్రారంభమైన సమ్మె అన్ని రేవులకూ వ్యాపించి పోయింది. ఫిబ్రవరి 22 నాటికి 20 రేవులలో 78 ఓడలలో మొత్తం 20,000 మంది నావికా సిబ్బంది తిరుగుబాటులో చేరారు. నావికులకు మద్దతుగా సి.పి.ఐ. పిలుపు మేరకు బొంబాయి కార్మికులు సాధారణ సమ్మె చేసారు. కాంగ్రెస్, లీగ్‌లు వ్యతిరేకించినా ఈ సమ్మెలో 30,000 మంది కార్మికులు పాల్గొన్నారు. బారికేడ్లు నిర్మించుకుని వీధిపోరాటాలు చేసారు. 228 మంది కాల్పులలో మరణించారు. 1046 మంది గాయపడ్డారు. కాంగ్రెస్ ఈ సమ్మెను బహిరంగంగా



*నిర్ణయాన్ని నిర్దేశిస్తున్నది."*[28] అంటూ నెహ్రూ ఆ తీర్మానాన్ని విమర్శించాడు.

పచ్చి మితవాదిగా పిలవబడే రాజాజీ నెహ్రూతో ఏకీభవించాడు. విభేదాలు ఎంతగా తీవ్రమయ్యాయంటే రాజాజీ కాంగ్రెస్‌కు రాజీనామా చేసాడు. నెహ్రూనీ, అజాద్‌నీ గాంధీ రాజీనామా చేయమని ఆదేశించాడు. గాంధీని వ్యతిరేకించి ఏకాకులు కాలేని నెహ్రూ, అజాద్ తదితరులు కూడా గాంధీని సమర్ధించక తప్పలేదు. "క్విట్ఇండియా" తీర్మానాన్ని నెహ్రూనే స్వయంగా ప్రతిపాదించవలసి వచ్చింది. ఆగస్టు 8న క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించబడింది. గాంధీ "డు ఆర్ డై" అని పిలుపిచ్చాడు. తీర్మానం చేసారే తప్ప ఎలాంటి ఆందోళనా కార్యక్రమాన్నీ రూపొందించలేదు. పైగా తీర్మానం చేసిన మర్నాడే గాంధీ వైస్రాయిని కలవడానికి వెళ్ళాడు (వైస్రాయి గాంధీని కలవడానికి నిరాకరించాడు). ఎలాంటి ఆందోళనా కార్యక్రమం చేపట్టే వుద్దేశం అసలు లేనేలేదు. బ్రిటీషు ప్రభుత్వం వెంటనే విరుచుకుపడి దేశ వ్యాప్తంగా అరెస్టులు సాగించింది. దిగువస్థాయి వరకూగల కాంగ్రెస్ నాయకత్వాన్నంతటినీ జైళ్ళలో కుక్కింది. ఆనాటి పరిస్థితులలో ఎలాంటి ఆందోళనా కార్యక్రమం రూపొందించకుండా కేవలం పిలుపిచ్చి వూరుకోవడం, బడా బూర్జువావర్గ ప్రయోజనాలదృష్ట్యా అత్యద్భుతమైన ఎత్తుగడగా పేర్కొంటూ కోశాంబి యిలా రాసాడు:

***"…..ఒకవేళ యుద్ధంలో బ్రిటన్ గెలిస్తే కాంగ్రెసు జపాన్‌కు సానుకూలంగా వ్యవహరించలేదని స్పష్టంగానే వుంది: భారతదేశాన్ని ఆక్రమించడంలో ఒకవేళ జపాను విజయవంతమైతే (జపాను వెంటనే పూర్తి స్థాయిలో దాడి చేసి వుంటే వాలు మొత్తం రక్షణ వ్యవస్థగా చెప్పబడేదంతా కుప్పకూలేది.) కాంగ్రెసు బ్రిటీషుకు సాయం చేసిందని వాళ్ళు అనలేరు."***[29]

అంతేగాదు, గాంధీకి ప్రజలనాడి బాగా తెలుసును. యుద్ధక్రమంలో పెరుగుతున్న ప్రజా అసంతృప్తి, సోషలిస్టులు తదితరులు చేస్తున్న స్వాతంత్ర్యం కావాలనే ఆందోళనా, బోస్ ఐ.యన్.ఏ. కార్యకలాపాలు దేశంలో ఒక బ్రహ్మాండమైన ప్రజావెల్లువకు దారితీయక తప్పదని గ్రహించాడు. కట్టలు తెంచుకువచ్చే ప్రజావెల్లువకు అడ్డునిలిచి అప్రతిష్ట పాలయ్యేకన్నా నామమాత్రంగానన్నా పోరాటానికి పిలుపునివ్వడం ఉత్తమంగా భావించాడు. కాంగ్రెస్ ప్రభుత్వాల అణచివేత, అవినీతి, ఆశ్రితపక్షపాతాల వలన కలిగిన అప్రతిష్ట మొత్తం పోవడమేగాక, పోరాటం చేయకుండానే బ్రహ్మాండమైన విప్లవ పోరాటానికి నాయకత్వం వహించిన యోధులుగా తరువాతికాలంలో కాంగ్రెస్ నాయకత్వం ప్రతిష్ట సంపాదించుకోగలిగింది. మొత్తం జాతీయోద్యమ కాలమంతటిలోనూ, ఏ దశలోనూకూడా ప్రజల నాడిని పట్టుకోవడంలోగానీ, ఆయా పరిస్థితుల కనుగుణమైన ఎత్తుగడలను రూపొందించుకోవడంలోగానీ కార్మికవర్గపార్టీ సి.పి.ఐ. కన్నా దళారీ బూర్జువావర్గ నాయకత్వమే అన్నివిధాలా ముందు వుండేది. 'క్విట్ ఇండియా' ఉద్యమం విషయంలో అది మరింత స్పష్టంగా కనబడుతుంది.

పిలుపిచ్చి కాంగ్రెస్ నాయకత్వమంతా జైళ్ళలో కూర్చుంది. పిలుపందుకున్న ప్రజలకు నిర్దేశించిన కార్యక్రమమేదీ లేదు. ప్రజలు ఎక్కడికక్కడ తమకు తోచినరీతిలో పోరాడారు. ఆగస్టు నుండి దాదాపు 10నెలలపాటూ దేశంలో ప్రభుత్వం అనేది ఒకటుందా అనే పరిస్థితి

ఏర్పడింది. ప్రజలు ఎక్కడికక్కడ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయసాగారు. కమ్యూనికేషన్ల వ్యవస్థను బాగా దెబ్బతీసారు. మొదటి దశలో నగరాలలో పెల్లుబికిన పోరాటం మెల్లగా గ్రామాలకు పాకింది. సి.యస్.పి., ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు అజ్ఞాతవాసంలో వుండి పోరాటానికి వీలయినంతమేరకు నాయకత్వం వహించారు. పట్టణ మధ్యతరగతి, విద్యావంతులు ఈ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. బీహారు, యు.పి., మిడ్నపూర్, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్నాటకలలో ఉద్యమం ఉధృతం కాసాగింది. యు.పి., బీహార్‌లలో 1944 వరకూ గెరిల్లా పోరాటంకూడా సాగింది.

బీహార్‌లోని కిసాన్ సభ బలంగా వుండిన ప్రాంతాల్లో ప్రత్యేకించి పోరాటం ఉధృతంగా సాగింది. కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంతో సహకరించే వైఖరి తీసుకున్నప్పటికీ కిసాన్‌సభ కార్యకర్తలు పెద్ద ఎత్తున సోషలిస్టు నాయకులతో పోరాటంలో పాల్గొన్నారు. ఉత్తర మధ్య బీహార్‌లలోని పది జిల్లాలలో దాదాపు 80% పోలీసు స్టేషన్లు తిరుగుబాటుదార్ల వశమయ్యాయి లేదా ఖాళీ చేయబడ్డాయి. తూర్పు యు.పి. బీహార్‌లలో వుద్యమం ఉధృతంగా సాగింది. పెద్ద ఎత్తున పోలీసు మిలిటరీ బలగాలు సాగించిన దమనకాండ తరువాత కూడా 1944 వరకు గెరిల్లా చర్యలు కొనసాగాయి. ఈ ప్రాంతాల్లో స్థానిక ప్రభుత్వాలు ఏర్పరచుకుని తిరుగుబాటుదార్లు జయప్రకాశ్ నారాయణ్, లోహియాలు నేపాల్ సరిహద్దులలో ఏర్పాటుచేసిన తాత్కాలిక భారత ప్రభుత్వంతో సంబంధాలు పెట్టుకుని పనిచేసారు.

మిడ్నాపూర్‌లోని తాముల్క్‌లో, తామ్రలిప్తలో జాతీయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. తామ్లుక్, మహిషాదల్, సుతాహతా, నందిగ్రాం, బాగబన్పూర్‌లలో పోలీసు స్టేషన్లపై పలు దాడులు జరిపారు.

ఒరిస్సాలోని బాలాసోర్‌లో, రక్తవాహిని పేరిట స్థానిక విప్లవ సంస్థ పోరాటం నడిపింది. కోరాపుట్‌లో పెద్ద ప్రజా వెల్లువ ఏర్పడింది. జైపూర్ జమిందారీకి వ్యతిరేకంగా కౌలు నిరాకరణ వుద్యమాలు, రిజర్వు అడవుల ఆక్రమణ, పోలీసు స్టేషన్లపై దాడులు విస్తృతంగా జరిగాయి. తాల్చేర్‌లో 1943 వరకు గెరిల్లా పోరాటాలు కొనసాగాయి. అక్కడ ఏర్పడిన చాసీ-మోలియా(రైతు-కూలీ)రాజ్ తాల్చేర్ పట్నాన్ని 1942 సెప్టెంబర్ 7న ముట్టడించారు. ఈ ముట్టడిని తిప్పికొట్టడానికి సైన్యానికి విమానాల సాయం అవసరమైంది.

తూర్పు భారత దేశంలోని పోరాటం ప్రధానంగా రైతాంగ పోరాటం కాగా బొంబాయి ఏజెన్సీలో విద్యావంతులైన మధ్యతరగతి ప్రధానంగా పోరాటంలో పాల్గొంది. అరుణ అసఫ్ అలీ వంటి సోషలిస్టు నాయకుల నేతృత్వంలో పలు విప్లవ చర్యలు జరిగాయి. ఇంకా ఖాందేష్, సతారా, జంబుసర్ ప్రాంతాల్లో కూడా రైతాంగ తిరుగుబాట్లు జరిగాయి. కర్నాటకలో పెద్ద ఎత్తున కమ్యూనికేషన్లు, రైల్వేల వ్యవస్థపై దాడి జరిగింది.

దేశ వ్యాప్తంగా పెల్లుబికిన యీ తిరుగుబాట్ల వెల్లువను సమన్వయంతో నడపగలిగిన కేంద్రీకృత నాయకత్వం లేకపోవడం వలన ప్రభుత్వం ఫాసిస్టు దమనకాండతో అణచివేయగలిగింది.





సిఫారసు చేసింది. కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు రాజీనామా చేసారు.

"క్విట్ ఇండియా" ఉద్యమ కాలంలో కాంగ్రెస్ విధానానికి భిన్నంగా సి.పి.ఐ. పనిచేసిందనేది ప్రధానమైన ఆరోపణ. పాకిస్థాన్ డిమాండును సి.పి.ఐ. బలపరచడమనేది కూడా కాంగ్రెస్‌కు మింగుడు పడలేదు. అయితే ఈ రెండు అంశాలలోనూ దాదాపు కమ్యూనిస్టుల వైఖరినే తీసుకున్న రాజగోపాలాచారివంటి వారిని నాయకత్వ స్థానాల్లోకి తెచ్చారు. కమ్యూనిస్టు పార్టీని దెబ్బతీయడానికి అనువైన వాతావరణం వుందిగాబట్టి ఆ అవకాశాన్ని కాంగ్రెస్ నాయకత్వం వాడుకుంది. దళారీ బూర్జువావర్గం తన ప్రధాన డిమాండ్లను సాధించుకునే పరిస్థితి కనుచూపుమేరలో కనపడుతున్నందున సి.పి.ఐ.ని వదుల్చుకోవడమూ, రాజకీయంగా దానిని ఏకాకిని చేయడమూ చాలా అవసరంగా అది భావించింది.

కమ్యూనిస్టులను దేశద్రోహులుగా పేర్కొంటూ కాంగ్రెస్ నాయకత్వం తీవ్రస్థాయిలో దాడి సాగిస్తుండగా (భౌతిక దాడులతో సహా ) పి.సి.జోషి కాంగ్రెస్ నాయకత్వం పట్ల విధేయతను చాటుకుంటూ, అత్యంత అవమానకరమైన రీతిలో గాంధీ పాదాలముందు సాగిలపడ్డాడు. కాంగ్రెస్ నుండి బహిష్కరింపబడ్డాక కూడా సిగ్గువిడిచి ఐక్యతకోసం ప్రాకులాడాడు.

***"మేం సగర్వంగా సభ్యులమైన మన అత్యున్నత రాజకీయ సంస్థకు కురువృద్ధుల వంటి రాజకీయ నాయకులు మీరు. దయార్ద్రహృదయం, సహిష్ణు మనసు మీకు సహజంగా వుండవలసినవి, కానీ, భారతదేశంలో వుండేవేవీ వుండాల్సిన విధంగా వుండవు. మాతో ఎంత తీవ్రంగా విభేదించిన వాడైనప్పటికీ మా పార్టీని ఏ సహదేశస్తుడూ ఇప్పటి వరకు నిందించనట్టు, దేశద్రోహుల పార్టీయని మీరు అన్నారు. మేం బ్రిటీషువాళ్ల కోసం ఈ దేశానికి ద్రోహం చేశామని ప్రజలకు మీరు చెబుతున్నారు. అటువంటి సమర్థనతోనే మీరు జపానీయులకు దేశాన్ని అమ్మజూపారని మేమూ అనవచ్చు. కానీ మేమలా అనం ఎందుకంటే అది అసత్యం కాబట్టి, కుక్క కాటుకు చెప్పుదెబ్బ కమ్యూనిస్టుల పద్ధతికాదు. అది ఆటవిక న్యాయం."*** [49]

***"మీరూ మా పార్టీని నిందించిన కొద్దీ మేము సహనమే వహిస్తాం. ఎందుకంటే ఈ దేశానికి అగ్రనాయకులైన మీరు రాజకీయ చర్చ చేయడానికి బదులు రాజకీయ తిట్లకు లంకించుకుంటే, మీ కార్యాచరణ పథకాలన్నీ ఒకరితో ఒకరు పోట్లాడుకోవడానికి తప్పితే బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా ఉమ్మడి పథకం గురించి మీరు కనీసం ఆలోచించను కూడా ఆలోచించపోతే అది మన దేశభవిష్యత్‌కు ఎంత నష్టదాయకమో తెలుసు కనుక."*** [50]

యుద్ధానంతర కాలంలో సి.పి.ఐ. ప్రజా యుద్ధకాలంలో తానవలంభించిన తప్పుడు ఎత్తుగడల వలన రాజకీయంగా చొరవను కోల్పోయింది. ఇక ఎంతమాత్రం భారత దేశాన్ని పాలించలేని నిస్సహాయ స్థితిలోకి బ్రిటీషు ప్రభుత్వాన్ని నెట్టేసిన యుద్ధానంతర విప్లవ వెల్లువలో సి.పి.ఐ. దాదాపుగా ప్రేక్షకపాత్ర నిర్వహించవలసి వచ్చింది.

## *సమ్మెల వెల్లువ:*

యుద్ధానంతరకాలంలో దేశవ్యాప్తంగా కార్మికవర్గ పోరాటలు పెల్లుబికాయి. మిలిటెంట్

ప్రత్యక్ష పాలనను అసాధ్యం చేసింది. ఫలితంగా వలస వాదులు దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలకు అధికారాన్ని బదలాయించి తమ ప్రయోజనాలను కాపాడుకున్నారు. ఇలా దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలు సామ్రాజ్యవాదంతో కుమ్మక్కై అధికార మార్పిడి జరుపుతుండగా పార్టీ ప్రేక్షక పాత్ర వహించవలసి వచ్చింది. యుద్ధానంతర కాలంనుండి కాంగ్రెస్ నాయకత్వం కమ్యూనిస్టు పార్టీపై దాడి సాగిస్తూనే వచ్చింది. అయినా పార్టీ మితవాద అవకాశవాద నాయకత్వం సిగ్గువిడిచి కాంగ్రెస్‌తో ఐక్యతనే వాంఛించింది. అధికార మార్పిడిని రాజకీయ స్వాతంత్ర్యంగానే గుర్తించింది.

## యుద్ధానంతర విప్లవ వెల్లువ

యుద్ధం దాదాపు ముగియ వస్తుండగానే 1945 జూన్ లో కాంగ్రెస్ నాయకులంతా విడుదలయ్యారు. "క్విట్ ఇండియా" ఉద్యమాన్ని ఖండించినప్పటికీ రెండున్నరేళ్ళు జైల్లో గడిపి వచ్చిన పోరాట యోధులుగా కాంగ్రెస్ నాయకులు గుర్తింపు పొందారు. పైగా క్విట్ ఇండియా ఉద్యమాన్ని యిప్పుడు తమదేనని వాళ్ళు చెప్పుకోవడం మొదలుపెట్టారు. ప్రభుత్వంతో చర్చలు సాగించడం మొదలైంది. లీగ్ పాకిస్థాన్ డిమాండుపై పట్టుపట్టడంతో చర్చలు ఒక కొలిక్కిరాలేదు. బ్రిటన్ ప్రభుత్వం, వైశ్రాయితప్ప మిగిలినవారంతా భారతీయులేవుండే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నించ సాగింది. అయితే యింకా అది అధికారం మార్పిడి చేయడానికి సిద్ధం కాలేదు. 1945 ఆగస్టులో జపాన్ సరెండరయింది.

నైఋతి ఆసియా అంతటా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వెల్లువ ప్రారంభమైంది. ప్రత్యేకించి వియత్నాం, ఇండోచైనాలలో పోరాటాలు పురోగమించసాగాయి. భారత దేశంలోకూడా క్రమంగా మరోవిప్లవ వెల్లువ బద్దలు కావడానికి సిద్ధంగావుంది. అయితే కాంగ్రెస్ యిక ఎలాంటి పోరాటాలకూ సిద్ధంగాలేదు. సి.పి.ఐ. నాయకత్వం యుద్ధానంతర వెల్లువ గురించి అసలు ఆలోచించే స్థితిలో లేనేలేదు. కాంగ్రెస్ నాయకులు విడుదలైన వెంటనే సి.పి.ఐ.పై దాడి ప్రారంభించారు. పలు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు కాంగ్రెస్‌నుండి కమ్యూనిస్టులను బహిష్కరించాలని తీర్మానించాయి. జోషి గాంధీపట్లా, కాంగ్రెస్‌పట్లా తన భక్తి ప్రపత్తులను చాటుకోవడంద్వారా కాంగ్రెస్‌వాదులను శాంతింపజేసే ప్రయత్నాలు చేసి విఫలమయ్యాడు.

*"భారత స్వాతంత్ర్య పతాకాన్ని నాటింది కాంగ్రెస్, దేశభక్తిలో మేం మా మొదటి పాఠాలు కాంగ్రెసు నాయకుల నుండే నేర్చుకున్నాం. అటువంటిది ఈ రోజు కాంగ్రెసు వాళ్లే, ఏ లక్ష్యం మా జీవితపు ప్రధాన ఆశయంగా మలుచుకోవడం వాళ్ళు మాకు నేర్పారో ఆ లక్ష్యంకోసం భుజం భుజం కలిపి పోరాడే గౌరవాన్ని మాకు నిరాకరిస్తున్నారు. మాకు కాంగ్రెసే మాతృసంస్థ, దాని నాయకులు మాకు రాజకీయపరంగా తండ్రులు, దాని అనుచరులు మా సహచరులు."*[48]

క్విట్ ఇండియా కాలంలోని కమ్యూనిస్టుల కార్యకలాపాలను విచారించడానికి కాంగ్రెస్ ఒక కమిటీని ఏర్పరచింది. నెహ్రూ నాయకత్వంలోని ఆకమిటీ సి.పి.ఐ.ని బహిష్కరించమని





1943 ముగిసేవరకూ పోలీసు కాల్పులలో దాదాపు 10 వేలమంది మరణించారు. ప్రభుత్వం అత్యంత క్రూరంగా పోరాటాన్ని అణచడానికి ప్రయత్నించింది. కనీసం 57 బెటాలియన్‌ల సైన్యాన్ని ప్రభుత్వం యీ అణచివేత కోసం వుపయోగించింది. చివరికి వైమానిక దళం మరతుపాకులతో ప్రజలపై కాల్పులు జరపడానికి కూడా జంకలేదు. పాట్నా, భగల్పూర్, బీహార్‌లోని మాంగేర్, బెంగాల్‌లోని నాడియా, తామ్లుక్, ఒరిస్సాలోని తాల్చేర్‌లలో పోరాటాన్ని అణచివేయడానికి వైమానిక బలాన్ని వుపయోగించారు.

ఈ కాలంలో 208 పోలీసు ఔట్‌పోస్టులు, స్టేషన్లు, 332 రైల్వేస్టేషన్లు, 945 పోస్టాఫీసులు ప్రజల ఆగ్రహానికి ధ్వంసమయ్యాయి. స్పాంటేనియస్‌గా వచ్చిన ఈ బ్రహ్మాండమైన విప్లవ పోరాటం నాయకత్వం లేకపోవడంవలన క్రమంగా 1943 చివరికల్లా సద్దుమణగసాగింది.

"డు ఆర్ డై" అని పిలుపిచ్చిన గాంధీ, "క్విట్ ఇండియా" తీర్మానం చేసిన కాంగ్రెస్ నాయకత్వం జైలునుండి ఈ ఉద్యమాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పేరిట జరుగుతున్న ఈ పోరాటానికీ కాంగ్రెస్‌కూ ఏ సంబంధమూ లేదని కాంగ్రెస్ నాయకత్వం పదేపదే ప్రకటించింది. (అయితే యుద్ధానంతరం జైలునుండి విడుదలైన కాంగ్రెస్ నాయకులు యీ పోరాటాన్ని నడిపిన యోధులం తామేనంటూ ఏ సిగ్గూలేకుండా ప్రకటించుకున్నారు.)

ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనా ఎత్తుగడలు అనుసరిస్తున్నందువలన, యిక బ్రిటీషు ప్రభుత్వంతో ఎలాంటి ఘర్షణ వుండరాదన్న తప్పుడు వైఖరి కారణంగానూ, వేగంగా సంభవిస్తుండిన జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను వెంట వెంటనే విశ్లేషించి ఎప్పటికప్పుడు తగు ఎత్తుగడలు చేపట్టగల శక్తి లోపించబడడం వలనా బ్రహ్మాండమైన ఈ ప్రజావెల్లువకు సి.పి.ఐ. దూరంగా నిలబడడం మాత్రమే కాదు వ్యతిరేకంగా నిలిచింది. ఈ పిలుపు నిచ్చినందుకు కాంగ్రెస్‌ను తప్పుపట్టింది. ఈ పోరాటానికి తమకు చేతనైనంతవరకు నాయకత్వం వహించిన సి.యస్.పి., ఫార్వార్డ్ బ్లాక్‌లపై ధ్వజమెత్తింది.

*"నిజాయితీపరులే అయిన మూఢ దేశభక్తులు ఈ ప్రజా ప్రభంజనాన్ని దేశ స్వాతంత్ర్యానికై కాంగ్రెసు చేస్తున్న పోరాటంలాగా నిర్వహించి నాయకత్వం వహించ చూస్తున్నాయి"*

*"ప్రస్తుత జాతీయ వెల్లువ వెళుతున్న మార్గం దేశ విముక్తికీ స్వాతంత్ర్యానికీ దారితీయదు. అది ఆత్మహత్యా సదృశ్యమైనది. అది దేశం యొక్క అనుల్లంఘనీయమైన రక్షణను నాశనం చేసి అనివార్యంగా అంతర్గత కల్లోలానికి, అరాచకానికి, దోపిడీలకూ దహనకాండకూ దారితీస్తుంది. దేశభక్తి పేరుతో పంచమాంగ దళాలకు ప్రజా పునాదిని కలిగిస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకూ పటిష్టమైన జాతీయ రక్షణ ఏర్పాటుకూ సాధనమైన ప్రజా ఐక్యతా మూలాలనే దెబ్బతీసే మార్గమది".*[30]

దేశమెదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితికి పరిష్కారం ***"గాంధీ మహాత్ముని విడుదల, జాతీయ ప్రభుత్వం ఏర్పాటు"*** అంటూ పార్టీ అదే పనిగా ప్రచారం చేయసాగింది.

***"ఈ విపత్కర పరిస్థితి నుండి బయటపడేందుకు ఒకే ఒక మార్గం ..... ప్రజలపైనా***

*కాంగ్రెస్‌పైనా నిర్బంధపు దాడిని ఆపివేయడం, గాంధీని, కాంగ్రెసు నాయకులను విడుదల చేయడం, కాంగ్రెసుపై నిషేధాన్ని ఎత్తివేయటం, యునైటెడ్ నేషన్స్‌తో సన్నిహిత సంబంధంలో వుంటూ దేశ స్వాతంత్ర్యం కోసం, రక్షణ కోసం ప్రజలను కదిలించడానికి, ఐక్య పరచడానికి సంపూర్ణ అధికారం కలిగిన దృఢనిశ్చయంతోవున్న తాత్కాలిక జాతీయ ప్రభుత్వ ఏర్పాటు కోసం కాంగ్రెసుతోనూ, ఇతర రాజకీయ పార్టీలతో – ముఖ్యంగా ముస్లింలీగుతో చర్చలను ప్రారంభించడం.”*[31]

గాంధీని కాంగ్రెస్ నాయకులనూ విడుదల చేయాలంటూ సి.పి.ఐ.ఆందోళన చేసింది. ముస్లింలీగ్ పాకిస్థాన్ డిమాండును (1940లాహోర్ సమావేశంలో ముస్లింలీగ్ పాకిస్థాన్ కావాలని మొదటిసారిగా తీర్మానించింది) కాంగ్రెస్ ఆమోదించాలని కోరింది. కాంగ్రెస్-లీగ్‌లు కలసి జాతీయ ప్రభుత్వాన్ని (బ్రిటీషు ప్రభుత్వానికి లోబడే) ఏర్పాటుచేయాలనీ కోరింది.

యుద్ధ అవసరాల దృష్ట్యా కార్మికవర్గం సమ్మెలకు దిగరాదనే పాలసీ చేపట్టింది. ఉత్పత్తిని పెంచాలనే కాంపెయిన్ తీసుకుంది. తిండిగింజల కొరతకు పరిష్కారంగా నల్లవ్యాపారులకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది.

## సి.పి.ఐ. మొదటి కాంగ్రెస్

1943 మే 23 - జూన్ 1 తేదీలలో సి.పి.ఐ. మొదటి కాంగ్రెస్ బొంబాయిలో జరిగింది. ఈ కాంగ్రెస్‌కు 139 మంది ప్రతినిధులు హాజరయ్యారు. (139 మంది ప్రతినిధులలో 86 మంది మేధావి వర్గానికి చెందినవారు; 25 మంది రైతాంగం నుండి వచ్చినవారు ; 22 మంది పారిశ్రామిక కార్మికవర్గం; 15 మంది మహిళలు) కాంగ్రెస్ రాజకీయ తీర్మానాన్ని, నిబంధనావళిని ఆమోదించింది. ఈ కాంగ్రెస్ వల్ల సి.పి.ఐ. పాలసీలో ఎలాంటి మార్పు రాలేదు. మొట్టమొదటి సారిగా దేశవ్యాప్తంగా వున్న పార్టీ కార్యకర్తలందరికీ ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్ జరగడమనేదే విశేషం.

సోవియట్ రష్యా స్టాలిన్‌గ్రాడ్ యుద్ధంలో హిట్లర్ సేనలపై నిర్ణయాత్మక విజయాన్ని సాధించడంతో మొత్తంగా యుద్ధపరిస్థితి మారిపోయింది. ఫాసిజం ఓటమి అనివార్యమని స్పష్టమైంది. ఈ విజయం జర్మనీకే గాక జపాన్ ఫాసిజానికి కూడా పెద్ద దెబ్బగా పరిణమించింది. స్టాలిన్‌గ్రాడ్ విజయాన్ని రెండవ ప్రపంచ యుద్ధంలో ముఖ్యమైన మలుపుగా పేర్కొంటూ మావో యిలా రాసాడు:

*“స్టాలిన్‌గ్రాడ్ రక్షణకై సాగిన యుద్ధం తర్వాత పరిస్థితి కిందటి సంవత్సరం పరిస్థితికి పూర్తిగా విరుద్ధంగా వుంటుంది. ఒక పక్క సోవియట్ యూనియన్ తన రెండవ శీతాకాలపు ఎదురుదాడిని పెద్దెత్తున ఆరంభిస్తుంది. బ్రిటన్, అమెరికాలు ఇక రెండవ రంగాన్ని ఆరంభించడంలో జాగు చేయలేవు. (ఖచ్చితమైన తేదీ ముందుగా చెప్పలేకపోయినా). మరోవైపు యూరప్ ప్రజలు తిరుగుబాటు జరపడానికి సిద్ధంగా వుంటారు. మరోపక్క, జర్మనీ, యూరప్‌లోని*



దళారీ బూర్జువా గుత్తాధిపత్యాన్నిగాని బద్దలు చేయడానికి సిద్ధంగాలేని పార్టీ నాయకత్వం బోస్‌తో, సి.యస్.పి.తో ఐక్యతను వదులుకోవడానికి సిద్ధమైంది.

యుద్ధానికి ముందు సి.యస్.పి., బోస్‌లు ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన కార్యక్రమాల్లో చురుగ్గా కలిసి పనిచేసారు. రష్యా వైఖరిని సమర్థించారు. అయితే రష్యా హిట్లర్‌తో నిర్యుద్ధ సంధిని చేసుకోడాన్ని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. కానీ యుద్ధం ప్రారంభమైన తరువాత యుద్ధ వ్యతిరేక కార్యక్రమాలు కాంగ్రెస్ నాయకత్వానికి యిష్టం లేకపోయినా చేపట్టాలని ముందుకు వచ్చారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కాంగ్రెస్ ద్వారాతప్ప విడిగా ఏ పోరాటం చేపట్టినా తప్పేనని వాదిస్తూ వచ్చింది. అయితే ప్రజా యుద్ధ కాలంలో కమ్యూనిస్టు పార్టీ ఒక కొసకు కొట్టుకుపోతే సి.యస్.పి. మరొకొసకు కొట్టుకుపోయి ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన ఆవశ్యకతను పూర్తిగా విస్మరించింది. ఇలా ప్రజా యుద్ధ కాలంలో సి.యస్.పి., సి.పి.ఐ.లు పరస్పర విరుద్ధ వైఖరులు చేపట్టాయి.

ఇక బోస్ యుద్ధ కాలంలో కమ్యూనిస్టుల సహాయంతోనే దేశం నుండి తప్పించుకుని రష్యాకు చేరుకున్నాడు. సైన్యాన్ని నిర్మించి దేశాన్ని విముక్తి చేయాలన్న ఆయన పథకాలకు ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనలో వున్న రష్యానుండి సహాయం లభించలేదు. ఇకప్పుడు ఫాసిస్టు జర్మనీ సహాయాన్ని అర్థించాడు. బోస్ మొదటినుండీ అంతర్జాతీయ జాతీయ పరిణామాలను అర్థం చేసుకోవడంలో గందరగోళ పడడం కనబడుతుంది. ప్రజా యుద్ధ కాలంలో బోస్ ఫాసిస్టుల సహాయాన్ని అర్థించడం ఆత్మహత్యాసదృశ్యమైన ఘోరమైన తప్పు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్న సాదాసీదా వైఖరితో ఫాసిజంతో ఐక్యసంఘటనకు దిగి ఫాసిస్టుల విజయం దేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించగలదని ఆశించడం కన్నా అవివేకం మరొకటుండదు. కావున బోస్ వుద్దేశాలు ఎలాంటివైనా ప్రజాయుద్ధ కాలంలో అతడు చేపట్టిన ఎత్తుగడలు ఫాసిజానికి తోడ్పడేవి. అయితే ఫాసిస్టుల కూటమిలో వుంటూ కూడా బోస్ తాను నిర్మించిన ఐ.యన్.ఏ.కు రష్యా సేనలతో పోరాటానికి దిగరాదని సూచించడం గమనించవలసిన విషయం.

క్విట్ ఇండియా వుద్యమ కాలంలో సి.యస్.పి., ఫార్వార్డ్ బ్లాక్‌లు తమకు చేతనైన మేరకు చేతనైన పద్ధతులలో ప్రజలకు నాయకత్వం వహించడానికి ప్రయత్నించాయి. ప్రజా యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారన్న పేరిట దేశభక్తితో జాతీయ విముక్తి కోసం జరుగుతున్న యీ పోరాటాలను పార్టీ వ్యతిరేకించడమేగాక సి.యస్.పి., ఫార్వార్డ్ బ్లాక్‌లను ఫాసిస్టుల పంచమాంగ దళంగా, విచ్ఛిన్నకారులుగా, విద్రోహులుగా దుమ్మెత్తి పోసింది. నిజానికి ఆనాడు జాతీయోద్యమంలో కమ్యూనిస్టు పార్టీకి ఏదో ఒక మేరకు నిలకడైన మిత్రులైన సి.యస్.పి., బోస్‌లను శత్రువులుగా చూసింది. కాంగ్రెస్, లీగ్‌ల ప్రతీఘాతుక నాయకత్వాన్ని జాతీయ నాయకత్వంగా దేశాన్ని సంక్షోభాన్నుండి కాపాడగల వారిగా భావించింది. యుద్ధానంతర కాలంలో దళారీ బూర్జువా వర్గం అధికార మార్పిడి కనుచూపుమేరలో వుండగా కమ్యూనిస్టులపై దాడి ప్రారంభించేసరికి కమ్యూనిస్టు పార్టీ ఏకాకిగా నిలవవలసి వచ్చింది.

యుద్ధానంతర కాలంలోని బ్రహ్మాండమైన ప్రజా పోరాటాల వెల్లువ సామ్రాజ్యవాద

ఎన్నికయ్యాడు. మే 1 నాటికి పార్టీ సభ్యత్వం 15,563; ట్రేడ్ యూనియన్ సభ్యత్వం 3,01,400; కిసాన్‌సభ సభ్యత్వం 3,85,370; విద్యార్థులు 39,155; మహిళలు 41,100; బాలలు 9,000; వలంటీర్లు 31,166 గా కార్యదర్శి నివేదిక పేర్కొంది.

ప్రజాయుద్ధకాలమంతటా సి.పి.ఐ. నాయకత్వం బ్రిటీషు ప్రభుత్వానికి బేషరతుగా సహకరించే వైఖరిని చేపట్టడం వలన పార్టీ రాజకీయంగా పూర్తిగా ఏకాకి అయిపోయింది, ప్రతిష్టను కోల్పోయింది. అయితే యిదే కాలంలో అది పార్టీ నిర్మాణాన్ని, ప్రజాసంఘాలనూ, విస్తరింపజేసుకోగలిగింది. ఈ విస్తరణ పార్టీ అనుసరిస్తున్న రాజకీయ పంథా సరైనదనడానికి నిదర్శనమని పి.సి.జోషి చెప్పుకున్నాడు. బ్రహ్మాండమైన ప్రజా వెల్లువలో దేశవ్యాప్త పీడిత ప్రజానీకానికి తిరుగులేని నాయకునిగా అవతరించే అవకాశాలను చేజార్చుకుని యీ కొద్దిపాటి విస్తరణకు సంబరపడడం హాస్యాస్పదం. పైగా యీ విస్తరణ కూడా రాజకీయ రంగంలో కాంగ్రెస్‌లేని పరిస్థితులలో, లీగలిస్ట్, అవకాశవాద రాజకీయాల పునాదులపై జరిగిన బలహీనమైన విస్తరణేననే విషయాన్ని విస్మరించరాదు.

**సి.యస్.పి., బోస్‌లతో సి.పి.ఐ. సంబంధాలు:** సి.యస్.పి. ప్రధానంగా పెట్టీబూర్జువా పార్టీ. సి.యస్.పి.లో రాజకీయ సైద్ధాంతిక ఐక్యత లేనిమాట నిజమే. మార్క్సిజం, శాస్త్రీయ సోషలిజాలను అంగీకరిస్తుండే జయప్రకాశ్ నారాయణ్, నరేంద్రదేవ్ తదితరుల నుండి రెండవ ఇంటర్నేషనల్ కోవకు చెందిన సంస్కరణవాద సోషలిస్టు భావాలు కలిగిన వారివరకు అందులో వుండేవారు. అయితే సి.యస్.పి. ఏర్పాటు నేరుగా జాతీయోద్యమంపై గాంధీ నాయకత్వం పట్ల భ్రమలు తొలిగి, అక్టోబరు విప్లవ కమ్యూనిజాలపట్ల ఆసక్తి పెరిగిన పరిస్థితుల నుండి ఏర్పడింది. సామ్రాజ్యవాద వ్యతిరేకత, బూర్జువా జాతీయవాద దేశభక్తి కలిగిన శక్తులు సి.యస్.పి.లో సమీకృతులయ్యారు. ఆ కాలంలో దళారీ బూర్జువా వర్గం సైతం కమ్యూనిజం, సోషలిజాల పట్ల ఆకర్షణను సొమ్ము చేసుకోవడానికి నెహ్రూను కూడా "సోషలిస్టు"గా నిలిపిన విషయం విస్మరించరాదు.

బోస్ తొలుత ఎలాంటి భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్నయినా వ్యతిరేకించేవాడు. అయితే సామ్రాజ్యవాద వ్యతిరేకత, బూర్జువా జాతీయవాదం, దేశభక్తి కలిగిన వాడు. కాంగ్రెస్‌లో గాంధీ నాయకత్వం పద్ధతుల పట్ల వూగిసలాడుతూ పోరాడేవాడు. అయితే క్రమంగా సి.యస్.పి., కమ్యూనిస్టులతో కలిసి పనిచేసే క్రమంలో కమ్యూనిజం పట్ల, రష్యా పట్ల సానుకూల వైఖరి చేపట్టాడు. సి.యస్.పి. కమ్యూనిస్టులతో కలిసి లెఫ్ట్ కో ఆర్డినేషన్ కమిటీలో పనిచేసాడు. సోషలిజాన్ని ఆదర్శంగా గుర్తించాడు. బోస్ కమ్యూనిస్టులు, సి.యస్.పి. సహాయంతో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. సి.పి.ఐ. నాయకత్వం దీనిని వామపక్ష శక్తుల విజయంగా కూడా వర్ణించింది. కానీ గాంధీ బోస్ ఎన్నికను అత్యంత అప్రజాస్వామిక పద్ధతులలో అడ్డుకోగా సి.పి.ఐ. నాయకత్వం తాను అంతవరకూ చెబుతున్న వామపక్ష ఐక్యతను విసర్జించి పచ్చి అవకాశవాదంతో కాంగ్రెస్ ఐక్యత పేరిట బోస్‌ను వదిలిపెట్టింది. గాంధేయ నాయకత్వానికి ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని నిర్మించడానికిగాని, స్వాతంత్ర్యోద్యమంపై కాంగ్రెస్ రూపంలోని





*దాని తాబేదారులకు పెద్దపెద్ద దాడులు చేసే శక్తి నశిస్తుంది. హిట్లరు తన విధానం మొత్తాన్ని మార్చుకుని, వ్యూహాత్మక రక్షణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఒకసారి హిట్లర్ వ్యూహాత్మక రక్షణకు నెట్టబడ్డాక, ఫాసిజం భవిష్యత్తు అంతమైనట్టే లెక్క. హిట్లర్ ఫాసిస్టు రాజ్యంలాంటి రాజ్యం దాని పుట్టుకనుండే దాని రాజకీయ, మిలిటరీ జీవితాన్ని దాడులపై ఆధారపడి నిర్మించుకుంటుంది. దాని దాడులు అంతమైతే, దాని జీవితం కూడా అంతమవుతుంది. స్టాలిన్‌గ్రాడ్ సంగ్రామం ఫాసిజం దాడిని అడ్డుకుంటుంది. అందుకని అది ఒక నిర్ణయాత్మకమైన యుద్ధం. అది మొత్తం ప్రపంచ యుద్ధానికే నిర్ణయాత్మకమైనది......*

*"దూరప్రాచ్యంపై ఈ పరిణామాలు ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రానున్న సంవత్సరం జపాన్ ఫాసిజానికి కూడా అనుకూలంగా వుండదు. అది గోరీ కట్టబడేంతవరకు, కాలగమనంతో పాటు దాని యిబ్బందులు పెరుగుతాయి.*

*"ప్రపంచ పరిస్థితి పట్ల నిరాశాజనకమైన అభిప్రాయం కలగి వున్న వారందరూ తమ అభిప్రాయాన్ని మార్చుకోవాలి".*[32]

సి.పి.ఐ. నాయకులు భారత స్వాతంత్ర్యం కొరకు తమ వైపు నుండి ఎటువంటి ప్రయత్నం అవసరం లేదని అనుకున్నారు. ఫాసిజం ఓటమి, కాంగ్రెస్-లీగ్ ఐక్యత మంత్రదండంలాగా కనిపించి, అది భారత స్వాతంత్ర్యానికి ద్వారం తెరుస్తుందని దృఢంగా నమ్మారు.

1941 చివరిలో మలయా, సింగపూర్, బర్మాలను జపాన్ ఆక్రమించుకున్నాక యుద్ధం ఏకంగా భారతదేశం వాకిటకే వచ్చింది. 1942 చివరికల్లా జపాన్ పురోగమనానికి అడ్డుకట్ట పడింది. 1943 లో సి.పి.ఐ. మొదటి కాంగ్రెస్ జరిగేనాటికల్లా జపాన్ సామ్రాజ్యవాదం సైతం జర్మనీ వలెనే రక్షణ స్థితిలోకి నెట్టివేయబడింది. అటు జర్మనీనుండి గానీ, యిటు జపాన్ నుండిగానీ దేశం దురాక్రమణకు గురయ్యే ప్రమాదం దాదాపుగా తొలగి పోయింది.

కాంగ్రెస్ ప్రారంభం కావడానికి సరిగ్గా ఒకరోజు ముందే - 1943 మే 22 న కొమింటర్న్‌ను రద్దుచేయాలన్న నిర్ణయాన్ని ఇ.సి.సి.ఐ. ప్రకటించింది. (జూన్ 10 న అది రద్దయి పోయింది). అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో వేగంగా మార్పులు సంభవిస్తున్న సమయంలో, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను విశ్లేషించి తాము అనుసరించవలసిన రాజకీయ పంథాను, ఎత్తుగడలను, కమ్యూనిస్టు పార్టీలు తమంతట తామే రూపొందించుకోవలసిన దశ ప్రారంభమవుతుండగా సి.పి.ఐ.మొదటి కాంగ్రెస్ జరిగింది. నిజానికి ఈ కాంగ్రెస్ సి.పి.ఐ. చరిత్రలోనే అత్యంత ప్రాధాన్యత గలిగిన చారిత్రాత్మక సంఘటన కావలసింది. అయితే, కొమింటర్న్ జీవిత కాలంలోనే సి.పి.ఐ. తన ప్రథమ కాంగ్రెస్‌ను జరుపుకోగలిగిందన్న ఊరట తప్ప, భారతదేశంలో విప్లవోద్యమ పురోగమనానికి సంబంధించి ఈ కాంగ్రెస్‌కు ఎలాంటి ప్రాధాన్యతా లేదు.

జాతీయ అంతర్జాతీయ పరిస్థితులలో సంభవించే పరిణామాలను స్వతంత్రంగా మార్క్సిస్ట్-లెనినిస్ట్ పద్ధతిలో విశ్లేషించడంగానీ, ఆయా పరిస్థితుల కనుగుణమైన ఎత్తుగడలను

రూపొందించుకోవడం కోసం చొరవ చేయడంగానీ అలవాటు లేని సి.పి.ఐ. నాయకత్వం యీ కాంగ్రెస్‌ను లాంఛన ప్రాయంగా జరిపింది. (అదికూడా బ్రిటీషు సామ్రాజ్యవాదులతో బేషరతుగా ఐక్యతను ప్రకటించి సంపాదించుకున్న చట్టబద్దత పుణ్యమా అని జరిగిన కాంగ్రెస్ యిది).

సి.పి.జి.బి. కార్యదర్శి హారీ పాలిట్ (యితడు 1939 లో సామ్రాజ్యవాద యుద్ధ దశలో యుద్ధ వ్యతిరేక ఎత్తుగడలను వ్యతిరేకించాడని గుర్తుంచుకోవాలి), ఆర్.పి. దత్‌లు రూపొందించిన వర్గసంకర, అవకాశవాద ఎత్తుగడల ఆధారంగా సి.పి.ఐ. అనుసరిస్తుండిన "ప్రజాయుద్ధ విధానాని"కి కాంగ్రెస్ ఆమోదముద్ర వేసింది. కాంగ్రెస్ ఆమోదించిన రాజకీయ తీర్మానం, 1942 ఫిబ్రవరిలో "ఫార్వార్డ్ టు ఫ్రీడం" పేరిట సి.పి.ఐ. చేపట్టిన రాజకీయ పంథా, ఎత్తుగడల పునరుద్ఘాటన మాత్రమే.

కార్మికవర్గ పార్టీ స్వాతంత్ర్యం పట్లా, జాతీయోద్యమం పైన కార్మికవర్గ ఆధిపత్యస్థానం పట్లా, వ్యవసాయక విప్లవ కార్యక్రమంతో రైతాంగాన్ని సమీకరించడం పట్లా విముఖత చూపడమనే ధోరణి సి.పి.ఐ. నాయకత్వంలో బలంగా వుందని చెప్పుకున్నాం. నిర్దిష్ట పరిస్థితుల అధ్యయనంపై ఆధారపడి కొమింటర్న్ సాధారణ గైడెన్స్‌ను సృజనాత్మకంగా ఆచరించడం గాక, తమ స్వీయాత్మక అంచనాలపై ఆధారపడి తమకు ఆమోదయోగ్యమనిపించిన మేరకు మాత్రమే కొమింటర్న్‌సూచనలను పాటించడం (అదికూడా పూర్తి యాంత్రిక పద్ధతులలో) సి.పి.ఐ. నాయకత్వంలో బలంగా వుండేది. దత్ బ్రాడ్లీథీసిస్ సి.పి.ఐ.లోని ఈ బలహీనతలు మరింత బలపడడానికే తోడ్పడింది. కొమింటర్న్7వ కాంగ్రెస్ రూపొందించిన "సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనా ఎత్తుగడలు" మౌలికంగా సరిఅయినవే అయినా సి.పి.ఐ.వాటిని తన స్వంత అవకాశవాద, యాంత్రిక పద్ధతులలో అనుసరించింది. ఫలితంగా సామ్రాజ్యవాద యుద్ధదశలో ఒకవంక విప్లవకరమైన ఎత్తుగడలను ఆమోదిస్తూనే, ఆచరణలో అది బడా బూర్జువావర్గానికి తోకగా మారి రాజకీయమైన నిర్వీర్యతకు గురయింది.

ప్రజాయుద్ధ కాలంలో సి.పి.ఐ. నాయకత్వపు అవకాశవాదం, వర్గసంకరతత్వం, యాంత్రిక పద్ధతీ తారస్థాయికి చేరాయి. మొదటి కాంగ్రెస్ రాజకీయ తీర్మానం కల్తీలేని అవకాశవాదం, వర్గసంకరతత్వం, యాంత్రికతలకు అత్యుత్తమమైన ఉదాహరణగా నిలుస్తుంది. కాంగ్రెస్ వేదికకు యిరువేపుల కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల జండాలనూ నెహ్రూ, జిన్నాల నిలువెత్తు పటాలనూ వుంచడమనేది సి.పి.ఐ. కేంద్ర నాయకత్వపు వర్గ సంకర రాజకీయాలకు అద్దం పడుతుంది.

ప్రజాయుద్ధ కాలంనాటికి సి.పి.ఐ.నాయకత్వం వర్గదృక్పథాన్ని పూర్తిగా కోల్పోయింది. కాంగ్రెస్, లీగ్‌ల వర్గస్వభావాన్ని ప్రస్తావించకుండా పదేపదే జాతీయ ఐక్యతను నొక్కిచెప్పడం అది అలవాటుగా మార్చుకుంది. దళారీ బూర్జువావర్గం పట్ల తాను అనుసరిస్తూ వస్తున్న వర్గసంకర విధానాన్ని అది, బ్రిటీషు సామ్రాజ్యవాదం పట్ల తన వైఖరికికూడా విస్తరింపజేసింది. దేశరక్షణ పేరిట, ప్రజాయుద్ధం పేరిట బ్రిటీషు సామ్రాజ్యవాదంతో బేషరతుగా సహకరించసాగింది. భారతదేశంపై జర్మనీ, జపాన్‌ల దురాక్రమణ ప్రమాదమూ, సోషలిస్టు స్థావరప్రాంతమైన సోవియట్ రష్యాకు ముప్పూ తొలగి పోయాయని సామాన్యులకు సైతం అర్థమౌతున్నప్పటికీ



అంచనా, యుద్ధానంతర కాలంలో రానున్న బ్రహ్మాండమైన విప్లవ వెల్లువను ముందుగా వూహించకపోవడమూ, పుట్టినప్పటినుండీ లీగలిజం పట్లవున్న మక్కువ సి.పి.ఐ. రహస్యపార్టీ నిర్మాణానికి స్వస్తి చెప్పేట్టు చేసాయి. బి.టి.రణదీవె కాంగ్రెస్‌కు ఉత్పత్తిపై సమర్పించిన "వర్కింగ్ క్లాస్ అండ్ నేషనల్ డిఫెన్స్" అన్న నివేదిక సి.పి.ఐ. అమలు పరుస్తున్న సమ్మెలు వద్దు విధానాన్ని గురించి యిలా పేర్కొంది:

*"జాతీయ సంక్షోభం వెన్నంటే ఆహార సంక్షోభం, ఆర్థిక సంక్షోభాలు వచ్చి యాదృచ్ఛికమైన సమ్మెల వెల్లువకు దారితీసింది. మనం పూనుకోకపోయి వుంటే అవి దేశవ్యాపితంగా వ్యాపించి వుండేవి."*

*"కామ్రేడ్స్, రైల్వే బోర్డు అలవెన్సును పెంచడానికి నిరాకరిస్తుండగా, రైల్వే వర్క్ షాపులంతటా సమ్మెలు బద్దలవుతుంటే అఖిల భారత రైల్వే సమ్మె జరగకుండా ఆపిందెవరు? దక్షిణ మధ్య రైల్వే కార్మికుల మీద మనకు వున్న గట్టి పట్టువల్ల తప్పితే ఈ యాదృచ్ఛిక చర్యలు దేశవ్యాపితంగా వ్యాపించేవి. ఆ సమ్మెల వెల్లువను మనమే వెనక్కు లాగాం. ప్రభుత్వమనుసరిస్తున్న ఆత్మహత్యా సదృశ్యమైన విధానాలకు వ్యతిరేకంగా మనం జాతీయ రక్షణకు కీలక ఆధారమైన ఉత్పత్తిని రక్షించడానికి కార్మికులను ప్రేరేపించాం."*

*"సమ్మెలు వ్యాపించకుండా మనం అరికట్టాం. యాదృచ్ఛికంగా సమ్మెలు జరిగినప్పుడు మనం జోక్యం చేసుకుని త్వరగా ఒప్పందాలు కుదిర్చాం. లేదా వివాదాలు తరువాత పరిష్కరించుకోవచ్చని సమ్మెలు విరమించాం."*

*"దేశానికి అవసరమయినప్పుడు కార్మికులు తమ తమ విధులలో 24 గంటలూ వుండవలసినప్పుడు మనం సమ్మెలతో సంబరపడజాలమని గుర్తించడం వల్ల ఇలా చేశాం......"*[46]

పార్టీలోని కొందరు కామ్రేడ్స్ ఉత్పత్తికీ ఆర్థిక డిమాండ్లకు ముడిపెట్టి చూడడాన్ని వామపక్ష జాతీయవాద వైఖరిగా రణదివే పేర్కొన్నాడు.

*"ఉత్పత్తికి షరతులతో కూడిన మద్దత్తునివ్వాలనే వామపక్ష జాతీయ వాద వైఖరికి కొందరు దిగితే.......అందులో ఆశ్చర్యం ఏమీ లేదు. క్రమేణా మెట్టుమెట్టుగా ఉత్పత్తిని పెంచడానికి ఆర్థిక డిమాండ్లను షరతుగా ముందుంచుతున్నారు."*[47]

కాంగ్రెస్ 22 మందితో కేంద్రకమిటీని ఎన్నుకుంది. వారు : 1. పి.సి. జోషి, 2. ఏ.కె. ఘోష్, 3. యస్.వి. ఘాటే 4. యస్.ఏ. డాంగె, 5. ఇక్‌బాల్ సింగ్ హున్‌డాల్, 6. సోమనాథ్ లాహిరి, 7. భవానీ శంకర్ సేన్ గుప్తా 8. యన్.కె. కృష్ణన్, 9. అరుణ్ బోస్, 10. మన్‌జూర్ రిజ్‌వి 11. యస్.జి. సర్‌దేశాయ్, 12. డాక్టర్. జి.యమ్. అధికారి, 13. ఆర్.డి. భరద్వాజ్, 14. పి. సుందరయ్య, 15. బి.టి. రణదీవె, 16. ఇ.యమ్.యస్. నంబూద్రిపాద్, 17. రనేంద్రనాథ్ సేన్, 18. సజ్జద్ జహీర్, 19. మోహన్ కుమారమంగళం, 20. యస్.యస్. బాట్లివాలా, 21. బిశ్వనాథ్ ముఖర్జీ, 22. డి.యస్. వైద్య.

జోషి, అధికారి, రణదీవెలతో పొలిట్‌బ్యూరో ఏర్పడింది. జోషి తిరిగి ప్రధాన కార్యదర్శిగా

*పూర్తిగా విస్మరించడం. ఉన్న దోరణి ఏమిటంటే కిసాన్ రంగంలోనూ, కార్మిక రంగంలోనూ గతంలోలాగానే పనిచేయడం అంటే పాక్షిక డిమాండ్లను సాధించడానికి రైతులను కార్మికులను ఐక్యం పరచండనె నినాదం క్రింద పనిచేయడం. ఇది ఒట్టి ఆర్థికవాదం. ఉత్పత్తిని పెంచడం ద్వారా దేశాన్ని రక్షించే దేశభక్త కర్తవ్యాన్ని పూర్తి చేయడానికి రైతును, కార్మికున్ని ఉత్తేజపరచడానికి నిరాకరించడం వల్ల డిమాండ్లు సాధించలేం. సంస్థను బలోపేతమూ చేయలేం. ఇది రైతును, కార్మికున్ని పంచమాంగ దళం ముందు అసహాయులను చేస్తుంది. పారిశ్రామిక, ఆహార ఉత్పత్తి రంగాలు రెండింటిలో కూడా విద్రోహ చర్యల ప్రమాదం పొంచి వుంటుంది."*[42]

*"మేం ఈ క్యాంపెయిన్ క్రమంలో అగ్రభాగాన అందరి ముందు వుంచే కీలక నినాదం "ప్రతిష్టంభనను అంతమొందించండి"ని విడుదల క్యాంపెయిన్ కోసం కాంగ్రెస్ వాళ్ళను ఐక్యం చేస్తున్నప్పుడు మనం వారిని విద్రోహానికి, పంచమాంగదళానికి వ్యతిరేకంగానూ, ముస్లిం(తదితర) జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించటానికి ర్యాలీ చేయాలి. ఈ క్యాంపెయిన్‌కు లీగ్ దేశభక్తుల మద్దత్తును ఐక్యత మాత్రమే స్వయం నిర్ణయాధికార హక్కును సాధించుకునే మార్గమని వివరించాలి."*[43]

*"ప్రస్తుత పరిస్థితిలో ఒకే ఒక దేశభక్తియుత కర్తవ్యం దేశ రక్షణకు ప్రజలను ఐక్యం చేయటం, మన దేశ భక్త పార్టీలు ఈ కర్తవ్యాన్ని నిరాకరించే విధానం అవలంభించడంతో అధికార వర్గం ఇష్టమొచ్చినట్లు వ్యవహరించి దేశ భవిష్యత్‌ను తీవ్ర ప్రమాదంలో పడవేసే అవకాశమిచ్చింది. మన దేశానికి చెందిన రెండు గొప్ప దేశభక్త పార్టీలైన జాతీయ కాంగ్రెసు, ముస్లిం లీగ్‌లు తమ మొట్టమొదటి అతి ముఖ్యమైన బేషరతు కర్తవ్యం జాతీయ రక్షణ అని గుర్తించక, అందుకోసం ప్రజలను ఐక్యం చేసేందుకు పూనుకోక సామ్రాజ్యవాదులు తమకు అధికారాన్నప్పగించాలని కాచుకొని వున్నారు. ఉమ్మడి ప్రమాదం ప్రతి వర్గం, ప్రజలలోని ప్రతి సెక్షన్‌పై ముంచుకొస్తున్నందువలన నేడు జాతీయ ఐక్యత మున్నెన్నటికంటే విశాల ప్రాతిపదికన సాధ్యంకాను ఈ పార్టీలు తమ విధానాలను ఈ జాతీయ ఐక్యతా బలంపై ఆధారపడి రూపొందించటం లేదు."*[44]

*"ఈ దేశాన్ని నిరాశా నిస్పృహల నుండి బయటకు లాగే కర్తవ్యం మన ఒక్క పార్టీ భుజస్కంధాలపైనే వుంది. దేశభక్త పార్టీలు నిష్ఫలమైన అనైక్యతా మార్గాన్ని వదిలి నేడు సాధ్యమైన ఒకే ఒక దేశభక్త మార్గం, అంటే జాతీయ రక్షణ కోసం అఖిల భారత ఐక్యతా పథానికి మళ్లించే కర్తవ్యం కూడా మనపై వుంది."*[45]

ఈ కాంగ్రెస్ ఆమోదించిన నిబంధనావళిలో టెక్ యంత్రాంగం, రహస్య పార్టీ నిర్మాణం, లీగల్ ఇల్లీగల్ నిర్మాణాల సమన్వయాలకు సంబంధించిన అంశాలన్నీ తొలగించబడ్డాయి (1934లో డ్రాఫ్టు ప్లాట్‌ఫాంపై ఆధారపడి రూపొందించి నిబంధనావళిలో యివన్నీ చేర్చబడ్డాయి). యుద్ధం తరువాత తిరిగి సి.పి.ఐ. రహస్య నిర్మాణం చేపడుతుందేమోనని అనుమానంలో వుండిన బ్రిటీషు ప్రభుత్వం ఈ నిబంధనావళిని పరిశీలించాక సంతృప్తిని వ్యక్తంచేసింది. యుద్ధానంతర కాలంలో బ్రిటీషు సామ్రాజ్యవాదం దానంతటదే స్వాతంత్ర్యం .ఇవ్వక తప్పదన్న





అదిమాత్రం తన వైఖరిని పునరాలోచించే ప్రయత్నం చేయలేదు, సరికదా బ్రిటీషు సామ్రాజ్యవాదంతో ఎలాంటి ఘర్షణనైనా అది గట్టిగా వ్యతిరేకించింది. ఇటు దళారీ బూర్జువావర్గ పార్టీలతో అటు బ్రిటీషు సామ్రాజ్యవాదంతో వర్గసంకర ఐక్యతకోసం తహతహలాడుతూ, అందుకోసం మొత్తంగా కార్మికవర్గపు, రైతాంగపు, పీడిత ప్రజానీకపు పోరాటాలను బలిపెట్టడానికి సిద్ధపడింది. అనుక్షణం దేశంపై ఫాసిస్టుల దురాక్రమణను గురించి భయపడుతూ, అడుగడుగునా ఫాసిస్టుల "పంచమాంగ దళాన్ని" చూస్తూ సి.పి.ఐ. నాయకత్వం, బ్రహ్మాండమైన ప్రజాపోరాట వెల్లువను విచ్ఛిన్నకర, విద్రోహకాండగా పరిగణించింది. సామ్రాజ్యవాదానికీ, దళారీ బూర్జువావర్గానికీ తోకగా వ్యవహరించే ఆత్మహత్యా సదృశ్యమైన ఎత్తుగడలకు కాంగ్రెస్ ఆమోదముద్ర వేసింది. బ్రహ్మాండమైన యుద్ధానంతర విప్లవ వెల్లువకు నాయకునిగా అవతరించడానికి లభించిన అత్యద్భుతమైన అవకాశాలను వదులుకుంది.

## *రాజకీయ తీర్మానం : ముఖ్యాంశాలు*

1. ప్రజాయుద్ధ కాలంలో సి.పి.ఐ. బ్రిటీషు సామ్రాజ్యవాదానికీ, దాని అధికార వర్గాని(బ్యూరాక్రసీ)కీ మధ్య లేని వైరుధ్యాన్ని కనిపెట్టింది. బ్రిటీషు ప్రభుత్వపు సకల పాపాలకూ బ్యూరాక్రసీనే కారణంగా చూపుతూ వచ్చింది. సామ్రాజ్యవాదంపై విరుచుకు పడుతున్న ప్రజా అసంతృప్తి వెల్లువను అధికార యంత్రాంగంపై వత్తిడి తేవడానికి పరిమితం చేసి కుదించే ప్రయత్నం చేసింది. క్రిప్స్ రాయబారం వైఫల్యం మొదలుకొని ఆహార సంక్షోభం వరకూ ప్రతిదానికీ బ్యూరాక్రసీనే కారణంగా చూపుతూ వచ్చింది.

*"........ బ్రిటీష్ ప్రజల, అమెరికా ప్రజల వత్తిడికి లోబడి క్రిప్స్ మిషన్ (దౌత్యవర్గం) ఏర్పడినప్పుడు ఈ ప్రతీఘాతకులు దాన్ని వెన్నుపోటు పొడిచారు. ప్రధానంగా బ్యూరోక్రసీ భారత ప్రజలకు నిజమైన అధికారాన్ని ఇవ్వడానికి నిరాకరించడం వలన క్రిప్స్ మిషన్ విఫలమైంది. అది రక్షణ కొరకు ప్రజల్ని సమర్థవంతంగా సమీకరించే సామర్థ్యం గల జాతీయ ప్రభుత్వ ఏర్పాటును నివారించింది....... పోరాటం, సహాయ నిరాకరణ అన్న కాంగ్రెస్ బెదిరింపును వాళ్లు తమకు అనుకూలంగా తీసుకున్నారు."* [33]

2. క్విట్ ఇండియా ఉద్యమకాలంలోనూ ఆ తరువాతా యాదృచ్ఛికంగా బద్దలైన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తుండిన సోషలిస్టు పార్టీ, ఫార్వార్డ్ బ్లాక్‌లను ఫాసిస్టుల పంచమాంగ దళంగా పేర్కొంటూ, వారినే ప్రధాన శతృవులుగా ఎంచి వారిపైనే తన దాడిని ఎక్కుపెట్టింది.

*"ద్రోహి బోసు పార్టీయైన ఫార్వర్డ్ బ్లాక్, యుద్ధ ప్రారంభ దినాలలో సోషలిజానికి ద్రోహం చేసి, అవకాశవాద, విచ్ఛిన్నకర పద్ధతులనవలంభించి అంతిమంగా ట్రాట్స్కైట్ ద్రోహుల పంచన చేరిన సి.ఎస్.పి. ఇక చివరగా ఫాసిస్టుల నుండి జీతభత్యాలు తీసుకునే నేరస్థుల ముఠాలైన ట్రాట్స్కైటు గ్రూపులు పంచమాంగ దళంగా వున్నాయి. ప్రతి నిజాయితీపరుడైన భారతీయుడు కూడా ఈ గ్రూపు లన్నింటినీ జాతి యొక్క ఘోర శత్రువులుగా భావించి*

*రాజకీయ జీవితం నుండి బయటకు పారదోలి అంతమొందించాలని కమ్యూనిస్టు పార్టీ ప్రకటిస్తోంది."*[34]

*"పంచమాంగ దళం జాతీయ రక్షణ కోసమని కాక జపాన్‌తో చర్చలు జరపడం కోసం జాతీయ ప్రభుత్వం కావాలని వాంఛించింది. తద్వారా అది బ్రిటను, అమెరికా ప్రజలు భారత ప్రజల మధ్య విభజన తెచ్చింది. ........ అధికార యంత్రాంగం అమలుచేస్తున్న రాక్షస నిర్బంధకాండ ఒకవైపు, క్రోపోద్రిక్తులైన దేశభక్తియుత ప్రజావళి సహాయంతో పంచమాంగ దళం నిర్మిస్తున్న విధ్వంసకర ఉద్యమం మరొకవైపు, కలిసి ఇటు భారత దేశానికీ, అటు యునైటెడ్ నేషన్స్ ఆశయానికీ అతి తీవ్రమైన ముప్పు కలిగించే పరిస్థితిని కల్పించాయి."*[35]

*"పంచమాంగ దళం ప్రవేశించి దీనిని తన అదుపులోకి తీసుకొని దీనిని జాతీయ రక్షణకు వ్యతిరేకంగా విస్తృతమైన విధ్వంసక ప్రజా ఉద్యమంగా మలిచే ప్రయత్నం చేసింది. దేశభక్త ప్రజాబాహుళ్యాన్నిసమాచార వ్యవస్థ, రవాణాలను విచ్ఛిన్నం చేసే చర్యలకు పురికొల్పింది. సమ్మెను రెచ్చగొట్టి ఉత్పత్తిని స్తంభింపజేసే ఉద్యమం చేపట్టింది. అది పోలీసులపై, ప్రజలపై రెచ్చగొట్టే బాంబు దాడులను నిర్వహించింది. గ్రామాల్లో అరాచకత్వం, దోపిడీ, భయోత్పాతాలను, విద్యా సంస్థల్లో అల్లర్లను రెచ్చగొట్టింది. ఈ చర్యలన్నింటినీ అది 'స్వాతంత్ర విప్లవం' పేరున సమర్థించుకుంది. . ........ దురాక్రమణ దారునికి అత్యంత సానుకూలమైన పరిస్థితినది కల్పించింది."*[36]

3. *"జాతీయ రక్షణకోసం జాతీయ ప్రభుత్వం"* యిదే సి.పి.ఐ.మౌలిక నినాదం. దేశరక్షణ పేరిట సామ్రాజ్యవాద యుద్ధ ప్రయత్నాలకు బేషరతుగా సహకరించాలనేదే దాని వాదన. అందుకోసమై జాతీయైక్యత (అంటే కాంగ్రెస్, లీగ్‌ల ఐక్యత). యుద్ధం సృష్టించిన ఆహార సంక్షోభం వంటి తీవ్ర సమస్యలకు కారణం అధికార యంత్రాంగమేననీ, అధికార యంత్రాంగంపై వత్తిడి తేవడం ద్వారా యీ సమస్యలను పరిష్కరించుకోవచ్చుననీ అది భావించింది. అంతేగానీ బ్రిటీషు ప్రభుత్వంపై ఆందోళనకు దిగరాదు.

ఒకవంక బూర్జువావర్గం యుద్దకాలంలో లాభాలతో తెగ బలుస్తుండగా, జీవన ప్రమాణాలు నిలబెట్టుకోవడం కోసంగానీ మరే యితర డిమాండ్ల కోసంగానీ కార్మికవర్గం పోరాటానికి దిగరాదు. ఇదేదాని "సమ్మెలు వద్దు విధానం", కార్మికవర్గం గానీ, రైతాంగం గానీ తమ దైనందిన తక్షణ సమస్యలకై ఎలాంటి పోరాటానికి దిగినా అది అర్థికవాదం ; ఉత్పత్తిని పెంచడంకోసం నిరంతరం కృషిచేయడమే కార్మికవర్గపు, రైతాంగపు కర్తవ్యం. ఒక్కముక్కలో చెప్పాలంటే యుద్ధాన్ని ఆసరాచేసుకుని లాభాలతో బడా బూర్జువా వ్యాపార వర్గాలు, భూస్వామ్య వర్గాలు బలుస్తాయి, బ్రిటీషు సామ్రాజ్యవాదం తన సామ్రాజ్యాన్ని కాపాడుకుంటుంది. అందుకోసం గానూ కార్మికవర్గం, రైతాంగం ప్రజానీకం కడుపుకట్టుకుని రాత్రింబవళ్ళు అధికోత్పత్తి చేయాలి. యుద్ధ భారాన్నంతా మోయాలి. అధికోత్పత్తి కోసమే అయినాగానీ కార్మికవర్గానికి, కనీస జీవన ప్రమాణాలూ, రైతాంగానికి భూస్వామ్య పీడననుండి కొంత వెసులుబాటూ అవసరమనేటటువంటి ప్రాథమిక విషయాన్నికూడా సి.పి.ఐ. విస్మరించింది.





*" దేశాన్ని రక్షించే జాతీయ ప్రభుత్వ సాధనకోసం, దేశ రక్షణకోసం జాతీయ ఐక్యత అనేది నేటి మౌలిక నినాదం ఈ నినాదాన్ని ఆచరించేందుకుగానూ రక్షణ, ఆహారం, ఉత్పత్తుల కోసం కార్యాచరణలో ఐక్యతను నిర్మించడం నేటి తక్షణ అవసరం. అది మాత్రమే స్వేచ్ఛకు, విజయానికి దారితీస్తుంది."*[37]

*"తనపై బాస్ లేదా అధికారి ఏం చేస్తున్నాడనే దాంతో నిమిత్తం లేకుండా ఎక్కువ ఉత్పత్తి సాధించడంలోనూ మంచి రవాణాను ఏర్పరచడంలోనూ, పని నిలుపుదలలకు వ్యతిరేకంగానూ చొరవ చూపుతూ రక్షణను బలోపేతం చేయటం ప్రతి కార్మికుని దేశభక్తియుత కర్తవ్యం."*[38]

*"పంచమాంగ దళం రంగ ప్రవేశం చేసి ప్రతి ఒక్కరినీ ధాన్యం, వస్తువులను, నిల్వచేయమనీ, ఆహారపు అల్లర్లను రెచ్చగొడుతోంది. "పభుత్వం మీ తిండి లాక్కుంటుంది. కాబట్టి మీ ధాన్యం దాచుకోండి", "తిండి కోసం దాడులు చేయండి." "దోయండి, తిండికి అదొక్కటే మార్గం" ఇవీ దాని నినాదాలు ఈ విధంగా రాజకీయ సంక్షోభానికి బదులుగా ఆహారపు సంక్షోభం ఘోరమైనదిగా అగుపించి తీవ్రతరమవుతుంది."*[39]

*"కార్మిక వర్గం నడుం బిగించి సైన్యం కోసం ప్రజలకోసం ఉత్పత్తిని పెంచే దేశభక్తియుత ఉత్పత్తి విధానాన్ని ఆచరించడానికి స్వయంగా ముందుకు వస్తే తప్ప, అధికార వర్గపు కార్మిక వర్గ వ్యతిరేక విధానాలనుగానీ, లాభాలు గడించే యజమానులు ఉత్పత్తిని కుదింపచేయడాన్ని, విద్రోహానికి పాల్పడడాన్నిగానీ, పంచమాంగదళపు దుష్ట చర్యలనుగానీ అంతిమంగా ఓడించలేం."* [40]

4. కాంగ్రెస్‌కూ బ్రిటీషు ప్రభుత్వానికీ, కాంగ్రెస్‌కూ లీగ్‌కూ మధ్య సయోధ్య కుదరక పోవడంవలన ఏర్పడిన ప్రతిష్ఠంభన దేశాన్ని రాజకీయ సంక్షోభంలోకి నెట్టేసింది. ఈ ప్రతిష్ఠంభన తొలగాలంటే కాంగ్రెస్ నాయకులు విడుదల కావాలి. అందుకోసం ఆందోళన చేయడమే సి.పి.ఐ.ముందున్న కర్తవ్యం. ఈ రాజకీయ ప్రతిష్ఠంభన తొలగడం కోసం కాంగ్రెస్ బేషరతుగా దేశరక్షణకు సహకరించాలి, ప్రభుత్వం కాంగ్రెస్‌వాదులను విడుదల చేయాలి. ఇక కాంగ్రెస్ పాకిస్థాన్ డిమాండును అంగీకరించి లీగ్‌తో ఐక్యతకు తోడ్పడాలి. ఈ విధంగా కాంగ్రెస్, లీగ్‌లు జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి దోహదం చేయాలి. తద్వారా రాజకీయ సంక్షోభం పరిష్కారమౌతుంది. ఇలా దళారీ బూర్జువావర్గ పార్టీలకూ, సామ్రాజ్యవాదానికీ సయోధ్య కుదిర్చే బాధ్యతను సి.పి.ఐ. తన తలకెత్తుకుంది.

*"రెండవ దశలో అంటే ఆచరణలో జాతీయ ఐక్యతను సాధించాల్సిన దశలో జాతీయ అతివాదం అభివృద్ధి ఒక గుదిబండ. ఉదాహరణకు, కొన్ని సాధారణ డిమాండ్లను మాత్రం రూపొందించి అధికార వర్గాన్ని బహిర్గత పరచడానికి మాత్రం పరిమితమైన ఆహార క్యాంపెయిన్ వల్ల ఆహారం దొరకదు, కల్లోలాలు మాత్రమే చెలరేగుతాయి."*[41]

*"......ముఖ్యమైన డీవియేషన్ ఉత్పత్తి పాలసీకి వున్న దేశభక్తియుత రాజకీయ పునాదిని*

అధికారం చేపట్టడాన్ని సాధ్యం చేసిన ఒక ముఖ్యమైన అంశం అని విస్మరించరాదు.

ఆనాటి కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించిన వారిలో అత్యధికులు జాతీయవాదులుగా, వామపక్ష జాతీయవాదులుగా తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వారు, తమ తమ వర్గలక్షణాలను వదుల్చుకుని కార్మిక వర్గంగా డిక్లాసిఫై కావడంలో, సునిశితమైన కార్మికవర్గ దృక్పథాన్ని అలవరచుకోవడంలో వారు విఫలమయ్యారు. పైగా వారు కార్మికవర్గ పార్టీలోకి వామపక్ష జాతీయవాద దృక్పథాన్ని దిగుమతి చేసారు. జాతీయోద్యమంపై కార్మికవర్గ ఆధిపత్య స్థాపన లక్ష్యాన్నీ, వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్నీ విస్మరించారు. కార్మికవర్గ పార్టీని దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాల రాజకీయ ప్రతినిధి అయిన కాంగ్రెస్ నాయకత్వం క్రిందికి నెట్టారు. పార్టీ నాయకత్వం వామపక్ష జాతీయవాద ధోరణిలో కొట్టుకుపోయి మితవాద అవకాశవాదంలో కూరుకుపోవడం వల్లనే సి.పి.ఐ., భారత ప్రజాస్వామిక విప్లవం తనపై వుంచిన చారిత్రక కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో విఫలమైంది. ఈ వైఫల్యం దళారీ పాలకవర్గాలు గద్దెనెక్కడాన్ని సాధ్యం చేసింది.

దళారీ బూర్జువా వర్గపు జిత్తులమారితనాన్నీ, కుటిల ఎత్తుగడలను, నయవంచనను అర్థం చేసుకోవడంలో, వాటిని వమ్ముచేస్తూ పీడిత ప్రజానీకాన్ని ముందుకు నడపడంలో సి.పి.ఐ. నాయకత్వం విఫలమైంది. భారతదేశ నిర్దిష్ట ఆర్థిక, రాజకీయ చారిత్రక పరిస్థితులను మార్క్సిస్ట్-లెనినిస్ట్ పద్ధతులలో అధ్యయనం చేయడానికి, లెనిన్ చెప్పిన విధంగా రైతాంగ పోరాట పాఠశాలలో శిక్షణపొంది రాజకీయ నాయకునిగా అవతరించడానికి కృషిచేయలేదు. స్వీయ మానసిక పిడివాద పద్ధతులలో భారత విప్లవాన్ని నడపడానికి ప్రయత్నించింది. సి.పి.ఐ. నాయకత్వం అవకాశవాదంలో కూరుకుపోవడనికి సి.పి.జి.బి. నాయకత్వం అందించిన గైడెన్స్‌కూడా తోడ్పడిందని మరచిపోరాదు.

అయితే సి.పి.ఐ. నాయకత్వం ఎంతగా అవకాశవాదంలో కూరుకుపోయినా పార్టీ కేడర్లు పార్టీ నాయకత్వంలోని కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, మేధావులు, మహిళలు అసమాన త్యాగాలు చేసారని, భారత జాతీయ విప్లవకారుల వీరోచిత పోరాటాల, త్యాగాల సాంప్రదాయాన్ని కొనసాగించారని విస్మరించరాదు. వారి వీరోచిత పోరాటాలు, త్యాగాలవల్లనే అటు బ్రిటీష సామ్రాజ్యవాదులకు యిటు భారత బడాబూర్జువా భూస్వామ్య వర్గాలకు కూడా కమ్యూనిస్టు పార్టీ అంటే సింహస్వప్నంగా వుండేది. సహజంగానే అలాంటి సజీవమైన నిర్మాణం తన శరీరంలో ప్రవేశించిన రోగక్రిములకు వ్యతిరేకంగా పోరాడి తీరుతుంది.

## మితవాద అవకాశవాదంపై పోరాటం

సి.పి.ఐ. యిలా మితవాద అవకాశవాదంలో కూరుకుపోవడం ఎలాంటి ప్రతిఘటనా లేకుండా జరగలేదు. 1936 లో దత్-బ్రాడ్లీ థీసిస్‌పైనే తీవ్రమైన భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కార్మికులను, రైతాంగాన్ని కాంగ్రెస్ పార్టీలో చేర్చాలని నిర్ణయించినప్పుడు, అది పార్టీని నిర్మూలించేస్తుందన్న (లిక్విడేట్ చేస్తుందన్న) అభిప్రాయం కూడా వ్యక్తమైంది. కాంగ్రెస్‌పట్ల





ఖండించలేకపోయింది. సి.యస్.పి. సమర్థించింది. పటేల్, తెన్నేటి విశ్వనాథానికి 1946 మార్చ్ 1న ఈ తిరుగుబాటు గురించి యిలా రాసాడు: ***"సైన్యంలో క్రమశిక్షణను ఉల్లంఘించడానికి వీలులేదు.......స్వతంత్ర భారతదేశంలో కూడా మనకు సైన్యం అవసరం."***[51] నెహ్రూ సమ్మె జరుగుతుండగా ***"హింసాత్మక ప్రజ్వలనాన్ని నిరోధించవలసిన అవసరంవుంది"***[52] అంటూ సమ్మెను వ్యతిరేకించాడు. తనదైన విలక్షణమైన శైలిలో ఆ తరువాత మాత్రం అది ప్రజలకూ సైన్యానికీ మధ్యనవున్న 'ఇనుపగోడను' కూలదోసింది అంటూ ఆ తిరుగుబాటును కీర్తించాడు. పటేల్ నచ్చ చెప్పిన మీదట నావికా సిబ్బంది సమ్మె విరమించారు. వారిపైన ఎలాంటి కక్ష సాధింపుచర్యలూ వుండకుండా చూస్తానని చెప్పిన పటేల్ ఆవిషయాన్ని ఆక్షణమే మరచిపోయాడు. సమ్మెవిరమణ సంర్భంగా నావికుల సెంట్రల్ స్ట్రైక్ కమిటి యిలా ప్రకటించింది:

***"మన దేశ చరిత్రలో ఒక చారిత్రక ఘటన. మొట్టమొదటిసారిగా సైనికుల రక్తం సాధారణ పౌరుల రక్తం ఒక ఉమ్మడి కారణం కోసం కలిసి ప్రవహించింది. సైన్యంలో వున్న మేము దీనినెన్నటికీ మరువం. మా సోదరీ, సోదరులైన మీరు కూడా ఇది మరువరని మాకు తెలుసు. మన గొప్ప ప్రజ చిరకాలం వర్థిల్లాలి! జై హింద్ !"***[53]

### రైతాంగ పోరాటాలు:

యుద్ధానంతరకాల విప్లవ వెల్లువలో రైతాంగ పోరాటాలు కూడా ప్రముఖ పాత్ర నిర్వహించాయి.

**తెభాగా రైతాంగ పోరాటం:** 1946 సెప్టెంబర్‌లో బెంగాల్ ప్రాంత కిసాన్ సంఘం భూస్వాముల భూములను సాగుచేస్తున్న కౌలుదార్లకు పంట మొత్తంలో సగభాగం లేక అంతకంటే తక్కువ మొత్తాన్నో గాక మూడింట రెండు వంతుల పంటను యిప్పించాలని ఫ్లాడ్ కమీషన్ చేసిన తీర్మానాలను ప్రజా పోరాటాల ద్వారా అమలు చేయాలని తలపెట్టింది. నగర విద్యార్థులతో కూడిన కమ్యూనిస్టు కార్యకర్తలు గ్రామాలకు తరలి గ్రామ జనాభాలో అతి విస్తృత విభాగంగా వున్న కౌలుదార్లను కూడగట్టనారంభించారు. ఆర్థిక మాంద్యం వల్ల, దుర్భిక్షం వల్ల అనేక మంది రైతులు భూములు కోల్పోయి కౌలుదార్లు అయ్యారు. 60 శాతం పైగా కౌలుదార్లున్న ఉత్తర బెంగాల్ ప్రాంతంలో యీ తెభాగా వుద్యమం బాగా బలపడింది. నవంబర్ పంట కోతల కాలంలో యీ వుద్యమం పుంజుకుని కౌలుదార్లు పంటకోసి భూస్వాముల ఇళ్ళకు కాక తమ సొంత కళ్ళాలవద్దకు తీసుకుపోయారు. ఉత్తర బెంగాల్ వుద్యమ కేంద్రమైంది. రాజ్‌బన్సి అనే ఆదివాసి పేద ప్రజానీకం, కొందరు పేదరైతులు కూడా వుద్యమంలో పాల్గొన్నారు. ముస్లింలు గణనీయంగా యీ పోరాటంలో పాల్గొన్నారు. జోతేదార్ల, పోలీసులు హింసాకాండకు ప్రతిగా వలంటీర్లు లాఠీలు పట్టి నిలిచారు. లాఠీలు, ఎర్రజెండాలతో వలంటీర్లు వుత్తేజకరంగా వూరేగింపులు సాగించారని స్టేట్స్‌మన్ పత్రిక వ్యాఖ్యానించింది.

1947 ఫిబ్రవరి నుండి లీగ్ మంత్రివర్గం వుద్యమంపై తీవ్ర దమనకాండ సాగించింది. బాలూఘాట్ వద్ద పోలీసులతో ఘర్షణలతో 20 మంది సంతాలులు చనిపోయారు. రైతాంగ

కార్యకర్తలు ఆయుధాలు పట్టాలని కోరసాగారు. నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీవద్ద ఆయుధాలు లేవు సరికదా పూర్తిస్థాయి సాయుధ పోరాటం నడిపే సంసిద్ధత కూడా లేదు. తెభాగా పోరాటానికి మద్దతుగా కమ్యూనిస్టు పార్టీ మార్చి 28 న సార్వత్రిక సమ్మె జరపాలని పిలుపునిచ్చింది. కానీ యీలోగా హిందూ మహాసభ బెంగాల్ విభజన కోరుతూ వుద్యమాన్ని ప్రారంభించగా, కలకత్తాలో తిరిగి మతకల్లోలాలు చెలరేగడంతో యీ వుద్యమానికి బయటనుండి మద్దతు లభించలేదు.

**పునప్ర-వాయిలార్ రైతాంగపోరాటం:** కేరళలోని తిరువాన్కూర్ సంస్థానంలో సి.పి.ఐ. నాయకత్వాన రైతాంగం కార్మికవర్గం కలసి ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా జరిపిన వీరోచిత పోరాటమిది. చాలా కొద్దకాలమే జరిగినా ఈ పోరాటం రాజకీయంగా చాలా ప్రభావాన్ని చూపింది. సంస్థానంలోని సెర్తలాయి-అలెప్పి- అంబలాపుజ ప్రాంతంలో 1946 నాటికల్లా కమ్యూనిస్టు పార్టీ బలమైన ప్రజాపునాదిని కలిగిన పార్టీని విస్తరించింది. పీచు పరిశ్రమ కార్మికులలో, జాలర్లు, కల్లుగీత పనివారు, వ్యవసాయ కూలీలలో పార్టీ గట్టి స్థానాన్ని సంపాదించింది. సంస్థానం దివాన్ రామస్వామి అయ్యర్ రూపొందించిన అమెరికా తరహా రాజ్యాంగం ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ రాజకీయ పోరాటం చేపట్టింది. అధికార మార్పిడి తరువాత స్వతంత్ర రాజ్యంగా వుండాలని ఆకాంక్షతో రూపొందించిన రాజ్యాంగాన్ని అరేబియా సముద్రంలో పడేయాలంటూ కమ్యూనిస్టు పార్టీ ఆందోళన చేపట్టింది. సెప్టెంబర్ 1946 నుండి సంస్థాన ప్రభుత్వం కమ్యూనిస్టులను వేటాడసాగింది. అలెప్పీ ప్రాంతంలోని ట్రేడ్ యూనియనుపై దాడులు సాగించింది. పోలీసు కాంపులు, అరెస్టులు, జైళ్ళలో చిత్రహింసలు విచ్చలవిడిగా సాగాయి. ప్రభుత్వం సాగిస్తున్న యీ పాశవిక దాడికి ప్రతిగా ఆత్మరక్షణ కోసం పార్టీ నాయకత్వం వలంటీర్ కాంపును ప్రాథమిక మిలిటరీ శిక్షణ ప్రారంభమయ్యాయి. అక్టోబరు 22 న అలెప్పీ సెర్తలాయ్ ప్రాంతంలో సార్వత్రిక రాజకీయ సమ్మెకు పార్టీ పిలుపునిచ్చింది. రెండు రోజులు తరువాత వలంటీర్లు పునప్రాలు పోలీసు కాంపుపై దాడిచేసి ఆయుధాలను కొల్లగొట్టారు. ప్రభుత్వం మార్షల్ లా విధించి 27 తేదీన వాయిలార్లోని వలంటీర్ల హెడ్ క్వార్టర్స్పై సైనిక దాడి సాగించింది. పరమ కిరాతకంగా జరిపిన ఆ దాడిలో రక్తపుటేరులు పారాయి. కనీసం 800 మంది చనిపోయారు. ఈ పోరాటం మారణకాండతో సమసిపోయింది. కానీ అది రాజకీయంగా బ్రహ్మాండమైన ప్రభావాన్ని వేసింది. సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయడానికి అంగీకరించడం తప్ప ప్రభుత్వానికి వేరొక గత్యంతరం లేకపోయింది. కమ్యూనిస్టు పార్టీ చేసిన వీరోచితమైన, అపారమైన త్యాగాల ఫలితంగా మొత్తంగా కేరళ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్ట ఇనుమడించింది.

**తెలంగాణా రైతాంగపోరాటం:** 1946-51 మధ్యజరిగిన చారిత్రాత్మక తెలంగాణా పోరాటం యుద్ధానంతర కాలపు రైతాంగ పోరాటాల్లో ముఖ్యమైనది. నైజాం నవాబుకు వ్యతిరేకంగా ప్రారంభమై భూమికోసం, విముక్తి కోసం సాగిన యీ పోరాటం అటు సామ్రాజ్యవాదాన్నీ యిటు కాంగ్రెస్ నాయకులనూ కూడా బెంబేలెత్తించింది.





## ఆరవ అధ్యాయం

# అతివాద దుస్సాహసిక పంథా

1936 లో దత్-బ్రాడ్లీ థీసిస్ నామోదించినప్పటినుండీ సి.పి.ఐ. నాయకత్వం మితవాద అవకాశవాదంలో లోతుగా కూరుకుపోసాగింది. అధికార మార్పిడి పేరిట దళారీ బూర్జువా వర్గానికి అధికారాన్ని బదలాయించి సామ్రాజ్యవాదం పరోక్షంగా తన పట్టును యింకా కొనసాగిస్తున్నదనే వాస్తవాన్ని గుర్తించలేని పరిస్థితికి సి.పి.ఐ. నాయకత్వంచేరింది. భారత ప్రజాస్వామిక విప్లవపు సామ్రాజ్యవాద వ్యతిరేక లక్ష్యం యింకా పరిపూర్తి కావలసే వుందనే విషయాన్ని అది గుర్తించలేక పోయింది. "దేశ స్వాతంత్ర్యానికి సామ్రాజ్యవాదం నుండి రానున్న ముప్పు"కు వ్యతిరేకంగా పోరాడాలని అది భావించింది. కాంగ్రెస్లోని మితవాద పక్షానికి వ్యతిరేకంగా పోరాడుతూనే నెహ్రూ ప్రభుత్వాన్ని బలపరచాలని భావించింది.

మరోవంక దేశంలో పెల్లుబుకుతున్న భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాటాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కిసాన్ సభ ద్వారా రైతాంగంలో పనిచేసింది కానీ విప్లవంలో రైతాంగం పాత్రను మాత్రం గుర్తించలేదు. స్పాంటేనియస్గా బద్దలైన రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించిందే తప్ప దేశవ్యాప్తంగా రైతాంగాన్ని వ్యవసాయక విప్లవ కార్యక్రమంపై సమీకరించే ప్రయత్నాలు అసలు చేపట్టనే లేదు. 1946లో ప్రారంభమైన తెలంగాణా రైతాంగ పోరాటపు ప్రాధాన్యతను అసలు గుర్తించనే లేదు. ప్రజాస్వామిక విప్లవపు భూస్వామ్య వ్యతిరేక కర్తవ్యాన్ని భారత బూర్జువా వర్గం అసలెన్నడూ చేపట్టనే లేదు. సిపి.ఐ. నాయకత్వం వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్ని నిర్లక్ష్యంచేసి భూస్వామ్య వ్యతిరేక కర్తవ్యం కూడా అసంపూర్తిగానే మిగిలిపోవడానికి దోహద పడింది.

జాతుల స్వయంనిర్ణయాధికార హక్కును గుర్తించాలని సి.పి.ఐ. డిమాండు చేసిన మాట నిజమే. కానీ, అటు రైతాంగాన్ని నిర్లక్ష్యంచేసి నేలవిడిచి సాముచేయడం వలనా, యిటు జాతీయోద్యమంపై కార్మికవర్గ ఆధిపత్యాన్ని స్థాపించే అవకాశాలను వదులుకుని దళారీ బూర్జువా వర్గానికి తోకగా తయారవడం వలనా జాతుల బందిఖానాలుగా భారత, పాకిస్తాన్లు ఆవిర్భవిస్తుంటే అది ప్రేక్షకునిగా నిలిచిపోయింది. దళారీ బూర్జువా భూస్వామ్యవర్గాలు రాజకీయాధికారం చేజిక్కించుకోవడంలో విజయం సాధించాయి. అయితే వాటి యీ విజయానికి వున్న మరో పార్శ్వాన్ని, అంటే, భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడంలో సి.పి.ఐ. విఫలం చెందడాన్ని విస్మరించరాదు. రైతాంగంతో సహా మొత్తం భారత పీడిత ప్రజలందరి నాయకునిగా కార్మికవర్గ పార్టీని విస్తరింపజేయడంలోనూ, బ్రహ్మాండమైన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ ప్రజాస్వామిక విప్లవ వెల్లువపై కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పడంలోనూ పార్టీ నాయకత్వం ఘోరంగా విఫలమైంది. ఫలితంగా భారత ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడంలో కమ్యూనిస్టు పార్టీ విఫలమైంది. ఈ వైఫల్యం దళారీ పాలకవర్గాలు

40. అదే పుస్తకం, పే. 92.
46. అదే పుస్తకం, పే. 130.
48. పి.సి.జోషి, ఉల్లేఖన, ఓవర్‌స్ట్రీట్, విండ్‌మిల్లర్, కమ్యూనిజం ఇన్ ఇండియా, పే. 220.
50. ఉల్లేఖన, వార్ అండ్ నేషనల్ లిబరేషన్, పే. 379-380.
51. ఉల్లేఖన, సుమిత్ సర్కార్, మోడరన్ ఇండియా, పే. 425.
53. అదే పుస్తకం, పే. 425.
54. పి.సి.జోషి, ఉల్లేఖన, మోహన్‌రామ్, పే. 8-9.
55. మౌంట్‌బాటన్ అవార్డ్ అండ్ ఆఫ్టర్, నేషనల్ క్వశ్చన్ ఇన్ ఇండియా, పే. 211.
56. అదే పుస్తకం, పే. 214-215.
57. అదే పుస్తకం, పే. 215.
58. అదే పుస్తకం, పే. 217.
59. అదే పుస్తకం, పే. 220.
60. అదే పుస్తకం, పే. 228.





**వర్లీ రైతాంగపోరాటం:** మహారాష్ట్రలోని వర్లీ ఆదివాసీరైతాంగం కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడింది.

యుద్ధానంతర విప్లవ వెల్లువ ఎంత తీవ్రంగా వుండిందంటే 1946 నుండి బ్రిటీషు ప్రభుత్వం ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా అధికారాన్ని బదలాయించాలని ఆరాటపడసాగింది. మరోసారి జాతీయోద్యమ వెల్లువే వస్తే దాన్ని అణచడం తనవల్లకానిపని అని అది గుర్తించింది. అధికారమార్పిడికి అంగీకరిస్తూ బ్రిటీషు ప్రభుత్వం ప్రకటించింది. 18 నెలలలోగా అధికారాన్ని బదలాయిస్తానని ప్రకటించింది. జాతీయోద్యమాన్ని అడ్డుపెట్టుకుని దళారీ బూర్జువావర్గం తాను ఏ 'అధికారం' కోసం యింతకాలంగా సామ్రాజ్యవాదులను దేబిరిస్తూ వస్తుందో ఆ కోర్కె నెరవేరే సమయం ఆసన్నమైంది. అధికారమార్పిడికి రంగం సిద్ధమైంది.

## అధికార మార్పిడి

యుద్ధానంతర విప్లవ వెల్లువ దేశాన్ని ముంచెత్తుతుండగా కాంగ్రెస్ ఎన్నికలకు సిద్ధమైంది. 1937 ఎన్నికల్లోవలెనే నెహ్రూ ఎన్నికల ప్రచారానికి సారధ్యం వహించాడు. సి.పి.ఐ. ఎన్నికల్లో స్వతంత్రంగా పాల్గొంది. ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్, లీగ్‌ల మధ్య విభజనను మరింత పెంచాయి. కేంద్రంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచడం, రాజ్యాంగ నిర్ణాయకసభను ఏర్పరచడమనే అంశాలు ఎజెండాపైకి వచ్చాయి. అధికారమార్పిడి అత్యంత జటిలమైన సమస్యగా పరిణమించింది. లీగ్ భారత దేశంలోని ముస్లింలందరకీ తానే ప్రతినిధినంటూ, కాంగ్రెస్ హిందువులకు ప్రాతినిధ్యం వహిస్తుందని వాదించ సాగింది. తాను మొత్తంగా భారత జాతీయ ప్రతినిధినంటూ కాంగ్రెస్ వాదించసాగింది. ముస్లిముల ఏకైక ప్రతినిధిగా తననే గుర్తించాలనడం ద్వారా లీగ్ ముస్లీం మెజారిటీ రాష్ట్రాలన్నింటితో పాకిస్థాన్ ఏర్పాటును సాధించాలని ప్రయత్నిస్తున్నది. పంజాబ్, సింధు, బెంగాల్, వాయవ్య సరిహద్దు రాష్ట్రం, అస్సాం రాష్ట్రాలు ముస్లీం రాష్ట్రాలు కాబట్టి వాటితో పాకిస్థాన్‌ను ఏర్పాటు చేయాలనేది జిన్నా కోరిక.

ముస్లీం లీగ్ ఏర్పడిన నాటినుండి కొద్దిమంది ఉన్నత వర్గాల, విద్యావంతుల సంస్థగానే వుంటూవచ్చింది. ముస్లీం దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలకోసం అది ఎప్పుడూ బ్రిటీషు పాలకుల ప్రాపకాన్ని వుపయోగించుకునే పద్ధతులే అవలంభించింది. బ్రిటీషు పాలకులు సైతం విభజించి పాలించు అన్న నీతి ననుసరించి లీగ్‌ను ప్రోత్సహిస్తూవచ్చారు. అందువలన లీగ్‌కు మొత్తంగా ఈ రాష్ట్రాలన్నింటి పైనా పట్టులేదు. కేవలం 17% ప్రజలే ఓటుహక్కు గలిగిన ఎన్నికల్లో సైతం వాయవ్య సరిహద్దు రాష్ట్రం, అస్సాం, పంజాబ్‌లలో అది ప్రభుత్వాల నేర్పాటుచేయలేక పోయింది. ఏవిధంగా చూసినా మొత్తం ముస్లీంలందరి ఏకైక ప్రతినిధిగా చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవం. పైగా పాకిస్థాన్‌గా ఏర్పడాలని ఆ అన్ని రాష్ట్రాల ప్రజలూ బలంగా వాంఛించడంలేదు. 'పాకిస్థాన్' ప్రధానంగా

ముస్లిం దళారీ బూర్జువావర్గ డిమాండుగానే వుండింది. అందువలన జిన్నా ఈ అంశంపై సార్వత్రిక ఓటు హక్కుతో ప్రజాభిప్రాయసేకరణ జరపడం వంటి ప్రజాస్వామిక పరిష్కారాలకు వ్యతిరేకి.

మరోవంక కాంగ్రెస్ నాయకత్వం మొత్తం భారత దేశపు జాతీయ ప్రతినిధిగా వ్యవహరించడం ద్వారా మొత్తంగా భారత దేశం పైన రాజకీయాధిపత్యం నెరపాలని తాపత్రయపడసాగింది. అందువలన అది, కేవలం సవర్ణ హిందువుల ప్రతినిధిగా గుర్తింపబడడానికి సిద్ధంగా లేదు. దేశైక్యత పేరిట దళారీ బూర్జువావర్గం మొత్తంగా బ్రిటీషు ఇండియా మార్కెట్‌పైన ఆధిపత్యాన్ని కోరుకోసాగింది. జిన్నా పాకిస్థాన్ డిమాండు ముస్లిం ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేది కాదనేది స్పష్టమే. అయినా కాంగ్రెస్ దాన్ని ప్రజాస్వామిక పద్ధతుల్లో వ్యతిరేకించలేని పరిస్థితి వుంది. ఎందువలనంటే, లీగ్ ప్రతిపాదిస్తున్న "ముస్లింజాతి" సిద్ధాంతాన్ని ఎదుర్కోవాలంటే, భారతదేశం బహుజాతుల నిలయమని అంగీకరించాల్సి వుంటుంది. స్వయం నిర్ణయాధికారహక్కు కలిగిన వివిధ జాతులన్నింటి స్వచ్ఛంద ఫెడరేషన్‌గా భారత దేశం ఏర్పాటు అనే ప్రజాస్వామిక డిమాండుతో ముందుకు రావలసి వుంటుంది. ఇది భారత దళారీ బూర్జువావర్గ ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమైనది. ముస్లిం లీగ్ పాకిస్థాన్‌ను నిర్మించాలనుకుంటున్న విధంగానే కాంగ్రెస్ నాయకత్వం కూడా వివిధజాతుల ప్రజల యిష్టాయిష్టాలతో నిమిత్తంలేకుండా సామ్రాజ్యవాదంతో కుమ్మక్కై 'అవిభాజ్య భారత దేశాన్ని' నిర్మించాలని వాంఛిస్తున్నది. ఈ పరస్పర విరుద్ధ వైఖరులు అనివార్యంగానే ప్రతిష్టంభనకు దారితీసాయి. 1946 మార్చ్ నుండి 4 మాసాలపాటూ బ్రిటీషు మంత్రివర్గ సంఘం జరిపిన లెక్కలేనన్ని సమావేశాలూ, సంప్రదింపులూ విఫలమయ్యాయి. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు, రాజ్యాంగసభ ఏర్పాటు జరగనేలేదు.

అధికారం అందుబాటులోకి వచ్చాక జరుగుతున్న ఈ ఆలస్యాన్ని కాంగ్రెస్ నాయకత్వం సహించలేక పోతోంది. జాతులసమస్య, స్వయం నిర్ణయాధికార సమస్య అనేవి చర్చనీయాంశాలుగా రావడంతో సిక్కులు తమకు మాతృభూమి కావాలని కోరసాగారు. స్వతంత్ర బెంగాల్ నినాదం ముందుకు వచ్చింది. పాకిస్థాన్ ఏర్పడే పరిస్థితేవస్తే వాయవ్య రాష్ట్రం స్వతంత్ర దేశంగా వుండాలని కోరుకుంటుందని గఫార్‌ఖాన్ ప్రకటించాడు. (97% ముస్లిములున్న ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం అధికారంలోవుంది; ముస్లింలీగ్‌కు 1946 ఎన్నికల్లో 32% ఓట్లుమాత్రమే వచ్చాయి.) భాషాప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటును కోరుతూ విశాలాంధ్ర, ఐక్య కేరళ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. సామ్రాజ్యవాదంతో కుమ్మక్కై అప్రజాస్వామిక పద్ధతుల్లో రెండు వేరు వేరు జాతుల బందిఖానాలను ఏర్పాటుచేయడానికి అంగీకరించడమా? లేక భారత దేశం బహుజాతుల నిలయమన్న వాస్తవాన్ని గుర్తించి, జాతుల స్వయం నిర్ణయధికార హక్కు ప్రాతిపదికన స్వచ్ఛంద ఫెడరేషన్‌ను ఏర్పరచడమా? అనేది తన ముందున్న సమస్య అని దళారీబూర్జువావర్గం గుర్తించసాగింది. దేశ విభజనకు అంగీకరించని స్థితినుండి కాంగ్రెస్, మత ప్రాతిపదికన దేశ విభజన జరుగుతున్నందున అస్సాం, బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలను కూడా విభజించి, ఆ రాష్ట్రాలలోని హిందూ మెజారిటీ ప్రాంతాలను భారత యూనియన్‌లో చేర్చాలని డిమాండు చేసే వైఖరి చేపట్టసాగింది.





7. అదే పుస్తకం, పే. 605.
8. అదే పుస్తకం,
9. అదే పుస్తకం, పే. 606.
10. అదే పుస్తకం, పే. 607-08.
11. అదే పుస్తకం, పే. 610.
12. అదే పుస్తకం, పే. 611.
13. అదే పుస్తకం, పే. 611-12..
14. ఉల్లేఖన, సునీతి కుమార్ ఘోష్, ఇండియా అండ్ ద రాజ్ II, పే.171.
15. అదే పుస్తకం,
16. బంధు, జాకబ్ (సం.), వార్ అండ్ నేషనల్ లిబరేషన్: సి.పి.ఐ. డాక్యుమెంట్స్, పే. 8.
17. అదే పుస్తకం, పే. 11
18. అదే పుస్తకం,
19. అదే పుస్తకం, పే. 13-14
20. అదే పుస్తకం, పే. 18.
21. అదే పుస్తకం, పే. 17.
22. అదే పుస్తకం, పే. 19.
23. అదే పుస్తకం, పే. 48.
24. అదే పుస్తకం.
25. అదే పుస్తకం, పే. 48-49.
26. అదే పుస్తకం, పే. 53.
27. **భూదగ్ధ విధానం** (scarched earth policy) **:** బూర్జువా యుద్ధాల్లో శత్రు సైన్యాలు ముందుకు వస్తున్నప్పుడు వెనక్కిపోతున్న సైన్యం తన భూభాగంలోని అ ని ౖ వనరులను శత్రువుకు అందకుండా నాశనం చేసే విధానం.
28. ఉల్లేఖన, సునీతి కుమార్ ఘోష్, ద ఇండియన్ హిగ్ బూర్జువాజీ, పే. 222)
30. సం. బంధు,జాకబ్, వార్ అండ్ నేషనల్ లిబరేషన్, పే. 76-77)
32. మావో రచనలు, మూడవ సంపుటి, పే. 130-131.)
33. జాకబ్ (సం.), నేషనల్ క్వశ్చన్ ఇన్ ఇండియా, పే. 84-85.
34. అదే పుస్తకం, పే. 97.
35. అదే పుస్తకం, పే. 88.
36. అదే పుస్తకం, పే. 87
37. అదే పుస్తకం, పే. 97.
38. అదే పుస్తకం, పే. 79.
39. అదే పుస్తకం, పే. 88.

కలిగిన ఐక్యసంఘటనా ఎత్తుగడలను వాస్తవిక దృక్పథంతో అమలు చేయడంలో నాయకత్వం విఫలమైంది. ఫలితంగా యుద్ధానంతర కాలంలోని బ్రహ్మాండమైన విప్లవ వెల్లువకు నాయకునిగా అవతరించే అవకాశాలను జారవిడుచుకుంది, అప్రతిష్టపాలయింది.

1943లో పార్టీ తన మొదటి కాంగ్రెస్‌ను జరుపుకోగలిగింది. పార్టీ నాయకత్వం1936 నుండి అమలుచేస్తున్న వర్గసంకర మితవాద అవకాశవాద పంథా కాంగ్రెస్ ఆమోదం పొందింది. 1920 నుండి కొమింటర్న్ భారత దేశంలో పార్టీ నిర్మాణానికి, విప్లవోద్యమానికి మార్గదర్శకత్వం వహించడానికి కృషిచేస్తూ వచ్చింది. అయినప్పటికి కొమింటర్న్‌తో పార్టీ సజీవ సంబంధాలను ఏర్పరుచుకోలేక పోయింది. కొమింటర్న్ కాంగ్రెస్‌లలో ఏ ఒక్కదానికి పార్టీ అధికారిక డెలిగేషన్ హాజరుకాలేక పోయింది. కొమింటర్న్ జీవిత కాలంలోనే సి.పి.ఐ. కాంగ్రెస్‌ను జరుపుకోగలిగిందన్నదే మొదటి కాంగ్రెస్‌లోని ముఖ్య విశేషం.

యుద్ధానంతర కాలంలోని గొప్ప ప్రజా పోరాటాల వెల్లువ, తిరుగుబాట్లు భారత దేశంలో ప్రత్యక్ష వలస పాలనను అసాధ్యం చేసాయి. అందువలన బ్రిటీషు సామ్రాజ్యవాదం తన ప్రయోజనాల పరిరక్షణ కోసమై దళారీ వర్గాలకు అధికారాన్ని బదలాయించింది. హిందూ మతోన్మాదం, ముస్లీం లీగ్‌తో అధికారాన్ని పంచుకోడానికి సిద్దపడక కాంగ్రెస్ చేపట్టిన పట్టువిడుపులు లేని అప్రజాస్వామిక వైఖరి కలిసి దేశ విభజనకు కనీ వినీ ఎరుగని తీవ్రమైన మత మారణకాండకు దారితీసాయి. దళారీ బూర్జువా వర్గం, భూస్వామ్య వర్గాలు స్వాతంత్ర్యం పేరిట అధికారంలోకి రాగా సి.పి.ఐ. నిస్సహాయమైన ప్రేక్షక పాత్రను నిర్వహించింది. పైగా అది అధికార మార్పిడిని నిజమైన స్వాతంత్ర్యంగానే గుర్తించింది.

అధికార మార్పిడి కనుచూపు మేరలోకి రావడంతోనే కాంగ్రెస్ సి.పి.ఐ.ని తనకు ముప్పుగా పరిగణించి దానిపైన తీవ్రమైన దాడి ప్రారంభించింది. అయినప్పటికి సి.పి.ఐ. సిగ్గువిడిచి కాంగ్రెస్‌తో ఐక్యత కోసం పాకులాడింది. అయితే యీ మితవాద పెడధోరణిపట్ల పార్టీలో తీవ్రమైన పునరాలోచన, అంతర్మథనం మొదలైంది.

## వివరణలు

1. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ డాక్యుమెంట్లు III, జేన్ డిగ్రేస్ (సం.) పే. 367.
2. సుబోధ్ రాయ్, కమ్యూనిజం ఇన్ ఇండియా: అన్ పబ్లిష్‌డ్ డాక్యుమెంట్లు, పే. 77
3. ఉల్లేఖన, గైడ్ లైన్స్, పే. 45.
4. అదే పుస్తకం, పే. 44-45.
5. సుబోధ్ రాయ్, పే. 77.
6. సేన్,ఘోష్ పే. 604.
6. అదే పుస్తకం, పే. 604.





మరోవంక జిన్నా, కాంగ్రెస్ బలం దాని ప్రజాసమీకరణశక్తిలో వుందనీ, ప్రజా ఆందోళనకు దిగడంద్వారా అది బేరసారాల్లో గట్టిస్థానాన్ని సంపాదించగలుగుతున్నదనీ గ్రహించాడు. బ్రిటీషు సామ్రాజ్యవాదం, దేశంలో నాడున్న పరిస్థితులలో కాంగ్రెస్ ఆందోళనకు దిగితే కలిగేముప్పును దృష్టిలో వుంచుకుని భయపడుతున్నదని కూడా గ్రహించాడు. (1946 ఏప్రిల్‌లో మలబార్, ఢాకా, అండమాన్, బీహార్, ఢిల్లీలలో పోలీసులు సమ్మెచేసారు. జూలైలో పోస్టల్‌సమ్మె జరిగింది ఆ సమ్మెకు మద్దతుగా సి.పి.ఐ.యిచ్చిన కలకత్తా బందు పిలుపు పూర్తిగా విజయవంతమైంది. 1946లో 1629 సమ్మెలు జరిగాయి. 19,40,000 మందికి పైగా ఆ సమ్మెల్లో పాల్గొన్నారు.) ఆగస్టు 16 నుండి జిన్నా "ప్రత్యక్ష కార్యాచరణ"కు పిలుపిచ్చాడు. పైగా లీగ్ అసమ్మతిని పట్టించుకోకుండానే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. నెహ్రూ ప్రధానిగా తాత్కాలిక కేంద్రప్రభుత్వం ఏర్పడింది.

ఆగస్టు 16 "ప్రత్యక్ష కార్యాచరణ"తో దేశచరిత్రలో అత్యంత విషాదకరమైన, అమానుషమైన మానవ మారణకాండ ప్రారంభమైంది. ఆగస్టు 16-19 తేదీలలో కలకత్తా నగరంలో నెత్తురుటేరులు పారాయి. మున్నెన్నడూ కనీవినీ ఎరుగనిరీతిలో మతకల్లోలాలు చెలరేగాయి. ఈ కల్లోలాలు సెప్టెంబరు మొదట్లో బొంబాయికి చేరాయి. అక్టోబరు10న నోవాఖలి (తూర్పు బెంగాల్) మత మారణకాండ ప్రారంభమైంది. బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లను కూడా మతోన్మాదం ముంచెత్తింది. వేలమంది ప్రజలు చంపబడ్డారు. ఈ మత మారణకాండ భారత "స్వాతంత్ర్యాని"కి నాంది మాత్రమే. అధికారమార్పిడి సందర్భంగా 1947లో పెల్లుబికిన మతకల్లోలాలలో రెండు దేశాల్లోనూ లక్షలాదిమంది చంపబడ్డారు. కోట్లాదిమంది నిరాశ్రయులయ్యారు. "అహింసాయుత" పోరాటంద్వారా సాధించిన అధికారం పంపకంకోసం లక్షలాదిమంది ప్రజలు ఊచకోత కోయబడ్డారు.

**దేశ విభజన:** కాంగ్రెస్ నాయకత్వం ప్రాతినిధ్యం వహిస్తున్న భారత బడా బూర్జువా వర్గం బ్రిటీష్ ఇండియా మార్కెట్‌పై ఆధిపత్యాన్ని బలంగా వాంఛించింది. భారత జాతీయత పేరిట అది బ్రిటీష్ ఇండియాను జాతుల బందిఖానాగా మార్చాలని వాంఛించింది. వివిధ జాతులకు స్వయం ప్రతిపత్తిని కల్పించే ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థను వ్యతిరేకిస్తూ వచ్చింది. అధికార మార్పిడికి ముందు కాలంలో ఏర్పడిన ఏ అధికారాలూ లేని అలంకార ప్రాయమైన ప్రభుత్వాలలో సైతం అది ముస్లింలీగ్‌కు వాటా యివ్వడానికి సిద్ధపడలేదు. 1927లో మోతీలాల్ తయారుచేసిన హిందూ మతోన్మాద ధోరణి కలిగిన యూనిటరీ రాజ్యాంగ వ్యవస్థ భారత బడా బూర్జువా వర్గపు ఆకాంక్షలకు అద్దం పడుతుంది. అందువల్ల ముస్లింలీగ్ ప్రాతినిధ్యం వహిస్తుండిన ముస్లిం దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలకు పాకిస్థాన్ తప్ప వేరే గత్యంతరం లేకపోయింది. జాతుల ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన స్వచ్ఛంద ఫెడరల్ వ్యవస్థను భారత బడా బూర్జువా వర్గం ఆమోదించలేకపోవడం వలన దేశ విభజన అనివార్యమైంది.

దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలు కాంగ్రెస్‌లోనూ, బయటా పెంచి పోషించిన హిందూ పునరుద్ధరణవాదం, మతోన్మాదం స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశ వ్యాప్తంగా ముస్లిం

వ్యతిరేక అల్లర్లను రెచ్చగొట్టాయి. హిందూ మతోన్మాదానికి ప్రతిక్రియగా బలపడిన ముస్లిం మతోన్మాదం సైతం తరువాతి కాలంలో హిందూ ముస్లిం విభజనను తీవ్రం చేసింది. దేశ విభజన సమయంలో లక్షలాది మంది ప్రజలు ఊచకోత కోయబడ్డారు.

సి.పి.ఐ. నాయకత్వం కాంగ్రెస్ ముస్లింలీగ్‌ల వర్గ స్వభావాలను, ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో విఫలమైంది. అలాగే దేశంలోని హిందూ ముస్లిం సమస్య వెనుకనున్న పునరుద్ధరణవాదపు వర్గ మూలాలను అర్థం చేసుకోవడంలో కూడా విఫలమైంది. కాంగ్రెస్ లీగ్‌ల ఐక్యత దేశ ఐక్యత అంటూ వాస్తవ పరిస్థితులతో సంబంధంలేని నినాదాన్ని చేపట్టింది.

## మౌంట్‌బాటన్ పథకం

1946-47 మధ్యకాలంలో సంస్థానాలన్నింట్లోనూ పెద్దెత్తున ప్రజా పోరాటాలు పెల్లుబకసాగాయి. 1947 ఫిబ్రవరి 20 న బ్రిటన్ ప్రధాని అట్లీ 1948 జూన్ లోగా అధికార మార్పిడి జరుగుతుందని ప్రకటించాడు. మార్చి24న మౌంట్‌బాటన్ వైశ్రాయిగా ప్రమాణస్వీకారం చేసాడు. భారత దేశాన్ని విభజించి అధికారాన్ని అప్పగించడం అన్న బ్రిటన్ పాతవిధానాన్నే యితడూ అమలు చేసాడు. సాధ్యమైనంత త్వరగా ఏదోఒక విధంగా రాజీపడి భారత దేశాన్ని పంచుకోవడం యిరుపక్షాలకూ మంచిదనే విషయాన్ని కాంగ్రెస్, లీగ్ నాయకత్వాలు గుర్తించాయి. కాబట్టి అతడి పని సులువయింది.

పంజాబ్, అస్సాం, బెంగాల్‌లను విభజించి పాకిస్థాన్‌ను ఏర్పాటు చేసారు. వాయవ్య సరిహద్దు రాష్ట్ర ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌ను వారిపై రుద్దారు. భారత, పాకిస్థాన్‌లతో పాటు సంస్థానాలకు కూడా 'స్వాతంత్ర్యం' ప్రకటించారు. ఆగస్టు 15 న లాంఛనప్రాయంగా అధికార మార్పిడి జరుగుతుందని నిర్ణయించారు.

దేశ విభజన పథకాన్నీ, భారత పాకిస్థాన్‌లను ఒకదానిపై మరొకదానిని రెచ్చగొడుతున్న సామ్రాజ్యవాదుల పన్నాగాలనూ విమర్శిస్తూనే సి.పి.ఐ. మౌంట్‌బాటన్ పథకాన్ని అంగీకరించింది. అధికార మార్పిడిని స్వాతంత్ర్యంగానే గుర్తించింది.

రెండు స్వతంత్ర దేశాలకూ ఉమ్మడిగా గవర్నర్ జనరల్‌గా మౌంట్‌బాటన్ వుండాలని గాంధీ సూచించాడు. 'సోషలిస్టు' , 'ప్రజాస్వామికవాది' అయిన నెహ్రూ యీ ప్రతిపాదనను అత్యుత్సాహంతో సమర్థించాడు. మౌంట్‌బాటన్ భారత దేశపు మొదటి గవర్నర్ జనరల్ అయ్యాడు. జిన్నా, అందుకు అంగీకరించక తానే స్వయంగా పాకిస్థాన్‌కు గవర్నర్ జనరల్ అయ్యాడు. ఆగస్టు 15 నాటికే పటేల్ సామ దాన భేదోపాయాలన్నీ ప్రయోగించి దాదాపు సంస్థానాధీసులందర్నీ ఇండియన్ యూనియన్‌లో విలీనానికి ఒప్పించాడు. (కాశ్మీర్, హైద్రాబాద్, జునాగడ్ మాత్రమే యూనియన్‌లో చేరలేదు) ఆగస్టు 15 అర్ధరాత్రి భారత పాకిస్థాన్ సరిహద్దుల కిరువైపులా నెత్తురుటేరులు పారుతుండగా దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలు అధికారాన్ని చేపట్టాయి.





ప్రధాన శత్రువుగా ముందుకు రావడంతో కొమింటర్న్ ఫాసిస్ట్ వ్యతిరేక ఐక్యసంఘటనా ఎత్తుగడలు చేపట్టింది. ఏడవ కాంగ్రెస్ రూపొందించిన ఐక్యసంఘటనా ఎత్తుగడలను భారత దేశానికి అన్వయించే  పేరిట దత్-బ్రాడ్లీలు సి.పి.ఐ.కి మితవాద అవకాశవాద పంథాను సూచించారు. సి.పి.ఐ. నాయకత్వంలోని మితవాద అవకాశవాద శక్తులు దత్-బ్రాడ్లీ థీసిస్ తమ వర్గసంకర విధానాలకు అనుగుణంగా వుండడంతో దానిని అమలులోకి తెచ్చారు. డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం, సోదర పార్టీల సలహాల సహాయంతో విప్లవ పంథాను రూపొందించుకుంటున్న పార్టీని మితవాద అవకాశవాద వూబిలోకి యీడ్చారు.

1936-48 మధ్యకాలంలో పార్టీ నాయకత్వం యీ మితవాద అవకాశవాద పంథానే అమలు పరిచింది. కాంగ్రెస్ నాయకత్వపు విద్రోహకర స్వభావాన్ని విస్మరించి జాతీయోద్యమంపై దాని తిరుగులేని నాయకత్వాన్ని ఆమోదించింది. 1925-29 మధ్య కాలంలో సి.పి.ఐ. నాయకత్వం కాంగ్రెస్‌లో చేరి దాని నాయకత్వాన్ని చేజిక్కించుకోవాలని చెబుతుండేది. ఇహ యిప్పుడది కాంగ్రెస్ నాయకత్వాన మాత్రమే స్వాతంత్ర్యం సాధ్యమనే స్థితికి చేరింది. మాటలలో సైతం కార్మిక వర్గాధిపత్యాన్ని నెలకొల్పే లక్ష్యాన్ని వదులుకుంది. కార్మికవర్గ పార్టీని దళారీ బూర్జువావర్గపు తోకగా మార్చింది. డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం ఏ కుహనా వామపక్ష నాయకులకు వ్యతిరేకంగా పోరాడమని చెప్పిందో ఆ కుహనా వామపక్షపు అతి ప్రముఖ నాయకుడు నెహ్రూని తలకెత్తుకుంది.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ప్రజలను మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం చేయటానికి బదులుగా  1937 ఎన్నికలలో పాల్గొంది. మంత్రివర్గాలను ఏర్పరిచే విషయంలో సైతం మితవాద వైఖరి చేపట్టింది.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో సి.పి.ఐ. నాయకత్వం అవలంభించిన మితవాద అవకాశవాద విధానాల వల్ల పార్టీ స్వాతంత్ర్యోద్యమంపై కాంగ్రెస్ నాయకత్వపు గుత్తాధిపత్యాన్ని బద్దలుకొట్టే అవకాశాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ ఐక్యతను కాపాడే పేరిట తాను అంత కాలంగా కాంగ్రెస్‌లో సి.యస్.పి., బోస్‌లతో చేస్తున్న చెలిమికి స్వస్తి చెప్పింది. గాంధేయ నాయకత్వానికి ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని నిర్మించడానికి బదులుగా తన అవకాశవాద విధానాలతో గాంధీ నాయకత్వాన్ని దృఢతరం చేసింది.

యుద్ధం ప్రారంభంలో సామ్రాజ్యవాద యుద్ధ వ్యతిరేక ఎత్తుగడలను పార్టీ సరిగానే చేపట్టింది. అయితే సామ్రాజ్యవాద యుద్ధంలో నేరుగా ప్రయోజనాలను కలిగిన కాంగ్రెస్ దళారీ నాయకత్వం చేత ఆ ఎత్తుగడలను అమలుచేయించే పేరిట సి.యస్.పి., బోస్‌లకన్నా మితవాద వైఖరి చేపట్టింది. ప్రజాయుద్ధ కాలంలో బ్రిటీషు ప్రభుత్వంతో ఐక్యసంఘటన పేరిట దాని పట్ల పూర్తి ఐక్యతను ప్రదర్శించింది. వలస పాలకులకు వ్యతిరేకంగా ఎలాంటి పోరాటాన్నయినా వ్యతిరేకించింది. సామ్రాజ్యవాదంతో ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన అంటే సొంత ప్రయోజనాలను అన్నింటిని వదులుకుని కేవలం ఐక్యతే సర్వస్వమనే వైఖరిని చేపట్టింది. ఫలితంగా క్విట్ ఇండియా వుద్యమ కాలంలో బ్రహ్మాండమైన  ప్రజావెల్లువనుండి దూరమయింది. జాతీయ, అంతర్జాతీయ కర్తవ్యాలను సమన్వయించుకుని ఐక్యత-ఘర్షణ అన్న రెండు పార్శ్వాలు

*ఐక్యసంఘటన (National Front)గా మనదేశంలోని అన్ని ప్రగతిశీల, వామపక్ష శక్తులన్నింటి మధ్య ఐక్యతను సాధించడంలో తమ పూర్తి పాత్ర నిర్వహించటమూ భారత కార్మికవర్గ, రైతాంగ ఉద్యమాల కర్తవ్యం."*[60]

భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టిన నాటినుండి అధికార మార్పిడి వరకు వామపక్ష జాతీయవాదం ప్రధాన ధోరణిగా కొనసాగింది. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వర్గ రీత్యా ప్రధానంగా పెట్టీబూర్జువా భూస్వామ్య, ధనిక రైతాంగ వర్గాల నుండి, అగ్రకులాల నుండి వచ్చింది. వీరు తమ తమ వర్గ దృక్పథాలను విడనాడి కార్మికవర్గంగా డిక్లాసిఫై కావడంలో విఫలమయ్యారు. ఫలితంగా పార్టీలో వారు వామపక్ష జాతీయవాదాన్ని పెంచి పోషించారు. పార్టీని లీగలిస్ట్, ఎకానమిస్ట్ పరిమితులకు కుదించారు. ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మించి నాయకత్వం ఎదగలేక పోయింది. అది ప్రధానంగా బూర్జువా వర్గానికి తోకగా వ్యవహరించింది.

మార్క్సిస్ట్-లెనినిస్ట్ కేంద్రీకృత ప్రజాస్వామిక పద్ధతులలో ఆంతరంగిక చర్చ, పోరాటం సాగించడం ద్వారా ఏర్పడే రాజకీయ ఐక్యత సి.పి.ఐ.లో ఎన్నడూ ఏర్పడలేదు. ఇలాంటి పరిస్థితులలో పార్టీ నాయకత్వంలో తలెత్తే అభిప్రాయబేధాలు ఫాక్షనలిజంగా దిగజారిపోవడం అసహజమేమీ కాదు. సి.పి.ఐ.లో మొదటినుండే యీ ఫాక్షనలిజం కొనసాగుతూ వస్తుండింది. అవకాశవాద పునాదులపైన నాయకత్వ ముఠాలు ఏర్పడే పరిస్థితి ప్రబలింది. దృఢమైన రాజకీయ, సైద్ధాంతిక, వర్గ పోరాట ఆచరణల పునాదులపైన జరగవలసిన పార్టీ అంతర్గత చర్చలు, వాస్తవ పరిస్థితులతో, ప్రజా వుద్యమంతో సంబంధం కోల్పోయిన ఫాక్షనలిస్టు ముఠాలు సాగించే అనిర్దిష్ట వాద వివాదాలుగా దిగజారిపోయాయి.

అయితే అదే సమయంలో పార్టీ నాయకత్వంలో కాడర్లు, కార్మికవర్గం, రైతాంగం తదితర పీడిత ప్రజానీకం ఆధునిక భారత చరిత్రలో మహోజ్వలమైన త్యాగాల, వీరోచిత పోరాటాల అధ్యాయాన్ని రచించారు. ఆ త్యాగాల, పోరాటాల ఫలితంగానే కమ్యూనిస్టు పార్టీ అటు వలస వాదులకు యిటు దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలకు సింహస్వప్నంగా నిలుస్తూ వచ్చింది. నయవంచక కాంగ్రెస్ నాయకత్వం కమ్యూనిస్టు పార్టీ యొక్క ప్రజాబలాన్ని తన సొంత ప్రయోజనాల కోసం బేరసారాల కోసం వాడుకోవడమేగాక అధికార మార్పిడికి రంగం సిద్ధంకాగానే కమ్యూనిస్టు పార్టీని తన ప్రధాన శతృవుగా ఎంచి ఏకాకిని చేసి తుడిచిపెట్టేయాలని శతవిధాలా విఫల ప్రయత్నాలు చేసింది. వలసవాదుల దళారీ వర్గాల దాడులను తిప్పికొడుతూ పార్టీ తన జవసత్వాలను కాపాడుకోగలిగింది. మితవాద అవకాశవాద పంథాను తిరస్కరించి విప్లవ పంథాను అన్వేషించసాగింది.

## సంక్షిప్త సారాంశం

1935-39 మధ్య సామ్రాజ్యవాదం మరో ప్రపంచ యుద్ధానికి సిద్ధం కాసాగింది. ఫాసిజం





## మౌంట్‌బాటన్ పథకం - సి.పి.ఐ.:

మౌంట్‌బాటన్ పథకం ప్రకటించబడిన వెంటనే, పి.సి.జోషి దాన్ని భారతదేశాన్ని చిన్నాభిన్నం చేయడం (బాల్కనైజేషన్) ద్వారా తన పట్టును కొనసాగించడం కోసం బ్రిటీషు సామ్రాజ్యవాదులు పన్నిన కుటిల పథకంగా పేర్కొంటూ ఒక ప్రకటన విడుదల చేసాడు. ఈ పథకాన్ని తిప్పికొట్టి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడవలసిందిగా ఆ ప్రకటన ప్రజలకు పిలుపునిచ్చింది. *"సామ్రాజ్యవాదపు ప్రమాదకరమైన యీ పన్నాగాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ముగావించడమూ, భారత దేశపు సంపూర్ణ స్వాతంత్ర్యం ఆశయ సాఫల్యానికి హామీనేర్పరచడమూ"*[54] అనేదే కమ్యూనిస్టు పార్టీ ఏకైక లక్ష్యం అంటూ ఆ ప్రకటన పేర్కొంది.

అయితే ఈ పథకంలో భాగస్వాములైన కాంగ్రెస్, లీగ్‌ల గురించి మాత్రం మౌనం వహించింది. బ్రిటీషు ప్రభుత్వం, కాంగ్రెస్, లీగ్‌ల ఉమ్మడి పథకాన్ని కేవలం సామ్రాజ్యవాద కుట్రగా పేర్కొని, కాంగ్రెస్ లీగ్‌లను వదిలి పెట్టడం వలన ఈ ప్రకటన వైరుధ్య పూరితమైనదిగా మారింది.

యుద్ధకాలం నుండే కాంగ్రెస్, లీగ్‌లను ప్రజా పార్టీలుగా వాటి ప్రభుత్వాలను ప్రజా ప్రభుత్వాలుగా సి.పి.ఐ. నాయకత్వం కీర్తిస్తున్నది. కాంగ్రెస్, లీగ్‌ల ఐక్యతే జాతీయైక్యత గానూ, ఆ జాతీయైక్యతే స్వాతంత్ర్య సాధనకు మార్గంగానూ చెబుతూ వస్తున్నది. కాంగ్రెస్, లీగ్‌లు అధికారం పంపకం కోసం సామ్రాజ్యవాదంతో కుమ్మక్కు కావడమనేది రెండు సంవత్సరాలుగా స్పష్టంగానే కనపడుతున్నది. మరోవంక కార్మికవర్గం పైనా, రైతాంగం పైనా కాంగ్రెస్, లీగ్ ప్రభుత్వాలు పాశవిక దమనకాండ సాగిస్తూనే వున్నాయి. ప్రత్యేకించి కాంగ్రెస్ సి.పి.ఐ.ని రాజకీయ రంగంనుండి నిర్మూలించాలని అన్నివిధాల ప్రయత్నిస్తున్నది. నెహ్రూ మంత్రివర్గం సమ్మతితోనే, 1947 జనవరిలో బ్రిటీషు ప్రభుత్వం "ఆపరేషన్ అసైలమ్" పేరిట దేశవ్యాప్తంగా ఒకేసారి పథకం ప్రకారం కమ్యూనిస్టు పార్టీపైన దాడి సాగించింది. పెద్దెత్తున అరెస్టులు జరిగాయి. మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం ప్రభుత్వం సి.పి.ఐ.ని నిషేధించింది కూడా. ఇదే సమయంలో తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం వేగంగా పురోగమిస్తున్నది. అది యిటు భారత దళారీవర్గాలకూ అటు సామ్రాజ్యవాదానికీ కూడా సింహస్వప్నంగా మారసాగింది. అయినా సి.పి.ఐ. నాయకత్వం మాత్రం బడా బూర్జువా వర్గానికి తోకగా తప్ప తనకొక స్వతంత్ర అస్థిత్వం వుండగలదని ఊహించలేని విధంగా అవకాశవాద రొంపిలో మునిగిపోయింది.

## "మౌంట్‌బాటన్ పథకం ఆ తదుపరి పరిస్థితి"

కాంగ్రెస్, లీగ్‌ల వర్గ స్వభావం పట్లా, సామ్రాజ్యవాదంతో వాటికున్న అనుబంధం పట్లా సి.పి.ఐ. అంచనా మారకుండా మౌంట్‌బాటన్ పథకాన్ని సామ్రాజ్యవాద కుట్రగా పేర్కొనడం సాధ్యం కాదు. 1947 జూన్‌లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం "మౌంట్‌బాటన్ అవార్డ్ అండ్ ఆఫ్టర్" అనే పేరిట అది ఒక రాజకీయ తీర్మానాన్ని రూపొందించింది. ఈ తీర్మానం జోషి ప్రకటనలోని అంతర్గత వైరుధ్యాన్ని "పరిష్కరించ గలిగింది". అతితెలివిగా

రూపొందించబడిన యీ తీర్మానం, మౌంట్‌బాటన్ అవార్డును దేశానికి నిజమైన స్వాతంత్ర్యం యివ్వకుండా వుండడంకోసం చేసిన ప్రయత్నంగా పేర్కొంటూనే, దాన్ని సమర్ధించింది. భారత, పాకిస్థాన్‌లకేగాక, సంస్థానాధీశులకు కూడా స్వాతంత్ర్యాన్ని ప్రసాదించడం ద్వారా సామ్రాజ్యవాదం దేశంపైన తనపట్టును కొనసాగించడానికీ, స్వాతంత్ర్యాన్ని విచ్ఛిన్నం చేయడానికీ ప్రయత్నించే  అవకాశం వుందని పేర్కొంది. దేశ స్వాతంత్ర్యానికి యీవిధంగా రానున్న ముప్పును ఎదుర్కోవడం కోసం జాతీయైక్యతను అంటే కాంగ్రెస్‌తో ఐక్యతను ప్రబోధించింది. సామ్రాజ్యవాదులు, కాంగ్రెస్, లీగ్ నాయకులతో కుమ్మక్కయి చేసుకుంటున్న యీ విద్రోహకర ఒప్పందాన్ని భారత స్వాతంత్ర్యోద్యమ విజయంగా అది వర్ణించింది. భారత దేశం పురోగమించడానికి నూతన అవకాశాలను గెలుచుకోవడమంటూ కీర్తించింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి బేషరతుగా మద్దతును ప్రకటించింది.

### *ముఖ్యాంశాలు:*

1. మౌంట్‌బాటన్ పథకాన్ని జాతీయోద్యమం వత్తిడికి తలవొగ్గి సామ్రాజ్యవాదం యివ్వక తప్పని రాయితీగా పేర్కొంది.

*"మౌంట్‌బాటన్ పథకం భారత దేశానికి నిజమైన స్వాతంత్ర్యాన్ని ఇవ్వదు. అది సామ్రాజ్యవాదపు రెండు నాల్కల విధానపు అంతిమ పర్యవసానం. ఒకవైపు అధికార మార్పిడి జరపాలన్న జాతీయ డిమాండుకు రాయితీలు ఇస్తూనే మరొక ప్రక్క అది ప్రజా వెల్లువను అరికట్టడానికి విచ్ఛిన్నకర, ప్రతీఘాతుక శక్తులను ప్రేరేపిస్తుంది. నిజమైన స్వాతంత్ర్యం పొందకుండా అడ్డుకుంటుంది. ప్రజాస్వామ్య పెరుగుదలను తుంచివేసి భారతదేశ ఐక్యత, సమగ్రతలను నాశనం చేస్తుంది."*[55]

*"బ్రిటీష్ సామ్రాజ్యవాదం ఇక ఎంతమాత్రమూ ప్రత్యక్షపాలన కొనసాగించ గలనని ఆశించకపోవటమనే వాస్తవమే భారత స్వాతంత్ర్యోద్యమ నిర్వివాద బలానికి గుర్తింపు. గత్యంతరం లేక అది చేసే యీ విన్యాసాలు దాని బలాన్ని కాక, జాతీయ విముక్తి ఉద్యమ తక్షణ డిమాండ్లకు ప్రధానమైన రాయితీలివ్వటానికి ఒత్తిడి చేసిన దాని బలహీనతనే బయటపెడుతుంది........"*[56]

2. దేశం అభివృద్ధి చెందడానికి నూతన అవకాశాలను గెలుచుకోగలిగినట్లుగా అది భావించింది. పైగా సార్వత్రిక ఓటింగ్ హక్కుపై గాక కేవలం 17% జనాభాకు ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్, లీగ్ ప్రభుత్వాలను ప్రజా ప్రభుత్వాలుగా పేర్కొంది. ఈ ప్రాతిపదిక పైన ఏర్పడే రాజ్యాంగ నిర్ణాయక సభలను జాతీయ నాయకత్వం చేతుల్లోని వ్యూహాత్మక ఆయుధాలుగా పేర్కొంది.

*"దేశ పురోగమనానికి నూతన అవకాశాలను గెలుచుకున్నామని కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయపడుతోంది. ఈ రెండు ప్రజా ప్రభుత్వాలు, రాజ్యాంగ నిర్ణాయక సభలు జాతీయ నాయకత్వం చేతిలో రెండు వ్యూహాత్మక ఆయుధాలు. జాతీయ లక్ష్యాలను త్వరితంగా సాధించేలా*





*వీటిని ఉపయోగించేట్టు చూడడం జాతీయ ఉద్యమ కర్తవ్యం."*[57]

3. స్వాతంత్ర్యోద్యమానికి వెన్నుపోటు పొడిచి సామ్రాజ్యవాదంతో అధికారం పంచుకుంటున్న కాంగ్రెస్, లీగ్‌ల వెనుక ప్రజలంతా ఐక్యం కావాలని కోరుతూ వాటికి తన పూర్తి మద్దత్తును ప్రకటించింది. కార్మిక, రైతాంగ పోరాటాలను నీరుగార్చడానికి కూడా సిద్ధపడింది.

*"సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన కోసం ప్రజా ప్రభుత్వాల వెనక జాతీయ ఏకీకరణ జరగాలంటే జాతీయ నాయకత్వంలో రాజీవాదులకు వ్యతిరేకంగా ప్రజల జాగరూకతనూ స్వప్రయోజనకారులకు వ్యతిరేకంగా ప్రజల అసహ్యాన్నీ, మత విద్వేషాలను రెచ్చగొట్టేవారికి వ్యతిరేకంగా జాతీయ చైతన్యాన్ని పెంపొందించటం అవసరం."*

*"ప్రస్తుత సంధి దశలో ప్రతి రాష్ట్రంలోనూ ప్రతీఘాతుకత్వానికి వ్యతిరేకంగా జాతీయ శక్తుల ఏకీకరణ మాత్రమే సామ్రాజ్యవాదుల ఎత్తుగడలకు వ్యతిరేకంగా గ్యారంటీ."*

*"భారత ఐక్యతకు మార్గం సుగమం చేస్తూ భారత రిపబ్లిక్‌ను ప్రజాస్వామిక పునాదులపై నిర్మించే గర్వదాయక కర్తవ్యాల్లో జాతీయ నాయకత్వానికి కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ సహకార మందిస్తుంది."*[58]

*"పారిశ్రామిక, వ్యవసాయిక వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి అన్ని ప్రయత్నాలుచేస్తూనే యజమానుల, భూస్వాముల పెరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా తమ న్యాయమైన ప్రజాస్వామిక డిమాండ్ల కోసం కార్మికులు చేసే సమ్మెలకు, రైతుల ఆందోళనలకు కమ్యూనిస్టుపార్టీ పూర్తి మద్దతు నిస్తుంది."*

*"కమ్యూనిస్టు పార్టీ శ్రమజీవుల ఈ న్యాయమైన పోరాటాల వెనుక ప్రజా మద్దతును, మంత్రిత్వ  శాఖల మద్దతును కూడగట్టి వారి డిమాండ్లను నెరవేర్చేలా పెట్టుబడిదారులపై, భూస్వాములపై ఒత్తిడి తెస్తుంది."*

*"జాతీయ నిర్మాణ మహాకర్తవ్యంలో పరస్పర సహకారానికై జాతీయ నాయకులు ఈ మధ్య నిచ్చిన పిలుపులకు కమ్యూనిస్టు పార్టీ కూడా హృదయపూర్వకంగా ప్రతిస్పందిస్తుంది."*[59]

4. అధికార మార్పిడి తర్వాత కూడా దళారీ బూర్జువా వర్గానికి తోకగానే వ్యవహరించ దలచుకున్నానని స్పష్టం చేస్తూ "జాతీయ ఐక్య సంఘటన" కు తిరిగి పిలుపునిచ్చింది. సి.పి.ఐ.కి సిద్ధాంత కర్తగా వ్యవహరించిన ఆర్.పి. దత్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు పాల్గోవాలని సెలవిచ్చాడు కూడా. అయితే దళారీ బూర్జువా వర్గం సి.పి.ఐ.తో ఎలాంటి పొత్తుకు సిద్ధపడలేదు. పటేల్, ఎస్.కె. పాటిల్ వంటి కమ్యూనిస్టు వ్యతిరేకులతో సహా కాంగ్రెసు నాయకులందరి చుట్టూ తిరిగి కాంగ్రెస్‌తో పొత్తు కుదర్చడానికి దత్ చేసిన ప్రయత్నాలు (1946 చివర్లో) విఫలమయ్యాయి.

*"రాబోయే కీలకమైన సంధి దశలో నిజమైన స్వాతంత్ర్యం, సంపూర్ణ ప్రజాస్వామ్యం, భారత దేశ ఐక్యతల కోసం పోరాటం అంతిమ విజయం సాధించేలా చూడటమూ, జాతీయ*

ప్రభుత్వం యీ దాడిని దేశవ్యాప్త సమన్వయంతో సాగించింది. చాలామంది నాయకులు జైళ్ళపాలయ్యారు. పార్టీ నాయకత్వం వూహించని యీ దాడుల మూలంగా దిగువ స్థాయి పార్టీ యూనిట్లు గందరగోళంలో పడిపోయాయి, విచ్ఛిన్నమయ్యాయి. బెంగాల్, కేరళ, ఆంధ్రలలో పార్టీ పత్రికలు నిషేధించబడ్డాయి. నెహ్రూ బహిరంగంగానే యీ దాడులను సమర్ధించుకున్నాడు.

కొద్ది నెలల్లోనే అగ్ర నాయకత్వంలో చాలామంది అరెస్టయ్యారు(డాంగే, జ్యోతిబసు, ముజఫర్ అహమద్, మిరాజ్ కర్, సోహన్ సింగ్ జోషి, భరద్వాజ్, దినకర్ మెహతా, అజయ్ ఘోష్, సర్దేశాయ్, రమేశ్ చంద్ర, ఎస్.వి.ఘాటే, ఎస్.ఎస్.యూసఫ్ తదితరులు). బెంగాల్, మైసూర్, ఇండోర్, భోపాల్, చంద్ర నాగోర్, మద్రాస్, హైదరాబాద్, ట్రావెంకోర్, కొచ్చిన్‌లలో పార్టీ నిషేధించబడింది. పార్టీ అస్థిత్వంలో వున్న దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ నిషేధానికి గురైంది, ఒక్క బొంబాయిలో తప్ప.

ఆంక్షలతో పార్టీ హెడ్ క్వార్టర్స్‌ను నడవనిచ్చారు. పీపుల్స్ ఏజ్ పత్రికను బొంబాయి నుండి వెలువడనిస్తూనే దాన్ని అన్ని రాష్ట్రాలలో నిషేధించారు! తరువాతి కాలంలో ఆర్.పి.దత్ బొంబాయి నుండి యిలా పత్రికలు వెలువడుతుండడాన్ని పేర్కొంటూ ***"భారత కమ్యూనిస్టులకు తెల్ల భీభత్సం అంటే ఏమిటో తెలియదు"*** అని వ్యాఖ్యానించాడు!

యుద్ధానంతర కాలంలో కార్మిక వర్గంలో పార్టీ ప్రభావం వాస్తవానికి గణనీయంగానే తగ్గింది, సోషలిస్టుల ప్రభావం, ఐ.ఎన్.టి.యు.సి. సమ్మె విచ్ఛిన్నకపాత్రల కారణంగా ట్రేడ్ యూనియన్ ఫ్రంట్ బలహీనపడింది.

యుద్ధానంతర కాలంలో సోషలిస్టులకు కమ్యూనిస్టులకు మధ్య వున్న ఎడం మరింతగా పెరిగింది. సోషలిస్టులు సోషలిస్టు శిబిరం నుండి నానాటికి దూరమై తరచుగా పాశ్చాత్య దేశాల సోషల్ డెమాక్రాట్‌లలోని పచ్చి మితవాద సెక్షను వైఖరిని తీసుకోసాగారు. వాళ్ళు సోవియట్ యూనియన్‌ను నియంతృత్వ రాజ్యంగా ఆరోపిస్తూ దానిపై దుమ్మెత్తి పోసేవాళ్ళతో గొంతు కలిపారు. రోజువారీ సమస్యలపై వారితో యింకా ఐక్యకార్యాచరణకు అవకాశం వుండినప్పటికీ విభేదాలు తీవ్రం కావడం అనివార్యమే అయింది. సోషలిస్టులు రాజ్యాంగ సంస్కరణల ద్వారా సోషలిజాన్ని సాధించే మార్గాన్ని ఎంచుకుని పార్లమెంటరీ ప్రతిపక్షం స్థాయికి తమను తాము కుదించుకోసాగారు. వారిలో కొందరు అమెరికా సామ్రాజ్యవాదంవైపు బహిరంగంగానే మొగ్గసాగారు కూడా. అందువలన సి.పి.ఐ. పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో కార్మిక వర్గపు దైనందిన సమస్యలపై పోరాటంలో కార్మికవర్గ ఐక్యత కోసం కృషిచేస్తూనే సంస్కరణవాదాన్ని, విచ్ఛిన్నకరతత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ తన పునాదిని విస్తరింపజేసుకోవలసి వుండింది.

కొన్ని రాష్ట్రాలలో సి.పి.ఐ. కొంత కోలుకున్న మాటనిజమే. ప్రత్యేకించి తెలంగాణా, ఆంధ్ర, కేరళ, బెంగాల్‌లలో, యింకా కొన్ని రాష్ట్రాలలో అది తన ప్రతిష్టను గణనీయంగా పెంచుకుంది కూడా. అయితే కార్మికవర్గ మిలిటెంటు పోరాటాల ద్వారా, మరీ ముఖ్యంగా సార్వత్రిక సమ్మెద్వారా దేశవ్యాప్తంగా సార్వత్రిక తిరుగుబాటును సృష్టించగల సామ్ర్యానికి





సి.పి.ఐ. వైఖరిపై సందేహాలు వ్యక్తమౌతూవచ్చాయి. అయితే పార్టీపైన మితవాద నాయకత్వం ఆధిపత్యం వహిస్తూ వచ్చింది. 1946 నాటికి రణదివె తదితరులు కాంగ్రెస్ పట్ల పార్టీ అనుసరిస్తున్న వైఖరిని మార్చే ప్రయత్నం చేసారు. 1946 ఆగష్టు సెంట్రల్ కమిటీ తీర్మానంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పోరాట వైఖరి చేపట్టాలనే ధోరణి వ్యక్తమైంది. అయితే అది రాజీ తీర్మానం కాబట్టి పి.సి.జోషి ఆచరణలో తన లైన్‌నే అమలు చేయగలిగాడు. మితవాదం పట్ల రణదివె తదితరుల ఈ వ్యతిరేకత కూడా నిలకడైనది కాదు. ఏదేమైనా 1947 కల్లా పార్టీ అంతటా, పార్టీ అనుసరిస్తున్న పంథాపట్ల అసంతృప్తి పెరిగింది. ప్రత్యేకించి 1946 నుండీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికవర్గ, రైతాంగ పోరాటాలపై సాగిస్తున్న అణచివేత చర్యలు భారత బడాబూర్జువా వర్గం పైన సి.పి.ఐ. అంచనా సరయినది కాదని రుజువుచేయసాగాయి. నెహ్రూ, పటేల్‌లు సి.పి.ఐ. వ్యతిరేక ప్రచారం సాగిస్తూ వచ్చారు. 1946 నాటికే పటేల్ సి.పి.ఐ.ని నిషేధించే వుద్దేశంలో వున్నాడని బ్రిటీషు అధికారులే వెల్లడి చేసారు. 1946 లో బొంబాయి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికోద్యమాలను అణచడానికి 1946 పారిశ్రామిక వివాదాల చట్టం పట్టుకొచ్చింది. దాన్ని ఖండిస్తూ ఏ.ఐ.టి.యు.సి. తీర్మానించింది. సమ్మెలను అడ్డుకోవడానికిగానూ కాంగ్రెస్ ఏ.ఐ.టి.యు.సి.ని చీల్చి 1947 మేలో ఐ.యన్.టి.యు.సి.ని ఏర్పాటుచేసింది. పారిశ్రామికాధిపతుల సహాయంతో ప్రభుత్వ అండదండలతో ఐ.యన్.టి.యు.సి. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో విచ్ఛిన్న చర్యలకు పాల్పడసాగింది. కిసాన్‌సభలో విద్యార్థి ఉద్యమంలో ప్రతిచోటా కమ్యూనిస్టుల పైన కాంగ్రెస్ దాడి సాగించింది.

మద్రాసు రాష్ట్రంలో (ఆంధ్రకూడా కలిపి) కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై తీవ్ర అణచివేత సాగించింది. మద్రాసు రాష్ట్ర సి.పి.ఐ. కాంగ్రెస్ పట్ల పార్టీ అధికారిక లైన్‌ను అమలు చేయడానికి నిరాకరించింది. ప్రకాశం ప్రభుత్వం ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీని 1946లోనే నిషేధించింది. ఆనాడు వేగంగా పురోగమిస్తున్న తెలంగాణా పోరాటానికి చురుకైన వెనుకతట్టుగా పనిచేస్తున్న ఆంధ్ర వుద్యమంపైన తీవ్రమైన అణచివేతను సాగించింది. తెలంగాణా రైతాంగ పోరాటానికి సారధ్యం వహిస్తుండిన ఆంధ్ర పార్టీ మితవాద వ్యతిరేక పోరాటానికి గట్టి దన్నుగా నిలిచింది.

1947 డిసెంబర్ రెండవ వారంలో కేంద్ర కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పదవినుండి పి.సి. జోషి తొలగించబడ్డాడు. బి.టి. రణదివె కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. (ఈ సమావేశానికి సరిగ్గా వారం క్రితమే బొంబాయి కాంగ్రెస్ ప్రభుత్వం సి.పి.ఐ. పత్రికలపైన, ప్రచురణలపైన ఆంక్షలు విధించింది). 1946-47 మధ్యకాలంలో నెహ్రూ ప్రభుత్వం స్వభావం, దానిపట్ల కమ్యూనిస్టుల వైఖరి విషయమై జరుగుతున్న చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. ప్రజా వత్తిడితో నెహ్రూ ప్రభుత్వాన్ని ప్రభావితం చేయవచ్చునని భావించడాన్ని అవకాశవాదమని కేంద్ర కమిటీ ఖండించింది. నెహ్రూ ప్రభుత్వ విధానం "ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాద శిబిరంకు దాసోహం కావడానికి దారితీసేది మాత్రమే" నని పేర్కొంటూ ఆ తీర్మానం భారత బడాబూర్జువా వర్గం సామ్రాజ్యవాదంతో కుమ్మక్కయిపోయిందనీ, బూర్జువా ప్రభుత్వం దాన్ని సమర్ధిస్తోందనీ స్పష్టం చేసింది.

# సి.పి.ఐ. రెండవ కాంగ్రెస్

1948 ఫిబ్రవరి 28 నుండి మార్చి 6 వరకూ సి.పి.ఐ. రెండవ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. ఈ కాంగ్రెస్‌కు 919 మంది ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు. అయితే 632 మంది మాత్రమే హాజరయ్యారు. హాజరైనవారిలో 565 మంది హోల్‌టైమర్లు. తెలంగాణానుండి 75 మంది ప్రతినిధులు హాజరు కావలసి వుండింది. కానీ నలుగురైదుగురు మాత్రమే హాజరు కాగలిగారు. ఆస్ట్రేలియా, బర్మా, సిలోన్, యుగోస్లావియాల నుండి సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. యుగోస్లావియా ప్రతినిధి వర్గం ఈ కాంగ్రెస్‌లో చురుగ్గా పాల్గొంది.

ఈ కాంగ్రెస్ 31 మందితో కూడిన కేంద్ర కమిటీని ఎన్నుకుంది. వారు: బి.టి.రణదివె (ప్రధాన కార్యదర్శి), భవానీ సేన్, సోమనాథ్ లాహిరి, జి.అధికారి, అజయ్ ఘోష్, ఎస్.కె.కృష్ణన్, సిరాజేశ్వర్రావు, ఎం.చంద్రశేఖర్‌రావు, ఎస్.ఎస్.యూసఫ్ (వీరంతా పి.బి. సభ్యులు).

రానెన్ సేన్, ఎస్.ఎ.డాంగే, ఎస్.వి.ఘాటే, డి.ఎస్.వైద్య, పి.సుందరయ్య, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, అరుణ్ బోస్, ఎస్.జి.సర్‌దేశాయ్, బిశ్వనాథ్ ముఖర్జీ, కె.కృషఅణపిళ్ళై, కె.సి.జార్జ్, ఎం.బసవపున్నయ్య, డి.వెంకటేశ్వరరావు, ఎల్.కె.ఓక్, ఎస్.వి.పరులేకర్, ఎం.కళ్యాణ సుందరం, బి.శ్రీనివాసరావు, ముజఫర్ అహమద్, బిరేశ్ మిశ్రా, సుమిాల్ ముఖర్జీ, రావి నారాయణరెడ్డి.

నెహ్రూ ప్రభుత్వం పార్టీపైన పూర్తిస్థాయి దాడికి సంసిద్ధమౌతుండగా, కొన్ని రాష్ట్రాలలో అప్పటికే పార్టీ నిషేధించబడి వుండగా కాంగ్రెస్ లీగల్‌గా జరగడమే కాదు అతి పెద్ద సంఖ్యలో ప్రతినిధులతో జరిగింది. సి.సి. ఆనాటి పరిస్థితులలో యిక రహస్యంగానే పట్టణ ప్రాంతాలలో సమావేశాలు జరుపుకోవలసివున్న పరిస్థితులలో అంత పెద్ద కేంద్ర కమిటీని ఏర్పాటుచేసారు. రణదివె ఎంతగా విప్లవ పదజాలాన్ని వల్లించినాగాని జోషిలాగానే పార్టీలోని అన్ని ముఠాలకు ప్రాతినిధ్యం లభించేలా ప్రయత్నం చేసినట్లు కనబడుతుంది. విప్లవానికి సమర్ధవంతంగా నాయకత్వం వహించగల అత్యున్నత కేంద్ర కమిటీని నిర్మించే లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకున్నట్లు అనిపించదు. ఇదంతా ఆనాడు పార్టీలో వేళ్ళూనికనిపోయిన లీగలిజానికి అద్దం పడుతుంది. అతివాదం దుస్సాహసికవాదం నాయకత్వంగా తర్వాత రుజువైన రణదివె నాయకత్వం కూడా యిందుకు మినహాయింపు కాకపోవడం విశేషం.

పార్టీలో సుదీర్ఘకాలంగా పాతుకుపోయివున్న మితవాద అవకాశవాదాన్ని వదుల్చుకొని వర్గసంకర పంథాను విడనాడి పార్టీ ఒక నూతనమైన విప్లవకర పంథాను రూపొందించుకోవలసిన కీలక సమయంలో యీ కాంగ్రెస్ జరిగింది. అలాంటి కీలకమైన కాంగ్రెస్‌కు యింత పెద్ద సంఖ్యలో ప్రతినిధి వర్గం రావడం, ఆ కాంగ్రెస్ ఏడు రోజుల్లోనే జరగాల్సి వుండడం అనే అంశాలను దృష్టిలో వుంచుకుంటే కాంగ్రెస్‌లో రాజకీయ, సైద్ధాంతిక నిర్మాణపరమైన చర్చల పరిధిని, లోతును, స్థాయిని యీ అంశాలు తప్పక కుదించి వుంటాయి. అయితే యీ కాంగ్రెస్ పార్టీ మితవాద అవకాశవాద విధానాలపట్లా, ఆచరణపట్లా సర్వత్రా పేరుకుపోయివున్న





రణదివె ప్రస్తావించాడు. కానీ వాస్తవానికి రణదివె విప్లవ శక్తులతో పోల్చినప్పుడు పాలక వర్గాల బలాన్ని, స్థిరత్వాన్ని చాలా తక్కువగా అంచనా కట్టాడు. సార్వత్రిక తిరుగుబాటు చేయడానికి స్వీయాత్మక శక్తులకు వుండాల్సిన బలాన్ని, ప్రజలను, అగ్రగామి దళమైన పార్టీని రాజకీయంగా, నిర్మాణపరంగా అందుకు సన్నద్ధం చేసే కఠోరమైన కర్తవ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసాడు. పరిస్థితిని అతను ఎంత తీవ్రమైనదిగా అంచనా వేసాడంటే పెద్ద పెద్ద సమ్మెలు, సార్వత్రిక సమ్మెలు సార్వత్రిక తిరుగుబాటుకు దారితీసి అది విజయవంతమవుతుందని భావించాడు. తెలంగాణా పోరాటం వంటి సాయుధ రైతాంగ పోరాటాలు కార్మికవర్గ విప్లవం చర్యకు సహాయం చేస్తాయని భావించాడు. కాంగ్రెస్ తరువాత జారీ చేసిన ఒక సర్క్యులర్‌లో రణదివె ఆరు నెలలలో దేశంలో సార్వత్రికమైన తిరుగుబాటు సంభవిస్తుందని పేర్కొన్నాడు.

*"పోరాట రూపాలు మన వ్యూహాత్మక లక్ష్యంచేత, విప్లవ కాలంచేత నిర్ణయమవుతాయి. బూర్జువా వర్గాన్ని కూలదోయాలన్న లక్ష్యం విప్లవ కాలం వుండడంతో పాటు కలిసి వేగంగా సంభవిస్తున్న విప్లవ పరిణామాలు మనపైన మిలిటెంటు విప్లవకర పోరాట నిర్మాణ రూపాలను తెచ్చి పెడుతున్నాయి. అందువలన సమ్మెలు, వ్యవసాయక పోరాటాలు, సార్వత్రిక సమ్మెలు, రాజకీయ సమ్మెలు వున్నత రూప పోరాటాలలో ఎదగడం, సార్వత్రిక తిరుగుబాటుగా ఎదగడం - నేటి పరిస్థితి నుండి ప్రవహించే పోరాట రూపాలు యిలాంటివే."*[47]

*"ప్రస్తుత పీరియడ్‌లో అందువలన పాక్షిక పోరాటాలు విశాలమైన ప్రజా యుద్ధాలు, చిన్న అంతర్యుద్ధాలుగా మారుతాయి. వాటిని తగినంత పెద్ద స్థాయిలో నిర్వహించినట్లయితే అవి రాజకీయ యుద్ధాలుగా సులువుగా అభివృద్ధి చెంది పిండ రూపంలోని రాజ్య రూపాలను (తెలంగాణా) ముందుకు తెస్తాయి - అదీ యీ పరిస్థితికి సంబంధించిన తర్కం. స్థిరీకరణ కాలంలో జరిగినట్లుగా ఆ రెండింటిని విడదీసే చైనా గోడేదీ లేదు."*[48]

5. "తెలంగాణా మార్గమే మన మార్గం" అన్న తన నినాదం నిజమైన అర్ధమేమిటో యిలా వివరించాడు: *"దేశ వ్యాప్తంగా తెలంగాణా అంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల సార్వత్రిక సాయుధ తిరుగుబాటని అర్ధం."*[49]

ఆంధ్ర థీసిసు సారాంశం సంస్కరణవాద జోషి కాలానికి తిరిగి పోవడమేనని కొట్టిపడేసి, రణదివె పార్టీని తన అతివాద సెక్టేరియన్, దుస్సాహసికవాద రాజకీయ ఎత్తుగడల పంథాతో వినాశకరమైన మార్గంలోకి నడిపాడు.

## ఆచరణలో రణదివె పంథా

కాంగ్రెస్ ముగిసిన వెంటనే పార్టీ తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొంది. నెహ్రూ ప్రభుత్వం రణదివె పంథా అమలులోకి రాకముందే వివిధ రాష్ట్రాలలో కమ్యూనిస్టులపైన దాడులు ప్రారంభించింది. వివిధ రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ మార్చి, ఏప్రిల్ మాసాలలో నిషేధించబడింది. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలపైన దాడులు జరిపి, సోదాలు నిర్వహించారు. నెహ్రూ

*చేస్తుంది.*

*"దీనిని బట్టి 'బడా వ్యాపారం' మాత్రమే కాదు మొత్తంగా బూర్జువా వర్గమే నూతన రాజ్యాన్ని- కముమ్మక్కుదారు రాజ్యాన్ని పరిరక్షించడంలో ఆసక్తిని కలిగి వున్నదని తార్కికంగా తెలుస్తుంది."*[43]

రణదివె చేసిన యీ సూత్రీకరణ యొక్క అసలు ప్రాధాన్యత దానినతడు వ్యాఖ్యానించిన తీరులో వుంది. ఆయనే తరువాత కాలంలో అంగీకరించినట్లుగా, ఆ సూత్రీకరణ నుండి అతను భారత బూర్జువా వర్గం భారత విప్లవానికి ప్రధాన శత్రువుఅన్న నిర్ధారణను రాబట్టి సామ్రాజ్యవాదం, భూస్వామ్యాలు రెంటిని నిర్లక్ష్యం చేసాడు. ఈ విధంగా రణదివె తన అతివాద సెక్టేరియన్ దృక్కోణం నుండి వాస్తవానికి బూర్జువా వర్గం నిజమైన స్వాతంత్ర్యాన్నే సంపాదించిందన్న స్వయం వైరుధ్యంతో కూడిన వైఖరికి చేరుకున్నాడు. ఈ అవగాహనతో ఒంటరిగా బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పోరాడే పంథాను అంటే సోషలిస్టు విప్లవం వ్యూహాన్ని-ఎత్తుగడలను అనుసరించాడు. ఆ క్రమంలో ధనిక రైతు, మధ్య బూర్జువాలకు సంబంధించిన ఆంధ్ర థీసిసు "తటస్థీకరణ" ఎత్తుగడలను వర్గ సంకరం తప్ప మరేమీకాదని భావించాడు.

4. భారత దేశంలో వ్యవసాయక సమస్యలో రణదివె వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరిగిన కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పెట్టుబడిదారీ సంబంధాలు వృద్ధిచెందిన కారణంగా "భూమి జాతీయకరణ, దున్నేవారికి వుపయోగించుకోవడం కోసం భూమి" అన్న నినాదం కేంద్ర నినాదం కావాలని వాదించాడు.

*"భూమి జాతీయకరణ - దున్నేవారికి వుపయోగం కోసం భూమినివ్వడంతో - అనేది భూస్వామ్య విధానం రద్దుతోపాటు మన నినాదం కావాలి."*[44]

*"మనం ఆధారపడవలసిన గ్రామీణ జనాభాలోని పునాది ప్రజానీకం ..... వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు. వారు భూమిపైన ప్రైవేటు ఆస్థి కారణంగా నిరాస్థిపరులుగా మారారు లేదా వేగంగా నిరాస్థిపరులుగా మారుతున్నారు. మధ్యతరగతి రైతుచిన్న ఆస్థిపరుదారుని భ్రమలకు, చిన్న ఆస్థి ప్రాతిపదికపైన మరింత మంచి ప్రపంచం గురించిన కలలకు ఎంతగా అంటిపెట్టుకుని వుంటున్నప్పటికీ మధ్య తరగతి రైతుకు కూడా జరుగుతున్నదదే."*[45]

*"అతను [ధనిక రైతు] గ్రామీణ ప్రాంతంలోని ప్రధాన శత్రువులలో ఒకడు - నిజానికి అతడు ప్రతీఘాతుక విప్లవపు అగ్రగామి."*[46]

దీర్ఘకాలిక ప్రజా యుద్ధాన్ని భారత విప్లవ మార్గంగా తిరస్కరిస్తూ రణదివె రష్యా మార్గాన్ని యాంత్రికంగా అనుసరించడానికి ప్రయత్నించాడు. పైగా విప్లవ పరిస్థితిని, కార్మిక వర్గపు రాజకీయ, నిర్మాణ పరమైన సంసిద్ధతను అంచనావేసే విషయంలో అతను వాస్తవ ప్రపంచంతో పూర్తిగా సంబంధాఐన్ని కోల్పోయాడు. నెహ్రూ నాయకత్వంలోని జాతీయ ప్రభుత్వంపట్లా బూటకపు స్వాతంత్ర్యంపట్లా ప్రజలలో వున్న భ్రమల గురించి పదే పదే





అసంతృప్తి, ఆగ్రహం బద్దలు కావడానికి దోహద పడింది.

*"కాంగ్రెస్‌కు హాజరైన ప్రతినిధులలో చాలామంది పెంపొందుతున్న ప్రజాపోరాటాల నాడిని పట్టుకున్న ప్రజా నాయకులు. అంతకు ముందటి కాలంలోనే సంశయాలు, ఊగిసలాటలు ఏవో, ప్రజలలోని తమ పని విషయంలో వాటి ప్రభావమేమిటో వారికి తెలుసు. ఈ ఊగిసలాటల్లో, గతంలోని తప్పులకు స్వస్థి పలకాలని, సరియైన విప్లవ పంథాను సమిష్టి కృషితో రూపొందించుకోవాలని కృతనిశ్చయంతో వారు కాంగ్రెస్‌కు వచ్చారు."*[1]

*"పార్టీపైన మితవాద అవకాశవాదం పట్టును కలిగివున్న దీర్ఘకాలంలో అది పార్టీ జీవనాడులను తినేసింది...... పార్టీ రెండవ కాంగ్రెస్ ఆ మితవాద అవకాశవాదాన్ని తీవ్రంగా కుదిపి వేసింది."*[2]

అధికార మార్పిడి, బూర్జువా వర్గస్వభావం, నెహ్రూ ప్రభుత్వ స్వభావం అనే అంశాలపై మితవాద అవకాశవాదం అవగాహనను కాంగ్రెస్ తిరస్కరించింది. కానీ అది ఒక సరియైన విప్లవ పంథాను రూపొందించటంలో విఫలమైంది. అంతేకాదు ఒక లీగలిస్టు నిర్మాణంగా మాత్రం అస్థిత్వంలో వున్న మొత్తం పార్టీ యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించవవలసిన ఆవశ్యకతను కూడా అది గుర్తించలేకపోయింది. ఈ వైఫల్యాలు చాలా ప్రమాదకరమైనవిగా రుజువవడం మాత్రమేకాదు. కాంగ్రెస్ సాధించిన విజయాలను కూడా నేలపాలు చేసాయి.

## *రాజకీయ తీర్మానం*

కాంగ్రెస్ రణదివె రూపొందించిన రాజకీయ తీర్మానాన్ని (పొలిటికల్ థీసిస్) ఆమోదించింది. తర్వాతి కాలంలో జాన్ సి.సి. సరిగ్గా అంచనా వేసినట్లుగా ఆ డాక్యుమెంటు *"పార్టీ ఎంతో కాలంగా మునిగివున్న సంస్కరణవాదం రొంపి నుండి దాన్ని బయటపడవేయడానికి ప్రయత్నించింది." అయితే దానిలో "కొన్ని అతివాద సెక్టేరియనిజం ప్రమాదకరమైన మూలాలు వున్నవి. పొలిట్ బ్యూరో ...... రెండవ కాంగ్రెస్ సాధించిన విజయాలనన్నింటిని నిరర్ధకంచేస్తూ ఆ తరువాత వాటిని ఒక పూర్తిస్థాయి ట్రాట్స్కైటు సిద్ధాంతంగా తయారు చేసింది."*[3]

1. భారత జాతీయ బూర్జువా వర్గమూ దాని ప్రతినిధి అయిన కాంగ్రెసూ సామ్రాజ్యవాదంతో కుమ్మక్కై పోయాయి. ప్రతీఘాతుక పాత్ర నిర్వహిస్తున్నాయని యీ థీసిస్ స్పష్టంగా పేర్కొంది. అధికార మార్పిడిని అది సామ్రాజ్యవాద పరోక్ష పాలనను సాధ్యం చేసిన బూటకపు స్వాతంత్ర్యంగా సరిగానే గుర్తించింది.

*"యుద్ధానంతర విప్లవ వెల్లువ సామ్రాజ్యవాదం తన వ్యూహాన్ని మార్చుకోక తప్పని స్థితికి నెట్టింది."*[4] *"మౌంట్‌బాటన్ అవార్డు సామ్రాజ్యవాదం వెనుకంజ వేయటాన్ని కాక పెరుగుతున్న భారత ప్రజల శక్తికి వ్యతిరేకంగా దాని కుటిల ప్రతిదాడినే సూచిస్తుంది." "భారత దేశాన్ని వదిలి పోవాల్సిన పరిత అది పెట్టుబడిదారులకు, భూస్వాములకు అధికారంలో వాటానిచ్చింది."*[5] *"మౌంట్‌బాటన్ పథకం ప్రజల కిచ్చింది నిజమైన స్వాతంత్ర్యం కాదు,*

*బూటకపు స్వాతంత్ర్యం."*[6]

*"జాతీయ కాంగ్రెస్ నాయకత్వం భారత పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అందుకే అది విప్లవోద్యమానికి ద్రోహం చేసింది."*[7]

*"భారత బూర్జువా వర్గం . . . .* [సామ్రాజ్యవాదాన్ని] *వ్యతిరేకించే పాత్రను ముగించి, దానితో కుమ్మక్కయ్యింది, అందువలన ప్రతీఘాతుకమైనదిగా అయ్యింది."*[8]

రణదివె చైనా అనుభవం నుండి నేర్చుకోవడంలో, భారత బూర్జువా వర్గంలోని దళారీ లేదా బడా బూర్జువా వర్గానికి, జాతీయ లేదా మధ్య బూర్జువా వర్గానికి మధ్య తేడాను గుర్తించడంలో ప్రజాస్వామిక విప్లవంలో అవి నిర్వహించే భిన్న పాత్రలను గుర్తించడంలో విఫలమయ్యాడు. మితవాద అవకాశవాదం బూర్జువా వర్గంలో ప్రగతిశీల ప్రతీఘాతుక సెక్షన్లన్న విభజనను పార్టీని బడా బూర్జువా వర్గానికి తోకగా మార్చడానికి వాడుకుంది. కాగా రణదివె మొత్తంగా బూర్జువా వర్గాన్ని ఒకే మొత్తంగా – దళారీ, ప్రతీఘాతుకమైనదిగా – పరిగణించి భూస్వామ్యానికీ సామ్రాజ్యవాదానికీ వ్యతిరేకంగా ఎలాంటి విప్లవకరమైన పాత్రనైనాగానీ నిర్వహించగల బూర్జువా సెక్షను వుండే అవకాశాన్నే నిరాకరించాడు.

2. విప్లవ దశకు సంబంధించి యీ థీసిస్ ఒకే దశ విప్లవం అనే ట్రాట్స్కీయిస్టు వైఖరిని తీసుకుని అతివాద సెక్టేరియన్ పంథాకు బాటను వేసింది. రణదివె కార్మికవర్గ ఆధిపత్యాన్ని కార్మికవర్గ నియంతృత్వాన్ని ఒకటిగానే పరిగణించాడు.

*"...... ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాల పరిపూర్తి చేసి అదే సమయంలో సోషలిజాన్ని నిర్మించడానికిగాను ప్రజల ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కావాలి."*[9]

*"ప్రజల ప్రజాస్వామిక రాజ్యం అంటే కార్మికవర్గ నియంతృత్వమేనని కేంద్ర కమిటీ తరఫున స్పష్టం చేయడం జరిగింది."*[10]

3. ఇది జాతీయ బూర్జువా లేదా మధ్య బూర్జువా వర్గాన్ని, ధనిక రైతాంగాన్ని మినహాయించిన మూడు వర్గాల ఐక్యసంఘటనను ప్రతిపాదించింది.

*"సామ్రాజ్యవాదం, భూస్వామ్యం, బూర్జువా వర్గాల సంఘటనను (కంబైన్) ఓడించడానికిగాను విప్లవ ప్రజాశక్తులను ఒక నూతనమైన పద్ధతిలో సమీకరించడం అవసరం." "ప్రజాస్వామిక సంఘటన ....... కార్మికవర్గం, రైతాంగం, ప్రగతిశీల మేధావులతో కూడిన ఒక కూటమి."*[11]

4. నెహ్రూ నాయకత్వంలోని జాతీయ ప్రభుత్వ స్వభావంపైన, గొప్పగా చెప్పుకుంటున్న నెహ్రూ, పటేల్ విభేదాలపైనా వున్న సంస్కరణవాద అవగాహన యీ థీసిసు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.

*"ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని భూస్వామ్య ప్రతీఘాతుకత్వానికి మద్దతునిచ్చేదిగాను భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవ పోరాటానికి ద్రోహం చేసేదిగాను మాత్రమే వర్ణించగలం."*[12]





అని ఆర్.పి.దత్ పేర్కొన్నాడు. ఆచరణలో రణదివె నిజానికి సోషలిస్టు విప్లవ వ్యూహం-ఎత్తుగడలను అమలు పరిచాడు.

**2.** ఈ దశకు భారత విప్లవ వ్యూహాన్ని ఆయన యిలా రూపొందించాడు:

*"మన విప్లవ దశకు మనం రూపొందించిన వ్యూహం ఏమిటి? బూర్జువా-భూస్వామ్య-సామ్రాజ్యవాద సంఘటనకు వ్యతిరేకంగా కార్మిక వర్గం, రైతులు, పీడిత మధ్యతరగతుల ఐక్యసంఘటనగా నిర్వచించబడిన ప్రజాస్వామిక ఐక్యసంఘటన నినాదంలోనే అది సంక్షిప్తంగా యివ్వబడింది."*[39]

*"కార్మిక వర్గం బూర్జువా వర్గాన్ని ఏకాకిని చేసి వారి ప్రతిఘటనను బలప్రయోగంతో అణచి వేయడం కోసం వ్యవసాయ కార్మికులు, పేద రైతులు-వారిననుసరించి మధ్య రైతులతో మైత్రి చేయడం ద్వారా ప్రజల ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేసి తీరాలి."*[40]

ఆంధ్ర డ్రాఫ్టుకు భిన్నంగా అతను మూడు వర్గాల కూటమిని ప్రతిపాదించాడు. మధ్య బూర్జువా, ధనిక రైతాంగాన్ని విప్లవానికి శత్రువులుగా పరిగణించాడు.

కార్మికవర్గ వ్యూహాన్ని ప్రభావితం చేయగలిగిన విభజన ఏదీ బూర్జువా వర్గంలో లేదని మొత్తంగా బూర్జువా వర్గాన్ని ఒకటిగానే పరిగణించాడు. అలాగే ధనిక రైతాంగాన్నికూడా ప్రతీఘాతుకమైనదిగా భావించాడు.

*"విప్లవంలోని ప్రధాన శక్తి: కార్మిక వర్గం, తక్షణ రిజర్వులు వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, మధ్య రైతులు (పట్టణాలలోని పెటీ బూర్జువా వర్గంలోని పీడిత సెక్షను)."*[41]

3. పాలక బూర్జువా వర్గంపైన రాజకీయ థీసిసు యిచ్చిన అంచనాను రణదివె తన వ్యూహం-ఎత్తుగడలలో సవరించాడు. పొలిటికల్ థీసిసు బూర్జువా వర్గాన్ని పాలక కూటమిలో జూనియర్ వాటాదారుగా సూత్రీకరించగా రణదివె దానిని పాలక కూటమిలో చురుకైన వాటాదారుగా వర్ణించాడు.

*"భారత బూర్జువా వర్గం బూర్జువా-భూస్వామ్య-సామ్రాజ్యవాద కూటమిలో అత్యంత పోరాట శీలమైన చురుకైన భాగస్వామి. ప్రజలకు సంబంధించినంతవరకు అది ఆ మూడింటిలోకి అతి బలమైనది..... నేడు .... భారత బూర్జువా వర్గం యీ కూటమికి నాయకత్వ సభ్యునిగా ముందుకొస్తున్నది..... విప్లవం కోసం పోరాటమంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం పోరాటమని అర్థం. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం, బూర్జువా వర్గం కేవలం కీలుబొమ్మలు కాకపోవడమే కాదు. వాస్తవానికి వారు ఆ కూటమిలో చురుకైన భాగస్వాములు, నాయకత్వ శక్తులు కావడం వలన."*[42]

*"గమనించాల్సిన విషయమేమిటంటే బూర్జువావర్గం తన స్థితిని మెరుగు పరుచుకున్నది, అది రాజ్యంపైన ప్రత్యక్షమైన అదుపును, దోపిడీకి అపరిమితమైన స్వేచ్ఛను సంపాదించింది. ఇది దానిని రాజ్యానికి భీకరమైన రక్షకునిగా చేస్తుంది. సామ్రాజ్యవాదానికి కుమ్మక్కుదారుగా*

ఏప్రిల్ నాటికి తయారైంది. తెలంగాణా రైతాంగానికి నాయకత్వం వహించే క్రమంలో ఆంధ్ర నాయకత్వం భారత విప్లవం చైనా విప్లవాన్ని పోలి వుందని గుర్తించగలిగింది. కొమిన్‌ఫాం మొట్టమొదటిసారిగా 1950లో వలస అర్ధవలస దేశాలలోని విప్లవం చైనా మార్గాన్ని అనుసరిస్తుందని ప్రకటించింది. అంతవరకు ఆంధ్ర థీసిసు అతివాద మితవాద పక్షాలు రెండింటి నుండి దాడులకు గురైంది, నెహ్రూ సైన్యంతో తెగించి పోరాడుతున్న తెలంగాణా పోరాటం నిర్లక్ష్యానికి గురవుతూ వచ్చింది. రణదివె యీలోగా పార్టీని తన అతివాద సెక్టేరియన్ ఎత్తుగడలతో వినాశకరమైన మార్గంలోకి నెట్టాడు.

## రణదివె అతివాద సెక్టేరియన్ పంథా

పి.బి. ఆమోదించిన మూడు డాక్యుమెంట్లలో రణదివె ఆంధ్ర థీసిసును తిరస్కరిస్తూ తన పంథాను వివరించాడు.

**1. ఒకే దశ విప్లవం:** రణదివె యుగోస్లావియా పార్టీ నుండి విప్లవపు రెండు దశలను మేళవించడం అనే భావన స్వీకరించాడు. మొత్తంగా బూర్జువా వర్గాన్ని విప్లవ లక్ష్యంగా, ప్రధాన శత్రువుగా పేర్కొని సోషలిస్టు విప్లవ దశ ప్రజాస్వామిక విప్లవ దశతో కలగలిసి పోయిందన్న నిర్ధారణకు వచ్చాడు.

*"భారత విప్లవపు నేటి దశను రష్యాలోని ఫిబ్రవరి విప్లవంతోనా లేక అక్టోబర్ విప్లవంతోనా పోల్చదగింది? ఆ రెండూ కాదు. రెండూ కలగలిసినది."*[33]

*"...... రష్యా విప్లవపు రెండు దశలకు సంబంధించిన లక్షణాలను పాక్షికంగా కలిగివున్న విప్లవ దశలో మనం వుండడం కనబడుతుంది."*[34]

*"ప్రజల ప్రజాస్వామిక విప్లవం అందువలన మును పెన్నటికన్నా ఎక్కువగా ప్రతి దేశంలోనూ ప్రపంచంలోనూ సోషలిస్టు విప్లవంతో కలగలిసి పోయి వుంది."*[35]

*"అందువలన ప్రజల ప్రజాస్వామికం గుణాత్మకంగాన్నొక నూతనమైన అంశమేమీ కాదు. అది సునిశితమైన ప్రపంచ సంఘర్షణ నడుమ సోషలిస్టు విప్లవంలోకి పరిణతి చెందుతున్న ఆలస్యమైన ప్రజాస్వామిక విప్లవం."*[36]

*"ప్రజాస్వామ్యం కోసం పోరాటం, సోషలిజం కోసం పోరాటం ఒకే విప్లవ పోరాటంగా కలగలిసిపోవడానికి ....... ప్రజల ప్రజాస్వామ్యం ప్రాతినిధ్యం వహిస్తుంది."*[37]

ముసాయిదా రాజకీయ తీర్మానంపై కాంగ్రెస్‌కు ఒక వివరణనిస్తూ రణదివె యిలా పేర్కొన్నాడు: ***"...... ఈ డాక్యుమెంటులో ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాటం సోషలిజం కోసం పోరాటంతో కలగలిసిపోయినదిగా లక్షణీకరించబడింది, విప్లవంలో రెండు దశలుండజాలవు. ఇది యుగోస్లావియా తరహా వంటిదే."***[38]

ఈ టిటోయిస్టు సూత్రీకరణను భారత దేశంలోకి దిగుమతి కావడానికి కారకుడు డాంగే





ప్రభుత్వం *"మతతత్వ ప్రతీఘాతుకత్వానికి బహిరంగంగానే యిస్తున్న ప్రోత్సాహం"* చూపిస్తూ అది *"మైనారిటీల వ్యవహారంలో ప్రభుత్వం మతతత్వ విధానాన్ని అనుసరిస్తుంది"* అని పేర్కొంది. *"జాతీయ ప్రభుత్వంపైన మతతత్వ ప్రతీఘాతుకత్వపు బలమైన మొగ్గు"*[13] వున్నదని అది నిర్ధారించింది.

*"పటేల్ ఏ విధంగా అయితే బూర్జువావర్గ ప్రతినిధో అలాగే నెహ్రూకూడానని స్పష్టంగా అర్థం చేసుకుని తీరాలి. వారిరువురు బూర్జువావర్గ విధానాలను ప్రయోజనాలను పరిరక్షిస్తారు, సామ్రాజ్యవాదంతో కుమ్మక్కవుతున్నారు." "కార్మిక వర్గం బూర్జువావర్గ శిబిరంలోపల వుండే 'పటేల్-నెహ్రూ' విభేదాలవంటి 'విభేదాల'ను తన వ్యూహానికి ప్రాతిపదికగా చేసుకోవడం మార్క్సిస్టు వ్యతిరేకమైనది."*[14]

## తెలంగాణా మార్గమే మన మార్గం

రణదివె ముఖ్య సహచరుడైన భవానీ సేన్ కాశ్మీర్ గురించి మాట్లాడుతూ యిలా అన్నాడు: ***"తెలంగాణా యొక్క వీర ప్రజానీకం, నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటపు గొప్ప వుదాహరణ. సంస్థానాల లోపల ఏం జరుగుతుంది అనేది వెల్లడి చేయడం మాత్రమేకాదు. భారత దేశం, పాకిస్థాన్‌ల నిజమైన భవిష్యత్తు ఎలా వుంటుంది అనేది కూడా తెలియజేస్తున్నది. విజేతలైన ప్రజలు స్వేచ్ఛ, నిజమైన ప్రజాస్వామికాల దిశగా పయనించి తీరవలసిన మార్గం దే."***[15]

పి.సి.జోషి నాయకత్వం తెలంగాణా పోరాటాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అయితే రణదివె మాత్రం ***"తెలంగాణా అంటే కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు అంటే తెలంగాణా"*** అంటూ ఆ పోరాటాన్ని కీర్తించాడు. ***"తెలంగాణా మార్గమే మన మార్గం"*** అన్న నినాదాన్నిచ్చాడు. కానీ అతను తెలంగాణా అసలు ప్రాధాన్యతను– అది ఆవిష్కరిస్తున్న దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాను గుర్తించడంలో విఫలమయ్యాడు.

*"అన్నింట్లోకి బలమైన విమర్శ తెలంగాణా ప్రతినిధుల నుండి వచ్చింది. భారత దేశంలో ప్రజాస్వామిక విప్లవం పరిణతి చెందుతున్న నేటి యుగంలో తెలంగాణా పోరాటపు విప్లవ ప్రాముఖ్యత యీ థీసిసులో లోపించిందని వారు ఎత్తి చూపి విమర్శించారు."*[16]

తెలంగాణా పోరాటానికి సముచితమైన ప్రాతినిధ్యాన్ని యివ్వడం కోసం ఆంధ్ర నుండి నలుగుర్ని కేంద్ర కమిటీలోకి, వారిలో యిద్దరిని పొలిట్ బ్యూరోలోకి ఎన్నుకున్నారు. కానీ వాస్తవానికి తెలంగాణా అనుభవం రెండు పరస్పర విరుద్ధమైన దృక్కోణం నుండి చూడబడింది. ఆంధ్ర నాయకత్వం అందులో చైనా విప్లవ మార్గాన్ని చూసింది. రణదివె అది దేశవ్యాప్తమైన సార్వత్రిక తిరుగుబాటుకు పరిస్థితులు పరిపక్వం కావడానికి తార్కాణంగా కనిపించింది. అందువల్ల కాంగ్రెస్ తరువాత దేశవ్యాప్తంగా అనేక తెలంగాణాలను సృష్టించాలన్న నినాదంతో రెండు పరస్పర విరుద్ధమైన పంథాలు మితవాద అవకాశవాద పంథాకు ప్రత్యామ్నాయంగా ముందుకొచ్చాయి.

తెలంగాణా సాయుధ పోరాటం భారత విప్లవ మార్గాన్ని ఆవిష్కరిస్తున్నదన్న వాస్తవాన్ని గుర్తించడంలో జోషిలాగే రణదివె కూడా విఫలమయ్యాడు. కాంగ్రెస్‌లోనూ ఆ తరువాతా రణదివె పదే పదే తెలంగాణా పోరాటాన్ని కీర్తించాడు. కానీ అదంతా తన అతివాద అంచనాలకు సమంజసత్వాన్ని ఆపాదించడం కోసమే. అందువలన రెండవ కాంగ్రెస్ ఎన్నుకున్న కేంద్ర కమిటీ కూడా తెలంగాణా పోరాటాన్ని శ్రద్ధగా అధ్యయనం చేయడానికి ప్రయత్నించలేదు.

కాంగ్రెస్‌కు రణదివె **సంస్కరణవాద పెడధోరణిపై నివేదిక**ను సమర్పించాడు. పి.సి.జోషి కాలాన్ని ఆ నివేదిక సవివరంగా చర్చించి తీవ్రంగా విమర్శించింది. పి.సి.జోషి "తన తప్పులను నిర్దాక్షిణ్యంగా విమర్శించుకున్నాడు. తన తప్పుల సైద్ధాంతిక మూలాలు మార్క్సిజం-లెనినిజాన్ని పరిత్యజించడంలో వున్నాయని గుర్తించాడు." ? జోషి యీ రాజకీయ థీసిసును పూర్తిగా ఆమోదించాడు కూడా. అయితే తరువాతి కాలపు పరిణామాలు జోషి చేసుకున్న ఆత్మవిమర్శగానీ, అత్యున్నత నాయకత్వంలోని అత్యధికులు ప్రదర్శించిన మితవాద అవకాశవాద సంస్కరణవాదంతో తెగతెంపులు చేసుకోవాలన్న పట్టుదలగానీ ఎంతోకాలం నిలిచినవి కావని తిరుగులేని విధంగా రుజువు చేసాయి.

పి.సి.జోషి మితవాద పంథా, సంస్కరణవాదం చాలా సునిశితంగా ఖండించబడ్డాయి. కానీ అలా అని మితవాద అవకాశవాదం తన పునాదిని కోల్పోయిందని అనుకోరాదు. ఎందువలనంటే రణదివె వెనుక నిలిచినవారంతా మితవాదంతో పోరాడాలని, విప్లవ పంథాను నెలకొల్పాలని కృషిచేసిన వారేమీకాదు. యుగోస్లావియా పార్టీ నుండి అతివాద సెక్టేరియన్ పంథాను భారత దేశానికి దిగుమతి చేసింది డాంగేయేనని ఆర్.పి.దత్తే స్వయంగా తర్వాతి కాలంలో చెప్పాడు. జీవితాంతము పచ్చి మితవాద అవకాశవాద నాయకునిగా నిలిచిన డాంగే అతివాద సెక్టేరియనిజాన్ని ఎలా ప్రబోధించాడు? పార్టీలో మొదటినుండే వున్న ముఠా కొట్లాటలను విస్మరిస్తే యీ పరిణామాలు అర్థం కావు. డాంగే జోషిని వదుల్చుకోడానికి రణదివె వెనుక నిలిచాడు. మితవాద అవకాశవాదం పట్ల పార్టీ శ్రేణులలో సర్వత్రా వున్న అసంతృప్తిని జోషికి వ్యతిరేకంగా వాడుకోడానికి ప్రయత్నించాడు. అందువల్ల మితవాద అవకాశవాదాని తిరస్కరించడంలో రెండవ కాంగ్రెస్ సాధించిన విజయాన్ని అతిగా అంచనా వేసాడు. నిజానికి మితవాద అవకాశవాదపు కోర్ బలంగానే నిలిచివుండి అదును కోసం వేచి చూస్తుండింది. కాంగ్రెస్ తరువాత రణదివె అతివాద సెక్టేరియన్, దుస్సాహసికవాద ఎత్తుగడలనూ, అప్రజాస్వామిక నియంతృత్వం నిర్మాణ పద్ధతులనూ చేపట్టి నిజానికి మితవాద అవకాశవాద శక్తులు బలపడడానికి దోహదం చేసాడు.

కాంగ్రెస్ తరువాత రణదివె పార్టీని అతివాద దుస్సాహసికవాద సెక్టేరియనిజంలోకి నెట్టాడు. యుద్ధానంతరం విప్లవ వెల్లువ, ఆర్థిక సంక్షోభాలు జాతీయంగాను అంతర్జాతీయంగాను కూడా యింకా కొనసాగుతూనే వున్నాయన్న వాస్తవాన్ని రణదివె సరిగ్గానే గుర్తించాడు. కానీ విప్లవ శక్తుల స్వీయాత్మక సంసిద్ధతను అతను పూర్తిగా విస్మరించాడు. భారత విప్లవపు వ్యవసాయక స్వభావాన్ని విస్మరించి దేశవ్యాప్త సార్వత్రిక తిరుగుబాటు అన్న తన స్వప్నాన్ని





నెలకొల్పడం అసాధ్యమని అతని భావన.

4. తెలంగాణా తరహాలో పార్టీకి ప్రజా పునాది వున్న దేశంలోని వివిధ ప్రాంతాలలో సాయుధ పోరాటాన్ని ప్రారంభించాలని ఆంధ్ర థీసిసు సూచించింది.

*"...... ప్రజలలో మనకు మంచి స్థానం వున్న ఆంధ్ర, కేరళ, బెంగాల్‌ల లోని కొన్ని ప్రాంతాలవంటి చోట్ల మనల్ని నిర్దాక్షిణ్యంగా నిర్మూలించడానికి పూనుకున్న నెహ్రూ ప్రభుత్వపు సైనిక దాడులకు వ్యతిరేకంగా* ***(చైనా తరహా)*** *గెరిల్లా యుద్ధతంత్రం రూపేణా ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది."*[29]

5. చైనాకు బయట మొట్టమొదటిసారిగా మావో ఆలోచనా విధానం మార్క్సిజం-లెనినిజం యొక్క కొనసాగింపుగా గుర్తించబడింది. వలస దేశాలలోని విప్లవాలు మావో సూత్రీకరించిన నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గంలో పురోగమిస్తాయని ఆంధ్ర థీసిసు గుర్తించింది.

*"చారిత్రాత్మకమైన చైనా విముక్తి పోరాటపు నాయకుడైన మావో, తన విలక్షణమైన సుసంపన్నమైన అనుభవం నుండి, అధ్యయనం నుండి నూతన ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని రూపొందించాడు. వలసలు, అర్ధ వలసలు సోషలిజం దిశగా పురోగమించడానికి యిది ఒక నూతన రూపంలోని విప్లవ పోరాటం. మావో నూతన ప్రజాస్వామికాన్ని కార్మికవర్గ నియంతృత్వం కంటే విస్పష్టమైన భిన్న రూపంగా ముందుకు తెచ్చాడు."*[30]

ఆంధ్ర థీసిసుకు ప్రాతిపదికగా వుండిన **నూతన ప్రజాస్వామికం** పైనా, మావో పైనా రణదివె దాడి సాగించాడు.

*"మావో సూత్రీకరణలు కొన్ని ఎటువంటివంటే వాటిని ఏ కమ్యూనిస్టు పార్టీ అంగీకరించజాలదని చెప్పుకోక తప్పదు; అవి కమ్యూనిస్టు పార్టీల ప్రాపంచిక అవగాహనకు విరుద్ధమైనవిగా వున్నాయి."*[31]

ఆ మావో సూత్రీకరణలను అతను "ప్రతీఘాతుకమైనవి", "విప్లవ వ్యతిరేకమైనవి", "భయంకరమైనవి"గా కూడా వర్ణించాడు. టిటో పంథాను భారత దేశంలోకి ప్రవేశపెట్టిన రణదివెనే స్వయంగా మావోని టిటోయిస్టుగా పేర్కొనడానికి కూడా జంకలేదు. (అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నుండి టిటో బహిష్కరించబడిన తర్వాత).

1950 ప్రారంభంలో కొమిన్‌ఫాం పత్రిక **లాస్టింగ్ పీస్** సంపాదకీయం ఆంధ్ర థీసిసులోని చైనా మార్గం భారత విప్లవ మార్గంగా స్పష్టపరిచింది. దీనితో రణదివె ప్లేటు ఫిరాయించి మావోను యిలా కీర్తించసాగాడు:

*"భారత విముక్తి పోరాటానికి ....... చైనా విప్లవపు గుణపాఠాలు, దాని గొప్ప నాయకుడైన కామ్రేడ్ మావో సే-టుంగ్ బోధనలు విఫలంకాని మార్గదర్శి."*[32]

చైనా విప్లవం 1949 అక్టోబర్‌లో విజయవంతమైంది. అయితే ఆంధ్ర థీసిసు 1948

మధ్య, ధనిక రైతుల స్వభావాన్ని యిలా వర్ణించడాన్ని రణదివె తీవ్రంగా ఖండించాడు. వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగాన్ని దృఢమైన మిత్రులుగా, మధ్య రైతులను ఊగిసలాడే మిత్రునిగా అతను పరిగణించాడు. బూర్జువా వర్గం మొత్తంగానే ప్రతీఘాతుకమైనదని కుమ్మక్కవుతుందని అన్న అతని భావన సహజంగానే గ్రామీణ బూర్జువా వర్గమైన ధనిక రైతాంగం ప్రతీఘాతుకమైనదన్న నిర్ధారణకు చేరింది.

***"మొత్తంగా బూర్జువా వర్గమే రాజీని కోరుకుంటున్నప్పుడు, భూస్వామ్య ప్రాంతాలలోనే అయినా ధనిక రైతులు భూస్వామ్య వ్యతిరేక పాత్రను నిజంగా ఎలా పోషించగలుగుతారు?"[23]***

***"ఆంధ్ర కామ్రేడ్స్ తీసుకున్న వైఖరి ....... భూస్వామితోపాటు గ్రామీణ ప్రజానీకానికి శత్రువైన ధనిక రైతును పరిరక్షించడానికి మాత్రమే వుపయోగపడుతుంది."[24]***

**మధ్య బూర్జువా వర్గం:** వలస దేశాలలోని బూర్జువా వర్గాన్ని దళారీ లేదా బడా బూర్జువా వర్గం, మధ్య లేదా జాతీయ బూర్జువా వర్గంగా మావో చేసిన విభజనపై ఆధారపడి ఆంధ్ర థీసిసు భారత బడా బూర్జువా వర్గం సామ్రాజ్యవాదంతో కుమ్మక్కయిందని, కాగా మధ్య బూర్జువా వర్గాన్ని తటస్థం చేయవచ్చని పేర్కొంది.

రణదివె దృష్టిలో అలాంటి విభజనంటే జోషి సంస్కరణవాదానికి తిరిగి చేరుకోవడం తప్ప వేరేమీకాదు. కావున అతను ఆంధ్ర నాయకత్వం తిరిగి సంస్కరణవాద మార్గాన్ని చేపట్టిందని ఆరోపించాడు.

***"ఆంధ్ర సెక్రటేరియట్ పార్టీ కాంగ్రెస్ తరువాత ధనిక రైతాంగంతో, మధ్య బూర్జువా వర్గంతో తటస్థం చేయడం పేరిట ప్రబోధిస్తున్న కుమ్మక్కు ద్వారా దానినే, అంటే, బడా వ్యాపారానికి యితర సెక్షన్లకు మధ్య వున్న విభేదంపై ఆధారపడిన – బూర్జువా వర్గంలోని కొన్ని సెక్షన్లతో తటస్థీకరణ పేరిట మిలాఖతు కావడంపై ఆధారపడిన మౌలిక వ్యూహాన్ని సాధించాలని*** [పార్టీని బూర్జువా వర్గానికి తోకగా మార్చడాన్ని] ***కోరుకుంటున్నది."[25]***

***"ఆంధ్ర డాక్యుమెంట్లు అత్యంత పరిపూర్ణమైన రూపంలోని మితవాద అవకాశవాద రూపాన్ని వెల్లడి చేస్తున్నాయి."[26]***

3. ప్రజల ప్రజాస్వామిక రాజ్యానికి కార్మికవర్గ నియంతృత్వానికి సంబంధించిన గందరగోళాన్ని ఆంధ్ర డ్రాఫ్టు తొలగించింది. మావో **నూతన** ప్రజాస్వామికంపై ఆధారపడి ఆంధ్ర డ్రాఫ్టు విప్లవంలోని రెండు దశలను, రెండు రూపాలలో విప్లవకర రాజ్యాన్ని స్పష్టంగా వేరుచేసి చెప్పింది. అది కార్మికవర్గ నియంతృత్వం లేనిదే కార్మికవర్గ ఆధిపత్యం వుండదన్న రణదివె తప్పుడు సూత్రీకరణను అది తిరస్కరించింది.

***"కార్మికవర్గ ఆధిపత్యం కార్మికవర్గ నియంతృత్వం కంటే విస్పష్టమైన భిన్న రూపం."[28]***

రణదివె దృష్టిలో మాత్రం ప్రజల ప్రజాస్వామిక రాజ్యం అంటే కార్మికవర్గ నియంతృత్వం. ఎందువలనంటే కార్మికవర్గ నియంతృత్వం లేనిదే రాజ్యంపైన కార్మికవర్గ ఆధిపత్యాన్ని





నిజం చేసుకోవడం కోసం వామపక్ష దుస్సాహసికవాద పంథాను చేపట్టాడు. దేశవ్యాప్త సార్వత్రిక తిరుగుబాటును జరపాలన్న ప్రయత్నంలో రణదివె పంథా నిజానికి లీగలిస్టు పార్టీ నిర్మాణాన్ని నెహ్రూ ప్రభుత్వపు సర్వతోముఖ దాడికి సులువుగా అందిదిగా చూసాడు. నిజానికి రణదివె పంథా దానివలన కలిగిన నిర్మాణపరమైన వినాశనాన్ని దృష్టిలో వుంచుకుంటే మితవాద అవకాశవాద పంథకంటే కూడా నష్టకరమైనదిగా పరిణమించింది.

## *రణదివె పంథాపై పోరాటం*

విప్లవ దశ, వర్గ విశ్లేషణ, ఐక్యసంఘటనలకు సంబంధించి రాజకీయ తీర్మానం చేపట్టిన వైఖరులకు సంతృప్తి చెందని వివిధ రాష్ట్రాల నాయకత్వం చైనా అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని ఆ సమస్యలను శోధించింది. ఆంధ్ర నాయకత్వమే కాక బెంగాలు రాష్ట్ర కమిటీ కూడా చైనా పంథాపట్ల మొగ్గు చూపింది. అలాగే అస్సాం కామ్రేడ్స్ కూడా అదే మార్గాన సాధారణంగా సూచించారు. యు.పి. రాష్ట్ర కమిటీ అజాంఘర్ జిల్లాలో తెలంగాణా మార్గంలో రైతాంగ పోరాటాన్ని నిర్వహించాలని తీర్మానించింది.

అయితే రణదివె పంథాపైన అత్యంత మౌలికమైన సూత్రమబద్ధమైన విమర్శ ఆంధ్ర నాయకత్వం నుండి వచ్చింది. జోషి సంస్కరణవాదాన్ని ఓడించడంలో చురుకైన పాత్ర నిర్వహించిన ఆంధ్ర నాయకత్వం రెండవ కాంగ్రెస్ రూపొందించిన పంథా తెలంగాణా అనుభవానికి భిన్నమైనదిగా వున్నదని భావించింది. తెలంగాణా పోరాటం ఆనాడు ఆవిష్కరిస్తున్న విప్లవ పంథాయే భారత విప్లవ ఆధారణ పంథాయని అది విశ్వసించింది.

కాంగ్రెస్ తరువాత నెల రోజులకు, 1948 ఏప్రిల్‌లో ఆంధ్ర రాష్ట్ర కమిటీ సెక్రటేరియట్ తెలంగాణా పోరాట అనుభవాలను దృష్టిలో వుంచుకొని ఒక ప్రత్యామ్నాయ విప్లవ పంథాను రూపొందించి కేంద్ర కమిటీకి సమర్పించింది. ఆ లేఖే ఆంధ్ర థీసిసు లేదా ఆంధ్ర లెటరుగా ప్రసిద్ధి చెందింది. అది భారత విప్లవం చైనా విప్లవ మార్గాన్ని అనుసరిస్తుందని విస్పష్టంగా ప్రకటించింది. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో మొట్టమొదటిసారిగా భారత విప్లవం దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాలో రైతాంగం ప్రధాన శక్తిగా సాగుతుందని సూత్రీకరించబడింది. ఈ పంథా అతివాద మితవాద పంథాలు రెండింటికి పూర్తిగా భిన్నమైనది. అందువలన సహజంగానే అది ఆ రెండు పక్షాల నుండి దాడికి గురయింది. ఆంధ్ర సెక్రటేరియట్ యీ ముసాయిదాలో మొట్టమొదటిసారిగా చైనా అనుభవాన్ని భారత దేశానికి అన్వయించడానికి, భారత దేశంలో చైనా విప్లవ మార్గాన సాగే విప్లవాన్ని సమగ్రమైన రీతిలో వివరించడానికి ప్రయత్నించింది. కొన్ని బలహీనతలున్నప్పటికీ యిది ఒక గొప్ప ముందడుగు.

రణదివె పిడివాద వైఖరికి రాజకీయ తీర్మానంలో తాను చేపట్టిన వైఖరులకు దృఢంగా అంటిపెట్టుకున్నాడు. విప్లవ దశ విప్లవకర ఐక్యసంఘటనలపై తన అతివాద తప్పుడు వైఖరులను ఒక పూర్తి స్థాయి అతివాద దుస్సాహసికవాద సెక్టేరియన్ పంథగా అభివృద్ధి చేసాడు కూడా. రణదివె తన అతివాద దుస్సాహసిక పంథాకు వ్యతిరేకంగా వచ్చే విమర్శలన్నిటిని

అత్యంత అప్రజాస్వామిక పద్ధతులలో అణచి వేసాడు. మరోవంక ఆంధ్ర థీసిసుకు మద్దతుగా వచ్చిన వాదనలను పంపిణీ కాకుండా అడ్డుకున్నాడు. ఆంధ్ర డాక్యుమెంట్లను అందరు సి.సి. సభ్యులకు పంచకపోవడమే కాదు పి.బి.లో కూడా కొందరు సభ్యులకు అందించలేదు. పైగా ఆంధ్ర లెటరుపైన, చైనా విప్లవ పంథాపైన, మావోపైన తీవ్రమైన దాడికి దిగాడు. అదంతా సంస్కరణవాదమేనని కొట్టిపారేసాడు. ఈ అతివాద సెక్టేరియన్ అవగాహనతో 1948 మధ్యనుండి అతను ఆంధ్ర నాయకత్వంపైన, ఆంధ్ర థీసిసుపైన తీవ్రమెన దాడి సాగించాడు.

## ఆంధ్ర థీసిసుకు వ్యతిరేకంగా రణదివె

ఆంధ్ర థీసిసును సంస్కరణవాదమని దుయ్యబడుతూ రణదివె మూడు డాక్యుమెంట్లు రాసి వాటిలో తన అతివాద సెక్టేరియన్ వైఖరిని వివరించాడు. అవి: ప్రజల ప్రజాస్వామిక **విప్లవ వ్యూహం-ఎత్తుగడలు, ప్రజల ప్రజాస్వామ్యం గురించి, భారత దేశంలో వ్యవసాయక సమస్యపై.** పి.బి. యీ మూడు డాక్యుమెంట్లను 1948 చివరిలో మూడు నెలల సుదీర్ఘ సమావేశంలో అది ఆమోదించింది. ఆంధ్ర థీసిసు ప్రధాన ప్రతిపాదకుడైన రాజేశ్వరరావు కూడా యీ సమావేశంలో ***"యీ మూడు పి.బి. డాక్యుమెంట్లను ఆమోదించడం ద్వారా అవకాశవాద రీతిలో లొంగిపోయాడు. ఈ ఆమోదం పి.బి.కి సకల రంగాలలోను దుస్సాహసికవాద ఎత్తుగడలను చేపట్టడానికి పచ్చ జెండాను చూపింది. అయితే రాజేశ్వరరావు రెండు నెలలలోనే ....... ఆ పి.బి. డాక్యుమెంట్లలోని దాదాపు అన్ని ప్రధాన అంశాలపైన వివాదాన్ని లేవనెత్తాడు......"***[17] ఇలా కాంగ్రెస్ తరువాత మౌలిక సమస్యలపైన మౌలికమైన చర్చ ప్రారంభమైంది. అయితే ఆ చర్చ పి.బి., సి.సి.ల పరిధికే పరిమితమైంది.

ఆంధ్ర థీసిసులోని దాదాపు ప్రతి ముఖ్యమైన అంశంపైన రణదివె విభేదించాడు. అది మితవాద అవకాశవాదవ, సంస్కరణవాదమని పేర్కొంటూ రణదివె దానిపైన తీవ్రమైన దాడి సాగించాడు. (ఆంధ్ర సెక్రటేరియట్ మెజారిటీ డాక్యుమెంటు ఆంధ్ర థీసిసుతో పాటు సుందరయ్య అసమ్మతి డాక్యుమెంటు కూడా చర్చకు పెట్టబడింది)

**1. విప్లవదశ:** ఆంధ్ర థీసిసు భారత విప్లవ దశను నూతన ప్రజాస్వామిక విప్లవ దశగా గుర్తించింది. విప్లవ మార్గం చైనా విప్లవ మార్గాన్ని పోలి వుంటుందని భావించింది. అది వ్యవసాయక విప్లవ రూపంలో సాగే దీర్ఘకాలికమైన అంతర్యుద్ధం. అంతేగాని రణదివె ప్రవచిస్తున్న సార్వత్రిక తిరుగుబాటు కాదు.

*"మన దేశం స్వతంత్రమైన పెట్టుబడిదారీ రాజ్యం కాదు, ఒక అర్ధవలస మాత్రమే. అందువలన మన విప్లవం ప్రధానంగా వ్యవసాయక విప్లవం; బూర్జువా వర్గం నాయకత్వాన సాగే పాత తరహా వ్యవసాయక విప్లవం కాదు, కార్మికవర్గ నాయకత్వాన సాగే నూతన తరహా వ్యవసాయక విప్లవం. అందువలన అది నూతన ప్రజాస్వామిక విప్లవంగా సరిగ్గానే వర్గీకరించబడింది."*[18]





*"మన విప్లవం సాంప్రదాయక రష్యన్ విప్లవం కంటే అనేక విధాలుగా భిన్నమైనది; అది చాలావరకు చైనా విప్లవాన్ని పోలి వుంటుంది. దాని పర్స్‌పెక్టివ్ సార్వత్రిక సమ్మెలు, సార్వత్రికమైన తిరుగుబాటుగా వుండకపోవచ్చు; అలాకాక వ్యవసాయక విప్లవ రూపంలో గట్టిగా నిలిచి ప్రతిఘటించే సుదీర్ఘమైన అంతర్యుద్ధం ద్వారా ప్రజాస్వామిక ఐక్యసంఘటన రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకునేదిగా వుంటుంది."*[19]

చైనా విప్లవం దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాను అనుసరించడమనేది ఆవశ్యకమేమీ కాదని రణదివె అభిప్రాయం. ***"...... చైనా కమ్యూనిస్టు పార్టీ కొన్నిసార్లు కార్మికవర్గ ఆధిపత్యం కోసం పోరాడడం విఫలం కావడంవలనా; ప్రజానీకంలోని అత్యధికులను కార్మికవర్గ నాయకత్వం కింద సమీకరించడం కోసం పోరాడడంలో విఫలం కావడం వలనా, వినాశనానికి దారితీసే ఎత్తుగడల విధానాలను అది అవలంభించడం వలనా"***[20] మాత్రమే అది ఆ మార్గాన్ని అనుసరించవలసి వచ్చిందని అతను వివరించాడు.

**2. ఐక్యసంఘటన:** మావో చేసిన చైనాలోని వపర్గ విశ్లేషణపై ఆధారపడి అది నాలుగు వర్గాలతో కూడిన ఐక్యసంఘటనను ప్రతిపాదించింది. ఈ సంఘటనలో సామ్రాజ్యవాదాన్ని, భూస్వామ్యాన్ని, బడా బూర్జువా వర్గాన్ని వ్యతిరేకించే ధనిక రైతాంగానికి, మధ్య బూర్జువా వర్గానికి కూడా స్థానముంది.

*"సామ్రాజ్యవాదం-బడా వ్యాపారం-భూస్వామ్యాల సంఘటన యొక్క ప్రతిఘటనను బల ప్రయోగంతో అణచివేయడానికి గాను కార్మికవర్గం రైతాంగ ప్రజారాశులతో సాధారణంగాను, ప్రత్యేకించి పేద, మధ్య రైతాంగంతోనూ జతకట్టి, మధ్య బూర్జువా, పై మధ్య తరగతి, ధనిక రైతాంగంలోని ఒక సెక్షన్ల అస్థిరతను నిర్వీర్యం చేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని అది పరిపూర్ణమయ్యేవరకు కొనసాగించి తీరాలి."*[21]

విప్లవపు వ్యవసాయక స్వభావం కారణంగా కార్మికవర్గ నాయకత్వంలోని యీ కూటమిలో రైతాంగం ప్రధాన శక్తిగా వుంటుందని ఆంధ్ర నాయకత్వం పరిగణించింది. రైతాంగాన్ని విప్లవంలో ప్రధాన శక్తిగా పరిగణించడమంటే కార్మికవర్గపు నాయకత్వ పాత్రను నిరాకరించడమేనంటూ రణదివె దీనిని యాంత్రికంగా విమర్శించాడు. ఈ విషయంపై అతివాద మితావద పక్షాలు రెండూ ఆంధ్ర పంథాకు వ్యతిరేకంగా ఒకే విధమైన వాదనలు చేయడం గమనార్హం. చైనా విప్లవ మార్గాన్ని "ఆమోదించిన" మితవాద త్రయపు 1950 సెప్టెంబర్ లేఖ, మితవాద అవకాశవాదానికి తలుపులు తెరిచిన 1951 ఎత్తుగడల పంథా కూడా యిదే వాదనను కొనసాగించాయి.

మధ్య రైతు, ధనిక రైతు: *"ప్రస్తుత విప్లవ దశ సోషలిస్టు దశగాక నూతన ప్రజాస్వామిక దశ కాబట్టి విప్లవంలో పాల్గొనే మధ్య రైతు విప్లవానికి దృఢమైన మిత్రుడు. భూస్వామ్య వాసనలులేని ధనిక రైతులను ఒక వర్గంగా తటస్థపరచవచ్చు. అయితే భూస్వామ్య విధానం బలంగా వున్న తెలంగాణా, రాయలసీమవంటి ప్రాంతాల్లో ధనిక రైతులలోని కొన్ని సెక్షన్లను (వూగిసలాడుతున్నప్పటికీ) పోరాటంలోకి తీసుకురావచ్చు."*[22]

పూనుకుంది. భూస్వామ్యంపైన ప్రజల ఆగ్రహాగ్ని వెల్లువెత్తడంతో యూనియన్ ప్రభుత్వం అండన చేరిన భూస్వాములు కాంగ్రెస్‌వాదులుగా అవతారమెత్తారు. త్వరలోనే నెహ్రూ మిలిటరీ తన "హైదరాబాదు సంస్థాన విముక్తి పోరాటం" నాటకాన్ని కట్టిపెట్టి ప్రజలపైన యుద్ధాన్ని ప్రారంభించింది. ఆ నివేదిక ఆనాటి పరిస్థితిని యిలా వర్ణించింది:

*"బహుశ యీ ప్రజ్వలనకు పాక్షిక కారణం నిజాం పాలన పోయిందనీ కనుక భూమిని వెనక్కు తీసుకోవచ్చు అనే ఆలోచనే కావచ్చు. కాంగ్రెస్ తమను అణచివేస్తుందని, భూమిని కాపాడుకోవడానికి ఒక కష్టతరమైన పోరాటం చేయవలసి వస్తుందని వాళ్ళకు తెలియక పోవచ్చు. కానీ పాత ప్రాంతాల్లో నిర్బంధం ప్రారంభమై దేశముఖులు, భూస్వాములు మళ్ళీ పశువులను, భూమిని తిరిగి యివ్వమని అడిగినప్పుడు జనం యివ్వడానికి నిరాకరిస్తున్నారు. వాళ్ళతో తలపడడానికి కృతనిశ్చయులై వున్నారు."*[3]

*"సాధారణంగా యీ దశలో పోరాట ప్రాంతమంతటా ప్రజలలోనూ, మన దళాల్లోనూ కూడా యూనియన్ ప్రభుత్వం నిజాం అంత క్రూరంగా వుండదనీ, నిర్బంధం కూడా అంతగా వుండదనీ భ్రమలుండేవి. కనుక మనం సాయుధ పోరాటం కొనసాగించనవసరంలేదని వాళ్ళు అభిప్రాయపడ్డారు. అవసరమెన నిఘా వుంచడంలోనూ, టెక్ జాగ్రత్తలు తీసుకోవడంలోనూ, శిక్షణలోనూ కొంత సడలింపు వచ్చింది......*

*"జనగామ ప్రాంతంలో మిలిటరీ దళాలన్నీ రద్దుచేయబడ్డాయి. ఐదారుగురు సభ్యులుమాత్రమే వుండే చిన్న చిన్న దళాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఒక్కో దళానికి ఆత్మరక్షణ కోసం ఒక ఆధునిక ఆయుధం యివ్వబడింది. ఈ దళాలను రాజకీయ ప్రచార దళాలుగా పనిచేయమని ఆదేశించడం జరిగింది. ఈ రకంగా ఆయుధాలు కింద పెట్టడంతో గ్రామాల్లో దోపిడిదార్లు మళ్ళీ తలెత్తారు. ......*

*"మనం ఆయుధాలు దించేసిన నెలరోజుల(అక్టోబరు) అనుభవం మనకు అదెంత వినాశకర విధానమో తెలియజెప్పింది. మళ్ళీ తలెత్తిన పీడకులు మన కామ్రేడ్స్‌ను వేటాడటం మొదలెట్టారు. మన స్థానిక కార్యకర్తలూ, దళ నాయకులూ మోసగించబడి వీళ్ళచేతుల్లో చిక్కి తద్వారా పోలీసులకు అప్పగించబడ్డారు. అప్పుడు ప్రజలూ, దళసభ్యులూ మనం మళ్ళీ ఆయుధాలు చేపట్టాలనే డిమాండుతో ముందుకు వచ్చారు."*[4]

తెలంగాణా పోరాటం పట్ల కేంద్ర నాయకత్వం మొదటినుండీ అనుసరిస్తుండిన నిర్లక్ష్య వైఖరి వలన తెలంగాణా పోరాట నాయకత్వం ఎప్పటికప్పుడు ఘటనల వెంబడి తన కార్యక్రమాన్ని, ఎత్తుగడలను రూపొందించుకోవలసిన దుస్థితిలోకి నెట్టివేయబడిందని చెప్పుకున్నాం. ఫలితంగా పోలీసు యాక్షన్ తర్వాత కింది నాయకత్వం పరిస్థితిని అర్థం చేసుకోవడంలో మొదట తీవ్ర గందరగోళం ఏర్పడింది. నెహ్రూ సైన్యాలతో పోరాడక తప్పదనే విషయాన్ని పార్టీ నాయకత్వం అసలుకే గుర్తించలేదని కాదు. మాటలలో ఆ విషయాన్ని గుర్తించినప్పటికీ, అలాంటి పరిస్థితిలో అనుసరించవలసిన ఎత్తుగడలను గురించిగాని, అటువంటి పోరాటాన్ని సాగించడానికి అవసరమయిన సన్నాహాలను గాని పార్టీ నాయకత్వం పట్టించుకోలేదు. రణదివె





అది యింకా చాలా దూరంలోనే వుంది.

రణదివె ఆగస్టులో జారీచేసిన ఒక పార్టీ లెటరులో ఆరు నెలల్లో సార్వత్రిక తిరుగుబాటు సంభవిస్తుందని జోస్యం చెప్పాడు. అఖిల భారత రైల్వే సమ్మెకు పరిస్థితుల పట్ల పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ పిలుపునిచ్చాడు. ***"సార్వత్రిక తిరుగుబాటు పరిస్థితి ఆసన్నమైందని వూహించి. సావధానమైన చిత్తంతో తెల్ల భీభత్సం సృష్టించిన పరిస్థితిని అర్థం చేసుకోడానికిగాని లేదా రైల్వే కార్మికులకు సోషలిస్టు నాయకులతో వున్న భ్రమలనుగాని, ..... ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ పట్ల వారికున్న నిర్మాణపరమైన విధేయతనుగాని, పార్టీ నిర్మాణం వున్న అధ్వాన్నమైన స్థితినిగాని అది పట్టించుకోలేదు."***[50]

కమ్యూనిస్టు పార్టీ హడావిడిగా అఖిల భారత రైల్వే సమ్మెకు సన్నాహాలు చేసింది. అది ఏ.ఐ.ఆర్.ఎఫ్.(ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్) ద్వారా ఆ సమ్మెను నడపాలని ఆశించింది. కానీ ఏ.ఐ.ఆర్.ఎఫ్. అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుని సమ్మె పిలుపును వుపసంహరించుకున్నాడు. రైల్వే కార్మికులలో అత్యంత ప్రబలమైనదైన ఏ.ఐ.ఆర్.ఎఫ్. సమ్మె పిలుపును వుపసంహరించుకున్నప్పటికీ రణదివె పంథాను ఎలాగైనా అమలు చేయాలన్న సంకల్పంతో పార్టీ సమ్మె కోసం ప్రయత్నించింది. సహజంగానే కార్మికుల మనోభావాలకు ఎంతమాత్రమూ అద్దంపట్టని ఆ పిలుపు ఒక ప్రహసనంగా ముగిసింది. ఇతర రంగాలలో కూడా స్వీయాత్మక ఆకాంక్షలతో సమ్మెలకు పిలుపులివ్వడం కొనసాగింది. కమ్యూనిస్టేతరులంతా సి.పి.ఐ. నాయకత్వంలోని ఏ.ఐ.టి.యు.సి.ని వదలిపోయారు.

1949 మార్చి 9 రైల్వే సమ్మెతో ప్రారంభించి దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె, సార్వత్రిక తిరుగుబాటు చేయాలని పార్టీ ప్రయత్నించింది. రైల్వే సమ్మెతో సహా యీ ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. పెద్ద ఎత్తున అరెస్టులు జరిగాయి. మే 11 నాటికి 25 వేలమంది నిర్బంధించబడ్డారు, 50 వేలమంది విచారణనెదుర్కొన్నారు. మొత్తం పార్టీ నిర్మాణమంతా దెబ్బతిని పోయింది. చురుకైన కార్యకర్తలంతా జైళ్ళ పాలయ్యారు.

ఏ.ఐ.టి.యు.సి., పార్టీలు పునాదిని పోగొట్టుకుంటున్న సమయంలో ***"పార్టీ, ఏ.ఐ.టి.యు.సి.ల నాయకత్వంలోని కార్మిక వర్గం బలం పెట్టుబడిదారుల, పెట్టుబడిదారీ కాంగ్రెస్ ప్రభుత్వం బలంకన్నా చాలా ఎక్కువగా వుంది,"*** కాంగ్రెస్ పార్టీ, సంస్కరణవాదులు ***"పీడిత ప్రజల శత్రువులుగా, పెట్టుబడిదారుల మిత్రులుగా పూర్తిగా వేరుచేయబడ్డారు,"***[51] అని పి.బి. నిర్ధారించింది. ***"అందువలన పెట్టుబడిదారుల పైన, వారి ప్రభుత్వంపైన అఖిల భారత దాడికి పరిస్థితి పరిపక్వమైంది."***[52]

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, తిరుగుబాట్లు కనుచూపుమేరలో లేకపోయినప్పటికీ ఈ దుస్సాహసిక పంథాను అమలు చేయాలని ప్రయత్నించడం వలన విప్లవం చిన్న బృందాల హింసాత్మక ఘటనల స్థాయికి దిగజారిపోయింది. రెండవ కాంగ్రెస్ నాటికి సి.పి.ఐ. నిర్మాణం దేశవ్యాప్త తిరుగుబాటును చేయగల శక్తి సామర్థ్యాలు కలిగిన నిర్మాణ్ కానే కాదనే విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే యీ పంథా యింత ఘోరంగా ఎందుకు విఫలమయ్యిందో అర్థమవుతుంది.

రణదివె తెలంగాణా పోరాట మార్గాన్ని అనుసరించాలని చెప్పాడేగానీ ఆ పోరాటం అభివృద్ధి చెందడానికి దారితీసిన పరిస్థితులనుగాని అందుకోసం జరిగిన నిర్మాణ కృషినిగాని పరిగణనలోకి తీసుకోలేదు. అందువలన ఒక్క తెలంగాణానే మిగిలింది. ఎక్కడి తెలంగాణాలు సిద్ధం కాలేదు.

రణదివె ప్రజల ప్రజాస్వామిక విప్లవ వ్యూహం-ఎత్తుగడలు అనే పెద్ద డాక్యుమెంటును రాసాడుగానీ అది ప్రధానంగా ఆంధ్ర థీసిసును దుయ్యబట్టడానికి పరిమితమైంది. చక్కగా నిర్వచించబడిన ఎత్తుగడలు లేకపోవడం వలన వివిద రాష్ట్రాలలో, రంగాలలో పార్టీ సొంతంగానే ఎత్తుగడలను రూపొందించుకొని రణదివె పిలుపులను, అతివాద సెక్టేరియన్ పంథాను అమలు చేయవలసి వచ్చింది. అందువలన వైఫల్యాలు, ప్రభుత్వ నిర్బంధం ఎదుర్కొనే క్రమంలో రణదివె సార్వత్రిక తిరుగుబాటు ప్రయత్నం కొన్ని విడి విడి హింసాత్మక ఘటనలుగా మిగిలిపోయింది. లీగలిస్టు పార్టీ నిర్మాణం నెహ్రూ ప్రభుత్వం ఎక్కుపెట్టిన ఫాసిస్టు అణచివేతకు కుప్పకూలింది.

లీగలిజం, ఆర్థికవాదం రూపాలలోని మితవాద అవకాశవాద ట్రేడ్ యూనియన్ రంగంలో ప్రబలంగా వుండేది. టి.యు. నాయకత్వంలోని ఒక పెద్ద సెక్షను సంస్కరణవాద పంథాకు బలమైన మద్దతుదారులు. మొత్తంగా నిర్మాణం పూర్తిగా బహిరంగమైనది, రహస్య నిర్మాణమనేది లేనేలేదు. టి.యు. రంగం ఒక్కటనేకాదు, మొత్తం అన్ని రంగాలలోను పార్టీని ఖచ్చితమైన నిర్మాణ సూత్రాల ప్రాతిపదికపైన రహస్యంగా పునర్నిర్మించాల్సిన అవసరం వుండింది. కానీ రణదివె ఎన్నడూ పార్టీ నిర్మాణ్ యొక్క దుస్థితిని గురించి పట్టించుకోకపోగా దానిని ప్రభుత్వ పాశవిక దాడికి ఎర అయ్యేట్టుగా చేసాడు.

నెహ్రూ కమ్యూనిస్టుల "హత్యలు, లూటీలు, విధ్వంసకర కార్యకలాపాలను" తీవ్రంగా ఖండించాడు. కమ్యూనిస్టులు రైల్వేలను విచ్ఛిన్నంచేసి దేశవ్యాప్తంగా కరువును సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ప్రచారం సాగించాడు.

1948-50 మధ్య పార్టీ రణదివె పంథాను అమలుపరిచే క్రమంలో తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా పార్టీ నిర్మాణం, ప్రజాసంఘాలు ఘోరంగా దెబ్బతినిపోయాయి. పార్టీ సభ్యత్వం లక్షనుండి ఇరవై వేలకు, ఏ.ఐ.టి.యు.సి. సభ్యత్వం ఎనిమిది లక్షల నుండి ఒక లక్షకు పడిపోయింది. రెండు లక్షల నలభై వేలమంది బొంబాయి వస్త్ర పరిశ్రమ కార్మికులపై పార్టీ నాయకత్వం తిరుగులేనిదిగా వుండేది. కానీ 1950లో పార్టీ యిచ్చిన సమ్మె పిలుపును ఆ కార్మికులు దాదాపుగా పట్టించుకోలేదు. కానీ ఆ తరువాత సోషలిస్టుల నాయకత్వంలో వారు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు.

నిర్మాణపరంగా కూడా రణదివె పచ్చి సెక్టేరియన్, అప్రజాస్వామిక పద్ధతులు అనుసరించాడు. ఆయనతో విభేదించిన వారందరికి 'మితవాదులు'గా, 'సంస్కరణవాదులు'గా ముద్ర వేసాడు. కేంద్ర కమిటీలోని యిద్దరు తప్ప మిగిలిన అందరు ఎప్పుడో ఒకప్పుడు సంస్కరణవాదులుగా, ద్రోహులుగా లేదా అసమర్ధులుగా దుయ్యబట్టబడ్డారు. ప్రతి ఒక్కరిని క్రమశిక్షణా చర్యలపేరిట



*"భారత సైన్యాలు రాష్ట్రంలో ప్రవేశించాక మొట్టమొదట కమ్యూనిస్టులపై దాడి చేయలేదు. మొదట వాళ్ళు ముస్లింలను, రజాకార్లను మాత్రమే చంపేశారు. కొందరు అమాయక ముస్లింలను కూడా వాళ్ళు అరెస్టు చేసారు. పట్టణాలలో ముస్లింల ఇళ్ళు, దుకాణాలు దోచుకోబడుతుంటే చూసీచూడనట్లు వూరుకున్నారు. ఎంతోమంది ముస్లిం స్త్రీలను చెరిచారు. గ్రామాల్లో కూడా యూనియన్ సైనికులు ముస్లిం స్త్రీలను చెరిచారు. ముస్లింల ఇళ్ళను లూటీ చేసారు......కొన్ని చోట్ల సైనికులు ముస్లిం స్త్రీలను చెరచవలసిందని హిందూ పురుషులను నిర్భందించారు. గతంలో రజాకార్లు హిందూస్త్రీలను చెరిచిన దానికి యిది ప్రతీకారమని వాళ్ళు నచ్చచెప్పజూశారు. కానీ సాధారణంగా ఎక్కడా గ్రామస్థులు వాళ్ళ మాటలు వినలేదు......*

*"పోరాటం విస్తరించని తెలంగాణా, మరట్వాడా ప్రాంతాల్లో ముస్లింలమీద అత్యాచారాలు హెచ్చుగా జరిగాయి. చాలామంది చంపబడ్డారు. చాలామంది చెరచబడ్డారు. పెద్ద ఎత్తున లూటీలు సాగాయి. ఇవి చేసిన వాళ్ళలో హిందూ పురుషులు, సైనికులు కూడా వున్నారు."*[1]

నెహ్రూ సైన్యాలు ప్రవేశించాక సంస్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని స్టేట్ కాంగ్రెస్ నాయకులు భావించారు. కానీ పోలీసు యాక్షన్ లక్ష్యమే తెలంగాణాలో ప్రజారాజ్యాన్ని, కమ్యూనిస్టులను నిర్మూలించడం. కాబట్టి ఎలాంటి పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే ప్రయత్నం జరగలేదు. మిలిటరీ పాలన విధించబడింది.

కొద్దిరోజుల్లోనే పార్టీ నాయకత్వాన ప్రజలు, భూస్వాములపైన చొరవతో పెద్ద ఎత్తున దాడులు సాగించారు. భూస్వామ్యంపై ప్రజల క్రోధాగ్ని కట్టలు తెంచుకుంది. నెహ్రూ సేనలు యిక తమ " నైజాం సంస్థాన విముక్తి పోరాటం" నాటకం కట్టిపెట్టి ప్రజలపై యుద్ధం ప్రారంభించాయి.

రావి నారాయణరెడ్డి వంటి నాయకులు కొందరు పోలీసు చర్య ప్రారంభం కావడంతోనే పోరాటాన్ని విరమించాలని వాదించసాగారు నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలిసివచ్చిన కొందరు చిన్న భూస్వాములు, ధనిక రైతాంగంలో ఒక సెక్షన్ నెహ్రూ సైన్యాల ప్రవేశం తర్వాత సహజంగానే పోరాటానికి దూరమయ్యారు. అయితే పేద మధ్యతరగతి రైతాంగం పార్టీవెనుక దృఢంగా నిలిచారు. నెహ్రూ సైన్యంతో వారు పోరాటానికే సిద్ధపడ్డారు. భూస్వామ్య, ధనికరైతు వర్గాల నిష్క్రమణను చూపి మొత్తంగా ప్రజలు నెహ్రూ సైన్యాలకు స్వాగతం పలికారని వర్ణించడం పూర్తి అవాస్తవం.

*"సైన్యం ప్రవేశించగానే రైతాంగంలో ఒక గొప్ప ప్రజ్వలన కలిగింది. వాళ్ళు భూమిని, పశువులను డిమాండు చేస్తూ ముందుకు వచ్చారు. దేశముఖుల భూములు ఆక్రమించడానికి గతంలో ముందుకురాని ప్రాంతాల్లో కూడా రైతాంగం ప్రస్తుతం ముందుకు రావడం ప్రారంభించింది. అంతేగాక మనం బలంగా వున్న ప్రాంతాల్లో ఎన్నో చోట్ల వ్యవసాయ కూలీలు, పేదరైతులు భూపంపకం మరింత ఎక్కువగానూ మరింత మౌలికంగానూ జరగాలని డిమాండు చేయడం ప్రారంభించారు......."*[2]

కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా రైతాంగం భూ ఆక్రమణకు

సృష్టించాలని పిలుపునిచ్చాడు. తెలంగాణ పోరాటం ఆవిష్కరిస్తున్న నూతన ప్రజాస్వామిక విప్లవ పంథానుగానీ, భారత విప్లవంలో రైతాంగం ప్రధానశక్తిగా వుంటుందన్న విషయాన్నిగానీ గుర్తించనే లేదు. పైగా వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చాడు. పైగా చైనా పంథాను దుయ్యబట్టాడు, ఆపంథాను రూపొందించిన మావోనీ "రైతాంగ సోషలిస్టు"గా, "ఆసియా టిటో"గా దుమ్మెత్తిపోసాడు. అందువలన రెండవ కాంగ్రెస్ తరువాత తెలంగాణ పోరాటానికి గుర్తింపు లభించినట్లుగా కనబడినా, కేంద్ర నాయకత్వం తెలంగాణ అనుభవపు అంతస్సారాన్ని గుర్తించడంలో పూర్తిగా విఫలమైందని గుర్తుంచుకోవాలి.

అందువల్లనే తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహించడంలో ఆంధ్ర పార్టీ మొదటినుండి చివరివరకూ ప్రతి దశలోనూ యాదృచ్ఛికతకు గురయింది. ఈ వైఫల్యానికి మొత్తంగా సి.పి.ఐ. నాయకత్వం దీర్ఘకాలంగా అనుసరిస్తుండిన మితవాద వర్గసంకర రాజకీయ పంథా, అటుపిమ్మట రణదీవె అతివాద పంథాలే కారణం.

## నెహ్రూ సేనల ఫాసిస్టు దమనకాండ: వీరోచిత ప్రతిఘటన

1948 సెప్టెంబర్ 13న నెహ్రూ సేనలు నైజాం సంస్థానంలో ప్రవేశించాయి. కమ్యూనిస్టుల నాయకత్వంలో రైతాంగ గెరిల్లా పోరాటం త్వరిత గతిన పురోగమిస్తుండడాన్ని చూసి భయపడిన నెహ్రూ ప్రభుత్వం నిజాంకు యిచ్చిన ఏడాది గడువు పూర్తిగాకుండానే యీ చర్యకు దిగింది. నైజాం ఎలాంటి ప్రతిఘటనా చూపకుండా లొంగిపోయాడు. ఈ "పోలీసు చర్య" నిజానికి కమ్యూనిస్టుల నాయకత్వంలోని రైతాంగ పోరాటాన్ని, ప్రజా రాజ్యాధికారాన్ని నిర్మూలించడానికే. అందువలనే వెంటనే కమ్యూనిస్టు పార్టీని ఆంధ్ర మహాసభను, పార్టీ నాయకత్వంలోని ట్రేడ్ యూనియన్లను నెహ్రూ ప్రభుత్వం నిషేధించింది. తెలంగాణ రైతాంగంపై గెరిల్లాలపై నెహ్రూ మిలిటరీ పాశవిక ఫాసిస్టు దమనకాండను ప్రారంభించింది. ఈ పరిస్థితికి ఎంతమాత్రం సంసిద్ధంగాలేని దళాలు పార్టీ వరుసగా నష్టాలకు గురయ్యాయి.

ఆనాటి పరిస్థితిని 1949 లో కేంద్ర కమిటీకి ఆంధ్ర ప్రతినిధి సమర్పించిన నివేదిక యిలా వర్ణించింది:

***"ఈ(పోలీసు) చర్య మన నిర్మాణం సంసిద్ధంగాలేని సమయంలో ఎదుర్కొన్నాం. అది యింత తొదరలోనే వస్తుందనిగానీ, యింత తొందరగానే ముగిసిపోతుందనిగానీ ఎవరూ వూహించలేదు. ..... ఈ స్థితిలో ఏం జరగబోతున్నదో మనకు ఖచ్చితంగా తెలియక అన్నిరకాల వదంతులను నమ్మవలసి వచ్చింది. పారిపోతూ నిరుత్సాహంగావున్న శత్రువునుంచి ఆయుధాలు లాక్కొనే మంచి అవకాశం మన దళాలకు లేకుండా పోయింది. సెప్టెంబరు 13 నుండి 20 దాకా వారంరోజులు మనకు దొరికిన ఆయుధాలన్నీ రోడ్లపక్కన పారేసి వుండగా జనం చూసి తీసుకొచ్చి యిచ్చినవే."***





ఆయన భయపెట్టాడు. తన యిష్టానుసారం రాష్ట్ర కమిటీలను రద్దుచేసాడు, మార్చేసాడు. కేంద్ర కమిటీని సమావేశపరిచే ప్రయత్నమే చేయలేదు. తనకు నమ్మకస్తులైన ఒకరిద్దరు పొలిట్ బ్యూరో సభ్యులతో కలిసి రణదివె సకల నిర్ణయాలు తీసుకునేవాడు.

రణదివె పంథా తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంది. అజయ్ ఘోష్ తదితరులు జైళ్ళనుండి పోరాడారు. రణదివె అజయ్ ఘోష్‌ని బహిష్కరిస్తానని బెదిరించాడు. బహిష్కరించబడిన పి.సి.జోషి బయటినుండి దాడికి దిగాడు. పి.సి.జోషి బహిరంగంగానే వున్నా ప్రభుత్వం అతనిని అరెస్టు చేయలేదు. తెలంగాణా పోరాటాన్ని దుయ్యబడుతున్న పి.సి.జోషిని, "పార్టీ హెడ్ క్వార్టర్స్"ను పనిచేయనివ్వడంఆ సమయంలో అవసరమని అది భావించింది. అంతేగాదు పి.సి.జోషి రణదివె తదుపరి ఏర్పడిన జూన్ సి.సి.కి వ్యతిరేకంగా అసమ్మతివాదులను కూడగట్టి పార్టీని చీలుస్తాడని కూడా ఆశించింది. జి.కె.యు.(గిర్ని కామ్‌గార్ యూనియన్) నుండి డాంగే అనుయాయులు బహిష్కరించబడడంతో డాంగే కూడా యిక రంగంలోకి దిగాడు. రణదివె 'ట్రాట్స్కైటు' అని ఆరోపిస్తూ కరపత్రాలు ప్రచురించి పంచాడు.

అన్నివైపుల నుండి రణదివె పంథా వ్యతిరేకతను ఎదుర్కొంది. మొడి పట్టుదలతో పిడివాద ధోరణితో తన పంథాను కొనసాగించిన రణదివె చివరకు ఆంధ్ర థీసిసు, భారత విప్లవానికి చైనా మార్గం సరైనదని కొమిన్‌ఫాం సంపాదకీయం సూచించడంతో తప్పుకోక తప్పలేదు. రెండవ కాంగ్రెస్ తరువాత మొట్టమొదటిసారిగా సి.సి. 1950 మే-జూన్‌లో సమావేశమైంది. సి.సి. పునర్వ్యవస్థీకరించబడింది. పార్టీకి అప్పటికే గుండెకాయగా మారిన తెలంగాణా పోరాటానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్ర యూనిట్ కార్యదర్శి రాజేశ్వరరావు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయాడు. జూన్ సి.సి. నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాను - మహత్తర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం నుండి ముందుకొచ్చిన ఆంధ్ర థీసిసు సారాంశాన్ని ఆమోదించింది.

## సంక్షిప్త సారాంశం

పి.సి.జోషి మితవాద వర్గసంకర పంథా పట్ల సర్వత్రా అసంతృప్తి పెరిగి చివరికి పార్టీ నాయకత్వంలో మార్పు వచ్చింది. రణదివె పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన పార్టీని అతివాద సెక్టేరియన్ దుస్సాహసికవాదంలోకి నడిపాడు.

1948లో జరిగిన రెండవ కాంగ్రెస్ జోషి సంస్కరణవాదాన్ని తిరస్కరించినప్పటికీ విప్లవ పంథాను రూపొందించడంలో విఫలమైంది. అంతేకాదు, అప్పటికే వీరోచిత తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం నుండి ఆవిష్కరించబడుతున్న భారత విప్లవ మార్గాన్ని గుర్తించడంలో కూడా అది విఫలమైంది. మొత్తంగాపార్టీ నిర్మాణాన్ని తినేస్తున్న లీగలిస్టు, ఆర్థికవాద చీడను గుర్తించి విప్లవానికి నాయకత్వం వహించగలిగిన సామర్థ్యంగల ఒక నిజమైన విప్లవ నిర్మాణంగా

పార్టీని పునర్నిర్మించే క్రమాన్ని రూపొందించుకోవడంలో కూడా అది విఫలమైంది.

భారత స్వాతంత్ర్యం బూటకమని, కాంగ్రెస్ స్వభావం ప్రతీఘాతుకమైనదని రణదివె సరిగ్గానే గుర్తించాడు. కానీ ఆయన ప్రజాస్వామిక సోషలిస్టు విప్లవాలు రెండూ ఒకటిగా కలగలిసిపోయిన ఒకేదశ విప్లవాన్ని సాగించాడు. గ్రామీణ ప్రాంతంలోని రైతాంగ తిరుగుబాట్లను పట్టణ ప్రాంతాలలోని సార్వత్రిక తిరుగుబాటుతో సమన్వయించి విప్లవం చేయాలని ఆయన ఆశించాడు. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, ధనిక రైతు, మధ్య(జాతీయ) బూర్జువా వర్గాలతో ఐక్యసంఘటనలను సంస్కరణవాదంగా, వర్గసాంకర్యంగా ఆయన దుయ్యబట్టాడు.

రణదివె అతివాద సెక్టేరియనిజానికి వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్ర నాయకత్వం పోరాడింది. తెలంగాణా పోరాట అనుభవాలపై ఆధారపడి ఆంధ్ర సెక్రటేరియట్ ఒక ప్రత్యామ్నాయ పంథాను రూపొందించింది. కొన్ని బలహీనతలున్నప్పటికీ ఆంధ్ర థీసిసు భారత దేశంలో మొట్టమొదటిసారిగా నూతన ప్రజాస్వామిక విప్లవ పరంథాను, దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాను అన్వయించే ప్రయత్నం చేసింది. మితవాద అవకాశవాదం వలెనే రణదివె అతివాద అవకాశవాదం కూడా భారత దేశంలో విప్లవం చైనా విప్లవ మార్గాన సాగుతుందన్న వాస్తవాన్ని గ్రహించడంలో విఫలమైంది. అందువలన రణదివె తెలంగాణా మార్గంపైన, ఆంధ్ర నాయకత్వంపైన, మావో పైన తీవ్ర దాడి సాగించాడు.

1948-50 మధ్య రణదివె పంథాను అనుసరించిన కాలంలో పార్టీ తీవ్ర నష్టాలనెదుర్కొంది. దేశవ్యాప్త సార్వత్రిక తిరుగుబాటును నిర్వహించడానికి సంఖ్యాత్మకంగా గానీ నిర్మాణపరంగా గానీ బలం లేకపోయినప్పటికీ రణదివె తన స్వీయాత్మక అంచనాలతో ఆకాంక్షలతో పార్టీని ఆ దిశగా నడిపించాడు. సహజంగానే యిది వినాశకర పరిణామాలకు దారితీసింది. లీగలిస్టు పార్టీ నిర్మాణం, ప్రజాసంఘాలు దేశవ్యాప్తంగా నెహ్రూ సాగించిన దాడికి గురయ్యాయి. దీనికితోడు రణదివె అనుసరించిన సెక్టేరియన్ నిర్మాణ పద్ధతులు కూడా కలిసి మొత్తంగా రణదివె పంథా ఆచరణలో వుద్యమం తీవ్రమైన వెనుకంజ వేయడానికి దారితీసింది.

1950 జూన్ సమావేశంలో సి.సి. ఆంధ్ర థీసిసును ఆమోదించి రాజేశ్వరరావును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది.

## వివరణలు

1. రివ్యూ ఆఫ్ ద సెకండ్ కాంగ్రెస్, పి.పి.హెచ్. డాక్యుమెంట్లు VII, పే. 185.
2. నూతన కేంద్ర కమిటీ లేఖ, అదే పుస్తకం, పే. 629-30.
3. అదే పుస్తకం.
4. పొలిటికల్ థీసిసు, అదే పుస్తకం, పే. 49.





వారు మొత్తం భారత విప్లవపు పంథాను చూడనారంభించారు. భారత విప్లవం చైనా విప్లవాన్ని పోలివున్నదని గుర్తించనారంభించారు. మరోవంక కేంద్ర నాయకత్వం "ప్రతీఘాతుక" పటేల్‌కు వ్యతిరేకంగా "ప్రగతి కాముకుడు" నెహ్రూకు సహకరించి, దేశ "స్వాతంత్ర్యాన్ని" కాపాడుకోవడంలో మునిగిపోయి వుంది. కేంద్ర నాయకత్వపు మితవాద అవకాశవాదం పట్ల దేశవ్యాప్తంగానే పార్టీలో నిశితమైన విమర్శ సాగింది. 1946 నుండే కాంగ్రెస్ ప్రభుత్వపు నిషేధాలను, నిర్బంధకాండను చవిచూస్తున్న ఆంధ్ర పార్టీ మితవాద అవకాశవాద పంథాకు ప్రత్యామ్నాయ పంథాను తాను నాయకత్వం వహిస్తున్న తెలంగాణా రైతాంగ పోరాట అనుభవంనుండే అన్వేషించసాగింది.

ఈ పరిస్థితులలో రణదివె పంథా అమలులోకి వచ్చింది. రెండవ కాంగ్రెస్ తెలంగాణా పోరాట పంథాను అధ్యయనం చేసే ప్రయత్నం చేయలేదు. తెలంగాణా పోరాట భవిష్యత్ గురించి ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. కాంగ్రెస్ తరువాత కూడా అదే వైఖరి కొనసాగింది. "తెలంగాణా మార్గమే మన మార్గం" నినాదమిచ్చిన రణదివె ఆ తెలంగాణా పోరాటానికి ఎలాటి సహాయాన్ని అందించలేదు. కాంగ్రెస్ తరువాత పోరాటానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్ర రాష్ట్ర కమిటీ సెక్రటేరియట్ ఆ పోరాట భవితవ్యాన్ని గురించి చర్చించింది. యూనియన్‌లో విలీనం తరువాత పోరాటం భవిష్యత్ ఏమిటనేది ఆనాటి ముఖ్య సమస్య. అయితే ఆ విషయమై పార్టీ కేంద్ర నాయకత్వం ఎలాంటి స్పష్టత యివ్వలేదు. తెలంగాణా మినహా మిగతా ఆంధ్ర ప్రాంతంలోని పార్టీలో సంస్థానం యూనియన్‌లో విలీనం కావడంతో తెలంగాణా సమస్య పరిష్కారమౌతుందన్న పాత అవగాహనే కొనసాగింది. ఈ పరిస్థితులలో సెక్రటేరియట్ ఆంధ్ర థీసిస్‌ను ప్రత్యామ్నాయ రాజకీయ పంథాగా రూపొందించింది. 1948 మేలో ఆంధ్ర థీసిస్ కేంద్ర కమిటీకి అందజేయబడింది. సెప్టెంబరులో పోలీసు చర్య జరిగిన తరువాత డిసెంబరు నాటికిగానీ కేంద్ర నాయకత్వం తెలంగాణా గురించి ఆలోచించలేదు, ఎలాంటి నిర్ణయాలు చేయలేదు.

తెలంగాణా పోరాటం నుండి ఆవిర్భవించిన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా మొట్టమొదటిసారిగా కేంద్ర కమిటీలో చర్చకు వచ్చింది. అయితే యీ ఆంధ్ర థీసిస్ కేంద్ర కమిటీ చర్చలకు మాత్రమే పరిమితమైంది. మిగతా ఆంధ్ర రాష్ట్ర కమిటీ సభ్యులకు కూడా ఆంధ్ర థీసిస్ గురించి ఏమీ తెలియదు. అందువలన ఆంధ్ర థీసిస్‌పై పార్టీ వ్యాప్తంగా చర్చ జరగలేదు. ఫలితంగా తెలంగాణా రైతాంగం ఒకవంక ప్రజారాజ్యాధికారం నెలకొల్పుతున్నా మరోవంక తెలంగాణా ప్రక్కనే వున్న ఆంధ్ర ప్రాంతంలో సైతం ఆ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా మాత్రమే జరుగుతున్నదన్న భావనే వుండేది.

1948 మొదటినుండీ రణదీవె పంథా అమల్లోకి రావడంతో నెహ్రూ ప్రభుత్వంపైనా, అధికారమార్పిడి పైనా సి.పి.ఐ. నాయకత్వపు అంచనా మారింది. అయితే రణదీవె తెలంగాణ పోరాటాన్ని, తాను కలలు కంటున్న దేశవ్యాప్త సార్వత్రిక తిరుగుబాటుకు అనుబంధంగా జరిగే రైతాంగ సాయుధ పోరాటంగానే పరిగణించాడు. ఆ దృష్టితోనే దేశవ్యాప్తంగా తెలంగాణాలను

ప్రభుత్వానికి సహజంగానే ఆందోళన కలగసాగింది. కాంగ్రెస్ సంస్థానాన్ని యూనియన్‌లో విలీనం చేయాలంటూ తాను సాగిస్తున్న ఆందోళనను వుపసంహరించుకుంది. రజాకార్లను ప్రతిఘటించటం పేరిట అది భూస్వాముల రక్షణ కోసం "దళాలు" నిర్మించింది. ఈ కాంగ్రెస్ దళాలు సాధారణంగా భూస్వాముల నాయకత్వంలోని లంపెన్ గ్యాంగులుగా వుండి, ప్రజలపైన అరాచక చర్యలకు పాల్పడేవి. రైతాంగ గెరిల్లా దళాలు వాటికి బుద్ధి చెప్పవలసి వచ్చింది. ఇదంతా యూనియన్‌లో విలీనం తరువాత నెహ్రూ భూస్వామ్య వర్గాలకు పట్టంగడతాడనే విషయాన్ని స్పష్టంగానే వెల్లడి చేసింది. కాని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం మాత్రం యూనియన్‌లో విలీనం అనే డిమాండును కొనసాగిస్తూనే వచ్చింది. అందువల్లనే తెలంగాణకు ఆనుకొని వున్న జిల్లాలలో బలమైన శక్తిగా వున్న కమ్యూనిస్టులు సైతం తెలంగాణా పోరాటాన్ని నైజాం వ్యతిరేక పోరాటంగా మాత్రమే పరిగణించారు తప్ప నెహ్రూ సైన్యాలకు కూడా వ్యతిరేకంగా పోరాడవలసి వుంటుందని వూహించనైనా లేదు.

'దున్నేవానికే భూమి' నినాదం రైతాంగ వెల్లువను సృష్టించడానికి కారణమయింది. భూ దాహంతో వున్న రైతాంగం సంస్కరణవాద అవగాహనతో కూడిన 1946 వ్యవసాయ కార్యక్రమ ప్రాతిపదికపై మొదట జరిగిన భూ పంపకం పట్ల అసంతృప్తి చెందారు. రైతాంగం డిమాండ్లపై 1948లో భూ గరిష్ట పరిమితి వంద ఎకరాల మెట్టకు, పది ఎకరాల మాగాణికి తగ్గించబడింది. (పోరాట విరమణ తరువాత హైదరాబాదు ప్రభుత్వం "భూ సంస్కరణలు" చేపట్టి రెండు వందల యాభై ఎకరాల మెట్ట, యాభై ఎకరాల మాగాణి గరిష్ట పరిమితిగా నిర్ణయించింది.) విప్లవకర భూ సంస్కరణల ద్వారా పది లక్షల ఎకరాలకు పైగా భూమి పంపకమయింది. 1947 చివర్లో మాత్రమే కేంద్ర నాయకత్వం మిగులు భూముల ఆక్రమణకు అనుమతించిందన్న వాస్తవాన్ని గమనంలో వుంచుకోవాలి. అప్పటివరకు భూ ఆక్రమణ పోరాటం భూస్వాములు రైతుల నుండి చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకున్న భూముల ఆక్రమణకు బంజరు, ప్రభుత్వ భూముల ఆక్రమణకు పరిమితమయింది.

విముక్తి చెందిన గ్రామాలలో ప్రజా రాజ్యాధికారం మొలకెత్తసాగింది. గ్రామ ప్రజలచే ఎన్నికైన గ్రామ పంచ్ కమిటీలు గ్రామాధికారాన్ని చేపట్టాయి. భూ పంపకం నుండి గ్రామ పరిపాలననంతా అవి చేపట్టసాగాయి. ప్రజలలో తమ సొంత రాజ్యం, అధికారం అన్న భావన బలంగా నాటుకుంది. అయితే సంఘానికి, పంచ్ కమిటీకి స్పష్టమైన విభజన ఏర్పడలేదు. సాధారణంగా ప్రజలలో పంచ్ కమిటీ అన్నా, సంఘమన్నా ఒక్కటిగానే వుండేది. రాజ్యాధికారానికి భూమికి మధ్యవున్న సంబంధాన్ని రైతాంగం స్పష్టంగానే గుర్తించసాగింది. ఫ్యూడల్ అధికారాన్ని కూలదోసి తమ సొంత ప్రజాధికారాన్ని నెలకొల్పనిదే దున్నేవానికి భూమి లభించదన్న చైతన్యం వృద్ధి చెందింది.

ఒకవంక తెలంగాణా ప్రజా రాజ్యాధికారాన్ని, రైతాంగ పోరాట పంథాను ఆవిష్కరిస్తుండగా మరోవంక ఆంధ్ర కమ్యూనిస్టులు మావో నూతన ప్రజాస్వామికాన్ని, చైనా విప్లవపు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను అధ్యయనం చేయసాగారు. తెలంగాణా ఆవిష్కరిస్తున్న విప్లవ పంథాలో





5. అదే పుస్తకం. పే. 41.
6. అదే పుస్తకం. పే. 40.
7. అదే పుస్తకం. పే. 37.
8. అదే పుస్తకం. పే. 37.
9. అదే పుస్తకం. పే. 74.
10. రివ్యు ఆఫ్ ద సెకండ్ కాంగ్రెస్, పి.పి.హెచ్. డాక్యుమెంట్లు VII, పే. 185.215.
11. పొలిటికల్ థీసిసు, అదే పుస్తకం, పే. 76.
12. అదే పుస్తకం. పే. 44.
13. అదే పుస్తకం. పే. 44-45.
14. అదే పుస్తకం. పే. 55
15. రివ్యు ఆఫ్ ద సెకండ్ కాంగ్రెస్, పే. 201.
16. అదే పుస్తకం. పే. ?
17. రిపోర్ట్ ఆన్ లెఫ్ట్ డీవియేషన్, పి.పి.హెచ్. డాక్యుమెంట్లు VII, పే. 709.
18. అదే పుస్తకం. పే. 792.
19. అదే పుస్తకం. పే. 888.
20. వ్యూహం, ఎత్తుగడలు, అదే పుస్తకం, పే. 302.
21. రిపోర్ట్ ఆన్ లెఫ్ట్ డీవియేషన్, పే. 837.
22. వ్యూహం, ఎత్తుగడలు, అదే పుస్తకం, పే. 284.
23. అదే పుస్తకం. పే. 286-87.
24. అదే పుస్తకం. పే. 286.
25. అదే పుస్తకం. పే. 275.
26 అదే పుస్తకం. పే. 243.
27. రివ్యు ఆఫ్ ద సెకండ్ కాంగ్రెస్, పే. ?
28. వ్యూహం, ఎత్తుగడలు, అదే పుస్తకం, పే. 265.
29. అదే పుస్తకం. పే. 300.
30. అదే పుస్తకం. పే. 293.
31. అదే పుస్తకం. పే. 294.
32. రణదివె, ఎఫ్.ఎల్.పి. అండ్ ఎఫ్.పి.డి. సంపాదకీయంపై, అదే పుస్తకం, పే.
33. ప్రజల ప్రజాస్వామ్యం గురించి, అదే పుస్తకం, పే. 463.
34. వ్యూహం, ఎత్తుగడలు, అదే పుస్తకం, పే. 246.

35. ప్రజల ప్రజాస్వామ్యం గురించి, అదే పుస్తకం, పే. 463.
36. అదే పుస్తకం. పే. 465.
37. రివ్యూ ఆఫ్ ద సెకండ్ కాంగ్రెస్, పే. 189.
38. రిపోర్ట్ ఆన్ లెఫ్ట్ డీవియేషన్, పే. 758.
49. వ్యూహం, ఎత్తుగడలు, అదే పుస్తకం, పే. .248.
40. అదే పుస్తకం. పే. 249.
41. అదే పుస్తకం. పే.
42. అదే పుస్తకం. పే. 231-232.
43. అదే పుస్తకం. పే. 282
44. భారత దేశంలో వ్యవసాయక సమస్య గురించి, అదే పుస్తకం, పే. 504.
45. అదే పుస్తకం. పే. 503.
46. అదే పుస్తకం. పే. 511.
47. వ్యూహం, ఎత్తుగడలు, అదే పుస్తకం, పే. 258.
48. అదే పుస్తకం. పే. 225.
49. అదే పుస్తకం. పే. 392 .
50. లెఫ్ట్ డీవియేషన్ ఇన్ ఆర్గనైజేషనల్ యాక్టివిటీస్, అదే పుస్తకం, పే. 683.
51. ఉల్లేఖన, పార్టీలోని ప్రస్తుత పరిస్థితిపై నోటు, అదే పుస్తకం, పే. 966.
52. అదే పుస్తకం.





అందువల్లనే నెహ్రూ ప్రభుత్వం పోలీసుచర్యకు చాలాముందుగానే తెలంగాణా పోరాటానికి వెనుకతట్టుగా వుపయోగపడుతున్న ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీని నిషేధించి నిర్బంధకాండకు పూనుకుంది.

అధికార మార్పిడి తరువాత నైజాం సంస్థానం యూనియన్‌లో విలీనం కావాలనే డిమాండుతో కాంగ్రెస్ పార్టీ కూడా ఉద్యమం చేపట్టింది. కాంగ్రెస్ యిచ్చిన పిలుపులపై పార్టీ పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించింది, చురుగ్గా పాల్గొంది. అయితే కమ్యూనిస్టులు సంస్థానాన్ని రద్దుచేసి దానిలోని వివిధ ప్రాంతాలను యూనియన్‌లోని ఆయా భాషా ప్రాంతాలలో కలిపి భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచాలని డిమాండు చేసారు.

ఇలా ఒకవంక నైజాం సంస్థాన విలీన వుద్యమం వూపందు కుంటుండగా పార్టీ వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్ని చేపట్టడంతో మరోవంక యిదేకాలంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటం తారస్థాయికి చేరింది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పెద్ద ఎత్తున భూస్వాముల భూములను స్వాధీనం చేసుకోవడం, దున్నేవారికి భూమి ప్రాతిపదికపైన భూ సంస్కరణలను అమలుచేయడం విస్తరించసాగింది. (భూస్వాముల భూముల ఆక్రమణకు రైతాంగం నుండి, దిగువ పార్టీ నాయకత్వం నుండి పెద్ద ఎత్తున వత్తిడి వచ్చిన తరువాతనే పొలిట్ బ్యూరో ఆమోదించింది) ఈ వ్యవసాయక విప్లవ వెల్లువ కార్చిచ్చులా వ్యాపించిపోయి నిజాంపాలన పునాదులను కుదిపివేయ సాగింది.

దిక్కుతోచని నిజాం ముస్లిం లంపెన్ మూతాలను రజాకార్ల పేరిట ప్రజలపైన, గ్రామాలపైన దాడులకు వుసిగొల్పాడు. ప్రత్యేకించి రజాకార్లు హిందూ ప్రజలపై దాడులకు, అత్యాచారాలకు పాల్పడ్డారు. పోలీసు మిలిటరీ బలగాలతో కలిసి రజాకార్లు భీభత్సాన్ని సృష్టించారు. లూటీలు, గృహ దహనాలు, మానభంగాలు, హత్యలు, చిత్రహింసలు వగైరా నిత్యకృత్యాలుగా మారిపోయాయి.

ప్రజలు పార్టీ నాయకత్వాన ఆత్మరక్షణకు, రజాకార్ మూకలకు బుద్ధి చెప్పడానికి పూనుకున్నారు. ఈసారి సంఘం లాఠీలకు, వడిసెలలకు పరిమితం కాలేదు. పెద్ద ఎత్తున దళాల నిర్మాణం ప్రారంభమైంది. ప్రజలు చొరవతో ఎక్కడికక్కడ గ్రామదళాలుగా ఏర్పడ్డారు. ఆయుధాలు సంపాదించారు. భూస్వాముల నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. గెరిల్లాదళాల నిర్మాణం జరిగింది. జిల్లా, తాలూకా గెరిల్లా దళాల నిర్మాణం జరిగింది. తగినంత శిక్షణ, ఆధునిక ఆయుధాలు లేకపోయినప్పటికీ పార్టీ నాయకత్వంలో యీ రైతాంగ గెరిల్లా దళాలు వీరోచితంగా పోరాడాయి. రజాకార్ మూకలను, నైజాం సైన్యాన్ని తరిమికొట్టాయి. భూస్వాములు గ్రామాలను వదిలి పారిపోయారు. ఈ కాలంలో 100 గెరిల్లా దళాలు, 2000 మంది గెరిల్లాలు వుండేవారని అంచనా. నెహ్రూ మిలిటరీ ప్రవేశించే నాటికి గెరిల్లాలు రజాకార్ల, మిలిటరీ కాంపులను తుడిచిపెట్టేయ సాగారు. 3000 గ్రామాలకు పైగా నైజాం పాలననుండి విముక్తి చెందాయి. తెలంగాణా ప్రాంతంలో నైజాం పాలన కుప్పకూలే పరిస్థితి ఏర్పడింది.

తెలంగాణా పోరాటం ఏ దిశగా సాగుతున్నదో గమనించిన కాంగ్రెస్‌కు యూనియన్

అనుమతించలేదు. సకాలంలో తుపాకులతో శతృదాడులను ప్రతిఘటించడానికి పూనుకోక పోవడం వలన శతృవు దాడులను ముమ్మరం చేసాడు. ప్రజలు, పార్టీ తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్నాయి. 1946 చివరికి నైజాం మిలిటరీ దాడులు భూస్వాముల సాయుధ దాడులు తీవ్రంగా మారిన తరువాతనే కేంద్ర కమిటీ తుపాకులు వాడడానికి అనుమతిచ్చింది. 1947 మొదటి నాలుగు, ఐదు నెలల కాలంలో పార్టీ ఉద్యమాన్ని పునర్నిర్మించింది.

పి.సి. జోషి నాయకత్వంలోని కేంద్ర కమిటీ సాయుధ పోరాటానికి (ఆత్మరక్షణ కోసమే అయినా) ఎలా అనుమతిచ్చింది ? ఆనాటి కమ్యూనిస్టు పార్టీ అవగాహన ప్రకారం తెలంగాణ పోరాటం నైజాం సంస్థానపు ప్రత్యేక పరిస్థితి. అందువలన ఆ పోరాటపు ప్రభావం మిగతా దేశంపైన వుండదు. కాంగ్రెస్‌తో దాని అవకాశవాద వర్గసంకర ఐక్యతకు అది ముప్పుకాదు. తెలంగాణ పోరాటం ఆవిష్కరిస్తున్న భారత విప్లవ మార్గాన్ని గుర్తించే శక్తిగాని ఆసక్తిగాని ఆ మితవాద, అవకాశవాద నాయకత్వానికి లోపించింది. 1946లో ఆంధ్ర ప్రాంతంలో పార్టీ జమీందార్లకు వ్యతిరేకంగా, బంజరు భూముల ఆక్రమణ కోసం ప్రారంభించిన మిలిటెంటు పోరాటాలను వుపసంహరింపజేయడం కోసం కేంద్ర నాయకత్వం వెంటనే రంగంలోకి దిగడం యీ విషయాన్నే స్పష్టం చేస్తుంది.

## తెలంగాణాలో ప్రజారాజ్యం

అధికార మార్పిడితో పరిస్థితి వేగంగా మారసాగింది. కానీ పార్టీ నాయకత్వం కొత్తగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని బ్రిటీషు సామ్రాజ్యవాదుల కుట్రల నుండి కాపాడుకోవడం కోసం, పటేల్ నేతృత్వంలోని సంకుచిత మనస్తత్వం కలిగిన మితవాద కాంగ్రెస్ ముఠాకు వ్యతిరేకంగా పోరాడడం కోసం నెహ్రూ నేతృత్వంలోని స్వతంత్ర జాతీయ ప్రభుత్వానికి పూర్తి మద్దతును యివ్వాలా వద్దా అన్న చర్చలో మునిగిపోయింది. ఒకవంక పార్టీ కేంద్ర నాయకత్వం తన మితవాద అవకాశవాద విధానాలతో యుద్ధానంతర ప్రజాపోరాట వెల్లువలో చొరవను కోల్పోయి ప్రేక్షక పాత్రను వహిస్తున్నది. మరోవంక నైజాం సంస్థానంలో యుద్ధానంతర వెల్లువలో నైజాం వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటం వేగంగా పురోగమించసాగింది.

తెలంగాణలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రైతాంగ పోరాటపు ప్రాధాన్యతను పార్టీ కేంద్ర నాయకత్వం కన్నా ఎక్కువగా నెహ్రూ ప్రభుత్వం అర్థం చేసుకుంది. తెలంగాణ దేశవ్యాప్త భూస్వామ్య వ్యతిరేక విముక్తి పోరాటానికి మార్గదర్శి కాగలదని అది భయపడసాగింది. తక్షణమే నైజాం సంస్థానంలో జోక్యం చేసుకోవాలని భూస్వామ్య, బడా బూర్జువా వర్గాలు డిమాండు చేయసాగాయి. అయితే అధికార మార్పిడి సమయంలో సంస్థానాధీశులకు స్వతంత్రం లభించింది. భారతదేశంలో విలీనం కావలసిందిగా నెహ్రూ ప్రభుత్వం నైజాం నవాబుపై వత్తిడి తెచ్చింది. నైజాం స్వతంత్రంగా వుంటూ పాకిస్థాన్‌లో విలీనం కావాలని భావిస్తూ, నిర్ణయం తీసుకోవడానికి ఒక ఏడాది గడువు కోరాడు.

అయితే నెహ్రూ ప్రభుత్వం నైజాంకన్నా కమ్యూనిస్టులనే ప్రధానమైన శత్రువుగా పరిగణించింది.





ఏడవ అధ్యాయం

# తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం: నూతన ప్రజాస్వామిక విప్లవ పంథా

చంద్ర రాజేశ్వరరావు కార్యదర్శిగా ఏర్పడిన జూన్ సి.సి. "ఆంధ్ర థీసిస్"ను ఆమోదించింది. భారత కమ్యూనిస్టు పార్టీ తన చరిత్రలో మొట్టమొదటిసారిగా భారత దేశంలో విప్లవం చైనాలోలాగా భిన్నమైన మార్గాన్ని అనుసరిస్తుందని గుర్తించింది. "ఆంధ్ర థీసిస్" మహత్తర తెలంగాణా రైతాంగ పోరాటపు ఆవిష్కరణ. భూస్వామ్యానికి వ్యతిరేకంగా, నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రారంభమై నెహ్రూ సైన్యాలను ఎదిరించి పోరాడిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటం నుండి అది ఆవిష్కరించబడింది.

## మహత్తర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం

నైజాం సంస్థానం తెలుగు, మరాఠీ, కన్నడ ప్రాంతాలతో కూడిన పెద్ద సంస్థానం. సంస్థానంలోని తెలుగు మాట్లాడే ఎనిమిది జిల్లాలు తెలంగాణ ప్రాంతం. నైజాం సంస్థానంలో భూస్వామ్య పీడన, అణచివేత తీవ్ర స్థాయిలో వుండేవి. జాగీర్‌దార్లు, దేశ్‌ముఖులు, దేశ్‌పాండేల వంటి భూస్వాముల క్రూర పీడన క్రింద రైతాంగం నలిగిపోతుండేది. వేలు, లక్షల ఎకరాల భూమి కలిగిన భూస్వాములు గ్రామీణ జీవితంపైన సర్వాధిపత్యం వహించేవారు. సొంత సాయుధ బలాలను సైతం కలిగిన భూస్వాముల ఇష్టారాజ్యంగా వుండేది. వెట్టిచాకిరి సర్వత్రా అమలులో వుండేది. ఊరిలోని బ్రాహ్మలతో సహా గ్రామ ప్రజలంతా ఏదో ఒక రూపంలో వెట్టి చేయవలసి వుండేది. ఇక దళిత, నిమ్న కులస్థుల సంగతి చెప్పనవసరం లేదు.

నైజాం నవాబు ముస్లిం మతస్థుడు కావడం వలన ప్రభుత్వ, కోర్టు కార్యకలాపాలు ఉర్దూ భాషలోనే సాగేవి. తెలంగాణా ప్రాంతంలో తెలుగు మాట్లాడేవారే అత్యధికులు. అయినప్పటికీ తెలుగులో విద్యాభ్యాసానికి అవకాశాలే లేని పరిస్థితి. తెలుగు గ్రంథాలయాలను, సాంస్కృతిక సంస్థలను స్థాపించాలన్నా నైజాం అనుమతి అవసరమయ్యేది. తెలుగు భాష, సంస్కృతి వికాసానికి నైజాం పాలన తీవ్ర ప్రతిబంధకంగా వుండేది.

దేశ వ్యాప్తంగా పెల్లుబుకుతున్న జాతీయోద్యమ ప్రభావం సంస్థానంపైన కూడా బలంగా పడింది. విద్యావంతులలో ఉదారవాద భావాలు, ప్రజాస్వామిక భావాలు పెల్లుబుకసాగాయి. అయితే కాంగ్రెస్ సంస్థానాలలో ఎలాంటి పోరాటాలు చేపట్టడానికి సిద్ధంగా లేదు. అసలు సంస్థానాలలో తొలుత కాంగ్రెస్ శాఖలను స్థాపించనే లేదు. బడా బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రతినిధిగా కాంగ్రెస్ నాయకత్వం భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా జరిగే ఎలాంటి పోరాటాన్నైనా వ్యతిరేకిస్తూనే వచ్చింది. ఫ్యూడల్ సంస్థానాధీశులందరూ భారతీయులేనన్న

సాకుతో అది సంస్థానాధీశులకు వ్యతిరేకంగా ఎలాంటి ఉద్యమాన్నైనా నిర్మించడానికి నిరాకరించింది. కాంగ్రెస్ ప్రమేయం లేకుండానే 1928లో ఆంధ్ర మహాసభను మాడపాటి హనుమంతరావు తదితరులు ఏర్పాటు చేసారు. ఆంధ్ర భాషా వికాసం, తెలుగుభాషలో విద్యాబోధనకు అవకాశాలు పౌరహక్కులు వంటి డిమాండ్లతో ప్రారంభమైన బూర్జువా ఉదారవాద సంస్థ ఆంధ్ర మహాసభ.

1930ల చివరినుండి తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ పనిచేయడం ప్రారంభించింది. గ్రామాలలో విద్యావ్యాప్తి చేయడంలో, గ్రంథాలయోద్యమాలలో కమ్యూనిస్టులు పాల్గొనేవారు. అయితే గ్రామీణ ప్రాంతాలలోని క్రూరమైన భూస్వామ్య దోపిడీ పీడనలు కమ్యూనిస్టులను భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలోకి తీసుకొచ్చాయి. ఆంధ్ర మహాసభ మితవాద సంస్థగా వుండినందున కమ్యూనిస్టులు స్టేట్ కాంగ్రెస్‌లో పని చేయాలని, రైతు సంఘాలను ఏర్పరచి రైతులను సంఘటితపరచాలని ప్రయత్నించారు. కానీ నిషేధాల వలన అది సాధ్యపడలేదు. ఆంధ్ర మహాసభలోనే చేరి పనిచేయాలని చివరికి నిర్ణయించారు. అప్పటికే ఆంధ్ర మహాసభలో ముఖ్య నాయకులుగా, కార్యకర్తలుగా వున్నవారు కొందరు కమ్యూనిస్టులుగా మారారు. అందువలన కొద్ది కాలంలోనే ఆంధ్ర మహాసభపై కమ్యూనిస్టుల ప్రభావం కనబడసాగింది. రైతాంగం సమస్యలను చేపట్టేట్లుగా కమ్యూనిస్టులు దానిని మార్చారు. ఆంధ్ర మహాసభ 'సంఘం'గా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా వ్యాపించింది.

సంఘం భూస్వామ్య వ్యతిరేక పోరాట వేదికగా, ఐక్య సంఘటనగా పరివర్తన చెందసాగింది. రైతాంగం, సంఘం ముందుకు వెట్టిచాకిరి, అక్రమంగా భూములను గుంజుకోవడం, విపరీతమైన కౌళ్ళు వంటి సమస్యలను తీసుకురాసాగింది. తరతరాలుగా రైతాంగం సాగు చేసుకుంటున్న భూములనుండి పెద్ద ఎత్తున వారిని బేదకల్ చేయడం పెరిగిపోయింది. కమ్యూనిస్టుల నాయకత్వంలోని సంఘాలు యీ సమస్యలను చేపట్టడంతో అవి భూస్వామ్య వ్యతిరేక పోరాట సంస్థలుగా మారిపోసాగాయి. రైతాంగానికి కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా అవతరించసాగింది. ఫలితంగా ఆంధ్ర మహాసభలో కమ్యూనిస్టుల వామపక్షవాదుల ప్రాబల్యం పెరిగింది. 1942 నుండి కమ్యూనిస్టు పార్టీకి బహిరంగంగా పనిచేసే అవకాశాలు లభించాయి. కమ్యూనిస్టు కార్యకర్తలు పట్టుదలతో త్యాగశీలతతో గ్రామగ్రామాన సంఘం కార్యకలాపాలను విస్తరింపచేసారు. ప్రజాయుద్ధ ఎత్తుగడల పేరిట పార్టీ కేంద్ర నాయకత్వం ఎలాంటి పోరాటాలు చేపట్టకూడదన్న వైఖరిని చేపట్టిన కాలంలోనే తెలంగాణాలో కమ్యూనిస్టులు వెట్టిచాకిరి రద్దు, బేదకల్లు రద్దు, కౌలు తగ్గింపు వగైరా భూస్వామ్య వ్యతిరేక సమస్యలను చేపట్టి రైతాంగానికి నాయకులుగా ఎదగసాగారు. ఇలా ప్రజాయుద్ధ ఎత్తుగడలకు భిన్నంగా పోరాటాలను నిర్మించడం సరికాదని కొందరు నాయకులు భావించినా ఆంధ్ర పార్టీ మొత్తంగా యీ కాలంలో పెద్ద ఎత్తున రైతాంగాన్ని పోరాటాల్లోకి సమీకరించింది.

ఆంధ్ర మహాసభలో కమ్యూనిస్టులు తదితర వామపక్షపు ప్రాబల్యం పెరగసాగింది. ప్రత్యేకించి సభ భూస్వామ్య వ్యతిరేక రైతాంగ వేదికగా మారుతుండడం, నైజాం వ్యతిరేక





మిలిటెంట్ పోరాట సంస్థగా మారుతుండడం మితవాదులకు ఎంతమాత్రమూ మింగుడు పడలేదు. 1944 కల్లా ఆంధ్ర మహాసభపై కమ్యూనిస్టుల నాయకత్వం ఏర్పడింది. కమ్యూనిస్టులు నాయకత్వంలోకి రావడానికి ప్రధాన కారణం సభను వారు భూస్వామ్య వ్యతిరేక పోరాట వేదికగా మార్చడమే. విశాల రైతాంగపు నాయకునిగా అవతరించే క్రమంలోనే కమ్యూనిస్టు పార్టీ నిజాం వ్యతిరేక పోరాటపు నాయకునిగా కూడా అవతరించసాగింది. ఉదారవాద సంస్థగా ప్రారంభమైన ఆంధ్ర మహాసభ నైజాం వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విశాల ఐక్యసంఘటనగా పరివర్తన చెందసాగింది. 1944లో మితవాదులు ఆంధ్ర మహాసభనుండి వైదొలగిపోయారు. ఈ విధంగా కమ్యూనిస్టు పార్టీ తెలంగాణాలోని నైజాం వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ఐక్యసంఘటనకు తిరుగులేని నాయకునిగా అవతరించింది.

ఈ ఆంధ్ర మహాసభ అనుభవం, వలసలలోని కమ్యూనిస్టు పార్టీలు రైతాంగానికి నాయకునిగా ఎదగడం ద్వారా రైతాంగం బలంపై ఆధారపడీ జాతీయ విముక్తి పోరాట ఐక్యసంఘటనకు నాయకత్వాన్ని సంపాదించుకోగలుగుతాయని లెనిన్ చేసిన సూత్రీకరణ పూర్తిగా సరైనదని రుజువు చేసింది. ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ యాదృచ్ఛికంగానే అయినా సాధించిన ఈ విజయాన్ని అధ్యయనం చేయడానికి గానీ, అర్థం చేసుకోవడానికి గానీ కేంద్ర నాయకత్వం కృషి చేయలేదు. అది తన వర్గ సంకర ఐక్యసంఘటనా విధానాన్ని కొనసాగిస్తూనే వచ్చింది, భారత విప్లవంలో రైతాంగం పాత్రను విస్మరిస్తూనే వచ్చింది.

కమ్యూనిస్టుల నాయకత్వంలో సంఘం ద్వారా రైతాంగం భూస్వామ్యానికి వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటాలు సహజంగానే భూస్వామ్య వర్గాలకు కంటగింపయ్యాయి. భూస్వామ్యం పునాదులు కదులుతుండడంతో సంఘ కార్యకర్తలపై రైతాంగంపై భూస్వాముల గూండాల దాడులు పెచ్చుపెరిగాయి. భూస్వామ్య ప్రతినిధి అయిన నిజాం ప్రభుత్వం కూడా నిర్బంధకాండను అమలు చేయసాగింది. రైతాంగం నుండి కార్యకర్తల నుండి పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెరగసాగింది. వెట్టిచాకిరి, బేదకల్ వంటి సమస్యలపై ప్రారంభమైన భూస్వామ్య వ్యతిరేక పోరాటం అనివార్యంగా సాయుధం కావలసిన పరిస్థితి తలెత్తింది.

ఆంధ్ర ప్రాంతంలోని కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ గూండాల దాడులను తిప్పికొట్టడం కోసం 1945 ప్రాంతంనుండి వలంటీర్ దళాలను, శిక్షణను ప్రారంభించింది. తెలంగాణాలో రైతాంగంపై భూస్వాముల గూండాల, ప్రభుత్వ బలగాల దమనకాండ పెరగడంతో పార్టీ అక్కడ కూడా వలంటీర్ శిక్షణ చేపట్టింది. 1946-47 మధ్యకాలంలో యీ శిక్షణతోనే కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజలను భూస్వామ్య వ్యతిరేక, నైజాం వ్యతిరేక పోరాటాలలోకి నడిపారు. బ్రహ్మాండమైన భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాట వెల్లువలో ప్రజలు ఎక్కడికక్కడ లాఠీలు, వడిసెలలు అందుకుని ఆత్మరక్షణకు, ప్రతిఘటనకు, దాడులకు దిగారు. ఈ ప్రజా ప్రతిఘటనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చురుకైన పాత్ర నిర్వహించారు. ఇలా తెలంగాణా ప్రజానీకం ఆధునిక ఆయుధాలు లేకుండానే ప్రతిఘటన ప్రారంభించింది. స్థానికంగా తుపాకులు అందుబాటులో వున్నా ఆనాటి పార్టీ మితవాద నాయకత్వం తుపాకులను వాడడాన్ని

7. శాంతి కోసం ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరముందని చెప్పింది. నెహ్రూ విదేశాంగ విధానం నిజమైన శాంతివిధానం కాదనీ, శాంతికి ప్రధాన శత్రువైన అమెరికాతో, దాని జూనియర్ భాగస్వామి బ్రిటన్‌తో కుమ్మక్కైనని స్పష్టం చేసింది.

ఈ రెండు డాక్యుమెంట్లు రాజీ డాక్యుమెంట్లని గుర్తుంచుకోవాలి. రాజకీయ థీసిస్ ప్రధానంగా ఆంధ్రా థీసిస్ కనుగుణంగా వుందిగానీ, ఎత్తుగడల పంథా చైనాపంథాను తిరస్కరించింది. విప్లవంలో రైతాంగపు ప్రాధాన్యతను కుదించివేసింది. పార్టీలో పాతుకుపోయివున్న మితవాద అవకాశవాదం పార్టీ కార్యక్రమంలోని విప్లవమార్గాన్ని నిర్మూలించడం కోసం చేసిన ప్రయత్నంలో యిది నిర్ణయాత్మకమైన ముందడుగు. ఈ డాక్యుమెంట్లను 1951 మే కేంద్రకమిటీ సమావేశం ఆమోదించింది. ఆ సమావేశంలోనే రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసాడు. తెలంగాణా లైన్‌పై దాడిచేస్తూ వచ్చిన మితవాద త్రయంలో ఒకరైన అజయ్ ఘోష్ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించాడు.

## పోరాట విరమణ విద్రోహం: రివిజనిస్టు మార్గాన పయనం

1951 మే-జూన్ సమావేశం తెలంగాణా సాయుధ పోరాటాన్ని విరమించాలనే నిర్ణయానికి వచ్చింది. అయితే సి.సి. నేరుగా వెంటనే ఈ విరమణ తీర్మానం చేయలేదు. పోరాటం విషయమై నిర్ణయం తీసుకోవలసింది తెలంగాణా ప్రజానీకమేనంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పింది. కానీ, 1948 సెప్టెంబర్‌లో నెహ్రూ సైన్యాలు ప్రవేశించినప్పటినుంచి పోరాట విజయాలను కాపాడుకోవడం కోసం పోరాడి వుండవలసిందనీ, నెహ్రూపాలనకు వ్యతిరేకంగా విముక్తికోసం పోరాడడం సరయినదికాదనీ భావించింది. అంటే, ప్రజలు ఆక్రమించుకున్న భూములకోసం, ప్రజాస్వామ్య హక్కులు, గ్రామరాజ్యాల ఏర్పాటువంటి డిమాండ్లను సాధించుకోవడం కోసం పోరాడవలసింది అని అర్థం. తెలంగాణా రైతాంగ పోరాటం ఆవిష్కరించిన భారత విప్లవ పంథాను తిరస్కరించింది. నెహ్రూతో రాజీకి 1948 లోనే ప్రయత్నించి బేరసారాలాడి వుండ వలసిందని భావించింది. అందుకని యిక యిప్పుడు బేరసారాలు సాగించే ప్రయత్నం చేసింది. ఒకవంక బేరసారాలకు ప్రయత్నిస్తూనే మరొకవంక తెలంగాణా భవితవ్యాన్ని తెలంగాణా ప్రజానీకమే నిర్ణయిస్తుందంటూ కపట నాటకం ఆడింది. ఈ నాటకం (దళాలను, తెలంగాణా పోరాట ప్రజానీకాన్ని సంప్రదించడం) మొదలుకాకముందే, జూన్ 15 న తెలంగాణా సమస్యను చర్చలద్వారా పరిష్కరించుకోవడానికి సిద్ధమేనంటూ సి.సి. బహిరంగ ప్రకటన చేసింది.

*"తెలంగాణాలోని పోరాటం నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం సాగుతున్నదని కొన్ని వర్గాలు(సర్కిల్స్) విశ్లేషిస్తున్నాయి. **1946**లోనే, నెహ్రూ ప్రభుత్వం అస్తిత్వంలోకి రావడానకి చాలా ముందుగానే ఫ్యూడల్ భూస్వాముల, నిజాం పీడనకు వ్యతిరేకంగా భూమికోసం రైతాంగ పోరాటం ప్రారంభమైందన్న వాస్తవాన్ని యీ వర్గాలు విస్మరిస్తున్నాయి.*





తన స్వీయాత్మక ఆకాంక్షలతో సార్వత్రిక తిరుగుబాటు కోసం తాపత్రయపడ్డాడే గానీ రెండు ప్రపంచ యుద్ధాల అనుభవం వున్న నెహ్రూ మిలిటరీ దాడినుండి తెలంగాణా పోరాటాన్ని పరిరక్షించుకోవడమెలా అనే విషయాన్ని పట్టించుకోలేదు. ఫలితంగా తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్ర పార్టీ నాయకత్వం జరగనున్న ఘటనల గురించి ఎదురుచూస్తూ చేతులు ముడుచుకుని కూర్చోవలసి వచ్చింది. అందువల్లనే నెహ్రూసేనలు గెరిల్లా దళాలను వరుసగా దెబ్బమీద దెబ్బ తీయగలిగాయి. విపరీతమయిన నష్టాలు జరిగిన తరువాతగాని రిట్రీట్ పథకాలు ముందుకు రాలేదు.

రావి నారాయణ రెడ్డిలాంటి కొందరు నాయకులు పోలీసు చర్య ప్రారంభమయ్యేటప్పటికి పోరాటాన్ని విరమించాలన్న వాదనను ముందుకు తెచ్చారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్న కొందరు చిన్న భూస్వాములు, ధనిక రైతాంగంలోని ఒక సెక్షను పోలీసు చర్య తరువాత పోరాటం నుండి వెళ్ళిపోయారు. దీన్ని చూపించి తెలంగాణా ప్రజలు మొత్తంగా నెహ్రూ సైన్యాలకు స్వాగతం పలికారనడం చరిత్రను వక్రీకరించడం తప్ప వేరేమీ కాదు. పేద, మధ్య తరగతి రైతాంగం పోరాటంలో దృఢంగా నిలబడ్డారు. పార్టీ వెనుక నిలిచారు, భూములను తాము నెలకొల్పిన ప్రజా రాజ్యాధికారాన్ని కాపాడుకోవడం కోసం నెహ్రూ సైన్యంతో పోరాడడానికి సిద్ధమయ్యారు.

భారత సైన్యం తెలంగాణాలో ప్రవేశించిన వెంటనే మారుమూల గ్రామాలవరకు మోహరించింది. రెండు వారాలలోగానే కమ్యూనిస్టులపైన దాడులను ప్రారంభించింది. దళాల, కమ్యూనిస్టుల ఆచూకీకోసమై ప్రజలను చిత్రహింసల పాలుచేసేవారు. ఐదారు గ్రామాలను చుట్టుముట్టి ప్రజలందరిని పోగుచేసి చిత్రహింసల పాలు చేసేవారు. గాలింపుచర్యలు చేపట్టేవారు. పార్టీ సభ్యుల కుటుంబాలపైన, గెరిల్లా దళసభ్యుల కుటుంబాలపైన కేంద్రీకరించి దాడులు చేసేవారు. తెలంగాణా ప్రజల వీరోచిత పోరాటాన్ని అణచాలనే వుద్దేశంతో నైజాం, రజాకార్లు కూడా జరుపని పాశవిక కిరాతక పద్ధతుల్లో పోలీసులు, సైన్యం, కాంగ్రెస్ రజాకార్లు కలిసి దాడులు సాగించారు. తెలంగాణా పోరాట ప్రాంతంలో ప్రతి నాలుగైదు మైళ్ళకు ఒక మిలిటరీ కాంపు ఏర్పాటు చేయబడింది. కాంపుచుట్టూ గల గ్రామాలపై రోజుకు రెండుమూడు సార్లు దాడులు సాగించేవారు. అడవులు, తోపులు, కొండలు గాలించేవారు. ఈ దాడులలో కాంగ్రెస్ రజాకార్లు వారికి సహకరించేవారు. అటవీ ప్రాంతంలోని ప్రజలు దళాలకు సహకరిస్తున్నారన్న కారణంగా నెహ్రూ ప్రభుత్వం బ్రిగ్స్ ప్లాన్‌ను అమలు పరిచింది. అటవీ ప్రాంతంలోని గ్రామీణ ప్రజలను బలవంతంగా కాన్‌సంట్రేషన్ కాంపుల్లోకి తేవడానికి పూనుకుంది. ఈ ప్రయత్నాన్ని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారు. వందలాది గ్రామాలను దగ్ధం చేసి యీ ప్లాన్‌ను అమలుచేసారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాదు జిల్లాలకు చెందిన మూడు లక్షల మంది ప్రజలను చిత్రహింసలపాలు చేసారు. 50000 మందిని అరెస్టు చేసారు. 5 వేలమందికి పైగా సంవత్సరాల తరబడి జైళ్ళలో కుక్కబడ్డారు. 3 వేలమంది కాల్చి చంపబడ్డారు.

ఈ తీవ్ర నిర్బంధ పరిస్థితులను ఎదుర్కోవడానికి గానూ పార్టీ వుద్యమాన్ని విస్తరింపజేసి

శత్రు బలగాలను చెల్లాచెదురుగావించి చివరకు దెబ్బకాచుకునే స్థితిలోకి నెట్టేసి ఓడించాలని సరిగానే నిర్ణయించింది. అయితే శత్రువు చుట్టుముట్టి ఊపిరి సలపకుండా దాడులు సాగిస్తున్న పరిస్థితులలో పెద్ద ఎత్తున పార్టీ దళాలు, ప్రజలు ఎదురుదెబ్బలు తింటున్న దశలో యీ నిర్ణయం తీసుకోవడం వలన వెంటనే విస్తరించడం సాధ్యంకాలేదు. 1950 నాటికి వుద్యమాన్ని కర్నూలు జిల్లా నల్లమల అడవులకు విస్తరింపజేయడం జరిగింది. 1951 ఆదిలాబాద్ జిల్లాకు, ఆదిలాబాద్‌కు ఆనుకొనివున్న మహారాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వుద్యమం విస్తరించింది. నాయకత్వం ముందుచూపుతో వ్యవహరించగలిగి వుంటే నెహ్రూ దాడికి ముందే యీ విస్తరణకు పూనుకుని వుంటే నెహ్రూ దాడిని తక్కువ నష్టాలతో తిప్పికొట్టడం సాధ్యపడి వుండేది.

గ్రామీణ ప్రాంతం నుండి భూస్వాములను, జమీందార్లు, దేశముఖులను, గ్రామాధికార్లను పారద్రోలాలని శత్రు ఏజెంట్ల పట్ల నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించాలని మన సురక్షిత స్థావరాల నుండి శత్రు స్థావరాలను ఎత్తివేసేట్లు చేయాలని లేదా వాటిని ధ్వంసం చేయాలని, యీ ప్రాంతాల్లోకి శత్రువు అడుగుపెట్టడం అసాధ్యం అయ్యేటట్లు చేయాలని పార్టీ పిలుపిచ్చింది.

భూ పోరాటంతో సహా ప్రజాసమస్యలనన్నింటిని చేపట్టి పోరాడాలని పిలుపునిచ్చింది. ఆంధ్ర మహాసభను ప్రజాస్వామిక విప్లవంలో పాల్గొంటున్న విప్లవ శక్తులన్నింటితో జనతా ప్రజాస్వామిక సంఘటనగా పనిచేయించాలని నిర్ణయించింది.

దళ నిర్మాణం, పని విధానం మారింది. చిన్న చిన్న గెరిల్లా దళాలు నిరంతర మిలిటరీ దాడులను, గాలింపులను చాకచక్యంగా తట్టుకుని నిలవడాన్ని నేర్చుకున్నాయి. క్రమంగా నెహ్రూ మిలిటరీపై దాడులు సాగించి నిలవరించే పరిస్థితికి చేరుకున్నాయి. రెండు వారాల్లో కమ్యూనిస్టులను ఏరిపారేస్తామని డంబాలు పలికిన నెహ్రూ సైన్యాన్ని మూడేళ్ళపాటు నిరంతర యుద్ధంలోకి యీడ్చాయి.

పార్టీ తీసుకున్న యీ సరైన నిర్ణయాలవల్ల తొలుత వుద్యమం పార్టీ తీవ్రంగా దెబ్బతిన్నా తిరిగి కోలుకోగలిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మొదట ప్రజల్లో ఏర్పడ్డ భ్రమలు కొద్ది కాలంలోనే తొలగిపోయాయి. యూనియన్ సైన్యాల సహాయంతో భూస్వాములు పల్లెలకు తిరిగి వచ్చారు. తిరిగి రైతాంగం చేతుల్లోని భూములను గుంజుకోసాగారు. సంఘ కార్యకర్తలపైన, పంచ్ కమిటీలపైన పార్టీ సభ్యులపైన కేంద్రీకరించి దాడులకు పూనుకున్నారు. రైతాంగం తాను నెత్తురు ధారపోసి సాధించుకున్న భూములను స్వాధీనం చేసుకోవడం కోసమే, నిర్మించిన ప్రజారాజ్యాన్ని కూలదోయడం కోసమే నెహ్రూ సైన్యం వచ్చిందని గ్రహించింది. నెహ్రూ ప్రభుత్వంతో విముక్తి పోరాటం సాగించడం ద్వారానే భూమి, విముక్తి, ప్రజా రాజ్యాధికారం నిలబడతాయని గ్రహించారు. ప్రత్యేకించి తరతరాలుగా భూస్వామ్య పీడన కింద నలిగిపోయిన బడుగు వర్గాల నిరుపేద రైతాంగం పార్టీతో దృఢంగా నిలిచింది. నెహ్రూ సేనల హత్యాకాండలో వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు, గెరిల్లాలు, నాయకులు చనిపోయారు. తెలంగాణా ప్రజల యీ త్యాగాలు వృధాకాలేదు. 1951నాటికి వుద్యమం విస్తరించడమేగాక నెహ్రూ బలగాలపై దాడులుచేసే స్థితికి ఎదగగలిగింది.





3. ధనిక రైతాంగాన్ని ఐక్యసంఘటనలోకి కలుపుకు రావలసిన శక్తిగా గుర్తించింది.

4. భారత విప్లవం సాయుధ విప్లవంగా మాత్రమే వుంటుందని స్పష్టం చేసింది. ఇతర అన్ని పోరాట రూపాలను, లీగల్ అవకాశాలను ఉపయోగించుకోవడం అవసరమని చెప్పింది.

*"అత్యంత ప్రాథమిక రూపాలతో సహా అన్ని రూపాల పోరాటాలు చేపడుతూనే, ప్రజలను కదిలించడంలో, స్వాతంత్ర్యం కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాటంలో వారిని ముందుకు నడపడంలో అన్ని చట్టబద్ధ అవకాశాలను వుపయోగించుకొంటూనే, ప్రస్తుతం భారతదేశంలో వున్న వలస విధానంవల్ల నిజమైన ప్రజాస్వామిక హక్కుల లేమి కారణంగా, చట్టబద్ధ, పార్లమెంటరీ అవకాశాలు తీవ్రంగా పరిమితమైనందున సామ్రాజ్యవాద-భూస్వామ్య వ్యవస్థను నిలిపి వుంచిన ప్రస్తుత రాజ్యంస్థానే జనతా ప్రజాస్వామిక రాజ్యాన్ని నెలకొల్పడం ప్రజల సాయుధ విప్లవం ద్వారా మాత్రమే సాధ్యమని కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ చెబుతూనే వుంది."*[19]

5. *"పార్లమెంటరీ ఎన్నికలను విశాల ప్రజారాశులను కదిలించగలిగే, వారి ప్రయోజనాలను కాపాడగలిగే ప్రతి రంగంలోని ఎన్నికలనూ మనం తప్పక వుపయోగించుకోవాలి."*[20]

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను తిరస్కరించడమేగాక యిలా ఎన్నికలలో పాల్గొవాలని నిర్ణయించింది. ఇది పార్టీని మొత్తంగా పార్లమెంటరీ పంథాలోకి యీడ్చడానికి బాట వేసింది.

6. గ్రామీణ రైతాంగ యుద్ధాన్ని పట్టణాలలోని కార్మికవర్గ తిరుగుబాట్లను సమ్మిళితం చేయాలి.

*"అన్ని వలస దేశాల్లో వలెనే మన దేశపు ఆయుధ భాండాగారంలో గెరిల్లా యుద్ధతంత్రం* ***(Partisan War)*** *అతి ముఖ్యమైన ఆయుధాల్లో ఒకటి. అయితే ఈ ఒక్క ఆయుధం ద్వారా మాత్రమే విజయం సాధించలేం. కార్మికవర్గపు సమ్మెలు, సార్వత్రిక సమ్మె, కార్మిక వర్గ సాయుధ దళాల నాయకత్వంలో పట్టణాలలో తిరుగుబాటువంటి ఇతర ముఖ్య ఆయుధాలతో దాన్ని జోడించాలి. కాబట్టి జనతా ప్రజాస్వామిక విప్లవం విజయం సాధించాలంటే విప్లవపు రెండు మౌలిక అంశాలను రైతాంగపు గెరిల్లా యుద్ధం, పట్టణాలల్లో కార్మికుల తిరుగుబాట్లు జోడించడం అత్యంత అవశ్యకం."*

*"గెరిల్లా యుద్ధం మాత్రమే అది ఎంత విశాలంగా విస్తరించినప్పటికీ కూడా విజయానికి హామీనివ్వజాలదు. సంక్షోభం పరిపక్వమై విస్తృత స్థాయిలో గెరిల్లా పోరాటాలు చెలరేగి గెరిల్లా బలగాలు పలు ప్రాంతాలలో శత్రువుకు వ్యతిరేకంగా పోరాడుతుండినప్పుడు నగరాలలోని, కార్మికులు, కీలక పరిశ్రమలు ఒక నిర్ణయాత్మక పాత్రను నిర్వహిస్తాయి."*[21]

*"అపరిపక్వమైన తిరుగుబాట్లు, అన్ని రకాల దుస్సాహసిక చర్యలను తప్పక వదిలి పెట్టాలి. అయితే అదే సమయంలో దేశంలో అన్ని భాగాల్లో ఉద్యమం సార్వత్రిక తిరుగుబాటు స్థాయికి చేరుకున్నాకే ఏదైనా ప్రత్యేక ప్రాంతంలో గెరిల్లా పోరాట రూపంలో సాయుధ చర్య చేపట్టాలని సూత్రీకరించడం తప్పు."*[22]

కూడా. అది ప్రధానంగా బ్రిటీషు సామ్రాజ్యవాదపు విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది.

* దేశ స్వాతంత్ర్యానికి సంబంధించి బ్రిటీషు సామ్రాజ్యవాదమే ప్రధానశత్రువు. ప్రపంచ శాంతికి మాత్రం అమెరికన్ సామ్రాజ్యవాదమే ప్రధానశత్రువు.

***"దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం, భూస్వాముల అణచివేత నుండి రైతాంగం విముక్తి కోసం ప్రజాస్వామిక సంఘటనలో ఐక్యం కమ్మని..... మా పార్టీ, దేశ స్వాతంత్ర్యం, సుఖమయ జీవనాభివృద్ధి అభిలాషులైన కోట్లాది కష్టజీవులకు, కార్మిక వర్గం, రైతాంగం, కష్టపడే బుద్ధిజీవులు, మధ్యతరగతి వర్గాలకు, జాతీయ బూర్జువాజీలకు కూడా.....పిలుపునిస్తుంది."[16]***

## *ఎత్తుగడల పంథా*

* 1. చైనాకూ భారతదేశానికి వున్న పోలికలనూ, తేడాలనూ రెంటినీ సరిగానే వివరించింది.

**పోలికలు:**

a) విప్లవ స్వభావం: మన విప్లవం భూస్వామ్య వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేకమైనది.

b) రెండింటిలోనూ వ్యవసాయం, రైతాంగ సమస్యలకు ప్రధాన ప్రాముఖ్యత

c) చైనాలోవలెనే భారత దేశంలో కూడా విశాల భూభాగం (ఎక్స్‌పాన్సెస్) ఉండటం

d) చైనాలో వలెనే భారతదేశంలోనూ విశాల రైతాంగ జనాభా వుంది.

**తేడాలు:**

a) 1925లో విప్లవంలో వచ్చిన చీలిక ద్వారా సంక్రమించిన సైన్యం చైనాలో వుండింది.

b) చైనాలో ఏకీకృతమైన మంచి సమాచార వ్యవస్థ లేకుండింది.

c) చైనాలో కన్నా అధికంగా భారతదేశంలో కార్మికవర్గం వుంది.

d) మంచూరియా చేరేవరకు కూడా చైనా ఎర్ర సైన్యం ఎన్నోసార్లు నిర్మూలించబడే ప్రమాదాన్ని ఎదుర్కొంది.[17]

2. భారత విప్లవ పంథా ***"రష్యా పంథా కాదు, చైనా పంథా కాదు."*** భారత పరిస్థితులకు అన్వయించబడిన మార్క్సిస్ట్-లెనినిస్ట్ పంథా. ఎత్తుగడల పంథా దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను తిరస్కరించింది. తెలంగాణా రైతాంగ పోరాటపు నెత్తుటి త్యాగాల వెలుగులో ప్రకాశించిన భారత జనతా ప్రజాస్వామిక విప్లవ పథానికి గ్రహణం పట్టించింది. భారత విప్లవం చైనా మార్గంలో సాగుతుందనడాన్ని అది నిర్ద్వంద్వంగా తిరస్కరించింది:

***"అటువంటి దృక్పథం మనకు పెద్ద కార్మిక వర్గం వుందనీ, మన స్వేచ్ఛా పోరాటంలో నిర్ణయాత్మక పాత్ర వహించగలిగే పాత్ర నిర్వహించగలదనే వాస్తవాన్ని విస్మరిస్తుంది. ఐక్యంగా కార్యాచరణలోకి వెళ్లే కార్మికవర్గం, రైతాంగాల బృహత్తర మైత్రి, కార్మిక వర్గం నేతృత్వంలో కార్మికుల, రైతుల పోరాటాల కలయిక ఇదే మన మార్గం."[18]***





# నూతన ప్రజాస్వామిక విప్లవ పంథా దిశగా

చైనా విప్లవం విజయవంతంగా పరిపూర్తి అయిన తరువాత అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం వెనుకబడిన ప్రపంచంలోని విప్లవాలకు సంబంధించి చైనా విప్లవం అనుభవానికి వున్న ప్రాధాన్యతను మరింత ఎక్కువగా గుర్తిస్తూ వచ్చింది. 1949 నవంబర్‌లో పెకింగ్ కాన్ఫరెన్స్ (ట్రేడ్ యూనియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఏసియన్ అండ్ ఆస్ట్రేలియన్ కంట్రీస్) యీ విషయంపై ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. ఆ కాంగ్రెస్ ప్రారంభోపన్యాసంలో లీ షావ్-చీ, చైనా విప్లవ మార్గం "వివిధ వలస అర్ధవలస దేశాలలోని ప్రజలు జాతీయ స్వాతంత్ర్యం కోసం ప్రజల ప్రజాస్వామికం కోసం జరిపే పోరాటానికి మార్గంగా చేపట్టాలి." (ఉల్లేఖన, కమ్యూనిజం ఇన్ ఇండియా, పేజీ. 295). రణదివె యీ పెకింగ్ మానిఫెస్టోను అది స్పష్టంగానే ఆంధ్ర థీసిసుకు మద్దతునిస్తున్నదిగా వుండడం వలన సర్క్యులేట్ చేయలేదు. అయితే నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపినది మాత్రం ఎఫ్.ఎల్.పి. అండ్ ఎఫ్.పి.డి. (ఫర్ ఎ లాస్టింగ్ పీస్ ఫర్ ఎ పీపుల్స్ డెమోక్రసీ) సంపాదకీయమే.

కొమిన్‌ఫాం పత్రిక ఫర్ ఎ లాస్టింగ్ పీస్ ఫర్ ఎ పీపుల్స్ డెమోక్రసీ (1950 జనవరి 27) "వలస, పరాధీన దేశాలలోని విముక్తి ఉద్యమాల గొప్ప పురోగమనం" అనే సంపాదకీయం ప్రచురించింది. ఈ సంపాదకీయం వలస, అర్ధవలస దేశాలలోని విప్లవాలు చైనా విప్లవ మార్గాన సాగుతాయని స్పష్టంగా చెప్పింది. ఈ సంపాదకీయం సి.పి.ఐ.లో ఆనాడు భారత విప్లవ మార్గం గురించి జరుగుతుండిన చర్చను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసి ఆంధ్ర నాయకత్వపు స్థానాన్ని బలపరచడానికి దోహద పడింది.

## *ఎఫ్.ఎల్.పి. అండ్ ఎఫ్.పి.డి. సంపాదకీయం ముఖ్యాంశాలు*

***1."చైనా ప్రజలు అవలంభించిన మార్గం .... చాలా వలస దేశాలు, ఆధారిత దేశాలు జాతీయ విముక్తి, జనతా ప్రజాస్వామ్యాల కోసం తమ పోరాటంలో అనుసరించాల్సిన మార్గం."***

***2."అవసరమైన అంతర్గత పరిస్థితులు అనుమతించినపుడు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా విముక్తి సైన్యాల నేర్పాటు చేయటం, జాతీయ విముక్తి పోరాటం విజయవంతంగా ముగియడంలో నిర్ణాయక పాత్ర వహించే షరతు."***

***"చైనా, వియత్నాం, మలయా తదితర దేశాల ఉదాహరణ చూపుతున్నట్లు, చాలా వలస పరాధీన దేశాల్లో సాయుధ పోరాటం జాతీయ విముక్తి పోరాటాల ముఖ్య రూపమవుతున్నది."***

*3."ప్రపంచ యుద్ధం తర్వాత వికసితమై సాయుధ పోరాటంలోకి అభివృద్ధి చెందిన వలసలు, అర్ధ వలసలలోని ప్రజా ఉద్యమం, బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ఎత్తుగడల రీత్యా వెనుకంజ* ***(tactical retreat)*** *వేసేలా ఒత్తిడి చేసింది. భారతదేశానికి బూటకపు ప్రజాస్వామ్యపు వరాన్నిచ్చింది. అయితే బ్రిటీషు సామ్రాజ్యవాదపు ప్రయోజనాలు మాత్రం "పవిత్రమైనవిగా, అనుల్లంఘనీయం"గానే ఉన్నాయి. మౌంట్‌బాటన్లు నిష్క్రమించారు గాని బ్రిటీషు సామ్రాజ్యవాదం*

*మిగిలే ఉంది. భారతదేశాన్ని అది రక్తసిక్తమైన తన కబంధ హస్తాలతో బంధించి వుంది."*

*"ఇటువంటి పరిస్థితులలో, భారత కమ్యూనిస్టుల సహజమైన కర్తవ్యం -చైనా తదితర దేశాల జాతీయ విముక్తి ఉద్యమానుభవం నుండి గ్రహించి, సకల రైతాంగంతో కార్మికవర్గపు మైత్రిని దృఢపరచటం, తక్షణం అవసరమైన వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టడానికి పోరాడటం, తమ దేశ జాతీయ స్వేచ్ఛా, స్వాతంత్ర్యానికి ఉమ్మడి పోరాటం ఆధారంగా దేశాన్ని అణచివేస్తున్న ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా, దానితో మిలాఖతైన బడా బూర్జువాజీ, ఫ్యూడల్ రాజులకు వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను రక్షించకోరుకునే అన్ని వర్గాలను, పార్టీలను, గ్రూపులను, సంస్థలను ఐక్యపరచటం."*[5]

## జూన్ కేంద్ర కమిటీ

రణదివెకు అత్యంత నమ్మకస్తుడైన భవానీ సేన్, అధికారి, లాహిరిలు అతడి పంథాకు దూరం కాసాగారు. అయితే ఎలాంటి లోతైన పునర్వివేచనకు సిద్ధపడక యింకా మొండిగా వున్న రణదివె తన దుస్సాహసిక పంథాను ఎఫ్.ఎల్.పి.డి. సంపాదకీయంతో రాజీ కుదర్చాలని ప్రయత్నించాడు. అతివాద మితవాద పక్షాలు రెంటికీ చెందిన కొందరు నాయకులు ఆ సంపాదకీయం "పలు" వలస, అర్ధవలస దేశాల గురించి ప్రస్తావించిందేగానీ అన్నిటి గురించి కానందున అది భారత దేశానికి ఎంతవరకు వర్తిస్తుంది అని సందేహాలు వ్యక్తం చేసారు. అయితే ఆ సంపాదకులు రణదివె పంథాను తిరస్కరించడంలో నిర్ణయాత్మకమైన పాత్ర నిర్వహించారు.

రెండవ కాంగ్రెస్ తరువాత మొట్టమొదటిసారిగా 1950 మే-జూన్‌లో సి.సి. సమావేశం జరిగింది. కాంగ్రెస్‌లో సి.సి.కి ఎన్నికైన 35 మంది సి.సి. సభ్యులలో ఒకరు చనిపోగా ఆరుగురు జైళ్ళలో వున్నారు. ఇద్దరు అప్పటికే సి.సి. నుండి తొలగించబడ్డారు. మరో యిద్దరు సమావేశానికి హాజరు కాలేదు. ఈ సమావేశం రణదివె దుస్సాహసిక పంథాను, సెక్టేరియన్ పదతులను ఖండించింది. ఆంధ్ర పంథాను ఆమోదించింది. కేంద్ర కమిటీ పునర్వ్యవస్థీకరించబడింది. తొమ్మిది మందితో కూడిన సి.సి.లోకి నలుగురు ఆంధ్ర సెక్రటేరియట్ సభ్యులు ఎన్నికయ్యారు. జూన్ సి.సి.: 1. రాజేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), 2. బసవపున్నయ్య, 3. బ్రిజేశ్ మిశ్రా, 4. పి.సుందరయ్య, 5. ఇ.వెంకటేశ్వరరావు, 6. సోమనాధ్ లాహిరి, 7. మోనీ సింగ్, 8. ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, 9. ఎస్.వి.పరులేకర్. వీరిలో మొదటి ముగ్గురు పి.బి.గా ఏర్పడ్డారు.

*"ప్రస్తుత తెల్ల బీభత్స పరిస్థితులలో సి.సి. ఒక క్రియాశీలమైన నిర్మాణంగా వుండాలంటే అది గణనీయమైనంత చిన్న నిర్మాణంగా వుండాలి ..... 11 నుండి 15 వరకు,"*[6] అని నూతన నాయకత్వం భావించింది.

జూన్ సి.సి.ని ఎన్నుకున్న మే-జూన్ సి.సి. సమావేశం ఆంధ్ర పంథాను ఆమోదించింది, ఆంధ్ర సి.సి. సభ్యులు తయారుచేసిన రెండు డాక్యుమెంట్లను కొన్ని మార్పులు చేర్పులతో





ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, బిరేశ్ మిశ్రా, మోనీ సింగ్, ఎస్.వి.పరులేకర్,లు జూన్ సి.సి. నుండి, అజయ్ ఘోష్, ఎస్.ఏ.డాంగే, ఎస్.వి.ఘాటే, రానెన్ సేన్, ముజఫర్ అహ్మద్, ఎస్.ఎస్.యూసఫ్‌లు రెండవ కాంగ్రెస్ సి.సి. నుండి.

రాజేశ్వరరావు, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, ఎస్.ఎస్.యూసఫ్, అజయ్ ఘోష్, ఎస్.ఏ.డాంగేలతో పొలిట్ బ్యూరో ఏర్పడింది. రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనప్పటికీ డిసెంబర్ సమావేశం నాటికి మితవాద పక్షం తన ఆధిక్యతను సంఘటితపరచుకుని తన వర్గసంకర పంథాను అధికారికంగా అమలు చేయడం కోసం వేచి చూస్తోంది. డిసెంబర్ నాటికే ఆంధ్ర నాయకత్వం మితవాద పక్షపు ఒత్తిడులకు లొంగిపోయి తెలంగాణా సాయుధ పోరాటాన్ని కాలదన్నే మార్గాన్ని చేపట్టింది.

ఆ సి.సి. సమావేశం ప్రతిష్టంభన తొలగించుకోవడం కోసం ఒక ప్రతినిధి వర్గాన్ని రష్యాకు పంపాలని నిర్ణయించింది. 1951 మొదట్లో సి.పి.ఐ. డెలిగేషన్ (రాజేశ్వరరావు, బసవపున్నయ్య, డాంగె, అజయ్‌ఘోష్) మాస్కోకు వెళ్ళింది. సి.పి.యస్.యు. కమిషన్ స్టాలిన్ నాయకత్వాన (మిఖయిల్ సుస్లోవ్, వి.యమ్.మాల్టోవ్, జి.యం.మాలింకోవ్ లు కమిషన్ సభ్యులు) సి.పి.ఐ. డెలిగేషన్ తో చర్చలు జరిపింది. కమిషన్ సి.పి.ఐ. లోని అభిప్రాయ బేధాలను పరిష్కరించే ప్రయత్నం చేసింది. పార్టీలో ఐక్యతను కాపాడమని కోరింది.

1951 ఏప్రిల్ లో "ముసాయిదా కార్యక్రమం", "ఎత్తుగడల పంథా" అనే డాక్యుమెంట్లను పి.బి. రూపొందించింది."ఎత్తుగడల పంథా"ను లీగల్‌గా ప్రచురించడం కోసం కొంతమార్చి "స్టేట్‌మెంట్ ఆఫ్ పాలసీ" పేరిట దానిని ప్రచురించారు (రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకునీ, హైదరాబాద్, ట్రావెంకోర్, కొచ్చిన్, సంస్థానాలలో పార్టీపై వున్న నిషేధాన్ని తొలగింపజేసుకోవడం కోసమూ అలా చేయవలసి వచ్చిందట).

### *ముసాయిదా కార్యక్రమం*

ఇది చాలావరకు 'ఆంధ్రథీసిస్'కు అనుగుణంగానే వుంది.

* రెండు దశలు కలగలసి పోయిన విప్లవమన్న రెండవ కాంగ్రెస్ సూత్రీకరణను తిరస్కరించింది. ప్రస్తుత విప్లవదశను జనతా ప్రజాస్వామిక విప్లవ దశగా సరిగానే గుర్తించింది.

* భారత బూర్జువావర్గం మొత్తంగా ప్రతీఘాతుకమైనదన్న రెండవ కాంగ్రెస్ అంచనాను తిరస్కరించింది. దేశ స్వాతంత్ర్యాన్ని వాంఛించేటటువంటి జాతీయ బూర్జువా వర్గంతో సహా అన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక శక్తుల ఐక్యసంఘటనకు పిలుపిచ్చింది.

* అధికార మార్పిడి ద్వారా ఏర్పడిన ప్రభుత్వం సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసేదే. వచ్చిన స్వాతంత్ర్యం బూటకపు స్వాతంత్ర్యమే. నెహ్రూ ప్రభుత్వం "భూస్వాముల గుత్తపెట్టుబడిదారుల ప్రభుత్వం." నెహ్రూ ప్రభుత్వం బ్రిటీషు ప్రభుత్వానికి ఊడిగం చేయడం మాత్రమే కాదు అమెరికన్ సామ్రాజ్యవాదం భారతదేశంలో చొరబడడాన్ని అనుమతిస్తున్నది

కూడా రంగ ప్రవేశం చేసింది. అది కేంద్ర కమిటీకి ఒక లేఖను రాసింది. ఆ లేఖలో అది జూన్ సి.సి.ని రణదివె సరసన నిలిపి 'టిటోయిస్టు' పద్ధతులను అది వదుల్చుకోవాలని కోరింది. దీనితో సంతృప్తి చెందని పి.హెచ్.క్యూ. ముఠా ఎఫ్.ఎల్.పి. అండ్ ఎఫ్.పి.డి. సంపాదకీయాన్ని "సక్రమంగా" వ్యాఖ్యానించడానికిగాను ఆర్.పి. దత్ సూచనలను ప్రశ్నలు, సమాధానాలు రూపంలో తీసుకొచ్చి ప్రచురించి పంచింది. ఆర్.పి. దత్ ముగ్గురు 'పి'ల డాక్యుమెంటును యించుమించుగా ఆమోదించాడు. జూన్ సి.సి. జీవితం అర్ధంతరంగా ముగిసిపోవడానికి ప్రత్యక్షంగా తోడ్పడ్డాడు. తెలంగాణాలో పార్టీ ప్రజా పునాది, నిర్మాణం తుడిచిపెట్టుకు పోయాయని అతను పేర్కొన్నాడు. ఆంధ్రలోని వాస్తవ పరిస్థితులు తనకు తెలియనందున ఏ రూపంలో పోరాటం అక్కడ కొనసాగాలో తాను సూచించలేనని సన్నాయి నొక్కులు నొక్కుతూనే రెండవ కాంగ్రెస్ తరువాత ఆంధ్రలో సరైన పోరాట రూపాలను చేపట్టి వుండినట్లయితే అక్కడ పార్టీ విచ్ఛిన్నమై వుండేదికాదని వ్యాఖ్యానించాడు. దత్ యిలా నెహ్రూ మిలిటరీకి వ్యతిరేకంగా సాగిన వీరోచిత తెలంగాణా సాయుధ పోరాటాన్ని తప్పు పట్టాడు. క్రాస్ రోడ్స్, పి.హెచ్.క్యూ. ఓపెన్ ఫోరమ్, రావి నారాయణ రెడ్డిల నివేదికలపై ఆధారపడి దత్ తెలంగాణా పోరాటాన్ని, ఆంధ్ర థీసిసును విమర్శించాడు. సి.పి.ఐ. తిరిగి తన పాత వర్గసంకర "నేషనల్ ఫ్రంట్"ను నిర్మించాలని సూచించాడు.

ఆర్.పి. దత్, పార్టీలోని మితవాద ముఠా తెలంగాణా పంథాపైన వంచనతో కూడిన దాడిని సాగించారు. వారు ఒకవంక ఎఫ్.ఎల్.పి. అండ్ ఎఫ్.పి.డి. సంపాదకీయాన్ని, భారత విప్లవానికి చైనా మార్గాన్ని కీర్తిస్తూనే, చైనా మార్గం తప్ప మరేమీకాని తెలంగాణా పంథాను తప్పుడు ఆరోపణలు చేస్తూ దుయ్యబట్టారు. ఈ మితవాద ముఠా తదుపరి ఏ దిశలో సాగిందో గమనిస్తే అది ఆనాడు వాస్తవంగా చైనా మార్గంలోని విప్లవానికి మాటల్లో కట్టుబడుతూ దానికి తూట్లు పొడవడానికి శాయశక్తులా కృషి చేసినట్లు స్పష్టమౌతుంది. అది జూన్ సి.సి. ప్రతిపాదించిన తెలంగాణా పంథాను తప్పుడు వ్యాఖ్యానాలు చేసింది. జూన్ సి.సి. దేశంలో ప్రతిచోటా వెంటనే సాయుధ పోరాటాన్ని ప్రారంభించాలని కోరుతున్నదంటూ తప్పుడు ప్రచారం సాగించింది. పార్టీ ప్రజా సంఘాల ఘోర దుస్థితిని చూపిస్తూ దానికి జూన్ సి.సి.యే బాధ్యురాలన్నట్టుగా గగ్గోలు పెట్టింది.

పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పేరిట, మౌలిక రాజకీయ పంథాపైన సమగ్రమైన చర్చ పేరిట మితవాద పక్షం తెలంగాణా ఆవిష్కరించిన విప్లవ పంథాపైన దాడి సాగించింది. జూన్ సి.సి. చేసిన పొరపాట్లు కూడా మితవాద పక్షం మద్దతును కూడగట్టుకోడానికి కొంతవరకు తోడ్పడ్డాయి.

ఏర్పడిన నాటినుండే ముట్టబడి వున్న సి.సి. ఆరు నెలలలోనే మితవాద దాడికి తన ఓటమిని అంగీకరించింది. డిసెంబర్‌లో జరిగిన సి.సి. మీటింగులో అది రెండవ కాంగ్రెస్‌లో సి.సి.కి ఎన్నికై జూన్ సి.సి.లో లేని ఆరుగురిని సి.సి.లోకి తీసుకుంది. ఆ పదమూడు మంది సి.సి. సభ్యులు: రాజేశ్వరరావు, డి.వెంకటేశ్వరరావు, పి.సుందరయ్య, ఎం. బసవపున్నయ్య,





ఆమోదించింది. ఆ డాక్యుమెంట్లు: పొలిట్ బ్యూరో నిర్మాణ కార్యకలాపాలలోని అతివాద సెక్టేరియన్‌జంపై నివేదిక, కేంద్ర కమిటీ ముందున్న ప్రధాన నిర్మాణ కర్తవ్యాలు, భవిష్యత్‌లో సి.సి., పి.బి.లు సక్రమంగా పనిచేయడానికి మార్గదర్శకాంశాలు, సి.పి.ఐ.లోని అతివాద పెడధోరణిపై నివేదిక.

జూన్ సి.సి. రణదివె అతివాద సెక్టేరియన్ డాక్యుమెంట్లను వెంటనే వుపసంహరించి పార్టీ సభ్యులందరికీ సానుభూతిపరులకు నూతన కేంద్ర కమిటీ లేఖను జారీ చేసింది. ఆ లేఖలో అది నూతన పంథాను, రణదివె పంథాపై విమర్శను వివరించింది.

ఎట్టకేలకు భారత కమ్యూనిస్టు పార్టీ సరయిన విప్లవ పంథాను చేపట్టిందని అనుకుంటే పొరపాటు. సి.పి.ఐ. ఏర్పడిన నాటినుండే దాని నాయకత్వంలో పిడివాదం, రైతాంగం పాత్రను, వ్యవసాయక విప్లవ ప్రాధాన్యతను నిర్లక్ష్యం చేయడం, మితవాద అవకాశవాదం బలంగా పాతుకుపోయి వుండేది. గాంధేయ నాయకత్వం తోక పట్టుకుని సాగిన సుదీర్ఘ కాలమంతటా పార్టీలో ప్రత్యేకించి నాయకత్వంలో లీగలిజం, ఆర్థికవాదం బలంగా పాతుకుపోయాయి. ఎంత విప్లవకర పదజాలాన్ని వుపయోగించినప్పటికీ డాంగేలాంటి పార్టీ అగ్ర నాయకులు ట్రేడ్ యూనియనిజంలో ఎంత లోతుగా కూరుకుపోయారంటే రైతాంగం విప్లవంలో ప్రధాన శక్తి కావడాన్ని, వ్యవసాయక విప్లవం భారత విప్లవానికి ఇరుసు కావడాన్ని వారు వూహించనైనా లేకపోయారు. గెలుపు-ఓటమి-గెలుపు క్రమంలో సాగే దీర్ఘకాలిక గెరిల్లా యుద్ధాన్ని పట్టుదలతో కొనసాగించడానికి కావలసిన సంసిద్ధతను వారినుండి ఆశించడం అడియాసే అవుతుంది.

ఇవి కేవలం కేంద్ర కమిటీలో మెజారిటీ సాధించడంతో పరిష్కారమయ్యేవి కావు. దీర్ఘకాలికమైన రాజకీయ సైద్ధాంతిక పోరాటాన్ని సాగించవలసి వుంది. రాజేశ్వరరావు కార్యదర్శి అయ్యేనాటికి తెలంగాణా ఆవిష్కరిస్తున్న విప్లవపంథా పట్ల దృఢమైన విశ్వాసం వున్నవాళ్ళు, ఆ పోరాటాన్ని అధ్యయనం చేయాలన్న ఆసక్తి వున్నవాళ్ళు కేంద్ర కమిటీలో కొద్దిమంది మాత్రమేనని గుర్తించాలి. మితవాద అతివాద శక్తులు నెహ్రూతో తిరిగి వర్గ సంకర మైత్రి నెరపడం కోసం తహతహలాడుతున్నాయి. తెలంగాణా పోరాట విరమణకు ముందు ఆంధ్రపార్టీకి చెందని మరేయితర కేంద్ర కమిటీ సభ్యుడూ తెలంగాణాకు రాలేదు. అందువలన "జూన్ కేంద్రకమిటీ" ని చైనాపంథా విజయమనడం సరికాదు. ఒక ప్రత్యేక పరిస్థితిలో తాత్కాలికంగా అది పైచేయి సాధించిందనే గుర్తించాలి.

తెలంగాణా జీవన్మరణ పోరాటం సాగిస్తుండగా పార్టీ మౌలిక పంథాపైన చర్చ పేరిట మొత్తంగా పార్టీ గందరగోళంలోకి నెట్టివేయబడింది. నూతన పంథాను మొత్తంగా పార్టీ శ్రేణులు కూలంకశంగా చర్చించవలసిందనేది నిర్వివాదాంశం. అయితే అలాంటి చర్చ మార్క్సిస్టు-లెనినిస్టు పద్ధతులపై ఆధారపడిన రెండు పంథాల పోరాటంగా, కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికపైన నిర్వహించాల్సి వుండింది. నిజానికి జూన్ సి.సి. అలాంటి చర్చను ప్రారంభించింది కూడా. కానీ మితవాద అవకాశవాదులకు కావలసింది విచ్ఛిన్నం. సెప్టెంబర్ నాటికే, జూన్ సి.సి. తన విధాన ప్రకటనను తయారు చేయడానికి ముందే, మితవాద అవకాశవాద ముఠా

"మన పార్టీలోని ప్రస్తుత పరిస్థితి గురించి" అనే డాక్యుమెంటును వెలువరించింది. ముగ్గురు 'పి'ల(అజయ్ ఘోష్, డాంగే, ఘాటే) డాక్యుమెంటుగా ప్రసిద్ధిచెందిన ఆ డాక్యుమెంటు జూన్ సి.సి.పైన తీవ్రమైన దాడి సాగించింది. కొత్త సి.సి. రణదివె పాత అతివాద సెక్టేరియన్ పంథానే, నిర్మాణ పద్ధతులనే అనుసరిస్తున్నదంటూ అది ఆరోపించింది. మితవాద త్రయపు ఆ డాక్యుమెంటు, దేశ వ్యాప్తంగా నెహ్రూ ప్రభుత్వం పట్ల ప్రజలు భ్రమలు కోల్పోయారన్న అతి అంచనావంటి ఆంధ్ర నాయకత్వపు సూత్రీకరణలలోని కొన్ని బలహీనతలను ఎత్తి చూపగలిగింది. అయితే ఆ డాక్యుమెంటు ప్రధాన లక్ష్యం పార్టీని ప్రతిష్టంభనకు గురిచేసి తెలంగాణా పంథాను ఓడించాలని ఆ పంథా సమర్ధకులను నాయకత్వం నుండి తప్పించాలన్న లక్ష్యంతో సాగింది. అందువలన ఆ డాక్యుమెంటు పార్టీ మౌలిక పంథాపైన ఆరోగ్యకరమైన చర్చకు దోహదపడక పార్టీలో పెద్ద ఎత్తున గందరగోళాన్ని అయోమయాన్ని వ్యాపింపజేసింది.

## *జూన్ సి.సి. విధాన ప్రకటన*

నవంబర్‌లో పి.బి. నూతన నాయకత్వపు విధాన ప్రకటనను, "భారత ప్రజల ప్రజాస్వామిక విప్లవం - భారత కమ్యూనిస్టు పార్టీ" అనే డాక్యుమెంటును విడుదల చేసింది. ఆ డాక్యుమెంటు మొట్టమొదటిసారిగా భారత దేశపు నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాను విస్పష్టమైన రీతిలో విశదం చేసింది. చైనా అనుభవంపైన, మావో బోధనలపైన దృఢంగా ఆధారపడి ఆ డాక్యుమెంటు రూపొందించబడింది. బహుశ ఆ డాక్యుమెంటే జూన్ సి.సి. సాధించిన చెప్పుకోదగిన విజయం కావచ్చు. గతానికి భిన్నంగా ఆ డాక్యుమెంటు చక్కగా సూటిగానూ విస్పష్టంగానూ నూతన పంథాను ప్రవేశపెట్టింది.

వర్గ విశ్లేషణకు సంబంధించిన తమ గత సూత్రీకరణలలోని బలహీనతలను సరిదిద్దుకోవడమే గాక ఆ డాక్యుమెంటులో జూన్ సి.సి. భారత విప్లవంలో సాయుధ పోరాటం ప్రధాన పోరాట రూపంగా వుంటుందని నొక్కి చెప్పింది. అంతేకాదు, ఆ సాయుధ పోరాటం కార్మికవర్గ నాయకత్వాన సాగే రైతాంగ యుద్ధంగా అంటే దీర్ఘకాలిక ప్రజా యుద్ధంగా వుంటుందని స్పష్టం చేసింది. ఈ దీర్ఘకాలిక ప్రజా యుద్ధం సాంప్రదాయకమైన సార్వత్రిక తిరుగుబాటుకన్నా విభిన్నమైనదని పేర్కొంది. మొట్టమొదటిసారిగా ఈ డాక్యుమెంటూ పార్టీకి ఒక మిలిటరీ పంథాను రూపొందించే ప్రయత్నం చేసింది.

*"..... విప్లవ శక్తులు శాంతియుతమైన సాధారణ పోరాట రూపాలతో, చట్టబద్ధంగా అస్థిత్వంలో వుండాలని ఆలోచించడం లేదా పట్టణాలను ముందుగా స్వాధీనం చేసుకుని అటుపిమ్మట గ్రామీణ ప్రాంతాన్ని విముక్తి చేసే సార్వత్రిక సాయుధ తిరుగుబాటు మార్గం గురించి ఆలోచించమనేది వట్టి భ్రమే; అయితే మన మార్గం సరిగ్గా దానికి వ్యతిరేకమైనది, అంటే గ్రామీణ ప్రాంతాన్ని మొదట స్వాధీనం చేసుకుని తదుపరి పట్టణాలను విముక్తం చేసుకోవడం కోసం సాగి పోవడం."*[7]

*"..... ఈ రకమైన సాయుధ పోరాటానికి, నిర్దిష్ట పరిస్థితులననుసరించి ప్రతి సందర్భానికి*



102

జూన్ సి.సి. ఏర్పడడానికి ముందే పి.హెచ్.క్యు (పార్టీ హెడ్ క్వార్టర్స్) పేరిట పనిచేస్తుండిన గ్రూపు తెలంగాణా పోరాటంపైన, ఆంధ్ర నాయకత్వంపైన దాడిని ప్రారంభించింది. ఇక యిప్పుడది రెట్టించిన ఉత్సాహంతో జూన్ సి.సి.కి తెలంగాణా పోరాటానికి వ్యతిరేకంగా పనిచేయసాగింది. తెలంగాణా మొట్టమొదటి ద్రోహి రావి నారాయణ రెడ్డి యీ ముఠాతో కలిసాడు. అతను నిజాం సంస్థానంలోకి మిలిటరీ ప్రవేశించడంతోనే పోరాటాన్ని విరమించి వుండాల్సిందని వాదిస్తూ డెన్ నుండి పారిపోయి బొంబాయికి చేరాడు. అక్కడి నుండి రేడియో ద్వారా తెలంగాణా పోరాటాన్ని విరమించాలని ప్రకటించాడు. ఆంధ్ర నాయకత్వం తెలంగాణా పోరాటం గురించి చెప్పేదంతా అబద్ధాలు, అతిశయోక్తులతో కూడినదేనని ప్రచార కాంపెయిన్ నడిచింది. ఈ ప్రచారం ఎంత తీవ్రంగా సాగిందంటే తరువాతి కాలంలో తెలంగాణాకు వచ్చిన మేజర్ జైపాల్ సింగ్ తాము తెలంగాణా పోరాటం గురించి ఆంధ్ర కామ్రేడ్స్ యిచ్చే నివేదికలకన్నా నెహ్రూ ప్రకటనలను, రేడియో వార్తలనే ఎక్కువ నమ్మదగినవిగా భావించేవాళ్ళమని చెప్పాడు. అప్పటికే 'గాంధేయ కమ్యూనిస్టులు'గా దిగజారిపోయిన ట్రేడ్ యూనియన్ అగ్ర నాయకత్వానికి రావి నారాయణ రెడ్డి తురుపు ముక్క అయ్యాడు. పి.హెచ్.క్యు తన ఓపెన్ ఫోరమ్ ద్వారా అతను తెలంగాణా పోరాటంపై కక్కిన విషాన్ని చర్చ పేరిట ప్రచారం చేసింది.

జూలైలో జైలునుండి విడుదలైన వెంటనే డాంగే జూన్ సి.సి.ని ఖండిస్తూ బహిరంగ ప్రకటన జారీ చేసాడు. జూన్ సి.సి. తన ప్రణాళికారహితమైన ప్రవర్తన ద్వారా సి.పి.ఐ. సాయుధ విప్లవానికి సన్నాహాలు చేస్తుందన్న తప్పుడు అభిప్రాయాన్ని బలపరుస్తున్నదంటూ డాంగే ఆ ప్రకటనలో ఆరోపించాడు. బాంబే గ్రూపు ప్రచురించే వార పత్రిక 'క్రాస్ రోడ్స్' దాన్ని ప్రచురించింది. ఈ పత్రిక కూడా జూన్ సి.సి.కి, తెలంగాణా పోరాటానికి వ్యతిరేకంగా దుష్ప్రచారాన్ని సాగించే వేదికగా పనిచేసింది.

పి.సి. జోషి లాంఛన ప్రాయంగా పార్టీ నుండి బహిష్కరించబడిన పార్టీలోని మితవాద శక్తులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించాడు. జోషి వెంటనే రంగంలోకి దిగి జూన్ సి.సి. కూడా రణదివె యొక్క అతివాద సెక్టేరియన్ దుస్సాహసికవాదపు కొనసాగింపేనంటూ దుయ్యబట్టాడు. జూన్ సి.సి. చైనా విప్లవాన్ని కాపీ చేయాలని కోరుకుంటున్నదని, అదొక్కటే దానికి రణదివె పంథాతో వున్న విబేధమని పేర్కొన్నాడు. పార్టీ నుండి బహిష్కరించబడడం అతనికి యీ సందర్భంగా వరంగానే పరిణమించింది. పార్టీ పద్ధతులు, క్రమశిక్షణల గురించిన ఎలాంటి సంకోచమూ లేకుండా తన చిత్తం వచ్చిన రీతిలో దుష్ప్రచారం సాగించడానికి అతనికి స్వేచ్ఛ లభించింది. తాను అప్పటికే విస్తృతంగా సాగిస్తున్న ప్రచురణలకు తోడు జోషి 'ఇండియా టుడే' అనే ఒక పత్రికను కూడా ప్రారంభించి జూన్ సి.సి.కి వ్యతిరేకంగా బహిరంగ దాడికి నాయకత్వం వహించాడు. డిసెంబర్ నాటికి జోషి పార్టీలో తిరిగి ప్రవేశించడానికి రంగం సిద్ధమైంది.

సి.పి.ఐ.లోని మితవాద అవకాశవాదానికి బలమైన దన్నుగా వుంటూ వస్తున్న సి.పి.జి.బి.

ఏర్పడిన కొద్ది రోజులకే బొంబాయికి పారిపోయాడు.

తెలంగాణా వుద్యమపు స్పాంటేనియస్ అభివృద్ధి, కేంద్ర నాయకత్వపు నిర్లక్ష్యాల కారణంగా ఆ పోరాటం మిలిటరీ చర్య తరువాత అనివార్యంగానే తీవ్రమైన నష్టాలను ఎదుర్కుంది. మొదట్లో దళాలకు దళాలే తుడిచిపెట్టుకు పోయాయి. అయినప్పటికి పీడిత రైతాంగం పార్టీ వెనుక దృఢంగా నిలిచారు. దీంతో దళాలు మిలిటరీ గాలింపుల మధ్యనుండి చాకచక్యంగా పనిచేయగలగడమే గాక మిలిటరీపైన దాడులు చేయడానికి కూడా పూనుకున్నాయి. నెహ్రూ సైన్యాన్ని వెంటనే తిప్పి కొట్టడమనేది సాధ్యం కానిమాట నిజమే. కానీ అప్పటికే పార్టీని ప్రజల నుండి వేరు చేయడం, దళాలను పార్టీని పూర్తిగా తుడిచి పెట్టేయడం అసాధ్యమని రుజువైంది. పోరాటాన్ని యితర ప్రాంతాలకు విస్తరింపజేసే కృషి సైతం ఫలితాలనివ్వసాగింది.

జూన్ సి.సి. మొట్టమొదటి సారిగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని పురోగమింప జేయడం కోసమై ఒక మిలటరీ పంథాను రూపొందించడానికి ప్రయత్నించింది. విముక్తి చెందిన గ్రామాలుగా అంతవరకు భావిస్తున్న గ్రామాలు నిజానికి నిజమైన అర్థంలో విముక్తి చెందినవేమీ కావని అది ఇప్పుడు గ్రహించగలిగింది. స్థావర ప్రాంతాలను ఏర్పరిచే కర్తవ్యాన్ని చేపట్టింది. ప్రజా రాజకీయాధికారాన్ని నెలకొల్పడానికి ప్రజాసైన్యానికి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని అది గుర్తించగలిగింది. అయితే ఆ తెలంగాణా పంథాను దృఢంగా నెలకొల్పగలగాలంటే అది ఆ పంథా చుట్టూ మొత్తం పార్టీని సమీకరించాల్సి ఉండింది. జూన్ సి.సి. లేదా ఆంధ్ర నాయకత్వానికి ఆ శక్తి సామర్థ్యాలు ఉన్నాయా లేవా అనే విషయాన్ని పక్కకు పెడితే, జూన్ సి.సి.కి ఆ కృషి చేయడానికి అవకాశం లభించలేదనేది మాత్రం వాస్తవం.

## *ముట్టడిలో జూన్ సి.సి.*

నాయకత్వంలోని మితవాద పక్షం ఎంతగా దిగజారి పోయిందంటే అది సాయుధ విప్లవమంటేనే దడుచుకుని చట్టబద్ధతను కోల్పోయి బహిరంగ కార్యకలాపాలు లేకుండా పోయిన పరిస్థితిలో తన అస్థిత్వాన్ని వూహించుకోలేక పోయింది. అది నెహ్రూ నీడలో నిలవాలని తహతహలాడుతుంది. కాగా అతివాద దుస్సాహసికవాదులు పెటీ బూర్జువా వర్గమైన రైతాంగం ప్రధాన శక్తిగా వుండే చైనా మార్గాన్ని జీర్ణం చేసుకోగల స్థితిలో లేరు. ఇలా యీ రెండు పక్షాలూ కార్మికవర్గ నాయకత్వం పేరిట విప్లవంలో రైతాంగం పాత్రను నిరాకరించే విషయంలో ఒక్కటయ్యారు. ఎఫ్.ఎల్.పి. అండ్ ఎఫ్.పి.డి. సంపాదకీయం వెలువడిన తరువాత మితవాద అతివాద ముఠాలు రెండూ బహిరంగంగా చైనా మార్గం పట్ల తమ విధేయతను ప్రకటిస్తూనే జూన్ సి.సి.ని దాని పంథాను కూలదోయడానికి ప్రయత్నాలు చేసారు.

తెలంగాణా పంథా మెజీరిటీని సాధించడంతోనే మితవాద నాయకత్వం రంగంలోకి దిగింది. ఆంధ్ర నాయకత్వంపైన అది సాగించిన సర్వతోముఖమైన దాడికి సి.పి.జి.బి. నుండి, ఆర్.పి. దత్తు నుండి మద్దతును సమకూర్చుకుంది. దాదాపుగా జూన్ సి.సి. ఏర్పడిన వెనువెంటనే అది పార్టీని స్థంభింపజేసింది.





*[దేశానికి] అనేక ఫేజులు, దశలు (స్టేజ్‌లు)ఆవశ్యకంగా వుంటాయి. మన విషయంలో ..... అది, ప్రజలు తమకందుబాటులో వున్న ఆయుధాలేవైతే వాటితో సాగించే గెరిల్లా ప్రతిఘటన ద్వారా, విశాలమైన గెరిల్లా ప్రాంతాల ఏర్పాటు ద్వారా, పరిస్థితులు అనుకూలించినప్పుడు విముక్తి స్థావరాలను, విముక్తి సైన్యాలను ఏర్పరచు కోవడం ద్వారా, రెగ్యులర్ యుద్ధ తంత్రం ద్వారా సంపూర్ణ విజయం కోసం అంతిమ దాడి దశకు పురోగమించడంగా సాగుతుంది.*

*"తదనుగుణంగానే యీ సాయుధ యుద్ధ తంత్రపు రూపం కూడా మారుతుంది, అంటే చిన్న చిన్న దళాల సాయుధ గెరిల్లా ప్రతిఘటన నుండి భిన్న దశల, రూపాల యుద్ధ తంత్రంగుండా స్థావర యుద్ధ తంత్రానికి చేరుతుంది."*[8]

*"..... ఈ రూపంలోని దీర్ఘకాలిక సాయుధ పోరాటాన్ని సాగించే క్రమంలో, బాగా ఆధిక్యత గలిగిన శత్రు సాయుధ బలగాలు విముక్తి స్థావరాలను ఆక్రమించుకునే పరిస్థితి ఏర్పడి, అవి కొంత కాలంపాటుగెరిల్లా జిల్లాలుగా లేదా ప్రతిఘటనా ప్రాంతాలుగా మార్పు చెందవచ్చు;"*[9]

*"..... విముక్తి స్థావరాలను ఏర్పరచడం అనే సమస్యను నిరంతరం దృష్టిలో వుంచుకొని వాటిని ఏర్పరచడం కోసం దృఢ సంకల్పంతో పోరాటాన్ని కొనసాగించాలి. ఎందువలనంటే విముక్తి స్థావరాలు లేనిదే యిలాంటి దీర్ఘకాలికమైన, కఠోర స్వభావం గలిగిన గెరిల్లా యుద్ధ తంత్రం దీర్ఘకాలంపాటు కొనసాగింపబడజాలదు.*

*"విముక్తి స్థావరాల సమస్య సీరియస్‌గా చర్చకొచ్చినప్పుడు రాజకీయ, ఆర్థిక, సామాజిక తదితరాలైన వస్తుగత పరిస్థితులతోపాటు నైసర్గిక (టోపోగ్రాఫికల్), భౌగోళిక(టెర్రయిన్) పరిస్థితులు కూడా ఒక గొప్ప ప్రాముఖ్యత వుంటుంది."* విముక్తి స్థావరాల ఏర్పాటు గురించి అది యింకా యిలా పేర్కొంది: *"అత్యంత అనుకూలమైన పరిస్థితులను కల్పించే పర్వత ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు మొట్టమొదటి స్థానాన్ని ఆక్రమిస్తాయి; ఆ తరువాత నదులు, సరస్సులు వగైరాలతో చీలి వుండే ప్రాంతాలు కూడా శత్రువు వేగంగా కదలడాన్ని కష్టంచేసి రక్షణను కలుగజేస్తాయి. ఇక మైదానాలు చివరి రకం. అక్కడ విముక్తి స్థావరాలనేర్పరచడం, ప్రత్యేకించి సాయుధ పోరాటపు తొలి పీరియడ్‌లలో చాలా కష్టం ..... అయితే ..... సాయుధ గెరిల్లా ప్రతిఘటన అటవీ ప్రాంతాలలో, పర్వత ప్రాంతాలలో మాత్రమే సాధ్యమని, మైదానాలలో అసాధ్యమని నిర్ధారించడమంటే గొప్ప తప్పు చేయడమే అవుతుంది."*[10]

*"..... ఎక్కడ, ఎప్పుడు, ఎలా [సాయుధ గెరిల్లా పోరాటాన్ని] ప్రారంభించాలనే దానికి సంబంధించి ఎలాంటి రూళ్ళుకర్ర నిబంధనలు రూపొందించజాలం. అయితే ఏ సమస్యపై గెరిల్లా సాయుధ పోరాటం ప్రారంభమైనాగానీ, దానిని భూమి సమస్యతో, ప్రజా అధికారం సమస్యతో అంటే గ్రామ ప్రజా కమిటీలతో జోడించక పోయినట్లయితే, అది చాలా కాలంపాటు మనగలగజాలదు, అది విశాలంగాలోతుగా విస్తరించ జాలదు."*[11]

*"పార్టీ ఒక పెద్ద ప్రాంతంలోనేగాని, లేదా చిన్న ప్రాంతంలోనేగాని తక్షణమే సాయుధ*

*పోరాటాన్ని నిర్వహించగలిగి వుండినప్పటికీ కూడా సాయుధ పోరాటమే ప్రధాన రూపంగా వుంటుంది, అంతేగాని అలా కాకుండా పోదు. అది మన దేశంలోని సగమో లేక పదో వంతో లేక ఇరవైయో వంతో అయినాగాని , సాయుధ పోరాటపు దశ, రూపం లేదా దాని విస్తృతి గెరిల్లా ప్రతిఘటన యొక్క ప్రాథమిక దశే అయినాగానీ సాయుధ పోరాటమే ప్రధాన రూపంగా కొనసాగుతుంది, అంతేగాని అలా కాకుండా పోదు."*[12]

*"ఈ ప్రధాన రూపమే ఏకైక పోరాట రూపంగా భావించడం సరికాదు. ఎందువలనంటే ఒకే సమయంలో ఆర్థిక, రాజకీయ సమ్మె ప్రదర్శనలు, వ్యవసాయ కార్మికుల కౌలుదార్ల పోరాటాలు, శాంతి కోసం సంతకాల సేకరణ, ఎన్నికల పోరాటాలు, వగైరా వగైరా యితర సకల పోరాట రూపాలన్నింటిని చేపట్టి సమన్వయించనిదే, సాయుధ పోరాటం ఒక్కటే దీర్ఘకాలంపాటు నిర్వహించబడజాలదు, అంతిమంగా విజయం సాధించబడజాలదు."*[13]

పార్టీ నిర్మాణాన్ని పునరుజ్జీవితం చేసి మార్క్సిస్టు-లెనినిస్టు నిర్మాణ సూత్రాల ప్రాతిపదికపై దానిని పునర్నిర్మించడం అనే బృహత్తర కర్తవ్యం జూన్ సి.సి. ముందు నిలిచింది. పైగా తన నూతన పంథాకు మొత్తంగా పార్టీ శ్రేణుల నుండి మద్దతును సమీకరించుకోవలసిన కర్తవ్యం కూడా అదే సమయంలో అది నెరవేర్చవలసి వుండింది. అయితే దానికాశక్తి లేదని చరిత్ర రుజువు చేసింది. ఆనాడు పార్టీ నిర్మాణపు దుస్థితిని ఆ డాక్యుమెంటు యిలా వివరించింది:

*"పార్టీ ప్రస్తుత పరిస్థితికి వస్తే, అది చాలా విషమంగా వుందని చెప్పుకోవాలి. అది రాజకీయంగా నిర్మాణపరంగా, ఆర్థిక పరంగా సార్వత్రిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. మితవాద అవకాశవాదం, అతివాద సెక్టేరియనిజాల రాజకీయాలు, నిర్మాణ పద్ధతులు దీర్ఘకాలంపాటు కొనసాగిన దుష్ఫలితాలూ, సకల బోల్షివిక్కేతర పద్ధతులూ, పని శైలీ నేడు అగ్ని పర్వతం లాగా బద్దలై పార్టీలో సార్వత్రికమైన అంతర్గత సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి.*

*"నూతన పంథాపై చర్చ జరుగుతుండగా పార్టీలో రాజకీయంగా గొప్ప గందరగోళం ఏర్పడింది. ఈ గందరగోళం దాదాపుగా పార్టీని క్రియాశూన్యమయ్యే విధంగా ప్రతిష్టంభింపజేసింది ..... పార్టీ సభ్యులు ..... ఏ స్థాయిలోని ఏ నాయకత్వంపైనా- కేంద్ర కమిటీ నుండి అత్యంత దిగువ స్థాయి యూనిట్ వరకు - విశ్వాసం వుంచజాలని, దృఢ సంకల్పంతో పట్టుదలతో పనిచేయజాలని దశకు చేరారు.*

*"నిర్మాణపరంగా ..... పార్టీ పద్ధతులన్నింటినీ గాలికి వదిలే అరాచక ధోరణి పార్టీలోపల తలెత్తుతున్నది. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం పేరిట, పెత్తందారీతనంపై పోరాటం పేరిట, పార్టీ వ్యతిరేక, అవకాశవాద, విచ్ఛిన్నకర ధోరణులు తలెత్తుతున్నాయి.....*

*"..... పార్టీ సభ్యులలో అధికులు సక్రమంగా పనిచేసే సెల్లులు లేదా యితర పార్టీ యూనిట్లలో పునఃసంఘటితం చేయబడిలేరని చెప్పడం అతిశయోక్తి కాదు. సాధారణంగా చెప్పాలంటే, దేశంలోని చాలా ప్రాంతాలలో పార్టీపైన దాడిని సాగిస్తున్న శత్రు క్రూర దాడిని తట్టుకోగలిగిన సరైన రహస్య టెక్ యంత్రాంగమనేదేదీ అస్థిత్వంలో లేదు."*[14]





*"..... సరియైన పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం, అంటే శ్రేణులు, దిగువ పార్టీ యూనిట్లు సరియైన పార్టీ సూత్రాలపై ఆధారపడి సమర్ధవంతంగా పార్టీ అంతర్గత జీవితాన్ని మలచగలగడంలో భాగస్వాములు కావడం అనేది యింతవరకు ఏర్పడనేలేదు. మార్క్సిజం-లెనినిజం మౌలిక సూత్రాలపైనా వాటిని పార్టీ ఎదుర్కొనే ఆచరణాత్మక సమస్యలకు అన్వయించడంపైనా తగిన ఎడ్యుకేషన్ లోపించడం వలన మొత్తంగా పార్టీ యొక్క సైద్ధాంతిక స్థాయి తక్కువగా వుంది. ఇది,శ్రేణులు పార్టీ అంతర్గత జీవితాన్ని రూపుదిద్దడంలో సమర్ధవంతంగా భాగస్వాములయ్యే మార్గాన్నీ, పార్టీ నిర్ణయాలను, విధానాలను మలచడంలో వారు తగు భాగస్వాములు కావడాన్నీ గొప్పగా ఆటంకపరుస్తున్నది."*[15]

జూన్ సి.సి. నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాకు అంకితమైన నాయకత్వాన్ని నిర్మించాలని ప్రయత్నించింది. సి.సి. తనకు తానుగా పునర్ వ్యవస్థీకరించుకోవడానికి అవకాశం కల్పిస్తూ రణదివె ప్రవేశపెట్టిన నిబంధనను ఉపయోగించి జూన్ సి.సి. ఏర్పడింది. రెండవ కాంగ్రెస్‌లో ఎన్నికైన సి.సి. సభ్యుల్లో ఎక్కువమందిని జూన్ సి.సి.లోకి తీసుకోలేదు. అంతేగాక అది సి.సి.లో సభ్యులుగా కావడానికి, తాను చేపట్టిన నూతన పంథాకు కట్టుబడడమనేదాన్ని అర్హతగా నిర్ణయించింది. అంతగా ప్రముఖులు కాని యిద్దరిని అది వారికి రైతాంగ వుద్యమంతో, గెరిల్లా పోరాటంతో వున్న అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని సి.సి.లోకి తీసుకుంది. రహస్య పార్టీని నిర్మించాలన్న తాపత్రయంతో చిన్న కమిటీలను ఏర్పాటు చేయడానికి, విచ్ఛిన్నమైన పనిచేయకుండా పోయిన కమిటీలను పునర్ నిర్మాణం చేయడానికి పూనుకుంది. ఈ ప్రయత్నాలన్నింటిలోనూ మితవాద పక్షానికి పాత సెక్టేరియన్ పద్ధతుల కొనసాగింపే కనబడింది. వీటిని అతి పెద్ద సమస్యలుగా చిత్రీకరిస్తూ, తెలంగాణా పంథాను రణదివె పంథాతో సమంచేసి అది గగ్గోలు పెట్టింది. సి.పి.జి.బి. కూడా అందరికీ ప్రాతినిధ్యం వహించే సి.సి.ని నిర్మించాలంటూ జూన్ సి.సి.పైన వత్తిడి తెచ్చింది. విప్లవకర పంథాకు కట్టుబడిన నాయకత్వాన్ని నిర్మించడం కోసం జూన్ సి.సి. చేపట్టిన అడ్డదారి పద్ధతులు వాస్తవానికి దాని ప్రత్యర్థులకే తోడ్పడ్డాయి. పార్టీ పద్ధతులను, క్రమశిక్షణను ఎన్నడూ పట్టించుకోని నిజమైన విచ్ఛిన్నకులు అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పేరిట జూన్ సి.సి.పైన దాడికి దిగారు.

**ప్రమాదకరమైన పరిస్థితులలో తెలంగాణా పోరాటం:** జూన్ సి.సి. ఏర్పడే నాటికి తెలంగాణా పోరాటం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అయితే దళాలు నెహ్రూ సైన్యంపై వీరోచితంగా పోరాడాయి. ఫాసిస్టు హత్యాకాండకు, అత్యాచారాలకు వెరవక ప్రజలు దళాలను కాపాడుకున్నారు. నెహ్రూ సైన్యాన్ని తట్టుకుని దాన్ని తిప్పికొట్టడాన్ని దళాలు నేర్చుకోసాగాయి. అయితే చిన్న చిన్న భూస్వాములు, ధనిక రైతాంగంలోని ఒక సెక్షను పోరాటాన్ని వదిలి పోయింది. రావి నారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి నెహ్రూ ప్రవేశం తరువాత పోరాటాన్ని కొనసాగించడం తప్పని వాదించారు. సి.పి.ఐ. చాలా కాలంగా అనుసరిస్తుండిన మితవాద అవకాశవాద సంస్కరణవాద పంథా కారణంగా ధనిక రైతాంగం నుండి వచ్చిన నాయకత్వ సెక్షను పార్టీలో, ప్రజా సంఘాల్లో ఒక ముఖ్యమైన భూమికను నిర్వహిస్తుండేవి. నెహ్రూ ఫాసిస్టు అణచివేత ప్రారంభమైన పిదప యీ సెక్షను పార్టీకి దూరం కాసాగింది. రావి నారాయణ రెడ్డి కూడా జూన్ సి.సి.

ప్రతి సెక్షనునూ కలుపుకొన్న విశాల ఐక్యతను సాధించడానికి భూమిక నేర్పరుస్తుంది."[17]

* కాంగ్రెస్ పార్టీ "సోషలిజం స్థాపన" తన ధ్యేయంగా పేర్కోవడం విప్లవాత్మకమైన చర్యగా అది పేర్కొంది.

"అసలు సోషలిజాన్ని లక్ష్యంగా ప్రకటించడమంటేనే అదొక విప్లవాత్మకమైన శక్తిగా పనిచేస్తుంది. అది కాంగ్రెస్ వారిలోనూ కాంగ్రెస్ వెనుకనున్న ప్రజలలోనూ మొత్తంగా ప్రజానీకంలోనూ వామపక్ష దిశగా మొగ్గును బలపరచి, మౌలిక సంస్కరణల కోసం డిమాండ్‌కు ప్రేరకమవుతుంది."[18]

* సి.పి.యస్.యు. 20 వ కాంగ్రెస్ తీర్మానాలను ఆమోదించింది. భారత దేశంలో శాంతియుత పరివర్తన సాధ్యమేనని అది గుర్తించింది.

"అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో సి.పి.ఎస్.యు. 20వ కాంగ్రెస్ తీర్మానాలు ఒక మైలురాయి. సాధించిన బ్రహ్మాండమైన విజయాల ప్రాతిపదికపైన అది మరింత గొప్ప విజయాలకు మార్గాన్ని చూపింది. పిడివాద, సిద్ధాంతవాదాలను అన్నింటిని విసర్జించి ప్రస్తుత సమస్యలను అది సాహసోపేతమైన రీతిలొ వ్యవహరించింది, మార్క్సిజం, లెనినిజాన్ని అది సృజనాత్మకంగా అభివృద్ధి చేస్తున్నది."[19]

"సోషలిజానికి శాంతియుత పరివర్తన సిద్ధాంతం మన చేతుల్లోని ఒక పెద్ద ఆయుధం. అది మనం సోషలిస్టు వుద్యమంలోని చీలికను పూడ్చగలిగేట్టు చేస్తుంది."[20]

"..... ఇది ఫ్రాన్స్, ఇంగ్లాండ్‌లకు వున్న అవకాశం(పాజిబిలిటీ) మాత్రమే కాదు, ఇది భారత దేశం లేదా ఇండోనేషియా వంటి దేశంలో సైతం వుంది. ఈ దేశాలలో, కొన్ని పరిసితులలో, ప్రజల ప్రజాస్వామ్యపు మొదటి దశకు పరివర్తన కూడా. శాంతియుతమైన పద్ధతిలో – అంతర్యుద్ధం లేకుండానే సంభవించవచ్చు."[21]

"ప్రజాస్వామ్య విస్తరణ కోసం నిరంతరాయమైన పోరాటాన్ని కొనసాగించవలసి వుంది. మన యీ పోరాట విజయంపైనే శాంతియుత పరివర్తనకు అవకాశం ఆధారపడి వుంది."[22]

ఈ కాంగ్రెస్‌లో ఆ తరువాతా రాజేశ్వరరావు, పి.సి.జోషి, భవానీసేన్ తదితరులు (చీలిక తరువాతి సి.పి.ఐ.) మైనారిటీలో వున్నారు. సుందరయ్య, రణదివె తదితరులు (చీలిక తరువాతి సి.పి.యమ్. నాయకులు) అజయ్‌ఘోష్ (మధ్యేవాది) సహాయంతో ఈ కాంగ్రెస్‌లో మెజారిటీలో వున్నారు. రాజేశ్వరరావు తదితరులు ప్రవేశపెట్టిన ప్రత్యామ్నాయ రాజకీయ తీర్మానం ఓడిపోయింది. ఆ ప్రత్యామ్నాయ తీర్మానం "కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాతంత్ర సంఘటనను నిర్మించాలన్న ఎత్తుగడలను విడనాడాలి. ఆ ఎత్తుగడలకు కాలదోషం పట్టింది. ఎందువల్లనంటే అలాంటి ఎత్తుగడల ననుసరించడం ప్రజల్లోగల విభజన శాశ్వతం కావడానికి దారితీస్తుంది. అప్పుడు ప్రజలను ఐక్యపరిచే పార్టీ పాత్రను అది అరికడుతుంది."[23] కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వంలో పాల్గొనాలనేది వారి అభిప్రాయం. ఒక్కముక్కలో చెప్పాలంటేయీ మితవాద అతివాద పక్షాల మధ్య బేధం కాంగ్రెస్‌తో ఐక్యసంఘటన కట్టాలా వద్దా అనేదే.





"దాని ప్రవేశం తర్వాత కూడా ఆ పోరాటం కొనసాగుతున్నది. ఏ నిజాం పాలనను కూలదోయడం పేరిట నెహ్రూ ప్రభుత్వం సంస్థానంలోకి ప్రవేశించిందో ఆ నిజాంతోనే జతకలిసి యిప్పుడు పునః స్థాపించిన భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగాన్ని పరిరక్షించడం కోసం మాత్రమే పోరాటం సాగుతున్నది."[23]

రైతాంగం, వ్యవసాయకూలీలు సాగుచేసుకుంటున్న భూములు వారికే చెందాలి, మిలిటరీ, పారామిలిటరీ బలగాలను ఉపసంహరించాలి, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి వంటి డిమాండ్లతో బేరసారాలకు సిద్ధమయింది. నెహ్రూతో బేరసారాలు సాగించడానికి ఏ.కె. గోపాలన్ నాయకత్వాన జ్యోతిబసు, ముజఫర్ అహ్మద్‌లతో ఒక కమిటీని కూడా వేసింది.

1948 మిలిటరీ చర్యకు ఏ విధంగానూ సన్నద్ధంగా లేని పార్టీ, దళాలూ, రైతాంగ ఉద్యమమూ చాలా సీరియస్‌గా దెబ్బతిన్నాయి. 2000 వరకూ వుండిన గెరిల్లా బలగాలు, దాదాపు 500 వరకూ పడిపోయాయి. కానీ, అవి వారంరోజుల్లో కమ్యూనిస్టులను ఏరిపారేస్తానని రంగంలోకి దిగిన నెహ్రూమిలిటరీని మూడేళ్ళపాటు ఎదిరించి నిలిచాయి. దాదాపు 50 వేల మిలిటరీ, పారామిలిటరీ బలగాలు ఎప్పటికి ముగుస్తుందో తెలియని అంతర్యుద్ధంలో కూరుకుపోయాయి. మిలిటరీ చర్యలద్వారా ఈ సమస్య పరిష్కారం కాదని నెహ్రూ 1950 చివర్లో అనధికారికంగా సి.పి.ఐ. తో రాయబారాలు సాగించడం మొదలుపెట్టాడు కూడా.

మే-జూన్ కేంద్రకమిటీ సమావేశం సందర్భంగానే ఆంధ్రకు చెందిన సి.సి. సభ్యులు విడిగా కూర్చుని తెలంగాణా పోరాటం విషయమై చర్చించారు. ఆ సమావేశం కోసం చంద్ర రాజేశ్వరరావు తయారుచేసిన ముసాయిదా తీర్మానం తెలంగాణా పోరాటం ప్రజల మద్దతు కోల్పోయిందనీ, గెరిల్లా పోరాటం అంతరించిపోయి వ్యక్తిగత హింసాచర్యలే జరుగుతున్నాయనీ, తెలంగాణా పోరాటాన్ని కొనసాగించడం ఎంతమాత్రమూ సాధ్యంకాదనీ చేసే వాదనలను నిర్ద్వంద్వంగా ఖండించింది. పోరాటాన్ని కొనసాగించడానికి కావలసిన పరిస్థితులున్నాయనీ, పోరాటాన్ని కొనసాగించాలనీ అందుకోసం ప్రజా చైతన్యాన్నీ, ప్రజాసంఘాల నిర్మాణాన్ని అభివృద్ధి చేయాలనీ చెబుతూ రాజేశ్వరరావు యిలా రాసాడు:

"సాయుధ గెరిల్లాదళాలను కార్యకర్తలను వర్ణనాతీతమైన చిత్రహింసలకు గురిచేస్తున్నప్పటికీ, ప్రజలు వారికి భోజన, రవాణా సౌకర్యాలను కలుగజేయడం, శత్రువు యొక్క రాకపోకలను గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడం చేస్తూనే వున్నారు. కొద్ది సంఖ్యలో వారు దళాలుగా కూడా ఏర్పడుతున్నారు. తాము పంచుకున్న భూములను, సాధించుకున్న విజయాలను అనేక పద్ధతుల ద్వారా కాపాడుకుంటూనే వున్నారు. తమ దైనందిన సమస్యలపై వారు పాక్షిక పోరాటాలను సాగించడమే కాక శత్రువర్గం యొక సాయుధ బలగాలపై జరిగే దాడుల్లోకూడా పాల్గొంటున్నారు. అయితే యిది సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటాన్ని పటిష్టంగా సాగించడానికి అవసరమైన విస్తృతమైన స్థాయిలో లేదు. ఇందుకు ప్రధాన కారణం, ఈ బలహీనతలను మనం తొలగించుకుంటే ప్రజలను వారి కోర్కెలపైన విస్తృత పోరాటాల్లోకి తీసుకురావడం సాధ్యమవుతుంది."[24]

*"తెలంగాణాలో సామాన్య ప్రజానీకం సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటాన్ని కొనసాగించడానికి సంసిద్ధతను చూపుతున్న దృష్ట్యా, శత్రుశిబిరం ప్రజలనుండి వేరుపడిపోయి ఆంతరంగిక వైరుధ్యాలలోనూ గందరగోళంలోనూ చిక్కుకున్న దృష్ట్యా, భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో తీవ్రతరమవుతున్న ఆర్థిక సంక్షోభం ఫలితంగా విశాల ప్రజానీకం తమ దైనందిన కోర్కెల కోసం విస్తృత ప్రజాపోరాటాలకు తమంతట తామే ముందుకు రావడం దృష్ట్యా, అఖిల భారత స్థాయిలో కాంగ్రెస్ విచ్ఛిన్నమవుతున్న దృష్ట్యా, మన బలహీనతలను తొలగించుకుని తెలంగాణాలో సాయుధ గెరిల్లాపోరాటాన్ని కొనసాగించగలం."*[25]

పాలక వర్గాల బలహీనతలను అతిగా అంచనా వేసినప్పటికీ కూడా పోరాటం తిరిగి పుంజుకునే క్రమంలో వుందనీ అది మనగలుగుతుందనీ యిది స్పష్టం చేస్తుంది. అయితే అప్పటికే మితవాద వత్తిళ్ళకు లొంగిపోయి మరో జోషీగా తయారు కావడానికి పయనమైన రాజేశ్వరరావు యీ కింది నిర్ధారణకు వచ్చాడు:

*"అయితే మన వుద్యమాన్ని పార్టీ నూతన కార్యక్రమం, ఎత్తుగడల పంథాలకు అనుగుణంగా పూర్తిగా కొత్త పట్టాలపై నడుపుకోవలసి వుంటుంది."*[26]

*"మన వుద్యమ లక్ష్యం నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజారాజ్యాన్ని నెలకొల్పుకోవడంగా పెట్టుకొనకుండా భూములను, ప్రజా వుద్యమాన్ని సంరక్షించుకోవడంగానూ, మిలిటరీ హోంగార్డుల, భూస్వాముల నిర్బంధ విధానాన్ని ప్రతిఘటించే లక్ష్యాన్ని వుంచుకోవాలి. ఈ కనీస కోర్కెల సాధనకోసం సాయుధ పోరాటాన్ని కొనసాగించాలి. అలాగే వయోజన ఓటింగ్ ప్రాతిపదికపైన ఎన్నికైన రాజ్యాంగ సభ ద్వారా సంస్థాన భవిష్యత్‌ను నిర్ణయించాలని డిమాండు చేయాలి."*[27]

శాంతియుత పరిష్కారం కోసం చర్చలు సాగిస్తూనే పోరాట విజయాల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగించాలన్న సి.సి. తీర్మానాన్ని బేఖాతరు చేసి పి.బి. ఆ తీర్మానాన్ని పత్రికలకు విడుదల చేసింది. అది గెరిల్లాల "వ్యక్తిగత హింస"ను ఖండించింది కూడా. సి.పి.ఐ. పోరాట విరమణకు సిద్ధంగా వుందని పసిగట్టిన నెహ్రూ బిగుసుకుపోయి కూర్చున్నాడు ఎలాంటి చర్చలకూ నిరాకరించి బేషరతుగా పోరాట విరమణ చేయమని డిమాండు చేసాడు. జైళ్ళలోని కామ్రేడ్స్‌ను సంప్రదించడానికి కూడా సంప్రదింపుల కమిటీని అనుమతించలేదు. ఎలాంటి హామీలూ లేకుండానే అత్యంత అవమానకరమైన విధంగా సి సి, విశాలాంధ్ర కమిటీలు 1951 అక్టోబర్ 21 న పోరాటాన్ని విరమిస్తున్నట్లుగా ఏకపక్షంగా ప్రకటించాయి. అయితే సి.పి.ఐ. ప్రాబల్యాన్ని నిర్మూలించడం కోసం 1945 నుండీ ఒక పథకం ప్రకారం పనిచేస్తున్న నెహ్రూ ప్రభుత్వం మిలిటరీని ఉపసంహరించలేదు. పైగా మిలిటరీ దాడులను ముమ్మరం చేసింది. విరమణ ప్రకటన తరువాత ఆరునెలలపాటు గెరిల్లాదళాలు ఆత్మరక్షణకోసం నెహ్రూసేనలతో పోరాడుతూనే వున్నాయి.

సి.పి.ఐ. నాయకత్వం యిలా భారత ప్రజాస్వామిక విప్లవానికి, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి వెన్నుపోటు పొడవడమేగాక పోరాట విరమణ తర్వాత దళాల, కేడర్ల, ప్రజల రక్షణను విస్మరించి ముఠా తగాదాల్లో మునిగిపోయింది. మొత్తంగా నాయకత్వం





## పాల్ఘాట్ కాంగ్రెస్

సి.పి.ఐ. నాలుగవ కాంగ్రెస్ 1956 ఏప్రిల్‌లో పాల్ఘాట్‌లో జరిగింది. ఈ కాంగ్రెస్ జరగడానికి ముందే సి.పి.యస్.యు 20 వ కాంగ్రెస్ జరిగింది. కృశ్చేవ్ "శాంతియుత పరివర్తన", "శాంతియుత సహజీవనం", "శాంతియుత ఆర్థికపోటీ" అన్న రివిజనిస్టు సిద్ధాంతాలు సి.పి.ఐ. నాయకత్వానికి తన "కాలంచెల్లిన" 1951 కార్యక్రమం, ఎత్తుగడలను బుట్టదాఖలు చేయడానికి కావలసిన సైద్ధాంతిక భూమికను సిద్ధంచేసాయి.

* పాల్ఘాట్ కాంగ్రెస్ భారతదేశాన్ని స్వతంత్ర దేశంగా గుర్తించింది. అధికార మార్పిడిని నిజమైన స్వతంత్రంగా గుర్తించింది.

*"భారత దేశం సర్వసత్తాక, స్వతంత్ర రాజ్యంగా అవతరించి శాంతి, స్వేచ్ఛల కోసం నిలవడమనేది వర్తమాన ప్రపంచంలో గొప్ప ప్రాధాన్యత కలిగిన అంశం."*[14]

* మొత్తంగా బడా బూర్జువా వర్గాన్ని (సి.పి.ఐ. భాషలో జాతీయ బూర్జువా వర్గం) సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక శక్తిగా పేర్కొంది.

*"భారత సమాజంలోని మౌలికమైన ఘర్షణలు సామ్రాజ్యవాదం భూస్వామ్యం ఒకవంక వుండగా జాతీయ బూర్జువా వర్గంతో సహా మొత్తం భారత ప్రజానీకం మరోవంక వుండి జరుగుతున్న ఘర్షణే ....."*[15]

* భారత ప్రభుత్వం *" బూర్జువా వర్గం నాయకత్వంలోని బూర్జువా-భూస్వామ్య ప్రభుత్వం. దాని విధానాలు భారత దేశాన్ని* **స్వతంత్రమైన పెట్టుబడిదారీ మార్గంలో అభివద్ధి చేయాలన్న కాంక్షతో** *ప్రేరేపితమైనవి ..... ఈ ప్రభుత్వం మన దేశంలోని బ్రిటీషు పెట్టుబడి స్థానాన్ని బలహీనపరచడం కోసం కృషి చేస్తుంది. అది భూస్వామ్య దోపిడీ రూపాలను అణచివేయడానికి, ఫ్యూడల్ భూస్వాములను పెట్టుబడిదారీ భూస్వాములుగా పరివర్తన చెందించడానికి, ధనిక రైతు తరగతిని సృష్టించడానికి ప్రయత్నిస్తుంది ..... ఈ లక్ష్యాలు, వాటి నుండి వుత్పన్నమయ్యే చర్యలు అనివార్యంగా యీ* **ప్రభుత్వాన్ని సామ్రాజ్యవాదంతోను, భూస్వామ్యంతోను, కొన్నిసార్లు బూర్జువావర్గ సెక్షన్ల సంకుచిత ప్రయోజనాలతోను అనివార్యంగా ఘర్షణలోకి తెస్తుంది....."**[16] (వక్కాణింపు మాది)

* నెహ్రూ అనుసరిస్తున్న విదేశాంగ విధానం నిజమైన శాంతి విధానమనీ, దానిని సమర్థించాలనీ, ఆ విధానం ప్రాతిపదికన విశాల ప్రజాసంఘటనను నిర్మించాలనీ అది పేర్కొంది.

*"శాంతి విధానం ఒక నిజమైన జాతీయ విధానం. అది మన స్వాతంత్ర్య ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ముందుకు తీసుకుపోతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక విధానం. అందువల్ల అటువంటి విధానం కోసం చేసే పోరాటం, ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపగోరే, దేశ స్వాతంత్ర్యాన్ని సంఘటితపరచగోరే మన ప్రజలలోని ప్రతి వర్గాన్నీ,*

వుందనీ ఆ ఫలితాలు వెల్లడిచేసాయి. కానీ సి.పి.ఐ. నాయకత్వంలో మాత్రం యీ ఫలితాలు పార్లమెంటరీ పంథాపట్ల భ్రమలను మరింతగా పెంచాయి. పార్టీ మొత్తం ఆచరణంతా ఎన్నికలచుట్టూ తిరిగేదిగా మారిపోసాగింది.

వర్గపోరాటాన్ని, వర్గశక్తుల బలాబలాలలో వస్తున్న మార్పులను సి.పి.ఐ. పూర్తిగా విస్మరించింది. పార్లమెంటరీ పంథా తలకెక్కిన సి.పి.ఐ. యీ ఎన్నికల్లో తాను అధికారం హస్తగతం చేసుకోవడం ఖాయమని భావించింది. కాంగ్రెస్ యీ ఎన్నికల్లో గెలవడానికి సర్వశక్తులూ ఒడ్డింది. ఎన్నికలు జరగడానికి కొద్ది రోజులముందే ప్రావ్దా పత్రిక (1955 జనవరి 26) నెహ్రూ విదేశాంగ విధానమూ, ఆంతరంగిక విధానమూ రెండూకూడా ప్రగతిశీలమైనవని పేర్కొంటూ ఒక వ్యాసం రాసింది. కాంగ్రెస్‌పార్టీ ఆ వ్యాసం కాపీలను వందలు వేలు ప్రచురించి ఆంధ్రలో పంచింది. 140 మంది సభ్యులుగల శాసనసభలో 48 గా వుండిన సి.పి.ఐ.బలం 196 లో 15 కు పడిపోయింది. సి.పి.ఐ. ఆంధ్ర ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. ఈ ఎన్నికల విశ్లేషణ పేరిట కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ నాయకత్వ ముఠాల కొట్లాటలు పెరిగాయి.

## *పార్టీలో సంక్షోభం*

నెహ్రూ విదేశాంగ విధానం ప్రగతిశీలమైనదన్న వాదనతో 1954 లోనే పి.సి.జోషి జాతీయ బూర్జువావర్గం అంటే కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న బడా దళారీబూర్జువాజీ ప్రగతిశీల, ప్రతీఘాతుక సెక్షన్లుగా చీలిపోయిందని ప్రతీఘాతుక సెక్షన్ భూస్వామ్యంతో సామ్రాజ్యవాదంతో కుమ్మక్కవుతుంటే, ప్రగతిశీల సెక్షన్ సామ్రాజ్యవాదాన్ని, భూస్వామ్యాన్ని వ్యతిరేకిస్తున్నది అన్న వాదన ముందుకు తెచ్చాడు. అయితే అప్పటికి ఆ వాదన సి.సి.లో మెజారిటీ సాధించలేక పోయింది. ఆంధ్ర ఎన్నికల సందర్భంగా పార్టీ పొలిట్‌బ్యూరో యిదే అంశంపై రెండుగా చీలిపోయింది. పార్టీలో సంక్షోభం నెలకొంది. కాంగ్రెస్‌లోని ప్రగతిశీల విభాగం వునికినీ దానితో మైత్రిని వ్యతిరేకిస్తుండిన వారు [తరువాతి కాలంలో సి.పి.యమ్.] విప్లవంపట్ల ఆసక్తి కలిగివున్నారనుకుంటే పొరపాటు. నిజానికి ఈ చర్చ ఎన్నికల వ్యూహానికి సంబంధించినది.

పాల్ఘాట్ కాంగ్రెస్‌లో సి.సి.సమర్పించిన నివేదిక యిలా పేర్కొంది: ***"పొలిట్‌బ్యూరోలో విబేధాలు మరింత తీవ్రమైనాయి. దాదాపుగా పొలిట్‌బ్యూరో రెండుగా చీలిపోయింది. జూన్‌లో జరిగిన సి.సి. సమావేశంలో విబేధాలు తగ్గడానికి బదులుగా మరింత ప్రబలరూపం ధరించాయి."***

***"మధురై తరువాత మొత్తం ఎనిమిది కేంద్ర కమిటీ సమావేశలు జరిగాయి. మొదటిదానిలో తప్ప ..... యీ సి.సి. సమావేశాలు ఆచరణలో ఎలాంటి ఫలితాలను సాధించలేదు. సి.సి. పార్టీకి నాయకునిగా గాక అనిర్దిష్ట సైద్ధాంతిక సమస్యలపై చర్చలు సాగించే చర్చా వేదికగా పనిచేసింది."***[12]

ఈ కొట్లాటల నడుమ నుండే పార్టీని నాయకత్వం నెహ్రూ వెనుక నిలవడానికి నడిపింది. ***"అయితే పి.బి. ...... నెహ్రూ ప్రజుత్వ విదేశాంగ విధానంపట్ల మరింత అనుకూల వైఖరిని తీసుకు రావడానికి ...... దోహదం చేసింది."***[13]





1952 ఎన్నికల కోసం తహతహలాడసాగింది. కేంద్ర కమిటీకి నూతన కార్యదర్శిగా ఎన్నికైన అజయ్ ఘోష్, పోరాట విరమణ తరువాత కూడా మిలిటరీ సాగిస్తున్న దాడుల నుండి ఆత్మరక్షణ చేసుకోక తప్పని స్థితికి నెట్టబడిన గెరిల్లాల ప్రతిఘటనకు సంబంధించిన వివిధ చర్యలను బహిరంగంగా ఖండిస్తానని బెదిరించాడు కూడా. తెలంగాణా ప్రజల, దళాల అభిప్రాయాలను తెలుసుకోడానికి ముందే సి.సి. పోరాటాన్ని విరమించాలన్న తన అభిప్రాయాన్ని ప్రకటించింది. బేషరతుగా పోరాటాన్ని విరమించడాన్ని దళాలలో అత్యధికులు వ్యతిరేకించారని ఆంధ్ర సెక్రటేరియట్ స్పష్టంగానే పేర్కొంది. అయితే తెలంగాణా పోరాటానని ఎలాగోలా సాధ్యమైనంత త్వరగా వదుల్చుకుని రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలన్నదే నాయకత్వం యొక్క ఏకైక లక్ష్యంగా మిగిలింది. ఇలా బేషరతుగా పోరాటాన్ని విరమించన్న బలహీనతను ప్రభుత్వం పూర్తిగా వుపయోగించుకోగలిగింది.

## *ముఠా కుమ్ములాటలు*

ఒకవంక తెలంగాణా ప్రజానీకం, గెరిల్లాదళాలు నెహ్రూ సేనలతో పోరాడుతుండగానే, మరోవంక నాయకత్వపు ముఠా కొట్లాటలు తారస్థాయికి చేరాయి. మొదటి విద్రోహులైన రావి నారాయణరెడ్డి, ఎల్లారెడ్డి, రాజబహదూర్ గౌడ్‌లు అజయ్ ఘోష్ మద్దతుతో తమ విచ్ఛిన్నకర కార్యకలాపాలను ముమ్మరం చేసారు. ఆంధ్ర నాయకత్వం కారణంగానే 1949 నుండి వుద్యమం నాశనమైపోయిందని ఆరోపిస్తూ తెలంగాణా నుండి ఆంధ్ర కామ్రేడ్లను పంపేయాలని వారు డిమాండు చేసారు. రైతాంగం నుండి తిరిగి భూములను ఆక్రమించుకోవడం ప్రారంభించిన భూస్వాములకు వారు బహిరంగంగానే మద్దతునిచ్చారు. అజ్ఞాతంలోని నాయకత్వాన్ని బహిరంగంగానే వ్యతిరేకిస్తూ వారిపైన నీచమైన దుష్ప్రచారం సాగించారు. అజయ్ ఘోష్ కూడా రణదివెలాగే ఆంధ్ర నాయకత్వపు ఐక్యతను విచ్ఛిన్నం చేయడం కోసం పూనుకున్నాడు. ఒకవంక పార్టీ అధికారిక విధానం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును డిమాండు చేస్తుండగా ఆయన సి.సి. ప్రత్యక్ష నాయకత్వం కింద హైదరాబాదు సంస్థానానికి ఒక రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడంకోసం ప్రయత్నించాడు. ఎన్నికల కమిటీ పేరిట ఆయన రావి నారాయణరెడ్డి, దేశ్ పాండేల ముఠాకు ఒక ప్రత్యామ్నాయ రాష్ట్ర కమిటీని ఏర్పాటుచేసాడు.

తెలంగాణా పోరాటానికి ద్రోహం చేసిన తరువాత ఆంధ్ర నాయకత్వం ఐక్యత విచ్ఛిన్నం కాసాగింది. మితవాద ముఠాకు గట్టి నాయకుడిగా మారే మార్గాన్ని చేపట్టిన రాజేశ్వరరావుకు సుందరయ్య, బసవ పున్నయ్యలతో ఘర్షణ తలెత్తింది.

సి.పి.యమ్. ఆనాటి కేంద్రకమిటీ, రాష్ట్రకమిటీల వైఖరిని సమర్ధిస్తున్నది. అంటే నెహ్రూ సైన్యాలు వచ్చినప్పటినుండి పోరాటవిజయాల పరిరక్షణకోసమే పోరాడుతూ బేరసారాలద్వారా ఒక ఒప్పందానికి రావలసింది అనే అభిప్రాయాన్ని ఆమోదిస్తున్నది. కాగా, సి.పి.ఐ. రావినారాయణరెడ్డి వాదనను సమర్ధిస్తున్నది. 1948 లో నెహ్రూ సైన్యాలు వచ్చిన వెంటనే పోరాటాన్ని వదిలి పెట్టాల్సింది అనేది దాని వాదన. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగింది మాత్రమే, అది విముక్తి పోరాటం కాదు

అనేది రెండు పార్టీల ఏకాభిప్రాయం. పోరాటాన్ని ఎలా విరమించి వుండాల్సింది అనే విషయంలోనే విభేదాలున్నాయి.

మహత్తర తెలంగాణా రైతాంగం ఆవిష్కరించిన దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథాను 'ఆంధ్ర థీసిస్' గా ముందుకు తెచ్చిన ఆంధ్ర నాయకత్వమే స్వయంగా ఆ పంథాను తిరస్కరించింది. మొత్తంగా కేంద్రకమిటీ నాయకత్వమంతా కలసి తెలంగాణా సాయుధ పోరాటానికి వెన్నుపోటు పొడిచింది. భారత ప్రజాస్వామిక విప్లవానికి విద్రోహం చేసింది. సి.పి.ఐ. నాయకత్వం పార్లమెంటరీ పంథాను చేపట్టి దళారీ బూర్జువా వర్గపు విశ్వసనీయమైన ప్రతిపక్షంగా మిగిలిపోవడానికి పయనం సాగించింది. తెలంగాణా పోరాట విరమణ విద్రోహం తరువాత సి.పి.ఐ. చరిత్రంతా భారత పీడిత ప్రజల విప్లవ నాయకుని స్థానంనుండి రివిజనిస్టు పార్టీగా దిగజారిపోయిన చరిత్రే.

1951 అక్టోబర్‌లో సి.పి.ఐ. అఖిల భారత కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కాన్ఫరెన్స్ ముసాయిదా కార్యక్రమం ఎత్తుగడల పంథా (స్టేట్‌మెంట్ ఆఫ్ పాలసీ) డాక్యుమెంట్లను ఆమోదించింది. అజయ్‌కుమార్ ఘోష్ తిరిగి కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. రానున్న పార్లమెంటరీ ఎన్నికల కోసం పార్టీ సిద్ధమైంది.

1952 లో జరిగిన మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ సాధించింది. కానీ, యీ మెజారిటీ సీట్లు దానికి మైనారిటీ ఓట్లతోనే లభించాయి. అధికారమార్పిడి తరువాతి మొట్టమొదటి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ మెజారిటీ ఓట్లు సంపాదించలేక పోయింది. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో పార్టీ గొప్ప విజయాలు సాధించింది. అక్కడ పార్టీ 85 అసెంబ్లీ స్థానాలలో, 19 పార్లమెంటరీ స్థానాల్లో విజయం సాధించింది. మిలిటెంటు పోరాటాలు చేపట్టిన ప్రాంతాలలోనే పార్టీకి ప్రజలమద్దతు బలంగా లభించిందనేది తిరుగులేని వాస్తవం. కాగా, సి.పి.ఐ. నాయకత్వానికి మాత్రం యీ ఎన్నికల తరువాత పార్లమెంటరీ పంథా రాజ్యాధికారానికి దగ్గరి దారిగా కనిపించసాగింది. ముసాయిదా కార్యక్రమం, ఎత్తుగడల పంథాల లోని సాయుధపోరాటపంథా కాగితాలకే పరిమితమై పోయింది.

## సంక్షిప్త సారాంశం

1930ల చివరినుండి కమ్యూనిస్టు పార్టీ నైజాం సంస్థానంలోని తెలంగాణాలో పని చేయనారంభించింది. బూర్జువా ఉదారవాద సంస్థ ఆంధ్ర మహాసభలో కమ్యూనిస్టులు చేరి పని చేసారు. క్రూరమైన భూస్వామ్య దోపిడీ పీడనలకు గురవుతున్న రైతాంగం కమ్యూనిస్టు పార్టీ ముందుకు భూస్వామ్య వ్యతిరేక రైతాంగ సమస్యలను తెచ్చింది. ఉదారవాద, సంస్కరణవాద సంస్థగా మితవాదుల చేతుల్లో వున్న ఆంధ్ర మహాసభను కమ్యూనిస్టులు రైతాంగ వేదికగా మార్చసాగారు. కమ్యూనిస్టుల ప్రభావంతో ఆంధ్ర మహాసభ రైతాంగ స్వభావాన్ని సంతరించుకుంది.





కాంగ్రెస్ తరువాతి కాలంలో అజయ్ ఘోష్ నెహ్రూ విదేశాంగ విధానంలో స్పష్టమైన మార్పు వచ్చిందని పేర్కొంటూ, నెహ్రూ ఆంతరంగిక విదేశాంగ విధానాల మధ్య వైరుధ్యాన్ని కనిపెట్టాడు. నెహ్రూ తన చైనా పర్యటన తరువాత అది సాధించిన విజయాలను కీర్తిస్తూనే మరోవంక సి.పి.ఐ.పైన తీవ్రమైన దాడిని ప్రారంభించాడు. మార్క్సిజానికి కాలం చెల్లిపోయిందని ప్రకటించాడు. సి.పి.ఐ. రష్యా, చైనాల ఆదేశాలను పాటిస్తూ దేశంలో అల్లర్లను రేకెత్తిస్తుందని, హింసకు పాల్పడుతుందని, వగైరా ఆరోపణలు సాగించాడు. అది తన విదేశాంగ విధానాన్ని హర్షించడంలో విఫలమైందని విమర్శించాడు. అజయ్ ఘోష్ "పండిట్ నెహ్రూకి కమ్యూనిస్టుల సమాధానం"లో మొట్టమొదటిసారిగా తాను కనిపెట్టిన నెహ్రూ ఆంతరంగిక, విదేశాంగ విధానాల నడుమ వైరుధ్యాన్ని స్పష్టంగా వెల్లడి చేసాడు.

*"భారత వ్యవహారాలను నిశితంగా అధ్యయనం చేసే వారెవరైనా" "పండిత్ నెహ్రూ విదేశాంగ విధానంలో గత ఐదేళ్లలో వచ్చిన మార్పును నిరాకరించగలరా?......"*[8]

*"ఈ మార్పుకు మేం మద్దతునిస్తాం, దీన్ని గుర్తించడంలో ఏమాత్రం తటపటాయించం"*[9] *"పండిట్ నెహ్రూ విదేశాంగ విధానంలోని శాంతియుత అంశాలకు మద్దత్తు, అంతర్గతంగా ప్రతీఘాతుక విధానాలకు వ్యతిరేకంగా విరామం లేని పోరాటం"*[10] అని నూతన విధానాన్ని ఆయన అభివర్ణించాడు.

*"నెహ్రూ ప్రభుత్వం అంతర్గత విధానం ప్రజల ప్రయోజనాలకు అనుగుణమైనది కాదు." "విదేశాంగ విధానం మాత్రం అనుగుణమైనది."*[11]

నెహ్రూ ప్రభుత్వపు ఆంతరంగికవిధానం ప్రజా వ్యతిరేకమైనది కాగా, విదేశాంగ విధానం మాత్రం అభివృద్ధికరమైనదనే యీ వాదన నెహ్రూ ప్రభుత్వంతో వర్గసంకర మైత్రికి తరువాతి కాలంలో ప్రధాన ఆధారం అయింది.

నెహ్రూ ప్రభుత్వానికి పూర్తి మద్దతు నివ్వడానికి సైద్ధాంతిక ప్రాతిపదిక చేకూరింది. విదేశాంగ విధానంలోని ప్రగతిశీలత, ఆంతరంగిక విధానంలోని ప్రజావ్యతిరేక స్వభావం అనే వైరుధ్యాన్ని సి.పి.ఐ. తన నాలుగవ కాంగ్రెస్‌లో పరిష్కరించుకుంది. నెహ్రూ ఆంతరంగిక విధానం కూడా ప్రగతిశీలమైనదిగా అది గుర్తించింది. తదనుగుణంగా భారతదేశం స్వతంత్రం సాధించిందనికూడా అదిప్రకటించింది. అందువలన తెలంగాణా సాయుధపోరాట విరమణ నాటినుండి సి.పి.ఐ. పయనిస్తున్నది పి.సి.జోషి కాలంనాటి నిఖార్సయిన మితవాద అవకాశవాదం, వర్గసంకరతత్వాల దిశకేనని స్పష్టమౌతుంది.

### ఆంధ్రలో మధ్యంతర ఎన్నికలు

1954 నవంబర్‌లో ఆంధ్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయింది. 1955 లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. 1952 ఎన్నికల్లో, మిలిటెంట్ పోరాటాలు చేపట్టిన ప్రాంతాల్లో ప్రత్యేకించి రైతాంగపోరాటాలు చేపట్టిన పోరాటాల్లోనే సి.పి.ఐ. బ్రహ్మాండమైన విజయాలు సాధించింది. నిజానికి సి.పి.ఐ. బలం అది చేపట్టిన మిలిటెంట్ ప్రజాపోరాటాలలోనే వుందనీ, రైతాంగంలోనే

కలిసి "పంచశీల" ఒప్పందంపై సంతకాలు చేసారు. నవంబర్‌లో నెహ్రూ చైనాలో పర్యటించి వచ్చాడు. చైనాను ప్రశంసలతో ముంచెత్తాడు. నవంబర్ చివరివారంలో టిటో భారత పర్యటనకు వచ్చాడు. టిటో పార్లమెంటులో ప్రసంగించిన రోజునే, (నవంబర్ 28) నెహ్రూ భారత ప్రభుత్వపు లక్ష్యం సోషలిజాన్ని సాధించడమేనని మొట్టమొదటిసారిగా ప్రకటించాడు. టిటో కాంగ్రెస్ ఆవడి మహసభకు హాజరయ్యాడు. ఆ మహసభలో కాంగ్రెస్‌పార్టీ, సోషలిజం సాధన తన లక్ష్యంగా తీర్మానించింది. కమ్యూనిస్టుల నినాదాలన్నింటినీ తనవి చేసుకునే నెహ్రూ పాత ఎత్తుగడల కొనసాగింపే యిది. సి.పి.ఐ. "శాంతియుత పరివర్తన"కు మరలుతున్న దశలో దానికన్నా ముందే నెహ్రూ శాంతియుత పార్లమెంటరీ సోషలిజాన్ని తన కార్యక్రమంగా ముందుకు తెచ్చాడు.

ఇదే కాలంలో రష్యాలో కృశ్చేవ్‌ముఠా అధికారం హస్తగతం చేసుకుంది. అత్యంత నిశిత పరిశీలనాశక్తిగల దళారీబూర్జువా రాజనీతిజ్ఞుడైన నెహ్రూ రివిజనిస్టు సోవియట్‌యూనియన్ తనకు మంచి మిత్రుడు కాగలదని వెంటనే గమనించగలిగాడు. రివిజనిస్టు రష్యా సైతం భారత దళారీ బూర్జువావర్గంతో మైత్రి తనకు చాలా అవసరంగా భావించింది.

అక్టోబరు 8, 1954 ఎఫ్.ఎల్.పి.ఎఫ్.పి.డి.లో ఆర్.పి. దత్ శాంతికోసం, స్వాతంత్ర్యం కోసం చేసే పోరాటాల మధ్య తేడా లేదంటూ నెహ్రూ ప్రభుత్వంతో ఐక్యతను సూచించే ఒక వ్యాసాన్ని ప్రచురించాడు.

*"........ బ్రిటీష్ సామ్రాజ్యంలోని దేశాలలో జాతీయ స్వాతంత్ర్యం కోసం ప్రజల పోరాటం బ్రిటీష్ సామ్రాజ్యవాదుల తక్షణ ఆధిపత్య, అణచివేతలకు వ్యతిరేకంగానూ, అమెరికా సామ్రాజ్యవాదుల చొరబాటుకు వ్యతిరేకంగానూ కలిసిన పోరాటం "*[5]

*"అమెరికా సామ్రాజ్యవాదపు నాయకత్వంలో సామ్రాజ్యవాద క్యాంపు యుద్ధాన్ని ముందుకు తోయడానికి వ్యతిరేకంగా శాంతికోసం పోరాటం జాతీయ స్వాతంత్ర్యం కోసం చేసే పోరాటంతో సన్నిహిత సంబంధాన్ని కలిగి వుంది. ...... జాతీయ స్వాతంత్ర్యం కోసం జరిపే పోరాటం నుండి విడదీయలేము."*[6]

సి.సి. అత్యవసర సమావేశం జరిపి ఈ వ్యాసాన్ని ఖండించింది. ఇది మధురై కాంగ్రెస్ అవగాహనకు భిన్నమైనదని పేర్కొంది.

*"కాంగ్రెసు శాంతికోసం పోరాటం, స్వేచ్ఛ కోసం పోరాటాల మధ్య వున్న సన్నిహిత సంబంధాన్ని చూపించింది. ఈ పోరాటాలు ఒకే లాంటివి కాకపోయినప్పటికీ పరస్పరం సహాయం చేసి, దృఢపరుస్తాయి. రెండు కూడా సమాన ప్రాముఖ్యతను కలిగినవి కాబట్టి రెండు పోరాటాలను కూడా ఏక కాలంలోనూ, సమాన పటిమతోనూ నడపవలసిన అవసరాన్నది నొక్కి చెప్పింది."*[7]

ఈ తీర్మానం చేసినప్పటికీ సి.పి.ఐ. నాయకత్వం దత్ వైఖరి వైపు మొగ్గసాగింది. నిజానికి దత్ వైఖరి రివిజనిస్టు రష్యా పార్టీ సి.పి.ఐ.కి సూచిస్తుండిన విధానమే.





కమ్యూనిస్టులు రైతాంగ సమస్యలపైన, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేపట్టడం వలన రైతాంగం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కింద సమీకృతమైంది. ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల నాయకత్వం కిందికి వచ్చింది. అది నైజాం వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక విశాల ఐక్యసంఘటనగా పరివర్తన చెందింది. భూస్వామ్య వ్యతిరేక వేదికగా సభ మారడాన్ని సహించలేని మితవాదులు సభనుండి వైదొలిగారు.

రైతాంగం సంఘటితమై భూస్వామ్యానికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలకు దిగడాన్ని సహించలేని భూస్వాములు వారి నైజాం పోలీసు బలగాలు సంఘంపైన, ప్రజలపైన నిర్బంధకాండకు, హత్యాకాండకు పూనుకుంది. రైతాంగం వెట్టిచాకిరి, బేదకల్లు వంటి పాక్షిక సమస్యలపై ప్రారంభించిన పోరాటం ఆత్మరక్షణ కోసం సాయుధం కావలసిన అవసరం తలెత్తింది. మితవాద నాయకత్వం మొదట తుపాకులు పట్టడానికి అనుమతించలేదు. పార్టీ నాయకత్వాన ప్రజానీకం తుపాకులు లేకుండానే ఆత్మరక్షణకు సిద్ధమైంది. ప్రజలు ఎక్కడికక్కడ నైజాం పోలీసులను, భూస్వాముల గూండాలను ప్రతిఘటించసాగారు. పోరాటం నైజాం వ్యతిరేక పోరాటంగా, విముక్తి పోరాటంగా పరిణమించసాగింది.

అధికార మార్పిడి తరువాత రైతాంగ పోరాటాలు వుధృతమయ్యాయి. రైతాంగం యీసారి దున్నేవానికి ప్రాతిపదికపై భూస్వాముల భూములను స్వాధీనం చేసుకోవడానికి పూనుకుంది. దీనితో నైజాం ప్రభుత్వపు పునాదులు కదిలాయి. పోలీసు మిలిటరీ బలగాలు, రజాకార్ మూకలు గ్రామాలపై దాడులు సాగించాయి. పార్టీ ప్రజలను సాయుధంగా ప్రతిఘటనకు సిద్ధం చేసింది. గెరిల్లా దళాలు ఏర్పడ్డాయి. 1948లో పోలీసు చర్య జరిగేసరికి మూడువేల గ్రామాలు విముక్తి చెందాయి. ప్రజారాజ్యాధికారం నెలకొంది. భూ సంస్కరణలు అమలు జరిగాయి. ఈ వ్యవసాయక విప్లవ వెల్లువ నుండే ఆంధ్ర పార్టీ భారత విప్లవ పంథా దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా అనే నిర్ధారణకు వచ్చింది. ఆంధ్ర థీసిస్‌గా తెలంగాణా ఆవిష్కరించిన భారత నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాను ఆంధ్ర నాయకత్వం రూపొందించింది. ఆంధ్ర థీసిస్ భారత విప్లవం చైనా విప్లవాన్ని పోలి వుంటుందని, రైతాంగం ప్రధాన శక్తిగా దున్నేవానికి భూమి నినాదంతో వ్యవసాయక విప్లవ కార్యక్రమంపై ఆధారపడి వుంటుందని సూత్రీకరించింది.

తెలంగాణా రైతాంగ పోరాటం పట్ల కేంద్రంలోని పార్టీ నాయకత్వం పూర్తి నిర్లక్ష్య వైఖరి చేపట్టింది. అతివాద పంథాను అమలులోకి తెచ్చిన రణదివె సైతం ఆ పోరాటానికి ఎలాంటి సహాయం చేయలేదు. ఫలితంగా ఆంధ్ర నాయకత్వం వుద్యమానికి యాదృచ్ఛికంగా నాయకత్వం వహించవలసి వచ్చింది. పైగా రణదివె ఆంధ్ర థీసిస్‌ను, దానికి ప్రాతిపదిక అయిన మావో నూతన ప్రజాస్వామిక విప్లవ సిద్ధాంతాన్ని, మావోను దుయ్యబట్టాడు.

యూనియన్ సైన్యాలు నైజాం సంస్థానంలో ప్రవేశించేసరికి పార్టీ అందుకు ఏవిధంగానూ సంసిద్ధంగా లేదు. తెలంగాణా పోరాటం భవితవ్యంపై అప్పటికి కేంద్ర నాయకత్వం నుండి ఏ సూచన అందలేదు. ఫలితంగా నెహ్రూ సేనలతో పోరాడవలసిన అవసరం వుంటుందని

పార్టీలో చాలామంది భావించలేదు. నెహ్రూ పైన యింకా భ్రమలు పార్టీలో వున్నాయి. నెహ్రూ కమ్యూనిస్టులను బేషరతుగా లొంగిపొమ్మని, రైతాంగం ఆక్రమించిన భూములను అప్పగించాలని డిమాండు చేసాడు. ప్రజలు, పార్టీ వీరోచిత త్యాగాలతో నిర్మించిన ప్రజారాజ్యాన్నిగాని, భూములనుగాని వదులుకోవడానికి ఎంతమాత్రం సిద్ధం కాలేదు. నెహ్రూ సైన్యం మూడేళ్ళపాటు తెలంగాణాలో ఫాసిస్టు భీభత్స పాలన సాగించింది. కమ్యూనిస్టు పార్టీని, గెరిల్లా దళాలను నిర్మూలించి ప్రజారాజ్యాధికారాన్ని అంతం చేసి తిరిగి భూస్వామ్యానికి పట్టంగట్టాలని ప్రయత్నించింది.

ప్రజలు, పార్టీ, గెరిల్లాలు యీ దాడికి మొదట సంసిద్ధులై లేకపోవడం వలన చాలా నష్టాలు జరిగాయి. నైజాం వ్యతిరేక పోరాటంలో కలసివచ్చిన చిన్న భూస్వాములు, ధనిక రైతాంగంలోని ఒక భాగం పోరాటం నుండి నిష్క్రమించారు. నిరుపేద రైతాంగం, మధ్య తరగతి రైతాంగం పార్టీ వెనుక దృఢంగా నిలిచారు. నెహ్రూకి వ్యతిరేకంగా విముక్తి పోరాటాన్ని వీరోచితంగా కొనసాగించారు.

పార్టీ వుద్యమాన్ని విస్తరింపజేసి శత్రు బలగాలను చెల్లాచెదురు చేయాలని, చిన్న చిన్న దళాలతో ప్రజలలో కలగలిసిపోయి ప్రతిఘటనను సాగించాలని నిర్ణయించింది. నిర్బంధంలో కూడా ప్రజాసమస్యలపై పోరాటాలు చేపట్టాలని, ప్రజారాజ్యాధికారాన్ని కాపాడుకోవాలని నిర్ణయించింది. కొద్ది కాలంలోనే నెహ్రూ నిజ స్వభావం తెలుసుకున్న పీడిత ప్రజానీకం పార్టీ వెనుక దృఢంగా నిలిచారు. ఫలితంగా 1950 చివరికల్లా పోరాటం నిలదొక్కుకుంది. గెరిల్లా దళాలు ఆత్మరక్షణ చేసుకుంటూ నెహ్రూ సేనలను వీలుచూసి దెబ్బతీయ సాగాయి. దేశ వ్యాప్తంగా పార్టీ తెలంగాణాకు మద్దతుగాఎలాంటి సౌహార్ద్ర పోరాటాలు చేపట్టలేదు. ఆంధ్ర పార్టీ ఒంటరిగానే నెహ్రూ సేనలకు వ్యతిరేకంగా తెలంగాణా రైతాంగానికి నాయకత్వం వహించింది.

1950లో జూన్ సి.సి. ఏర్పడింది. రాజేశ్వరరావు పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యాడు. తెలంగాణా విప్లవ పంథాను పార్టీ ఆమోదించింది. అయితే తెలంగాణా పంథా ఒక ప్రత్యేక పరిస్థితిలో ఆధిపత్యంలోకి వచ్చింది. కొమిన్‌ఫాం 1950లో వెనుకబడిన దేశాలలోని విప్లవాలు చైనా విప్లవ పంథాను అనుసరిస్తాయని సూచించింది. ఇది ఆంధ్ర థీసిస్‌కు కేంద్ర కమిటీలో కొంత మద్దతుని సమకూర్చగలిగింది. ఇకపోతే మితవాదులు ఆంధ్ర నాయకత్వాన్ని కేవలం రణదివెను దించడంకోసమే సమర్ధించారు. అందువలన పేరుకు పార్టీ తెలంగాణా పంథాను చేపట్టినా పార్టీ కేంద్ర నాయకత్వంలోని మితవాద, అతివాద ముఠాలు రెండూ ఆ పంథాకు తూట్లు పొడవడానికి పూనుకున్నాయి. ఫలితంగా జూన్ సి.సి. ఏర్పడిన నాటినుండే సంక్షోభాన్ని ఎదుర్కొంది.

1948 పోలీసు చర్యతోనే పోరాటం విరమించాలన్న వాదన ఆంధ్ర నాయకత్వంలోని ఒక సెక్షన్ నుండి ప్రారంభమైంది. వారి నాయకులు రావి నారాయణ రెడ్డి బొంబాయికి పారిపోయి తెలంగాణా పోరాటాన్ని విరమించాలని ప్రకటించాడు. కేంద్రంలోని మితవాద





*రాజ్యం క్రింద వున్నాం. మనకు మనం నెరవేర్చవలసిన నిర్దిష్ట కర్తవ్యాలు కొన్ని వున్నాయి. మన దేశ స్వాతంత్ర్యానికి నేటి ప్రధాన శత్రువు బ్రిటీష్ సామ్రాజ్యవాదం"*[2]

*"మనకి ఒక జాతీయ శత్రువూ వుంది, విడిగా ఒక అంతర్జాతీయ శత్రువూ వుంది. ఒక ప్రత్యేక జాతీయ శత్రువుకు వ్యతిరేకంగా మన జాతీయ విముక్తి కోసం చేసే పోరాటానికి మరొక అంతర్జాతయ శత్రువుకు వ్యతిరేకంగా చేసే పోరాటంతో, ఆ పోరాట స్వభావం భిన్నమైనదే అయినప్పటికీ వైరుధ్యమేమీ లేదు."*

*"ఒకవేళ ..... అమెరికా భారత దేశం నుండి బ్రిటన్‌ని తోసివేసి తనే ఆధిపత్య శక్తిగా మారినట్లయితే ..... అమెరికా మన ప్రధాన జాతీయ శత్రువుగా వుండినట్లయితే, మన ప్రధాన పోరాటాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కేంద్రీకరించమనేది మన కర్తవ్యమౌతుంది."*[3]

"సెంట్రిస్టు" పాత్రధారి అజయ్ ఘోష్ మధ్యే మార్గాన్ని సూచించాడు:

*"ఒక పెడధోరణి అమెరికా శాంతికి మాత్రమే ప్రమాదమనీ మన స్వాతంత్ర్యానికి కాదని అంటుండగా మరొకటి శాంతి, జాతీయ విముక్తి రెండింటికోసం కూడా పోరాడాల్సిన శత్రువు అమెరికాయేనని అంటున్నది."*

*"శాంతి కోసం పోరాటం, జాతీయ విముక్తికోసం పోరాటం ఒకలాంటివి కావు."*

*"సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగానూ, శాంతి శత్రుల పక్షాన నెహ్రూ ఖచ్చితమైన వైఖరి తీసుకునే కొద్దీ కోట్లాది మన ప్రజల మద్దత్తు మరింత పెరుగుతుంది."*[4]

అని చెబుతూ అతడు రెండింటి పైనా ఒకేసారి పోరాడాలని సూచించాడు. అయితే ఆచరణలో మాత్రం "శాంతికోసం విశాల ఐక్యసంఘటన" దిశగా పార్టీని ముందుకు తోసాడు. బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటాన్ని కాగితాలకే పరిమితం చేసాడు. (అజయ్‌ఘోష్ మరణించేవరకూ సి.పి.ఐ. లోని మితవాద, అతివాద ముఠాలమధ్య పోరాటంలో యిలాంటి "సెంట్రిస్టు" పాత్రను అతి సమర్ధవంతంగా పోషించాడు).

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు విషయమై ఆందోళన కొనసాగించాలని మధురై కాంగ్రెస్ తీర్మానించింది. ఈ కాలంలో సి.పి.ఐ. సాగించిన ముఖ్యమైన ప్రజాపోరాటం యిదేనని చెప్పవచ్చు.

మధురై కాంగ్రెస్, 1951 లో రూపొందించిన కార్యక్రమం, ఎత్తుగడల పంథాలను ఆమోదించింది. 1951 పార్టీ కార్యక్రమం, ఎత్తుగడల పంథాలలో యింకా మిగిలివున్న విప్లవకర అంశాలను వదుల్చుకోవడానికి పార్టీ నాయకత్వానికి నెహ్రూ నయవంచక విధానాలు బాగా వుపయోగపడ్డాయి. సాయుధ పోరాటం కాగితాల పైనే వుండి పోయింది. పార్లమెంటరీ పంథా ప్రధానమైంది. నాయకత్వం మొత్తంగా పార్టీని నెహ్రూ వెనుక నిలపసాగింది, దాని మితవాద అవకాశవాదం రివిజనిజంగా దిగజారిపోసాగింది.

## మధురై నుండి పాల్ఘాట్ వరకు

1954 జూన్ 25 న చౌ-ఎన్-లై భారతదేశం సందర్శించాడు. నెహ్రూ,చౌ-ఎన్- లై లిరువురూ

విధానం ప్రపంచశాంతికి దోహదపడేదిగా వుందనే వాదన బలంగా వచ్చింది. అయితే యీ కాంగ్రెస్, నెహ్రూ ప్రభుత్వ విదేశాంగ విధానానికి మొత్తంగా మద్దతు ప్రకటించలేదు. ఆర్.పి.దత్ అప్పటికే నెహ్రూ విదేశాంగ విధానం ప్రగతిశీలమైనదని దాన్ని పూర్తిగా సమర్ధించాలని సూచిస్తూ వచ్చాడు.

*"ఇటీవలి కాలంలోని నెహ్రూ ప్రభుత్వపు కొన్ని చర్యలు, ప్రకటనలు ..... శాంతికి దోహదపడేవిగా వుంటున్నాయి ...... శాంతి వుద్యమానికి దోహదపడే ప్రభుత్వ చర్యలన్నిటికి దృఢంగా మద్దతునివ్వాలి. అయినప్పటికీ ...... అంతర్జాతీయ రంగంలో ...... పూర్తి మద్దతును యివ్వవలసిన అవసరమేమీ లేదు ...... ఎందువలనంటే భారత ప్రభుత్వం శాంతి, ప్రజాస్వామ్య విధానాన్ని నిలకడగా అనుసరించడం లేదు. అందువలన ..... అది నిలకడైన శాంతి విధానాన్ని అనుసరించేట్టుగా చేయడంకోసమై ...... వత్తిడిని తీవ్రతరం చేయవలసిన ...... అవసరం వుంది."*[1]

యుద్ధానంతర కాలంలో అమెరికా అగ్రరాజ్యం సోషలిస్టు శిబిరాన్ని చుట్టుముడుతూ దురాక్రమణ పూరిత వైఖరితో ముందుకొస్తున్నందున తలెత్తుతున్న యుద్ధప్రమాదాన్ని దృష్టిలో వుంచుకుని శాంతి ఉద్యమాన్ని నిర్మించాలని చెప్పడం సరయినదే. కానీ సి.పి.ఐ. ఆచరణలో అటు పార్లమెంటరీ పోరాటానికీ, యిటు శాంతి ఉద్యమానికీ పరిమితమై మొత్తంగా వర్గపోరాటానికి తిలోదకాలిచ్చేదిశగా పయనించింది. తరువాతి కాలంలో యీ శాంతికోసం ఐక్యసంఘటన సి.పి.ఐ. తన పాత వర్గసంకర విధానానికి చేరడానికి బాటగాకూడా మారింది.

కాంగ్రెస్‌లో ఎక్కువగా చర్చించబడిన మరొక అంశం భారత స్వాతంత్ర్యానికి ప్రధానశత్రువు బ్రిటనా? అమెరికానా? అనేది. నెహ్రూ ప్రభుత్వ విదేశాంగ విధానంపై అంచనాతో ముడిపడివున్న సమస్య యిది. ఈచర్చ నిజానికి 1951 రాజకీయ పంథాపై జరిగిన దాడేనని చెప్పాలి. సి.పి.జి.బి. హారీ పొలిట్ అమెరికా ప్రపంచ వ్యాప్తంగా ప్రతీఘాతుకత్వాన్ని ప్రోత్సహిస్తూ ప్రధాన శత్రువుగా మారిందని చెబుతూ, అమెరికానే ప్రధానశత్రువుగా పరిగణించాలని సూచించాడు. సి.పి.ఐ. లోని మితవాద సెక్షన్ యీ వాదనను గట్టిగా సమర్ధించింది. దీనిని ఆసరా చేసుకుని 1951 కార్యక్రమంపై దాడికి దిగింది.

ఆంధ్ర నాయకత్వం 1951 కార్యక్రమాన్ని డిఫెండు చేయడానికి కొంతవరకూ ప్రయత్నించింది. అమెరికాను ప్రధాన శత్రువును చేయడంద్వారా నెహ్రూ ప్రభుత్వంతో ఐక్యసంఘటనా ఎత్తుగడలు చేపట్టాలని రష్యా అనుకూల మితవాద నాయకత్వం వుబలాటపడుతున్నది. ఆంధ్ర నాయకత్వం ప్రవేశపెట్టిన ఆంధ్ర థీసిస్ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడవలసిన ఆవశ్యకతను గుర్తిస్తూనే, భారతదేశానికి సంబంధించి బ్రిటన్ ఆనాటి ప్రధానశత్రువుగా పేర్కొంది. భవిష్యత్తులో భారతదేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదం పట్టుపెరిగి అది ప్రధానశత్రువుగా మారే అవకాశాన్ని కూడా అది గుర్తించింది.

*"అంతర్జాతీయంగా చెప్పాలంటే సకల ప్రజల శాంతి, స్వేచ్ఛల ప్రధాన శత్రువుగా అమెరికా ప్రపంచ ప్రతీఘాతుకత్వం ముందు పీఠిన వుంది. మనం మన దేశంలో ఒక నిర్దిష్ట*





ముఠాతో కలిసి తెలంగాణా పోరాటంపై విషంగక్కాడు. బొంబాయిలోని పార్టీ హెడ్ క్వార్టర్స్ తెలంగాణా పోరాట వ్యతిరేక హెడ్ క్వార్టర్స్‌గా పని చేసింది.

పార్టీలోని సంక్షోభాన్ని పరిష్కరించుకోవడానికి సోదర పార్టీ సలహా కోసం రష్యాకు ప్రతినిధి బృందం వెళ్ళింది. రష్యన్ పార్టీ సి.పి.ఐ. నాయకత్వం మధ్య విభేదాలను పరిష్కరించడానికి ప్రయత్నించింది. రష్యానుండి తిరిగివచ్చిన వెంటనే మితవాద ముఠా నాయకుడు అజయ్ ఘోష్ కార్యదర్శిగా సి.సి. పునర్నిర్మాణం జరిగింది.

ఈ సి.సి. కొత్త డాక్యుమెంట్లను రూపొందించింది. ముసాయిదా కార్యక్రమం ప్రధానంగా ఆంధ్ర థీసిస్ అవగాహనకు దగ్గరగా వుంది. కాగా ఎత్తుగడల పంథా మితవాద అవకాశవాదాన్ని ప్రతిబింబిస్తుంది. ఆ ఎత్తుగడల పంథా తెలంగాణా పోరాటం ఆవిష్కరించిన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను తిరస్కరించింది. తద్వారా తెలంగాణా రైతాంగ పోరాట విరమణ విద్రోహానికి సైద్ధాంతిక భూమికను సిద్ధం చేసింది. మరోవంక పార్టీని పార్లమెంటరీ పంథాలోకి యీడ్చడానికి బాట వేసింది.

ఒకవంక తెలంగాణా పోరాటం నెహ్రూ ఫాసిస్టు దమనకాండను తిప్పికొట్టి నిలదొక్కుకుని విస్తరిస్తున్న సమయంలో పార్టీ నాయకత్వం తెలంగాణా ప్రజానీకం పోరాడుతున్నది పాక్షిక సమస్యలపైనేతప్ప విముక్తికోసం కాదంటూ వంచనతో పోరాటాన్ని విరమించడానికి సిద్ధమైంది. కింది నాయకత్వాన్నిగాని, దళాలనుగాని, ప్రజలనుగాని సంప్రదించకుండానే బేషరతుగా పోరాటాన్ని విరమించింది. ఐదు సంవత్సరాలపాటు పార్టీ నాయకత్వాన తెలంగాణా ప్రజలు చేసిన వీరోచిత పోరాటాలకు, అనన్య సామాన్యమైన త్యాగాలకు పార్టీ నాయకత్వం వెన్నుపోటు పొడిచింది. ఐదు వేలమంది ప్రాణ త్యాగంతో నిర్మించిన తెలంగాణాలోని ప్రజారాజ్యాన్ని నెహ్రూ పాదాక్రాంతం చేసింది. పుట్టిన నాటినుండి మితవాద అవకాశవాదంలో మునిగి తేలుతున్న పార్టీ నాయకత్వం తెలంగాణా పోరాటానికి విద్రోహం చేసి రివిజనిస్టుగా దిగజారింది. పార్టీని ఎన్నికల రొంపిలోకి దించి మొత్తంగా నిర్వీర్యపరిచి పూర్తిస్థాయి రివిజనిస్టు పార్టీగా దిగజార్చడానికి పూనుకుంది.

## వివరణలు

1. రాజకీయ నిర్మాణ నివేదిక 1949, వరవరరావు, తెలంగాణా విమోచనోద్యమం -తెలుగు నవల, పే. xiv-xviii.
2. అదే పుస్తకం, పే. xxxi-xxxii.
3. అదే పుస్తకం, xxxi-xxxii..
4. అదే పుస్తకం, పే.xix-xx.

5. పి. పి. హెచ్. డాక్యుమెంట్లు, VII పే. .611-612.
6. అదే పుస్తకం, పే.. 735.
7. అదే పుస్తకం, పే.1071.
8. అదే పుస్తకం, పే.. 1071-72.
9. అదే పుస్తకం, పే.1072.
10. అదే పుస్తకం, పే..1072.
11. అదే పుస్తకం, పే. 1080.
12. అదే పుస్తకం, పే.., p. 1074.
13. అదే పుస్తకం, పే.1074.
14. అదే పుస్తకం, పే.. 1060.
15. అదే పుస్తకం, పే..1061.
16. పి. పి. హెచ్. డాక్యుమెంట్లు, VIII, పే.. 17-18.
17. అదే పుస్తకం, పే..21-22.
18. అదే పుస్తకం, పే..47.
19. అదే పుస్తకం, పే.. 19-20.
20. అదే పుస్తకం, పే..51.
21. అదే పుస్తకం, పే.p.22.
22. అదే పుస్తకం, పే..25.
23. అదే పుస్తకం, పే..56.
24. అదే పుస్తకం, పే.. 234.
25. అదే పుస్తకం, పే.. 233.
26. అదే పుస్తకం.
27. అదే పుస్తకం, పే.. 236.






## ఎనిమిదవ అధ్యాయం

# రివిజనిస్టు పంథా

పాలకవర్గాల స్వభావాన్ని అంచనావేసే విషయంలో సి.పి.ఐ. పడ్డంత గందరగోళం ప్రపంచంలోని ఏ కమ్యూనిస్టు పార్టీ ఎన్నడూ పడివుండక పోవచ్చునేమో. భారత దళారీ బూర్జువా భూస్వామ్యవర్గాల నాయకుడు నెహ్రూ, ఒకవంక ప్రజాపోరాటాలపై ఉక్కుపాదం మోపుతూనే మరోవంక పలు "ప్రగతిశీల" చర్యలు దేశంలోనూ, విదేశాంగ విధానంలోనూ కూడా చేపట్టడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గస్వభావం పై అంచనా, దానిపట్ల అనుసరించవలసిన వైఖరి అనేవి సి.పి.ఐ. నాయకత్వంలో ఎప్పుడూ చర్చనీయాంశంగానే వుంటూవచ్చాయి. నెహ్రూ చేపట్టిన ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి, ప్రభుత్వరంగంలో పరిశ్రమల అభివృద్ధి ఆర్థికరంగంలోని ప్రగతిశీల చర్యలుగా సి.పి.ఐ. నాయకత్వం అంచనా వేస్తూ వచ్చింది. నిజానికి 1937 లోనే నెహ్రూ ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి గురించి మాట్లాడాడు. దళారీ బూర్జువా వర్గం నెహ్రూ చెబుతున్న ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ద్వారా భారీఎత్తున పెట్టుబడులు అవసరమై, ఫలనకాలం (gestation period - ఒక ఫ్యాక్టరీ నిర్మాణం మొదలై అది ఉత్పత్తి చేసే దశకు చేరుకునే వరకు పట్టే కాలం) చాలా ఎక్కువగా వుండే భారీ పరిశ్రమల స్థాపన ప్రభుత్వ రంగంలో జరగడం తమకు చాలా అవసరమని భావించింది. 1952 నుండి ప్రారంభమైన పంచవర్ష ప్రణాళికలను సి.పి.ఐ. స్వతంత్ర ఆర్థికాభివృద్ధి దిశగా జరుగుతున్న కృషిగా భావించింది.

మరోవంక నెహ్రూ తన కుహనా సోషలిస్టు స్వభావాన్ని విదేశాంగ విధానానికి విస్తరింపజేయసాగాడు. సోషలిస్టు దేశాలతో చెలిమి చేయడంద్వారా తన నేతృత్వంలో దేశం సోషలిజం దిశగా పయనించనున్నదన్న భ్రమలు కల్పించదలుచుకున్నాడు. అంతకన్నా ముఖ్యంగా తద్వారా కమ్యూనిస్టు పార్టీని నిర్వీర్యం చేయదలుచుకున్నాడు. తన విదేశాంగ విధానం సామ్రాజ్యవాద వ్యతిరేక విధానమనే భ్రమలు కల్పించడానికి నెహ్రూ ప్రయత్నించాడు. కొరియా సమస్య విషయంలో తలదూర్చాడు. సోషలిస్టు దేశాలతో మైత్రి సాగించాడు. అయితే యిదే సమయంలో అమెరికన్ సామ్రాజ్యవాదం పెద్దెత్తున దేశంలో ప్రవేశించడానికి తలుపులు బార్లాతెరిచాడు.

## *మధురై కాంగ్రెస్*

సి.పి.ఐ. మూడవ కాంగ్రెస్ 1953 డిసెంబర్ 27 నుండి 1954 జనవరి 4 వరకు మధురైలో జరిగింది. స్టాలిన్ మరణానంతరం జరిగిన మొదటి సి.పి.ఐ. కాంగ్రెస్ యిది. 1951లో రూపొందించిన కార్యక్రమం, ఎత్తుగడల పంథా తిరిగి ఆమోదించబడ్డాయి. ఈ కాంగ్రెస్‌కు సి.పి.జి.బి. కార్యదర్శి హారీ పాలిట్ హాజరయ్యాడు.

నెహ్రూ విదేశాంగ విధానంపైన కాంగ్రెస్‌లోచర్చ బాగా జరిగింది. నెహ్రూ విదేశాంగ

సి.పి.ఐ. నేషనల్ ఛావనిస్టు వైఖరి తీసుకుంది. సి.పి.ఐ. లోని వామపక్షం కూడా "దేశరక్షణ"ను పూర్తిగా సమర్థించింది. దేశవ్యాప్తంగా చైనా వ్యతిరేకత రెచ్చగొట్టబడిన సమయంలో సి.పి.ఐ.లోని మితవాదపక్షం డాంగే నాయకత్వాన వామపక్షంపైన నిర్ణయాత్మకమైన దాడికి దిగింది. సి.పి.ఐ.లోని వామపక్ష ముఠాను చైనా సమర్థకులనీ, చైనా డాక్యుమెంట్లను దేశంలో పంచి పెడుతున్నారనీ పెద్దెత్తున ప్రచారం చేసింది. నేషనల్ కౌన్సిల్ లో ఎవరెవరు "చైనా సమర్ధకు" లో బహిరంగంగానే వెల్లడిచేసారు. తమ ముఠాలో చేరని వారందరికీ దుందుడుకువాదులుగా, చైనా మార్గీయులుగా ముద్రలువేసారు. యుద్ధం ముగిసిపోయిన తరువాత 1963 లో నెహ్రూ ప్రభుత్వం సి.పి.ఐ.లోని "చైనా సమర్ధకులను" అందరినీ జైళ్ళలో కుక్కింది. రాష్ట్రాలలో సైతం ఎవరెవరు డాంగే ముఠాకు వ్యతిరేకులో వారంతా జైళ్ళలో కుక్కబడ్డారు. వీరిని విడుదల చేయాలని యితర దేశాల కమ్యూనిస్టు పార్టీలు కోరాయి. కానీ, డాంగేముఠా మాత్రం అలాంటి డిమాండు చేయలేదు కనీసం ఎమర్జెన్సీని ఎత్తేయాలనికూడా డిమాండు చేయలేదు. "ఈ నాయకులు జైళ్ళలోవుంటే మునిగిపోయిందేం లేదు" అంటూ డాంగే వారి విడుదలకు డిమాండు చేయనిరాకరించాడు.

చైనా వ్యతిరేక జాతీయోన్మాదాన్ని వుపయోగించుకుని, సి.పి.ఐ.ని నెహ్రూకు తోకగా మార్చడాన్ని వ్యతిరేకిస్తున్న వారందరినీ దెబ్బతీయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. దేశంలో నెలకొంటున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితులనూ, ప్రజలు కాంగ్రెస్‌పట్ల భ్రమలు కోల్పోవడాన్ని గమనిస్తున్న నెహ్రూ, రానున్న తీవ్ర ఆర్థిక రాజకీయ సంక్షోభకాలంలో కార్మికవర్గ పార్టీ అనేదే లేకుండా చేయాలని ప్రయత్నించాడు. చైనా వ్యతిరేక జాతీయోన్మాదం రెచ్చగొట్టబడి వున్న పరిస్థితుల్లో నెహ్రూప్రభుత్వం డాంగే ముఠా సహాయంతో సి.పి.ఐ.లోని వామపక్ష నాయకత్వంపైనా, మిలిటెంట్ సెక్షన్‌పైనా దాడిసాగించింది. దేశవ్యాప్తంగా దాదాపు 1000 మంది కమ్యూనిస్టులను జైళ్ళలో కుక్కింది. సి.పి.యస్.యు., డాంగేముఠాలు కలిసే పథకం ప్రకారం సి.పి.ఐ. ని చీల్చడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసాయి. తరువాతి కాలంలో సి.పి.యమ్.ని ఏర్పాటుచేసిన నాయకులంతా గ్రేట్ డిబేట్‌లో చైనాపక్షం వహించినవాళ్ళుగా లెక్కకట్టబడ్డారు. కానీ వాస్తవానికి యీ నాయకత్వం ఎన్నడూ సి.పి.యస్.యు. రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడలేదని గుర్తుంచుకోవాలి. స్టాలిన్‌పైన దాడి వంటి కొన్ని అంశాలపైన మాత్రమే వారు సి.పి.యస్.యు.ని విమర్శించారు. వారిపై రుద్దబడిన యీ "చైనా మార్గీయులు" అన్న ముద్ర మరోవిధంగా వారికి వుపయోగపడింది. సి.పి.ఐ. అవకాశవాద, పార్లమెంటరీ విధానాలతో విసిగిపోయి, విప్లవకర పంథాను కోరుకుంటున్న, చిత్తశుద్ధి కలిగిన కమ్యూనిస్టు కేడరు, దిగువస్థాయి నాయకులు యీ వామపక్ష నాయకత్వంచుట్టూ సమీకృతులయ్యారు. తరువాతి కాలంలో సి.పి.ఐ.(యమ్.యల్) పార్టీ నిర్మాణానికి కృషిచేసిన విప్లవకారులలో చాలామంది వామపక్షం వెంట సమీకృతులయ్యారు.

వామపక్ష నాయకత్వం అంతా జైళ్ళలో వుండగానే, డాంగే ముఠా పార్టీ నిర్మాణాన్నంతా తన వశం చేసుకోవడానికి అన్ని రకాల నీచమైన పద్ధతులకూ పాల్పడింది. రాష్ట్ర కమిటీలను రద్దుచేసింది, ఏర్పాటుచేసింది. వామపక్షపు నాయకులపైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని





పాల్ఘాట్ కాంగ్రెస్‌లో నిజానికి మితవాద, అతివాద, మధ్యేవాద గ్రూపులన్నీ ప్రధాన మౌలికాంశాలపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. 1) భారతదేశ స్వాతంత్ర్యం 2) బూర్జువావర్గ స్వభావం 3) నెహ్రూప్రభుత్వ విదేశాంగ విధానం 4) ప్రణాళికాబద్ధ అభివృద్ధి, ప్రభుత్వ రంగంలో పారిశ్రామికాభివృద్ధి 5) సి.పి.యస్.యు. 20 వ కాంగ్రెస్ నిర్ణయాలు వంటి ముఖ్యమైన అంశాలపైన అన్ని గ్రూపులకూ దాదాపుగా ఏకీభావం వుంది. మిగిలిన ఒకేఒక్క ముఖ్యమైన అభిప్రాయబేధం కాంగ్రెస్‌తో ఐక్యసంఘటన కట్టాలా వద్దా? అది ఎలాంటి ఐక్యసంఘటనగా వుండాలి? అనే సమస్య మాత్రమే. అంటే నిజానికి సి.పి.ఐ. నాయకత్వంలో బలమైన రాజకీయ (రివిజనిస్టు) ఐక్యత ఏర్పడిందనే అర్థం. కానీ కాంగ్రెస్ తరువాత పార్టీ చీలికదిశగా పయనం సాగించింది. 1960 నాటికే పార్టీ చీలిక అంచులకు చేరింది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చీలిక, భారత-చైనా సరిహద్దు వివాదం అనే పరిణామాలు ఈ చీలికకు రాజకీయరంగును పులమడానికి తోడ్పడ్డాయి. సి.పి.ఐ. రాజకీయ దిగజారుడుతనం(డీ జనరేషన్) యొక్క రెండో పార్శ్వమైన నిర్మాణ పరమైన దిగజారుడుతనం సి.పి.ఐ. లోనిఈ చీలికకు ప్రధానకారణం.

ఆంధ్ర థీసిస్‌పైనా, తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంపైనా అజయ్‌ఘోష్, పి.సి.జోషి, డాంగే తదితరులు, పార్టీ హెడ్ క్వార్టర్స్‌బహిరంగంగానే సాగించిన దాడి సి.పి.ఐ.లోని నిర్మాణపరమైన దిగజారుడుతనానికి అద్దంపడుతుంది. తెలంగాణా సాయుధపోరాట విరమణ తరువాత సి.పి.ఐ. రివిజనిస్టు పార్టీగా రాజకీయంగా దిగజారిపోయే క్రమంలోనే, యీ నిర్మాణపరమైన దిగజారుడు తనం కూడా తీవ్రస్థాయికి చేరింది.

పాల్ఘాట్ కాంగ్రెస్‌కు అజయ్‌ఘోష్ సమర్పించిన **"పార్టీ కేంద్రం యొక్క నిర్మాణ పరమైన పద్ధతులు, అలవాట్లు"** అనే నివేదిక పార్టీ ఎదుర్కొంటున్న నిర్మాణపరమైన సంక్షోభాన్ని కొంతవరకూ వెల్లడి చేస్తుంది.

**ముఖ్యాంశాలు:**

***1.*** *"కేంద్ర కమిటీ యొక్క సెప్టెంబరు, నవంబరు సమావేశంలో తలెత్తిన విభేదాలు స్పష్టమైన, నిశితమైన రూపాలు సంతరించుకున్నాయి. చాలా చెడ్డ విషయమేమంటే ఈ విభేదాల వల్ల కొన్ని అభిప్రాయాలు కలిగిన వాళ్లు తమతో విభేదించిన వాళ్లను "పోట్లాడ వలసిన వాళ్లుగా" "ఓడించవలసిన వాళ్ళు" గా చూస్తున్నారు".*

***2.*** *"తీర్మానపు మద్దత్తు దారులకు, వారి వ్యతిరేకులకు(వారు తమను తాము అతివాదులుగాను, "మితవాదులు"గానూ విభజించుకున్నారు) మధ్య తీవ్రమైన రాజకీయ పోరాటం పైనుండి క్రింది దాకా పార్టీ అంతర్గత జీవితంలో ముఖ్యలక్షణమైంది. చాలా రాష్ట్రాలలో పార్టీ రోజువారీ కార్యకలాపాలన్నీ ఆగిపోయి వున్నాయి."*

***3.*** *"పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తడమూ, వాటిని పరిష్కరించాల్సిన అవసరమూ సరియైన నిర్మాణ పద్ధతులను ఖచ్చితంగా పాటించడం యొక్క ప్రాముఖ్యతను తగ్గించకపోగా,*

*మరింత పెంచుతాయి. అయినప్పటికీ, విభేదాలు తలెత్తడం ప్రారంభమైన మరుక్షణం నుంచీ పార్టీ నాయకత్వం విస్మరించింది ఈ మౌలిక సత్యాన్నే"*

*"పార్టీ విధానాలు అన్నీ దాని కార్యకలాపాలకు సంబంధించిన అన్ని అంశాలు (ఏ విభేదాలు లేని చాలా అంశాలతో సహా) చర్చకు పెట్టబడినాయి. పైగా వివాదాస్పద అంశాలు, ఏకాభిప్రాయంవున్న అంశాలు కూడా ఎటువంటి పదజాలంలో కప్పబడ్డాయంటే మెజారిటీ పార్టీ సభ్యులు (ముఖ్యంగా కార్మికవర్గ, రైతాంగ కామ్రేడ్లు) ఈ చర్చల్లో వాస్తవంగా పాల్గొనలేక పోయేవారు. బౌద్ధికంగా వారు అందుకు తగిన వారు కాకపోవడం కాదు, చర్చలు ప్రజాఉద్యమాల ముఖ్య సమస్యలను కేంద్రంగా చేసుకొని జరగకుండా కొన్ని నైరూప్యసాధారణీకరణల చుట్టూ జరిగేవి."*

***5.*** *"ట్రేడ్ యూనియన్ ఉపకమిటీని మినహాయిస్తే ఇతర కమిటీలేవీ పనిచేయలేదు. దీనికి కారణమేంటని విమర్శనాత్మకంగా పరిశీలించడానికిగానీ, వైఫల్యానికి కారణమెక్కడుందని తెలుసుకోవడానికి కానీ ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. వీటన్నిటికీ మించి, పోలిట్‌బ్యూరో సభ్యుల్లో తోటి సభ్యుల పట్లా, వారి పని పట్లా ఉదారవాద వైఖరి వుండేది. ఉపకమిటీ కాని, దాని సభ్యులు కానీ చేసే పని పైన చెకింగ్ వుండేది కాదు. పోలిట్‌బ్యూరో ఎన్నడూ తన సభ్యుల వైఫల్యానికి గానీ, వారి తప్పులకు గానీ, ఎవ్వరినీ విమర్శించలేదు. ......"*

***6.*** *"......ఒక్క పొలిటికల్ బ్యూరో సభ్యుడు కూడా రోజుల తరబడి కేంద్రంలో వుండని సందర్భాలుండేవి. పైగా, ఎక్కువ మంది బ్యూరో సభ్యులున్నప్పుడు కూడా, వాళ్లు ఒక సమిష్టి టీంగా గాక వ్యక్తిగతంగా పని చేసేవారు...... ఏమవుతుందంటే, తత్సంబంధింత బ్యూరో సభ్యుడు ఏం చేశాడో ఇతర సభ్యులకు తెలియకపోవడం వల్ల వాళ్లు మొదటి సభ్యుడు ఇచ్చిన సూచనలు, అభిప్రాయాలకు వ్యతిరేకమైనవివ్వడం జరిగేది."*

*7. "ఈ సంక్షోభం ఎటువంటి స్థితికి చేరుకుందంటే, ఈ రోజు పేరుకు తగిన పార్టీ కేంద్రం లేదు. కేంద్ర (వార, మాస) పత్రికలు, కరపత్రాలు తదితర సాహిత్య ముద్రణ, పంపకం, అఖిల భారత ప్రజాసంఘాల్లో పనిచేసే కామ్రేడ్ల కార్యకలాపాలు, కేంద్రంలో పనిచేస్తున్న కామ్రేడ్ల పని నిర్మాణం కూడా పట్టించుకోకుండా వుండిపోతున్నాయి. దీనివల్ల నిస్పృహ, నిరాశా భావాలు పుడుతున్నాయి.*

*రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగ్గా ఏం లేదు. అక్కడ కూడా సమిష్టి నాయకత్వం అభివృద్ధి కావడం లేదు. క్రియాశూన్యత, నిస్పృహ పెరుగుతున్నాయి. క్రమశిక్షణా భావం సన్నగిల్లుతున్నది. పార్టీ కమిటీల నిర్ణయాలు ఆచరించకుండానే వుండిపోతున్నాయి. బాధ్యతారహితమైన చర్చ పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. పార్టీ ప్రతిష్ట దిగజారుతున్నది."*[24]

### *1957 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం*

1957 అసెంబ్లీ ఎన్నికలలో కేరళలో సి.పి.ఐ. విజయం సాధించింది. ఈ విజయం సి.పి.ఐ. ఆమోదించిన సి.పి.యస్.యు. 20 వ కాంగ్రెస్ తీర్మానాలు సరయినవిగా రూజువుచేసిందని





అయితే యీ తీర్మానాన్ని పశ్చిమ బెంగాల్ స్టేట్ కమిటీ తిరస్కరించింది. పంజాబ్ తటస్థ వైఖరి తీసుకుంది. బీహార్‌లో వామపక్షం యీ తీర్మానాన్ని ఓడించడానికి ప్రయత్నించి విఫలమైంది.

1960 నవంబర్‌లో జరగనున్న కమ్యూనిస్టుపార్టీల ప్రపంచ కాన్ఫరెన్స్‌లో సి.పి.ఐ. అనుసరించవలసిన వైఖరిని సి.ఇ.సి.నే మెజారిటీ ద్వారా నిర్ణయించింది. 81 పార్టీల డిక్లరేషన్‌ను ఆ తరువాత నేషనల్ కౌన్సిల్ ఆమోదించింది.

విజయవాడ కాంగ్రెస్‌లో కూడా సి.పి.యస్.యు.-సి.పి.సి. విభేదాలపై పెద్దగా చర్చ జరగలేదు. 1961 నవంబర్‌లో సి.పి.యస్.యు. 22 వ కాంగ్రెస్ జరిగింది. ఈ కాంగ్రెస్‌లో కృశ్చేవ్ మార్క్సిజం-లెనినిజానికి వ్యతిరేకంగా దాడిని తీవ్రంచేసాడు, అల్బేనియా కమ్యూనిస్టు పార్టీపైన హేయమైన పద్ధతిలో దాడిచేసాడు (అసలు ఆ కాంగ్రెస్‌కు ఆ పార్టీని ఆహ్వానించలేదు). స్టాలిన్‌పైన అత్యంత నీచమైన దాడి సాగించాడు. 1956 లో స్టాలిన్‌పైన దాడి జరిగినప్పుడే సి.పి.ఐ. కేడర్లనుండి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. పార్టీ కేడర్లలో స్టాలిన్‌పట్ల వున్న ప్రేమ, గౌరవాలను దృష్టిలో వుంచుకుని, ఈసారి మళ్ళీ స్టాలిన్‌పై జరిగిన యీదాడి పట్ల అజయ్‌ఘోష్ అసమ్మతి తెలియజేయక తప్పలేదు.

మాస్కోనుండి ప్రతినిధివర్గం తిరిగి వచ్చేసరికే సి.పి.యస్.యు. 22వ కాంగ్రెస్ వైఖరిపట్ల పార్టీలో సర్వత్రా అసమ్మతి వ్యక్తం కాసాగింది. అజయ్ ఘోష్ తెలివిగా యీ విషయంపై అతివాద ముఠాతో ఘర్షణకు దిగలేదు. తాను వ్యక్తిగతంగా సి.పి.యస్.యు. వైఖరిని సమర్థిస్తున్నా, యీ అంశాన్ని నేషనల్ కౌన్సిల్‌లో చర్చకు పెట్టాలంటూ అప్పటికి యీ సమస్యను దాటవేయగలిగాడు.

## చీలిక

1961 చివరికి భారత-చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. సి.పి.యస్.యు.స్పష్టంగానే సి.పి.ఐ. వైఖరిని సమర్ధించసాగింది. అజయ్ ఘోష్ భారత-చైనా సరిహద్దు ఘర్షణలను ఆసరాచేసుకుని సి.పి.సి. పైన దాడి సాగించాడు. 1962 జనవరిలో అజయ్ ఘోష్ చనిపోయాడు. ముఠాకొట్లాటల వలన ప్రధాన కార్యదర్శి ఎన్నిక క్లిష్టమైంది. రాజీమార్గంగా నిబంధనావళిని సవరించి డాంగేను ఛైర్మన్‌గానూ, ఇ.యమ్.యస్. నంబూద్రిపాద్‌ను కార్యదర్శిగానూ ఎన్నుకున్నారు.

1962 అక్టోబర్-నవంబర్‌లలో జరిగిన భారత-చైనా యుద్ధంలో సి.పి.యస్.యు. మొదట తటస్థ వైఖరి తీసుకుంటున్నానని ప్రకటించింది. (భారత సేనలు దురాక్రమణకు సన్నాహాలు చేస్తున్నాయంటూ అక్టోబర్‌లో చైనా ప్రభుత్వం రష్యాకు తెలియజేసింది. చైనా చెప్పింది నిజమేనని సోవియట్ అధికారులు కూడా రూఢి చేసారు.) సి.పి.ఐ. చైనాను దురాక్రమణదారుగా పేర్కొంది. సి.పి.యస్.యు. కూడా చైనా దురాక్రమణకు పాల్పడిందని ప్రకటించింది, ఆ తరువాతి కాలంలో భారతదేశానికి సైనిక సహాయం కూడా అందించింది. యుద్ధం సందర్భంగా

రద్దుచేసుకోవడం, చైనానుండి సాంకేతిక నిపుణులను వెనక్కి పిలవడం వంటి చర్యలద్వారా సి.పి.యస్.యు. సి.పి.సి.ని లొంగదీయాలని చూసింది. కానీ, సి.పి.ఐ. మాత్రం వీటన్నింటినీ ఆ రెండుదేశాల ద్వైపాక్షిక సమస్యలుగానే చూసింది. ఎంతో ఓపికగా అంతర్జాతీయ చర్చ సాగిస్తూ వచ్చిన సి.పి.సి. మొట్టమొదటిసారిగా ఏప్రిల్ 1960లో కృశ్చేవ్ రివిజనిజంపై బహిరంగ సైద్ధాంతిక చర్చ చేసింది. రెడ్ ఫ్లాగ్‌లో అది "లెనినిజం వర్ధిల్లాలి" అనే వ్యాసాన్ని ప్రచురించింది. కృశ్చేవ్, తాను అనుసరిస్తూవచ్చిన బ్లాక్‌మెయిల్ ఎత్తుగడలు నిష్ఫలమని గుర్తించి, బహిరంగమైన విచక్షణారహితమైన దాడికి దిగాడు. జూన్1960 లో రుమేనియా పార్టీ కాంగ్రెస్ సందర్భంగా, బుఖారెస్ట్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీల సమావేశంలో కృశ్చేవ్, చైనా "మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నది" అంటూ, దుష్ప్రచారం సాగించాడు. భారత చైనా సరిహద్దు వివాదంలో అది "పచ్చి జాతీయవాద" విధానాన్ని అనుసరిస్తున్నది అంటూ దాడి చేసాడు. భారత ప్రతినిధులుగా భూపేష్‌గుప్త, బసవపున్నయ్యలు యీ సమావేశానికి హాజరయ్యారు. వాళ్ళు భారతదేశానికి తిరిగివచ్చిన తరువాతనే మొదటిసారిగా సి.పి.ఐ. నాయకత్వంలో సి.పి.యస్.యు.-సి.పి.ఐ. విభేదాల గురించి చర్చ ప్రారంభమైంది. (అజయ్‌ఘోష్, డాంగేలకు యీ విబేధాలగురించి యింకా ముందే తెలుసును. కానీ తమ "దుస్సాహసికవాద" కామ్రేడ్స్‌తో వాళ్ళు, మాస్కో-పెకింగ్ సంబంధాలను రంగంలోకి తేకుండా, జాతీయ విధానంపైనే పోరాడాలని నిర్ణయం చేసుకున్నారట.)

సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ (సి.ఇ.సి.) కమిటి చర్చల్లో అజయ్‌ఘోష్ కృశ్చేవ్‌ను పూర్తిగా సమర్ధించాడు. మాస్కో-పెకింగ్ గొడవల్లో సి.పి.ఐ. తలదూర్చగూడదని రణదీవె భావించాడు. సుందరయ్య కృశ్చేవ్‌ని ఎంతమాత్రం నమ్మరాదని చెప్పాడు. నంబూద్రిపాద్‌కి రెండు వాదనల్లోనూ లాజిక్ కనబడింది.

"అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ముందున్న కొన్ని సమస్యలు" అనే ముసాయిదా తీర్మానాన్ని సి.ఇ.సి. 1960 సెప్టెంబర్‌లో ఆమోదించింది. ఇది అజయ్ ఘోష్ రూపొందించిన తీర్మానం. వామపక్షపు మైనారిటీ ముసాయిదాను బసవపున్నయ్య, భూపేష్‌గుప్తాలు ప్రవేశపెట్టారు. సుందరయ్య, జ్యోతిబసు, హరికిషన్‌సింగ్ సుర్జిత్‌లు దాన్ని సమర్ధించారు. వామపక్షపు ముసాయిదా యిదమిద్ధంగా స్పష్టమైన వైఖరిని తీసుకోలేక పోయింది. అజయ్‌ఘోష్ డ్రాఫ్టు మెజారిటీదిగా ఆమోదం పొందింది, దానికి 14 ఓట్లు వచ్చాయి. వామపక్ష ముసాయిదాకు 5 ఓట్లు వచ్చాయి. ముగ్గురు ఓటింగ్‌లో పాల్గోలేదు. లెఫ్టిస్ట్‌గా అప్పటివరకూ వుండిన పి. రాంమూర్తి సెంట్రిస్టు నంబూద్రిపాద్‌లూ, జోషి కూడా మెజారిటీ ముసాయిదాను సమర్ధించారు. ఈ ముసాయిదా తీర్మానం సి.పి.యస్.యు.కి పూర్తి మద్దతు తెలిపింది. సి.పి.సి. పైన తీవ్రమైన విమర్శలు చేసింది. ప్రత్యేకించి భారత-చైనా సరిహద్దు వివాదం విషయంలో అది పూర్తిగా నెహ్రూవెనక నిలిచింది. అయితే సి.పి.సి.పై విమర్శలను బహిరంగంగా ప్రకటించలేదు. ఈ తీర్మానం యుద్ధం, శాంతియుత పరివర్తన, జాతీయ విమోచనోద్యమాలు తదితర అంశలన్నింటిపైనా సోవియట్ వాదనలను పూర్తిగా ఆమోదించింది.





సి.పి.ఐ. భావించింది. ఈ ఎన్నికల విజయం సి.పి.యస్.యు. రివిజనిస్టులకు కూడా బాగా ఉపయోగపడింది. ఇది, తానుచెప్పే శాంతియుత పరివర్తనకు ఆచరణాత్మక విజయంగా అది ప్రచారం చేసుకుంది. అతివాదపక్షం యిది తమ కాంగ్రెస్ వ్యతిరేక ఎన్నికల వ్యూహపు విజయంగా భావించింది. అయితే మితవాదపక్షం మాత్రం కాంగ్రెస్‌లోని అభ్యుదయాంశను గుర్తించాలని పట్టుపట్టింది. సి.పి.ఐ.ని ప్రతిపక్షంగా వర్ణించుకోవడమూ, వామపక్ష ఐక్యతను నొక్కిచెప్పడమూ అతివాద సెక్టేరియన్ దృక్పథంగా అది విమర్శించింది. కాంగ్రెస్‌పైన మితవాద పక్షపు యీ అంచనా నేరుగా రివిజనిస్టు సి.పి.యస్.యు.నుండి సంక్రమించినదే. కాగా అతివాద పక్షంగా చెప్పబడే పక్షం కూడా సి.పి.యస్.యు. 20వ కాంగ్రెస్ నిర్ణయాలను ఆమోదించింది. కేరళ ఎన్నికల విజయం తదుపరి పార్టీ నాయకత్వం కేంద్రంలో అధికారానికి దగ్గరి దారి – పార్లమెంటరీ మార్గం గురించి కలలు కనసాగింది. అజయ్ ఘోషే స్వయంగా యీ భ్రమల గురించి యిలా చెప్పాడు: ***"కేరళ విజయం తర్వాత యిక తదుపరి పశ్చిమ బెంగాల్‌లో, ఆంధ్రలో కాంగ్రెస్‌ను కూలదోసి, అటుపిమ్మట క్రమక్రమంగా ఏ గొడవా లేకుండా అధికారాన్ని సాధించవచ్చున్న అభిప్రాయం బలపడుతున్నది. ఏ ఒక్కరూ దీనిని స్పష్టమైన పదజాలంతో వ్యక్తం చేయక పోయినప్పటికీ ఆ సిద్ధాంతాన్ని ఆచరణలో నమ్ముతున్నట్లే చూస్తున్నాం."*** [24]

## 1958 *అమృత్‌సర్ కాంగ్రెస్*

1958 మార్చ్ - ఏప్రిల్ లో అమృత్‌సర్‌లో సి.పి.ఐ. 5 వ కాంగ్రెస్ జరిగింది. రాజకీయ విధానాల నిర్ణయం కోసం గాక, ప్రధానంగా నిర్మాణపరమైన సమస్యలను చర్చించడం కోసమే ఈ అసాధారణ కాంగ్రెస్‌ను పిలవడం జరిగిందని నాయకత్వం పేర్కొంది. ఈ కాంగ్రెస్ నాటికి సి.పి.ఐ. సభ్యత్వం 2,30,000 గా కార్యదర్శి నివేదిక పేర్కొంది. కాంగ్రెస్‌కు హాజరైన ప్రతినిధులలో 67 శాతం కార్మికవర్గేతర, రైతాంగేతర వర్గాలనుండి వచ్చినవారు (మధ్యతరగతి, భూస్వాములు, చిన్న వ్యాపారస్థులు). 72 శాతం కాలేజీ చదువు కలిగినవారు కాగా 78 శాతం 45 ఏళ్ళు పైబడిన వారు.

పాల్ఘాట్ కాంగ్రెస్ నాటికి విప్లవకర ప్రాధాన్యత కలిగిన ప్రధాన రాజకీయ సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పాలి. పాలక వర్గాల స్వభావం, నెహ్రూ ప్రభుత్వ వర్గ స్వభావం, సి.పి.ఎస్.యు. 20వ కాంగ్రెస్ నిర్ణయాలు మొదలైన అంశాలపై దాదాపుగా నాయకత్వమంతా అంతో యింతో రివిజనిస్టు అవగాహనకు చేరుకుంది. కానీ ఫాక్షనలిజంలో కూరుకుపోయిన నాయకత్వం మధ్య విభేదాలు మాత్రం సద్దుమణగలేదు. కాంగ్రెస్‌తో ఐక్యసంఘటన కట్టాలా లేదా, ప్రధానమైన దాడి(ఎన్నికల్లో) కాంగ్రెస్‌పైకి ఎక్కుపెట్టాలా లేక దానిలోని మితవాద ప్రతీఘాతుక సెక్షన్‌పైకి ఎక్కుపెట్టాలా అన్న సమస్యపై నాయకత్వపు కుమ్ములాటలు కొనసాగాయి.

1956 జూలై సి.సి. సమావేశం నుండే పార్టీ నాయకత్వంలోని మితవాదపక్షం, దేశంలో మితవాద, అభివృద్ధి నిరోధక శక్తుల ప్రాబల్యం పెరుగుతున్నందున సి.పి.ఐ. తనదాడిని వారిపైకి ఎక్కుపెట్టాలంటూ తన వాదనను తిరగదోడింది. పాల్ఘాట్ కాంగ్రెస్ తీసుకున్న వైఖరినే కొనసాగించాలనేది మెజారిటీగా వున్న సెంట్రిస్టు, అతివాద ముఠాల వాదన. 1956

లో మోడెస్టా రుబిన్‌స్టీన్ "వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెట్టుబడిదారీయేతర మార్గం" అనే వ్యాసాన్ని రాసాడు (న్యూ టైమ్స్ 5 జూలై మరియు 2 ఆగస్టు 1956). ఆవడి తీర్మానాన్ని కీర్తిస్తూ రుబిన్‌స్టీన్, దీర్ఘకాలమే పట్టవచ్చుగానీ మొత్తానికి భారతదేశం నెహ్రూ ప్రభుత్వ విధానాలద్వారా సోషలిజాన్ని చేరుకోగలుగుతుందని నిర్ధారించాడు. ఈ వ్యాసం సహాయంతో మితవాద పక్షం తన "జాతీయ ఐక్య ప్రభుత్వం"(కాంగ్రెస్‌తో కలిసి) వాదనను తిరిగి ముందుకు తెచ్చింది. అమృత్‌సర్ కాంగ్రెస్‌లో కూడా మితవాద పక్షపు యీ "జాతీయ ఐక్యప్రభుత్వం" వాదన మెజారిటీని సాధించలేక పోయింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ బలహీనపడింది కానీ, కాంగ్రేసేతర మితవాద శక్తులు బలపడ్డాయి తప్ప సి.పి.ఐ., వామపక్షం బలపడలేక పోయాయన్న వాస్తవాన్ని గుర్తిస్తూనే రెండు పక్షాలూ తమ పాత వాదనలనే కొనసాగించాయి. సి.పి.ఐ. వర్గసంకర విధానాలవలనే కాంగ్రెస్ పట్ల విముఖులైన ప్రజలు గత్యంతరంలేక కాంగ్రేసేతర పాలకవర్గ పార్టీల వైపు మొగ్గుతున్నారన్న విషయాన్ని మాత్రం యిరుపక్షాలూ గుర్తించడానికి సిద్ధంకాలేదు.

ఈ కాంగ్రెస్‌కు ముందే కేరళ ఎన్నికలు శాంతియుత పరివర్తనకున్న అవకాశాలకు నిదర్శనమనే వాదన ప్రారంభమయ్యింది. ఈ వాదనకు కొంత వ్యతిరేకతకూడా వచ్చింది. కానీ సీరియస్‌గా చర్చ జరగలేదు. తరువాతి కాలంలో సి.పి.యమ్.గా అవతరించి సి.పి.ఐ. శాంతియుత పరివర్తనకు కట్టుబడినందువలన అది రివిజనిస్టుగా గగ్గోలు చేసింది. వామపక్షం సైతం యీ సమస్యను చేపట్టలేదు. మౌలిక సిద్ధాంత చర్చలపట్ల నిరాసక్తత పార్టీలో పెరిగిపోయిందని ఆ మహాసభ నివేదిక పేర్కొంది.

ఈ కాంగ్రెస్ నూతన నిబంధనావళిని ఆమోదించింది. సి.సి.సభ్యులసంఖ్య 101 గా (అంతకు మునుపెన్నడూ సి.సి.సంఖ్య 38 కి మించలేదు). పి.బి. సంఖ్య 25 గా (అంతకు ముందెన్నడూ పి.బి. సంఖ్య 9 మందికి మించలేదు). కొత్తగా సెక్రెటేరియట్‌ను ప్రవేశపెట్టింది. దీంట్లో ప్రధానకార్యదర్శి కాక, 5-7 వరకూ సభ్యులు వుండవచ్చు. రాష్ట్ర, జిల్లా స్థాయికమిటీల పరిమాణాన్ని కూడా యిలాగే విస్తరింపజేసింది. ఈ మార్పుల లక్ష్యం ప్రజా పునాది కలిగిన పార్టీ నిర్మించడం, నిర్మాణాన్ని పునః శక్తివంతం చేయడం అని నాయకత్వం పేర్కొంది. కానీ రాజకీయ నిర్మాణపరమైన శిథిలత్వం ఎంత లోతుగా విస్తరించిందంటే యీ విన్యాసాలేవీ అప్పటికే యించుమించుగా నిర్వీర్యమైపోయి వున్న నిర్మాణంపై ఎలాంటి ప్రభావాన్ని చూపలేకపోయాయి.

ఈ నిబంధనావళి వివిధ నిర్మాణాల పేర్లను మార్చింది. సెల్‌ను బ్రాంచి గా; సి.సి. ని నేషనల్ కౌన్సిల్‌గా; పి.బి.ని సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ గా మార్చింది.

ఈ నిబంధనావళి సి.పి.ఐ. ***"పూర్తి ప్రజాస్వామ్యం, సోషలిజం కోసం శాంతియుత పద్ధతుల ద్వారా ప్రయత్నిస్తుంది"*** అని పేర్కొంది.

1957 మాస్కో డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ఆమోదించింది.





జాతీయ అత్యవసర పరిస్థితిలో దేశభక్తియుత శక్తులన్నింటిని ఐక్యం చేయడానికి కృషి సల్పేందుకు సి.పి.ఐ. ప్రతినబూనింది.

***"ఏ దేశం నుంచైనా సరే వ్యాపార ప్రాతిపదికన ఆయుధాలు కొనడానికి సిపిఐ వ్యతిరేకం కాదు. అయితే, దేశ రక్షణ బలగాలను పర్యవేక్షించేందుకు విదేశీ వ్యక్తుల దిగుమతిని మాత్రం వ్యతిరేకిస్తుంది."***[32]

సెక్రెటేరియట్ సమావేశాలలోని చర్చలన్నీ ఒక క్రమపద్ధతిలో లీక్ చేయబడుతున్నాయంటూ ముగ్గురు వామపక్ష సభ్యులు రాజీనామా చేసారు. ప్రధాన కార్యదర్శి ఇ.యమ్.యస్., భూపేష్ గుప్త కూడా రాజీనామాలు చేసారుకానీ, మెజారిటీ కోరికపై ఉపసంహరించుకున్నారు.

నెహ్రూ దురాక్రమణ సేనలకు బుద్ధిచెప్పి తమ సరిహద్దులకు చైనా సేనలు తమంతట తామే వుపసంహరించుకున్నాయి. ఆ సందర్భంగా కృశ్చేవ్ పరోక్షంగా చైనా దురాక్రమణకు పాల్పడిందని యిలా స్పష్టం చేసాడు:

***"......చైనా ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించి తన సేనలను ఉపసంహరించుకోవడం మంచిదే. కానీ, చైనీయులు తమ అసలు స్థానాల నుండి అడ్వాన్స్ కాకపోయి వుండడం ఇంకా మంచిది కాదా?"***[33]

యుద్ధాన్ని వుపయోగించుకుని డాంగేముఠా మొత్తంగా పార్టీని నెహ్రూ వెనక నిలబెట్టింది. మొత్తంగా పార్టీ నిర్మాణాన్నంతటినీ తన గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇలా 1962 లో భారత-చైనా సరిహద్దు వివాదం కూడా సి.పి.ఐ. నాయకత్వ ముఠాల మధ్య ముఖ్యమైన వివాదాంశాల్లో ఒకటిగా మారింది.

## గ్రేట్ డిబేట్ - సి.పి.ఐ.

ముఠా కుమ్ములాటల్లో మునిగిపోయిన సి.పి.ఐ. నాయకత్వం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యంత మౌలికాంశాలపై జరుగుతున్న చర్చపై దృష్టి సారించలేదు. మితవాదపక్షం సి.పి.యస్.యుతో పూర్తిగా కుమ్మక్కయి, దానిబంటుగానే ప్రవర్తిస్తూ వచ్చింది. తరువాతి కాలంలో "చైనాపంథా సమర్థకులు" గా, "దుస్సాహసిక వాదులు" గా, "పెకింగ్ ఏజెంట్లు"గా పేరు సంపాదించుకున్న వామపక్షం (సి.పి.యమ్. నాయకత్వం) సైతం మొదట్లో యీచర్చను పట్టించుకోలేదు. సుందరయ్యలాంటి వాళ్ళు ఒకళ్ళిద్దరు కృశ్చేవ్ పట్ల సందేహాలు వ్యక్తంచేసారు కానీ, కృశ్చేవ్ చేస్తున్న రివిజనిస్టు సూత్రీకరణల గురించి లోతుగా ఆలోచించనూ లేదు, స్పష్టంగా ఒక వైఖరి అంటూ తీసుకోనూలేదు సి.పి.యస్.యు. 20 వ కాంగ్రెస్ నిర్ణయాలపైన చర్చపై చొరవ చేయనూలేదు. "శాంతియుత పరివర్తన" పైన సైతం వామపక్షం పెద్దగా చర్చ లేవనెత్తలేదు. పార్టీ మొత్తాన్ని ప్రతిష్టంభనకు గురిచేసిన అభిప్రాయబేధాలలో కృశ్చేవ్ రివిజనిజం ఎన్నడూ ఒక అంశంగా లేనేలేదు.

చైనాకు అణుసాంకేతిక పరిజ్ఞానాన్ని నిరాకరించడం, చైనాతో మిలటరీ ఒప్పందాన్ని

హరికిషన్‌సింగ్ సూర్జిత్‌లు చైనా దురాక్రమణకు పాల్పడదని భావించారు. బహిరంగంగా చైనాది తప్పంటూ ఇంటర్వ్యూ యిచ్చిన అహ్మద్‌పై చర్య తీసుకోవాలని డిమాండు చేసారు. దీన్ని డాంగే, యోగేంద్రశర్మ, యమ్.ఎన్.గోవిందన్ నాయర్, అహ్మద్‌లు వ్యతిరేకించారు. ఇ.యమ్.యస్. నంబూద్రిపాద్ తటస్థ వైఖరి తీసుకున్నాడు. మైనారిటీ చైనాను సమర్థించే వాళ్ళంటూ డాంగే బహిరంగంగా ప్రకటించాడు.

రాజీ తీర్మానాన్ని ఎవరికి తోచిన రీతిలో వారు వ్యాఖ్యానిస్తూ ప్రకటనలు యిచ్చారు. డాంగే సెక్రటేరియట్‌లోని మైనారిటీ చైనాను సమర్థిస్తున్నదంటూ ప్రకటన చేసాడు. చైనా సేనలను మెక్ మోహన్‌లైన్ అవతలకు గెంటేయమని కోరినట్లుగా సెక్రటేరియట్ తీర్మానాన్ని వ్యాఖ్యానించాడు.

1962 ఆగస్టులో హైదరాబాద్‌లో సమావేశమైన నేషనల్ కౌన్సిల్, "సరిహద్దుల రక్షణకోసం తగుచర్యలు చేపడుతూనే చర్చలద్వారా పరిష్కారం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి" కి మద్దతు ప్రకటించింది. వాస్తవానికి నెహ్రూ చర్చల ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించిందే లేదు. అటు సామ్రాజ్యవాదం ప్రేరేపణతో యిటు సోవియట్ రివిజనిస్టుల అండతో చైనాపైన దురాక్రమణకు సన్నాహాలు చేస్తున్నాడు. 1962 అక్టోబర్‌లో భారత్ దురాక్రమణకు దిగడానికి ముందు నెహ్రూ సేనలు దురాక్రమణకు సిద్ధం అవుతున్నాయని సోవియట్ యూనియన్ నిర్ధారించింది. అంతేకాదు, దురాక్రమణే గనుక జరిగితే తాను తటస్థంగా వుండబోనని సోషలిస్టు చైనాను సమర్థిస్తానని కూడా చెప్పింది.

ఈ రాజీ తీర్మానాన్ని ఎవరికి వాళ్ళు తమకు యిష్టమొచ్చిన తీరులో వ్యాఖ్యానించి ప్రకటనలిచ్చారు. సెక్రటేరియట్‌లోని మైనారిటీ చైనాను సమర్థిస్తున్నదని డాంగే పేర్కొన్నాడు. ఆ తీర్మానం చైనా సైన్యాన్ని మెక్ మోహన్ రేఖకు అవతలికి గెంటేయమని కోరుతున్నదని అతడు వ్యాఖ్యానం చేసాడు.

అక్టోబర్ 20 న భారత సేనలు చైనాపై దురాక్రమణకు దిగాయి. యుద్ధం ప్రారంభమైంది. నవంబర్‌లో నేషనల్ కౌన్సిల్ సమావేశమైంది. దేశ రక్షణకు పిలుపునివ్వడం విషయంలో నేషనల్ కౌన్సిల్‌లో పూర్తి ఐక్యత వ్యక్తమైంది.

చైనాపై దుష్ప్రచారం ఆపాలి, బేషరతుగా చర్చలు జరగాలి, పాశ్చాత్య సైనిక సహాయం నిరాకరించాలి, వంటి అంశాలపైన మాత్రమే వామపక్షం పట్టుపట్టింది. "చైనా బహిరంగ దురాక్రమణకు వ్యతిరేకంగా మాతృభూమి రక్షణకై ఐక్యం కండి" అనే మితవాద ముఠా తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది.

చైనా "*శాంతి కూటమికి చెంది, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తూ కొత్తగా గెలుచుకున్న స్వాతంత్ర్యాన్ని సంఘటితపరుచుకోవడంలో మునిగి వున్న ఒక దేశానికి (భారత దేశానికి) వ్యతిరేకంగా ఆశ్చర్య జనకమైన హక్కుల ప్రకటన* (**claims**) *చైనా చేస్తుందని సిపిఐ ఎన్నడూ వూహించలేకపోయింది*"[31] ( ఉల్లేఖన, అదే పుస్తకం, పే. 136) అంటూ ఈ





## *అమృత్‌సర్ కాంగ్రెస్ తరువాతి నుండి విజయవాడ కాంగ్రెస్ వరకు*

అమృత్‌సర్ కాంగ్రెస్ తరువాత నాయకత్వ ముఠాల కుమ్ములాటలు మరింత తీవ్రమయ్యాయి. ఈ కాలంలోనే సి.పి.యస్.యు.-సి.పి.సి. ల మధ్య విభేదాలు, భారత-చైనా సరిహద్దు వివాదం తీవ్రమవుతూ వచ్చాయి. అయితే అవి సి.పి.ఐ. లో ముఖ్యమైన వివాదాంశాలుగా యీకాలంలో మారలేదు.

### *కేరళ వామపక్ష ప్రభుత్వం రద్దు*

నెహ్రూ విదేశాంగ విధానంలో, ఆంతరంగిక విధానాలలో సి.పి.ఐ. ప్రగతిశీలతను చూస్తున్న యీకాలంలో కూడా నెహ్రూ, సి.పి.ఐ. పైన తాను యుద్ధానంతర కాలంనుండి సాగిస్తున్న దాడిని ఆపలేదు. కేరళలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చిననాటి నుండే ఆ ప్రభుత్వాన్ని కూల్చడానికి నెహ్రూ ప్రభుత్వం కుట్రలు పన్నింది. విద్యాబిల్లుపై, భూసంస్కరణల బిల్లుపై కాంగ్రెస్‌పార్టీ "ఆందోళన" చేపట్టింది, "విముక్తి" ఉద్యమం చేపట్టింది, "శాంతిభద్రతల సమస్యను" తానే సృష్టించింది. చివరకు అత్యంత అప్రజాస్వామిక పద్ధతుల్లో 1959 జూలై 31 నెహ్రూ ప్రభుత్వం కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని రద్దుచేసింది. కేరళ తరువాత యిక పశ్చిమబెంగాల్, ఆంధ్ర తదితర రాష్ట్రాలలో గద్దెనెక్కడమే మిగిలిందని పగటికలలు కంటున్న సి.పి.ఐ. నాయకులకు యిది దిగ్భ్రాంతి కలిగించింది.

"*గాంధేయ సాంప్రదాయాల్లో పెరిగిన మన బూర్జువావర్గానికి కొన్ని అసాధారణమైన విలువలు వుంటాయని అప్పుడప్పుడు మనం విశ్వసించడం కద్దు. అందువల్లనే* ***1959*** *జూలై లో మొట్టమొదటిసారిగా కేరళ ప్రభుత్వాన్ని కూల్చివేసినపుడు అది మనకు దిగ్భ్రాంతిని కలిగించిందంటే ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు*"[26] అని అజయ్ ఘోష్ వ్యాఖ్యానించాడు.

ఈ చర్య, తను అనుసరిస్తున్న పార్లమెంటరీపంథా పట్ల, శాంతియుత పరివర్తన పట్ల, నెహ్రూప్రభుత్వం పై తన అంచనా పట్ల సి.పి.ఐ.లో మౌలికమైన పునరాలోచనకు దారితీయవలసింది. కానీ అవకాశవాదంలో పీకలదాకా కూరుకుపోయి, పిడివాదాన్ని నరనరాన జీర్ణించుకున్న నాయకత్వముఠాలు యీ పరిణామాన్ని కూడా తమ స్వీయాత్మక రాజకీయ సూత్రీకరణల మూసల్లోకి యిరికించాయి. కాంగ్రెస్‌లోనూ, బయటా పెరుగుతున్న మితవాద, అభివృద్ధి నిరోధకశక్తులూ, ఇందిరాగాంధీ దీనికి కారణంగా భావించి మితవాదముఠా, నెహ్రూ ప్రభుత్వంతో బలంగా ఐక్యం కావడం అవసరమనే నిర్ధారణకు వచ్చింది. వామపక్షం నెహ్రూపైన మితవాదశక్తుల ప్రాబల్యం పెరుగుతుందన్న తన వాదనను సమర్థించుకోవడానికి దీన్ని వుపయోగించుకుంది. అంతేగానీ, కృశ్చేవ్ శాంతియుత పరివర్తన దివాళాకోరుతనాన్ని యిది బట్టబయలు చేస్తుందని మాత్రం గుర్తించలేదు.

1960 లో కృశ్చేవ్ భారతదేశంలో పర్యటించాడు. నెహ్రూ విదేశాంగ విధానాన్ని, ఆంతరంగిక విధానాలనూ అభివృద్ధి కరమైనవిగా కీర్తించాడు.

కేరళ మధ్యంతర ఎన్నికలలో సి.పి.ఐ. ఓడిపోయింది.

నాయకత్వంలో ముఠా కుమ్ములాటలు తీవ్రమయ్యాయి. 1960 ఫిబ్రవరిలో అజయ్‌ఘోష్ సి.పి.ఐ.లో ఐక్య రాజకీయ అవగాహన కరువయిందని పేర్కొంటూ యిలా వాపోయాడు:

***“నేడు ఐక్య రాజకీయ అవగాహన కరువైంది. ..... సైద్ధాంతికంగా, రాజకీయంగా చెప్పాలంటే మనం ...... మౌలిక ప్రశ్నల్ని దాటవేస్తూ ..... దినదిన గండంగా బతుకు నెట్టుకొస్తున్నాం. ..... తత్ఫలితం ఎటుపడితే అటు కొట్టుకుపోవడం, దిశారాహిత్యం, గందరగోళం ....... గత పన్నెండు సంవత్సరాలలో చాలా సార్లు పరిస్థితుల పట్ల మన అంచనాలు తప్పని తేలాయి. సంఘటనలు మనం ఊహించిన దానికంటే భిన్నంగా రూపుదిద్దుకున్నాయి.”*** [27]

1960 మార్చిలో సెక్రటేరియట్ రాజకీయ పరిస్థితిపై తీర్మానం రూపొందించడానికి ప్రయత్నించింది. రెండు ముసాయిదాలు చర్చకు పెట్టబడ్డాయి.

I. రణదివె, బసవపున్నయ్యలు ప్రతిపాదించిన వామపక్షపు ముసాయిదా: 1) పంచవర్ష ప్రణాళికలు సంక్షోభంలో పడ్డాయి. 2) కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బలమైన పార్టీని నిర్మించాలి. 3) స్వార్థపరశక్తులు సంక్షోభ భారాన్ని ప్రజలపైకి నెట్టివేస్తున్నాయి. 4) నెహ్రూ మితవాదుల వత్తిడికి రోజురోజుకీ లొంగిపోతున్నాడు. 5) విదేశాంగ విధానం రోజురోజుకీ పాశ్చాత్యదేశాల కనుగుణంగా మారుతున్నది.

II. డాంగె, అజయ్‌ఘోష్‌లు ప్రతిపాదించిన ముసాయిదా: 1) ప్రణాళికలు సంక్షోభంలో పడలేదు. భారత ఆర్థికవ్యవస్థా, ప్రపంచ ఆర్థికవ్యవస్థా కూడా అభివృద్ధి చెందుతున్నాయి. 2) జాతీయ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో వుంచుకుని విదేశ ఆర్థిక సహాయాన్ని అర్థంచేసుకోవాలి. విదేశీ సహాయం ఎల్లప్పుడూ దాస్యానికి దారితీయదు. 3) సోవియట్ ఆర్థిక సహాయంకూడా వస్తున్నదని గుర్తుంచుకోవాలి (***“డాలర్లు వస్తున్నాయని మీరెందుకు కంగారు పడతారు? రూబుళ్ళుకూడా వస్తున్నాయి చూడండి”***, అని డాంగె సెలవిచ్చాడు).

ఏప్రిల్‌లో జరిగిన సి.ఇ.సి. సమావేశంలో సెక్రటేరియట్ ఒకే ముసాయిదా రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టడంలో విఫలమైంది. పెరుగుతున్న మితవాద ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి గానూ వామపక్ష ఐక్యతకు రణదివె పిలుపిచ్చాడు. డాంగె అన్ని శక్తులనూ కలుపుకునే ఐక్యసంఘటనకు (కాంగ్రెస్‌తో సహా) పిలుపిచ్చాడు. ఈ రెండు డ్రాఫ్టులకు రాజీ డాక్యుమెంటుగా అజయ్‌ఘోష్ వేరొక డాక్యుమెంట్ ప్రవేశపెట్టాడు. డాంగె ఆర్థిక విశ్లేషణ, రణదివె రాజకీయ విశ్లేషణ ఆధారంగా అజయ్‌ఘోష్ దాన్ని రూపొందించాడు. వామపక్షం చేసిన సవరణలతో అది ఆమోదించబడింది. (దీన్ని వామపక్షం కుట్రగా తరువాత మితవాదపక్షం పేర్కొంది).

సి.ఇ.సి. ఆమోదం పొందిన ఈ డాక్యుమెంటును మేలో జరిగిన నేషనల్ కౌన్సిల్ సమావేశంలో అజయ్‌ఘోష్ ప్రవేశపెట్టలేదు (వద్దని డాంగె వత్తిడి తెచ్చాడు). రెండుపక్షాలూ తాడోపేడో తేల్చుకోవాలనుకోవడంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ ముసాయిదాలను పక్కనపెట్టి వేరొక ముసాయిదాను రూపొందించాలని సమావేశం నిర్ణయించింది. ఆరవ కాంగ్రెస్‌కు గానూ





వుద్దేశం లేదని తేల్చాడు.

***“చైనాకంటే సైనికంగానూ, ఆర్థికంగానూ చాలా బలహీనమైన భారతదేశ ప్రభుత్వం వంటిది నిజంగా చైనాపై మిలిటరీ దాడికి దురాక్రమణ కొరకు పూనుకుంటుందని ఎవ్వరూ సీరియస్‌గా భావించజాలరు.” “చైనా అనుసరిస్తున్న మొండి వైఖరి సంకుచిత జాతీయ వాద వైఖరి వ్యక్తీకరణ”.***

***“యుద్ధమంటే ఏంటో నాకు తెలుసు. భారతీయులు చనిపోయారు అంటే చైనా భారత దేశంపై దాడి చేసింది. మనం కమ్యూనిస్టులం, దేశ సరిహద్దులెక్కడున్నాయన్నది మనకు ముఖ్యం కాదు.”*** [30]

**పార్టీ నాయకత్వంలో భిన్నాభిప్రాయాలు :** లాంగ్‌జు సంఘటనవరకూ సరిహద్దు వివాదం గురించి సి.పి.ఐ.లో చెప్పుకోదగిన భిన్నాభిప్రాయాలు లేవు. కానీ లాంగ్‌జు సంఘటన తరువాత ఆగస్టు తీర్మానం స్పష్టంగా ఎవరు దురాక్రమణదారో పేర్కొనలేదనే విమర్శను మితవాద ముఠా బలంగా వ్యక్తంచేసింది. డాంగే, అహ్మద్, ఎ.కె.గోపాలన్‌లు “జాతీయవాద” వైఖరిని అవలంబించాలని భావించారు. ఎలాంటి దురాక్రమణకైనా వ్యతిరేకంగా నిలవడానికి దేశభక్తియుత సంసిద్ధతను వ్యక్తం చేయాలనీ, మెత్తగానే అయినా బహిరంగంగా చైనాను విమర్శించాలనీ భావించారు. పి.రాంమూర్తి, ఎ.కె.గోపాలన్, ఇ.యమ్.ఎస్. నంబూద్రిపాద్‌లు ఎలాంటి దురాక్రమణనైనా ఎదుర్కోవాలని బహిరంగంగానే ప్రకటించారు. అతివాద, మితవాద ముఠాలు రెండూకూడా సారాంశంలో నేషనల్ ఛావనిస్ట్ వైఖరిని చేపట్టాయి.

ఇదిలావుండగా అక్టోబర్ 21 న కాంగ్-కా-పాస్ వద్ద (తూర్పు లడక్) ఇరుసేనల మధ్య ఘర్షణ జరిగింది. ఇరుపక్షాలా ప్రాణనష్టం వాటిల్లింది. సెక్రటేరియట్ యీసంఘటన “అసమంజసం” అని పేర్కొంది, తన “అసమ్మతినీ, ఆగ్రహాన్నీ” వ్యక్తం చేసింది. నెహ్రూ ప్రభుత్వపు ప్రకటనలను పూర్తిగా విశ్వసించింది, కనీసం రెండోపక్షం వాదనను వినే ప్రయత్నంకూడా చేయలేదు.

కృశ్చేవ్ బహిరంగంగానే చైనా పట్టువిడుపులు లేకుండా ప్రవర్తిస్తుందంటూ భారత ప్రభుత్వం వేపు తన సానుభూతిని ప్రకటించాడు. కృశ్చేవ్ ప్రకటనల ఆధారంగా సి.పి.ఐ. నాయకత్వం నెహ్రూకు పూర్తి మద్దతు ప్రకటించడానికి సిద్ధపడింది. బుఖారెస్ట్‌లో, మాస్కో 81 పార్టీల సమావేశంలో కృశ్చేవ్ సి.పి.సి. తనకు వ్యతిరేకంగా సాగిస్తున్న సైద్ధాంతిక పోరాటం విషయమై విరుచుకుపడ్డాడు. చైనాను యుద్ధోన్మాదిగా చిత్రించే ప్రయత్నంచేసాడు.

1961 నవంబర్‌లో అజయ్‌ఘోష్ చైనాను తీవ్రంగా విమర్శిస్తూ ప్రకటన చేసాడు. విజయవాడ మహాసభలో సరిహద్దు వివాదంపై పెద్దగా చర్చ జరగలేదు.

సెక్రటేరియట్‌లో సరిహద్దు వివాదంపై విబేధాలు పెరిగాయి. అహ్మద్, యోగేంద్రశర్మ, గోవిందన్ నాయర్ చైనావాళ్ళే మెక్‌మోహన్ రేఖను అతిక్రమించారని, దురాక్రమణకు పాల్పడ్డారని వాదించారు. అలా అని తీర్మానించాలని పట్టుపట్టారు. భూపేష్‌గుప్త, జ్యోతిబసు, సుందరయ్య,

తహతహలాడుతోంది. కాబట్టి సహజంగానే అజయ్‌ఘోష్ తదితరులు గుడ్డిగా మాస్కోను అనుసరించే వైఖరిని చేపట్టారు. 1960 మే నుండి సోవియట్ యూనియన్, సామ్రాజ్యవాదుల ప్రేరణతో దురాక్రమణకు సిద్ధపడుతున్న భారతదేశాన్నీ, సోషలిస్టు చైనానూ ఒకే గాటినకట్టి భారత-చైనా సరిహద్దు వివాదంలో తటస్థ వైఖరి తీసుకోసాగింది. కాలింఫాంగ్ గురించి ప్రస్తావించడం మానేసింది. సి.పి.ఐ. సి.ఇ.సి. మే సమావేశంలో కాలింఫాంగ్ లామా తిరుగుబాటు కేంద్రంగా వుపయోగపడుతుందన్న తన తీర్మానాన్ని తిరగదోడి తద్వ్యతిరేకంగా తీర్మానించింది.

ఇదిలావుండగా 1959 జూలై లో కేరళ ప్రభుత్వం రద్దుచేయబడింది. ఆ వెనువెంటనే సోవియట్ యూనియన్ భారత దేశానికి 350 మిలియన్ రూబుళ్ళు (3,000 మిలియన్ల రూపాయల) అరువు మంజూరు చేసింది. సి.పి.ఐ. కక్కలేక మింగలేక సతమతమయ్యే పరిస్థితి నెదుర్కొంది.

కేరళ ప్రభుత్వం రద్దు తరువాత యిక ప్రభుత్వం తనపైన పెద్దెత్తున విరుచుకు పడుతుందని పార్టీ నాయకత్వం భయపడసాగింది. భారత-చైనాల మధ్య సంబంధాలు మరింత దిగజారితే పార్టీ పై దాడి మరింత తీవ్రమవుతుందని ఆందోళన చెందసాగింది. నిగ్రహం పాటించవలసిందిగా చైనాను కోరసాగింది. నెహ్రూ చైనాకు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ కూడా, భారతదేశంలోని ప్రతీఘాతుకులకూ నెహ్రూకూ మధ్య తేడాను చూడాలనీ, చౌ-ఎన్-లై, నెహ్రూల మధ్య చర్చలు జరగాలనీ అది కోరింది. ఆగస్టులో సి.పి.సి.కి రాసిన లేఖలో సి.పి.ఐ.యిలా పేర్కొంది:

*"చైనాకు వ్యతిరేకంగా క్రమంగా బలం పుంజుకుంటున్న ప్రచారం భారత విదేశాంగ విధానానికి, భారత–చైనా మైత్రికి, భారత కమ్యూనిస్టు పార్టీకి కూడా వ్యతిరేకమైనది. ప్రస్తుత విభేదాల కొనసాగింపు, తీవ్రతరమవటం, భారత విదేశాంగ విధానాన్ని తీవ్ర ప్రమాదంలో పడవేసి, మితవాదపక్షం భారత దేశాన్ని అమెరికా వైపు తీసుకెళ్ళడానికి సహాయపడతాయి, భారత కమ్యూనిస్టు పార్టీ పై దాడికి సహాయం చేస్తాయి."*[29]

సెప్టెంబర్ 8 న లాంగ్‌జు సంఘటన జరిగింది. భారత సేనల కవ్వింపు వలన జరిగిన సంఘటన యిది. దీనితో పార్టీ నాయకత్వం బెంబేలెత్తి పోయింది. భారత-చైనాల మధ్య యుద్ధమేవస్తే తన పరిస్థితిని తలచుకొని తల్లకిందులైంది. మాస్కో సహాయాన్ని అర్థించింది. టాస్ వార్తాసంస్థ లాంగ్‌జు సంఘటనపట్ల విచారాన్ని వ్యక్తంచేసింది. రెండుదేశాల మధ్య ఘర్షణల్లో తాను తటస్థంగా వుంటున్నానని పరోక్షంగా చెప్పింది. ఇలా చైనానూ, భారతదేశాన్ని ఒకేగాటనకట్టి మాట్లాడటం నెహ్రూకు చాలా బలాన్నిచ్చింది.

టాస్ ప్రకటన పూర్తిగా సరయిందని అజయ్‌ఘోష్ సమర్థించాడు. ఇటు భారత దేశానికి గానీ, అటు చైనాకు గానీ దురాక్రమణ తలంపు లేదంటూ మరోసారి ప్రకటించాడు.

సెప్టెంబర్ 30 న కృశ్చేవ్, చైనా ***" పెట్టుబడిదారీ విధానపు స్థిరత్వాన్ని బలప్రయోగం ద్వారా పరీక్షించ చూస్తున్నది"*** అంటూ విమర్శించాడు. తైవాన్ సమస్యపైనా, భారత-చైనా సరిహద్దు వివాదంలోనూ చైనాది మొండి వైఖరిగా పేర్కొన్నాడు. భారత దేశంకు దురాక్రమణ





డాక్యుమెంట్లు రూపొందించడానికి రెండు కమిషన్లు నియమించబడ్డాయి.

**మాస్కో డిక్లరేషన్:** 1960 నవంబర్‌లో 81 దేశాల కమ్యూనిస్టు పార్టీల సమావేశం జరిగింది. మాస్కో డిక్లరేషన్ వెలువడింది. ఈ డిక్లరేషన్‌ను నేషనల్ కౌన్సిల్ ఆమోదించింది. ఈ డిక్లరేషన్‌లో సి.పి.యస్.యు.వత్తిడితో, వెనుకబడిన దేశాలు సోషలిజానికి పరివర్తనచెందే క్రమంయొక్క ఒకరూపంగా "నేషనల్ డెమోక్రటిక్ స్టేట్" అన్న భావన ప్రవేశపెట్టబడింది. ప్రత్యేకించి బూర్జువావర్గం అలీన విధానాన్ని అవలంబిస్తూ, ప్రగతిశీల పాత్రను నిర్వహిస్తుండే శాంతిమండలంలోని దేశాలకు రాజకీయ ఆర్థిక సహాయం అందించాలని మాస్కో డిక్లరేషన్ పేర్కొంది. ఈ "నేషనల్ డెమోక్రటిక్ స్టేట్" భావనను సి.పి.సి. మొదటినుండీ వ్యతిరేకిస్తూ వచ్చింది. రాజీ డిక్లరేషన్ కాబట్టి దానిని అది ఆమోదించవలసి వచ్చింది. కానీ భారతదేశంవంటి దేశంలో బూర్జువావర్గం ప్రగతిశీలమైనది కాదనీ, దానికి సహాయం యివ్వవలసిన అవసరం లేదనీ సి.పి.సి. స్పష్టం చేసింది.

అసలీ "నేషనల్ డెమోక్రటిక్ స్టేట్" అన్నభావన సి.పి.ఐ. సృష్టేననీ, 1956 పాల్ఘాట్ కాంగ్రెస్ నుండీ సి.పి.ఐ. రూపొందిస్తూ వస్తున్న భావనేననీ మోహిత్‌సేన్ అభిప్రాయం.

సి.పి.ఐ. లోని మితవాదపక్షం యీ "నేషనల్ డెమోక్రటిక్ స్టేట్" భావన సహాయంతో తనపాత వాదనలే ముందుకు తెచ్చింది. వామపక్షం "పీపుల్స్ డెమోక్రసీ" కోసం కార్మికవర్గం ప్రధానపాత్ర నిర్వహించే "నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్" నిర్మించాలని పిలుపిచ్చింది.

మొత్తానికి నేషనల్ కౌన్సిల్‌లో మితవాదపక్షం తన కార్యక్రమం, రాజకీయ తీర్మానం ముసాయిదా డాక్యుమెంట్లు రెంటికీ మెజారిటీ సంపాదించుకోగలిగింది. అయితే ఆరవ కాంగ్రెస్‌కు ముందు రెండు పక్షాల డాక్యుమెంట్సునూ క్రిందివరకూ చర్చకు పెట్టాలని నిర్ణయించబడింది.

## *1961 విజయవాడ కాంగ్రెస్*

1961 ఏప్రిల్ 9-16 తేదీలలో ఆరవ కాంగ్రెస్ విజయవాడలో జరిగింది. ఈ కాంగ్రెస్‌లో సి.పి.యస్.యు. సి.సి. సెక్రటరీ మిహాయిల్ సుస్లొవ్ చురుకైన పాత్ర నిర్వహించాడు. మితవాద పక్షం తరపున కాంగ్రెస్‌లో జోక్యం చేసుకున్నాడు. అయినప్పటికి డాక్యుమెంట్లపై ఏకాభిప్రాయం కుదరలేదు. చివరికి నేషనల్ కౌన్సిల్ ఏర్పాటుపైన కూడా తీవ్ర అభిప్రాయబేధాలు తలెత్తాయి. రెండు పక్షాలూ నిర్మాణాన్ని చేజిక్కించుకోవడం కోసం ఎత్తులు, పైఎత్తులు వేయసాగాయి. చీలిక తప్పదనే అందరికి అనిపించింది. అయితే అప్పుడు చీలిపోవడానికి ఎవరూ సిద్ధంగాలేరు. చివరికి కార్యక్రమం, రాజకీయ తీర్మానం డాక్యుమెంట్లను ఆమోదించకుండానే, రాజకీయ సమస్యలను వాయిదా వేయడంద్వారా చీలిక తాత్కాలికంగా నివారించబడింది. రానున్న ఎన్నికల ఎత్తుగడలకు సంబంధించి మాత్రం కాంగ్రెస్ తీర్మానం చేయగలిగింది.

నేషనల్ కౌన్సిల్ సి.ఇ.సి.,సెక్రటేరియట్‌లను ఎన్నుకుంది కానీ, వాటిలో సుందరయ్య, జ్యోతిబసు, హరికిషన్‌సింగ్ సుర్జిత్‌లు చేరలేదు.

విజయవాడ కాంగ్రెస్‌లో రాజీద్వారా ఏర్పడిన తాత్కాలిక శాంతి ఎంతోకాలం నిలవలేదు. 1961 చివరి నెలలో భారత-చైనా సరిహద్దులలో ఉద్రిక్తత పెరిగింది. ఘర్షణలు జరగసాగాయి. చివరికి 1962 అక్టోబర్-నవంబర్‌లో నెలరోజుల యుద్ధంగా యీ వివాదం మారింది. భారతదేశం చైనాపై జరిపిన దాడిని తిప్పికొట్టిన తరువాత చైనాసేనలు తమ భూభాగంగా తాము చెబుతున్నంత వరకూ తమంతట తాముగానే రిట్రీట్ అయ్యాయి. 1961 చివరినుండి సి.పి.ఐ. అంతర్గత పోరాటంలో సరిహద్దు వివాదం కూడా ఒక అంశంగా మారింది.

## భారత - చైనా సరిహద్దు వివాదం

భారత-చైనాల మధ్య సరిహద్దు వివాదం 1962 అక్టోబర్ -నవంబర్ యుద్ధానికి దారితీసింది. సామ్రాజ్యవాదులు తయారుచేసిన మ్యాపులు కావడంవలనా, వివాదాస్పదమైన భూభాగం జనావాసంలేని ప్రాంతం కావడం వలనా ఈ సరిహద్దు వివాదాన్ని రెండుదేశాలు చర్చలద్వారా యిచ్చిపుచ్చుకునే ధోరణిలో పరిష్కరించుకోవాల్సి వుండింది. 1954 లో మొదటిసారిగా నెహ్రూ యీవివాదాన్ని లేవనెత్తాడు.

1950 ల మొదట్లో నెహ్రూ సోషలిస్టు దేశాలతో మైత్రికి ప్రాధాన్యతనిచ్చాడు. స్వదేశంలో కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని దెబ్బతీయడం, సామ్రాజ్యవాదులతో బేరసారాల్లో గట్టిస్థానం సంపాదించడం అనే రెండు ప్రయోజనాలు ఆకాలంలో నెహ్రూ విదేశాంగ విధానానికి ప్రాతిపదిక అయ్యాయి. 1954 లో చౌ-ఎన్-లై తో కలసి నెహ్రూ 'పంచశీల' ఒప్పందంపై సంతకాలు చేసాడు. చైనాతో మైత్రికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చాడు.

అయితే 1950 దశాబ్దం చివరి సంవత్సరాలకల్లా చైనాపట్ల నెహ్రూ వైఖరి పూర్తిగా మారిపోయింది. సోవియట్ యూనియన్ రివిజనిస్టు దేశంగా మారడమనే అంశం యిందుకు చాలావరకు కారణమైంది. ఆర్థికంగానూ, మిలిటరీ వ్యూహరీత్యానూ కూడా భారత పాలకవర్గాలతో మైత్రీ సంబంధాలకు సోవియట్ రివిజనిస్టు నేతలు చాలా ప్రాముఖ్యతనిచ్చారు. ప్రత్యేకించి, ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా సి.పి.సి. దృఢమైన వైఖరి తీసుకునేకొద్దీ, సోవియట్ యూనియన్ యీ సరిహద్దు వివాదాన్ని 1) చైనాకు వ్యతిరేకంగా వాడుకునే ప్రయత్నం చేసింది, 2) భారత పాలకవర్గాలతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి ప్రయత్నించింది. దాని మొదటి లక్ష్యం అంతగా నెరవేరకపోయినా, రెండవ లక్ష్యం మాత్రం పూర్తిగా నెరవేరింది. సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదంతో భారత పాలకవర్గాల మైత్రికి యీకాలంలోనే పునాదులు పడ్డాయి.

కృశ్చేవ్ రివిజనిజం విద్రోహానికి గురైన సోషలిస్టు శిబిరంలో విప్లవ శక్తుల నాయకునిగా మిగిలిన చైనాపై భారత పాలకవర్గాలు సామ్రాజ్యవాదంతో కుమ్మక్కయి చేసినకుట్రలను ఖండించడంలో సి.పి.ఐ. నాయకత్వం విఫలమైంది. పాముచావకుండా కర్ర విరక్కుండా వుండే విధానాన్ని అవలంభించాలని అది ప్రయత్నించింది. ఇటు కార్మికవర్గ అంతర్జాతీయతను అటు నెహ్రూపట్ల విధేయతనూ రెంటిని బాలెన్స్ చేయాలని ప్రయత్నించింది. చివరికి పచ్చి



జాతీయోన్మాదంతో కూడిన వైఖరి తీసుకుని, నెహ్రూ దురాక్రమణను నిస్సిగ్గుగా సమర్థించింది. చైనాయే దురాక్రమణకు పాల్పడిందంటూ నెహ్రూకు వంతపాడింది.

టిబెట్‌లోని ప్రతీఘాతుక లామా తిరుగుబాటు (1958-59)కు నెహ్రూ ప్రభుత్వం బహిరంగంగానే సహాయం అందించింది. సరిహద్దులలోని కాలింఫాంగ్‌ను లామాలు తిరుగుబాటు కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగించడాన్ని అనుమతించింది. చైనా దీనికి సహజంగానే తన అసమ్మతిని తెలియజేసింది. "పంచశీల" ఒప్పందానికి విరుద్ధంగా చైనా ఆంతరంగిక వ్యవహారాల్లో భారతదేశ జోక్యాన్ని ఖండించింది. 1959 ఏప్రిల్‌లో లామా తిరుగుబాటు అణచివేయబడింది. భారత ప్రభుత్వం దలైలామాకు రాజకీయాశ్రయం యిచ్చింది. దీనితో రెండుదేశాల మధ్య సంబంధాలు మరింతగా దిగజారిపోయాయి.

ఇండియా, యిలా చైనా ఆంతరంగిక వ్యవహారంలో తలదూర్చడం పొరపాటేనని సి.పి.ఐ. భావించింది. నెహ్రూ, తన యీ విధానం "పంచశీల"ఒప్పందానికి విరుద్ధమని గుర్తించకపోవడం దురదృష్టకరమని అది భావించింది. అయితే భారత దేశపు విదేశాంగ విధానాన్ని మార్చాలని సామ్రాజ్యవాదం చేస్తున్న ప్రయత్నాలను నెహ్రూ ఎదుర్కొంటున్నందుకు సంతోషాన్ని ప్రకటించింది. (సోషలిస్టు చైనాకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద కుట్రల్లో నెహ్రూ భాగస్వామి అవుతున్న సమయంలో సి.పి.ఐ. నాయకత్వంచేసిన విశ్లేషణ యిది!) రెండుదేశాల మధ్య విభేదాలు సృష్టించాలని ప్రతీఘాతకులు ప్రయత్నిస్తున్నారనీ నెహ్రూ విదేశాంగ విధానాన్ని కాపాడుకోవడానికి పూనుకోవాలనీ అది భావించింది. సెప్టెంబర్ 1960 సి.ఇ.సి. తీర్మానం యిలా పేర్కొంది:

***"టిబెట్‌లో విప్లవ ప్రతీఘాతుక తిరుగుబాటు పట్ల భారత ప్రభుత్వ వైఖరి చర్యలు భారతదేశంలో చైనా వ్యతిరేక ప్రచారం చేయడానికి దలైలామాకు ఇచ్చిన సహాయం భారత చైనా మైత్రికి మొదటి తూటు పొడిచింది."[28]***

టిబెట్‌పైన భారత దేశానికి ఎలాంటి దురాశా లేదని చెబుతూ సి.పి.ఐ. భారత ప్రభుత్వం తనకు తెలియకుండానే సామ్రాజ్యవాదపు కుట్రలో భాగస్వామయిందని పేర్కొంది. అయితే చైనా భారతదేశం విషయంలో "విస్తరణవాదం" వంటి మాటలు వాడటంపట్ల అభ్యంతరం తెలియజేసింది.

సోవియట్ రష్యాకూడా మొదట యిదే వైఖరి అవలంభించింది. కాలింఫాంగ్ లామా తిరుగుబాటుదార్లకు కేంద్రంగా వుపయోగపడుతుందంటూ 1959 మార్చ్-ఏప్రిల్ నెలల్లో మాస్కో రేడియో మూడుసార్లు ప్రకటించింది. సి.పి.ఐ. 1959 మార్చ్ సి.ఇ.సి. సమావేశం కూడా అలాగే పేర్కొంది. అప్పటికే సి.పి.ఐ. రష్యా 20 వ కాంగ్రెస్ నిర్ణయాలను ఆమోదించింది. అజయ్‌ఘోష్ తదితర మితవాద నాయకులు మాస్కోతో సన్నిహిత సంబంధాలు నెరపసాగారు. అజయ్‌ఘోష్‌కు సి.పి.యస్.యు., సి.పి.సి. ల మధ్యవున్న సిద్ధాంత రాజకీయ విభేదాల లోతులు కూడా స్పష్టంగా తెలుసును. అప్పటికే సి.పి.యస్.యు. భారత పాలక వర్గాలతో మైత్రికోసం సి.పి.ఐ.ని బలిపశువును చేయబూనుకుంది. సి.పి.ఐ.లోని మితవాద సెక్షను నెహ్రూతో ఐక్యసంఘటనకోసం

*విషయం.”*

అయితే కలోనియల్ థీసిస్ భారత దేశంలో పరిశ్రమల అభివృద్ధిని గుర్తించ నిరాకరించలేదు. కానీ, సామ్రాజ్యవాద ఆధిపత్యం క్రింద జరిగే పారిశ్రామికాభివృద్ధి సర్వతోముఖమైనదిగానూ, స్వతంత్ర మైనదిగానూ వుండదని అది నొక్కిచెప్పింది.

*“భారత దేశం లాంటి గొప్ప వలస దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి అతి కష్టంతో అయినప్పటికీ, చాలా ఆలస్యంగా నైనప్పటికీ ముందుకి పోతుంది. సామ్రాజ్యవాద ఇంగ్లాండ్‌కు, భారత దేశానికి మధ్యనున్న విప్లవకర వైరుధ్యం తీవ్రతరమవుతున్నప్పటికీ ఈ అభివృద్ధి ముందుకు పోతుంది.”*

భారత దేశంలో బ్రిటీషు సామ్రాజ్యవాదం నేడు బూర్జువా వర్గం నుండిగాక, కార్మికోద్యమం నుండి ప్రధాన ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. అందువలన అది, ప్రత్యేకించి విప్లవ పోరాటాలు పెల్లుబుకుతున్నపుడు జాతీయ బూర్జువా వర్గంపై తన ఆర్థికపరమైన పట్టును కొంత సడలించవచ్చును. అంతమాత్రాన అది స్వతంత్రమైన, సర్వతోముఖమైన పారిశ్రామికాభివృద్ధికి దారితీస్తుందనడం పూర్తిగా తప్పు. కమర్షియల్ లేదా దళారీ బూర్జువా వర్గం నేరుగా సామ్రాజ్యవాద ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. కాగా పారిశ్రామిక బూర్జువా వర్గం జాతీయోద్యమంలో ఊగిసలాడుతూ పాల్గొంటుంది. బూర్జువా వర్గంలోని అత్యంత పలుకుబడిగలిగిన విభాగం యిప్పటికే సామ్రాజ్యవాదంతో రాజీమార్గం చేపట్టింది. మరోసెక్షను (స్వరాజ్యవాదులు) కూడా రాజీపడడానికి చూస్తోంది. భారత బూర్జువా వర్గంలోని అన్ని ధోరణులూ రైతాంగపు వ్యవసాయక విప్లవానికి యిప్పటికే ద్రోహం చేసాయి, ఇక భవిష్యత్తులో అవి కేవలం ప్రతీఘాతుక పాత్రనే నిర్వహించవచ్చు.

“ప్రజల వర్గ విప్లవం తక్షణ మైనదిగా, తీవ్రమైనదిగా, వినాశకర మైనదిగా పరిణమించనంతవరకూ, అది యిలా రాజీపడి పోవడమనేది అంతిమ మైనదేమీకాదు” అనికూడా కలోనియల్ థీసిస్ పేర్కొంది - (సైమన్ కమీషన్ వ్యతిరేక పోరాటంలో బూర్జువా వర్గం చురుకైన పాత్ర నిర్వహిస్తుండడాన్ని కొమింటర్న్‌దృష్టిలో వుంచుకున్నది. భారత బూర్జువా వర్గం పట్ల రాయ్ తీసుకున్న వైఖరికన్నా యిది భిన్నమైనది. బూర్జువా వర్గంతో తాత్కాలిక ఒప్పందాలు, పరిమితులతో కూడిన ఐక్యకార్యాచరణను యిది అనుమతిస్తుంది).

అయితే యీచర్చలో పాల్గొన్న వారందరూకూడా తరతమ స్థాయిల్లో యాంత్రికమైన పద్ధతినే అనుసరించారు. కలోనియల్ థీసిస్‌కూడా ప్రధానంగా లెనిన్ థీసిస్ చట్రంలోకి వాస్తవాలను యిరికించే ప్రయత్నమే చేసింది. వలసదేశాల్లో పారిశ్రామికీకరణ స్వభావాన్ని అది సరిగానే విశ్లేషించింది. రాయ్ వాదనలను సరిగానే ఖండించగలిగింది. అయితే బూర్జువావర్గపు సామ్రాజ్యవాదంతో రాజీపడే ధోరణికి కలోనియల్ థీసిస్ కార్మికవర్గ, పీడితప్రజల వర్గపోరాటాలను కారణంగా పేర్కొంది. కాగా రాయ్ సామ్రాజ్యవాదం వలసల్లో పారిశ్రామికీకరణ చేయకతప్పని పరిస్థితుల్లో పడడం వలనా, విప్లవ పోరాటాల వలనా కూడా ఈ రాజీధోరణి తలెత్తిందని చెబుతాడు. ఈ చర్చలో పాల్గొన్న వారెవరూ భారత బూర్జువావర్గం సామ్రాజ్యవాదంతో





ఆందోళనలు లేవనెత్తింది. మొత్తంగా పార్టీని నెహ్రూకు తోకగా మార్చడానికి యింతకాలం అడ్డంగా నిలుస్తున్న వామపక్షాన్ని బహిష్కరించడానికి రంగం సిద్ధంచేసింది. విజయవాడ కాంగ్రెస్‌లో చీలికను నివారించడానికి ప్రయత్నించిన సి.పి.యస్.యు., చీలికకు యిదే సరయిన సమయంగా ఎంచింది.

1962 నుండి వేగంగా జరిగిన యీ పరిణామాలు వేటినీ వామపక్షం తట్టుకోగల స్థితిలో లేదు. నిజానికి వామపక్షముఠాకు ఒక స్పష్టమైన ఐక్య రాజకీయ అవగాహన కూడా లేదు. వారిలో వారికే విభేదాలున్నాయి. 1963 చివర్లో జైళ్ళనుండి విడుదలైన వామపక్ష నాయకులు యిప్పుడు చీలిపోవడం తమకు నష్టంగా భావించి ఐక్యతా ప్రయత్నాలు చేపట్టారు. రాజకీయాల ప్రసక్తే తేకుండా నిర్మాణపరంగా తమ స్థానాన్ని తమకిస్తే ఐక్యతకు తాము సిద్ధమేనని పదేపదే చెబుతూవచ్చారు. అయితే సి.పి.యస్.యు., డాంగే ముఠా అప్పటికే పార్టీ చీలికకు రంగాన్ని పూర్తిగా సిద్ధంచేసాయి. డాంగే ముఠా ఎంతమాత్రం ఐక్యతకు అంగీకరించలేదు. ఫలితంగా 1964 లో సి.పి.ఐ. రెండుగా చీలిపోయింది. 1962-64 మధ్య సి.పి.ఐ.ని చీల్చడానికి సి.పి.యస్.యు., డాంగే ముఠా, నెహ్రూ ప్రభుత్వం సమన్వయంతో పనిచేయడం విశేషం.

## సంక్షిప్త సారాంశం

తెలంగాణా పోరాట విరమణ తరువాత సి.పి.ఐ. చరిత్ర భారత కార్మికవర్గపు, పీడిత ప్రజల నాయకుని స్థానం నుండి రివిజనిస్టు పార్టీగా దిగజారిపోయిన చరిత్ర.

నెహ్రూ దేశంలో కమ్యూనిస్టులపైన తన దాడులను ఏమాత్రమూ సడలించకుండానే సోషలిస్టు పదజాలాన్ని వల్లించడం కొనసాగించాడు. తన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి విధానాలతో తన ప్రభుత్వంపట్ల భ్రమలను కల్పించడంలో సఫలీకృతుడయ్యాడు. కాంగ్రెస్ సోషలిజాన్ని తన లక్ష్యంగా ప్రకటించింది కూడా. సామ్రాజ్యవాదానికి అడుగులకు మడుగులొత్తుతూనే అతడు సామ్రాజ్యవాద వ్యతిరేకి అన్న పేరు సంపాదించుకోగలిగాడు. సోషలిస్టు దేశాలతోటి తన మైత్రి తన అంతర్గత విధానాలు సరైనవని రుజువు చేస్తున్నాయని ప్రచారం చేసాడు. సి.పి.ఐ. మితవాదంలో దిగజారిపోవడానికి చివరికి రివిజనిజంలోకి కొట్టుకుపోవడానికి సంబంధించి కూడా నెహ్రూ నయవంచక దేశీయ, విదేశాంగ విధానాలు ఒక పాత్రను పోషించాయి.

ఈ కాలంలో పార్టీ నాయకత్వం నెహ్రూ ఆంతరంగిక, విదేశాంగ విధానాలలోని ప్రగతిశీలతను కనుగొనడానికి ప్రయత్నించింది. నెహ్రూ ప్రగతిశీల విధానాలను సమర్థించే పేరిట కాంగ్రెస్‌తో వర్గసంకర ఐక్యతను కొనసాగించింది. రివిజనిస్టులుగా దిగజారిపోయిన నాయకులు నెహ్రూ విదేశాంగ, ఆంతరంగిక విధానాలలోని అభ్యుదయాంశ ఎంత అనే విషయమై కలహించారు. నాయకత్వ ముఠాల మధ్య కాంగ్రెస్‌తో ఎన్నికలలో ఐక్యసంఘటన కట్టాలా వద్దా అనేదే ప్రధాన ప్రముఖ విభేదం.

మధురై కాంగ్రెస్ నాటికి పార్టీ కార్యక్రమంలో యింకా మిగిలివున్న విప్లవకర అంశాలను నెహ్రూ ప్రభుత్వ వర్గ స్వభావం, అధికార మార్పిడి వంటి విషయాలను పాల్ఘాట్ కాంగ్రెస్‌లో వదుల్చుకోగలిగారు. పాల్ఘాట్ కాంగ్రెస్ భారత స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. భారత ప్రభుత్వాన్ని దాని నాయకత్వ శక్తియైన బడా బూర్జువా వర్గాన్ని స్వతంత్ర పెట్టుబడిదారీ అభివృద్ధిని కాంక్షిస్తూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలిచేవిగా గుర్తించింది. నెహ్రూ అంతరంగిక, విదేశాంగ విధానాలు రెండూ ప్రగతిశీలమైనవేనని నాయకత్వం ప్రకటించుకుంది. నాయకత్వ ముఠాల మధ్య విప్లవ దశ, విప్లవ పంథా, ఎత్తుగడలు విషయంలో మౌలికమైన రివిజనిస్టు రాజకీయ ఐక్యత ఏర్పడింది. అయితే అదే సమయంలో నాయకత్వ ముఠాల మధ్య తగాదాలు తీవ్రస్థాయికి చేరాయి. కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తు, దానితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పరచడం అన్న సమస్యల రూపంలో యీ ముఠా కొట్లాటలు రాజకీయాల రంగు పులుముకున్నాయి. పార్టీ మొత్తం నిర్వీర్యం కాసాగింది. పార్టీ తీవ్రమైన నిర్మాణపరమైన దిగజారుడుతనాన్ని సంక్షోభాన్ని ఎదుర్కొంది.

ఈ కాలంలోనే నెహ్రూ ప్రభుత్వం కేరళలోని వామపక్ష ప్రభుత్వాన్ని అత్యంత అప్రజాస్వామిక పద్ధతులలో రద్దు చేసింది. ఇది పార్లమెంటరీ పంథాలో కూరుకుపోతున్న నాయకత్వపు కళ్ళు తెరిపించలేదు. పైగా నెహ్రూ పార్టీపై మరింతగా దాడి చేస్తాడనే భయంతో మరింతగా మితవాద వైఖరి చేపట్టేట్లు చేసింది. విజయవాడ కాంగ్రెస్ నాటికి పార్టీ చీలిక అంచులకు చేరుకుంది.

రష్యాలో కృశ్చేవ్ అధికారంలోకి వచ్చాక రివిజనిస్టు సి.పి.ఎస్.యు. సి.పి.ఐ.లోని మితవాద నాయకత్వ ముఠాతో చెలిమి చేసింది. భారత బడా బూర్జువా వర్గంతో మైత్రి తనకు చాలా అవసరమని రివిజనిస్టు సి.పి.ఎస్.యు. భావించింది. అదే కాలంలో అది తన రివిజనిజాన్ని వ్యతిరేకిస్తున్న సి.పి.సి. పట్ల విషంగక్కసాగింది. గ్రేట్ డిబేట్‌లోని మౌలిక రాజకీయ అంశాలు ముఠా కొట్లాటలలో మునిగి తేలుతున్న నాయకత్వంపై పెద్దగా ప్రభావాన్ని చూపలేదు. తరువాతి కాలంలో చైనా మార్గీయులుగా పేరు గడించిన నేటి సి.పి.యమ్. నాయకులు సైతం కృశ్చేవ్ రివిజనిస్టు సిద్ధాంతాలపై చర్చ లేవనెత్తలేదు.

ఇదే కాలంలో భారత చైనా సరిహద్దు వివాదం తలెత్తింది. అమెరికా సామ్రాజ్యవాదపు అండతో, సోషలిస్టు చైనాను చుట్టుముట్టాలన్న సామ్రాజ్యవాద వ్యూహంలో భాగంగా నెహ్రూ చైనాపై కాలుదువ్వాడు. నెహ్రూ దురాక్రమణకు పూనుకున్నప్పటికీ మితవాద నాయకత్వపు ముఠా చైనాను దురాక్రమణదారుగా పేర్కొని దుమ్మెత్తి పోసింది. ఇక వామపక్షంగా పేరుబడ్డ ముఠా కూడా కార్మికవర్గ అంతర్జాతీయతకి తిలోదకాలిచ్చి జాత్యహంకార ధోరణికి గురయింది.

చైనా దురాక్రమణ తరువాత దేశంలో పెరుగుతున్న సంక్షోభ పరిస్థితుల నుండి రక్షణకోసమై నెహ్రూ కమ్యూనిస్టు వ్యతిరేక కాంపెయిన్ ప్రారంభించాడు. మౌలికంగా మితవాద పక్షంతో విభేదించకపోయినా వామపక్ష ముఠా ఎన్నికల్లో నెహ్రూ పట్ల ఏదోఒక మేరకు వ్యతిరేకతను ప్రదర్శించేది. కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తును వ్యతిరేకించేది. నెహ్రూ తన దాడిని వామపక్షంపై



నేషనల్ రివల్యూషనరీ పార్టీని లేదా వర్కర్స్ పెజెంట్స్ పార్టీని భావించాడు. రాయ్ సెక్టేరియన్ వైఖరి నుండి డబ్ల్యు.పి.పి అవసరమని భావిస్తే భారత దేశంలోని సి.పి.ఐ. నాయకత్వం తన మితవాద ఆచరణతో డబ్ల్యు.పి.పి.ని కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యామ్నాయంగా మార్చింది.]

సామ్రాజ్యవాద ఆధిపత్యం క్రిందనే భారత దేశం పారిశ్రామిక దేశంగా అభివృద్ధి చెందుతుందనీ, ఆ క్రమాన్ని సామ్రాజ్యవాదపు నూతన విధానం ప్రోత్సహిస్తున్నదనీ రాయ్ మితవాద వైఖరి తీసుకుంటాడు. ఈ మితవాద వైఖరితో కూడిన యీ "డీకాలనైజేషన్" సిద్ధాంతం ప్రాతిపదికన అతడు సెక్టేరియన్ రాజకీయ నిర్ధారణకు వస్తాడు. జాతీయవిప్లవంలో బూర్జువా వర్గపు పాత్రను పూర్తిగా నిరాకరిస్తాడు. ఈ "డీకాలనైజేషన్" సిద్ధాంతాన్ని తార్కికంగా కొనసాగించినట్లయితే, అది బ్రిటీషు సామ్రాజ్యవాదం భారతదేశానికి స్వచ్ఛందంగానే స్వాతంత్ర్యాన్ని యిస్తుందన్న నిర్ధారణకు దారితీస్తుంది.

ఆరవ కాంగ్రెస్‌కు హాజరైన భారత ప్రతినిధులలో లుహానీ మాత్రమే యీ సిద్ధాంతాన్ని సమర్ధిస్తూ మాట్లాడాడు (అనారోగ్యం వలన రాయ్ యీ కాంగ్రెస్‌కు హాజరుకాలేక పోయాడు). లుహానీ "డీకాలనైజేషన్"ను వివరిస్తూ, "డీకాలనైజేషన్" అనే సూత్రీకరణ బ్రిటీషు సామ్రాజ్యవాదం దానికదే స్వచ్ఛందంగా స్వాతంత్ర్యం యిస్తుందనడం లేదని స్పష్టం చేసాడు. రాయ్ కూడా తరువాతి కాలంలో "డీకాలనైజేషన్" విప్లవాన్ని నిరాకరించడం లేదు సరికదా, మరింత నొక్కిచెబుతున్నదని చెప్పాడు. "డీకాలనైజేషన్" విప్లవ పరిస్థితులను మరింత వేగంగా పరిపక్వం చేస్తున్నదని చెప్పాడు.

రాయ్ డీకాలనైజేషన్ సిద్ధాంతం భారత ప్రజాస్వామిక విప్లవపు భూస్వామ్య వ్యతిరేక లక్ష్యాన్ని గుర్తించనిరాకరిస్తుంది. భూస్వామ్యం వలస పాలనకు దన్నుగా వుండడమేగాక, బడా బూర్జువా వర్గంతో బలమైన మైత్రీ బంధనాలను కలిగి వున్నదని విస్మరిస్తుంది. బ్రిటీషు వలస పాలన కిందే భారత దేశంలో పారిశ్రామికీకరణ జరుగుతున్నదనీ, భారత దేశం పెట్టుబడిదారీ విధానంలోకి ప్రవేశిస్తున్నదనీ అది భావిస్తుంది. వలస, అర్ధవలస దేశాలలోని పారిశ్రామికీకరణను అడ్డుకుంటూ, పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి సంబంధాలను కాపాడుతూ సామ్రాజ్యవాదం పరాన్నభుక్కు జీవితం గడుపుతున్నదన్న లెనినిస్టు అవగాహనకు యిది పూర్తిగా భిన్నమైనది.

## *"డీకాలనైజేషన్" - కొమింటర్న్*

కున్నిసన్ కొమింటర్న్ తరపున అధికారికంగా ఈ "డీకాలనైజేషన్" సిద్ధాంతాన్ని విమర్శించాడు. కాంగ్రెస్ ఆమోదించిన కలోనియల్ థీసిస్ యీ సిద్ధాంతాన్ని యిలా విమర్శించింది:

*"డీకాలనైజేషన్ (వలసల్ని వదిలివేసుకోవడం) పాలసీని అమలు చేస్తున్నామంటూ వలసల స్వేచ్ఛాభివృద్ధి కొరకు సహకారం గురించి సామ్రాజ్యవాదులు వారి తొత్తులు వాగుతున్న వాగుడంతా వాళ్ళ అబద్ధాలను కాక ఇంకే దానిని చూపించదు. సామ్రాజ్యవాద దేశాలలోని వలస దేశాలలోని కమ్యూనిస్టులకు ఈ అబద్ధాన్ని బహిర్గతం చేయడం చాలా ప్రాముఖ్యమైన*

బ్రిటీషు బూర్జువావర్గానికి జూనియర్ పార్ట్నర్ హోదా భారత బూర్జువావర్గానికి, లభిస్తుంది. వెనుకబడిన వ్యవసాయక దేశమైన భారత దేశం బ్రిటీషు కామన్వెల్త్‌లో భాగంగా వుండే ఆధునిక పారిశ్రామిక దేశంగా మారుతుంది.

భారత దేశంలో పారిశ్రామికీకరణను అడ్డగిస్తున్నంత కాలం జాతీయ బూర్జువా వర్గం సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ వచ్చింది. జాతీయోద్యమానికి చోదకశక్తిగా వుంటూ వచ్చింది. నేడు సామ్రాజ్యవాద విధానంలో వచ్చిన మార్పుకు (వలసల్లో పారిశ్రామికీకరణను ప్రోత్సహించడం) అనుగుణంగానే సామ్రాజ్యవాద వ్యతిరేక విముక్తి పోరాటంలో జాతీయ బూర్జువా వర్గం నిర్వహించే పాత్రకూడా మారుతుంది. అంటే అది సామ్రాజ్యవాదంతో రాజీపడుతుంది.

ఈ "డీకాలనైజేషన్" క్రమానికి (1) పెట్టుబడిదారీ విధానంలోని యుద్ధానంతర సంక్షోభం (2) భారత ప్రజానీకం జాగృతం కావడాలను కారణాలుగా రాయ్ పేర్కొంటాడు. యుద్ధానంతర సంక్షోభం వలన వలసలలో పారిశ్రామికీకరణను చేపట్టడం సామ్రాజ్యవాదానికి తప్పనిసరిగా మారింది. మరోవంక భారత దేశంలో కార్మికులు, రైతాంగం, పీడితప్రజలు సాగిస్తున్న వర్గపోరాటాలు తీవ్రం అవుతున్నాయి. ఈ తీవ్ర వర్గపోరాటాలు జాతీయ బూర్జువా వర్గాన్ని సామ్రాజ్యవాదపు కౌగిలిలోకి నెడుతున్నాయి. అయితే అసలు ముఖ్యమైన విషయమేమిటంటే బ్రిటీషు సామ్రాజ్యవాదం తనస్థానాన్ని పటిష్టం చేసుకోవడం కోసం భారత బూర్జువా వర్గానికి కొన్ని రాయితీలను యివ్వక తప్పడంలేదు. "ఈ రాయితీలు భారత జాతీయ బూర్జువా వర్గం గెలుచుకున్నవి కావు. అవి (అయిష్టంగానే అయినా యివ్వక తప్పని) కానుకలు. అందువలన 'డీకాలనైజేషన్' క్రమమనేది భారత బూర్జువావర్గపు 'డీ రివల్యూషనైజేషన్' కు సమాంతరంగా సాగుతుంది". ఇదీ స్థూలంగా రాయ్ చెప్పే "డీకాలనైజేషన్" సిద్ధాంతం.

బ్రిటీషు దురాక్రమణ భారత దేశంలో పాత సామాజిక వ్యవస్థను విధ్వంసం చేసిందనీ, కానీ పునర్నిర్మాణం మాత్రం అది చేపట్టలేదనీ మార్క్స్ చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాయ్ బ్రిటీషు పాలనకింద పునర్నిర్మాణం కూడా నేడు జరుగుతున్నదని చెబుతాడు. (అది మార్క్స్ అభిప్రాయమని వక్రభాష్యం చెబుతాడు). "బూర్జువా విప్లవం దృష్టినుండి చూస్తే భారతదేశం పైన బ్రిటీషు దురాక్రమణ విశేషమైనది (ఇది మార్క్స్ అభిప్రాయం. దీనికి రాయ్ తన అభిప్రాయాన్ని జోడిస్తాడు). బ్రిటీషు సామ్రాజ్యవాదపు రక్షణ కిందనే బూర్జువా విప్లవంలోని మిగతా భాగంకూడా నేడు జరుగుతున్నది. అయితే, పెట్టుబడిదారీ విధానం క్షీణిస్తున్న నేటి కాలంలో, అది విప్లవ ప్రతీఘాతుకమైనది కావడమే విశేషం".

బూర్జువా వర్గం సామ్రాజ్యవాదంతో కుమ్మక్కయి పోయిందన్న అంచనాలతో రాయ్ మూడు వర్గాల ఐక్యసంఘటనను సూచిస్తాడు. అందుకోసం కార్మికవర్గం, రైతాంగం, మధ్యతరగతులకు ప్రతినిధ్యం వహించే "నేషనల్ రివల్యూషనరీ పార్టీ" ని నిర్మించాలని చెబుతాడు (డబ్ల్యు.పి.పిని దృష్టిలో వుంచుకుని). అయితే ఈ పార్టీకి నాయకత్వశక్తిగా వుండేది మాత్రం కమ్యూనిస్టు పార్టీనే. [ఐక్యసంఘటనలో బూర్జువావర్గానికి స్థానంలేదని చెబుతూ, రాయ్ కాంగ్రెస్‌కి ప్రత్యామ్నాయంగా జాతీయోద్యమానికి నాయకత్వం వహించే సంస్థగా





ఎక్కుపెట్టి వారి నాయకులలో చాలామందిని జైలుపాలు చేసాడు. ఈ పరిస్థితులలో సి.పి.ఎస్.యు. సహాయంతో మితవాద ముఠా మొత్తం పార్టీ నిర్మాణాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించింది. వామపక్ష ముఠా రాజకీయ విభేదాల ప్రస్తావనే లేకుండా నిర్మాణ పరంగా తమ పూర్వ స్థానాలను తమకిస్తే ఐక్యతకు సిద్ధపడిందికానీ మితవాద ముఠా అంగీకరించక పోవడంతో పార్టీ చీలిపోయింది. ఈ చీలికలో గ్రేట్ డిబేట్, భారత చైనా సరిహద్దు వివాదం వంటి అంశాలు చివరి దశలో ముందుకొచ్చినా మౌలికంగా యీ చీలక ముఠా కొట్లాటల ఫలితమే.

## వివరణలు

1. మధురై కాంగ్రెస్ పొలిటికల్ రిజల్యూషన్, పి.పి.హెచ్. డాక్యుమెంట్లు, పే. 290.
2. ఆంధ్ర థీసిస 1953, ఐ.సి.పి. డాక్యుమెంట్లు, పే. 89.
3. అదే పుస్తకం, పే. 91-92.
4. అజయ్ ఘోష్, మోహన్‌రామ్ ఉల్లేఖన, పే. 64.
5. ఉల్లేఖన, ఐ.సి.పి. డాక్యుమెంట్లు, పే. 209.
6. అదే పుస్తకం, పే. 211.
7. సి.సి. తీర్మానాలు, అదే పుస్తకం, పే. 211.
8. అదే పుస్తకం, పే. 379.
9. అదే పుస్తకం, పే. 386.
10. అదే పుస్తకం, పే. 391.
11. న్యూ ఏజ్, డిసెంబర్ 5. 1954, కమ్యూనిజం ఇన్ ఇండియా, ఉల్లేఖన, పే. 317.
12. పార్టీ కాంగ్రెస్‌కు నివేదిక, (1956) ఐ.సి.పి. డాక్యుమెంట్లు, పే. 274-275.
13. ఆర్గనైజేషనల్ మెథడ్స్ అండ్ ప్రాక్టీసెస్ ఆఫ్ పార్టీ సెంటర్ (1956), ఐ.సి.పి. డాక్యుమెంట్లు, పే. 305-320.
14. పాల్ఘాట్ కాంగ్రెస్ పొలిటికల్ రిజల్యూషన్, పి.పి.హెచ్. డాక్యుమెంట్లు VIII, పే. 526.
15. అదే పుస్తకం, పే. 537.
16. అదే ప ఉస్తకం, పే. 546.
17. అదే పుస్తకం, పే. 527.
18. అదే పుస్తకం, పే. 533.
19. సి.పి.ఎస్.యు. వ కాంగ్రెస్‌పై, అదే పుస్తకం, పే. 522.
20. అదే పుస్తకం, పే. 510.
21. అదే పుస్తకం, పే. 508.
22. అదే పుస్తకం, పే. 510.
23. హరికిషన్ సింగ్ సుర్జిత్, భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, పే. 69.

24. సం. వి.బి.కార్మిక్, డాక్యుమెంట్స్ 1930-1956, పే. 305-320.
25. ఉల్లేఖన, హరికిషన్ సింగ్ సుర్జిత్, భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, పే. 72.
26. అదే పుస్తకం, పే. 72-73.
27. ఉల్లేఖన, మోహన్‌రామ్, పే. 97-98.
28. అదే పుస్తకం, పే. 81.
29. ఉల్లేఖన, మోహన్‌రామ్, పే. 83.
30. ఉల్లేఖన, అదే పుస్తకం, పే. 136.
31. అదే పుస్తకం, పే. 137.
32. ఉల్లేఖన, అదే పుస్తకం, పే. 144.






### అనుబంధం - I

# "డీకాలనైజేషన్" వివాదం

కొమింటర్న్ ఆరవ కాంగ్రెస్ "కలోనియల్" థీసిస్‌ను చర్చించే సంర్భంగా "డీకాలనైజేషన్" పై సుదీర్ఘమైన, తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఈ చర్చంతా ప్రధానంగా మూడు అంశాలకు సంబంధించినది: 1. పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశలో ప్రవేశించడం ఫలితంగా వలసలలో కూడా పారిశ్రామికీకరణ జరుగుతుందా? 2. వలస, అర్ధవలస దేశాలలో పారిశ్రామిక కార్మికవర్గం పుట్టి, పెరగడం ఫలితంగా జాతీయ విముక్తి విప్లవంలో జాతీయ బూర్జువా వర్గం నిర్వహించే పాత్ర మౌలికంగా ఏదైనా మార్పుకు గురయిందా? ప్రత్యేకించి భారత దేశంలోని జాతీయ బూర్జువావర్గం సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావాన్ని ఏమేరకు కోల్పోయింది ? సామ్రాజ్యవాదంతో అధికారాన్ని పంచుకోవడం కోసం అది ఏమేరకు సామ్రాజ్యవాదంతో కుమ్మక్కవుతున్నది? 3. ప్రత్యేకించి, భారత దేశంలో జాతీయ బూర్జువా వర్గం తిరిగి మరోసారి (1928 నాటి సైమన్ కమీషన్ వ్యతిరేక పోరాటం) సామ్రాజ్యవాదంతో ఘర్షణకు దిగడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

## యమ్.యన్. రాయ్ "డీకాలనైజేషన్" సిద్ధాంతం

ఆరవ కాంగ్రెస్‌కు ముందు భారత దేశంలో యిటీవలి కాలంలో పరిశ్రమలు వేగంగా పెరుగుతుండడం అనే పరిణామాన్ని దృష్టిలో వుంచుకుని, ఒక ముసాయిదా తీర్మానాన్ని తయారుచేయమని కొమింటర్న్ రాయ్‌ని ఆదేశించింది. "డ్రాఫ్ట్ రిజల్యూషన్ ఆన్ కలోనియల్ క్వశ్చన్" (24, మార్చ్ 1928.) ను రాయ్ తయారుచేసాడు. ఈ డాక్యుమెంటులోనే అతడు "డీకాలనైజేషన్" సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

సామ్రాజ్యవాద ఫైనాన్స్ పెట్టుబడి భారతదేశంలోని పారిశ్రామికీకరణకు పాక్షికంగానైనా తోడ్పడుతుందనీ, ఈ పారిశ్రామికీకరణ ఫైనాన్స్ పెట్టుబడికి లాభదాయకమైనది మాత్రమేగాక, మొత్తంగా భారత దేశ అంతర్గత మార్కెట్టు విస్తరించడానికి దారితీస్తుందనీ అతడి భావన. ఆ కాలంలో భారత దేశంలో వేగంగా జరుగుతున్న పారిశ్రామికీకరణ పెట్టుబడి సంచయనం మందగించివున్న ఇంగ్లండులో పెట్టుబడిదారీ విధానం బలపడడానికి తోడ్పడుతుందని వివరించాడు. అందువలన బ్రిటీషు సామ్రాజ్యవాదం, భారత దేశంలో పారిశ్రామికీకరణను అడ్డుకునే తన పాతవిధానాన్ని మార్చుకుందనీ, యిప్పుడది భారత దేశంలో పారిశ్రామికీకరణను ప్రోత్సహిస్తున్నదనీ రాయ్ వాదన.

ఇది క్రమక్రమంగా భారత దేశం "డీకాలనైజ్" కావడానికి దారితీస్తుంది. ఇది భారత దేశపు "పరాధీనత", "అధినివేశ ప్రతిపత్తి" (బ్రిటీషు సామ్రాజ్యవాదంలో భాగం) గా పరిణమించడానికి దారితీస్తుంది. సామ్రాజ్యవాద ఆధిపత్యం క్రింద జరిగే ఆర్థికాభివృద్ధిలో

మొత్తంగా విప్లవకర శక్తులు సమీకృతమయ్యారు. 1969 ఏప్రిల్ 22న సి.పి.ఐ.(ఎమ్.ఎల్.) పార్టీ ఆవిర్భవించింది. రివిజనిస్టు, నయా రివిజనిస్టులతో రాజకీయంగా నిర్మాణపరంగా తెగతెంపులు చేసుకుని తెలంగాణా, నక్సల్బరీ విప్లవ సాంప్రదాయాన్ని ఎత్తిపడుతూ దేశ వ్యాప్తంగా విప్లవ పార్టీ నిర్మాణానికి, భారత ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాల పరిపూర్తికి సి.పి.ఐ.(ఎమ్.ఎల్.) పూనుకుంది.

## వివరణలు

1. ఉల్లేఖన, మోహన్‌రామ్, పే. 222.
2. ఉల్లేఖన, మోహన్‌రామ్, పే. 222.
3. ఉల్లేఖన, మోహన్‌రామ్, పే. 223-224.
4. అదే పుస్తకం, పే. 237





### తొమ్మిదవ అధ్యాయం

# ముసుగు తొలగిన నయా రివిజనిజం

చారు మజుందార్, సుశీతల్‌రాయ్ చౌదరి, సరోజ్ దత్త తదితరులు గ్రేట్ డిబెట్‌లో చైనా పంథాను సమర్థించారు. భారత చైనా యుద్ధంలో భారత దేశం దురాక్రమణదారనీ దీన్ని ఖండించాలనీ స్పష్టమైన వైఖరి తీసుకున్నారు. 1963 నాటికే వారొక వామపక్ష రాజకీయ గ్రూపుగా వ్యవహరిస్తూ వచ్చారు. పార్టీ చీలిపోయినప్పుడు వారుకూడా సి.పి.ఐ.(ఎమ్) లోనే వున్నారు. అలాగే దేశ వ్యాప్తంగా సి.పి.ఐ.లో వున్న విప్లవకర శక్తులలో అత్యధిక భాగం సి.పి.ఐ.(ఎమ్)లో సమీకృతమయ్యాయి. అందువలన సి.పి.ఐ.(ఎమ్) అగ్రనాయకత్వం రివిజనిస్టు నాయకత్వమే అయినా, సి.పి.ఐ.(ఎమ్) ఏర్పాటు జాతీయ, అంతర్జాతీయ రివిజనిజాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు విప్లవకారులు సమీకృతం కావడానికి తోడ్పడింది. సి.పి.ఐ.లో రెండు అవకాశవాద నాయకత్వ ముఠాల మధ్య పోరాటంగానే ప్రధానంగా వుండిన అంతర్గత పోరాటం సి.పి.ఐ.(ఎమ్) ఏర్పాటుతో ముగిసిపోయింది. అది, జాతీయ అంతర్జాతీయ విప్లవ మౌలిక సమస్యలపైన జరిగే విప్లవకర రెండు పంథాలమధ్య పోరాటంగా మారసాగింది. అందువలన సి.పి.ఐ.(ఎమ్) పుట్టటంతోనే దాని రివిజనిస్టు నాయకత్వం ఎదుర్కొన్న ప్రధానసమస్య, తాను నాయకత్వం వహిస్తున్న పార్టీలో అతి ముఖ్యమైన భాగంగా వున్న విప్లవకర విభాగమే అయింది. దేశ వ్యాప్తంగా యీ విప్లవ శక్తులు ఒక నిర్మాణంగా సమీకృతులు కాలేదు కానీ, సి.పి.ఐ.(ఎమ్) రివిజనిస్టు నాయకత్వానికి ప్రతిచోటా పక్కలో బల్లెంగా తయారయ్యారు.

చీలిక తరువాత పార్టీ నిర్మాణం, యంత్రాంగం అంతా సి.పి.ఐ.కి పోగా, సి.పి.ఐ.(ఎమ్) కు మిలిటెంట్ కాడరు, దిగువస్థాయిలోని విప్లవకర నాయకత్వమూ ప్రధానంగా మిగిలాయి. అందువలన తొలి రోజుల్లో సి.పి.ఐ.(ఎమ్) రివిజనిస్టు నాయకత్వం కూడా విప్లవకరంగా కనబడడానికి ప్రయత్నించక తప్పలేదు. సి.పి.ఐ.ది పార్లమెంటరీ పంథాగా, తనది విప్లవ పంథాగా అది పదేపదే ప్రకటించింది. ఒకపక్క గ్రేట్ డిబెట్‌పైన చర్చను వాయిదా వేస్తూనే, మరోపక్క అంతర్జాతీయ ఉద్యమంలో సి.పి.సి. నిర్వహిస్తున్న విప్లవ కరమైన పాత్రను గుర్తిస్తున్నట్లుగా కనబడడానికి ప్రయత్నించింది. అయితే అదే సమయంలో అది పార్టీని పూర్తిగా పార్లమెంటరీ పంథాకు నడిపింది. సి.పి.ఐ.(ఎమ్), సి.పి.ఐ.తో పోటీపడి మరీ ఎన్నికల పోరాటంలో తలమునకలయింది. విప్లవ వాగాడంబరం, మౌలిక సైద్ధాంతిక రాజకీయ సమస్యలను దాటవేయడం, కార్యాచరణను ఎన్నికలకు పరిమితం చేసి వర్గపోరాటాన్ని నీరుగార్చడం అనేది సి.పి.ఐ.(ఎమ్) రివిజనిస్టు నాయకత్వం తొలిరోజుల్లో అనుసరించిన ఎత్తుగడ.

### *తెనాలి సదస్సు*

సి.పి.ఐ. నుండి చీలిపోయిన వామపక్ష నాయకులు వెంటనే తెనాలిలో సి.పి.ఐ. సదస్సుజరిపారు. చీలికకు ముందే బసవ పున్నయ్య తయారుచేసిన కార్యక్రమం ముసాయిదాను

ఆ సదస్సులో ప్రవేశపెట్టారు. అయితే అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో నడుస్తున్న గ్రేట్ డిబేట్ పైన ఎలాంటి డాక్యుమెంటూ ప్రవేశపెట్టలేదు. నాయకత్వ ముఠా కొట్లాటలలో భాగంగా ఏర్పడిన ఐక్యతే ప్రధానంగా వుండిన యీ 'వామపక్షం'లో గ్రేట్ డిబేట్‌కు సంబంధించి ఏకాభిప్రాయంలేదు. రకరకాల ధోరణుల కలగూరగంపలాగా అది వుండింది. పైగా ప్రధాన నాయకత్వానికి తన వైఖరిని బహిరంగంగా స్పష్టంచేసే ధైర్యమూ లేదు. నిజానికి కార్యక్రమంపైన గూడా వారిలో ఏకాభిప్రాయం లేదు. అందువల్లనే కార్యక్రమం ముసాయిదాను కూడా చర్చకు పెట్టిన డాక్యుమెంటుగానే సదస్సు నిర్ణయించింది. ప్రత్యేకించి సి.పి.యస్.యు. 22వ కాంగ్రెస్ తరువాత పార్టీ కేడర్లలో సోవియట్ రివిజనిజంపైనా, సి.పి.ఐ. రివిజనిజంపైనా పెరిగిన అసంతృప్తినీ, పార్టీ విప్లవ పంథాను చేపట్టాలని కోరుతూ పెరుగుతున్న వత్తిడిని దృష్టిలో వుంచుకుని సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వం గ్రేట్ డిబెట్‌పై చర్చను వాయిదా వేసింది. ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త పోరాటంగా మారిన గ్రేట్ డిబేట్‌లో సి.పి.ఐ.(ఎమ్) మౌనం వహించాలని నిర్ణయించింది. రాజకీయ సైద్ధాంతిక సమస్యలను వాయిదా వేసినప్పటికీ, వారప్పటికే "చైనా మార్గీయులు"గా ప్రసిద్ధి చెందడం వలన సహజంగానే సి.పి.ఐ.లోని రివల్యూషనరీ కాడర్లు, దిగువస్థాయి నాయకులు పెద్దెత్తున సి.పి.ఐ.(ఎమ్) చుట్టూ సమీకృతులయ్యారు. నంబూద్రిపాద్, జ్యోతిబసుల వంటి "ఓ మోస్తరు వామపక్ష వాదులను" తమవెనుక నిలుపుకోవడం కోసం కూడా, వారికి రాజకీయ సిద్ధాంత సమస్యలను వాయిదా వేయడమే మార్గంగా తోచింది. తెనాలి సదస్సు కాంగ్రెస్‌కు పిలుపునిచ్చింది.

### *కలకత్తా కాంగ్రెస్ [సి.పి.ఐ.(ఎమ్)]*

1964 అక్టోబర్-నవంబర్‌లలో కలకత్తాలో ఏడవ కాంగ్రెస్ జరిగింది. (సి.పి.ఐ. కూడా హడావుడిగా కాంగ్రెస్ జరపాలని ప్రయత్నించింది. అసలు పార్టీ పేరును కూడా మార్చడం అవసరమేమోనని అది ఆలోచించింది. 1964 డిసెంబర్ 13-23 లలో బొంబాయిలో అది తన ఏడవ కాంగ్రెస్‌ను జరుపుకుంది).

కాంగ్రెస్ నూతన కార్యక్రమాన్ని ఆమోదించింది. (తెనాలి సదస్సులో ప్రవేశపెట్టినది).

* భారత ప్రభుత్వం బడా బూర్జువావర్గం నాయకత్వంలోని బూర్జువా భూస్వామ్య ప్రభుత్వం. (సి.పి.యస్.యు, సి.పి.ఐ.లు చెబుతున్నట్లు జాతీయ బూర్జువా వర్గమూ కాదు; సి.పి.సి., విప్లవకారులు భావిస్తున్నట్లు దళారీబూర్జువా వర్గమూ కాదు).

* భారత దేశంలో ప్రణాళికలు లాభార్జన ధ్యేయంతో, విదేశీ దోపిడీదార్లకు లోబడి అమలవుతున్నాయి.

(ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి దేశ స్వాతంత్ర్యాన్ని సంఘటితం చేస్తున్నదని సి.పి.ఐ. అభిప్రాయం).

* భారత విదేశాంగ విధానం సామ్రాజ్యవాదం పట్ల ఒకవంక వ్యతిరేకతనూ, మరోవంక మైత్రినీ కూడా ప్రదర్శిస్తోంది. (భారత విదేశాంగ విధానం ప్రధానంగా శాంతి, అలీన





ముమ్మరం చేసారు. 1969 ఏప్రిల్ 22 న సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎమ్)ల రివిజనిజాన్ని దిమ్మ తిరిగేలా దెబ్బతీస్తూ గతంలో సి.పి.ఐ. నాయకత్వాన సాగిన వీరోచిత పోరాటాల వారసత్వాన్ని స్వీకరిస్తూ సి.పి.ఐ.(ఎమ్.ఎల్) పార్టీ ఏర్పడింది. మహత్తర తెలంగాణా రైతాంగపోరాటం ఆవిష్కరించిన నూతన ప్రజాస్వామిక విప్లవ పంథా పార్టీ నాయకత్వపు విద్రోహంతో నాడు తెరమరుగై పోయింది. ఆ విప్లవపంథాకు నక్సల్‌బరీ పోరాటం కొత్త వూపిరులూదడమే గాక, ఆ విప్లవపంథా ననుసరించి ప్రజలకు నాయకత్వం వహించగల విప్లవ పార్టీ జననానికి ముఖ్య కారణమైంది కూడా. నక్సల్‌బరీ పోరాటం భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో గుణాత్మకంగా భిన్నమైన నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది.

## సంక్షిప్త సారాంశం

సి.పి.ఐ.(ఎమ్) ఏర్పడినప్పుడు అది విప్లవ పదజాలాన్ని వల్లించింది. మితవాద ముఠా దానికి తగలించిన చైనా మార్గీయులు అన్న బిరుదు కూడా దానికి వుపయోగపడింది. పార్టీ రివిజనిజం పట్ల విసుగెత్తిన కాడర్లు, దిగువస్థాయి నాయకత్వం చీలిక సమయంలో సి.పి.ఐ.(ఎమ్)లోకి వచ్చారు. సి.పి.ఐ.(ఎమ్) సూత్రబద్ధమైన, స్థిరమైన రాజకీయ ఐక్యత ప్రాతిపదికపైన ఏర్పడినది కాదు. అందువలన పుట్టుకతోనే సి.పి.ఐ.(ఎమ్)లో తీవ్రమైన అంతర్గత విభేదాలు తలెత్తాయి. నాయకత్వం మౌలికంగా సి.పి.ఐ.కి భిన్నమైనది కాదు. ఈ విప్లవకర విభాగం అంతవరకు పార్టీ అనుసరిస్తున్న పార్లమెంటరీ, వర్గసంకర రాజకీయ పంథాకు పూర్తిగా భిన్నమైనదైన విప్లవకర పంథాను చేపట్టాలనీ, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవ పతాకాన్ని ఎత్తి పట్టి కృశ్చేవ్ రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడాలనీ దృఢ సంకల్పంతో వున్నారు. కావున నయా రివిజనిస్టు నాయకత్వం యీ విభాగాన్ని బుజ్జగింపజేసి క్రమక్రమంగా పార్లమెంటరీ పంథాకు తీసుకురావాలని ప్రయత్నించింది. అందువలన దానికి తన విప్లవ ముసుగును కాపాడుకోవడం అవసరమైంది. సిద్ధాంత రాజకీయ సమస్యలను దాటవేస్తూ మౌలిక సమస్యలపై మౌనం వహిస్తూ కాడర్లను మభ్యపెట్టడానికి అది ప్రయత్నించింది. మాటలలో విప్లవ జపం చేస్తూనే పార్లమెంటరీ పంథాకు పరిమితమైంది.

ఈ పరిస్థితులలో సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వపు నయా రివిజనిజాన్ని బట్టబయలు చేస్తూ నక్సల్బరీ పోరాటం బద్దలైంది. కేరళ, పశ్చిమ బెంగాల్ మంత్రివర్గాలను కాపాడుకోవడమే సర్వస్వంగా భావిస్తున్న నాయకత్వానికి నక్సల్బరీ పోరాటం కొరకరాని కొయ్య అయింది. తెలంగాణా ఆవిష్కరించిన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను తిరిగి వెలుగులోకి తెచ్చిన నక్సల్బరీని రక్తపు మడుగుల్లో ముంచడం ద్వారా సి.పి.ఐ.(ఎమ్) విప్లవ పదజాలం మాటున దాగిన నయా రివిజనిజం బట్టబయలు అయింది. ఇక బహిరంగంగానే సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వం తన రివిజనిస్టు రాజకీయాలను వెల్లడి చెసింది.

నక్సల్బరీ విప్లవ పంథా చుట్టూ పార్టీలోని మిలిటెంట్ కాడర్లు, దిగివస్థాయి నాయకులు

వాయిదావేస్తూ వస్తున్నదో ఆ ముప్పు రానేవచ్చింది కాబట్టి, యిక సి.పి.ఐ.(ఎమ్) రివిజనిస్టు నాయకత్వం తన రాజకీయ వైఖరిని స్పష్టం చేయసాగింది. "డ్రాఫ్ట్ ఫర్ ఐడియలాజికల్ డిస్కషన్" ను రూపొందించింది.

యుద్ధము-శాంతి, శాంతియుత సహజీవనం, శాంతియుత ఆర్థికపోటీ, శాంతియుత పరివర్తన, స్టాలిన్‌పై అంచనా, ప్రజల పార్టీ, ప్రజలందరి ప్రభుత్వం అనే అంశాలపైన మాత్రమే తాను సి.పి.సి. తో ఏకీభవిస్తున్నానని అది ప్రకటించింది. ప్రపంచ విప్లవానికి సంబంధించినటువంటి, వెనుకబడిన దేశాలలో ప్రత్యేకించి భారత దేశంలో విప్లవానికి సంబంధించినటువంటి సి.పి.సి. అంచనాలతో తాను విబేధిస్తున్నానని స్పష్టం చేసింది. సోవియట్ యూనియన్ రివిజనిస్టు, వర్గసంకర విధానాలు అవలంభిస్తున్నా అది సోషలిస్టు దేశమేననీ, పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ అనడం పొరపాటనీ అది పేర్కొంది. సి.పి.యస్.యు.తో కలసి సి.పి.సి. ఐక్య కార్యాచరణ చేపట్టాలని అది కోరింది.

***"అయితే, సి.పి.ఎస్.యు. రివిజనిస్టు నాయకత్వం సోవియట్ ప్రభుత్వం అవలంభిస్తున్న రాజీ, కుమ్మక్కు విధానాలపై మా విమర్శ అది అమెరికా సామ్రాజ్యవాదానికి మిత్రుడనో లేదా ప్రపంచాధిపత్యాన్ని అమెరికా సామ్రాజ్యవాదంతో పంచుకోవడానికి, ప్రపంచంలో పలుకుబడి ప్రాంతాల విభజన కోసం పనిచేస్తుందన్నట్టు అన్వయం ఏ మాత్రం కాదు. అట్లా అంటే అది సోవియట్ యూనియన్‌ను సోషలిస్టు క్యాంపు వెలుపల వుంచడంతో సమానమైంది."[4]***

ఇలా అది యింకా వామపక్ష ముసుగును మిగుల్చుకుంటూనే వెనుకబడిన దేశాల విప్లవ పంథాను, భారత దేశ విప్లవపంథాను తిరస్కరించడమే కాదు, ఏ ఆధునిక రివిజనిజం కమ్యూనిస్టు వుద్యమానికి తక్షణ శత్రువుగా మారిందో ఆ సోవియట్ యూనియన్‌తో మైత్రినీ, ఐక్యకార్యాచరణనూ ప్రబోధించింది.

**బర్ద్వాన్ ప్లీనం:** 1968 ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్ లోని బర్ద్వాన్‌లో సి.పి.ఐ. (ఎమ్) ప్లీనం జరిగింది. నక్సల్‌బరీ వసంత మేఘగర్జనతో దేశ వ్యాప్తంగా నిజమైన విప్లవకారులందరూ నక్సల్‌బరీ పంథా చుట్టూ సమీకృతమౌతున్న సమయంలో ఈ ప్లీనం జరిగింది. నక్సల్‌బరీ రైతాంగపోరాటాన్ని నెత్తురుటేరుల్లో ముంచిన సి.పి.ఐ.(ఎమ్) రివిజనిస్టు నాయకత్వం విప్లవకారులను నిర్మాణ పరంగా దెబ్బతీయడానికి రంగం సిద్ధం చేసింది. ఈ ప్లీనంలో విప్లవకారులు ప్రత్యామ్నాయ డాక్యుమెంట్లు ప్రవేశపెట్టారు. 207 మంది ప్రతినిధులతో జరిగిన యీ ప్లీనంలో విప్లవకారుల ముసాయిదాకు 22 ఓట్లురాగా, సి.సి. ముసాయిదా 185 ఓట్లతో నెగ్గింది. అయితే ఆంధ్ర, కాశ్మీర్ పార్టీలు యీ ముసాయిదా తీర్మానాన్ని తిరస్కరించాయి. బర్ద్వాన్ ప్లీనంతో సి.పి.ఐ.(ఎమ్) విప్లవకారులతో కలసి సాగించిన ప్రయాణం ముగిసిపోయిందని చెప్పవచ్చు.

ఆంధ్ర, కాశ్మీర్ రాష్ట్రాల్లో చీలికవలన సి.పి.ఐ.(ఎమ్) తీవ్రంగా దెబ్బతింది, యు.పి., కేరళలలో కూడా అది గణనీయంగా దెబ్బతినిపోయింది. దేశవ్యాప్తంగానే మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవకారులందరూ రివిజనిజంతో అన్నివిధాలా తెగతెంపులు చేసుకుని కొత్త నిజమైన విప్లవపార్టీని మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం ప్రాతిపదికగా నిర్మించడానికై ప్రయత్నాలు





విధానం, వలసవాద వ్యతిరేకతలతో కూడినదని సి.పి.ఐ. భావన.)

* చైనాను దురాక్రమణదారుగా పేర్కోలేదు. భారతదేశాన్ని కూడా దురాక్రమణదారుగా పేర్కోలేదు. కానీ, భారత చైనా యుద్ధానికి దారితీసిన సరిహద్దు వివాదం, భారత ప్రభుత్వ అలీన విధానం మరింతగా అమెరికా వైపు మొగ్గడానికి తోడ్పడిందని భావించింది. (చైనా దురాక్రమణకు గురైన అత్యంత సంక్షోభ సమయంలోకూడా భారతదేశపు అలీన విధానం దృఢంగా నిలవగలిగిందని సి.పి.ఐ. భావించింది.)

* పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ ద్వారా ఏర్పడే పీపుల్స్ డెమోక్రసీ స్థాపన లక్ష్యం. పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ అంటే "కార్మికవర్గ నేతృత్వంలోని నిజమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక శక్తులన్నీ." (శాంతియుత పద్ధతులద్వారా సాధించబడే నేషనల్ డెమోక్రటిక్ స్టేట్ కోసం నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అనేది సి.పి.ఐ.ని నాదం.)

కాంగ్రెస్, వ్యూహమూ-ఎత్తుగడలు గురించిన తీర్మానాన్ని కూడా ఆమోదించింది. మౌలిక సైద్ధాంతిక రాజకీయ సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న చర్చను కాంగ్రెస్ వాయిదా వేసింది. ఈ విషయమై పార్టీవ్యాప్తంగా చర్చ జరపాలని కాంగ్రెస్ తీర్మానించింది. రివిజనిస్టు నాయకత్వం, కొత్తగా ఏర్పడిన పార్టీపైన తనకు పట్టు ఏర్పడకముందే యీ చర్చను చేపట్టటానికి సిద్ధంగాలేదు. మౌలిక సిద్ధాంత, రాజకీయ సమస్యలను ఎజెండాలోకి తేవడమంటే చీలికను ఎజెండాలోకి తేవడమేనని దానికి స్పష్టంగా తెలుసును. అందుకే కాంగ్రెస్ తీర్మానాన్ని అది అమలు చేయలేదు. (1967 నక్సల్‌బరీ పోరాటం బద్దలైన తరువాత విప్లవకారులు దేశ వ్యాప్తంగా యీచర్చను ఎజెండాలోకి తేవడంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే అది యీ చర్చను చేపట్టింది).

## నయా రివిజనిజం బట్టబయలు

సి.పి.ఐ.(ఎమ్) పుట్టిన తరువాత ఆరు వారాల్లోనే ప్రభుత్వం దానిపైన దేశవ్యాప్తంగా దాడి ప్రారంభించింది. దాదాపు 1000 మందిని జైళ్ళలో కుక్కింది. చైనా మరోసారి దురాక్రమణ జరపబోతున్నదనీ, అదే సమయానికి దేశంలో సాయుధ విప్లవానికి సి.పి.ఐ.(ఎమ్) కుట్ర చేస్తున్నదనీ ప్రభుత్వం ఆరోపించింది. 1964 నాటి యీ అరెస్టులు కూడా 1963లో వలె ఎంపిక చేసుకుని చేసినవే. 'ఓ మోస్తరు వామపక్షవాదుల'యిన జ్యోతిబసు, నంబూద్రిపాద్‌లను ప్రభుత్వం అరెస్టు చేయలేదు. సుందరయ్య అరెస్టుకాగా, నంబూద్రిపాద్ తాత్కాలిక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడు. 1965లో పాకిస్థాన్‌పైన యుద్ధం చేయడానికి ముందే భారత ప్రభుత్వం సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వాన్ని జైళ్లలో పెట్టింది. జైళ్ళలో వున్న బసవ పున్నయ్యలాంటి నాయకులు తాము "పెకింగ్ ఏజెంట్లం" కామని ప్రభుత్వానికి రుజువు చేయడానికి నానాతంటాలు పడ్డారు. హోంమంత్రి నందా తమను సి.పి.ఐ. నుంచి వేరుచేసి చూడ్డం సరికాదనీ, తాము సాయుధంగా విప్లవం చేయగోరుతున్నామని ఆరోపించడం అన్యాయమనీ, తాముకూడా శాంతియుత పరివర్తనకు కట్టుబడి వున్నామనీ విన్నపాలు చేసుకున్నారు.

1965 కేరళ ఎన్నికల్లో సి.పి.ఐ.(ఎమ్) అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీగా అవతరించింది. 1966 జూన్‌లో 17 మాసాల నిర్బంధం తర్వాత సి.పి.ఐ. (ఎమ్) నాయకులంతా విడుదలయ్యాక తెనాలిలో సి.సి. సమావేశం జరిగింది. ఎన్నికల్లో సి.పి.ఐ. ఓటమిపట్ల సి.సి. సంతోషం వెలిబుచ్చింది. దేశంలో సర్వత్రా వ్యాపిస్తున్న సంక్షోభం కారణంగా ప్రజా పోరాటాలు పెల్లుబుకుతుండడాన్ని హర్షించింది. రానున్న సాధారణ ఎన్నికల పోరాటానికి సకల శక్తులనూ సమీకరించడానికి సిద్ధమైంది.

1967 సార్వత్రిక ఎన్నికల్లో కేరళ బెంగాల్‌లలో సి.పి.ఐ.(ఎమ్) నెగ్గింది. 8 రాష్ట్రాల్లో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దేశ వ్యాప్తంగా ప్రజా పోరాటాలు పెల్లుబకసాగాయి. రాజకీయ ఆర్థిక సంక్షోభం విప్లవ పరిస్థితులు వేగంగా పెంపొందడానికి దారితీయసాగింది. ఈ పరిస్థితులను అర్థం చేసుకుంటున్న చారు మజుందార్ నాయకత్వంలోని విప్లవకారులు 1965 నుండే సి.పి.ఐ.(ఎమ్) పార్టీ నాయకత్వాన్ని ధిక్కరించి మరీ విప్లవకర రైతాంగ ఉద్యమ నిర్మాణం కోసం ప్రయత్నాలు చేయసాగారు. కాగా, తనను తాను విప్లవ పార్టీగా వర్ణించుకుంటున్న సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వం మాత్రం పార్లమెంటరీ పంథాలో పూర్తిగా మునిగిపోయింది. కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని కేంద్రంలో స్థాపించడం అన్న లక్ష్యంతో తలమునకలు కాసాగింది. మరోవంక కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలను కాపాడుకోవడం కోసం ప్రజా పోరాటాలకు ద్రోహం చేయడం ప్రారంభించింది. (ప్రజా పోరాటాలెప్పుడూ "శాంతిభద్రతల సమస్యల" నే సృష్టిస్తాయనీ అది తమ మంత్రివర్గాలకు ముప్పనీ 1957 లోనే సి.పి.ఐ.(ఎమ్) నాయకులు నేర్చుకున్నారు).

1967 ఏప్రిల్ సి.సి. సమావేశం "నూతన పరిస్థితి-పార్టీ కర్తవ్యాలు" అనే రాజకీయ తీర్మానాన్ని రూపొందించింది. ఆ తీర్మానం సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వం పార్లమెంటరీ పంథాలో ఎంత లోతుకు కూరుకు పోయిందో స్పష్టం చేస్తుంది.

కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల్లో పాల్గోవడం గురించి అది యిలా చెప్పింది: "*స్పష్టమైన వర్గ పరిభాషలో చెప్పాలంటే, అటువంటి ప్రభుత్వాల్లో మన పార్టీ పాల్గొనడం అనేది కార్మికవర్గమూ దాని మిత్రులూ జనతా ప్రజాస్వామికం కోసం జరిపే పోరాటంలో యింకా యింకా ఎక్కువమంది మిత్రులను సంపాదించుకోవడం కోసం జరిపే పోరాటపు ఒక నిర్దిష్ట రూపం*".[1]

ఆచరణలో ఆ ప్రభుత్వాలను కాపాడుకోవడమనే ఏకైక లక్ష్యంతో అన్ని పోరాటాలనూ వదులుకునే దారి పట్టింది.

*"ప్రస్తుత అభివృద్ధి దశలో మన పార్టీ భవిష్యత్ అంతా ఈ ప్రభుత్వాలను విజయవంతంగా నడపడంతోనూ, వాటిలో మన పార్టీ నిర్వహించే పాత్రతోనూ సన్నిహితంగా ముడిపడివుంది. కాబట్టి, ఈ రెండు కాంగ్రెసేతర ప్రభుత్వాల అంగీకృత కార్యక్రమాలను సమర్థించడానికి, అవి పూర్తిగా అమలు జరిగేట్టు చూడడానికి దేశవ్యాప్తంగా మన పార్టీనంతటినీ కదిలించాలి."*[2]

విప్లవం గురించి ఎంతగా ఊదరగొడుతున్నా తమపార్టీ కూడా సి.పి.ఐ. వలెనే పార్లమెంటరీ





పంథాకే కట్టుబడి వున్నదని చెబుతూ [సి.పి.ఐ.(ఎమ్) ప్రధాన సిద్ధాంతకర్త] బసవపున్నయ్య జైల్లో వుండగా హోంమంత్రి గుల్జారీలాల్ నందాకు యిలా రాసాడు:

*"సరిగ్గా ఈ నూతన అంచనా ఆధారంగానే మేం మా పార్టీ కార్యక్రమంలో సోషలిజానికి శాంతియుత పరివర్తన అన్న కొత్త అంశాన్ని చేర్చాం. ఈ సూత్రీకరణా పాలక వర్గాలు సాధారణంగా చేసే హింసా ప్రమాదానికి వ్యతిరేకంగా సాధారణ హెచ్చరికా సరిగ్గా డాంగేవాదుల కార్యక్రమంలో వున్నటువంటిదే. అటువంటప్పుడిక "నూతన వైఖరి(new orientation)" ని మేం వ్యతిరేకించడం, వేరెవరో దానికి మద్దత్తునిస్తుండడం అన్న ప్రశ్న ఎట్లా ఉదయిస్తుంది? అది పూర్తి దుష్ప్రచారమే."*[3]

సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వపు యీ రివిజనిస్టు స్వభావాన్ని దృష్టిలో వుంచుకునే సి.పి.సి.,1964 (ఏప్రిల్ 14)లో 32 మంది నేషనల్ కౌన్సిల్ సభ్యులు సి.పి.ఐ.నుండి బయటికి వచ్చిన సందర్భంగాగానీ, తెనాలి కన్వెన్షన్, కలకత్తా కాంగ్రెస్‌ల సందర్భంగా గానీ ఎలాంటి వ్యాఖ్యానమూ చేయలేదు. ఆ తరువాత అది, సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వంది "డాంగేలేని డాంగేయిజం" గా పేర్కొంది. 1967 ఏప్రిల్‌లో అది "భారత కమ్యూనిస్టు పార్టీ అనేదేదీ లేదు. కొందరు కమ్యూనిస్టులు మాత్రమే వున్నారు" అని వ్యాఖ్యానించింది.

1965-67 మధ్య నక్సల్‌బరీ ప్రాంతంలో మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానం వెలుగులో రైతాంగ పోరాటాన్ని నిర్మించడానికి చారు మజుందార్ తదితరులు కృషిచేసారు. 1967 మార్చి నాటికి ఈ రైతాంగ పోరాటం గుణాత్మకమైన మలుపు తీసుకుంది. భూస్వాముల చేతుల్లోని భూములను ఆక్రమించాలని రైతాంగం నిర్ణయించింది. సి.పి.ఐ. రివిజనిజానికీ, పార్లమెంటరీ పంథాకూ వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెబుతూవస్తున్న సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వం, తన విప్లవ ముసుగును వదులుకోవాలా? లేక ఢిల్లీ అధికారపీఠానికి రాజమార్గంగా కనబడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలను వదులుకోవాలా? అనే సందిగ్ధ స్థితినెదుర్కొంది. సహజంగానే అది నక్సల్‌బరీ రైతాంగ పోరాటాన్ని అణచివేయాలని నిర్ణయించుకుంది. నక్సల్‌బరీ రైతాంగ సాయుధ పోరాటం, సి.పి.ఐ.(ఎమ్) నాయకత్వం విప్లవ ముసుగును తొలగించింది.

రివిజనిస్టు నాయకుల అంచనా ప్రకారమే ఆనాడు, పార్టీ కేడర్లలో 40% మంది విప్లవకారుల ప్రభావంలో వున్నారు. అందువలన అది విప్లవ శక్తులను నిర్వీర్యం చేయడానికి సకలవిధాలా ప్రయత్నించింది. పార్టీ నిర్మాణాలను తన గుప్పిట్లో వుంచుకోవడానికి అది అన్ని కుయుక్తులకూ పాల్పడింది. ఇదిలావుండగా మావో నాయకత్వాన చైనాలో జరుగుతున్న మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం ప్రపంచ వ్యాప్తంగా విప్లవ పార్టీలకూ, శక్తులకూ నూతనోత్తేజాన్ని కలిగించింది. ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం ఊపందుకుంది. నక్సల్‌బరీ పోరాటం-అది ప్రాతినిధ్యం వహిస్తున్న విప్లవ పంథా, గ్రేట్ డిబేట్, సాంస్కృతిక విప్లవం అన్న మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి దేశంలో మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవకారుల ఏకీకరణ (పోలరైజేషన్) జరగసాగింది.

ఇంతకాలంగా తాను ఏ ముప్పును ఎదుర్కోవడానికి సిద్ధాంత రాజకీయ సమస్యలను

రాజీపడే ధోరణిని దానికి పుట్టుకతోనే సంక్రమించిన స్వాభావిక లక్షణంగా పరిగణించలేదు. భారత బడా బూర్జువావర్గం పుట్టిపెరిగిన చారిత్రక పరిస్థితులనుండి విశ్లేషణను ప్రారంభించలేదు. వలసలు, అర్ధవలసలలోని బడా బూర్జువావర్గం దాదాపు మొత్తంగా పుట్టుకనుండే సామ్రాజ్యవాదంతో సన్నిహితమైన అనుబంధాన్ని కలిగివుందనీ, బూర్జువా వర్గం దళారీ బూర్జువా, జాతీయ బూర్జువా సెక్షన్లుగా విభజించబడి వుందనీ, కాంగ్రెస్ నాయకత్వం యీ బడా దళారీ బూర్జువా వర్గపు ప్రతినిధేననీ కాంగ్రెస్ నాయకత్వం ప్రదర్శిస్తున్నది కేవలం జాతీయ బూర్జువా వర్గపు ఊగిసలాటకాదనీ గుర్తించలేకపోయారు. సామ్రాజ్యవాద ప్రయోజనాలతో మౌలికమైన ఐక్యతను కలిగివుండడం వల్లనే బడా బూర్జువా వర్గం (దాని ప్రతినిధి కాంగ్రెస్) సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని ఆ మౌలిక ఐక్యతకు లోబడివుండే పోరాటంగా కుదించివేసింది. ఆ పరిధిని దాటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం విస్తరిస్తున్న ప్రతిసారీ అది పోరాటాన్ని విరమిస్తూ వచ్చింది. దీన్ని బూర్జువా వర్గం అవతలి పక్షానికి(సామ్రాజ్యవాద పక్షానికి)చేరి పోవడంగా పరిగణిస్తూ వచ్చారు. కానీ వాస్తవానికి భారత బడా బూర్జువా వర్గం పుట్టినప్పటినుండి యిప్పటివరకూ 'అవతలి పక్షం'లోనే వుంది. సామ్రాజ్యవాదం, భారత బడాబూర్జువా వర్గాల మధ్య సంబంధాలను ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు ప్రభావితం చేసిన మాటనిజమే. కానీ పుట్టిన నాటినుండీ దానికి సామ్రాజ్యవాదంతో వుండిన ఆర్థికపరమైన మైత్రీ బంధనాలే దానిరాజకీయ పరమైన రాజీ ధోరణికి లేదా సామ్రాజ్యవాద అనుకూల వైఖరికి పునాది.

అనుబంధం - II

# సి.పి.ఐ. - ఐక్యసంఘటనా ఎత్తుగడలు

మావో మార్గదర్శకత్వాన సి.పి.సి.చేపట్టిన ఐక్యసంఘటన ఎత్తుగడలు మార్క్సిస్టు-లెనినిస్టు విప్లవ సిద్ధాంతపు సృజనాత్మక అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తాయి. కాగా, సి.పి.ఐ. చేపట్టిన ఐక్యసంఘటన ఎత్తుగడలు ప్రధానంగా వర్గసంకర దృక్పథానికీ, జడాత్మకమైన పిడివాద పద్ధతికీ నిదర్శనంగా నిలుస్తాయి. ఐక్యసంఘటనకి సంబంధించి సి.పి.ఐ. బలహీనతలు నాలుగు ప్రధానమైన అంశాలకు చెందినవిగా వుంటాయి. అవి : 1) ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యం 2) ఐక్యసంఘటనలో పాల్గొనే వివిధ శక్తుల స్వభావం, బలాబలాలు, అంతర్గత సంబంధాలు 3) ఐక్యసంఘటనలో స్వాతంత్ర్యం, చొరవ 4) ఐక్యసంఘటన లోని ఐక్యత, ఘర్షణల మధ్య గతితార్కిక సంబంధం.

## *1. కార్మికవర్గ ఆధిపత్యం:*

సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యం అన్న సమస్యను సి.పి.ఐ. ఎన్నడూ సరిగా అర్థం చేసుకున్నట్లు కనబడదు. ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యాన్ని ఏర్పరచాలన్న లక్ష్యం కలిగివుండక పోవడం, కార్మికవర్గ ఆధిపత్యాన్ని సాధించడానికి అనువైన ఎత్తుగడలను చేపట్టకపోవడం అనే రెండు విధాలుగానూ యీ బలహీనత వ్యక్తమైంది.

సి.పి.ఐ. ఏర్పడిన నాటినుండీ దాని నాయకత్వంలో అవకాశవాద, రాజీవాద ధోరణులు కనబడతాయి. అయితే, దత్-బ్రాడ్లీ థీసిస్‌కు ముందటి కాలంలో కార్మికవర్గ ఆధిపత్యం గురించి అది తరచుగా ప్రస్తావించేది. కానీ, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యం ఏర్పడాలంటే ముందుగా కార్మికవర్గ పార్టీ విశాల రైతాంగానికి నాయకునిగా అవతరించాలని లెనిన్, కొమింటర్న్‌లు సూచించిన మార్గాన్ని సి.పి.ఐ. ఎన్నడూ అనుసరించలేదు. ఐక్యసంఘటన లోని వివిధ శక్తుల స్థానాన్ని నిర్ణయించేది వాటివాటి బలాబలాలే. వెనుకబడిన దేశాలలోని బ్రహ్మాండమైన ప్రజాశక్తిగా వుండిన రైతాంగం మాత్రమే కార్మికవర్గానికి సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై ఆధిపత్యం సంపాదించిపెట్టగల శక్తి. లెనిన్, కొమింటర్న్‌లు చెప్పిన వ్యవసాయక విప్లవ కార్యక్రమం ప్రాతిపదికన దేశవ్యాప్త రైతాంగ వుద్యమాన్ని నిర్మించే ప్రయత్నం సి.పి.ఐ. ఎన్నడూ చేపట్టలేదు. బూర్జువావర్గ నాయకత్వంపై విమర్శలు చేయడంవల్లనే ఐక్యసంఘటనపై నాయకత్వం లభించే అవకాశం లేదు. అందువలన సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యమనేది యీ కాలంలో సి.పి.ఐ. యొక్క స్వీయాత్మక ఆకాంక్ష గానే మిగిలిపోయింది.

అయితే, ఇదే పీరియడ్‌లో సి.పి.ఐ. కార్మికవర్గంలో బలమైన స్థానం సంపాదించ గలిగిందనీ, రైతాంగంలో కూడా పనిచేయడం ప్రారంభించిందనీ గుర్తుంచుకోవాలి. చిన్నదిగానే వున్నా





ఆర్.పి. దత్, కాంగ్రెస్‌తో మైత్రిని పునరుద్ధరించడం కోసం సి.పి.ఐ. లీగ్‌పట్ల తన వైఖరిని మార్చుకోవడం అవసరమని సలహాయిచ్చాడు. నాటినుండి సి.పి.ఐ. దృష్టిలో లీగ్ నాయకత్వం తిరిగి 'మతతత్వ', 'ప్రతీఘాతుక'మైనదిగా మారి పోయింది. దేశ విభజనకు అంగీకారం కుదిరాక సి.పి.ఐ. జాతుల సమస్యపై చర్చను ముగించింది. స్వయం నిర్ణయాధికార హక్కు లాంఛనప్రాయమైన కోరికగా మిగిలిపోయింది.

1946 లో ఆర్.పి. దత్ కాశ్మీర్‌కు వెళ్ళివచ్చి భారతదేశంలోని సంస్థానాల పోరాటాలు అనుసరించవలసింది ఆ మార్గమేనంటూ అబ్దుల్లాను కీర్తించాడు. కాశ్మీర్ పోరాటాన్ని అధ్యయనం చేయవలసిందిగా సి.పి.ఐ.కి సలహానిచ్చాడు. అయితే అదే సమయంలో సాయుధ పోరాటంగా పరిణమిస్తున్న తెలంగాణా రైతాంగ పోరాటం సంస్థానాలలోని పోరాటాలకుగానీ, జాతీయ పోరాటాలకు గానీ మార్గదర్శి కాగలదన్న భావనే సి.పి.ఐ.కి తలెత్తలేదు. తెలంగాణా పోరాటమే కాదు, సి.పి.ఐ. నాయకత్వంలో ఆంధ్ర, కేరళలలో జరిగిన జాతీయోద్యమాలను సైతం అధ్యయనం చేయడానికి అది సిద్ధపడలేదు.

1953 నుండి సి.పి.ఐ. నెహ్రూ ప్రభుత్వంపట్ల మారుతున్న తన వైఖరి కనుగుణంగా జాతుల సమస్యపై తన అవగాహనను సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నించింది. 1964 లో సి.పి.ఐ. "జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు" డిమాండు దేశ విభజనకు తోడ్పడిందంటూ ఆత్మవిమర్శ చేసుకుని భారతదేశ "జాతీయ సమగ్రత"ను తలకెత్తుకుంది. 1972 లో సి.పి.యమ్.(9 వ కాంగ్రెస్) "విడిపోయే హక్కుతోసహా జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు" భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు వర్తించదని సూత్రీకరించింది.

ముస్లిం జాతులుగా తాను వర్గీకరించిన జాతుల ప్రజలలో మైనారిటీ మాత్రమే ఆనాడు పాకిస్థాన్‌ను వాంఛిస్తున్నారన్న విషయాన్ని అది పరిగణనలోకి తీసుకోలేదు. ఇక కాంగ్రెస్ నాయకత్వాన్ని మొత్తం "భారత జాతి" ప్రతినిధిగా అది ఎప్పుడూ గుర్తిస్తూనే వుంది. కాంగ్రెస్ నాయకత్వం జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించడం వలన పాకిస్థాన్ స్వచ్ఛందంగా భారత దేశంలో భాగంగా వుండడానికి లీగ్ అంగీకరిస్తుందనీ, తద్వారా జాతీయైక్యత ఏర్పడుతుందనీ అది అమాయకంగా ఆశించింది. ఈ విషయాన్ని గ్రహించలేక, పాకిస్థాన్ డిమాండు వలన దేశం విడి పోతుందేమోనన్న భయంతో కాంగ్రెస్ నాయకత్వం కాంగ్రెస్-లీగ్ ఐక్యతా సూత్రాన్ని (పాకిస్థాన్‌ను) ఆమోదించడం లేదని అది ఆందోళన చెందింది. అంతేగానీ తమమీద బలవంతంగా రుద్దబడిన తమ "జాతీయ ప్రతినిధులైన" కాంగ్రెస్-లీగ్ ల ప్రయోజనాలకు భిన్నమైన ప్రయోజనాలను కలిగివున్న వివిధ జాతీయవాద ధోరణులను, ఆకాంక్షలను సి.పి.ఐ. ప్రాధాన్యత కలవిగా పరిగణించలేదు. కాంగ్రెస్-లీగ్ ఐక్యత ద్వారా ఏర్పడే జాతీయైక్యత తప్ప మరేదీ ముఖ్యమైనదిగా అది పరిగణించలేదు. పంజాబ్, బెంగాల్, సింధు, వాయవ్యరాష్ట్రం, కాశ్మీర్ మొదలగు రాష్ట్రాలలో తలెత్తిన స్వతంత్ర ధోరణులనుగానీ, ఆంధ్ర, కేరళ తదితర రాష్ట్రాలలోని జాతీయ ఉద్యమాలనుగానీ లోతుగా అధ్యయనం చేసి సమగ్రమైన జాతుల విధానాన్ని రూపొందించుకునే ప్రయత్నం చేయలేదు. నిర్దిష్టంగా ఒక్కొక్క సమస్యపైన నిలకడలేని, పరస్పర విరుద్ధమైన వైఖరులను తీసుకుంటూ వచ్చింది. మొత్తంగా జాతులకు స్వయం నిర్ణయాధికార హక్కును యివ్వడం ద్వారా భారత దేశం అంతా ఒకే ఫెడరల్ యూనియన్‌గా వుంటుంది కాబట్టి నిర్దిష్టంగా తలెత్తుతున్న వివిధ జాతుల సమస్యలు మైనారిటీ జాతుల హక్కులను గుర్తించడం ద్వారా పరిష్కారమైపోతాయని చెబుతూ వచ్చింది.

రాజగోపాలాచారి తదితరులు యిదే కాలంలో పాకిస్థాన్ డిమాండును ఆమోదించారు. రాజగోపాలాచారి దేశ విభజనకు అంగీకరిస్తున్నాడనీ, సి.పి.ఐ.మాత్రం జాతుల స్వచ్ఛంద ఐక్యతను సాధించడం ద్వారా దేశ విభజనను నివారిస్తున్నదనీ వాస్తవ ప్రపంచంతో ఎలాంటి సంబంధమూ లేకుండా వాదించింది. యుద్ధానికి ముందు సి.పి.ఐ. కాంగ్రెస్‌ను 'సెక్యులర్' 'డెమోక్రటిక్' సంస్థగా గుర్తిస్తూ, లీగ్‌ది మాత్రం 'మతతత్వ', 'ప్రతీఘాతుక' నాయకత్వంగా పరిగణిస్తూ వచ్చేది. ఈ నూతన విధానంతో లీగ్ నాయకత్వం కూడా 'దేశభక్తియుతమైనది'గా మారిపోయింది, దాని 'మతతత్వం' అదృశ్యమైపోయింది. మిగతా భార తదేశాని కంతటికీ కాంగ్రెస్ ఎలా ప్రాతినిధ్యం వహిస్తుందో, ముస్లింలందరికీ లీగ్ కూడా అలాగే ప్రాతినిధ్యం వహిస్తుందని సి.పి.ఐ. గుర్తించింది. సి.పి.ఐ. చేపట్టిన స్వయం నిర్ణయాధికార హక్కు, నిజానికి అది తానంతవరకూ అనుసరిస్తున్న వర్గసంకర మైత్రిని లీగ్‌కు కూడా విస్తరింపజేయడమేనని చెప్పవచ్చు. (ప్రజాయుద్ధం పేరిట, ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనా ఎత్తుగడల పేరిట సరిగ్గా యిదేపద్ధతిలో సి.పి.ఐ. బ్రిటీషు సామ్రాజ్యవాదంపట్ల కూడా తన మైత్రిని విస్తరింపజేసిందని గుర్తుంచుకోవాలి.)

సి.పి.ఐ. యిలా జాతుల స్వయం నిర్ణయాధికారం పేరిట పాకిస్థాన్ డిమాండును ఆమోదించడం సహజంగానే కాంగ్రెస్ నాయకత్వానికి ఆగ్రహం కలిగించింది. 1946లో





కార్మికవర్గపార్టీ విశాల కార్మికవర్గంపైన రైతాంగంపైన చూపగల ప్రభావాన్ని దృష్టిలో వుంచుకుని దళారీ బూర్జువావర్గ నాయకత్వం, అది "తన" లక్ష్యసాధనకు వుపయోగపడగలదని గుర్తించింది. కాన్పూర్ కుట్రకేసు సందర్భంగా పెదవి మెదపని కాంగ్రెస్ నాయకత్వం, మీరట్ కేసులో కమ్యూనిస్టుల డిఫెన్సుకు ముందుకు వచ్చింది. గాంధీ స్వయంగా జైలుకి వెళ్లి కమ్యూనిస్టు నాయకులను పరామర్శించి వచ్చాడు. అంటే దళారీ బూర్జువావర్గం తన నాయకత్వంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనలో సి.పి.ఐ.ని గణనీయమైన శక్తిగా పరిగణించసాగింది.

దత్-బ్రాడ్లీ థీసిస్‌తో సి.పి.ఐ. మితవాద అవకాశవాద నాయకత్వం పార్టీపైన తిరుగులేని ఆధిపత్యం సాగించింది. ఒక క్రమ పద్ధతిలో అది పార్టీని దళారీ బూర్జువా వర్గానికి తోకగా మార్చింది. 1936 దత్-బ్రాడ్లీ థీసిస్‌ను సి.పి.ఐ. అనుసరించడం ప్రారంభించిన తరువాత సి.పి.ఐ.కి సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన పైన కార్మికవర్గ ఆధిపత్యం స్థాపించే లక్ష్యంకూడా లేకుండా పోయింది. ఇక ఆ లక్ష్య సాధనకు మార్గమైన వ్యవసాయక విప్లవ పంథా గురించి చెప్పనే అవసరంలేదు. కాంగ్రెస్‌కు వెలుపల సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన నిర్మించే ప్రయత్నాన్ని అది విరమించింది. కాంగ్రెస్‌నే సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనకు ఏకైక నిర్మాణంగా అది పరిగణించింది. కాంగ్రెస్‌పైన దళారీబూర్జువా, బడా భూస్వామ్య వర్గాల ప్రతినిధులైన గాంధీ, నెహ్రూల నాయకత్వపు గుత్తాధిపత్యాన్ని బద్దలుకొట్టే ప్రయత్నం చేయలేదు సరికదా, ఐక్యత పేరిట ఆ నాయకత్వాన్ని పటిష్టం చెయ్యడానికి ప్రయత్నించింది. ఇలా సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై (దళారీ) బూర్జువావర్గపు నాయకత్వాన్ని సుస్థిరం చేయడమే సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యంకి మార్గంగా చెప్పింది కూడా. ఆచరణలో సి.పి.ఐ. చేపట్టిన యీ ఎత్తుగడలు సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన దళారీ బూర్జువావర్గ ప్రయోజనాలకు పరిమితమైనదిగా కుంచించుకు పోవడానికి తోడ్పడింది.

## 2. *ఐక్యసంఘటనలోని వివిధ శక్తుల స్వభావం - వాటి మధ్య సంబంధాలు :*

ఐక్యసంఘటనలో పాల్గొనే వివిధ వర్గాల స్వభావమూ, ఆయా వర్గాలకు ఉమ్మడి శత్రువుతో వుండే సంబంధమూ, ఆయా వర్గాలకుండే స్వంత ప్రయోజనాలు, ఆయా వర్గాల శక్తుల బలాబలాలలోని మార్పుల వలన ఐక్యసంఘటన స్వభావంలో వచ్చే మార్పుల వంటి సంక్లిష్టమైన, చలనశీలమైన అంశాలను ఎప్పటికప్పుడు విశ్లేషించడంలో తదనుగుణంగా తన ఐక్యసంఘటన విధానాన్ని రూపొందించుకోవడంలో సి.పి.ఐ. ఘోరంగా విఫలమైంది.

మన దేశంలోని ప్రజాస్వామిక విప్లవం కార్మికవర్గ నాయకత్వం క్రింద మాత్రమే విజయవంతం కాగలదనే విషయాన్ని గుర్తించడంలో సి.పి.ఐ. నాయకత్వం విఫలమైంది. కొమింటర్న్ అవగాహనను డాక్యుమెంట్లకే పరిమితం చేసి, ఆచరణను బూర్జువా వర్గ నాయకత్వం క్రింద జరిగే ప్రజాస్వామిక విప్లవంగానే అది చేపట్టింది. పైగా, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనకి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ నాయకత్వం దళారీబూర్జువా, బడా భూస్వామ్యవర్గాల ప్రతినిధని అది గుర్తించడంలో కూడా విఫలమయింది. సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై వీరి

నాయకత్వాన్ని దెబ్బతీసి కార్మికవర్గ నాయకత్వాన్ని నెలకొల్పడం ద్వారా మాత్రమే సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన లక్ష్యం నెరవేరగలదని గుర్తించడంలో విఫలమయింది. అంటే ఐక్యసంఘటన లో నాయకత్వంలో వున్న శక్తులస్వభావాన్నీ, వాటి వాటి స్వంత వర్గ ప్రయోజనాలనూ అర్థం చేసుకోవడంలో విఫలమయింది. ఈ వైఫల్యం కార్మికవర్గపార్టీకి గాంధీ నెహ్రూల నాయకత్వంతో వున్నది ప్రధానంగా ఘర్షణా సంబంధమేననీ, ఐక్యత చాలా పరిమితమైనది, తాత్కాలికమైనదేననీ, తన బలం పెరిగేకొద్దీ యీ ఘర్షణ తీవ్రమౌతుందనీ, చివరికి ఐక్యసంఘటన నుండి అది నిష్క్రమించి శతృవుపక్షానే నిలుస్తుందనీ గుర్తించక పోవడానికే దారితీసింది. అంతేకాదు వీరి నాయకత్వంలోని కాంగ్రెస్‌కే తన సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన కార్యకలాపాలు పరిమితం కారాదని గుర్తిచలేకపోవడానికి కూడా దారితీసింది.

వెనుకబడిన దేశాలలోని బడా బూర్జువా వర్గాన్ని దళారీబూర్జువా వర్గంగా పేర్కొనక పోయినప్పటికీ, లెనిన్ దాని రాజీస్వభావాన్ని గుర్తించాడు. దానితో కార్మికవర్గపు మైత్రి తాత్కాలికమైనదనీ, బూర్జువా డెమోక్రసీతో పోరాడడానికి తన బలాన్ని సమీకరించుకోవడం అనే లక్ష్యంతోనే దానితో ఐక్యసంఘటనకు పిలుపిచ్చాడు. అందువలన, పార్టీ నాయకత్వంలో వర్గ దృక్పథం కొరవడడమనేది సి.పి.ఐ.యొక్క యీ వైఫల్యానికి ప్రధాన కారణం. అంతేకాదు, యీ వైఫల్యం సి.పి.ఐ. యొక్క వర్గసామరస్యం, సంకర విధానాలకు కూడా చాలావరకు దోహద పడింది.

## *3. ఐక్యసంఘటనలో స్వాతంత్ర్యం, చొరవ:*

ఐక్యసంఘటనలో కార్మికవర్గ పార్టీ తన స్వాతంత్ర్యాన్నీ, చొరవనూ కాపాడుకోవాలన్న ప్రాథమికమైన అంశాన్ని సి.పి.ఐ. అతి తరచుగా విస్మరించింది. మొదటి దశలో యిది స్వతంత్రమైన కార్మికవర్గ పార్టీ నిర్మాణం పట్ల విముఖతగా వ్యక్తమైంది. ఆ తరువాతి కాలంలో సి.పి.ఐ. సామ్రాజ్యవాద వ్యతిరేక కార్యకలాపాలను కాంగ్రెస్‌కే పరిమితం చేసింది. అంతేకాదు గాంధీ నాయకత్వంలో మాత్రమే ఎలాంటి పోరాటాన్నైనా చేపట్టాలని, అందుకోసం కాంగ్రెస్ నాయకత్వంపై వత్తిడి తేవాలనే వైఖరి చేపట్టింది.

యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలంటూ తాను సామ్రాజ్యవాద యుద్ధ దశలో చేపట్టిన విప్లవకర కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ రథచక్రాలకు కట్టి తన చొరవనూ, స్వతంత్ర కార్యాచరణను వదులుకుంది. ప్రజాయుద్ధ కాలంలో యీ ధోరణి తారస్థాయికి చేరింది. కార్మికవర్గం పీడిత ప్రజానీకం తమ దైనందిన సమస్యలపైన సైతం పోరాడరాదనే వైఖరి తీసుకుంది. నిజానికి యిలాంటి కార్యాచరణను ఐక్యసంఘటన అనడానికి కూడా వీలులేదు,

## *4. ఐక్యసంఘటనలో ఐక్యత – ఘర్షణ:*

ఐక్యతగానీ, ఘర్షణగానీ ఏదో ఒక్కటే సాధ్యమనే విధంగా జడాత్మక పద్ధతిలో ఐక్యసంఘటన ఎత్తుగడలను అమలు చేయడమనేది సి.పి.ఐ.లో ప్రబలంగా కనిపిస్తుంది. "డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం





ఐక్యతను విచ్ఛిన్నం చేసాయి. 1937 ఎన్నికల తరువాత లీగ్ మిశ్రమ మంత్రివర్గాన్ని కోరితే కాంగ్రెస్ తిరస్కరించింది. మెజారిటీ హిందువులకు ప్రాతినిధ్యం వహించే, హిందూ మతోన్మాద సంస్థల వత్తిడికి ఎప్పుడూ తలవంచే కాంగ్రెస్ పాలనలో తమకు కొన్ని హామీలు, రిజర్వేషన్లు కావాలని లీగ్ కోరడం అసమంజసమేమీ కాదు. లీగ్ నాయకత్వం ప్రధానంగా ఫ్యూడల్ వర్గాలకు, దళారీ బూర్జువా వర్గాలకు ప్రాతినిధ్యం వహించేదనడంలో సందేహం లేదు. అయితే అది పాకిస్థాన్ డిమాండును చేపట్టక తప్పని అప్రజాస్వామిక పద్ధతులను కాంగ్రెస్ నాయకత్వం అనుసరించింది. 1940లో పాకిస్థాన్ డిమాండు మొత్తం ముస్లీం ప్రజానీకపు డిమాండు కాదనేది వాస్తవమే. జిన్నా ముస్లీం జాతులుగా పేర్కొన్న బెలూచిస్థాన్, వాయవ్య రాష్ట్రం, బెంగాల్‌లలో ముస్లీంలు మెజారిటీ అయినా పాకిస్థాన్‌ను వారు వాంఛించలేదు. యుద్ధానంతర కాలంలో, అధికార మార్పిడి సందర్భంగా కాంగ్రెస్ చేపట్టిన పట్టువిడుపులు లేని వైఖరి, హిందూ మతోన్మాద సంస్థలు సృష్టించిన అత్యంత అమానుషమైన మత కల్లోలాలు కారణంగా పాకిస్థాన్ డిమాండు ఆయా జాతుల ఆకాంక్షలను ప్రతిబింబించేది కాకపోయినా, ముస్లీం ప్రజలు అభద్రతతో హిందూ మతోన్మాదుల భీభత్సకాండకు ప్రతిగా పాకిస్థాన్‌ను ఆమోదించారు.

దేశ విభజనకు ముస్లీం లీగే కారణమనడం పచ్చి అవాస్తవం. భారత బడా బూర్జువా వర్గం పెంచి పోషించిన మతోన్మాదం, జాతుల బందిఖానాగా బ్రిటీషు ఇండియా మార్కెట్‌పై గుత్తాధిపత్యాన్ని అది వాంఛించడం కారణంగానే ముస్లీం ప్రజలు పాకిస్థాన్ డిమాండును ఆమోదించవలసి వచ్చింది. ముస్లీం లీగ్ దళారీ బూర్జువా నాయకత్వం నిజానికి కొన్ని హామీలతో, ఫెడరల్ విధానం కింద భారత దేశంలో వుండాలనే వాంఛించినప్పటికీ కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన అప్రజాస్వామిక, హిందూ మతోన్మాద వైఖరి కారణంగానే లీగ్ పాకిస్థాన్ డిమాండును ముందుకు తేవలసి వచ్చింది.

సి.పి.ఐ. నాయకత్వం పాకిస్థాన్ డిమాండు వెనుక వున్న జాతుల సమస్యను అర్థం చేసుకోవడంలో విఫలం కావడమేగాక మొత్తంగా హిందూ ముస్లీం సమస్య మూలాలను అర్థం చేసుకోవడంలో విఫలమైంది. వర్గ పోరాటంలో హిందూ ముస్లీం పీడిత ప్రజానీకాన్ని సమీకరించడం ద్వారా హిందూ ముస్లీం విభేదాలను పరిష్కరించాలన్న అత్యంత సామాన్య వివరణతో సరిపుచ్చుకుంది. పైగా లీగ్‌ను మతోన్మాద సంస్థగా, కాంగ్రెస్‌ను సెక్యులర్ జాతీయ సంస్థగా గుర్తించింది. లీగ్ నాయకత్వం ప్రతీఘాతుకమైనదని అంటూ మరోవంక కాంగ్రెస్ ప్రతీఘాతుక నాయకత్వాన్ని జాతీయ నాయకత్వంగా కీర్తిస్తూ వచ్చింది. హిందూ ముస్లీం సమస్యపై పార్టీ నాయకత్వం తీసుకున్న యీ వైఖరి కాంగ్రెస్‌కు సెక్యులర్ సంస్థగా పేరు రావడానికి బాగా దోహద పడింది. పాకిస్థాన్ సమస్యపై సి.పి.ఐ. తీసుకున్న వైఖరి మొత్తంగా హిందూ మతోన్మాదంపై జరపవలసిన పోరాటాన్ని, హిందూ మతోన్మాదంతో కాంగ్రెస్ నాయకత్వానికి వున్న అనుబంధాన్ని ఎండగట్టడాన్ని పూర్తిగా విస్మరించింది.

"ముస్లీం జాతులు" అన్న భావన ద్వారా సి.పి.ఐ. పాకిస్థాన్ డిమాండును సమర్థించింది.

లోబడే యీ సూత్రాన్ని అన్వయించాలన్న అంశాన్ని అది పూర్తిగా విస్మరించింది. తానప్పటికే చేపట్టిన వర్గసంకర దృక్పథం నుండి రెండు దళారీ బూర్జువావర్గ ముఠాలమధ్య "ఆస్థుల పంపకం" కోసం జరుగుతున్న ఘర్షణను పరిష్కరించడానికి రాజీసూత్రంగా జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును అది ముందుకు తెచ్చింది.

ముస్లీం లీగ్ 1940లో ముందుకు తెచ్చిన పాకిస్థాన్ డిమాండు కేవలం భారత దేశంలోని జాతుల సమస్యతో మాత్రమేగాక హిందూ-ముస్లీం సమస్యతో కూడా ముడిపడి వుంది. భారత దళారీ బూర్జువా వర్గం భూస్వామ్య వ్యతిరేక కార్యక్రమాన్ని చేపట్టక పోవడం వలన తలెత్తిన హిందూ పునరుద్ధరణవాదం క్రమంగా హిందూ మతోన్మాదంగా పరిణమించింది. కాంగ్రెస్ నాయకత్వం బలమైన హిందూ పునరుద్ధరణవాద వైఖరిని కలిగి వుంది. నిజానికి దిగువ స్థాయిలో కాంగ్రెస్ హిందూ మహాసభలు పలుచోట్ల ఒకటిగానే వుండేవి. కాంగ్రెస్ నాయకులు హిందూ మహాసభతో సంబంధాన్ని కలిగి వుండడాన్ని 1935 వరకు అధికారికంగానే అనుమతించింది. భారత బడా బూర్జువా వర్గం ఆర్యసమాజ్, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లను పెంచి పోషించింది. దేశంలోని హిందూ ముస్లీం విభజన కేవలం బ్రిటీషు విభజించి పాలించు కూటనీతి ఫలితం మాత్రమే కాదు. హిందూ మతోన్మాద సంస్థలు 19వ శతాబ్దం చివరి భాగం నుండే ముస్లీం వ్యతిరేక అల్లర్లకు దిగసాగాయి. హిందూ జాతీయవాదంగా చెప్పుకునే యీ మతోన్మాదులు కనీసం కాంగ్రెస్ చూపేపాటి సామ్రాజ్యవాద వ్యతిరేకతను కూడా చూపలేదు. వీరి దాడి లక్ష్యం ముస్లీం మైనారిటీయే. అందువలన సహజంగానే ముస్లీం మైనారిటీ కాంగ్రెస్‌పట్ల, అది తేనున్న స్వాతంత్ర్యం పట్ల సెక్యులర్ ముసుగు ధరించిన హిందూ మతోన్మాదపు కాంగ్రెస్ పాలనలో తమ సంక్షేమం పట్ల ఆందోళన చెందసాగారు. హిందూ మతోన్మాదానికి ప్రతిగా తలెత్తిన ముస్లీం మతోన్మాద సంస్థలు కూడా అల్లర్లకు పాల్పడ్డాయి. అయితే మొత్తంగా చూస్తే హిందూ మతోన్మాదమే భారత దేశంలో హిందూ ముస్లీం సమస్యకు ప్రధాన కారణం. కాగా కాంగ్రెస్ నాయకత్వం సెక్యులరిజం ముసుగులో తన హిందూ మతోన్మాద అనుకూల వైఖరిని కప్పిపెట్టుకోగలిగింది. ముస్లీం లీగ్‌కు మాత్రం మతోన్మాద సంస్థగా ముద్ర వేసింది. కమ్యూనిస్టు పార్టీ హిందూ ముస్లీం సమస్యలో కాంగ్రెస్ నాయకత్వపు వైఖరినే చేపట్టింది. ముస్లీం లీగ్ నాయకత్వాన్ని మతోన్మాద నాయకత్వంగా, ప్రతీఘాతుక శక్తిగా గుర్తిస్తూ వచ్చింది.

నిజానికి ముస్లీం లీగ్ కానీ, ముస్లీం ప్రజలు కానీ మొదట పాకిస్థాన్‌ను డిమాండు చేయలేదు. కాంగ్రెస్ నాయకత్వం ఒకవంక హిందూ మతోన్మాదాన్ని పోషిస్తూనే మరోవంక తానే ముస్లీంలకు కూడా ప్రతినిధినంటూ బుకాయించ సాగింది. ముస్లీం లీగ్ బలమైన సంస్థగా మారడానికి, పాకిస్థాన్‌ను డిమాండు చేయడానికి, పాకిస్థాన్ డిమాండుకు ముస్లీం ప్రజల మద్దతు లభించడానికి కారణం కాంగ్రెస్ పునరుద్ధరణవాద భావజాలం, అది అనుసరించిన అప్రజాస్వామిక పద్ధతులే. 1927లో జిన్నా ముస్లీంలకు ప్రత్యేక నియోజక వర్గాల డిమాండును వదులు కోవడానికి కూడా సిద్ధపడి కాంగ్రెస్‌తో ఐక్యతను కోరాడు. కానీ మోతీలాల్ నెహ్రూ రూపొందించిన యూనిటరీ రాజ్యాంగం, కాంగ్రెస్ నాయకత్వపు హిందూ మతోన్మాద వైఖరి





ఆఫ్ యాక్షన్" అమలులో వున్న కాలంలో సి.పి.ఐ. నాయకత్వపు ఆచరణ బూర్జువా వర్గంతో వున్న ఘర్షణను మాత్రమే చూసి, ఐక్యతను గుర్తించ నిరాకరించింది. జాతీయోద్యమం నుండి వేరుపడి పోయింది. ఆర్.టి.యు.సి. ఏర్పాటు కూడా యీ కోవకు చెందిన పొరపాటేనని చెప్పవచ్చు. ట్రేడ్ యూనియన్ యూనిటీ ప్రధాన ఆవశ్యకతగా ముందుకు వస్తున్న దశలో దీర్ఘకాలిక దృష్టితో పట్టువిడుపులతో రాజీకి సిద్ధపడవలసి వుండింది. అయితే, ఐక్యతను చూసి ఘర్షణను విస్మరించిన ఆ తరువాతి కాలంలో విప్లవోద్యమానికి జరిగిన నష్టంతో పోల్చితే యీ అతివాద సెక్టేరియన్ పెడధోరణి వలన కలిగిన నష్టం చాలా తక్కువే.

దత్-బ్రాడ్లీ థీసిస్ తరువాత సి.పి.ఐ. ఆత్మహత్యా సదృశ్యమైన ఎత్తుగడలు చేపట్టింది. మొత్తంగా బూర్జువా వర్గంతో ఐక్యతను మాత్రమే చూసింది. ఆచరణలో బూర్జువా వర్గానికి తోకగా మారిపోయింది. అయితే యిదే సమయంలో గాంధీ, నెహ్రూలు మాత్రం సి.పి.ఐ.తో ఐక్యత ఘర్షణా రెంటినీ చూడగలిగారు. తమ మధ్య ఘర్షణ మౌలికమైనదనీ, ఐక్యత తాత్కాలికమైనదనీ వారు గుర్తించారు. అంతేకాదు, ప్రజా పోరాటాల వత్తిడి అవసరం తీరి తమ వర్గ డిమాండ్లు సాధించుకుంటున్న క్రమంలో యిక సి.పి.ఐ.తో ఐక్యత అవసరం తీరిందనీ గుర్తించారు. యుద్ధానంతర కాలంనుండి సి.పి.ఐ. పైన దళారీ బూర్జువా వర్గం ప్రారంభించిన దాడి అది పూర్తి రివిజనిస్టు పార్టీగా మారేంత వరకూ కూడా ఆగకుండా సాగింది.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజా యుద్ధ కాలంలో యీ ధోరణి సి.పి.ఐ.కి "దేశద్రోహులు" అన్న బిరుదును సంపాదించి పెట్టడమేకాదు యుద్ధానంతర విప్లవ వెల్లువలో, అధికార మార్పిడిలో దాన్ని ప్రేక్షక స్థానానికి నెట్టేసింది.

## అనుబంధం - III

# రెండవ ప్రపంచ యుద్ధం - సి.పి.ఐ.

రెండవ ప్రపంచ యుద్ధకాలపు ఎత్తుగడలకు సంబంధించి రష్యా, చైనాలను మినహాయిస్తే దాదాపు అన్ని దేశాలలోని కమ్యూనిస్టులూ ఏదోఒక దశలో గందరగోళానికి గురయ్యారు. మొదటి ప్రపంచయుద్ధం వలే యీయుద్ధం మొదటినుండి చివరివరకూ ఒకే స్వభావం గలిగినదిగా వుండక పోవడంవలన యుద్ధం వివిధ దశలలో కమ్యూనిస్టులు ఎప్పటికప్పుడు తమ ఎత్తుగడలను మార్చుకోవలసి వచ్చింది. బలమైన సోషలిస్టు స్థావర ప్రాంతం ఏర్పడి వుండడం, సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యం ఫాసిస్టు, ఫాసిస్టేతర సామ్రాజ్యవాద కూటముల రూపం తీసుకోవడం అనేవి రెండవ ప్రపంచయుద్ధం కాలంనాటి ప్రత్యేక పరిస్థితులు. ఈ యుద్ధంలో కార్మికవర్గం అనుసరించవలసిన ఎత్తుగడలు అత్యంత సంక్లిష్ట స్వభావాన్ని కలిగివుండి, చాకచక్యంగా ఎప్పటికప్పుడు తగు ఐక్యసంఘటన ఎత్తుగడలను చేపట్టడం అవసరమై వుండింది.

ఎప్పటికప్పుడు యుద్ధంలోని వివిధ దశలకు సంబంధించిన ఎత్తుగడలను సరిగానే రూపొందిస్తూ వచ్చినా, యుద్ధకాలమంతటికీ యుద్ధ పరిస్థితిలో రావడానికి అవకాశమున్న ముఖ్యమైన మలుపులను దృష్టిలో వుంచుకుని, ఒక సమగ్రమైన ఎత్తుగడల వ్యూహాన్ని రూపొందించడంలో అది విఫలమైంది. అందువలన పలు దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు యుద్ధంలోని మార్పులకనుగుణంగా తమ తమ ఎత్తుగడలను రూపొందించుకోవడంలో వెనకబడిపోయాయి, గందరగోళపడ్డాయి. ఏ దేశంలోని నిర్దిష్ట పరిస్థితులకనుగుణంగా యుద్ధంలోని వివిధ దశలలో భిన్నమైన నిర్దిష్ట ఎత్తుగడలను రూపొందించుకోవలసిన బాధ్యత ఆయా దేశాల కమ్యూనిస్టు పార్టీలదేననడంలో సందేహం లేదు. అయినప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధకాలం నాటి అత్యంత సంక్లిష్ట అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో వుంచుకున్నప్పుడు వివిధ దేశాల పార్టీలకు నిర్దిష్టంగా మార్గదర్శకత్వాన్ని అందించేందుకు ప్రయత్నించడం కొమింటర్న్ బాధ్యత. అయితే అది అలాంటి నిర్దిష్టమైన మార్గదర్శకత్వాన్ని యివ్వడంలో విఫలమైంది. అయితే యుద్ధ కాలంలో సి.పి.ఐ.గానీ, పలు యూరోపియన్ పార్టీలుగానీ చేపట్టిన తప్పుడు ఎత్తుగడలకు సంబంధించి కొమింటర్న్ యొక్క యీ వైఫల్యాలే నిర్ణయాత్మకమైనవని చెప్పజాలం. అదే కాలంలో తన దేశ నిర్దిష్ట పరిస్థితులకనుగుణంగా సి.పి.సి. సరయిన ఎత్తుగడలు చేపట్టి విజయాన్ని సాధించగలగడమే యిందుకు తార్కాణం.

సి.పి.ఐ. కూడా యితర పార్టీల లాగనే ముందుచూపులేక వేగంగా జరిగే పరిణామాలకు వెనుకబడిపోయి వుండడం కనబడుతుంది. అయితే సి.పి.ఐ. తానప్పటికే అనుసరిస్తున్న వర్గసంకర రాజకీయ పంథాకు లోబడి కొమింటర్న్ ఎత్తుగడలను అమలుపరిచే ప్రయత్నం చేసింది. రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజంపై రష్యా సాధించిన విజయం వలన ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల ప్రతిష్ట పెరగగా సి.పి.ఐ. మాత్రం అప్రతిష్టపాలైంది. ఐక్యసంఘటనా ఎత్తుగడలపట్ల సి.పి.ఐ. నాయకత్వానికున్న వర్గ సంకర దృక్పథమే దీనికి కారణం తప్ప





ఆధీనంలో వుంచుకోవాలన్న ఆకాంక్షను దృష్టిలో వుంచుకుని చూస్తే భారతదేశాన్ని "ఒకే దేశంగా" వుంచడమనేది అటు బ్రిటీషు సామ్రాజ్యవాదానికి యిటు దాని నీడలోనే పెరుగుతున్న భారత బడా బూర్జువా వర్గానికీ కూడా అవసరమే. అటు బ్రిటీషు సామ్రాజ్యవాదమూ యిటు భారత బడా బూర్జువా వర్గమూ కూడా భారత దేశంలోని భిన్న జాతుల స్వతంత్రాభివృద్ధికి వ్యతిరేకులే. బ్రిటీషు సామ్రాజ్యవాదం తన విభజించి పాలించే కుటిల నీతితో భారత దేశంలోని జాతుల స్వతంత్రాభివృద్ధిని నిరోధించే విధానాన్ని అనుసరించింది. తన పరిపాలనా విభాగాలుగా ఏర్పాటుచేసిన రాష్ట్రాలు భిన్న జాతుల ప్రజలతో కూడినవిగా వుండేటట్లు, ఒకే జాతి ప్రజలు భిన్నరాష్ట్రాలలో వుండేటట్లు జాగ్రత్తపడింది. వివిధ జాతులలో పెరిగే జాతీయతా చైతన్యం, ఐక్యత తన ప్రయోజనాలకు ముప్పుగా భావించింది. భారత బడా బూర్జువా వర్గం తాను అధికారం చేపట్టాక యిదే విధానాన్ని అనుసరించడానికి ప్రయత్నించిందనీ, జాతీయోద్యమ కాలంలో తాను చెబుతూ వచ్చిన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును అది తీవ్రంగా వ్యతిరేకించిందనీ విస్మరించరాదు.

భారత దేశంలోని జాతుల స్వతంత్రాభివృద్ధి, స్వయం నిర్ణయాధికార హక్కు బ్రిటీషు సామ్రాజ్యవాద ప్రయోజనాలకే కాదు భారత బడా బూర్జువావర్గ ప్రయోజనాలకు కూడా విరుద్ధమైనవి. సి.పి.ఐ. యీ వాస్తవాన్ని గుర్తించడంలో పూర్తిగా విఫలమైంది. కార్మికవర్గ దృక్పథంతో భారత దేశంలో జాతుల సమస్యను పరిశీలించి వుండినట్లయితే భారత దేశంలోని విభిన్న జాతుల ప్రజల జాతీయ ఆకాంక్షలకు సామ్రాజ్యవాదంతో, భారత బడా బూర్జువా వర్గాలతో వున్న వైరుధ్యాన్ని గుర్తించగలిగి వుండేది. కాంగ్రెస్‌కు వెలుపల సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన అన్న కొమింటర్న్ సూచనను ఆచరణ సాధ్యంచేసే అంశాలలో ప్రధానమైనది వ్యవసాయక విప్లవ కార్యక్రమంపైన నిర్మించే రైతాంగ వుద్యమమే. అయితే జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు ప్రాతిపదికన వివిధ జాతుల పోరాటాలను యీ ఐక్యసంఘటనలో భాగంగా చేయడమనేది మొత్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యం స్థాపించడానికి తోడ్పడివుండేది. సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపైన నాయకత్వం నెరపుతున్న దళారీ బూర్జువా వర్గాన్ని ఏకాకిని చేయడానికి అది తోడ్పడివుండేది.

కాని సి.పి.ఐ. స్వయం నిర్ణయధికార హక్కు అనే సమస్యను తాను నిర్మించదలుచుకున్న "జాతీయ ఐక్యత"లో భాగంగా లేవనెత్తింది. యుద్ధ కాలంలో ఆ తరువాతా సి.పి.ఐ. కాంగ్రెస్-లీగ్‌ల ఐక్యతవలన జాతీయ ఐక్యత ఏర్పడుతుందనీ, యీ జాతీయైక్యత వల్లనే స్వాతంత్ర్యం (సామ్రాజ్యవాద యుద్ధ దశలో), ఫాసిజంపై విజయం, విముక్తి (ప్రజాయుద్ధ దశలో) లభిస్తాయనీ విశ్వసిస్తూ వచ్చింది. కాంగ్రెస్-లీగ్‌ల మధ్య ఐక్యత లేకపోవడమనేదే దానిముందున్న తక్షణ సమస్య. పాకిస్థాన్ డిమాండును కాంగ్రెస్ ఆమోదించినట్లయితే, లీగ్ నాయకత్వానికి కాంగ్రెస్‌పైన విశ్వాసం కుదురుతుంది తద్వారా జాతీయైక్యత నెలకొంటుంది – ఇది సి.పి.ఐ.అవగాహన. అయితే పాకిస్థాన్ డిమాండు వేర్పాటువాదం కాదా? దాన్ని ఎలా సమర్థించాలి? ఈ సమస్యను పరిష్కరించడం కోసం సి.పి.ఐ. "విడిపోయే హక్కుతోసహా జాతులకు స్వయం నిర్ణయాధికర హక్కు" అన్న మార్క్సిస్టు-లెనినిస్టు సార్వత్రిక సూత్రాన్ని **వాడుకుంది.** కార్మికవర్గ ప్రయోజనాలకు

## అనుబంధం - IV

# జాతులసమస్య - సి.పి.ఐ.

భారత దేశంలోని జాతుల సమస్యను గానీ, జాతుల సమస్యకు భారత ప్రజాస్వామిక విప్లవంలో గల ప్రాధాన్యతను గానీ సి.పి.ఐ.ఎన్నడూ అర్థం చేసుకోలేదు. భారత దేశం బహు జాతుల రాజ్యమనే విషయాన్ని అది చాలాకాలం వరకూ గుర్తించలేదు. "డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం" మొదటిసారిగా జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును ప్రస్తావించింది. అది విప్లవానంతర కాలంలో ఏర్పడబోయే జాతుల స్వచ్ఛంద ఫెడరేషన్‌ను దృష్టిలో వుంచుకుని చేసిన ప్రస్తావన మాత్రమే. నిర్దిష్టంగా భారత దేశంలో జాతుల సమస్య స్వభావాన్ని గానీ, భిన్న రూపాలలో ముందుకొస్తున్న జాతుల స్వయం నిర్ణయాధికారం సమస్యపట్ల కార్మికవర్గ పార్టీ అనుసరించవలసిన వైఖరినిగానీ అది పేర్కొనలేదు.

1940 మార్చిలో లీగ్ పాకిస్థాన్ డిమాండును ముందుకు తెచ్చింది. **పాకిస్థాన్ డిమాండు పట్ల తన వైఖరిని నిర్ణయించు కోవడం కోసం సి.పి.ఐ. భారతదేశంలో జాతుల సమస్యను పట్టించుకోవలసి వచ్చింది.** అప్పటికే సి.పి.ఐ. నాయకత్వంలో జీర్ణించుకుపోయివున్న యాంత్రికమైన పిడివాద పద్ధతుల్లోనే అది యీ సమస్యను పరిశీలించింది. అప్పటికే దృఢంగా అంటిపెట్టుకున్న వర్గసంకర రాజకీయ పంథాకు లోబడే జాతుల సమస్యకు పరిష్కారాన్ని అన్వేషించింది.

1942 సెప్టెంబర్ 19 న జరిగిన కేంద్రకమిటీ ప్లీనంలో సి.పి.ఐ. "ఆన్ పాకిస్థాన్ అండ్ నేషనల్ యూనిటీ" అనే తీర్మానాన్ని ఆమోదించింది. భారత దేశంలో జాతుల సమస్య పట్ల సి.పి.ఐ. వైఖరిని అది వివరించింది. ఈ డాక్యుమెంటును (1943) మొదటి కాంగ్రెస్ ఆమోదించింది. భారత దేశాన్ని బహు జాతుల నిలయంగా గుర్తించడంలో తాను విఫలమైనానని అది అంగీకరించింది. జాతులకు విడిపోయే హక్కుతో సహా స్వయం నిర్ణయాధికార హక్కును డిమాండు చేసింది. యుద్ధ కాలంలోనూ ఆ తరువాతా కూడా జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు సి.పి.ఐ. ప్రధాన రాజకీయ నినాదాలలో ఒకటిగా వుండింది. నాటినుండి 1960ల వరకూ జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు సి.పి.ఐ. కార్యక్రమంలో భాగంగా వుంటూ వచ్చింది. అయితే మౌంట్‌బాటన్ అవార్డు తరువాత అది యీ డిమాండును ముందుకు మాత్రం తేలేదు.

మార్క్సిస్టు-లెనినిస్టు సార్వత్రిక సూత్రీకరణలను నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించే క్రమంలో వర్గసంకర అవకాశవాద విధానాలుగా ఎలా మార్చవచ్చునే దానికి, సి.పి.ఐ. జాతుల స్వయం నిర్ణయాధికార హక్కు డిమాండును భారతదేశ పరిస్థితులకు అన్వయించిన పద్ధతి ఉదాహరణగా నిలుస్తుంది.

బ్రిటీషు సామ్రాజ్యపు బలప్రయోగం ద్వారానే భారత దేశం ఒక రాజకీయ యూనిట్‌గా ఆవిర్భవించిందనేది నిర్వివాదాంశం. మొత్తంగా భారత దేశాన్ని ఒకే ఐక్యమార్కెట్టుగా తన





వేరుకాదు.

యుద్ధానికి ముందే ఏడవ కాంగ్రెస్ యిచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన జనరల్ గైడెన్స్‌కు లోబడి సి.పి.ఐ. స్వతంత్రంగా తన పంథాను రూపొందించుకోవడంలో విఫలమైంది. కాంగ్రెస్ పార్టీతో, బూర్జువా వర్గంతో కలసి పనిచేసే క్రమంలో వారితో జరపవలసిన పోరాటాన్ని గురించి కొమింటర్న్, డిమిట్రావ్ స్పష్టంగానే చెప్పారు. కానీ, సి.పి.ఐ. నాయకత్వం మాత్రం దత్-బ్రాడ్లీల వర్గసంకర థీసిస్‌నే తన కార్యక్రమానికి ప్రాతిపదికగా చేసుకుంది. సామ్రాజ్యవాద యుద్ధంలో నేరుగా సొంత ప్రయోజనాలను కలిగివున్న దళారీ బూర్జువావర్గం పైన ఆధారపడే సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటన నిర్మాణానికి కృషిచేసింది. కొమింటర్న్ సూత్రీకరించిన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఐక్యసంఘటన అన్నదాన్ని దత్ బ్రాడ్లీలు సూచించిన "యునైటెడ్ నేషనల్ ఫ్రంట్" గా మార్చి, దళారీ బూర్జువా వర్గానికి పెద్దపీట వేసింది. నాటినుండి తరువాతి కాలమంతటా (1948-51 మధ్యకాలంలో మినహా) యీ వర్గసంకర ఐక్యసంఘటనా ఎత్తుగడలనే అది అవలంభించింది.

సామ్రాజ్యవాద యుద్ధ దశలో అది కొమింటర్న్ సూచనల కనుగుణంగానే యుద్ధ వ్యతిరేక వైఖరిని తీసుకుంది, యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలన్న నినాదాన్ని చేపట్టింది. అయితే ఐక్య సంఘటనపట్ల తనకున్న వర్గసంకర అవగాహనకు అనుగుణంగానే అది తన ఆచరణను కొనసాగించింది. యుద్ధ వ్యతిరేక సాధారణ ప్రచారం తప్ప మరే మిలిటెంట్ కార్యక్రమాన్ని చేపట్టలేక పోయింది.

కాంగ్రెస్ నాయకత్వంపై వత్తిడితెచ్చి దానిచేత శాసనోల్లంఘనోద్యమానికి పిలుపునిప్పించాలనీ, ఆ వుద్యమంపై ఆధారపడి సార్వత్రిక తిరుగుబాటు చేయాలనీ అది భావించింది. యుద్ధం వలన కలిగిన సంక్షోభ పరిస్థితిని వుపయోగించుకుని సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యసంఘటనపై కార్మికవర్గ ఆధిపత్యం నెలకొల్పడానికి లభించిన అవకాశాలను జారవిడుచుకుంది.

సోవియట్ యూనియన్ యుద్ధానికి ముందునుండీ సామ్రాజ్యవాద శిబిరంలోని చీలికను వుపయోగించుకోవడం కోసం ప్రయత్నించింది. రెండు సామ్రాజ్యవాద ముఠాల్లోనూ ఫాసిస్టుకూటమి కార్మికవర్గ ప్రయోజనాలరీత్యా ఎక్కువ ప్రమాదకరమైన శత్రువు. కావున బూర్జువా ప్రజాస్వామ్యం యింకా అమల్లోవున్న సామ్రాజ్యవాద దేశాలైన ఆంగ్లో-అమెరికన్ కూటమితో ఐక్యసంఘటన కోసం ప్రయత్నించింది. అయితే, యీదేశాలను ప్రజాస్వామికమైనవిగా గుర్తించడమంటే దానర్థం, ఆ దేశాల్లోని బూర్జువా వర్గం స్వభావరీత్యా ఫాసిస్టు దేశాలలోని బూర్జువావర్గంకన్నా మౌలికంగా భిన్నమైనదని అర్థంకాదు. బూర్జువా ప్రజాస్వామ్యం అంటే కార్మికవర్గం, పీడిత ప్రజానీకం అనేక పోరాటాలద్వారా సాధించుకున్న హక్కులు అని అర్థం. ఈ హక్కులు కార్మికవర్గ ఉద్యమాభివృద్ధికి తోడ్పడతాయి. కాబట్టి వాటిని పరిరక్షించుకోవలసి వుంటుంది. కార్మికవర్గం అనేక పోరాటాలద్వారా సాధించుకున్న హక్కులన్నింటినీ ఫాసిజం కాలరాస్తుంది, మొత్తంగా కార్మికవర్గ ఉద్యమాన్ని నిర్మూలించాలని చూస్తుంది. ఈ దృష్టినుండి చూసినప్పుడు ప్రజాస్వామిక దేశాలంటే కార్మికవర్గం తాను పోరాడి సాధించుకున్న ప్రజాస్వామిక హక్కులు అమలులోవున్న దేశాలనే అర్థం. ఈ దృష్టి నుండే కొమింటర్న్ ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనకు పిలుపిచ్చింది

అని దృష్టిలోవుంచుకోవాలి. అయితే ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనను నిర్మించే క్రమంలో కొందరు కొమింటర్న్ నాయకులూ, వివిధ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలూ ఫాసిస్టు దేశాలు, యితర సామ్రాజ్యవాద దేశాలకన్నా మౌలికంగా భిన్నమైనవన్నట్లుగా ప్రచారం సాగించాయి. ఆంగ్లో-అమెరికన్ కూటమి దేశాల బూర్జువావర్గం ప్రజాస్వామిక మైనది, శాంతికాముక మైనది, యుద్ధాన్ని వాంఛించనిదన్నట్లుగా ప్రచారం సాగించాయి. అయితే యిది వాస్తవం కాదు. ఆంగ్లో అమెరికన్ దేశాలలో సైతం రాజ్యం ఫాసిజైజేషన్‌కు గురయింది. అయితే ఒక పూర్తిస్థాయి రాజకీయ వ్యవస్థగా ఫాసిజాన్ని అనుసరించవలసిన అగత్యం ఆదేశాల బూర్జువా వర్గానికి ఏర్పడలేదు. ఇకపోతే అవి శాంతికాముక దేశాలుగా, యుద్ధాన్ని కోరుకోని దేశాలుగా పేర్కొనడం పూర్తిగా తప్పు. కాకపోతే అవి తమంత తాము ముందుగా యుద్ధాన్ని ప్రారంభించడం కన్నా హిట్లర్‌ను సోవియట్ యూనియన్ పైన ఉసిగొల్పి తరువాత యుద్ధంలోకి దిగడం తమకు లాభసాటిగా భావించాయి, అంతే. అందువల్లనే యీ "ప్రజాస్వామిక" సామ్రాజ్యవాద దేశాలు యుద్ధానికి ముందు సోవియట్ యూనియన్ ఎంతగా ప్రయత్నించినా ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్యసంఘటనలోకి రాలేదు. సరికదా, మొత్తంగా సామ్రాజ్యవాద శిబిరాన్నంతటినీ సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా నిలపడానికి ప్రయత్నించాయి.

సోవియట్ యూనియన్ పైన హిట్లర్ దాడికి దిగేటప్పటికే ఆంగ్లో-అమెరికన్ కూటమి ఫాసిస్టు కూటమిచేతుల్లో చావుదెబ్బలు తినివుండడం వలన గత్యంతరంలేకనే ఐక్యసంఘటనకు అంగీకరించింది. అంతేగానీ ఆదేశాల బూర్జువా వర్గం "ప్రజాస్వామికమైనది" కావడంవలన మాత్రం కాదు. అంటే సోవియట్ యూనియన్‌తో ఆంగ్లో- అమెరికన్ కూటమి ఒక ప్రత్యేక పరిస్థితిలో తాత్కాలికంగా ఐక్యసంఘటనలోకి వచ్చింది. అందువలన యీ ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనలో విరుద్ధ ప్రయోజనాల ఘర్షణ అనివార్యం. ఈ ఘర్షణను దృష్టిలో వుంచుకుని వివిధ దేశాలలోని కమ్యూనిస్టులు ఐక్యసంఘటనలో పాల్గొనవలసి వుండింది. ఆంగ్లో-అమెరికన్ కూటమికి వలసలుగా, అర్ధవలసలుగా వున్న దేశాలలోని కమ్యూనిస్టులు తమ జాతీయ శత్రువుతో పోరాటాన్ని పూర్తిగా వదులుకోకుండానే, ఫాసిజం ఓటమికి సోషలిస్టు స్థావర ప్రాంతం రక్షణకూ తోడ్పడగల నిర్దిష్ట కార్యక్రమం ప్రాతిపదికపైన వారితో ఐక్యసంఘటనలో భాగం కావలసి వుండింది. జాతీయ, అంతర్జాతీయ కర్తవ్యాలను సమన్వయించుకుని పోరాడవలసి వుండింది.

డ్రాఫ్ట్ ప్లాట్‌ఫాం లోని విప్లవ పంథాను సి.పి.ఐ. దృఢంగా అనుసరించి వుండినట్లయితే, యుద్ధ పరిస్థితిని ప్రజాస్వామిక విప్లవానికి అనుకూలంగా వుపయోగించుకోగలిగే స్థితిలో అది వుండగలిగేది. సి.పి.ఐ., వ్యవసాయక విప్లవ కార్యక్రమానికి తగు ప్రాధాన్యతనిచ్చి రైతాంగానికి నాయకునిగా ఎదిగివుంటే, సామ్రాజ్యవాద ఐక్యసంఘటన పైన కార్మికవర్గ ఆధిపత్యాన్ని నెలకొల్పే లక్ష్యంతో సరయిన ఐక్యసంఘటనా ఎత్తుగడలను అవలంభించి వుండివుంటే, సామ్రాజ్యవాద యుద్ధకాలంలో యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలన్న ఎత్తుగడలను అది సరిగ్గా అమలుచేయగలిగి వుండివుంటే, 1942 నాటి విప్లవ వెల్లువ నుపయోగించుకుని అది భారత దేశాన్ని విముక్తం చేయడానికి ప్రయత్నించగలిగే స్థితిలో వుండేది. కానీ, దత్-బ్రాడ్లీ



థీసిస్ వర్గసంకర, అవకాశవాద పంథాను అమలు పరిచే క్రమంలో పార్టీ యుద్ధకాలంలోనూ ఆ తరువాతా దాదాపుగా ప్రేక్షక పాత్ర నిర్వహించవలసిన స్థితికి నెట్టివేయబడింది.

ప్రజా యుద్ధ కాలం మొదట్లో కొన్ని నెలలపాటూ సి.పి.ఐ. యుద్ధం స్వభావంలో వచ్చిన మార్పును గుర్తించలేక పోయింది. సామ్రాజ్యవాద యుద్ధవ్యతిరేక ఎత్తుగడలనే అది అవలంభించింది. ప్రజా యుద్ధ స్వభావాన్ని గుర్తించిన తరువాత కూడా అది, తన వర్గసంకర ఐక్యసంఘటనా ఎత్తుగడలనే యీ దశకు కూడా యాంత్రికంగా అనువర్తింపజేసింది తప్ప జాతీయ, అంతర్జాతీయ కర్తవ్యాలను సమన్వయించుకుంటూ పోరాటం సాగించవలసిన సంక్లిష్ట కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ప్రయత్నించలేదు.

ప్రజలలో తీవ్రంగా పెరుగుతున్న బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట కాంక్షనూ, చైతన్యాన్నీ నీరు కార్చకుండానే సంపూర్ణ స్వాతంత్ర్యం డిమాండును వదులుకోకుండానే, నిర్దిష్టంగా ఫాసిజం ఓటమికి, సోవియట్ యూనియన్ రక్షణకూ తోడ్పడే కార్యక్రమం ప్రాతిపదికన బ్రిటీషు సామ్రాజ్యవాదంతో ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనకు ప్రయత్నించవలసి వుండింది. కానీ బేషరతుగా అది బ్రిటీషు సామ్రాజ్యవాదంతో సహకరించే వైఖరి తీసుకుంది. సోవియట్ రష్యాను కాపాడుకోవడం అనే పేరిట కార్మికవర్గం, రైతాంగం సాగించే దైనందిన పోరాటాలకు సైతం అది స్వస్తి పలికింది. శ్రామిక ప్రజానీకంపైన యుద్ధభారాన్ని మోపే ధోరణిని అరికట్టనిదే, దారుణమైన దోపిడీ పీడనల నుండి కొంత వెసులుబాటు కల్పించనిదే ఉత్పత్తిని పెంచడంకోసం ప్రజలను ఉత్సాహపరచడం సాధ్యంకాదని కూడా విస్మరించింది. సి.పి.ఐ.సాగించిన ఉత్పత్తి కాంపెయిన్, సమ్మెలు వద్దు విధానం సామ్రాజ్యవాద, దళారీ బూర్జువా వర్గ, భూస్వామ్యవర్గాల ప్రయోజనాల పరిరక్షణకు మాత్రమే తోడ్పడ్డాయి. బ్రిటీషు సామ్రాజ్యవాదంతో ఎలాంటి ఘర్షణనైనా వ్యతిరేకిస్తూ ఐక్యతకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చే క్రమంలో సి.పి.ఐ.బ్రహ్మాండమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాపోరాట వెల్లువకు దూరంగా, ఒంటరిగా నిలిచిపోయింది. అంతేకాదు దాన్ని వ్యతిరేకించి అది అప్రతిష్టపాలయింది.

పైగా తన యీ వర్గసంకర ఎత్తుగడలను సమర్ధించుకోవడం కోసం అది, ఫాసిస్టు వ్యతిరేక పోరాటమే, భారత దేశ విముక్తి పోరాటం అంటూ సూత్రీకరించింది. సామ్రాజ్యవాదం ప్రజలచేత చుట్టుముట్టి వేయబడి వున్నందువలన యుద్ధానంతరం బ్రిటీషు సామ్రాజ్యవాదం దానంతటదే దేశానికి స్వాతంత్ర్యాన్ని యిచ్చివేస్తుందని అది గుడ్డిగా నమ్మింది. యుద్ధానంతర విప్లవ వెల్లువకు నాయకత్వం వహించడానికి సైతం అది సిద్ధంకాలేదు. 1945 సెప్టెంబర్ సి.సి. తీర్మానం బ్రిటన్‌లోని లేబర్‌పార్టీ ప్రభుత్వమూ, ఐక్యరాజ్యసమితి భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని కట్టబెడతాయని పేర్కొంది.

*"అంతర్జాతీయ పరిస్థితి ప్రపంచ ప్రజాస్వామ్య శక్తుల విజయం, బ్రిటీష్ లేబర్ పార్టీ ప్రభుత్వంతో స్నేహం, ఐక్యరాజ్య సమితి మద్దత్తు ద్వారా తక్షణం శాంతియుతంగా భారత స్వాతంత్ర్యం సాధించే అవకాశాలను తెరిచింది."* (పి.పి.హెచ్, డాక్యుమెంట్స్ VII, పే. 139-40)